2579

హరికథాపితామహ

శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాస

త్రిజయంత్యుత్సవ సంచిక



LIBRARY 1788

సంస్కృతిసమితి - చీరాల

IN GOVT. OF INDIA APPROVED LIST.

A. C. Chummar & Son

GOVT. & RLY. CONTRACTORS

POST BOX NO. 4

OLLUR (KERALA STATE)



TELE : CHUMMARSON

PHONES :

(TRICHUR EXCHANGE)

RESIDENCE & OFFICE	1
TRICHUR OFFICE	94

PHONES :


(OLLUR EXCHANGE)

PACKING CASES FACTORY	50
SAW MILLS & FOUNDRY PLYWOOD & NAILS MFG	15
SACRED HEART TILE WORKS	52

హరికథాపితామహ

శ్రీమదజ్ఝాడాదిభట్లనారాయణదాసు

జయంత్యుత్సవసంచిక



Acc. No.....
Date.....

సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయమ్
ఏక మాపాతమధురమన్యదాలోచనామృతమ్

...విద్యాలయ
...
...1059
26.2.91

సంస్కృతిసమితి

(రిజస్టర్డ్)

చీరాల (ఆంధ్రప్రదేశ్)

1967
ఏప్రియల్

ప్లవంగ
వసంతము

MVROO

సర్వస్వామ్యములు : సంస్కృతిసమితి, చీరాల.

ప్రతులు :— 1000

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయం

నమోదు సంఖ్య.....

తేది.....

ప్రచురణ ప్రోత్సాహకులు :

శ్రీ కర్రా ఈశ్వరరావు, B. Com. (Hons.) B. L.,
మేనేజరు (Leaf Stock and Supply Dept.)
ఐ. యల్. టి. డి. కంపెనీ, చీరాల.

శ్రీ రావుల దేవేంద్రనాధం,
అధ్యక్షులు : సంస్కృతి సమితి, చీరాల.

శ్రీ ధర్మవరపు సీతారామాంజనేయులు,
L. I. C., డెవలప్‌మెంటు ఆఫీసరు, చీరాల.

శ్రీ అన్నంరాజు రాధాకృష్ణమూర్తి,
సంస్కృతిసమితి, ఉపాధ్యక్షులు.

ముద్రణ : పురాణపండ రాధాకృష్ణమూర్తి.

అధిపతులు : భరద్వాజ ముద్రణాలయము,
రాజమహేంద్రవరము - 1.

ప్రాప్తిస్థానము :
సంస్కృతిసమితి, (రిజిస్టర్డ్)
చీ రా ల,
గుంటూరు (జిల్లా) ఆంధ్రప్రదేశ్

మూల్యము :— ఐదురూపాయలు.

అంకితము



గానకళా ప్రపూర్ణ, లయబ్రహ్మ, స్వరశిల్పి,

పుంభావ సరస్వతి, హాటకళా పితామహ

శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారికి

భక్తి ప్రపత్తులతో ఈ సంచికను

అంకితము చేయుచున్నాము.

సంస్కృతిసమితి - చీరాల

సంపాదకవర్గము:

శ్రీ రావుల వేంద్రనాథం

శ్రీ కవ్వా ఈశ్వరరావు

శ్రీ ప్రతాప వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

శ్రీ ఎ. వి. హనుమంతరావు

శ్రీ ఊటుకూరి శ్యామకేశగుప్త

తొలిపలుకు

ఇది ప్లవంగ నవవసంత సమయము. ఈ శుభసమయమున చీరాల సంస్కృతిసమితి దేశములోని రసజ్ఞలోకమునకు అంజలి ఘటించుచున్నది.

పాఠక మహాశయులారా !

తెలుగుతల్లి కన్న మహామేధావులలో, ప్రాచ్యులు, ప్రాశ్చాత్యులు, పండితులు, పామరులు ఒకరననేల ? దేశములోని రసజ్ఞులందరు 'పుంభావ సరస్వతి' అని కొనియాడిన హరికథా పితామహులు శ్రీ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు. నవరసభరితముగా కథాగానము చేయుటలో అందెవేసినచేయి అనిపించుకొనిన నారాయణదాసుగారు ఒక్క తెలుగుజాతికే కాక యావద్భారతదేశానికి చిరస్మరణీయులే. అట్టి దాసుగారి జీవితవిశేషాలు, రచనలు ఇంతకుపూర్వమే ముద్రితములై దేశమున బహుళప్రచారమును పొందినవి. ఐనను దాసుగారి ప్రతిభావ్యుత్పత్తులను ప్రకటించు వ్యాసములను పద్యములను గ్రంథవిమర్శలను జీవితానుభవములను సంకలనముచేసి ప్రచురించు భాగ్యము మా చీరాల సంస్కృతిసమితికి లభించుట నిక్కముగా హర్షింపదగినది.

ఇదియొక మహత్తరమైన కార్యక్రమము. ఈ సంచికాముద్రణమును నిర్వహింపవలెనను సంకల్పము కలిగిననాటినుండియు మా చీరాల పట్టణములోని ఐ. యల్. టి. డి. కంపెనీ లీఫ్‌స్టాక్సు అండ్ సప్లై ఆఫీసరుగారును, శ్రీ దాసుగారికి సన్నిహితబంధువులును, సరసహృదయులు నగు శ్రీ కర్రా ఈశ్వరావు, B. Com (Hons) B. L., గారు మాకు సర్వవిధముల సహాయము చేసినారు. దేశములోని వివిధ వ్యాపారసంస్థలనుండి ప్రకటనద్వారా ముద్రణమునకగు ధనమును సమకూర్చుటయందును పండితులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి వారి రచనలు సేకరించుటయందును అహర్నిశములు కృషిచేసి మా ప్రయత్నానికి దోహదముచేసి చక్కని రూపమునిచ్చిన శ్రీ కర్రా ఈశ్వరరావుగారు ప్రత్యేకముగా అభివందనీయులు శ్రీ దాసుగారిపై గల భక్తి గౌరవములతో తమ వ్యాపారప్రకటనలను నిర్ణీతమగు ధనమునుపంపి మాకు తోడ్పడిన వివిధ వ్యాపారసంస్థల యజమానులకు మా కృతజ్ఞతాభివందనముల సమర్పించుచున్నాము.

ఈ సంచికను ముద్రించు ఉద్దేశ్యమును తెలిపినంతనే దాసుగారి రచనలపై పరిశోధనా వ్యాసములను పంపిన విద్వాంసులకు, దాసుగారి స్వరూపస్వభావములను చిత్రించి పద్యాలు

వ్రాసి పంపిన కవీంద్రులకు, దానుగారితో తమకుగల పరిచయమును, అనుభవములను వ్రాసి పంపిన దానుగారి సన్నిహితబంధువులకు, శిష్యులకు మా సంస్కృతిసమితి ఎంతయో ఋణపడి యున్నది. వారికెల్లరకు మా హృదయపూర్వక ధన్యవాదములు.

సంస్కృత ఆంధ్ర ఆంగ్ల భాషలలో వచ్చిన వ్యాసాదులను పరిశీలించి ముద్రణకు సహాయపడిన మా సంపాదకవర్గ సభ్యులు శ్రీ ప్రతాప వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ ఎ. ప. హనుమంతరావుగార్లకు, రేయింబవళ్ళు శ్రమించి సకాలములో సంచికను సర్వాంగసుందరముగా ముద్రించియిచ్చిన రాజమహేంద్రవరము భరద్వాజా ప్రెస్ యజమానులు శ్రీ పురాణపండ రాధాకృష్ణ మూర్తిగారికిని, ఈ కార్యక్రమ నిర్వహణములో అపరిమితమైన కృషిచేసిన సమితి సభ్యులకు ముఖ్యముగా కార్యదర్శులగు శ్రీ ఊటుకూరి హృషీకేశగుప్త శ్రీ చీరాల రామారావుగారలకు హృదయపూర్వక వందనములు.

మా సంస్కృతికి ముఖ్యాభిమానియై అడుగడునను మాకు ప్రోత్సాహము నొసగుచు చేదోడువాదోడుగా నున్న శ్రీ కర్రా ఈశ్వరరావుగారికి కృతజ్ఞతాంజలులు.

శ్రీ నారాయణదాసుగారి కీర్తిప్రతిష్ఠలు దేశచరిత్రలో సుస్థిరముకావలెనను సత్సంకల్పముతో ఈ సంచికాముద్రణ కార్యక్రమము నిర్వహింపబడినది. ఇందలి రచనలు దేశములోని రసజ్ఞలోకమును అలంకరింపగల్గిన మా యత్నము ఫలించినట్లు సంభావింపగలము.

ఇంకను ఈ తొలిపలుకునే పొడిగించుచున్న రసభంగమై తినబోవు వస్తువునకు రుచి చెప్పినట్లుండునేమో యని తలంచుచు ఈ పవిత్రసంచికను మీకు అందజేయుచున్నాము.

లోకాస్సమస్తా సుఖినోభవన్తు.

అధ్యక్షులు.
పంస్కృతిసమితి (రిజిష్టర్డ్)
చీరాల, ఆంధ్రప్రదేశ్.

ఇట్లు,
రావుల దేవేంద్రనాథ్

సంస్కృతి సమితి, చీరాల

(రిజిష్టర్డ్)



కూర్చున్నవారు, (ఎడమనుండి)

1. శ్రీ డి యస్. ఆర్. ఆంజనేయులు
2. శ్రీ వి. నాగేశ్వరరావు
3. శ్రీ ఆర్. దేవేంద్రనాథం (అధ్యక్షులు)
4. శ్రీ కె. ఈశ్వరరావు (Chief Patron)
5. శ్రీ యస్. సుబ్బారావు
6. శ్రీ డి. గోపాలరావు

నిలబడినవారు, (మొదటి వరుస)

1. శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి (ఉపాధ్యక్షులు)
2. శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి
3. శ్రీ యు. వ్యాపికేశగుప్త (కార్యదర్శి)
4. శ్రీ పి. వెంకటరావు
5. శ్రీ ఎ. వి. హనుమంతరావు
6. శ్రీ సి. హెచ్. రామారావు (సహాయకార్యదర్శి)
7. శ్రీ జె. రామచంద్రరావు
8. శ్రీ పి. సుబ్రహ్మణ్యము

(రెండవ వరుస)

1. శ్రీ కె కృష్ణమూర్తి
2. శ్రీ యన్. అప్పారావు
3. శ్రీ టి పి శివశాస్త్రి
4. శ్రీ కె. సుబ్రహ్మణ్యశాస్త్రి

విషయానుక్రమణిక

) నారాయణదాస ప్రశస్తిః :	శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యః
) హరికథా పితామహాః :	శ్రీ పరిపూర్ణ ప్రకాశానంద భారతీమహాస్వామినః
) శ్రీ నారాయణదాస మహోదయానాం శతత్రయం త్యుత్సవసమయే సమర్పితాని శ్లోకరత్నాని :	శ్రీ నల్లాన్ చక్రవర్తి కృష్ణమాచార్యః
) శ్లోకరత్నాని :	శ్రీ జ. శ. గులేరీ
) హరికథ :	శ్రీమత్ అద్దాడాదిభట్ల నారాయణదాసుగారిచే వ్రాయబడినది
) మా గురుదేవులు :	శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతులు
) శ్రీ నారాయణదాసు :	శ్రీ శివశంకరస్వామివారు
) బహుముఖ ప్రజ్ఞాశాలి నారాయణదాసు :	శ్రీహరి ఆదిశేషువు
) కథాగాన వాచస్పతి ;	శ్రీ బండా కనకలింగేశ్వరరావు
0) ఆదిభట్ల నారాయణదాసంభజే :	శ్రీ సి. హెచ్. వి. నరసయ్య
1) సంస్మరణము :	శ్రీ పిల్లుట్ల సుందరరామశాస్త్రి
2) పుంభావ సరస్వత్యారాధనము :	శ్రీ కొడ్డుప్ప పురుషోత్తం
3) నారాయణ స్మృతి :	శ్రీమతి బుర్రా కమలాదేవి
4) కథాగానము—శ్రేయోనిధానము :	శ్రీ పాతూరి మధుసూదనరావు (శాస్త్రి)
5) ఆదిభట్ల నారాయణదాస ప్రశంస :	శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రి
6) హరికథాపితామహుడేకాదు మహోనటుడు శ్రీ నారాయణదాసుగారు :	శ్రీ స్థానం నరసింహారావు
7) శంభో తవారాధనం :	శ్రీ ఇమ్మలమడక మాధవరాయశర్మ
8) శ్రీ మదద్దాడ ఆదిభట్ల నారాయణదాసుగారిని గురించి :	శ్రీ శంభర సూర్యనారాయణశాస్త్రి
9) విరిదోయిలి :	శ్రీ మిన్నికంటి గురునాధశర్మ
0) "హరికథక పితామహ" శ్రీమద్దద్దాడాదిభట్ట నారాయణదాస వైశిష్ట్యము :	శ్రీ దీక్షితదాసు
1) శ్రీమదద్దాడాదిభట్ల నారాయణదాసు :	శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణ
2) జాతక భాగంలో, దాసుగారు :	శ్రీ యామిజాల పద్మనాభస్వామి
3) హరికథా పితామహుడు :	శ్రీ దివాకర్ల వేంకటావధాని
4) దాసుగారి ఫోటో :	శ్రీ సంగీతరావు

(25) శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాసుగారి జీవిత సంగ్రహము :	శ్రీ వాజపేయయాజుల వేంకటరమణయ్య
(26) శ్రీ ఆదిభట్ల నారాయణదాస హృదయము :	శ్రీ ఓరుగంటి నీలకంఠశాస్త్రి
(27) అశ్రురాంజలి :	శ్రీ బృందావనం రంగాచార్యులు
(28) ప్రశంసా శ్లోకాః :	శ్రీ జటావల్లభుల పురుషోత్తము
(29) పరిచయస్మృతి :	శ్రీ గంటి జోగిసోమయాజి
(30) హరికథా చతుర్ముఖుఁ :	శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి
(31) శ్రీ నారాయణ దాసానామ్—తత్త్వజ్ఞాన వైభవమ్ :	శ్రీ వాజపేయాజి వేంకటేశ్వరశాస్త్రి
(32) పై మోడ్పు :	శ్రీ సామవేదం జానకిరామశర్మ
(33) స్మృతిపథంలో మాతామహుడు :	శ్రీ ఉపాధ్యాయుల
(34) ఆత్మత్యాగము :	శ్రీ దీక్షితదాసు
(35) సరస్వతీమూర్తి :	శ్రీ పి. గణపతిశాస్త్రి
(36) మాతాతయ్య మధురస్మృతులు :	శ్రీమతి కె. యస్. దేవి
(37) శ్రీ నారాయణదాసుగారు-శ్రీవారి హరికథా యక్షగాన ప్రబంధములు :	శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి
(38) శ్రీ నారాయణదాసు స్వరూపదేశ :	శ్రీ దువ్వూరి వేంకటరమణశాస్త్రి
(39) అమూల్యరత్నము గణనీయమూర్తి :	శ్రీ వడ్లమాని నరసింహదాసు
40) సర్వతోముఖ ప్రతిభాశాలి "హరికథా పితామహ" శ్రీ ఆదిభట్ల నారాయణదాసు :	శ్రీ కర్రా ఈశ్వరరావు
(41) పుంభావవాణి :	శ్రీ ప్రకాప వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి
(42) త్యాగక ప్రబంధము :	శ్రీ కొల్లూరి లక్ష్మణమూర్తిశర్మ
(43) నారాయణదాస నవరత్నమాలిక :	కరుణశ్రీ
(44) హరికథా పితామహుడు :	శ్రీ ధర్మవరపు సీతారామాంజనేయులు
(45) హరికథ :	శ్రీ శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరం
(46) కవిగా శ్రీ నారాయణదాసుగారు :	శ్రీ చెలికుపల్లి జమదగ్నిశర్మ
(47) సుమాంజలి :	శ్రీ పోకల ధనుంజయరావు
(48) కీ॥శే॥ ఆదిభట్ల నారాయణదాసుగారు :	(ది. 18-1-1935 సంగర ఆంధ్రవాణి నుండి)
(49) చిరస్మరణీయుడు :	శ్రీ పిల్లలమర్రి రామదాసు భాగవతార్
(50) ఆదిభట్ట :	(28-1-1945 సంగర ఆంధ్ర దినపత్రిక నుండి)
(51) శ్రీ నారాయణదాస ప్రశంసలు :	శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు
(52) శ్రీ నారాయణదాస స్మృతి :	శ్రీ యామిజాల పద్మనాభస్వామి
(53) మేలుకొలుపు పాగడిక :	శ్రీ నిడదవోలు వెంకటరావు

(54) అమరజీవి నారాయణదాసు : శ్రీ కార్యంపూడి కృష్ణమూర్తి

(55) ఆదిభట్ల నారాయణదాసుగారు : శ్రీ కర్రా వెంకట్రావు

(56) ప్రశంసాస్తుతి రత్నమాల : శ్రీ కలగ ఆంజనేయశాస్త్రి

(57) సద్గురు సన్నిధానము : శ్రీ వేదనభట్ల వెంకటరమణయ్యదాసు

(58) శ్రీ నారాయణదాసుగారి జీవిత విశేషాలు : శ్రీ కర్రా సూర్యనారాయణ

(59) హరికథా పితామహుడు, శ్రీ నారాయణదాసు : శ్రీ దివాకర్ల రామమూర్తి

(60) హరికథా పితామహునకు వినయాంజలి : శ్రీ మండలవర్తి ఉపేంద్రశర్మ

(61) సర్వకళాప్రపూర్ణ శ్రీ మదజ్జాడాది భట్ల నారాయణదాసుగారు : కుమారి కర్రా రాజరాజేశ్వరి

(62) శ్రీ నారాయణదాసుగారు : శ్రీ గరిమెళ్ల వీరరాఘవులు

(63) శ్రీ నారాయణదాసు తత్త్వపరిశీలనం : శ్రీ అప్పాల సోమేశ్వరశర్మ

(64) మార్గదర్శి మహర్షి : శ్రీ పిల్లలమట్ల వేంకట హనుమంతరావు

(65) మరపురాని మనిషి : శ్రీ అమ్ముల విశ్వనాధ భాగవతార్

(66) ఆధునికయుగంలో అచ్చతెనుగు కవితకు పితామహుడు : శ్రీ నిడదవోలు వెంకటరావు

(67) హరికథా పితామహుని శతజయంతి : (1964 ఆగష్టు 30 ఆదివారం ఆంధ్రప్రభనుండి)

(68) ఆంధ్రసంగీత, సాహిత్య వియన్మండలాన్ని ధగద్ధగితంచేసిన ధృవతార : శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య

గంథసమీక్షలు

(69) జగజ్యోతి.

సంస్కృత శతకాలు.

జగజ్యోతి : రెండవ భాగము.

((70) ఆటపాటలమేటి ఆదర్శకావ్యం బాటసారి : శ్రీ క్రొవ్విడి రామం

(71) కమనీయ కవితకు కాణాచి కాశీతకమ్ : శ్రీ వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి

— —

CONTENTS

(1)	Adibhatla Narayana Das An Integrater of fine arts:	By K. Srinivasa Rao
(2)	Narayana Das - The Savant :	S. N. Jayanti. Calcutta
(3)	Srimat Ajjada Adibhatla Narayana Das :	By Dr. T. Kanka Raju
(4)	A Brief Sketch of Cultural Association :	U. Hrushikesa Gupta
(5)	Three Born Poets & Nine Rasas :	R. M. Challa
(6)	Appreciations :	The Hyberabad Bulletin, 16-1-1937
(7)	Sri A. Narayana Das - A Sketch :	By. M. Gowri Sankar
(8)	Harikatha and Sri Narayana Das :	By. E. Bharadwaja, M. A.
(9)	Body's Soul & Earth's Heaven :	R. M. Challa
(10)	A Silent Sketch :	By. N. V. Rama Rao
(11)	Sri Adibhatla Narayana Das - His personality :	By. Sri Vasanta Rao - Venkata Rao
(12)	Narayana Das; A Versatile Genius :	By. V. Bhrahmaji Rao
(13)	Narayana Das : The man and the encyclopaedic range of His Interests :	By. R. Appalaswamy
(14)	Harikatha Pithamaha's "Jagajyoti" :	By V. V. Subrahmanya Sastry
(15)	Lord Narayana Incarntes as Sri Narayana Das :	Dr N. T. S. Yajulu; M. B. B. S,

—0—

నారాయణదాస ప్రశస్తిః

— శ్రీ వల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుఃశ్రీ

లోకే బహవస్సంతి హరికథా కథన నిపుణాః, కవయో, గాయకా, ఆంధ్రగీర్వాణ భాషాద్వయ పాండితీమండితాః, కించ ఆంగ్లపారశీకాది భాషా కోవిదాశ్చ, కింతు నహ్యేకత్రావస్థానం దృశ్యతే పూర్వోక్తానాం గుణానాం. పరంతు యశ్శాస్త్ర మధీతే స రసజ్ఞోనభవతి. యఃకవితాలాలస. స్సశబ్దం వేత్తి. యోగాన మభ్యస్యతి తస్యనైవాపేక్షా శబ్దాదికస్య. యస్తద్వ్యయంవేత్తి సనృత్యం నాధిగచ్ఛతి. యష్షేక్సుపియర్ మహాశయ మభినందతి సకాళిదాసకవితాశామణీయకం నైవజానీతే. యఃకాళిదాసంవేత్తి సనషేక్సుపియరుం. యోరాగజ్ఞస్సతాలాదిష్వలసఃయస్తాళాజ్ఞస్సరాగస్యవైదేశికఃయస్సిద్ధాంతభాగే విచక్షణస్సోఽభ్యాసభాగేఽదక్షిణఃయోంతర్వాణిస్తస్యవాణీ అంతర్గుడాగుడాయతేన బహిర్నిస్సరతి. యస్సభాసు వాగ్మీ తస్యనవివేకశబ్దాదిషు. యోలిఖతి సనవదతి. యోవదతి సనలిఖతి. ఏతత్సర్వ మపిసాధారణ్యేన వర్తతే. ఏతద్వ్యత్యస్తస్యాపవాదోఽస్తీతి చేత్ససర్వజ్ఞమూర్తి ర్నారాయణదాస ఏకఏవేతినాత్యుక్తిఃబృహత్కృతిఃఆకృతేస్సదృశీప్రజ్ఞా, ప్రజ్ఞాయాసదృశీఆగమవిత్తా, ఆగమసదృశ ఆరంభఃఆరంభసదృశ ఉదయ ఇత్యేత న్నారాయణదాసస్యాభిజ్ఞానం. "హరిచరితామృత" రచనే నారాయణదాసవర్యస్య భక్తిరసార్ద్రం హృదయం సర్వత్ర ప్రతిఫలతి. "గద్యం కవీనాం నికషంవదంతి" ఖలు. ఆంధ్రగీర్వాణభాషయోరుభయోరపి నారాయణదాసేనవిరచితానిగద్యాని తత్ప్రజ్ఞాయాఃకేవలం నికషీభూతాని. గద్యరచనే తచ్ఛక్తిరనన్యసదృశీ. వ్యాద్యాసూపమాసు,క్లిష్టశ్లిష్ట కల్పనేషు, యమకాది శబ్దాలంకారేషు ఇతరేష్వలంకారేషుచ తత్ప్రతిభా నన్యామాన్యాచ.

కథాప్రవచనేషు రమ్యరమ్యధర్మ వర్మగర్మస్పగ్భిస్వచోభి ర్జనాన్ భాసయన్, హాసయన్ క్రాసయంశ్చ దిశుకీర్తిస్వాం సమవాకిరత్. నారాయణదాసఃవైయాసక్యాం పాణినీయే కాదాదే ఇతరశాస్త్రేష్వపి సంజాతకౌశలఃఅకథం బహుషు కౌశల ముత్పద్యతే? ఆయుఃఖల్వల్పం శక్తిరపిశాతవతీతి నసంశయావసరఃతస్యాదేవ్యాఃఅనుగ్రహలేశోపి పతతిచేత్ "మూకంకరోతివాచాలం" ఇతిన్యాయేన తదనుగ్రహపాత్రస్య కిందుష్కరం?. కాల్యపవ చుళుకిత సర్వశాస్త్రసాగరఃనారాయణదాసస్సాక్షాత్కుంభసంభవప వావతకారేతిమన్యే.ఏవమేవ నారాయణదాసవర్యఃస్వప్రజ్ఞాపాటవేన, వచఃపీయూషేన, నృత్తగీతస్వరకల్పనాదిప్రక్రమైశ్చ సర్వజనానాహ్లాదయన్ ఆరాదారాత్పూరుషాయుషం జీవయాత్రాం నిర్వర్త్య బహూన్ నేతి లక్ష్మీనారాయణాది శిష్యాన్ ప్రకల్ప్య సమర్పిత శారదారవింద చరణశ్శబ్దనాద బ్రహ్మోపాసనయా కేవలం స్వేచ్ఛయైవ బ్రహ్మైక్యమవాపేతి శం.

జయంతితే సుకృతినో రససిద్ధాఃకవీశ్వరాఃనాస్తి యేషాం యశఃకాయే జరామరణజంభయం.

★

హరికథా పితామహః

— శ్రీ పరిపూర్ణ ప్రకాశానందభారతీమహాస్వామినః

శ్లో॥ మహతాం స్మరణం ధ్యానం
మహత్వాఽఽపాదకం యతః
మహత్వాఽఽకాంక్షిణాం తస్మాత్
స్మరామస్తాఁ పదేపదే.

శ్లో॥ మహతాం చరితం తావత్
పురాణేషు ప్రకీర్తితం
శ్రవణాద్యస్య చిత్తేషు
జాయతే సాధు తాఽధ్వనః.

శ్లో॥ అతః పురాణ కథనే
బీజం సచ్చరితం వృణాం
దర్శితం చాప్య సన్మార్గ
వ్యావర్తకతయా వ్యాసత్.

భో ! భో ! మహాంతః !

తదద్య స్మర్యతే తావత్ కస్యచి త్పుణ్య పురుషస్య చరితం సాధు సన్మార్గే మహత్వాఽఽపాదకం పద్యం॥,

ఆస్తే అజ్జాడ గ్రామజన్మా ఆదిభట్లోపనామక వారాయణదాస నామ్నా ప్రథితః హరికథా పితామహా లాంఛనః పుణ్యపురుషః విజయనగర పుర్యాం పురాషష్టివర్షేభ్యః । సపకదా విజయనగర మహారాజాఽఽస్థాపిత సంస్కృత కళాశాలా మాగత్య స్వయంకృతహరికథాప్రబంధకంచనశ్రావయామాస బ్రా॥ కాకా సుబ్బరాయశాస్త్రి "(రాయడు శాస్త్రి)" గుమ్ములూరి సంగమేశ్వరశాస్త్రి, వేరి కాశీనాథశాస్త్రి, వేరి లక్ష్మీనారాయణశాస్త్రి, మహాభాష్యం శేషాద్రిశాస్త్రి, భాగవతుల వేరి శాస్త్రి ప్రభృతి పండితసింహా సంఘసమక్షం । తదా తైరపప్రయోగత యోద్ఘాటితాన్ కాంశ్చన ప్రయోగాన్ మహాకవి కాళిదాస భవభూత్యాది కృత గ్రంధస్థానితి స దర్శయిత్వా సమాదధే । తదాతే పండితాః పునరూచుస్తానపి దోషదూషితా నితి బ్రూమఇతి । తదా అసౌ హరికథా పితామహా స్సాట్టహాసం బ్రహ్మాదీనపి తృణీకుర్వతాం భవతాం దృక్పథే కాళిదాసాద్యాః కియంత ఇతి విహస్య....

"శంభూక స్సికతల భూతలాను కర్షీ
సంవింతే చిర మురసా పదాని గచ్ఛన్
ద్వీత్రాణి స్ఖగిత మహార్ణవ స్తి మంద్రః
కూలే ద్వే చరతి మృషేతి లోకవార్తాం"

ఇత్యాది నయోక్తిభిః తాన్ హేళయిత్వా కృత్వా చ నిరోజస్కాన్ నిర్భీక శ్శరభాయమాణో నిర్జగామాఽస్మ త్సమక్షం కాదృశోయం ధైర్యసాహసాదిగుణ నికురంబ నికాయ్యో మహాపురుషః సాహిత్య చక్రవర్తి ! కాదృశ మహాపురుష స్మరణేన ధైర్యసాహసాది సద్గుణా ఉపలభ్యేరన్ ఇతి నిరూప్య విరమా మహీ॥.



శ్రీ నారాయణదాస మహోదయానాం
శతజయంత్యుత్సవ సమయే
సమర్పితాని
శ్లోకరత్నాని

విద్యావాచస్పతి రభినవ స్తాండవే నందికేశః
హాహాహూహూ ర్నిజగళరవే గానవిద్యామదర్షిః
పారాశర్య శ్రుతితతిసమాలోడనే తత్తనూజః
ఆఖ్యానేషు త్వమసిభగవ న్నాదిభట్టా న్వయేందో.

పదానాం విన్యాసా త్ర్పచలతి ధరా నృత్యసమయే
కథానా మాలాపా త్ర్పతినదతి రోదో న్తరమపి
నినాద "శ్శంభో" ఇత్యభిమృశతి పైశామహాపదం
త్రిభిః క్రాన్తం సర్వం జగదపి రమేశేవ భవతా.

అంగైః పంచభి రేకదైవ భవతా మధ్యేసభం ధీమతాం
నానాతాళగతిప్రదర్శనకథా సంచారితా యాద్భుతా
ద్రష్టుం తామకృతవ్రతాని నయనా న్యస్మాదృశాంసాంప్రతం
ధన్యాని శ్రవణాని నోల్పసుకృతా శ్చేయః కుతోమేదురం.

నిత్యం త్వద్వదనారవిందమకరందాస్వాదనే సువ్రతాః
ధన్యాః కేసఢిణో బభూవు రితియ చ్చిత్రం నత త్ర్పత్యుత
యేతు త్వ త్పదపద్మసౌరభ మనాఘ్రాయాపి గంధాన్వితాః
తేవ్యోశ్చర్యకరా నరాః కథమపి త్వద్గౌరవం సూచ్యతే.

అర్కస్తేజసి చంద్రమా రసజుషా మాహ్లాదనేంగారకః
శీలే శాస్త్రవిలోడనేనచ బుధ శ్చేముష్యదస్తే గురుః
కావ్యేనేన కవి శ్శనైశ్చరతివై కాయాతిభారా దృవాన్
సంజగ్ము స్త్వయి వాసరాధిపతయ స్సర్వేప్రసన్నాత్మనః.

వామేపార్శ్వే కృతపరిచయే వాజిపేయాన్వయాయే
పార్శ్వేన్యస్మిం, స్తవ పరిగతే నేతివంశప్రభూతే
ఇందో ర్లక్ష్మీ మనుగతసురాచార్యకావ్యస్య బిభ్రత్
త్వం ద్రష్ట్రూణాం నయనకుముదోన్మేషకారీ తదాహి.

శ్రీ నల్లా చక్రవర్తి కృష్ణమాచార్యాః



★ మిమ్మో కరత్నాని ★

— శ్రీ జ. శ. గులేరీ

పారశీకగిరాబద్ధాభైయ్యామకవిమాధురీ
ఆంగ్లభాషాసుయోగేన పరమాం ఖ్యాతి మాగతా.

సైవేదాసీం కవేర్గిరి ర్దేవవాణ్యా విభూషితా
రసాతిరేకమా పన్నామాగుణాలంకారసంశ్రితా.

వాగీశ్వరి ప్రసాదేన హృదయాహ్లాదదాయినీ
కౌముదీవవిధోఃకస్య కృతిరేషాన నన్దినీ.

కావ్యగుణ రసాస్వాదః కృతోఽనేనవ్యానుత్తమః
సశబ్దధ్వనిమర్మజ్ఞో దాసో నారాయణః సుధీః.

మాధుర్యస్య పరాం కోటిం నితరాం ప్రాపయన్ బుధాఽ
లోకేస్మిన్ సతతం శుభ్రాం పరమాం కీర్తిమాప్నుయాత్.

హరికథ

కీ॥ శే॥ అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిచే వ్రాయబడినది.

(1911 విరోధికృత్ సంవత్సరాది సంచికనుండి)

ఆస్తిక్యమును ధర్మాధర్మములను సర్వజన మనోరంజనముగ నృత్యగీత వాద్యములతో నుపన్యసించుట హరికథయనబరగు. అట్టి యుపన్యాసకుడు కథకుడనబడును. దైవభక్తియు సత్యము భూతదయయు హరికథయందలి ముఖ్యాంశములు. దేవుని గొల్చి తరించిన ప్రహ్లాదాది పరమ భాగవతుల చరిత్రములను సావిత్రి ప్రముఖ పతివ్రతా చారిత్రములను హరిశ్చంద్రాది వీర చరితములును దెల్పినచో మంచి యభివృద్ధి యగునని వాల్మీకి వేదవ్యాసుడు మొదలగు మహర్షులు కావ్య పురాణేతిహాసంబుల బన్నిరి. నారదుడు దొట్టి పరమ మునులు భగవన్నామ సంకీర్తనము సేయుచు నాడుచు పాడుచు లోకులం దరింపజేసిరి.

శ్లో. వీణావాదన తత్వజ్ఞో శ్రుతిజాతి విశారదః
తాలజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గంనియచ్ఛతి.

అను యాజ్ఞవల్క్య స్మృతి వచనానుసారముగ యోగముచేతను సంగీతముచేతను దక్క వేరు మార్గమున మోక్షము సాధింపరాదనియు యోగముకన్న నిరపాయమగు సంగీతావలంబనముచేత,

శ్లో. గాయం శ్చరిత్రాణి రథాంగపాణేః
నృత్యన్నిరస్తాఖిల కర్మబంధః
నిరంకుశ స్సర్వ సమో విరాగీ
కైవల్య మభ్యేతి ముకుందభక్తః॥

అను నారద స్మృతిప్రకారము సర్వవస్తువులయందు వాసుదేవభావనచే మనోవాక్కాయ కర్మములచే దేవుని భజించుచు సర్వజనులకు దైవభక్తిని బోధింపదగు మోక్షసాధనము సంగీతముకన్న వేరులేదని రూఢిగ దెలిసిన పురందర విఠలాది వాగ్గేయకారులయిక్కలియుగమున గీత ప్రబంధములు విరచించి యాడుచు పాడుచుం బరుల దరింపచేసి కామతరించిరి.

శ్లో. తస్యగీతస్య మాహాత్మ్యం కే ప్రశంసితు మీశతే
ధర్మార్థ కామమోక్షాణా మిదమేవైకసాధనమ్।

అను శాస్త్రమునుబట్టి వాగ్గేయకార సత్తముడగు వాల్మీకిమహర్షి శ్రీమద్రామాయణమును గీత ప్రబంధ మొనరించి కుశలవులచే జగదాహ్లాదకరంబుగ ప్రదర్శాయుగంబున పాడించెను. భరతమునిప్రముఖుల నాదికాలమున "శివస్తుతౌ ప్రయోజ్యాని మోక్షాయ విదధే విధిః" అని బ్రహ్మరచితములగు మన్దారికాది గీతములను శివసన్నిధిం పాడిరి. కలియుగమునందుప్రాచీనులలో సుప్రసిద్ధులగువాగ్గేయకారులు జయదేవుడు గీతగోవిందమును, నారాయణతీర్థులు శ్రీకృష్ణ లీలాతరంగములును, దీక్షితులు కృతులును విరచించిరి. ఆంధ్రభాషయందు గూడ క్షేత్రియుడు, రామదాసు, త్యాగరాజు, సుబ్రహ్మణ్యకవి, గోగులపాటి కూర్మన్న మొదలగు మహానుభావు లుభయతారకముగ గీతబంధముల గావించి ప్రఖ్యాతి వడసిరి. కొద్దికాలమునుండి మహారాష్ట్రము మొదలగు పెక్కుదేశంబులలో సంగీత సాహిత్య విశారదులు కొందరు జీవనార్థమై కథకవృత్తి నవలంబించి హరిభక్తవేషంబుల ధరించి దైవభక్తిని ధర్మాధర్మములను జనులకు బోధించుచు పౌరాణికులు కథకులు భాగవతులు దాసులు మొదలగు సంజ్ఞలం బరగుచున్నారు.

శ్లో. విష్ణుభక్తా ఏవ విప్రా నానా వేదవిదా అపి.

అను స్మృతివాక్యము చొప్పున మూఢాది కథ

కులం దలంచి బ్రాహ్మణేతరులుగూడ కథకుతై యుచిత సత్కారములు వడయుచున్నారు. హరి కథాశ్రవణము వలన శ్రోతలకు నిఖిల శ్రేయోభి వృద్ధియగును. కథకులకుగూడ ధర్మార్థకామ మోక్ష ములు లభించును. శ్రుతి స్మృతి విజ్ఞానము, శబ్దానుశాసనజ్ఞత, అభిధానప్రవీణత, ఛన్దఃప్రభేదవేది త్వము, అలంకార కౌశలము, రసభావపరిజ్ఞానము, దేశస్థితిచాతురి, నానాభాష వైశద్యము, సర్వ కామి విశారదత్వము, కలాశాస్త్రనైపుణి, తూర్య త్రితయచాతుర్యము, వ్యాఖ్యశారీరశాలిత, లయ కాల కలాజ్ఞానము, ప్రభూత, ప్రతిభోద్భూత భాక్త్వము, సుభగగీయత, దేశీయరాగాభిజ్ఞత్యము, వాక్పటుత్వము, సభావిజయ సామర్థ్యము, రాగ ద్వేష పరిత్యాగము, ఉచితజ్ఞత, సార్ద్రిత్వము, అనుచ్ఛిష్టోక్తి నిర్బంధము, నూత్నధాతు వినిర్మాణ దక్షత, పరచిత్త పరిజ్ఞానము, ప్రబంధప్రగల్భత, ద్రుతగీత పరచనానైపుణి, పద్యాంతర విదగ్ధత, త్రిస్థానగమనప్రౌఢి, వివిధాలప్తి నిపుణత, విశేషావధానశక్తి, రమ్యరూపము, స్వేచ్ఛాసంచారము, స్వతంత్ర జీవనమును, వాగ్గేయకారుడగు నుత్తమ కథకుని లక్షణములు.

సీ. ఘనశంఖమోయన గంభంబు పూరించి
మేలుగ శ్రుతిలోన మేళగించి
నియమము తప్పక సయఘనంబుల
బెక్కురాగ భేదంబుల రక్తిగొల్పి
బంతులెగిర్చినపగిది కాలజ్ఞతన్
జాతిమూర్ఛనలొప్ప స్వరము పాడి
చక్కని నృత్యము సర్వరసాను
కూలంబుగాగ నభినయంబుచేసె
స్వకృత మృదు యతుగాన ప్రబంధసరణి
వివిధ దేశంబులం బిన్న పెద్దలుగల
బలుసభల హరిభక్తి నుపన్యసింప
లేని సంగీత కవితాభిమానమేల.

★

With the Compliments

of

Best & Company Private Limited

MADRAS & VIJAYAWADA.


మా గు రు దే వు లు

— శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతులు

శ్లో॥ శ్రీనారాయణపాదపద్మ మకరందాస్వాద నేందిందిరమ్।
శ్రీరామామితనామసచ్చరిత సద్బోధామృతా ధ్యాత్మికమ్
శ్రీ వేదాంతవిడాదిభట్టసుకులక్షీరాబ్ధిశీతత్విషమ్।
శ్రీ నారాయణ దాసవర్యమనిశమ్ శ్రీమద్గురుమ్ తం భజే॥

ఉ॥ వేయిఱకేలమాటలుకవిత్వముగానమునాదిభట్ట నా
రాయణదాసు సొమ్ము కథకాగ్రణి యాతడు తన్మనోజ్ఞశం
ఖాయుతకంఠమౌర ! సభిగా వినవో వొక క్రొసుమేర వా
యాయతకీర్తి సుందరు, ధరామరు,మద్గురు వాక్రయించెదన్.

సమాజసంగీత సాహిత్య కోవిదులు, మహాకవి సార్వభౌములు, బహుభాషావేత్తలు, భావ రాగ, తాళసర్వస్వజ్ఞ ప్రబంధ కల్పనా సమంచిత పంచ ముఖీశ్వరస్తోత్ర సమాస్రావధాన ధురీణులు, స్వవిరచిత నానావిధానేక సంస్కృతాంధ్ర కావ్యోత్తమ సంపాదిత సంపూర్ణ యళళ్చంద్రికాధవళిత దళదిళవకాశులు హరికథాగాన వాగనుశాసనులు, భాగవత శిఖామణులు, హరికథాగాయకులకు భుక్తి



ముక్తులను ప్రసాదించిన నిత్యానందమూర్తులు, కాళ్యాయసీకటాక్ష విభవలబ్ధజ్ఞానధనులై మోక్ష సామ్రాజ్య మలంకరించిన—

" హరిదాస జగద్గురు "

శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాస సద్గురు పాదులుమాకుగురువర్యులు. వారుహరిదాస జగత్తుకే గురువులు. కాని వారు " నాశిష్యుడని " నన్ను చెప్పుకోవాలని నా ఆశయం. ఆ మహాద్భాగ్యం కోసం చేసిన నా తపస్సు ఫలించింది. ఆ ఫలమే నా జీవిత కుసుమానికి పారిజాత సౌరభాన్ని ప్రసాదించింది.

గురువుగారంటే సంగీతసాహిత్యాలు మూర్తీభవించిన "ఝంఝావ సరస్వతి". వారు కథకు నిలబడి చెపుతూంటే సర్వశాస్త్రాలు, కళలు నవరస సమ్మేళనం పొంది ఆకాశగంగా ప్రవాహాన్ని పోలిన గాన రసంతో పెల్లుబుకుతూ సాక్షాత్తూ పరమాత్ముని విశ్వరూపాన్ని తలపుకు తెచ్చేది, వారికంటే వయస్సుచేత షుమారుముప్పైయేళ్లుచిన్న వాణ్ణి. శ్రీవారి వారికథాకథనం కాకినాడ సరస్వతీ గానసభలో మొట్ట మొదట విన్నాను. ఈకథాకథన వ్యాసంగం కూడ చేస్తూండడంచేత నాటినుండే శ్రీవారి శుశ్రూషకు కంకణం కట్టుకొన్నాను. కాకినాడలోనే వారి బసలో చేరి, ఒకటి రెండు మూడుసంవత్సరాలు దసరాసభలకు వరుసగా వెళ్ళి మా గురువుగారికి సర్వోపచారాలు చేశాను. ఐతే ఏం, నాకు వారు గురువులేకాని నేనింకా వారికి శిష్యుణ్ణి కాలేదు. శ్రీవారి పరిచర్యకు శ్రీ వారి సోదరులు శ్రీ పేరన్నగారు నన్ను నియమించారు. మూడుసంవత్సరములలో శ్రీ వారి కృపాకటాక్షం నాపై ప్రసరించినది. నాటినుండే " శ్రీవారికి ప్రియశిష్యుణ్ణి " అని నేను సగర్వంగా చెప్పుకోవడమేగాక శ్రీ వారికి సైతం నాపై పుత్రవాత్సల్యం ఏర్పడింది.

ఇంకేముంది? కాకినాడనుంచి విజయదశమి దర్శనానికు విజయనగరం ప్రయాణం. గురువుతో శిష్యుడు కదా! గురువుగారింటికే సరాసరి వెళ్ళాం. పంక్తిని భోజనంపెట్టి లాలించి మన్నించారు. శ్రీవాజపేయాజుల సుబ్బయ్యగారు అంతకు పూర్వమే శ్రీ వారికి శిష్యులుగా ఉన్నారు. మా ఉభయులకు విజయనగరం సంగీతకళాశాలలో కూర్చోబెట్టి ఆ విజయదశమి నాడే ఆనందమానందమాలించినన్ బాల : అనేకీర్తన ఆరంభించారు. ఇచట బాల! అంటే ఈ రామాయణం శ్రీమతి గురుపత్నికి అంకితం చెయ్య బడింది.

ఐతే గురుపంక్తిని భోజనం అల్లుళ్లుగా ఎన్నాళ్లు చెయ్యడం? ఇది నాకో పెద్ద సమస్యగా తోచింది. మహారాజావారి సత్రం పద్దులోగాని హోటల్లోగాని తినడానికి నాకిష్టం లేదు. నే నంతకు పూర్వం పేద విద్యార్థినే గనుక " ఉపనయనం నాటి మాట ఉన్నదిగదా" అని మాధుకరానికి బయలుదేరాను. దీనికి ముందు గురువనుజ్ఞతీసికోలేదు, మధ్యాహ్నం పండ్రెండు గంటలవేళ మాధుకరం లభించింది. ఆకస్మికముగా సుబ్బయ్యగారు నన్ను బజారులో కలిసికొని గురువుగారు "నిన్ను వున్నవాణ్ణి ఉన్నట్టు రమ్మన్నారు" అన్నారు ఏదో కొంప మునిగిందని ఆ " భీతిక " రూపంలోనే వెళ్ళాను. వారిని చూడటానికి భయపడ్డాను. వారు నన్ను చూచి ఒక చిరునవ్వు నవ్వి, "అయ్యకోనేటి గట్టున ఉన్న అన్నార్తులకు ఆ ఆహారము పంచి రమ్మని" ఆజ్ఞ చేశారు. ఆలాగే చేసి వచ్చాను-ఆనాటి నుండి గురువుగారితోపాటు సహపంక్తినే భోజనం: వారేది తింటే అది. అహోరాత్రాలు వారిసాహచర్యమే. వారే నా ఉపాస్యదైవం. రెండో ప్రపంచంతో నాకు సంబంధం లేదు.

నిత్యం బ్రహ్మముహూర్తంలో లేచి అనుష్టానం పూర్తిచేసికొని భాగవత పారాయణం చేసికొనే సమయంలో గురువుగారు "రారా" అనేవారు. ఉభయులం గోష్ఠీరంతో " కాఫీ సేవించి కాలేజీకి బయలుదేరే వాళ్ళం. అప్పటికే సుబ్బయ్యగారు

వచ్చిఉండేవారు. ఒకరు గొడుగు ఇంకొకరు పుస్తకం పట్టుకొని వెడుతూంచే గురువుగారు ముందు నడిచేవాడు. వాల్మీకివెంట కుశలవుల్లాగ రామాయణగానం, లేదా కథాప్రసక్తులతో ముచ్చటలు చెపుతూ మమ్మల్ని మా గురువులు మురిపింప చేసేవారు. అంతేకాదు. మొట్ట మొదటిరోజున తప్ప మాకెన్నడూ మాగురువుగారు కూర్చోబెట్టి పాఠం చెప్పలేదు. కాలేజీకి వెళ్ళివస్తూ దారిలో పాయం కాలం ఘంటస్తంభం దగ్గర నిలబెట్టేవారు. సమస్త కాళ గతుల్లోను నృత్యం చేయిస్తూ నిత్యం బజారులోనే పాఠం చెప్పేవారు. రోజు జనం తండోప తండాలుగా విరగబడి చూస్తూ ఉండేవాళ్ళు.

మధ్యాహ్నంవేళ కాలేజి నుండి ఇంటికి వచ్చి భోజనం చెయ్యబోతూ గురువుగారు "శంభో" అని రోదసి పిక్కటిల్లేట్టుగా పలికేవారు. ఆ విధివారందరికి అది దాసుగారి భోజనసమయం అని గుర్తుకొచ్చేది. వారి "శంభో" అన్న పదం విన్నవారి హృదయాల్లో నేటికి ప్రతిధ్వనిస్తుంటుంది.

సంగీతకళాశాలలో వినాయక చతుర్థికి నవరాత్రులు జరిపి స్వామిని ఊరేగించేవాళ్ళం. ఆ ఉత్సవంలో విజయనగరం వీధుల్లో నృత్య సహితంగా గానం చేసేవారు. నేను సుబ్బయ్యగారు సహకార గానం చేస్తూంచే శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు ఫిడేలు వాయించేవారు. చూచే వాళ్ళకు దేవలోకవైభవాన్ని గుర్తింపజేసేది. అది కన్నవారికి విన్నవారికి ఎప్పటికి మధురస్మృతిగా నిలచిపోయే సన్నివేశం.

శ్రీ సుబ్బయ్యగారికి నాకు " రామాయణం " ఆరు కాండలు ఆరు కథలుగా పూర్తిగాచెప్పి మా ఉభయులకూ "రామాయణ సోదరులు" అనే నామకరణం చేశారు. నాటినుండి మాసోదరుల సహకారగానం గురువుగారి కథకు తప్పకుండా వుండేది.

మదరాసు అఖిలభారత కాంగ్రెసు మహాసభలు జరిగినప్పుడు సంగీత శాఖకు శ్రీ కొమ్మిరెడ్డిసూర్యనారాయణమూర్తి నాయుడుగారు అధ్యక్షులు. మాగురువుగారు సభాప్రారంభకులుగ వెళ్ళినారు. ప్రారంభసమయమందు అప్పటి కప్పుడే రచియించిన ఈక్రింది గేయమును మాగురువుగారు పాడుచు పాడుచు మాచేతగూడ పాడించిరి.

అమృత వాహిని — ఆదితాళము

వాగ్దేవీకృపయా నికాంతం ॥వా॥

1) సర్వశారతీయాఅపరస్పరమైక్యామోదంకాం
ఉర్వీమండల అఖిలజనా ఉత్తమన్యపేణపాల్యం
కాం ॥వాగ్దేవీ॥

2) దృ॥ప్రతివత్సర మీసభాగ్గాన పత్తనేషుజాయన్తాం
సతత మానేతు శీతనగం సత్సంగగుణాగీయం
కాం ॥వాగ్దేవీ॥

ఈ గేయమును మాగురువుగారు గంభీరమయిన కంఠనాదముతో శంభో ! అని పై షడ్జమస్థాయిలో నాదమును పూరించుసరికి శ్రోతలందరు ఆశ్చర్య చకితులై బ్రహ్మానందమున నోలలాడిరి.

తరువాత శ్రీ వేపా రామేశం పంతులుగారింటికి ఉభయులం వెళ్ళాము. రామేశం గారునన్ను చూపించి "నీ శిష్యుడు భోజనానికేనా?' అన్నారు. వెంటనే నాచేత అక్కడి కక్కడే నృత్యసహితంగా గానం చేయించి లోలోన మురిసి పొయ్యారు. రామేశం గారిని " ఏం " అని హుంకరిస్తూప్రశ్నించారు. మదరాసులోని ప్రముఖ సహకారసభల్లో గురువుగారితో సహకారగానం చేశాను.

శిష్యులం కేవలం సహకారగానం చెయ్యడం మాత్రంకాదు. కథకుముందు స్వచ్ఛంగా మంచిగంధం అరగదీసి శ్రీవారి భుజాలకు వక్షస్థలానికి అలదాలి. వారు శిఖలో పువ్వుధరించి మెడలో మాలవేసికొని కథకు బయలుదేరేవారు.

గురువుగారు పిఠాపురంలో ఒక్కమారుమాత్రం రామాయణం పూర్తిగా నెలరోజులు గానంచేశారు. సభలో నిత్యం శ్రీ వీణ సంగమేశ్వరశాస్త్రిగారు, దెందుకూరు నరసింహశాస్త్రిగారు, శ్రీపాద లక్ష్మీ నరసింహశాస్త్రిగారు మున్నగు ప్రముఖ మహా విద్వాంసులు కథాశ్రవణంచేస్తూ ప్రశంసలు పలుకుతూ మాగురువుగారిని అభినందిస్తూంటే వెనుక సహకారగానంచేసే నేను బ్రహ్మానందంతో ఉట్టూత లూగేవాణ్ణి.

గురువుగారిదగ్గర అన్నగారు సుబ్బయ్యగారు నేను అన్నికథలు వల్లించాం. కాని గురువుగారి 'జానకీశపథం' వేరుతోవ్రాసిన ఉత్తరరామాయణం మాత్రం గురువుగారి ఆజ్ఞతోనే, వేరు రాగాల్లో వల్లించుకున్నాం. అది ఎవ్వరికి కొరుకుడు పడేది కాదు. ఆ కథంతా మేళకర్త రాగాల్లో స్వరపరుప బడినది. గురువుగారైనా ఆకథను వాడిషష్టిపూర్తి ఉత్సవంలో విజయనగరంలో అయ్యకోనేరుగట్టున (ఆంజనేయస్వామి ఆలయంలో) ఒక్కమారే చెప్పారు.

గురువుగారు "ఆట పాట మాట మీటలమేటి" గా ప్రసిద్ధినందారు. సంగీతం అంటే నృత్యగానాలతో రూపొందాలని వారి అభిప్రాయం. వారికి ఒక్కవీణతప్ప యేవాద్యం నచ్చేదికాదు. నాకీ గాత్రధర్మంలో ప్రమాదం రాకపూర్వం అంటే రైలుప్రయాణంలో నిప్పురవ్వపడి గాత్రం చెడక పూర్వం శాస్త్రబద్ధంగా స్వేచ్ఛగా నృత్యగానాలు చేసేవాణ్ణి. కాబట్టే గురువుగారిదృష్టిలో చిరకాలం నిలువగలిగాను.

మైసూరుమహారాజావారు బహూకరించినవీణను మాగురువుగారెంతో ముచ్చటతో వాయిస్తూవుండేవారు. వీణావాద్యంఅంటే వారికెంతోప్రీతి. గురువుగారికి కథల్లో ప్రక్కవాద్యాల్ని గూర్చి ఎక్కువగా అత్యం ఉండేదికాదు. మైసూరు వీణవాయిస్తూ మైసూరుసభల్లో పుదుకోట దక్షిణామూర్తిపిళ్ళైగారు తమకథకు ప్రక్కవాద్యంగా వాయించిన మృదంగవాద్యాన్ని ప్రశంసిస్తూ రెండుమూడు మారులుచెప్పారు. రెండుచేతులతో రెండుతాళాలు, రెండుపాదాలతో రెండుతాళాలు వేరువేరుగావేస్తూ నోటితో మరొకతాళంతో పాడుతూ తుదకు ముక్తాయిలో ఐదు తాళాలను కలిపేవారు. దీనినేవారు పంచముఖేశ్వరతాళం అనేవారు. వారికి వీణావాద్యంమీదఉండే ప్రీతిచేతనే ప్రతికథలోను శ్రీ వేరి రామమూర్తిగారి వీణావాద్యాన్నిమాత్రం తప్పక ప్రక్కవాద్యంగా ఉంచేవారు.

ఒకప్పుడు గురువుగారు తునిలో కథచెప్పినపుడు సహకారగానానికి నేను వెళ్ళాను. అప్పటికి వారి కథల్ని వారిసన్నిధిలో చెప్పుకోకుండా కొంత మంది అపభ్రంశంగా గానం చెయ్యటం మొదలు పెట్టారు. అలాంటివాళ్ళకు రిజిష్టరునోటీసులిచ్చి కొన్నికథల్ని సగంలోకూడ నిలిపివేయించారు. అలాంటిఘట్టంలో తునిలో నన్ను ఒకకాగితము తెమ్మని "అధికారంగా ఉల్లాకు"ను (అనగా సర్టిఫికెట్) వ్రాసి సంతకముచేసి నాకు ప్రసాదించారు. అదేనావిద్యకు స్నాతకోత్సవం. అది 11-11-1988 వ తేదీ ఏ విశ్వవిద్యాలయ పట్టానికి లేని గౌరవం దీనికుందని నాకనుగ్రహించారు.

తుదకు గురువుగారి వజ్రోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లుచేస్తూ విజయనగరంవెళ్ళి శ్రీవారిని దర్శించాను. సుస్తీగాఉండి నేను సమర్పించిన ఒక్కకమలాఫలంతోనస్వీకరించారు. తాము తెనిగిస్తున్న "లలితా సహస్రనామావళి" లోని తుది రెండు నామాలకు నాచేత తెనుగువ్రాయించి పూర్తిచేశారు. ఆ దివ్యతేజోమయమైన కీర్తిమాత్రం ఇక్కడ స్థిరపడింది. శ్రీవారు కన్ను మూశారు. ఆ విచారమదొక సాగరం. నాటినుండి పుష్య బహుళ పంచమి గురారాధన పర్వమైంది.

మధ్వశ్రీ కాశీకృష్ణాచార్యులుగారు చేసిన నామకరణంతో "శ్రీనారాయణదాస హరికథా గాన కళాపరిషత్తు" స్థాపింపబడినది, శ్రీవారి ఆరాధనోత్సవాలు వైభవంగా జరుపబడడమే కాదు. విజయవాడ సత్యనారాయణపురం శివాలయావరణంలో శ్రీనారాయణదాస గురువర్యుల విగ్రహం ప్రతిష్ఠింపబడింది. సుమారై దడుగుల శిలావిగ్రహం. వైదికమంత్రోక్తంగా ప్రతిష్ఠించడమైనది. తెనాలి వాస్తవ్యులు శ్రీభాగవతుల అన్నపూర్ణయ్య శాస్త్రిగారు అష్టోత్తర శతనామావళితో గురుపూజాకల్పం వ్రాసియిచ్చారు. గుంటూరుజిల్లా వేమూరు వాస్తవ్యులు నాకు మంత్రోపదేశ మొసంగిన గురుమహోదయులు శ్రీకురుగంటి వేంకటరమణ శాస్త్రిగారు యంత్రోద్ధారం అనుగ్రహించారు. గుంటూరులోని శ్రీకళ్యాణానందభారతీ మాంతాచార్య జగద్గురువులు విగ్రహప్రతిష్ఠనాటి మహోసవను దిగ్విజయముగా నిర్వహించారు. మా గురుపూజయే మాకు ఇహపర సాధనం.

మా గురువర్యులు ధరించిన మంచిగంధపు పాదుకలు, వారి కాలగజ్జలు చిరుతాళములు చేతికర్ర నేటికి మాయింటిలో మా పూజాపీఠాన్ని అలంకరించి వున్నాయి. మా గురుపూజయే మాకు పడుగడ.

ఇట్లు

The Vizianagram Co-Operative Bank Ltd., No. 1358,
VIZIANAGRAM.

Established in 1914.

Authorised Share Capital :	Rs. 10,00,000
Paid up share capital :	7.33 lakhs
Number of members 'A' class :	7455
" " " 'B' "	1100
" " " 'C' "	5358
Borrowings	21.1 lakhs
Reserves	2.8 lakhs
Advances	24.9 lakhs

Accepts all kinds of Deposits.
Encourage Thrift amongst its members.
Transacts all kinds of modern Banking Business.

Accepts Fixed Deposits at

For 6 months	5%
" 1 year	5½%
" 2 years	6%
" 3 years	7%
" 5 years	7½%

[Sd] G. B. Narayanamurty, B. A., LL, B,,
Advocate, President.

శ్రీ నా రా య ణ ది వా సు గా రి ర చ న లు

యక్షగాన హరికథలు (ముద్రితములు)

1. శ్రీ హరికథామృతము (సంస్కృతము)
2. జానకీ శపథము
3. రుక్మిణీ కల్యాణము
4. మార్కండేయ చరిత్రము
5. హరిశ్చంద్రోపాఖ్యానము
6. సావిత్రీ చరిత్రము
7. అంబరీషోపాఖ్యానము
8. భీష్మ చరిత్రము
9. గజేంద్రమోక్షము
10. ప్రహ్లాద చరిత్రము
11. యథార్థరామాయణము
12. గౌతమ్మ పెండ్లి (నాటు తెలుఁగు)

అముద్రితములు

1. చాతుర్వర్ణ్యసాధనము (సంస్కృత)
2. స్వీయచరిత్రము (తెలుఁగు)
3. చాటు రచనలు ,,
4. లలితాసహస్రనామావళి ,,

మొదలగునవి.

హరికథేతర కృతులు (ముద్రితములు)

1. శాతకమ్
2. శతీశతకమ్
3. రామచంద్రశతకము

} సంస్కృత రచనలు.

1. పాటసారి
2. శివ, ముకుంద, సత్యవతి శతకత్రయము
3. మృత్యుంజయ శతకము
4. సూర్యనారాయణ శతకము
5. "రెంటక్రాపువుదు తిండిమెట్టంటువేల్ప" అను మకుటముగల "వేల్పువంద"
6. వెన్నుని వేయివేర్లవినకరి (విష్ణుసహస్ర నామావళికి అచ్చతెలుఁగు అనువాదము)
7. క్రమొక్కుబడి (బుక్ సంగ్రహము)
8. వేల్పుమాట (భగవద్గీత)
9. నూఱుగంటి (నూఱు చిన్నకథలు)
10. మేలుబంతి
11. సారంగధర నాటకము
12. నవరసతరంగిణి (విమర్శనగ్రంథము)
13. జగజ్జ్యోతి (రెండుభాగములు)
14. సీమపల్కువిా (నాటు తెలుగునిఘంటువు)
15. మన్కిమిన్కు (వేదములోనున్న ఆయుర్వేద సూత్రములకు నాటుతెలిగింపు)
16. ఉమర్ ఖయామ్ (పారశీకాంగ్ల పద్యములకు సంస్కృతమునను, నాటు తెలుగునందును అనువాదము)
17. అచ్చతెలుఁగు పల్కుబడి
18. లయకాడు



Adichattla Narayanadas
Principal,
Sri Vijayarama Gajapathi Raju.
Vizianagaram.

శ్రీ నారాయణదాసు

— శ్రీ శివశంకరస్వామివారు

1

1905 సంవత్సరమున "శబ్దార్థచంద్రిక" అను నిఘంటువులో అభిప్రాయము లిచ్చిన పండితులలో ఆదిభట్ల నారాయణదాసుగారి పేరు ప్రథమ పర్యాయము చూచితిని. ఆ వత్సరమే మాపాఠ్య గ్రంథములో "కాటసారి" అను ఖండకావ్యము చదివి తత్కర్త ఎవరని ప్రశ్నింపగా నారాయణ దాసుగారని తెలిసినది. ఈవిధముగా వారి నామ ధేయము తెలియవచ్చినది.

1916 లో వారి సందర్శనము లభించినది. తెనాలిలో బాలికా పాఠశాలలో దాసుగారు "రుక్మిణీకల్యాణము" హరికథ చెప్పినారు. అది వరలో విన్నహరికథలకును దీనికిని ఎంతో భేద మున్నది. అన్యులగ్రంథముల నాధారము చేసికొని కథకులు కాలక్షేపములు చేసెడివారు. వీరో స్వర చిత గ్రంథమునే చెప్పినారు. రుక్మిణీకల్యాణములో గద్య పద్య గేయములు ప్రౌఢముగా నున్నవి. దాసు గారు సంస్కృతాంధ్రములలో విద్వాంసులని విస్పష్ట మైనది.

అంతే కాక వారు కథలో సందర్భోచితముగా షేక్స్పియర్ మొదలగువారి పంక్తులను, పార్శీ భాషలో గజల్ ప్రభృతులను మధురముగా పలు కుట మనోరంజనము కావించినది.

దాసుగారి గానవిద్యా ప్రావీణ్యము గాఢమై నది. ప్రాచీన సంప్రదాయమునే కాక నవీన విధా నములనుకూడ వారు సరసముగా ప్రదర్శించినారు. అన్నిగంటలసేపును ముగ్దుడనై తిని.

దాసుగారు ఉన్నత దేహులు; ఒడ్డుపొడవు సమ ముగా కలవారు, స్ఫురద్రూపి, నేత్రములు నాసిక పెదవులు ప్రస్ఫుటములు. చిరునగవుతో నాట్యము చేయునప్పుడు, గంతు వేసినప్పుడు, శంభో అని మహానాదము చేసినప్పుడు ఎల్లరు తన్మయులుకాక తప్పరు. దాసుగారి నృత్యనాట్యగానములు అద్వి తీయములు.

అప్పు డప్పుడు రాజమహేంద్రవరము మొదలగు ప్రదేశములలో వారిని చూచుచుండెడి వాడను. 1981 లో గుంటూరు నగరమున జరిగిన మహా సభలో గానకళా సభాధ్యక్షులుగా దాసుగారిని ఆహ్వానించితిమి. వారు వచ్చినప్పుడు అన్ని సదు పాయములు నేను వారికి సమకూర్చ గలిగితిని. ఆరోజులలోనే వారితో సంభాషించుట సంభవించి నది. వాక్చమత్కృతిపరిహాసము రంజనము మొద లగు సరసగుణములు వారియందు సంభృతములని గ్రహించితిని, వారి యుపన్యాసము హరికథవలెనే ఆమోదజనకమై పాండిత్యముతో కూడ ప్రస్ఫుట మైయుండెను.

2

నారాయణ దాసుగారు సంస్కృతమున పాండి త్యము సంపాదించుటకు కారణము ఒకగిట్లు చెప్పి నారు. "సంస్కృత విద్వాంసులు సంభాషించుచుం డగా దాసుగారు సంస్కృతమున వారికి ప్రతివచన మిచ్చిరట. అందు వ్యాకరణదోష ముండుటచే విద్వాంసులు మందహాసము చేసి, సంగీత విద్వాం సులు సంస్కృతమున జోరబడుట సముచితము కాదు అని హేళన చేసిరట. దానిపై దాసుగారు సంస్కృతము విశేషశ్రద్ధతో అభ్యసించుచు "శబ్దేందు శేఖర" గ్రంథముకూడ స్వయముగా అన్వయించు

కొనుచు, పఠించిరట. ఒకవాడు మార్గము వెంట చనుచున్న మహామహోపాధ్యాయ కాశీ సుబ్బ రాయ శాస్త్రుల వారిని మేడపైనుండి దాసుగారు సంబోధించి, ఈపంక్తితాత్పర్యము సరిగా నున్న దా అని అడిగిరట. శాస్త్రులవారు సరిగానున్న దని సమ్మతించిరట. మహోపాధ్యాయ కల్లూరి వేంకట రామశాస్త్రులవారు కూడ స్వయముగా "శబ్దేందు శేఖ" రాది వ్యాకరణ శాస్త్రగ్రంథములను అన్వ యించుకొని పండితు లైనారని ప్రతీతి."

దాసు గారు హరికథ లనేకము రచించి కాల క్షేపములు చేసినారు. వారి వైదుష్యమునకు నిదా నముగా కొన్ని గ్రంధములు నేను చదువుట సంభ వించినది. ఋగ్వేదము లోని కొన్ని కొన్ని సూక్తములను వారు ఆంధ్రీకరించినారు, దీని వలన వారికి వైదిక సంస్కృత మభ్యస్తమని చెప్ప వచ్చును. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశేషించి షేక్స్పియర్ నాటక రంగములలోని ఘట్టములను హృద్యముగా మన భాషలోనికి అనువదించినారు. దీనిని బట్టి వారికి ఆంగ్ల సాహిత్యములో గాఢాభినివేశము కలదని స్పష్టము. ఈ నవరస తరంగిణి'' విశేషవ్యాప్తి చెం దవలసిన గ్రంథము. ఉమర్ ఖయ్యామ్ రుబాయీలు వారు రకరకములుగా అనువదించి రమణీయ గ్రంథ ముగా ప్రచురించినారు. వారికి పారశీక భాషలో కాగుగా ప్రవేశము కలదని చెప్పనొప్పును.

ఈ గ్రంథమును నేను విపులముగా సమీక్షించి వ్యాసము ప్రకటించినాను. Fitz garald చేసిన ఆంగ్లానువాదమును బట్టి అనేకులు ఖయ్యామ్ భావములను మనభాషలోనికి అందించినారు. ఈ కవి 75 రుబాయీలు మాత్రము అనువదించినారు. అవి యైనను మూలమునకు కేవలము సరిపోవునవి కావు. అందొక పంక్తి, ఇంకొక దానియందొక పంక్తి ఈ విధముగా సమకూర్చి ఒకానొక రామణీ యకమును సమకూర్చినాడు. Whin field, Dr. F. Rosem, Dr. Rempis మొదలగు పాశ్చాత్య పారశీకభాషావేత్తలు రుబాయీలు సేకరించి మంచి పాఠము సంతరించినారు. కాని స్వామి గోవింద తీర్థ మహోశయుల అఖండ కృషి మొత్తము 1320 రుబాయీల సమకూర్చి పరిష్కరించినారు ఆదియే ఉత్తమోత్తమ పాఠమని ముసల్మాన్ విద్వాంసులు కూడ అంగీకరించినారు. దానికి సక్రమమైన అను వాదము ఆంధ్రభాషలో రావలసియున్నది.

రుబాయీ అనగా చతుష్పాది అది మన భుజంగ ప్రయాతమునకు సరిపోవును. ఒకప్పుడు నేను భుజంగ ప్రయాతములలో సమగ్రగ్రంథమును ఆంధ్రీ కరించ నెంచితిని, అంతరాయముచే ఆప్రయత్నము ఆగినది.

నేను శ్రీ నారాయణ తీర్థుల వారి వంశ సంజా తుడ నైనను శ్రీ నారాయణ దాసుగారి గాన విద్యా ప్రాభవమును గూర్చి చెప్పుటకు అర్హుడను కానుకాని వారి కవిత్వాదికమును గూర్చి ఆదరము కలవాడను. దాసుగారికి అచ్చతెనుగుమీద పెచ్చు ప్రీతి. అందుచే వారు గ్రంథములు కొన్ని కొన్ని అచ్చాంధ్రములో రచించి నారు. అచ్చ తెలుగు తెలుగు వారికే ముచ్చట కూర్చుట కష్టము. మన ఆంధ్రభాషలో అచ్చ తెనుగు మాటలు నూటికి ముప్పది మూడుపాళ్ళు మాత్రము కలవు. అయినను తెలుగు భాష అని వ్యవహరించుచున్నారు. ఆంధ్ర భాష యనుటయే సమంజసము.

శ్రీనారాయణదాసుగారు ప్రతిభావంతులు. విశిష్ట పురుషులు. ఇన్ని శక్తి సామర్థ్యములు కల వ్యక్తి మరల నుద్భవించుట దుర్ఘటము.

త్వరలో వెలువడనున్నది!

బ్రహ్మచర్య విజ్ఞానము

గౌరవసంపాదకులు
శ్రీపుష్పగిరిపీఠాధీశ్వరులు,
జగద్గురు శంకరాచార్య
అనంత శ్రీవిభూషిత
శ్రీమదభినవోద్దండ విద్యానృసింహ
భారతీస్వామివారు

సంపాదకులు
భారత భాగవత
రామాయణ వ్యాఖ్యాత,
ఉపన్యాస సార్వభౌమ,
బ్ర॥ శ్రీ పురాణపండ రామమూర్తిగారు.

: గ్రంథకర్త :
"రాష్ట్రభాషావిశారద,"
పురాణపండ రాధాకృష్ణమూర్తి

1967 మూల్యము 5రూ

MVRao

బహుముఖ ప్రజ్ఞాశాలి-నారాయణదాసు

— [illegible] ఆదిశేషువు

లోనే పార్వతీపురంలో హృదయాంగమమైన సంగీత ధోరణిలో పాడి, వినిపించి విన్న పెద్దలనూ శ్రోతలను సమ్మోహితులను జేసి నారాయణదాసు "ప్రవేదిరే ప్రాక్తన జన్మవిద్యాః" అన్ననుడికి కార్యకారణమై నాడు. అగవయేట కన్న వారు వైచిత్రి పోచనాకు 'నిన్న' అర్థయు వెరవు తెల్పివైచి నందున "ఆనాటి నుండి ఆడుచు పాడుచు "నీవేరు" చాటుచుంటి నలుకొనల" అని ప్రహ్లాదవరదుడై సింహాచల వరాహ లక్ష్మీనరసింహా స్వరూపుడైన నారాయణుని దాసుడై వేల్పువంద అనే శతకంలో కీర్తించి నారాయణదాసైనాడు. మొదటసూర్యనారాయణ నామాంకితుడై విలసిల్లిన బాలుడు బాల్యమాదిగా భక్తిభావము పాదుకొని నందుననే భీష్మచరిత్ర ప్రహ్లాదచరిత్ర, అంబరీష చరిత్ర, గజేంద్రమోక్షము మార్కండేయచరిత్ర నారాయణదాసు మధుర హరి కథాకథన కల్లోలినీ రూపమున తెలుగు దేశములో నెన్నో అంతరంగములను పునీతము చేసినవి.

నారాయణదాసు ప్రఖ్యాతవైణికుడు, స్పర్ధయా వర్ధతే విద్యా అనీ, కూపస్థ మండూకంలో ఉండకుండా దేశాటనం పండితమైత్రీ విద్యాభివృద్ధికి అవశ్యకములనీ, యువసహజమైన కీర్తి కాంక్షతోటి మైసూరు సంస్థానంలో దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పులంది సన్మానాలందుకొన్నాడు, తర్వాత విద్యలకు నిలయమైన విజయనగరంలో ఆనందగజపతి మహారాజుని విద్యా పరీక్షణ వేళల్లో మెప్పించాడు, తన ఆస్థాన వైణికునికన్న నారాయణదాసే మిన్న అని ఆ మహారాజు గుర్తించి విజయరామగజపతి గాన కళాశాల నేర్పాటుచేసి ప్రధానాచార్య పదవి వహించినట్లు

ఆంధ్రమాత నన్ను గొంత
ఆతరించి యున్న యెడల
ఇంత దూరదేశానికి
పల వలస రావలయును ?

అంటూ కాకాలికంగా ఉత్తర హిందూస్థానంలో ఉన్నప్పుడు బసవరాజు అప్పారాయ కవి, స్వర్గముకంటె మానీయమైన జన్మభూమిని తలచుకొంటూ ఫలకిస్తూ, వైరాగ్యగీతాన్ని ఆలాపిస్తూ తిరిగి జన్మభూమికి రావాలని కలలు కన్నాడు.

గాన సరస్వతి కూడా తెలుగు దేశంలో ఆలంబనము లభించనందున త్యాగరాజ రూపంలో కావేరీ తీరంలో అవతరించి, కర్ణాటక సంగీతాన్ని వెలయింపజేసి రామనామామృతాన్ని పంచిపెట్టి, నాద బ్రహ్మోపాసన ద్వారా మోక్షానికి రాచబాట నేర్పరచి తనివి తీరక, మరొక్కసారి యత్నిద్దామని, సాహిత్య సరస్వతిని తనలో కలుపుకొని 1864 రక్తాక్షి నామసంవత్సర శ్రావణ కృష్ణచతుర్దశినాడు ఆంధ్రదేశంలో అజ్జాడనే గ్రామంలో అవతరించిందా అన్నట్లు కన్పిస్తుంది, నారాయణ దాసు జీవితాన్ని కృషినీ పర్యాలోకనం చేస్తే.

"పుట్టి నేర్చుకొనెనో, పుట్టక నేర్చెనో
యిట్టి బుద్ధి లిట్టి పొట్టివడుగు
పొట్టి నున్న వెల్ల బూమెలు ?

అంటూ వామనుని సరసవ్యంగ్యోక్తుల పింటూ తన్మయులైన బలిచక్రవర్తి అతని యజ్ఞవాటికలో నున్నవారూ విస్మయ చేతస్కులైనారని పోతనామాత్యుడు భాగవతంలో వివరించాడు. ఆ వామనుని చరిత్రనే సుమారు ఐదారేండ్ల పిన్నవయసు

నియమించినాడు. నారాయణదాసు స్వాతంత్ర్యమున కీ పదవి బంధముకాలేదు, ఆయన నాదోపాసనచే తరించి అసంఖ్యాకులైన శిష్యులు తరించునట్లు చేయుటకు అవకాశము కల్పించింది.

నారాయణదాసు నాట్యశాస్త్రవేత్త.స్వతహ్గంలో ప్రజ్ఞా పారమ్యము నందినవాడు. ఆటా పాటా అంటే ఈయనకు గల ఆసక్తి వేళాపాళాచోటూ మరచునట్లు చేసేవని ఎన్నో కథలు వ్యాప్తిలో ఉన్నాయి. శిష్య వాత్సల్యంలో ఈయనకు సాటి ఎవరూ ఉండరని కూడా ప్రఖ్యాతి ఉంది.

నారాయణదాసు పుంభావసరస్వతి. సంస్కృతం, ఆంధ్రము పారసీకం, ఆంగ్లము మొదలైన భాషలను ఆపోసనముగా గ్రహించి పుక్కిటనుంచుకొన్న అగస్త్యుడు. విద్వత్కవి. తారకం హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి వీరు మిగిలిన జన్మను పండితుల మెప్పు పొందినవారు, ఋగ్వేదాన్ని స్వరసహితంగా అచ్చ తెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్ని, మంత్ర మహిమనీ తెలుగు వారికి చూపరిచిన ప్రజ్ఞా దాక్షిణ్యశాలి. నారాయణదాసుగారి అపార ప్రజ్ఞలన్నీ ఒక ఎత్తు, హరికథా కథన నూతన సంవిధానం రూపొందించి ప్రచారం చేయడం ఒకఎత్తు,అత్యంతాకర్షణీయమై, రమణీయమై, కళాత్మకమైన ఈసాధనము సంగీతాన్ని, సాహిత్యాన్నీ, నృత్యాన్నీ రంగరించుకొని నారాయణదాసు కృషిఫలితంగారూపుదిద్దుకొన్నది. అందుచేతనే ఆయన హరికథా పితామహుడైనాడు, కవిగా, పండితుడుగా, వైణికుడుగా హిమాలయశృంగసదృశమైనప్పటికీ ఈయన "శంభో" అన్న నాదంతో హరిదాసుగా అందుకొన్నకీర్తి కైలాస శిఖరిలా ఉత్తుంగ మైంది. భక్తి భావాన్ని, ధర్మాన్ని పండిత పామర రంజకంగా ప్రచారం చేసే అవకాశం కల్పించిన ఈ సాధనం నారాయణదాసుగారికి అనన్య సామాన్య మైన కీర్తిని చేకూర్చింది. వారిని సువర్ణఘంటా కంకణాలంకారాలతో అలంకరించింది. అసంఖ్యాకులైన హరిదాసులకు మార్గదర్శియై వారి భుక్తికీ ముక్తికీ దారి చూపించిన ఉపదేష్టను చేసింది. అందుచేతనే తిరుపతి వేంకట కవులు.

తే. గీ. దాసునారాయణు కు నీతండు వీని
దాసు లెల్లడల గల హరి దాసులెల్ల
రొక్క డందాసులేగాము, నిక్కమీతని
యెడనినాదృతి లేనివాడెవడు బుడమి?

అని ప్రసంగవశంగా, స్వభావోక్తిగా ప్రశంసించారు.

ముసలమ్మ కథలాగా, కూనిరాగాల పురాణంగా సాగే కథాకథన విధానం బదులు నృత్యసంగీతసరస సాహిత్య ధోరణిలో సాగే చైతన్యవంతమైన హరికథ ఒక్క వీరిచేతనే రూపొందింది వీరికి ఆంధ్ర దేశానికీ చిరకీర్తినీ ఈ కళలో ప్రథమ తాంబూలాన్నీ సమకూర్చింది. వినికి పాట్లుపడే శ్రోతలకూ శ్రోతలకూ బడలిక, ఉత్సాహంతో తొణికిసలాడే మనసులతో పారవశ్యంతో కథలో లీనమై విరామసూచనగా దాసుగారితో భగవన్నామ సంకీర్తనలో నిమగ్నమయ్యే భాగవతులు యథాగతాగతంగా నిమిత్తం లేకుండా సాంప్రదాయికమైనవిజ్ఞానాన్నిజనసామాన్యంలో ప్రచారం చేయడానికి ఈవిధానమే అత్యంత ఉపయోగకారి. సత్రయాగాలు రూపుమాసిపోయినట్లున్న ఆధునిక యుగంలో విజ్ఞులకు విజ్ఞానాన్ని అందించే టందుకు వేదికగా కూడా హరికథ కొంతవరకు ఉపకరిస్తుంది.

ఆనందం కల్పిస్తూ పురుషార్థ సాధన కవసరమైన విజ్ఞానాన్ని తెలుగు దేశం నాలుగు చెరగులా పండిత పామరులందరికీ అరవై సంవత్సరాలకుపైగా పంచిపెట్టి సహస్ర చంద్ర దర్శనముచే చరితార్థుడై సిద్ధినందిన నారాయణదాసు మనకు చిర స్మరణీయుడు, సదాస్మరణీయుడు. ★

★ కథాగానవాచస్పతి ★

— శ్రీ బండా కనకలింగేశ్వరరావు

నేను అప్పుడే కాలేజి చదువుల్లో ప్రవేశించిన రోజులు. లోకంపోకడ తెలిసీ తెలియని మిడిమిడి జ్ఞానం. ఉత్సాహం, ఉబలాటం, ఎక్కువ ఊహా పోహాలు, కార్యదక్షత, కార్యసానుకూల సాధనోపాయం అంతకంటె ఏ కొంతో తక్కువ. ఉపాధ్యాయులంటేనే సింహస్వప్నంలా వుండే కాలాన్ని గడచి ఆచార్యులతో సన్నిహితత్వం నెఱపుకొనే కాలానికి ఆ లోకానికి వచ్చాం. ఆ కాలంలో బందరు నోబుల్ కాలేజీ విద్యార్థులలో స్వేచ్ఛ, స్వతంత్రాలోచనా శక్తి, యిచ్ఛ ప్రబలంగా వుండేవి. కొన్ని గురుకుల పద్ధతులు కూడ కాలేజీలో అమలు జరుపబడుతూ వుండేవి. అడగడం తడవుగా అప్పటి అక్కడ ఆచార్యులు ఏ చెట్టు క్రిందనైనా సరే నిలువబడి విద్యార్థుల సందేహాలను నివారిస్తూ వుండే వారు. ఆచార్యులు విద్యార్థులను మిత్రులుగా భావిస్తూ కలసిమెలసి ఆటపాటలలో గూడా పాల్గొంటూ వుండటం కద్దు. కాలేజీ నాటక సమాజానికి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు తోటి విద్యార్థులు. చిన్నప్పటినుండి నాకు లల్లాయి పదాలన్నా, నాటకాలన్నా మహాసరదా. ఏకించిత్తో అభినివేశం కూడా వుండేది.

ఒకనాడు బుట్టయ్యపేట హాలులో "గొప్ప హరికథా కాలక్షేపం" అని ప్రచురించారు. టిక్కెట్టు ఒక రూపాయి అన్నారు. "హరికథను" కూడా టిక్కెట్టు పెట్టుకొని వినాలా' ఇది విడ్డూరమే అనుకున్నాము. మా బావగారైన కొడాలి సుబ్బారావు గారి ప్రోద్బలం మీద టిక్కెట్టు కొని వెళ్ళాం. రాత్రి 9 గం॥లకు కథాగానం ప్రారంభం. ఇరు ప్రక్కలా యిద్దరు వైణికులు. ముక్తేవి శ్రీ రంగాచార్యులవారి మృదంగం. కృతికి రెండు తంబూరాలు. మధ్య కథకులు. ఆజానుబాహువు, అద్భుతమైన అంగసుష్టి, అవయవపుష్టి, మెలితిరిగిన మీసకట్టు, తీర్చినట్లు నాసిక, విశాలమైన కన్నులు, మధ్య పాపట తీసిన నొక్కుల క్రాపింగు. చేతికి బంగరు దండ కడియాలు. ముంజేతులకు సింహతలాటాలు. రెండు చేతుల వ్రేళ్ళకు నాలుగేసి వుంగరాలు, మెడలో బంగారు గొలుసుతో పతకం. కాలికి గండపెండేరం. వంగపండుచాయ పట్టుబట్ట. నడుముకు మంచి పట్టువస్త్రాన్ని బిగించి మెడతో గుచ్చెట్టుకు మించిన చామంతిపూలదండతో నిండైన, కన్నుల పండువైన విగ్రహం. ఎవరో మహాదివ్య పురుషుని చూస్తూన్నానేమో ననిపించింది. ప్రార్థనా శ్లోక పఠన మాత్రాననే నన్ను ముగ్ధత్వ మావహించింది. "మేఘ గంభీర నిస్వనం" అంటే అతిశయోక్తి లేదు ఆ కంఠ ధ్వనికి. "శంభో" అని అందిస్తే నాటకశాల అంతా ఉట్టూతలూగి నట్లయింది. చుట్టూరా వున్న నాటకశాలావరణానికి బాహ్యాంతరాలవున్న ప్రకృతి సర్వమూ నినదించింది. అప్పటికి మనకు అలవాటు లేదు. నిజ మాలోచిస్తే యీనాడు మైకులు వచ్చి గాత్ర ప్రతిభను, పటిమను మంట గలిపేశాయి. నారాయణదాసుగారి గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్‌స్పీకర్లు సహజంగానే అమరి

ఉన్నాయి. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతల కైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం వారిది.

"హనుమత్సందేశము" కథ. కథకులు శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణ దాసుగారు. ప్రక్క వైణికులలో నొకరి పేరు వేఠయ్యగారు. ముక్తేవి క్షీరంగా చార్యులు వయసులో అప్పటికి పిన్నలైనా మృదంగ వాదన ద్రఢిమ అపారంగా కలవారు. కథా గమనం పంచకళ్యాణి అశ్వగతిని పోలి యుండేది. దాసు గారు ఎక్కడికక్కడ తెలుగులో, గీర్వాణంలో, ఆంగ్లంలో, అరబ్బీలో, ఫార్శీలో, తమిళంలో ఉప మానోపమేయాలు, నానుడులు, ఆశుకవితలు విస రుతూ వుంటే వారి బహుముఖ పాండిత్యం వెల్లి విరిసింది. రాగం ధారాళంగా ఆలపిస్తూ, స్వరాన్ని త్రికాలములలోను ప్రస్తారిస్తూ బహు చక్కనైన గమనంతో వైణిక మార్దంగికులకు పరిశ్రమ కల్పించే వారు. ఆ మహాపురుషుని సమక్షంలో ప్రక్కనున్న వైణికులు. మార్దంగికులు, అతి సూక్ష్మరూపులుగా కన్పించేవారు. దాసుగారు సుమారు 250 పొన్న బరువైనా వుండి వుంటారని నా అంచనా. ఇంతటి మనిషి కూడా చక్కని యౌవనవతియైన నర్తకిలా మధ్యమధ్య తళుచుగా నృత్యం చేశారు. లాఘవం, వయ్యారం సమపాళ్ళుగా మిళితం చెందాయి. క్షణంలో లాస్యం, మరుక్షణాన తాండవం. నాట్య శాస్త్ర సమ్మతములైన ముద్రలతో గూడిన అభి నయం. అంతటి నిండైన పురుషవిగ్రహము మా కన్నులకు ఆ క్షణంలో చక్కని ప్రౌఢస్త్రీ వలె కన్పించేవారు. అంత సువిశాలమైన ముఖం మీద భావాంతర్భావాలు నేను నేనని ముందుకు తరిమి కొని వచ్చి ప్రస్ఫుటంగా కన్పించేవి. వాల్మీకి రామాయణంలోని సంస్కృత శ్లోకాలు అనర్గళంగా ప్రవాహ వేగంతో ఉదహరించేవారు. వేదం, ఉపని షత్తులు, శాస్త్రములు, పురాణాలు వీటి అన్నింటి లోనూ వారికి ప్రవేశం వుండేది. అన్నిటిలో నుండి సూక్తులు ఉదాహృత మౌతూ వుండేవి. షేక్స్పి యరులో నుండి యిరువదికి పైగా ఉదాహరణ లిస్తూ వాటిని అతువుగా పద్యాలలోకి ఆంధ్రీకరించే వారు. కాళిదాసు, భవభూతి, భాసుండు, శూద్ర కుడు, హర్షుడు వీరి వీరి నాటకాలలోనుండి సంస్కృత శ్లోకాల నుదహరించారు, అచ్చ తెలుగులో వాటి ననుసరించారు. ఒమార్ ఖయ్యామ్ రుబాయిలను పారశీక భాషలో చదువుతూ, తెలుగు సేతగూడా వినిపించారు. నారాయణ దాసుగారొక విజ్ఞాన సర్వస్వం అనుకొన్నాం. నవ్వించేవారు. క్షణంలో కవ్వించేవారు. ఒకప్రక్క అహంకారం, మరోప్రక్క వినయాతి వినయం....ఇంతలో హను మంతుడు వారధిని దాటే ఘట్టం వచ్చింది. శ్రోతలం అందరం స్వప్నజగతిలో వున్నాం. మా మనోదృష్టికి అపారమైన పారావారం కాన్పిస్తోంది. మేమంతా వానరులమై "రామకార్య నిర్వహణ మెలాగు" అని, యీ అపార వారధి నుత్తరించడ మెలాగు' అనే విచారంలో వున్నాం. దాసుగారు కీర్తన ఎత్తుకొన్నారు. భూచారమును వదలి వారి శరీరం గగనచరమైనట్లు తోచింది. క్షణంలో అంతటి ఆజానుబాహువైన శరీరం ఒక్క గెంతుతో లంక మీదకు దూకింది. వారధి దాటినాడు హనుమం తుడు. శ్రోతలమైన మేమంతా వారితో పాటే వారధి దాటాం. రస తన్మయులమై ఎక్కడివారి మక్కడే కుర్చీలలో నుండి ముందుకు ఊగి ఎదుటి కుర్చీకి తగిలిన తరువాతనే జాగ్రదవస్థకు రాగలిగాం. అద్భుతరసంలో మునిగి తేలాం.

దాసుగారి కథ నవరసభరితం. ప్రతి శ్రోతా ఆ రసాస్వాదనం కావించేవాడు. ఆదృశ్యం నాకంటికి నేటికీ కన్పిస్తోంది. "శంభో" అని వారు గావించే ఆలాపనలోని ఓంకార నినదం నేటికీ మా చెవులకు విన్పిస్తోంది. ఆయన హరికథా బ్రహ్మ. "హరికథ కుడు" అను మహా బిరుదానికి ఆయన మకుటధారి.

సంగీత సాహిత్యాలు, వృత్య నాట్యాలు, లాస్య కట్టడానికో, లేక విద్యావివాదానికో అన్నట్లు శాండవాలు, విభిన్న భాషా వేత్తృత్వం, ప్రతిభా సరిగా త్యాగరాజా స్తమయు తిథియైన పుష్య బ॥ ప్రౌఢిమ, కవితాపాండితి – యివన్నీ ఆయనలో పంచమి నాడే స్వర్లోకగతులై నారు. ఇట్టి పుంభావ మూర్తిభవించి మానవవాకారం దాల్చి నారాయణ సరస్వతి సభూతో నభవిష్యతి.

దాసుగా రూపొందాయి. త్యాగరాజుతో నేస్తం ఓం నారాయణదాస గురుభ్యో నమః

Phone No : 23-3765 Telegram : HINDBATENS

HIND TIMBER INDUSTRIES,

P-39 Mission Row Extension,

CALCUTTA - 13.

(H. O. and FACTORIES : YAMUNANAGAR, Ambala HARYANA)

★

Manufacturers of :

Planks, shooks, boxes, Tobacco Export Packing Cases, Crates, Cable Drums Ammunition Cases, Drawing Boards, 'T' Squares and Tea chest Battens.

KILN SEASONING & PRESSURE TREATMENT.

With best compliments from :

RAMAKRISHNA TRADERS,

Exporters & Leaf Tobacco Specilists

P. B. No. 135 GUNTUR

ఆదిభట్ల నారాయణాభ్యాసం భజే

— శ్రీ సి. హెచ్. వి. నరసయ్య

ఆబాలవృద్ధు లేయార్యుని విఖ్యాతి
దీశలెల్లఁ బ్రీతి నుతించువారొ !
భక్తితోఁ బాడంగఁ బ్రజలు మైమఱచు న
ట్లమరగాన ధురీణుఁడగు నెవండొ !
నారద మౌని యనన్ నృత్యగానముల్
రాజిల్లు బహుముఖ ప్రజ్ఞుఁడెవఁడొ !
యజ్ఞతుల్యమ్ముగ నఖలకార్యాచర
ణముఁ జేయునట్టి ధన్యాత్ముఁడెవఁడొ !
దాపునకుఁ జేరు శిష్యబృందముల కెల్ల
సంశ్రీయం బెవ్వఁడా బుధజనుని నాది
భట్లనారాయణాఖ్యుని, బరమ పూజ్యుఁ
జేతులను మోడ్చి ప్రస్తుతించెద సతమ్ము.

★

TELEGRAM — For all your requirements — TELEPHONE.

"Manju" OLLUR. — of — 60. OLLUR.

Packing cases, Bale boards, crates, Mangoplanks, Junglewood Malabar Teakwood, Rosewood Sizes and planks, scantlings Cane and Bamboo Baskets, Bamboos, Bamboo matts, Firewood Charcoal etc , etc., etc..

CONTACT

K. K. DEVASSY & COMPANY

Timber Merchants & Saw Mill Owners

Post Box : No. 22., OLLUR (Kerala).

సంస్మరణము

— శ్రీ పిల్లుట్ల సుందరరామశాస్త్రి

శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారిని స్మరించి నపుడెల్ల, "సంగీతమపిసాహిత్యం సరస్వత్యాః స్తన ద్వయం" అనునది స్ఫురించును.

శ్రీ దాసుగారు వేదశాస్త్ర పురాణేతిహాసాదు లలోని సర్వసాహజ్ఞుడు. సంగీత, సాహిత్య, కవితా నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణుడు. కళాప్రపూర్ణుడు. ఇది యది యనలేల ఆయన సర్వజ్ఞుడు, పరిపూర్ణుడు సర్వ స్వతంత్రుడు.

రూప రేఖలలోనో, సుందరమూర్తి, శ్యామల గాత్రుడు, శృంగారరసభరితుడు సరస్వతీ అంక సంభవుడు, ఆంధ్రావనియం దవతరించిన గంధర్వుడు.

ఒక సందర్భమున శ్రీరామచంద్రుని ఆయన ఇట్లు ముద్దులొలుకునట్లు వర్ణించెను.

కీర్తన.

" వలుద మెడన్ ముత్యాల కంఠితో
బంగరు దుప్పటి వల్లెవాటుతో
ఎడమకాలి గండపెండెరముతో
నేగుదెంచు ఫుల్లాంభోజాతుని,
కన్న వారెంత ధన్యులో!"

వాస్తవముగా నీ వర్ణన దాసుగార్కి కూడ వర్తించినదే.

షోడశకళా పరిపూర్ణుడగు చంద్రునివలె, సర్వతో ముఖ పాండిత్యముగల దాసుగారు ఆడినది ఆట పాడినది పాట, ఆంధ్రవిజ్ఞానవనవాటికలో ఆయన రచనలు సురభి శోభితములగు పుష్పరాజములై విరాజిల్లు చున్నవి.

లౌకిక విద్యలలో నెట్టి ప్రతిభాశాలియో, పార లౌకిక విద్యయగు వేదాంతశాస్త్రమందును దాసు గారు ఆరితేరిన వారు. షడ్దర్శనములను సమగ్ర ముగా నెరింగి జగజ్జ్యోతి మున్నగు గ్రంథములలో వేదాంతశాస్త్రము చక్కగా వివరించిరి.

దాసుగారు బాహ్యాడంబరములేని ఏకాంత భక్తుడు, అనుభవజ్ఞాని. తన వేదాంత గ్రంథము లందు నొక్కి వక్కాణించిన లక్షణములు ఆయన యొక్క నిత్యజీవితములో అనువర్తించినవి. నిత్య తృప్తి, నిరాశ్రయము, నిర్భయము, నిరవధి కానం దము, స్వతంత్రత మున్నగుచిహ్నములతో చిహ్నిత మైనది వారి జీవితము. యావజ్జీవము నిశ్చింతగా లీలగా గడపెను.

వారికథాకాలక్షేపమును తీర్చిదిద్ది, యక్షగానము నకు నూత్నశోభను గౌరవమును స్థాపించి, దేశమం దంతట వ్యాప్తినొందించి, ఇహపర సాధకముగా జేసెను. ఈ మహానుభావుని కనిన ఆంధ్ర మాత ధన్యురాలు. ఆంధ్రులు భాగ్యశాలురు. ఆయన బహుకుటుంబి ! వారి రచనలనెడి సుపుత్రులుయశో విశాలులై వర్థిల్లి సంస్కృతి నుద్ధరించి. కృత కృత్యు లగుదురుగాక.

★ పుంరూప సరస్వత్యారాధనము ★

— శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం

"నృత్య సరస్వతీ కటక నిక్వణమున్
ప్రకటించు కొంచు సా
హిత్య సరస్వతీ హృదయ మిచ్చుచు
గాన సరస్వతిన్ వలెన్
సత్యపదార్థ కీర్తనము సల్పెడు
మత్కవితాకుమారికా
నిత్యత చాలు! స్వర్గమును
నీరస మీ రససిద్ధిముందటన్"

ఈరీతిగా ఒక ఆధునికకవి, సరస్వతిని (1) నృత్య సరస్వతి (2) సాహిత్య సరస్వతి (3) గానసరస్వతిగా వింగడించుకొని ఆయా సరస్వతీ స్వరూపములను తనకవితా సరస్వతియందే సందర్శించి, రస సిద్ధుడై నాడు. లోకమునందలి పరిణత విద్యామూర్తిని మనము "పుంరూప సరస్వతి" అని సంభావింతుము ఎట్టాగైనా పెగ్గడ, తిక్కనసోమయాజిని "వాణీ నత్తను ఈతండొకరుండు నాచాను" అని ప్రశంసించెను. ఇట్టి చోట్ల సరస్వతి యనగా సాహిత్య సరస్వతి యనియే యర్థమగును. ఈ మువ్వురు సరస్వతులకు సమాన ప్రాతినిధ్యమువహించగల "పుం రూపసరస్వతి" ఎవరాయను సందేహము చాల కాలముగా నుండెడిది. కాని యాసందేహ మిప్పుడు పటాపంచలై నది. శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు మహోదయులలో సమగ్రమగు పుంభావ సరస్వతిని సందర్శించి ధన్యుడ నైతినని యంజలి ఘటించితిని. దాని యక్షర రూపమే యీ వ్యాసము.

ఒక వ్యక్తి సకల విద్యా ప్రవీణుడై పుంరూప సరస్వతియే యగును, అందులకు మన మాతని నారాధింతుము. కాని యాతని మనఃప్రవృత్తులలో నైచ్యమున్నచో మనభక్తి ప్రపత్తులు కొంత సన్న గిల్లుట తథ్యము. శ్రీనారాయణదాసుగారి జీవిత చరిత్రను పఠించినపుడు వారి సర్వతంత్ర స్వతంత్ర ప్రతి పత్తి భక్తియుక్తులు పఠితల నెంతగనో ఆక ర్షించును. అందలికొన్ని మెఱుపులను ఈ క్రింది రీతిని మానసికాంబరమున నిలుప యత్నింతును.

1 శ్రీ దాసుగారు చిన్నతనము నుండి భాగ వత పద్యముల కాకర్షితులైన భక్తి ప్రపుల్లహృద యులు. ఐదేండ్ల ప్రాయమున, శివరాత్రినాడు గుంప యాత్రకు పోయివచ్చుచు (పార్వతీపురమునకు నాల్గు మైళ్ళ దూరమునందు జంఝూవతి-నాగావళి యను నదుల సంగమ క్షేత్రమది) పార్వతీపురము నందలి పుస్తక విక్రయశాలలోని కేగి భాగవత మున్నదా యని ప్రశ్నించెను. దుకాణదారుడు సాతనిరంగయ అది నీకెందుకు పొమ్మనెను. బండిలో నున్న తల్లి దానిని కుర్రవాడు చదువునని ఖరీదున కిమ్మని కోరి నది. అప్పుడాత డాశ్చర్యపడి, నాలుగైదు పద్య ముల నాతనిచే చదివించి, మంచి సంగీతఫణితిలో పద్యము నందముగా చదివి నందుల కానందించి, భాగవతమును బహూకరించెనట. ఈ భాగవత గ్రంథ మును శ్రీదాసుగారు తన మొదటి స్వార్జితముగా దెప్పుకొనెడి వారట. ఇప్పటికిని ఆ ప్రతి వారి యింట గలదట ! !

నిజమునకు శ్రీదాసుగారు పోతనవంటి భక్త ప్రపుల్ల హృదయులు, పోతన తన భక్తి పారవశ్య మును సంగీత స్థాయిలో తత్సమపద సమాసము

లతో. అంత్య ప్రాసలతో ప్రకటించగా, వీరు అచ్చతెనుగులో, అనర్గళముగా వెలువరించిరి. పోతన వలె వీరును సహజపాండిత్య ధురీణులు, ఇట్లనేక సామ్యములు చూపనగును. ఏమైనను శ్రీ దాసు గారికి కవితాగురువు పోతనామాత్యుడగుట ఉభయ తారకమైనది.

2 సత్యవాక్కు :— తండ్రిగారితో వీరు వ్యవ సాయపు కమతములోని పాలేళ్లతో కలసి తిరుగుట కద్దు. ఒక తడవ తండ్రిగారు ఏటి కాతువ భూమి దున్నించి, వంగనారు పాతించుచుండగా ప్రక్క మండి "అయ్యా! యిక్కడ నారు వేయిస్తున్నారు పరు వచ్చి కొట్టుకు పోతేనో!" అని అపశకునము లాడి తండ్రి కోపమునకు గురియైనాడు. కాని అతడన్నట్లే జరుగుటయు తండ్రి కించపడి, యింకె వ్వుడట్లనవలదని కోరుటయు సత్యములైనవి.

3 నిర్భయుడు : సాహసి :— మానవుడు మహిమోపేతుడగుటకు కావలసిన ముఖ్య లక్షణ ములివి. స్వామివివేకానందాదు లిట్టి లక్షణములనే ఆశించిరి.

ప్రవాహములో మోకాలు బంటినీటిలో చాకి బండ తలాడగా చేసికొని చిననాడే నిద్రించిన నిర్భ యుడీ మహనీయుడు. సంగీతమునకని బొబ్బిలి చేరి ఒకపాడు పారము కుదరక, 12 గం. వేళ ఒక గృహస్థునింటికేగి అన్నమడుగుటయు, వారు లేదనుటయు, యజమాని తులసికోటలో నీరు పోయుట కేగగా వడ్డించిన అన్నము తినుట అబ్బు రముకొల్పు సాహసముకాకేమిగ ఇట్టివెన్నేని క్రోడీ కరింప నగును.

4 సంథాగ్రాహి : మహామేధావి :— వైనందిన పాఠములు చదువకయే వీరు చిన్నతనమున బడికి వచ్చెడివారు. తనకు ముందున్న విద్యార్థులు అప్ప గించు పాఠమువిని తాను అప్పగించి గురువర్యు లను తృప్తి పఱచెడివారు. ఏ విషయమైనను ఒక సారి వినిన, కన్నను దానిని వాకాణ్మము విస్మ రించెడివారు కారు. అందువలననే వారు సాధించిన విద్యలన్నియు స్వయంకృషితోడనే సంపాదించి నవి కాని, గురు శుశ్రూష మూలమున కావని గ్రహించిన ఆశ్చర్యము పడకమానము.

4 ఆశుకవిత :— కవితాకన్య వీరిని స్వయముగా వరించినదిగాని, వీరుగా దానిని వరింపలేదు. విద్యార్థి దశలోనే, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చంద్రశేఖర శాస్త్రిగారు స్వర్గస్థుడుకాగా, వారికి సంతాపము తెల్పు సభలో వీరి రీతిగా పద్యము నాశువుగా నెప్పినారు.

" స్మితపూర్వాస్య సరోజమున్నత
భుజాశ్లిష్టంబు నాజానులం
బితబాహుద్వయ మబ్జ నిర్మల
శిరోవేష్టంబు సశ్యామ్మకాం
చితవాక్పూర మఖండ వక్ష
మరుణస్నేతంబు శిష్యాళిబ్రో
వుత మంచున్ గురుచంద్ర
శేఖరమహామూర్తిన్ బ్రశంసించెదన్"

ఆశు కవిత్వము సామాన్యముగా విశిష్ట భావ సంయుతముగా నుండదు. పడి కట్టు మాటలతో యతి, ప్రాసలు దాట వేసుకుంటు ఉంటుంది. కాని వీరు చిన్నతనంలో చెప్పిన ఈ పద్యం ఆ గురు వర్యుని భావించి, భావించి, అనుభూతి భావ విశి ష్టంగా, రూప చిత్రణముతో తీర్చి దిద్దబడి, శిల్ప సంపదతో చెలువొందుచూ శ్రీ వారి వక్ష్యమాణ కవితా వైభవానికి సూచనగా నున్న దనుటలో విప్రతిపత్తిలేదు.

5 గణిత శాస్త్రోపజ్ఞ :- కళాశాలలో చదువు చున్నపుడు ఒకనాడు వీరు సంగీత నాటక వినోద ప్రదర్శనములు రాత్రియంతయు చూచి, మఱునాడు

గడిత శాస్త్రము తరగతిలో నల్లబల్ల చాటున నిదుర మత్తుతో నొదిగియుండిరట "తచ్ఛాస్త్రాధ్యాపకుఁడు "ఈక్వేషన్" చాల ప్రక్రియాగౌరవముతో నిర్వహించుట గుర్తించి శ్రీవారు లేచి మూడేమూడు క్రియలతో దానిని నిర్వహించిరారట! ధనము ఖర్చు పెట్టుట లో వలె కవితలో పదము లుపయోగించు పట్లను, సంగీతమున స్వరము లుపయోగ మొనర్చుటలోను, వ్యాకరణాది శాస్త్ర లందును పొదుపు (economy) మిక్కిలి ముఖ్యము. అది ఒక్కొక్క బుద్ధి కలవడినట్లు తక్కినవారి కలవడదు. తెనుఁగున తిక్కన కవితలో నిట్టి మాటల పొదుపు గాంచనగును. "అల్పాక్షరముల నసల్పార్థ రచన గావించుటయె కదా కవివివేకంబు" అని పాల్కురికి సోమనాధుడు వచించెనేకాని, నిర్వహింపలేక పోయెను.

రి సర్వతంత్ర స్వతంత్రప్రవృత్తి :— మొదటి నుండియు శ్రీవారిది స్వతంత్రప్రవృత్తి. ఒకరి కడ ఉద్యోగము చేయవలయునని వారాళించ లేదు. విజయనగర ప్రభువు లాదరించియొసఁగిన సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పదవిని గూడ వారు తమ స్వతంత్ర ప్రతిపత్తికి భంగము కల్గింపకుండగనే నిర్వహించిరి. ఆ కాలములో అంతమాత్రపు చదువు లున్నవారే అరుదు. వారు ప్రభుత్వమునందుద్యోగమే ఆళించిన మంచి పదవివే ఆక్రమించి "రావు సాహెబ్, రావుబహద్దూర్" వంటి బిరుదములో అందుకొనెడివారేమో! కాని అట్లయినచో ఈరీతిగా ఆరాధనోత్సవములను" జరిపించుకొనెడివారుకాదు.

వీరి స్వతంత్రప్రతిపత్తి కొక నిదర్శనము. విశ్వకవి రవీంద్రనాథ ఠాగూర్ ఒక పర్యాయము విజయనగర మేతెంచిరి. అప్పుడు జరిగిన సభానంతరము వలువురా మహాకవితో తమకుఁగల ప్రత్యక్ష పరోక్ష పరిచయములను బురస్కరించు వందించుచు పరిచయ మొనర్చు కొనుచుండిరి. కాని శ్రీవారు తమ ఆసీనమునుండి లేవలేదు. వారికి ఆ మహాకవితో నలువురు చూచుచుండగా మాటలాడకపోతిమే అను ఆరాటమే లేదు. కడకు విశ్వకవియే సభనంతయు పార చూడగా నీ మహావ్యక్తి గోచరించెను. కలకత్తా నగరమున విశ్వకవి యీమహానీయుని గాన మాధుర్యమును ఆస్వాదించి, ఆనంద పరవశుఁడై నాఁడు. అది సంస్మరించుకొని, ఆయనయే యభిముఖుడై పోయి శ్రీవారి యోగక్షేమముల వరసిరట! ఇంకొకరైనచో ఎంత హడావుడిచేయుదురో. మనము పెద్దవారి నెఱుఁగుటకాదు కావలసినది వారు మనల నెంతవఱ కెఱుగుదురన్నది ముఖ్యము ఇట్టి ప్రవృత్తి కే లోకము వారి కంజలించుచున్నది.

7 నారాయణదాసు : నరేంద్రుఁడు వివేకానందుడైనట్లుగా, గదాధరుఁడు రామకృష్ణుడైనట్లుగా, "సూర్యనారాయణ" అను వ్యక్తియే "నారాయణదాసను అభిదానముతో లోక విదితుఁడు పూజనీయుడైనాడు. F.A, పరీక్షలో ఉత్తీర్ణుడైనను ఆ మహానీయుఁడిరీతిగా భగవంతుని రహస్యముగా ప్రార్థించుచుండెడి వారు.

" పొందుగ నిన్నుఁజాడుట
కుందప్ప మరెట్టి వృత్తి గొల్పింపకు న
న్నుం దయతో నారాయణ !
కందళితానంద! మూలకంద ! ! ముకుందా ! !

మండెట్టులనో పసితన
మందే నీభక్తి పొడమె భాగ్యమునది ని
ల్పందగురా ! నారాయణా !
ందళితానంద ! మూలకంద ! ! ముకుంద.

మందుల మారివి నీదెస
డెంద మిటుల భ్రమము జెందెడి న్వీడువక
బ్రోవందగురా !....

ఇందలి లౌకిక దంభము
లందున నామనను నిల్పక నవరతమునిన్
జెందించుము.....

చీ రా లు

ఇట్లు నాటిన భక్తిబీజములను బాగుగా ప్రోది చేసుకొనుచు తన సంగీత సాహిత్య కళావైదుష్యమును, కవనమును నిరంతరము భగవత్పర మొనర్చి గానము చేసిన కారణముగా ప్రజానీకము వీరిని "నారాయణదాస"ని ప్రశంసించినది. దేశమునాల్గు మూలలను వీరు తమ హరికథా గానామృతముచేఁ దనియఁజేసి భక్తి సస్యములనుబండించిరి. ఎందఱనో శిష్యులను తయారు చేసిరి. ప్రత్యక్షశిష్యులే కాక, పకలవ్య శిష్యులు హరికథా విషయమున శ్రీదాసుగారికి, కవనము విషయమున శ్రీచెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి కిరువురకే కలదు. ఆనాఁడితిహాస కాలమున ద్రోణాచార్యునకొక్కడే ఏకలవ్య శిష్యుడు. ఈ నాడీ ఇరువురు కారణజన్ములకు వందలున్నారు.

శ్రీనారాయణదాసుగారి భక్తిని శక్తిని, శ్రీచెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారిట్లు ప్రశంసించిరి. "ప్రహ్లాద నారద పరాశర పుండరీక.....అన్న పరమభక్తులలో పరిగణింప తగ్గవాడు. ఈయన కావ్య ప్రవర్తన యేదో యొకమాదిరిగా కానవచ్చిననూ, అంతరంగము బహునిర్మలమైనది. భక్తుఁడనగా నారాయణదాసుగారు అని నేను బాహువు లెత్తి చెప్పగలను. గానము కవిత్వము మాతృగర్భమునందే సంపాదించుకొనెను. ప్రవేదిరే ప్రాక్తనజన్మ విద్యాः అనుకాళిదాసోక్తి యీతనియందు సమన్వయించినట్లు మరియొకరియందు సమన్వయించదు"

(ఆంధ్రపత్రిక. 29-జనవరి' 45)

9 సూర్యోపాసకుఁడు :- సకల విద్యలు, ఆరోగ్యము భాస్కరాధీనమందురు. అట్టి ప్రత్యక్షదైవమునత్యంత శ్రద్ధతో ఉపాసించినారు శ్రీనారాయణదాసుగారు. ఆ ఉపాసనలో నుప్పొంగినదే శ్రీసూర్యనారాయణ శతకము.

ఆంధ్రవాఙ్మయమున శతక వాఙ్మయము విలక్షణ లక్షణోపేతము. ప్రతిశతకము, ఆ కవి ఆత్మీయతకుప్రత్యక్ష దర్పణము. ఇందు కవి తన కించజ్ఞతను, దౌర్బల్యమును, తన సాధనమును లోక దుర్భర స్థితిని, దుష్ట శక్తులను, వానికి ప్రతిఘటననుచక్కగా వివరించును. ప్రతివ్యక్తియు నిట్టి యనుభవ మేదో రీతిని కలిగియుండును గాన, అట్టి శతకములు అతి నిని పరవళ మొనర్చును. ఇట్టికోవకు చెందిన శతకమే ధూర్జటి మహాకవి' "కాళహస్తీశ్వర శతకము. ఈ శతకము మూలమునసే ధూర్జటి అలసాని పెద్దనాదులకన్న మిన్నగా ప్రజానీకమున కత్యంతాప్తుఁడగుచున్నాఁడు. శ్రీదాసుగారి సూర్యనారాయణ శతకమని నేను చెప్పనేల? ఈ క్రింది పద్యములందు కొని ఎవరికి వారే నిర్ణయించు కొనుఁడు:-

శిష్టాచారము సల్పలేను
మఱిదుశ్చేష్టల్ విడన్జాల బల్
నష్టంబందియు నీ పదాబ్జముల
డెందంబున్ గడుమాల్పలే
నిష్టంబుండియు దెన్నెరింగియును
దుర్వృత్తిస్వడిన్మానసే
కష్టాత్ముండను కాచెదెట్లు
ననునింకన్ సూర్యనారాయణా ! !

తనదంగాథుషనై క సుందరవధూ
దంతచ్ఛదాస్వాదనం
బునకై కాదు; త్రిలోకరాజ్య
విభవంబుంబొందగాగాదు,
శాస్త్ర నిరూఢ ప్రతిభన్
విశేషముగ పర్వంగోరికాదక్కటా
నిను సత్యంబుగ చూడ
కేడ్చెదను దండ్రీ ! సూర్యనారాయణా !

పాముంజావదు కఱ్ఱియున్
విరుగదన్ వార్తాను సారంబుగా
సామర్థ్యంబున వస్తుశోధన
యెడన్ శంకాసమాధానముల్
సీమంబొందవుగాన
జ్ఞానమున తుష్టింజెందరా దెందునన్

స్వామీ! నీపదభక్తి
యోగమున తప్పన్ సూర్యనారాయణా!

అరయంగా సకలశ్రుతి
స్మృతి పురాణాద్యర్థ సారంబు, ప
ల్మరు నాశక్తి కొలంది చూచి,
తుది నిమ్మెరూఢిగైకొంటి, సం
సరణాంబోధి తరింపఁజే
యుటకు యుష్మద్భక్తిదక్కన్యమీ
నరలోకంబునజే దుపాయమని
యన్నా! సూర్యనారాయణా!

ఈ రీతిగా శతకము ప్రతి జీవుని యావేదనను ప్రతిధ్వనింపఁజేయును "మచ్చిత్త మిదేలతావక దురూహ్యవైభవ తత్త్వంబు పూనికతోడం పలుమా రెరుంగుటకు యత్నించుబలీ "శక్తిలేమికి శౌర్యంబు స్వభావసిద్ధమగు జుమ్మి" అనియు "వెయ్యేలా! యివా భోగవాంఛ పొడమన్ వేదాంతమూడున్ గదా!" అనియు మానవు తెల్వి వ్యర్థము సుమా యామూగ నాల్కట్టులన్' అనియు "అవురా వద్దన పెండ్లి యన్నటు విదేగా శుష్కవేదాంత తత్వ విచారంబు ప్రతిక్షణంబు మదిలో ప్రాపించి పీడించెడిన్, భువిలో నీప్సితవస్తువబ్బుటరుదబ్బో! సూర్యనారాయణా!" అనియు మరి నీ చిత్తాను సారంబుగా నిల సృష్టిస్థితి నాశములర్జరుగు దండ్రీ సూర్యనారాయణా!" అను రీతిని గల పద్య పాదములు నావంటి మూఢుని మిక్కిలిగా నాక ర్షించి, ఏదో తీవ్రావేశానందములను గల్గించును. ఈ శతక మెన్ని మాఱులైన చదువవలయు ననిపించును. అట్లు చవులూరింపగల ఈ శతకమును సంస్కృతీకరించి, దేశకాలావధుల నతిక్రమింపజేయుట నారాయణదాసు వాఙ్మయ సంఘము చేయవలసిన పనియని నామనవి.)

10. అచ్చ తెనుఁగుప్రీతి :- అచ్చ తెనుఁగనఁగా సంస్కృత సమేతరమైన భాష. పొన్నగంటి తెలగన్న యను కవి "యయాతి చరిత్రము" నిట్టి భాషలో రచించి, సులభముగా నర్థమగునని కాబోలు మల్కి భరామున కంకితమొసఁగెను. ఆ పిమ్మట కూచి మంచి తిమ్మకవీశ్వాదులు, అధునిక కాలమున శ్రీకందుకూరి వీరేశలింగముగారు నీ యచ్చతెనుఁగు కబ్బములను రచించిరి.

శ్రీ దాసుగారికి తొలుత లేకున్నను, పిమ్మట నిట్టి భాషలోనే కవిత గావింపవలయునను పట్టుదల దట్టమై అచ్చతెనుఁగు రచన ఉచ్ఛ్వాస నిశ్వాస ములవలె వారికి స్వభావసిద్ధమైనట్లుగా వశమైనది. సంస్కృత పదభూయిష్ఠమగు రచనలో పోతనా మాత్యుఁడు, సొగసుగా మృదంగతాళములతో చొక్కజేయునట్లుగా అంత్యప్రాసలతో నలరించెను. కాని శ్రీ దాసుగారు మిక్కిలి క్లిష్టము, అప్రచుర మునగు అచ్చతెనుఁగులో నట్టి యంత్యప్రాసలనే అక్లిష్టమనోహరముగా తన పాటలలో, పద్యము లలో సాధించి, పండితపామర జనరంజక మొనర్చి కవితను సంగీతస్థాయికి, సంగీతమును కవితాస్థితికిని దెచ్చి, పరస్పర సమ్మేళన మొనర్చి ధన్యులైనారు. ఆ కారణముగా శ్రీ దాసుగారిని "అచ్చతెనుఁగు పోతన" అని యభినుతింపవలయునని నా యభిలాష.

గీ॥ మొలక లేతదనము, తవిరుమనలకంబు
మొగ్గ సోగదనము, పూవు తావి
తేనె తీయదనము, తెన్గునకేగాక
పరుష సంస్కృతాఖ్య భాషకేది?"

యను ప్రశ్న సముచితమైనదే కాని, భావప్రపంచ మంతయు సుకుమారభావమూతోనే యుండదు కదా! నిజముగా సుకుమారభావప్రకటనముపట్ల సంస్కృతమును సరిగా తత్కవులుపయోగింప లేదేమో అనిపించును. ఏలన శకున్తలా సౌందర్యమున నభివర్ణింపదలచిన మహాకవి కాళిదాసు మహాప్రాణ ముల నుపయోగించి, (—అనాఘ్రాతం పుష్పం, ...అనావిద్ధం అనురీతిని) శకున్తలా సౌందర్యమును

గొంత యెగురగొట్టెనేమో! యను కాధ గల్గును. మా చిన్నతనమున, నోటినిండ పిండి పోసికొని, పిఠాపురమను మనెడివారు. అమాయికముగా ననగనే నగము పిండి బయటికి వచ్చెడిది. ఈ పరుషా క్షరము లిట్లే సుకుమారభావములను భంజించునని వా శంక. ఈ సందర్భమున తెనుఁగు భారతి, సంస్కృతభారతికన్న సున్నితమైనదనక తప్పదు.

"అనాఘ్రాతమ్" అను "కాళిదాస" శ్లోకము నీ "హరిదాసు" గారెట్లనువదించిరో చూడుడు:—

"క్రోలని క్రొత్తతేనె, మొనగ్రుచ్చని మానికె, గోరునాటులందాలచనట్టి లేఁజివురు, తావిగొనంబడ నట్టి పూవునుం బోలిన దాని సోయగము, మండటి నోముల మేటిపంట ఫలంబోలును. దాని నేఱుటకుఁ బుట్టిన యాతని దెంత పున్నెమో."

ఇట్లు సుకుమారభావ ప్రకటనకు, శృంగార హాస్య, కరుణారసాదుల పోషణమున కీయచ్చ తెనుఁగు మెచ్చదగినదైనను గంభీర భావప్రకటన లకు, వీర, రౌద్రాది రసపరిపోషణముపట్ల పేలవము కాకతప్పదు. కాని శ్రీ దాసుగారు అచ్చతెనుగు రచనమునే జీవితాంతముగా నిర్వహించిన యసి ధారావ్రతులు.

11. మహాకవి:- "కవయతి"-"వర్ణయతి" యను నర్థము గల మహాకవి బిరుదము శ్రీ దాసుగారి పట్లనే సార్థకమగును. వారి హరికథా రచనము లందంతట అష్టాదశ వర్ణనలు నిండి నిబిడీకృతమై, కథారస పరిపోషకములగుచున్నవి శ్రీ దాసుగారి కవితాదృక్పథము నిట్లు పేర్కొననగును :—

ఉద్రేకపూరితమగు మనసునందు ఉత్సాహా వళమున తోచు ఊహలుదాల్చిన యతురరమ్యమగు రూపమే కవిత్వమందురు వారు. రసము చెడనీయక, యమకపుష్టిగా చెప్పుట; స్వతంత్ర కథాకల్పనము, పందర్భోచిత పదప్రయోగ వైశారద్యము, అపూర్వ మగు మహోక్తి, అతుకులేని పద్యముల యల్లిక, పండిత పామరరంజకత్వము కవితకు ప్రధానములని యుద్దేశ్యము. ఈ లక్షణమునకు లక్ష్యము వారి రచనలు.

వారి "కాటసారి" తెనుఁగు నందొక గొప్ప Allegory. వారి శతకములను గూర్చి పేర్కొంటిని. వారి హరికథలు కేవల పురాణకథలకు ప్రతిధ్వనులు కావు. కవితాప్రతిభతో రసోచితముగాను, నాటకో చితముగాను నుండునట్లనేక పరివర్తనములు గావించి వారి సూక్ష్మభావనాపటిమకు నిదర్శనము లగు చున్నవి. 1200 కీర్తనలు పైగా రచించిన వాగ్గేయ కారులు. వీరి కిరువురే కవితాగురువులు :—

"పూర్వకవులందరున్నడు పూజ్యులందు
భాగవతులయి గోస్తనీపాకమునను
కృతులొనర్చిన వారి సంస్కృతమున జయ
దేవు. తెనుగున పోతనన్నెలిసి యెంతు."

దంభ పురప్రవాసనము, సారంగధర వంటి రూపక రచన గావించినారు వీరు. బుక్సంగ్రహమును "మొక్కుబడి" అను పేర 800 బుక్కులను వారు తేటతెనుఁగులో మనోహరముగా అనువదించినారు. ప్రాచీన మానవుని భావన ఏరీతిగా పరాకాష్ఠ కెక్కినది, నేటి యధునాతన మానవుని మనస్సు ఏరీతిగా సంక్లిష్టమై, కేవల బాహ్యమై అధోగతి పాలగుచున్నది. అది చదివిన తెల్లమగును.

భగవద్గీతను "వేల్పుమాట" అను పేర మంజరీ ద్విపదలో ననువదించి, శంకర భగవత్పాదుల కంకిత మొసఁగిన అద్వైతి శ్రీ దాసుగారు.

12. సృజనాత్మక పరిశోధకుఁడు : (Creative Researcher) పరిశోధనము కేవలము శుష్కముగా, వట్టి విషయ క్రోడీకరణముగా మాఱుచున్న రోజు లివి. కాని శ్రీ దాసుగారు అట్టివారు కారు. స్వయముగా మహాకవులు వారు. కాని

వీరో పద్యములల్లి కావ్యస్పష్టి గావించుతోడనే సంతృప్తి చెందక మొదటినుండియు మహోగ్రహముతో ఉర్దు పార్సి, అరబ్బీ, హిందీ మున్నగు ఇటిల భాషలను కైవశమొనర్చుకొనిన బహు భాషా కోవిదులు శ్రీ దాసుగారు. "నేను చదవని సంస్కృతగ్రంథ మున్నదా?" అనగల ధీశాలి.

ఇట్టి బహుముఖ పాండితీపటిమలో నవరస తరంగిణి యను పేరు షేక్స్పియర్, కాళిదాస మహాకవులలో నవరసములకు చెందిన రచనలను తెనుగుగ గావించినారు. కాని యీ రచన చేయుటలో కాళిదాసు పట్లకన్న, షేక్స్పియరు పట్లనే శ్రీ దాసుగారి కభిమానమధికముగానున్నట్లు తెలియును. కాని అరవిందాది మహాయోగుల రచనలు వీరు చూచియున్నట్లు గోచరించదు. ఇరువురు మహాకవులను తులనాత్మకముగా సూక్ష్మ సూక్ష్మముగా పరిశీలించిన యా యోగి కాళిదాసుని సూక్ష్మసుకుమారమగు సత్త్వభావన నలవడుచుకొనుటకు షేక్సియరు అనేక జన్మల తపస్సు చేయవలయునను రీతి నుద్ఘాటించిరి. ఈ యభిప్రాయభేదమట్లుంచి, శ్రీ దాసుగారి "నవరస తరంగిణి" ఒక అమూల్యమగు గ్రంథరాజమని; బహుముఖ కార్యకలాప సంకుల వీరులగు వీరు ఇంతటి మహోన్నత పరిశోధక గ్రంథరచన గావించుట ఏరికైన అబ్బురము గొల్పకమానదు.

ఇదే యిట్టిదనుకొందమన్న వీరి "ఉమర్ ఖయామ్" మరింత విశిష్టమైనది, ఖయాం రుబాయత్తులను మూలభాషలో పఠించి, పరిశీలించి, ఆ గ్లానువాదములోని లోపములను గుర్తించి, సంస్కృతమున దేవనాగరలిపిలో అనుష్టుప్పులలోను, అచ్చతెనుగున కందపద్యములలోను దీనిని అనువదించిన మహామనీషి శ్రీ దాసుగారు. కాని అచ్చ తెనుగుగా కాక సామాన్యమగు ఆంధ్రమున దీనిని వీరు రచించినచో లోకమున నిది మరింత ప్రసిద్ధి వహించెడిది. శ్రీ దువ్వూరి రామిరెడ్డికి ఆ ప్రశస్తి దక్కినను, శ్రీ దాసుగారి పరిశోధక కృషి ఆంధ్రులకు మార్గదర్శకమైనదనక తప్పదు.

వీరి "జగజ్జ్యోతి" వారి వైదిక పురాణ వాఙ్మయ పరిశోధనా రక్తికొక మణిదర్పణము వార్ధక్యములో, వారికథలు మానినపిమ్మట దాసుగారు "జ్యోతిషము" నందు విశేషకృషి సల్పుచేకాక, అయ్యకోనేటి గట్టున నవగ్రహాలయమును గూడ ప్రతిష్ఠించి లోకోపకారమొనర్చిన పరహిత రతుడు శ్రీ దాసుగారు.

18 "కళాప్రపూర్ణుడు":— ఏదేని ఒక కళలో పరాకాష్ఠకెక్కిన కృషి సల్పిన వారికి ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఇట్టి బిరుదమునొసగి సత్కరించుట పరిపాటి. కాని సరస్వతీదేవి యంకసీమనుండి, ఆమె సంగీత సాహిత్యములను మధుర సౌన్యమును సమగ్రముగా నారగించి సంగీతసాహిత్యానుప్రేరిత నృత్యవిన్యాసములతో లోకమునాస్వాదింపజేసిన ఈ 'కళాప్రపూర్ణుని ఆంధ్రవిశ్వకళాపరిషత్తు గౌరవించకపోవుటచే తన బిరుదమునే కళంకిత మొనర్చుకొన్నది. కళాప్రపూర్ణ శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారన్నట్లు ఆ బిరుదమునకీ యవనిలో ఈతడొక్కడే సాటి.

సంగీత విషయమునను శ్రీ దాసుగారి దృక్పథము చాల విశాలమయినది.

సంకుచితమగు దేశకాలావధుల నతిక్రమించినది. సంగీత కళ. అట్టి కళకు కర్ణాటమని, హిందూస్థానీయను విభేదములు కూడ పనికి రావని వారితలంపు. ప్రాణి యతఃకరణమునకు సుఖానందముల నొనగూర్చి, పర్యుత్సుకత కల్గించుచు, జనాంతర సౌహార్దముల ప్రేరేపింపవలయునని వారితలంపు.

"శ్రుతిరాత్మా, లయః పితా" అని మాతాపితలను చక్కగా నేపించి, తనియించిన ధన్యజీవులు వీరు.

" ఒక సారి పావుర మొదిగి వచ్చిన యట్లు
వానకోయిల పిట్ట పలికినట్లు
ఒక పరి మేల్బాటానొడిసి త్రిప్పినయట్లు
మంచుతో మబ్బు గర్జించునట్లు
ఒకమారు వెన్నెల లొలికి గాచినయట్లు
లొలనిలో జలకేళి సలుపునట్లు
ఒక తూరి గవ్వ గిలకరించి నట్టులు
చేడెతో పూల వెండ్లాడునట్లు
చిన్ని నాయన నీమాట వెన్నముద్ద
లేసినట్టులు జువ్వల నెగచినట్లు
సన్న చెంబేలి జాజులు జల్లినట్లు
చిన్న పూదేనె పైపయి చిందునట్లు" గా

సంగీత ముండవలయునని ఒక సందర్భమున శ్రీ దాసుగారు వచించిరి. ఇట్లు ప్రకృతిలోని సుఖాస్పదములగు రమణీయత యంతయు శ్రీదాసుగారు సంగీతకళలో నుండవలయునని వారి ఆశయము. వారి సంగీతమునం దిట్టి సమగ్ర శక్తులున్నవి. సంగీతమునం దెంత ఉపశమనశక్తులున్నవో అంతటి ప్రబోధశక్తులున్నవి. ఈరెండింటిని ఒకే మారు, ఒకే రాగాలాపనమునందు, ఒకే స్వరవిన్యాసములో ననుభవించుట కొక్క సంగీత కళలో నున్నట్టి యవకాశము ఇతరేతర కళలలో లభ్యము కాదు.

ఏవం విధముగా సంగీత సాహిత్య సమగ్రసమ్యక్ సమ్మోహిత సమ్రాట్టు శ్రీనారాయణదాసు, త్యాగి, భోగి; జ్ఞాని, కర్మిష్ఠి, సకల కళా ప్రపూర్ణుడు. ఇంతటి పుంభూప సమగ్ర సరస్వతీ స్వరూపుడగు నీమహోవ్యక్తిలోగల మానవతాధర్మము లెంత మనోహరములో చక్కగా క్రింది పద్యములలో శ్రీదాసు గారు వ్యక్తీకరించిరి.

" మహిగడు నైకమత్యమున
మానవులందరు నొక్క తీరుగా
సహనము సర్వభూతదయ
సత్యము జ్ఞానము కల్గి యొండొరుం
రహిమన కూల దృష్టుల
ననారతమున్గనుగొంచు సౌఖ్యమీ
యిహమున బొందు చుంటిమరి
యేబ కి చెడు భాగ్య మెన్నడో!


జంగమ జీవులెల్ల లెల్ల మరి
స్థావర భక్షణచేసి వేడ్కలు
ప్పాంగ పరస్పరంబు హితముం
బచరింపుచు చావులేక, ని
ష్టంగొని దైవభక్తులయి
జ్ఞాన విభోగలన్సమానుడై
రంగుగ నున్న యప్డుభళి
రా సుఖయించెద నెమ్మనంబునన్,


శ్రీ దాసుగారి ఆశయముల ప్రకారము లోకములో ఎవరు జీవించుచున్నారో! ఎవరు జీవించుట లేదో ఎవరికి వారే పరీక్షించుకొనవలయును. అట్లు జీవించుట వారి నారాధించుట

PANAMA

Choice Virginia tobaccos expertly blended to bring out all the flavour and freshness for your enjoyment.

GOOD TO THE LAST PUFF!





Golden Tobacco Co. Private Ltd., Bombay-56.

INDIA'S LARGEST NATIONAL ENTERPRISE OF ITS KIND.

OT (P)-682 Orient Advtg.

With Best Compliments of :

JAGARLAMUDI CHANDRAMOULI

PATNAM BAZAAR, GUNTUR-1.

Dealers in :- MANURE MIXTURES, FERTILISERS INSECTICIDES, SUGARS AND CO GAS



★ నారాయణస్మృతి ★

— శ్రీమతి బుర్రికమలాదేవి

ప్రణవం బహుర శబ్ద తత్త్వమున, సర్వవ్యాప్త నాదంబుగా
గుణ సంకూన్యం బరాత్పరున్ గదిసి, త్రైగుణ్యాంచితబ్రహ్మాయం
దణిమన్ జేరగ నారదా ప్రభను, రాగాలాపశక్తిన్ సుధీ
ప్రణిపత్తిన్ బరమేష్ఠియందె, నిగమవ్యాహార దివ్య శ్రుతిన్." 1

రాగవిభావ సంజనిత రశ్మిని, పద్మజుండాత్మకోశమం
దోగు నదల్చి, హంసవిభవోన్మిత సత్వమునంది, వాక్సతీ
యోగ సమష్టిపుష్టపురుషోత్తముడై విలసిల్ల, స్వీయస
ద్యోగ విభూతి వాక్కృతిగ దోచె నతండిల నాది భట్టుడై. 2

శబ్ద బ్రహ్మము లేకమాట నజుడజ్జాడన్ స్వకీయాస్మరూ
పాబ్దంబింద, సహస్రమాస ముఖ నవ్యవ్యాహృతిన్, ధారుణిన్
శబ్దించెన్ హరిదివ్యతత్త్వ విషయ జ్ఞానమ్ము సంగీత శా
స్త్రాబ్దంబంద సుధాభి వర్షణ ముఖాకాదిష్టతాళధ్వనిన్ !! 3

భాషాయోక్తగ, భావ సంపదను శ్రీవాగీశ్వరీ భక్త దా
పోషించెన్ భువి నాట్యలాస్య జటిల ప్రోహార్థ సంవేదమున్
శ్లేషావార్య విశిష్టహాస్య కథనోత్సేకంబునన్ శ్రీసతీ
భూషాలాలసహాసమున్ వలచి, సంపూర్ణోక్తి శృంగారియై !! 4

నరుడై, శ్రీహరిదాసుడై, కథకుడై, నారాయణజ్ఞేయుడై,
పరతత్త్వాంగిత శంకర ప్రథితుడై, బ్రహ్మప్రసిద్ధాత్ముడై,
స్వరరాగామృత సంప్రదాన పరుడై వాగ్గేయకారప్రథన్
నరనారాయణ తత్త్వ సంభృతిని, ద్వంద్వాతీతుడై జూపడెన్ !! 5

యోగపితామహున్ రసిక యోగ్యవచోవిభవాంచితుగా ధరి
త్రీగణితవ్య భాగవత దీక్షను గాంచి, సరస్వతీ సతీ

నైగమ భావ మాళ నొగి; న్యాయ నిధానము నందె భూస్థలిన్,
రాగ వళంబు గాదె? మది రంజిల్ల బల్కడు పల్కు లెయ్యడన్ !! 6

కవి విద్వాంసులె భట్లు లౌట, శత సంఖ్యాభట్లు లవ్లాదిభ
ట్ల విభావంబున రూపుగాంది, హరిసల్లాపంబులన్ యత్నగా
న విలాసంబున ధాత్రిపై మెలగి, ప్రజ్ఞావ్యాప్తిన్ నించి, దా.
వ్యవధాన స్మృతినంది, బ్రహ్మాయగుటన్ బ్రాపించె సత్కీర్తిన్ !! 7

భూగోళంబది, నాదతేజముల సంపూర్ణావృతిన్ గాంచుటన్
యోగ ప్రాభవ శక్తి సమ్మిళిత శబ్దో పాసనల్ శశ్వదా
యోగంబంది ప్రపంచితంబగు, మనోవ్యష్టిన్ వినన్ సాధ్యమే
నా గానంబెపు డవ్యయస్మృతిని, భక్త్యావేగసింధుప్రతిన్ !! 8

శతవర్ష స్మృతులు ప్రాభావ్యానాయనునకుఁ శశ్వత్కథాఖ్యాతకున్
ప్రతిభాసిల్లగ లిప్తమాత్రమటు; సర్వవ్యాప్త కీర్తిస్థిరున్,
ప్రతి కారిక విముక్తు; జిజ్ఞాయతను స్వాత్మైక్యతేజోమయున్,
మితి మానంబుల కాలమందగలదే? మృత్యుంజయోదాసిగాన్ !! 9

ఓం తత్సత్

CLAN LINE

FAST REGULAR LINER SERVICES BETWEEN
INDIA, UNITED KINGDOM & CONTINENT

For full particulars apply to :

Gordon Woodroffe & Co. (Madras) Private Ltd.


Post Box 345,	**Post Box 29,**	**Post Box 42,**
VISAKHAPATNAM-1.	**KAKINADA-1.**	**MADRAS-1.**
Phone 2629	**Phone 4[illegible].**	**Phone 21075.**

CHARMINAR BREAKS

THE BILLION BARRIER

Record sales never before registered in India

Just imagine: one billion. That's a million **a thousand** times over. That's how many **Charminars** are smoked every month. **Or,** 33,333,333 every day. **Way** ahead of the combined sales of **any** other two brands. No wonder. **For,** no other cigarette can match **Charminar's** rich flavour...unique **taste**...nation-wide popularity.



There's nothing like Charminar—
India's greatest cigarette!

THE VAZIR SULTAN TOBACCO COMPANY LTD.
MAKERS OF INDIA'S GREATEST CIGARETTE

కథాగానము - శ్రేయోనిధానము

— శ్రీ పాతూరి మధుసూదనరావు (శాస్త్రి)

కథాగానము పవిత్రమైనకళగా విఖ్యాతి చెందింది. అది ఆమ్నాయప్రచోదితం. అది సర్వజన హృదయాహ్లాదకరంగా అన్ని దేశాల్లో ధర్మసందేశాలనిస్తున్నది కథాగానాలే భిన్నభిన్న రూపాలతో కళోపాసకులు యథేష్టంగా ఆరాధిస్తున్నారు. కొందరు వేషధారణముతో సంభాషణములు కల్పించుకుని అభినయించుతూ కథాగానమే చేస్తున్నారు. నృత్యనాటకములలో కథాగానమే ముఖ్యంగా జరుగుతున్నది. గానసభలలో గాయకుడు గానము చేయు గేయములలో కథలే యున్నవి. కథలేని కళలు వేరుగా లేవనటం అతిశయోక్తి కాదు.

అశ్వమేధయాగమునందు మాత్రమే ఉపయోగింపబడు కథలు "పారిప్లవము" లనే పేరుతో నియమబద్ధములుగా ఉన్ననూ ఉపనిషత్తులలో వందలకొలది కథలు సర్వజనశ్రావ్యములై మానవునకు మానవత్వాన్ని ప్రసాదిస్తున్నై. అవి ఋషులచే గానము చేయబడినవి.

కథాగాన నిర్వహణమున అన్ని శాస్త్రములతోనూ సంబంధమున్నది. నిర్వాహకుని సమర్థతను బట్టి కథాగానమునందు ఫలము కలుగుతుంది. కథాగాయకుడు తపస్వికావలెనవటం నిర్వివాదాంశం. అతడు దుష్టుడగుచో కథాగానమహోద్యానము కంటకావృతమై భుజగప్రచారభూయిష్టమై అచట పూచే వాక్కుసుమాలు శ్రవణాలంకారాలు కావు. దురాచారుడు కథాగానకళావంచకుడు మాత్రమే గాక లోకవంచకుడగును.

నారదాదిమహర్షులు చేసిన కథాగానములో ధర్మమున్నది. లోకసంస్కృతి యున్నది. సర్వదేవస్తుతి మహర్షి లక్ష్యం. ధర్మగ్లానిని సంభవించినపుడు మహర్షి కథాగానం దుష్టశిక్షణము, శిష్టరక్షణమును అవతారపురుషులచేత చేయించి సంస్కృతిని కాపాడింది. సంస్కారము మహర్షి గానములో మహావాద్యములో ఉన్నై. మహర్షి వీణ నైగమకాల్పర్యములను కథాగానంగా ప్రేమోయించింది. వాల్మీకిమహర్షి మొదలు త్యాగయ్య వారివరకు కథాగానము కజాతికి గురుత్వము వహించినది నారదకథాగానమే, "శ్రోతవ్యో మంతవ్యోనిధ్యాసితవ్యః" అనే ఉపనిషత్సూక్తి ననుసరించి వినతగినట్లుగా ఆలోచింపదగినట్లుగా శ్రోతమనసులో నిలిచిపోవునట్లుగా కథాగానం చేసి లోకాన్నే సంస్కరించారు కనుకనే నారదమహర్షి దేవర్షియైనాడు.

"సంస్కారోనామ సంస్కార్యస్య గుణాధానేన వా
స్యా ద్దోషాపనయనేన వా"

పదార్థమునకు గుణము కల్పించటమో దోషము పోగొట్టడమో దేనివల్ల జరుగునో ఆ క్రియ సంస్కారమనిపించుకుంటుందని (సు భా 1-1-4) శంకరభగవత్పాదులంటారు. కథాగానానికి లక్ష్యం లోకసంస్కారమే. నారదమహర్షి ఆ పనిచేసి ఈకళకు ద్రష్టయై వంద్యుడైనాడు. ఆంధ్రప్రదేశ కథాగాన కళాపరిషత్తు నారదమహర్షిని చిహ్నముగా ప్రకటించి కృతార్థతచెందింది.

శ్రీ ముదజ్జాదిభట్ల నారాయణదాసు గారు మరుగుపడిపోయిన కథాగానమునకు మఱల నృత్య గానకళనములతో మధనముచేసి సుధనతీసి మధుర ఆకృతి కల్పించి, ఆంధ్రప్రదేశమును పునీతం చేశారు. వారి శిష్యులలో శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతులు, వడ్లమాని నరసింహదాసు మొదలగు వారిప్పటికిని మావంటివారి కాదర్శముగా నున్నారు. వాజిపేయాజుల సుబ్బయ్యగారు వారి ప్రథమ శిష్యులుగా చిరకాలముండి పేరెన్నికగని కీర్తిశేషులైనారు. ఇప్పటికిని ఆంధ్రదేశములో కథాగాయకులు నారాయణదాసుగారి శిష్యులమని చెప్పుకొనుట ఎంతో గౌరవముగా భావించు చున్నారు. శ్రీ నారాయణదాసుగారి శతవర్ష జయంతి జగద్వైభవముగా చేయించిన A.P. సంగీత నాటక ఎకాడమీ వినుతిపాత్రమైనది. కళాతపస్వులు చిరంజీవులు కదా!

ఇటీవల కథాగానమనే శుభవస్తువైన మసి పూసే మహానీయులు కొందఱు లేకపోలేదు. కల్లబొల్లిమాటలు పది కల్పించుకుని కాసేపు నవ్వించటం కాయసారాయము పుచ్చుకుని బల్లలపై కక్కటంవంటి నీచస్థితికి దిగజారిన కళాకారుల వికారముఖనిర్గతమైన కథాలలితసుందరి కక్కుల వాసనతో మూర్ఛలోపడి యున్నదనటం వర్ణనం కాదు. పరమపవిత్రమైన కథాగానకళను ఓ భగవంతుడా తప్పుదారి బడనీయకుమయ్యా! అని స్తుతింపవలసిన సమయము వచ్చిందేమో. పాపము శమించుగాక! కళాసుందరి యథాపూర్వమర్యాద నందుగాక! కళావంచకులు కొందరెవరో కొలది మంది యున్నను భక్తిప్రబోధ ముఖ్యముగా భద్ర పీఠమలంకరించినది కథాగానకళ యనకతప్పదు. కళాబాధకలోపము కళను భగింపలేదు. కళ స్థిర మైనది. కళోపాసకుడు నిద్రించునుగాని కళ నిద్ర పోదు. అది మానవులను తరింపచేయుటకు ఎదురు వచ్చుచుండును. మూఢోపాసకులు కళను చూడ లేరు.

"తస్మాదిదమేవ ముఖ్యద్వారం కలా నాన్యేషాం భవతి, తస్మాదిదం సాంగం సామ విజానీయాత్ యో జానీతే సోఽమృతత్వంవ గచ్ఛతి"

(నృసింహతాపిన్యుపనిషత్)

కలిలో తరించుటకు ఇదే ముఖ్యద్వారము. మూఢు లకు కాదు. కనుక ఈ గానమును సాంగముగా తెలియవలెను. ఎవరు సామను తెలియుదురో వారు అమృతత్వమును పొందుదురు కథాగానము కథా పూర్వకముగా భగవంతుని స్తోత్రము చేయటం లక్షణంగా ఉంటుంది. స్తుతులన్నియు గానమునకు సంబంధించినవి. గానము స్తుతిని అనగా ఋక్కును పొందినపుడు అది భగవత్ప్రియమవుతుంది. ఏకథ యందు భగవత్స్తోత్రము ఉండదో అది కథా గానము కాదు అది వార్తకథ యనిసించుకొనదు. స్తోత్రమునందు సామప్రయుక్తిని గూర్చి

"యదా వాచా స్తువతే తదసుగా అన్వావాయన్ యజ్ఞామన్సా స్తువతే తదసుగా నాన్వావాయన్"

వాక్కుచే చేయు స్తోత్రమున రాతుసులు చేరిరి. సామచే చేయు స్తోత్రమున రాతుసులు చేరలేదు. అనునట్టి కల్పవచనమును బట్టి గానమునందు నాద విశేషము పాపములను చేరనీయదు. వచనమందు విభ్రాంతి యున్నది అది గానమునందు లేదు.

సామవేదమునందు అనేకవేల గీతులున్నవి. గీత మనగా అంతరంగమున జరుగు ప్రయత్నములో సంభవించు స్వరవిశేషమును సూచించుచు సామ యని పిలువబడునదే గీతి యనబడును. గానమన్నను అదే. ఋక్కులకు స్వరవిశేష మేర్పడుటయే సామ

యనబడును. అని శబరస్వామి యనెను. క్రియాత్మక మైనది యజస్సు. చమస (సోమరసమున్న పాత్ర) లతో సోమరసము గ్రహించునపుడు ఆయా దేవతల నుద్దేశించి చేయబడు స్తుతులు సామయుక్తములై స్తోత్రము లనబడినవి. ఇది గానవిధము.

ఇక కథను గూర్చి భగవద్విషయకమహిమలను అభివర్ణించునది. ఇవి వేదములతో సంభవించినవి. ధర్మబోధకములైనవి. మానవుల యొక్క కర్తవ్యా కర్తవ్యములు కథలు బోధించును. కనుకనే అవి చిరానుస్రుతములై వన్నెకెక్కినవి.

"యుగాంతేఽంతర్హితాన్ వేదాన్
సేతిహాసాన్ మహర్షయః
లేభిరే తపసా పూర్వం అనుజ్ఞాతా స్వయంభువా"

బ్రహ్మదేవుని అనుమతినిపొందిన మహర్షులు తపస్సు చేసి యుగాంతమునందు అంతర్హితములైన వేదము లను కథలతో గూడ మఱల పొందిరి" అనునట్టి వేదవచనము కథల యొక్క ప్రాముఖ్యమును చెప్పుచున్నది.

మహాపురుషుల జీవితములలో కొన్ని ఘటనలు కథలౌతై। రామకృష్ణాద్యవతారములలో అడుగడుగున మానవాదర్శములైన కథలున్నై. ఎవడు సదాచారుడై తన జీవితమును కథగా పరిణమింప చేసికొనునో అతడు చిరస్మరణీయుడవుతాడు. కథ చెప్పేవాడే ఘనుడు కాగా కథయే యైనవాడు ఘనుడుకాడా? ఏకథలో సమాజ శ్రేయోమార్గము సూచింపబడునో, ఏకథలో ధర్మ బోధ యుండునో ఆ కథయును గానము ను కలిసి కథాగాన మవు తుంది.

ఋగ్వేదములో యమయమీకథ, ఊర్వశీ,పురూ రవకథ, సరమాపణికథలు సంవాద రూపముగా ఉన్నై. అవి కథాగానములే అ యి నా కాలాం తరమునందు నాటకరూపమున విస్తృతములైనై. అవి వేదమూలములనటం అలంకార శాస్త్ర వేత్తల సమర్థనం.

కథాగానములో యజుస్సులకు సంబంధించిన క్రియాతాత్పర్యమే నృత్యరూపముగా ఉన్న ది. ఋక్కుస్తోత్రరూపముగా ఉన్నై. సర్వవిశేషప్రయుక్తి గానమై సామయైనది. కథాగానము త్రయీ వేద రూపముగా పరిణమించి మానవశ్రేయో నిధాన మైంది, అది సరస్వతి. కథాగాన సరస్వతి నుపా సించువారికి ఆచరించవలసిన ముఖ్య నియమములను గూర్చి.

" వేద వైష్ణవ విప్రాణాం గురుగోవ్రతినాంతథా
స్త్రీ రాజమహతాం నిందాం వర్జయేద్యః కథావ్రతీ

ఇది కథాగానవ్రతము. ఈవ్రతమునబట్టిన వారే భాగవతులు,అనగా భగవద్భక్తులు. వీరు వేదములను విష్ణుభక్తులను, విప్రులను, గురువులను, గోవులను వ్రతము లాచరించుచు వారిని, స్త్రీలను,పాలకులను, మహాపురుషులను నిందింపరాదు. ఇట్లు కథాగానము శ్రేయోనిధానము.

(నాచేరచింపబడిన కథాగాన ప్రకాశికనుండి)

ఓం తత్సత్

శ్రీ హరికథా కథక పితామహ, లయబ్రహ్మ, కవిబ్రహ్మ

★ ఆదిభట్ల నారాయణదాస ప్రశంస ★

— శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు

సం[illegible]గీత సాహిత్య సత్కవిత్వ
నీయ విద్యానగరిని జన్మించె గాని
భట్టవంశ సుధాంబుధిఁ బర్వపూర్ణ
చంద్రుఁడయ్యెను శైశవ సమయమంద

నవనవోన్మేష మేథ ఘనత్వమంద
నెల్లరకు నబ్రముం గూర్చుచేమి వింత
ప్రథిత విద్యత్కవుల నుతుల్ పడసెమివుల
పిఁపఁ బయసు సట్లుదేనిన్ భజించె

సంస్కృతాంధ్ర సవిర్గళ సాహితిగని
యుభయ భాషా కవిత్వముఁ చానోఁపి చె
ఆంగ్లభాషయుఁ దనవార లబ్రమంద
నున్నతపరమ్మఁ గొనఁజేరె సన్నుతులను

ప్రథితుఁ డానందగజపతి ప్రభువు ప్రాణ
పదముగాఁజూచె నాస్థాన పండితులను
సంస్కృతాంధ్రంబులను కావ్యసరణి రచన
హరికథా గేయగచన మవోద్భుతంబు

గొరిచె నామాయణదాసు నన్నగడలను
విజయముంగాంచె గానప్రవీణు లలరి
భరతశృశ్యంబు నను "లయబ్రహ్మ" యనఁగ
సప్తతాళంబులను నేక సమయమంద

నడిచె సప్తావయవముల నీడుదవచన
ములను వర్ణనలను కథాంబుధుల యందు

పోతువెంటి కరళ్లుగా శ్రోత యెదుట
ఉన్నదున్నట్లు ప్రకృతుల గన్నపండు
వుగను జూపించె సభ విశాట్పురుషుఁడనుచు
దూలఁజల్లుచుఁ జూచెను బోదలున్ వి
మర్శకులు యోగులున్ మెచ్చి మహిమ జూపె
తా లగాట ప్రతి పల్లె లోపల

తనయుపాసన దేవినోఁ దఁపు దెచ్చి
పాత్రు బ్రచికింపఁ బూనిఅమ్బర ... జెప్ప
ఆత్మయోగమ్మ నంతరాత్మమ్మ దెలుప
సకలజగమెన్న స్వచ్ఛంద మరణుఁడయ్యె
ఘనియ నారాయణ బుధుండు ధన్యజీవుడు.

(ఇది నాదబ్రహ్మానుక్రమణికానుబంధము నుండి)

IN THE SERVICE OF THE NATION

FOR

SHOOKS FOR INTERNAL TRADE

TOBACCO CASES & TEA CHEST BATTENS FOR EXPORT

&

AMMUNITION BOXES FOR THE DEFENCE REQUIREMENTS

(CREO SOTING & PRESSURE TREATMENT OF TIMBER A SPECIALITY)

M/s. O. P. OBEROI & Co.,

YAMUNA NAGAR & PATHANKOT.

హరికథా పితామహుడేకాదు
మహానటుడు శ్రీ నారాయణదాసుగారు

శ్రీ స్థానం నరసింహారావు

ఆదిభట్ల నారాయణదాసుగారు హరికథా వాఙ్మయానికే ఆదిభట్టు. కావ్యశిల్పానికి కవి సమ్రాట్టు. కథాకల్పనకు ఆటపట్టు. కథావధానికి మూలవిరాట్టు.

భక్తిపారవశ్యానికి ఆయన పెన్నిధి. నవరసాలకు కళానిధి. యుక్తిప్రయుక్తులకు మహోదధి. సంగీత సాహిత్యాలకు సరస్వతి. బహుభాషా పాండిత్యానికి పట్టుకొమ్మ. లయబ్రహ్మ. ఈ విధంగా ఆయన్ను గురించి ఎంతైనా చెప్పవచ్చు.

నారాయణదాసుగారిని హరికథా పితామహుడని హరిదాసులంతా ఆరాధిస్తారు. నేను మాత్రం ఆయన్ను మహానీయుడని స్మరిస్తూ వుంటాను.

ముందుగా ఆ మహానీయుని దర్శనం నాకు 1986 లో రాజమండ్రిలో లభించింది. ఆ రోజుల్లో మేము మా నాటకం ప్రదర్శనాల నిమిత్తం రాజమండ్రి క్యాంపు వచ్చాం. నాళంవారి సత్రంలో మా బస. ఉదయం సుమారు 9 గంటలవుతుంది.

మా వసతిగదిలో తలుపోరగా వేసికొని పాడుకొంటున్నాం. మాధవపెద్ది వెంకట్రామయ్య, తొక్కుడు హార్మోనియంలో రీడ్లమెట్లను వెతుక్కుంటూ వాయిస్తున్నాడు. నేను క్రింద కూర్చుండి తబలా కొడుతున్నాను. మరొకరు పాడుతున్నారు.

ఇంతలోనే మా గది తలుపు దభాలున తెరచుకొని, ఒక పొడుగాటి వ్యక్తి ప్రవేశించాడు. ఆ తలుపు శబ్దానికి తలెత్తి ఆయన వంక చూచాం. "ఎవరు మీరు?" అన్నాను. ఆయన మాట్లాడను లేదు. సమాధానం కొరకు ఎదురు చూస్తూ అలాగే కూర్చున్నాం. ఇంతలోనే కొన్ని సెకండ్లు గడిచాయి. మేము ఆయన్నే చూస్తున్నాం.

ఆ వ్యక్తి ఆజానుబాహువు. నిండైన విగ్రహం. బుగ్గలక్రిందికి మెలితిరిగి తెల్లబడుచున్న మీసాలు, తలకు పెద్ద తలపాగా చుట్టాడు. దాని వెనుక పొడుగాడి పాగాకుచ్చు ఆయన వక్షస్థలంపైనుంచి క్రిందికి దిగజారింది. మోకాళ్ళక్రిందికి దిగిన గోధుమవన్నె సిల్కులాల్చీ, కంఠం వద్ద గుండి పెట్టని లాల్చీలోంచి తొంగిచూచే బంగారుగొలుసు. ఒక మోకాలిపైకి దోపిన కుచ్చెళ్ళ ధోవతి. ఆ మోకాలు మడిమలక్రిందికి తొడిగిన బంగారు లోడా. పాదాలనుంచి గెడ్డం ఎత్తునకు సరిపోయ్యే పొడుగాటి చేతికర్ర. ఆ కర్రను మధ్యపెట్టుకొని దాని పైకొనపై తన గడ్డాన్ని మోపుజేసికొని మా ఎదుట నిలుచున్నాడు.

"ఎవరీయన?" పిలువకుండా లోనికి వచ్చాడేమిటి? అనుకుంటూ ఆయన తలపాగానుంచి కాలి తోడా వరకూ మా చూపులు పరుగెత్తాయి. "ఎవరు మీరంచే పలుకరేం?" అన్నాను ఒకింత గట్టిగానే. ఇంతలోనే ఆయన వెనుకప్రక్కనే ఉన్న ఒక లావుపాటి వ్యక్తి, తొందరపడవద్దని నాకు సైగజేస్తూ, వీరు ఆదిభట్ల నారాయణదాసుగారు అన్నాడు.

ఆ మాట వినంగానే మాశ్చర్యం వేసింది. ఆయన్ను గురించి గొప్పగా విన్నామేగాని మేమెన్నడూ చూడలేదు. ఇప్పుడు ఆయనే ఈ దాసుగారని తెలిసిన వెంటనే చప్పున లేచి నిలబడ్డాం. మీరని తెలియక అపచారం చేశాం క్షమించండి. ఇలా దయచెయ్యండి అంటూ ఆహ్వానించాం. ఆయన అలాగే నిలబడి చిరునవ్వుతో తలూపి "మీ కంపెనీలో ఆకిరిపల్లి ఘంటాలున్నాడట ఏడీ?" అన్నారు. "బయటికి వెళ్ళాడండి. ఒకింత కూర్చోండి కబురంపుతాను" అని మా వెంకట్రామయ్య అన్నాడు.

"మీరెవరు?" అన్నారు దాసుగారు. "నా పేరు మాధవపెద్ది వెంకట్రామయ్య, వాడి పేరు స్థానం నరసింహారావు" అన్నాడు వెంకట్రామయ్య.

"రోషనార వేషం కడతావట నువ్వేరా అబ్బీ! అన్నాడు దాసుగారు. చిరునవ్వున "అవునండీ" అని తల వంచాను. "నీ పేరు విన్నాన్లే, అదేమి టోయ్ ఇలా వున్నావ్? ఆ పేరుకు చిక్కావా లేక ఆ పేరే నీకు చిక్కిందా?" అన్నారు దాసుగారు. ఆ మాట నాకర్థంగాక సమాధానం చెప్పలేక పొయ్యాను.

ఇంతలోనే ఏభై యేండ్లు పైబడిన ఘంటాలు వచ్చాడు. దాసుగార్ని చూచి, చప్పున తన భుజం మీదున్న తువాల్ను నడుంకు చుట్టుకుని, ఆయనకు సాష్టాంగపడి నమస్కరించాడు. లేచి, నిలబడి, చేతులు కట్టుకొని "ఏమిటిలా దయ చేశారు?" అన్నాడు ఘంటాలు వినయంగా.

"ఒరే ఘంటిగా! ఇవాళ మన కథరా ఇక్కడ. నా కథకు నువ్వే మృదంగం గావాలి మరి. వచ్చాను." అన్నారు దాసుగారు. "చిత్తం, చిత్తం' తమరు రావాలా? కబురు చేస్తే రెక్కలుకట్టుకొని వాలనా, తమ పాదాలచెంత?" అంటూ దాసుగారి వెంట నడిచాడు మా ఘంటాలు. నేమూ వారితో కొంతదూరం నడిచి. సెలవు తీసికొని వచ్చేశాం.

మాకారోజున నాటకం లేదు. ఆ రోజు కథకు మేమంతా వెళ్ళాం. ఆ కథను రాజమండ్రిలో గున్నేశ్వరరావుగారు తమ నాటకశాలలో ఏర్పాటు చేశారు.

గున్నేశ్వరరావుగారంటే ఆ వూరిలో మకుటం లేని రాజు. ఆయన బజారున గుర్రబగ్గీలో వెళ్ళుతూ వుంటే, ఆయన చూచినా చూడకపోయినా దుకాణాల్లో అమ్మేవారంతా లేచి నిలబడుతూ వుంటారు. ఆయనంటే అశేషజనానికి భయభక్తులు మెండు. ఆయన ప్రతిభ అలాంటిది.

ఆరాత్రి హాలంతా ప్రేక్షకులతో నిండిపోయింది. కథ సీతాకళ్యాణం. సాగిపోతూ వుంది. ఎండాకాలం అవటంవల్ల దాసుగారికి బాగా చెమట పట్టింది. ఆయన కథ మధ్యలో ఆపి, గున్నేశ్వరరావూ! అని పిలిచారు. రావుగారు సభలో నుంచి లేచి ఇక్కడే వున్నాను బాబూ! అన్నాడు.

"ఏమయ్యా! ఏవో ఎలక్ట్రిక్ పంకాలు వేయిస్తానన్నావు, మనిషిని బెట్టి విసిరిస్తానన్నావు. బాగా వుక్కబెట్టేస్తూ వుంది. పోనీ ఓ విసనకట్ట నా మీద పారేద్దూ విసురుకుంటాను. దగ్గరుంటే నీ మీద విసురుతాన్లే" అన్నారు దాసుగారు. ఈ చలోక్తికి ప్రేక్షకులంతా గొల్లున నవ్వేరు.

అప్పుడు గున్నేశ్వరరావుగారు, బాబ్బాబూ! నామీద మాత్రం విసరకండి, ఇదుగో మనిషిని పంపిస్తున్నాను, వినయపూర్వకంగా అన్నాడు. "ఆ. కాస్త జాగ్రత్తగా విసరమను, నా నాట్యానికి ఆడ్డం రాకుండా." అన్నారు దాసుగారు. దానికి నవ్వారు జనం.

ఆ కథ సీతారాముల కల్యాణంతో ముగిసింది. నా దృష్టిలో ఆయన మహానటుడై నాడు. కారణ మేమంటే,—

రంగస్థలాన నటించే మేమంతా, కవి ప్రాసిన నాటక పాత్రముల సంభాషణలను ఎన్నాళ్ళనుంచో వల్లించుకొంటూ, కంఠస్థం చేసుకుంటాం. వాటిని రంగస్థలాన వల్లిస్తాం. అందు కొరకుమూడునాలుగు గంటల కాలం వేషాలు వేసుకొంటాం. ఇంతచేసినా ఎంత కష్టపడినా, ఒక్కొక్కప్పుడు మా పాత్రముల తత్వాల్లో జీవించలేక మావ్యక్తిత్వాలతో బయట పడుతూ వుంటాము.

దాసుగారి విషయంలో అల్లాకాదు. ఆయన చెప్పేకథలోని అన్నిపాత్రములోనూ ఆయన జీవిస్తాడు అంతేగాక ఆడి, పాడి, మాటాడి అభినయిస్తూ, తన పాత్రముల వెంట మన మనస్సును నడిపిస్తాడు. కామలాకొక్కని పోకడట. ఆయన హరిదాస వేషం మాత్రం మారదు. ఆ మీసాలూ ఆ తొడ్జా, మెళ్ళో పూలమాలికా, నడుంకు కట్టిన ఆ సిల్కు ధోవతి, దానిపైచుట్టిన కుచ్చుగలకాశ్మీర్ జరీ శాలువా, కాళ్ళ గజ్జెలు, చేతిలో చిరతలూ అన్నీ కనిపిస్తూనే వుంటాయి. మనం వాటినిచూస్తున్నట్లేవుంటాం. కాని అంతగా గమనించం. అందు లోంచి వెలికి వచ్చే ఆపాత్రములనూ వాటి భావాలనూ మాత్రమే గమనిస్తూ వుంటాం.

ఆయన వాక్ప్రబంధంలోనూ, భావ ప్రకటనలోనూ ఆంగిక చలనంలోనూ వినిపించే "సీతాకల్యాణం"లో ఒక గంభీరుడైన రావణబ్రహ్మ కనిపిస్తాడు. మహోదాత్తుడైన విశ్వామిత్ర మహర్షి కనిపిస్తాడు. నవమన్మథుడైన రామచంద్రుడు కనిపిస్తాడు. నవకోమల కన్యారత్నం సీతా. ఆమె చిరునగవు, సిగ్గూ కనిపిస్తాయి. ఒక దాసి, ఒక భటుడు, ఒక మంత్రి—వారు వీరననేమిటి కథలో వచ్చే పాత్రము లన్నీ మనస్తత్వాలతో వాటి రూపాలతో మనకు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తాయి. తుదకొక్కమాట.

అన్ని వేషాలూ వేసి, మెప్పించడానికి ప్రయత్నించేనటుల కంటే, అసలు వేషాలే ధరించ కుండా వాటి మనస్తత్వాలను, మనముందు స్వభావసిద్ధముగా ప్రకటించడంలో ఆయన ప్రతిభ అసమానం అద్భుతం. ఆనందప్రదం. ఆయన ఆత్మశక్తి అచంచలం. పాండిత్యం, అపారం. అందలి అంతరార్థం పరమార్థం. భావ ప్రకటనలో అస్మదాదులకు ఆదర్శం. అందులకే ఆయన్ను మహానటుడని స్మరిస్తూ వుంటాను.

TEL. T. P 4378 Phone No. 4378

With the best complements from :

SHANTILAL & COMPANY

PHARMACEUTICAL DISTRIBUTORS,

10/75 Park Road,

VIJAYWAD-1. (Kistna Dt.) A. P.

"శంభోతవారాధనం"

— శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ

శ్రీమాన్ నారాయణదాసు కథాకథనంచేస్తూ సంకీర్తనాలాపంలో "శంభో!" అని సుదీర్ఘప్లుతంలో అనడం ఇప్పటికీ నాగుండెల్లో ధ్వనించుతూంటుంది. ఆవిధంగా అంటూ నారాయణదాసు "శంభో! తవారాధనం" అని భావించి ఉండాలి. ఆమాటవిన్న వాళ్లు సర్వమూ శివారాధనంగా భావిస్తూ ఉన్నారు. శంభో! అన్న నారాయణదాసు ఆ నాదాంతంలో ఏమున్నదో గుర్తించి ఉండాలి, లేకపోతే ఆ పట్టు రాదు. మాగురువుగారు తాతా రాయడుశాస్త్రి నారాయణదాసు కంటె వయసులో చిన్న. మా రాయడు నారాయణదాసును ఎప్పుడుపలకరించినా "బాబూ!' అనడం నాకు బాగా గుర్తు. విజయనగరం మా రాయడుశాస్త్రి షష్టిపూర్తి ఉత్సవాలు మహావైభవంగా చేస్తున్నాను. నారాయణదాసు అటు వచ్చి ఇంతమంది పండితులున్నచోట నేనే కథాకథనం చేయాలి. రాయడూ! నేను ఇవ్వాళ్ళ హరికథ చెప్పుతాను, విను! అని దాసు అనడము బాబూ! నీదయ! అని మా రాయుడు అనడము మాకందరికీ గుర్తు. ఆ నాడు నారాయణదాసు రుక్మిణీ కళ్యాణం చెప్పాడు. తన జీవితంలో ఆ విధంగా ఎప్పుడూ చెప్పి ఉండడు. పదిహేనువందల మంది పండితులున్న ఆ సభలో అధ్యక్షుడుగా వచ్చిన కుప్పుస్వామి శాస్త్రి ఇటువంటి సమన్వయంతో ఇంతమంది పండితుల దగ్గర ఈ విధంగా చెప్పగల హరికథకుణ్ణి నేను ఎక్కడా చూడలేదన్నాడు. ఆంధ్రదేశంలో పండితులకు హరికథా కథనం ఎట్లాఉండాలో తెలిసింది, ఆ నాటి ఉదాత్తతను భావించినవారు మరోకథ మెచ్చలేక పోతున్నారు. ఎవరయినా మెప్పులు పొందగలిగితే వాళ్ళు నారాయణదాసుదగ్గర శిష్యత్వం స్వీకరించిన వాళ్ళే అయుఉంటారు. అయినా ఆ బెంకు వేరు.

వారింటిముందుగా పటుబటకటుకొని పట్టుపట్టి కొని సత్రభోజనానికి వెళుతున్నాను. ఆయన వళ్ళు పట్టించుకుంటున్నాడు. ఒరేఎవడురా నీవు. రాయడు శాస్త్రి శిష్యుణ్ణి. అయితే మాద్రాపిడ ఘటమేనా! కాదు వెలనాటి కలశం, నీవు పడమటి వాడవా ఏమిరా? గుంటూరి వాణ్ణి, అయితే గోంగూర పచ్చడి ఉందా? ఇదిగో!" ఈవిధంగా నేను నారాయణదాస పరిచయం సంపాదించాను. ఉమ ఖయ్యాం వ్రాసే నారాయణ దాసు మాకళాశాల గ్రంథాలయానికి రాగా ఉమరఖయ్యాం వ్రాసే మీరు అమరుకం చూడాలి అన్నాను, ఆయనమెచ్చుకొని వీపుమీద చరిచాడు. బాబూ! మీరు అచ్చ తెలుగులో వేదం అనువాదం చేస్తారు. కానీ వీణ మీద పలికిస్తారు. కానీ వేదగౌరవం స్వరగౌరవం రాదు అన్నాను. నీవు రౌడీవి అన్నా డాయన. నేను విజయనగరంలో కెంపుల్ స్ట్రీటుకు దేవుణ్ణి చూడడానికి వెళ్ళాను. ఆయన దేవదాసీల యోగక్షేమాలు పరిశీలించడానికి అటు వచ్చాడు. ఒరే నీవు ఈ వీధిలో తిరుగుతున్నావు జాగ్రత్తఅన్నాడు. ఆ తరువాత ఆ కెంపుల్ స్ట్రీటంటె ఏమిటో కొంత తెలిసింది. ఇక నేను అటు వెళ్ళలేదు. సిగపూలు ధరించి నారాయణదాసు శిష్యులను వెంట వేసికొని హరికథ కీర్తనలు నేర్పుతూ ఆవీధిలో ఒక్కొక్కరిని

చూచి లయబ్రహ్మ అయ్యేవాడు. శిష్యులందరూ అనుకరించాల్సిందే. అటు మాత్రం చూడరాదు. అప్పుడా విధి అటూ ఇటూ అందరూ ఆవిధి వారే. అప్పుడది విజయనగరమూ కాదు. భూలోకమూ కాదు. ఆ దేవదాసీలకు ఆ హరిదాసు దేవుడు, మా దృష్టికి అందరూదేవతలు. ఇక విజయనగరంలో అటు వంటిదృశ్యం లేదు, రాదు నామనసులో పోదు.

ఒకసారి ఏలూరులో సారస్వత సభలో ఒకతను మృదంగం ప్రయోగించుతున్నాడు నారాయణదాసు సభకు ఒక మూలగా నిలబడి గడ్డం క్రింద పొన్ను కర్ర ఆనించుకొని ఉంగరాల వ్రేళ్ళతో పెండి పొన్ను పొడుంకాయ పట్టి కర్ర మీద కాలప్రయోగం చేస్తూ ఉన్నప్పుడు దగ్గరఉన్న నేను తన్మయత్వం లేకుండా నారాయణదాసుని అర్ధం చేసికొనడానికి యత్నం చేస్తున్నాను. ఆయన నన్ను చూచి – వీ డెవడో తెలుసా? తెలియదు. బాగా వాయిస్తున్నాడు. మీకే తెలియాలి. అవును ఆ కథంతా నాకే తెలుసు- అన్నాడు. గోష్ఠిబంధంలో ఆయన అంత రసికుడు. మాంచి సంపన్నులు జమీందార్ల వంటివారు హరికథ చెప్పమన్నారని నారాయణదాసు ఉపక్రమిస్తూ, ఈనాడు హరికథ చెప్పబోతున్నాను. అన్నాడట. హరికథో గిరికథో మరీ ఒకటి కానీ మన్నారుట. ఇక గిరికథ ఆరంభము అయింది. వసుచరిత్ర కథ ఆ పద్యాలతో ఆ గద్యలతో కొన్ని సంకీర్తనలతో సాగింది. అందరూ ఆశ్చర్యం పొందారు. మళ్ళీహరికథ చెప్పించుకున్నారు. ద్విగుణంగా సమ్మానించారు. ఈనాడు వంగి చేతులుపట్టేవారికి ఇటువంటివి జ్ఞాపకం రాకపోవడం మంచిది.

ఆయన ఇంట్లో చాలా ప్రాత గ్రంథాలుంటాయని నాకు నమ్మకం. ఆయనే వ్రాసి ఉంటాడు. సంగీత రహస్యాలు చాలా వ్యక్తం చేసి ఉంటాడు. అవన్నీ ఉండే ఉంటయ్యా! వారి కుటుంబ సంబంధులు తెలిసి కొంటారని లోకం ఉపేక్షిస్తుందా? ప్రభుత్వం ఏమి చేస్తుందో నాకేమి తెలుసు? హరికథాగానం చేసేవారికి మొన్నటి నుంచీ ఒక విశిష్ట స్థానమున్నదని లోకం వార్తా పత్రికలలో ఒకప్రకటనం చూచింది. నారాయణదాసు పేరుతో హరిదాసులు చలామణి కావచ్చు. వారి వీలును బట్టి అశాస్త్రీయంగా తక్కాలి రంజనంగా ఆయన్ని ఉపయోగించుకొని కాపాడే వాళ్ళూ కావచ్చు. ఎన్ని జరిగినా నారాయణదాసు పేరిట హరికథక శిక్షణాలయం ఒకటి ఏర్పడితే ఆ ముద్రఉన్న వాళ్లే కథలు చెప్పేవాళ్లయి, వాళ్లకే దేవోత్సవాలలో అవకాశము కలిగితే ఎంతో బాగుండును. సప్తాహాలలో కల్యాణ వేదికల దగ్గర ఆ విధంగా శిక్షితులు కథాగానం చేసేవాళ్లయితే ఇంకా ఉదాత్తత వస్తుంది. వాళ్ళు లోకానికి ఆదర్శప్రాయంగా ఉండేవాళ్ళూ అవుతారు. హరకం అనే పేరుతో నారాయణదాసు ఒక సంస్కృత కావ్యంప్రాసి ఈ విధంగా సూచించాడు. ఈ కలియుగంలో చాలా మంది శ్రద్ధారహితులవుతారు. స్వర సంపదంధులవుతారు. వారిని ఉచిత క్రమంతో ఉద్ధరిస్తాను. నాభక్తుల నందరినీ ఆనంద పెట్టుతాను. సుజనైక వేద్యములయిన అనంత వేషాలతో నటిస్తాను.

భక్తాయ మూఢాయ విచక్షణాయో
న్మత్తాయ ధీరాయ సకైతవాయ
తత్తద్రసాన్దర్పణవద్యధేచ్ఛం
నివేదయిష్యేఽహమకామనోపి

భక్తులయిన వారికి ఆయారసాలను అద్దంలో మాదిరి చూపిస్తాను. కథకుడు ఏవిధంగా ఉండాలి? ఈ విధంగా ఉండాలి.

నవరసరుచివేదీ సర్వభూతానువాదీ
లలిత చరణ చారీ సాధ్వలంకారధాదీ

పరవశసుఖ యోగశ్చిత్రసంకల్పభోగ
అతుల లలిత రూపః సర్వవేదః ప్రశాంతః
సకలజ్ఞ సమానః స్వాతంత్రః స్వతంత్రః
విజితమవయిస్కో విద్వయా సద్యసక్తః

ఈ ఆరుగుణాలు హరిదాసుకు ఉండాలని నారాయణదాసు భావము. ప్రాచీన హరిదాసులలో ఏవయినా దోషాలుంటే వాటిని విడనాడి హరిదాసుగా ఉండాలనే భావం కలుగజేయడానికి తగిన శిక్షణాలయం అవసరం. ఇటు మీదట కథకులకు చాలా పని ఉంది. చాలాకాలంగా దేశం సాంస్కృతికంగా పతితమయింది. ఈ సంగతి గుర్తించిన కథకులు ఇన్నాళ్ళూ సాంస్కృతిక ప్రచారం బాగా చేశారనే అనుకుందాము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో భావదాస్యం మరీ అధికమయింది. ఈ భావదాస్యం నశింపజేయడానికి అన్ని వర్గాలలోనూ కథకులు విరివిగా రావాలి. కథాకథనం చేయగల వనితలు కొందరున్నారు. పట్టణాలలో ఉన్న మహిళా మండలివారు నియతంగా ఒక వనితనయినా పోషిస్తూ కథాకథన ప్రచారం చేయించాలి. విద్యాలయాలలలో చదువుతున్నవారికి భారతీయ సంస్కృతి ప్రచారం చాలాఅవసరం. అందుకై కథకకార్యం సమర్థం కావాలి. సంస్కృతంలోకూడా కథకులు కథనానికి అలవాటు పడితే క్రొత్త రకమయిన ప్రచారం వస్తుంది. నారాయణదాసుఆశీర్వదిస్తాడని నాకు విశ్వాసం ఉంది. అస్తు-

నారాయణ పదారాధ్యే
సోయం నారాయణః స్మృతః
హరిదాస కథాలాపే
శ్రీమాన్ దాసఃస్మృతోమయా
కథా కథనశాస్త్రస్య
శాస్త్రీబోద్దాసపవహా
యదోయంబోధమాశిత్య
సర్వేకథక కాంగకాః

తథా యోగీతథాభోగీ
తథాకథన కోవిదః
తథారస స్తథాదాసో
నదృష్టోనమయాస్మృతః
శంభో, తద్వీయ వంశోధ
ఆంధ్రీభువినిర్గతః
కైలాసవాసి నాంశేషాం
ప్రమథానాంశ్రవోరసః

నందినానందినా సూక్తం
నాంద్యానందన హేతువా
శంకరశ్శంకరస్సేవ్యో
నారాయణ పరాయణః
నారాదాస సదాలంబం
కథా కథనకౌశలం
దాసీభూతనరాలంబం
కదా గౌరవమాప్నుయాత్



WITH COMPLIMENTS

FROM:

THE BRITANNIA BISCUIT Co, Ltd.,

BOMBAY

CALCUTTA

DELHI

MADRAS.

★ శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిని గుఱించి ★

— శ్రీ శంబర సూర్యనారాయణశాస్త్రి

కీ॥ శే॥ శ్రీ నారాయణదాసుగారు 1864 ఆగష్టు 31 తేదీని అజ్జాడ గ్రామంలో జన్మించిరి. తల్లి నరసమ్మ, తండ్రి వెంకటచైనులు. వారి కట్టకడపటి సంతానమే వీరు. ఆ పుణ్యదంపతుల ప్రథమ సంతానము పుత్రిక అయ్యగారి లక్ష్మమ్మ (ఉతపుపాపమ్మ.) ఆమె దౌహిత్రుడను నేను కావున వారు నాకు తాతగారు. వారి నామధేయము సూర్యనారాయణ. వారిని సూరన్న అని వారి పెద్దలు పిలుచుచుండెడివారు. వారి పేర్కొన్న సంబంధమే కాక దాసుగారి అన్నగారి కుమారునకు మా అక్కగారి నిచ్చుటచే, మా యీ రెండు కుటుంబములవారికి రాకపోకలు తఱుచుగా నుండెడివి. ఆ కారణముచే నాకు జ్ఞానము వచ్చినది మొదలు అనగా 1894 సంవత్సరం నుండి, నేను వారి నెఱుగుదును. అప్పుడు వారు రమారమి ముప్పదిసంవత్సరముల ప్రాయముగల పసినిమ్మపండువంటి దేహచ్ఛాయ, ఉంగరముల జుత్తు, పెద్ద జుత్తుకుడి, కాటుక కండ్లు కలిగిన వారు. పుట్టగోచీ కట్టుకొని తొడపై పెట్టుకొనిన పిడెము మీటుచు, చక్కగా గానమొనరించు దివ్య సుందర విగ్రహము, నేటికిని నా కన్నుల గట్టినట్లున్నది.

మా అమ్మమ్మగారమ్మ (దాసుగారి తల్లి) వారి చిన్నతనపు చేష్టలను గుఱించి చెప్పిన విషయములు వాకిప్పుడామె చెప్పుచున్నట్లే జ్ఞాపకమున్నవి. రెండేండ్ల ప్రాయమున పొరుగున జరుగుచున్న సీమంతోత్సవమున స్త్రీలు, ఆడపిల్లలు, గాజులు తొడిగించుకొనుట చూచి, మన బాలదాసు తన రెండుచేతులు చాచగా, ఆ యింటి యిల్లాలు వారి రెండుచేతులకు రెండేసిగాజుల చొప్పున వేయించెను. అది చూచి తల్లి నరసమ్మ వానికి గాజులెందుకు వేయించినారు? సభా పీఠికి అగును, అని యనగా ఆ యిల్లాలు "వాడు సభాపూజ్యుడగును; సింహాసనములు వేయించుకొంటాడు" నేను చూడను గాని. నీవు చూస్తావు అని యన్నదట, ఆ యిల్లాలి నోటిమాట వేదవాక్యమైనదని, నరసమ్మస్వ అనేక సారులు చెప్పగా నేను వింన్నాను.

చిన్నతనమున దాసుగారు మిక్కిలి పెంకితనము చేయుచుండెడివారు. వారు వీధిలోని తగిలి తన తోడిపిల్లల కొట్టి జట్టీలు తెచ్చుచుండెడివాడు. అది చూచి, తల్లి అయిదు సంవత్సరములు వచ్చినవి. వీని కక్షరాభ్యాసముచేసి, బడిలో వేసిన వీని పెంకితన మడుగును. అనగా తండ్రి వెంకటచైనులుగారు అయిదుసంవత్సరముల అయిదునెలల అయిదవ రోజున అక్షరాభ్యాసము చేయుటనని భీష్మించెను.

వెంకటచైనులుగారు నిత్యము తన యింటిలో పురాణము చదువుచు అర్థము చెప్పుచుండెడివారు. ఇతర స్థలములకు వెళ్లి పురాణము చెప్పుట ఆయన మతమునకు విరుద్ధము. ఎంత ధనవంతునకైన తన పురాణము వినవలయుననియున్న, అతడు చైనులు గారి యింటికి వచ్చి వినవలసినదే.

మన దాసుని వీధిలోనికి వెళ్లనీయక, రెండు చేతులకు కట్టుకట్టి తన వ్యాసపీటకు కట్టి, తాను పురాణము చదువుచుండెడివాడు. మన దాసల్లరేమియు చేయక, తండ్రి చదువు పుస్తకముపై చూచుచుండెడివాడు. తన చదువునకు అడ్డుగా

నున్న బాలుని శిరమును వెనుకకు తండ్రి త్రోసి వేసినను బాలుడు తన యుద్యమమును మానలేదు. పైనులుగారెట్లో తన శిరమునే త్రిప్పుకొని పురాణమును చదువుచుండెడివారు. ఏలయన విధిలోని కేగి జట్టీలు తెచ్చుటకన్న ఈ విధానమే బాగని యతనికి తోచినది. ఈ విధముగా మూడు మాసములు, గడుచునప్పటికి అయిదేండ్ల అయిదు మాసములకు మన దాసుగారు స్వతంత్రముగా పురాణము చదువనారంభించిరి. అది చూచి, తండ్రి తన కుమారుడు కారణజన్ముడని, తలచి, ఆ సంగతి నెవ్వరికిని తెలియజేయక నామకార్ధము అక్షరాభ్యాసము కావించెను. తన అక్షరాభ్యాసమును గురించి, మా దాసు తాతగారు నాతో నిట్లు చెప్పినారు. ఒరే! తాత! మూడు మనువులు వెళ్లి నాల్గవ మనువుకు సిద్ధముగానున్న ఆడుదానికి పెండ్లి చేయునట్లు, నాకక్షరాభ్యాసము చేసినారురా!" వారింటనుండు భాగవతము విధిలమగుటచే క్రొత్త భాగవతగ్రంథమును కొనుటకు నరసమ్మగారు నిర్ణయమొనరించిరి. ఒకనాడుదయమున స్నానముచేసి పొత్తివస్త్రము ధరించి ముఖమున కుంకుమబొట్టు పెట్టుకొని ఆమె బయలు దేరెను. ఏడుసంవత్సరముల ప్రాయముకల మన బాలదాసు ఆమెను వెంబడించెను. బజారులో సాకానయ్య పుస్తకములదొంతి పెట్టుకొని కూర్చుండెను. నరసమ్మగారు అబ్బీ! భాగవతమున్నదా? అని ప్రశ్నించిరి. ప్రత్యేకముగానున్న రెండు పెద్ద పుస్తకములను దీసి, అమ్మా! ఇవిగో భాగవతములు. ఈయచ్చుకన్న ఈయచ్చు బాగున్నది. అని యొక పుస్తకమును జూపెను. సాకానయ్య చికాకుతో స్త్రీ బాలురకు భాగవతమెందులకు? అని యనెను. అందుపైన నరసమ్మగారు అబ్బీ! ఆలాగా? ఆ బాలుడు చదువుకొనుగాక. నేనర్థము చెబుతాను, చూస్తావా? అన్నారు అదేదో చూస్తాగాని అని సాకానయ్య వారు భాగవతమును దీసి, మన బాలదాసునకిచ్చిరి. ఆ వచ్చినది నవమస్కంధములోని పరశురామచరిత్ర. బాలుడు ప్రారంభించెను, తల్లి అర్థము చెప్పసారంభించెను. నలుగురు ప్రజలు, సాకానయ్య కొట్టునకు వచ్చి చేరిరి. పావుగంటకాలము పురాణకాలక్షేపము జరిగెను. తరువాత సాకానయ్యవారు ఆ పుస్తకమును దీసికొని నరసమ్మగారి కిచ్చి, నమస్కరించి, బాలుని చేతిలో ఒక విచ్చరూపాయి పెట్టి, అమ్మా! మీరు నరులుకారు, మీరు పార్వతీదేవివి. ఈబాలుడు గణపతి, అని స్తుతించెను. వారిల్లు చేరినతోడనే ఈ విషయమును విన్న వెంకటసైనులుగారు, "అయితే సూరన్నా! ఇంటి పురాణము వీధికెక్కించావా?" అనిరి. "ఇటుపై రచ్చకు కూడా ఎక్కిస్తాడు నా చిన్నితండ్రి" అని నరసమ్మగారనిరి ఇది జరిగిన కొద్ది దినములలో పిడిసీల గ్రామములో చారంటి జనార్దనసోమయాజులుగారి కచేరీ చావడిలో ఒక గొప్ప పౌరాణికుడు పురాణము చదువుట కుపక్రమించెను. అతడు, ప్రార్థనాశ్లోకము చెవుల బడినంతనే అన్న వేరన్నతో గొట్టికాయలాడుచున్న దాసు, ఒక్కపరుగున కచేరీ సావడిలోనికేగి పౌరాణికునకు దగ్గరగ కూర్చుండి, అతడు ప్రారంభింపనున్న గ్రంథములోనికి జూచుచుండెను. అది చూచి పౌరాణికుడు కోపముతో "అబ్బాయీ! ఈ యగ్రతాంబూలము నీవే స్వీకరించు" అని పుస్తకము బాలుని చేతికిచ్చెను. అయితే తే అని బాలుడా పుస్తకమునందుకొని చదువనారంభించెను. వాని రాగజ్ఞానమునకు, అర్థపొందికగా చదువుటకు, సావడిలోనివారెల్ల ఆశ్చర్యమొందిరి. జనార్దనసోమయాజులుగారు నాలుగురూపాయిలు

మొలనుండి తీసి అక్కాయీ! అని పిలిచి వాని చిన్నిచేతిలో నుంచిరి. బాలుడు ఱటునటు చూచి ఆ సావడిలోనున్న తనతండ్రిగారి చేతిలో ఱనాలుగు రూపాయిలుంచి వెంటనే గొట్టికాయలాటకు సిద్ధ మయ్యేను.

అన్న సీతారామయ్యగారు తమ్మని ఇంగ్లీషు బడిలో వేసెను. మన దాసు మెట్రిక్యులేషన్ పేసునకు వచ్చునప్పటికే, సంస్కృతాంధ్రములలో కవిత్వము చెప్పనారంభించెను. ఎఫ్.ఏ. క్లాసు చదువుకాలమున కది ముదిరి తన యింగ్లీషు చదువున కంతరాయము కలిగించెను. ఎఫ్. ఏ. క్లాసు నందతడు ఉత్తీర్ణుడు కాజాలకపోయెను. సబ్ రిజిష్టారు ఆఫీసులో క్లార్కుపని నీకు వచ్చునేర్పాటు చేసితిని. రేపటినుండి నీవు ఆ పనిలో ప్రవేశింపుము. అని అన్న సీతారామయ్యగారనగా, నేను ఉద్యోగము చేయను చిన్నాన్నా ! అని దాసుగారనిరి. ఉద్యోగము చేయక మరి యేవ్యాళ్లేలుతావురా! అని అన్నగారాగ్రహముతో అనిరి, అంతె.

ఆ మరునాడుదయం సూరన్న పేరన్నగార్లిరువురు సీతారామయ్యగారు జేబులో పెట్టుకొనిన పదిరూపాయలు, తొలినాడు చాకలివాడిచ్చిన మగ కట్టుపంచలు, చొక్కాలు తీసికొని బరంపురం వెళ్ళిపోయిరి. అచ్చట సుప్రసిద్ధ న్యాయవాదులును, దానకర్ణులును, నగు జయంతి కామేశంపంతులు గారు వీరి నాదరించి, తన యింటిలో బెట్టుకొనిరి. వీరు వారికథల జెప్పుటకు ప్రారంభించుట అక్కడే (అనగా ఆనగరమునసే).

నారాయణదాసుగారి గ్రంథముల గురించియు, వారితరస్థలముల బొందిన సన్మానముల గురించియు వ్రాసిన భారతమంతయగును. కావున నద్దానినివిడిచి నారాయణదాసుగారు తన్నుగురించి వ్రా సి న ద్విపదను, నేను నా కళావిజయనాటకమున పలికిన తొలి పలుకువలనను, వారిని గురించి యెల్లరకు పూర్తిగ తెల్లమగును గాన వాని నిందుపొందుపఱు చు చున్నాను.

' నా మా ట '

అజ్జాడనాపుట్టు - నట్టుకుప్పమ్మ
నా తలిదండ్రులు - నరసమ్మచేన్లు
ఆది భట్లుంటి పే - రయ్యవార్లేను
పదువునకాభర - ద్వాజుడె మొదలు
నాల్గేండ్ల యీడున - నాకెల్ల చదువు
లబ్బెదమంతనే - నరసిన కొలది
నేబుట్టులయకాడ - నేమూటకాడ
నాటపాటలమేటి - ననిపించుకొంట
నాకెదుర్లేదికే - నాడులనైన
వేవేల మందికి - వినుచునాగొంతు
గజ్జి విప్పెడరేయి - కడముట్టుబూడి
యందగాండ్రతలక - ట్టందురు నన్ను
ఎకిమింద్రకానుక - లేగొన్న వాడఁ
దోడాలమైసూరు - దొరనాకువేసె
నాకంఠనీడువెం - దేరమ్మ దొడగెఁ
గైకొండునెలకు రొ - క్కముసూఱువిజయ
నగరేలుగొప్పఱే - ండ్లనెనరువలన
పారసి, వేలుపు - పలుకింగిలీసు
తెలుఁగుభ్రావాసిచదువు - తెలివినాయాస్తి
నాయన్న వేరన్న - నా చిన్ననాటి
నుండియున్గలిసినే - నున్నాడియాడి
యింతదాకనుకట్న - మెలమిఁగొనెదము
పదునాలుగేండ్లవై - బడియింగిలీసు
మొదలిడినే ఎప్పే - ముగియించినాడ
పదునెన్మిదేండ్ల - సర్వము మొదలాట
పాటమాటలఁబట్టి - బ్రతుకుచున్నాఁడ
కన్యాకుమారిక - ల్కత్తాలవఱకు
నఱవ, కన్నడి, మల - యాళి, బంగాళి,

తెలుఁగుసీమల మెప్పు — తెచ్చికొన్నాడ
ఈవికాండ్రడ్డప్ప - నెవ్వరేని
చీరికిన్గొనమంచి — చెప్పెడిపట్ల
నాయంతనేర్పితి — న్నడువులనెల్ల
నాయడ్డులొత్తివం - దలుమనుచుంద్రు
ఇంచుమించిపుడెన్న - దేండ్లు నాయీడు
గాని యిప్పటికినేఁ - గట్టెదన్నజె
నలుమాటలల్లువాఁ - డ్రన్నాటి సీఱ
హారికథామృతముకై - యాము,తారకము
కలగల్పునెనుఁగుగా - కాళిదాస్నేక్స్పి
యరుల యందములు ప్రహ్లాద మొదలుగ
బడకొండు హారికతల్ - బాటసార్యాస్థ
పద్యప్రతి,ంకిండ - పదములుల్మాడు
సాంగ నాటక - చ్చతెలుఁగుతోడ
నూర్గంటి నేలుపునుడి - పెరుగుళ్ళ
వెయిపేర్గవినకరి - పెద్దమొక్కుబడి
విడిసీమతెలుఁగున - వేలుపునంద
గౌరుపెండిలియు మ ర్కయ్య చౌకట్లు
తరుణముకొలఁదినా - డబ్బులెన్నెన్నో
కలిగి నెత్తురు — గంటి యేడాది
తూపుచుక్కనెలయం - దున బూదెరేయి
పడికంగులకునెల - పట్టుతోయమున
నేచదువులనై — నతెన్నువారి
కన్నఁగన్నాకు - లెక్కఁడనైన లేదు
తనుతాఁ బొగడుకొంట — తన్నకున్న ట్లై
ఊపిరిపైదీసి - యున్నంతపఱకు
నా తలవంపుల - న్జాటుకోలేను
నాతప్పులన్గాచు - వాయిలువేల్ప
మగయాడు పెండ్లిండ్లు - మానుకోవలయు
వేలుపు నుడువుల - న్విడనాడవలయు
పొత్తుగా నెల్లరి - మ్మ్రొగమనవలయు
నాయింపుభ్రాతలు - వదలుకోవలయు
మై వంచి యందఱుం - బాటపడ వలయు
ముది, పిన్న, యవిటులఁ-బ్రోవఁగా వలయు
నాయెపులన్గాచు - నాయిలువేల్ప
మానక పెండ్లిండ్లు — మానుకోవలయు
నంజుడు, భ్రాగుడు - న్మానుకోవలయు.
నా మాటలను విని - నన్మోలు కలుగు.

తొలిపలుకు

కళావిజయమను నాయీ సాంఘిక నాటకమం దలి కథ నిజముగ జరిగినదేకాని, కథానాయకుఁడు రూపజితమాగుడు, సంస్కృతాంధ్రభాషాకోవిదుఁడు ఆశుకవిత్వమున నసమానుఁడు, చెనిసాటి పాటవ మున సాటిలేని మేటుపోటుమానిసి, సీటుకాఁడున నగు భమిడిపాటి భుజంగశర్మనా యీవో ప్రపంచ ములోనివాఁడనియు, నట్టి ప్రజ్ఞావంతుఁ డట్టు లేఁ బ్రాయమున వాస్తవిక ప్రపంచములో నుండడను ననుమానము, దీనిని జదువువాఁకిఁ బ్రవర్తనము చూచువారికిఁ గలుగవచ్చునని నాకుఁ దోచినది. అందుకొఱకై నాయెదవ సంవత్సరము నుండి నా కేఁబది సంవత్సరములు నిండువఱకు నన్నుఁ బ్రేము డితో, వాత్సల్యముతో, బంధుప్రేమతో, సౌహార్ద ముతో గౌరవాదరణలతోఁ జూచుచు, నాతోఁ గలసి మెలసి సంచరించిన, దేవతా స్వరూపుఁడగు నొక జగదేక పండితుని, వారికిఁ బరిచయము చేయు చున్నాను.

అతను మాతాత: మా అమ్మమ్మకుఁ గడగొట్టు తమ్ముఁడు. కీ॥ శే॥ శ్రీమదజ్జాడ ఆదిభట్లనారాయణ దాసు-అతఁడు రాభ్యాసమైన యాఱునెలలకే భారత, భాగవత, రామాయణాది గ్రంథముల, మనోహర ముగాఁ జదువఁజాలిన ధీశాలి. సంస్కృతాంధ్ర భాషావిశారదుఁడు ఆశుకవిత్వమున కీళుఁడు. ఆంగ్ల మున షేక్స్పియరియన్స్కాలర్. ఉరుదు, పార్శీ

హిందీ భాషలఁబండితుఁడు. సకల శాస్త్రకోవిదుఁడు గాన కళాప్రపూర్ణుఁడు, లయ బ్రహ్మ బిరుదాంకితుఁడు, హరికథా పితామహుఁడు, ఆసేతుహిమాచలము వ్యాపించినవాఁడు. ఇరువది సంవత్సరముల ప్రాయమునఁ దన యష్టావధాన ప్రక్రియలచేతను, హరికథా సుధారసములచేతను సభ్యుల నానందాబ్ధి నోలలాడించిన సుందరమూర్తి. సుప్రసిద్ధన్యాయవాదులచేతను, జమీందారులచేతను రాజాధిరాజ మహారాజులచేతను, సన్మానములఁబొంది వారి మన్ననలను, బహుమతులను స్వీకరించినవాఁడా మహనీయమూర్తి. వేయేల, విలాసార్థము పురుషరూపముతో నవతరించిన సరస్వతీదేవియె యాతఁడు, జగన్మాత కేకైక పుత్రుఁడు, తన సర్వతోముఖపాండిత్యమును, జగమున దీపింప జగజ్జ్యోతి వెలిగించి తన యాత్మజ్యోతిని బరమాత్మలో లీనముచేసికొని 1945 జనవరి 2వ తేదీని, తన భౌతిక దేహమును విడనాడినాఁడీ పరమభాగవతోత్తముఁడు. అట్టి మహాపండితుఁడు జగమునకవతరించుట కిదియే మొదటిసారి, బహుశా ఇదియేతుదిసారికూడ.

ఓమ్, శాంతి శ్శాంతి శ్శాంతిః

With Best Compliments

FROM

Southern Shipping Corporation Private Limited

★

Agents :- YUGOSLAVE LINE, RIJEKA

★

MADRAS and KAKINADA

పీఠికలో

— శ్రీ మిన్నికంటి గురునాథశర్మ

పందొమ్మిదవ నూఱేండ్ల పిండు జరగుచున్న పుడు తెలుఁగాఁడెమున బత్తి బొత్తిగ నత్తమిల్లెను. ఆటలు మాఁటుమణఁగె. పాటలు పీటకాట మయ్యె. గాణలు రాణింపరైరి. అద్దినుసునఁ బ్రొద్దుల విద్దియలుద్ద విడి బిద్దుట వేల్పుఁ బెద్దసూచి సయింపక ఆదిభట్ట వంశమున నారాయణదాసును బుట్టించెను. ఆ నారనగారి తండ్రి వెంకటచయనులు. తల్లి నరసమాంబ. పుట్టినది 1864 పార్వతీపురమునకు 8 మైళ్లలోని అజ్జాడ గ్రామమున.

భాగవతము

ఆ బిడ్డఁ డంతవాఁడింతవాఁడై పల్లెకూటమునఁ బదువుకొనుచు గీమున నేమమునఁ గన్నమ్మ పాడు కొను పోతనపద్దెముల నాలించి వానిఁ దాను నేర్చుకొన నాసించె. చిన్నతనముననే బత్తిచవి యెట్టులు వొడమెనో? పువ్వు పుట్టుటతోడనే కావుల వెదచల్లుఁగాఁబోలు! దానవానియిరవు తల్లి వలన నిమ్ముగా నెఱిఁగి తమ చెంగట పోతన భాగవతము లేమికిగరము నొచ్చుకొని క్రచ్చఱి నంగడికరిగి బేరినడుగ నతఁడు పకపకనగి పదికార యేఁడుల యీడైనఁ గూడనివాఁడవు. నీకిట్టి పెద్ద పొత్త మేలనయ్యా! అయిన నేదీ చూతము పద్దెము గడగడ చదువుమని యాపొత్త మొసఁగ నరుసమున దానినందుకొని వెసవెస పొత్తము తెఱచి గబగబ పద్దెములఁ జదివెను. ఎచటను దడఁ బడలేదు. తడవుకొనలేదు. ఆపవలసినకావుల నాపుచుఁ జక్కఁగాఁ జదివెను. అది చూచి యా బేవారి మఱి రెండు మూఁడు కావులుదీసి చదివించు కొని యచ్చెరు వొంది విచ్చుఁగనులనట్టె చూచి యవు! పదరు గాని గ్రచ్చు గాని లేకుండ సొచ్చె మగాఁ డదివితివి. బొట్టియఁడవుబయకాని తనము సయితము బయలుపఱచితివి. అని తలయూఁచి బుడుతను మెచ్చుకొని అబ్బాయీ! పొత్తము గొని యింటికి విచ్చేయుము. నిచ్చలు నిచ్చనచ్చిన మచ్చునఁ జదువుకొమ్ము. ఆవల నావెల కావలెఁ గైకొని రావలెనెనను. పొమ్ము నాయనా! యని యింటికంపెను. ఇట్టి గశుసరులపుడపుడు పుడమిని దొడముచుండురు. అయ్యంగడియన్న గొనమెన్నఁ దగియున్నది గదా.

చదువు

వెన్ననివలకన్ను నిత్తెముబత్తిమెఁ గొలుచు తన తండ్రికడ నెందఱో పిల్లలు వేల్పుకాసంజదువుకొను చుండ మన నారసతానును బదియవయేట వారిం గూడి చదువుకొనెను విశాఖపట్టణము ఎ.వి.యన్. కాలేజీలో యఫ్. యే. వఱకు నాంగలము నాక ళించుకొనెను. మఱియు నాంధ్ర నామసంగ్రహము నోటికి రావల్లించెను. తెనుఁగునందలి గుట్టుమట్టుల మూలమట్టెఱుంగుటచే నందెనలేని కూరిమి కూరు కొనెను. వేల్పుకాసనున్న పలుచట్టములఁ దన తెలివితేటలవలన నెట్టననెట్టుగొని నేర్చెను. ఆచదువరి వావిరిగాణయైకయిసరుఁడై తలవాకిట మెలఁగు మెలఁతుక చనుదోయిపాలఁ గడుపారఁ గ్రోలెను. నట్టువకాఁడై కాళగిరియై పన్నె కెక్కెను. వీణయ వాయించుటయందు ఘాణయయ్యెను.

కతలు చెప్పుట

ఇన్నియున్నను జావికప్పయై యున్న నూరా? పేరా? యనియు, వెన్నునికతగాఁడైనఁ దనకడ నున్నవన్నియుఁ రాణించుననియు బుడమినిదిరిగి యొడమిని గడలేని యసమును గడనసలుపవచ్చున నియుఁ దలఁచి యబ్బిరుదుమగఁడుతోడుగాసై దోడుదోడరా వెన్నుని కతలు సెప్పబయలుదేఱెను. పల్లెలు దిరిగెను. ప్రొద్దు మెట్టెను. రాచనగళ్లు ద్రొక్కెను. దచ్చికడనిచ్చమెయిఁగ్రుమ్మరెను. గబ్బి కతగాఁ డన్నసుబ్బు ప్రబ్బికొనెను అందఱుఁ బిలుచువారే. అందఱుఁ దెలుపువారే. అందఱు మెచ్చువారే అందఱు నిచ్చువారే

వెన్నునికతలు నొడువువారి నదను దెలిపి నొడి కారితనము, వక్కణచెదురు, క్రొత్తల్లుపత్తియుండ పలె. కంచివంటి గొ ంతుండవలె, ఆట. పాట కైత చట్టము. నుండవలె. చూపరి కావలె. ఇట్టిపయెల్ల మన లెంకగారికి వెన్నతోఁ బెట్టినవే.

వారు కత వాక్రుచ్చుటకు వచ్చిన మీ సరము గాఁగై సేసికొందురు. మొల కళఁది పట్టుపుట్టమం చులు దీఱఁ గట్టుకొందురు. జోదలపై నడిపాపట తీసి యిరుచక్కి యలకురుల మెలి దిరుగ నిలుపు దురు. పెడతల వెడముడి యడరెడునుజూడీ. బుఱ్ఱ మీసలు బుగ్గల కొదుగఁ ద్రిప్పుదురు. వెడఁదకన్ను లకుఁ గాటుక గీఱలఁ దీర్తురు. కాలికిగండ పెండార ముంతురు. మెడలో హురుమంజి సరిపెణమెఱయు చుండును. చెవులు పోగులుతళతళ లాడుచుండును. తమ్మిఱపు. గెంజాయమోపిపై మిలమిలలాడు చుం డును. వ్రేళ్ళ రవలయుంగరములు తళుక్కు తళుక్కు మనుచుండును. సింగపు మోము కడియ ములు ముంగేలమురువు సూపుచుండును. మన లెంకగా రొడ్డుపొడుగు మనిసి. అక్క వెడఁదయై యుండును. బొఱ్ఱవిఱ్ఱవీఁగు చుండును, ము క్కు కోచేరు వేసినట్లుండును. మొగము వెడలుగా నుండును. భుజములు కొట్టవచ్చినట్లుండును. పేని రంగెఱ్ఱగా నుండును.

విజయవాడ

ఆ యయ్యవేరు చెప్పినఁజాలుఁ జాలు గట్టి యూళ్ళ యూళ్ళనుండి పజ తండాలు తండాలుగాఁ జేరఁజాలుదురు. విశ్వదాత శ్రీ నాగేశ్వరావు పంతులుగారి కూఁతు పెండ్లిలోఁ జూచితి. మానిసి సంద్రము దరులు త్రెంచుకొని యొగఁబడియె. అది చుట్టపక్కములుసూచి పజం బట్టలేను.చోటు పెట్ట లేము. గగ్గోలు పుట్టక మానదు. అని యెంచి యయ్యెడనుగడవ నొకయెత్తుగడపన్ని "అశ్వత్థామా హతఃకుంజరః" అనే గొంతిపెద్దకొడుకుచే నాఁడు బందుగులనిపించినట్లు పంతులుగారిచే ఇపుడు వాఁ కథ లేము. అని యనిపించిరి. బొంకును దప్పించు కొనుటకుఁ బంతులుగారన్న యిపుడన్న మాట నెవరు పట్టించుకొనకయుఁ జోటులేకయు మూక వెనుదిరిగి వారికి వారు చెప్పుకొని పోసాఁగిరి పంతులుగారి ప్రక్కలవారునూ గతలేదు. పొండు పొండని యటునిటు తిరిగి చెప్పఁగా వెళ్ళిన వారు వెళ్ళిరి. ఉన్న వారుండిరి. ఆవలనెంతయో ప్రొద్దు పోయిన విమ్మట నారనగారేతెంచి కత చెప్పిరి.

కత చెప్పుతీరు

ఆయన యొచ్చటనైననింతే. చలి వెలుంగునకై నిప్పులు త్రింగు పులుఁగులవలె "ఎప్పుడు వత్తురా! అని రచ్చలోనివారెదురు సూచునట్లు తడసి గాని కతఁ జెప్పనరుగుపైకిరారు. నాటకమునకునునట్లే చేయుదురు, ముందు కాళిగజ్జెల గల్లుమనిపింతురు ఆ సవ్వడికే వినువారి డెందములు జల్లు మనును. ఆవల నొకటి రెండుమూడు దాఁటులు వేసిచప్పున

నాపుదురు. అప్పుడందరు నింక కొంచెము నేపాడిన లెస్సగా నుండునేయని యువ్విళులూరుదురు. అటులు చదురువారి మదుల సంబరము గుదురు కొలిపికొంత వడిగడపి పిదప నడుగుల వరుసలు తుప్పిలాగులు ప్రక్కదాటులు వెనుక తిరుపులు మడమకడల్పులు మెయిమొఱుపులు తీరుకులు మెఱయగ గొంతసేపు నట్టువపుగోపుసూపి అంతులేని సంతసము గల్గింతురు. ముదుసలి తనము వచ్చినపుడును నొరుల చేయూతతో మెల్లిగా దిన్నెపైకి వచ్చి నిలువబడి కత చెప్పుచు నడుము నడుము గదను ద్రొక్కుదురు. అది యుల్లసనమో మైమఱపో హాయికహాయో చెప్పశేము.

ఆ కతల కడలి వెన్న తనకున్న విన్నాణపు దిన్నెపైకి గ్రన్నన జేరికూర్చున్న పిదప సన్న యెలుగి యొక చట్టువచ్చి కాలికి గజ్జెల పట్టాకట్టి పోవును. ఆతీవి యట్టిది. అటుపయి సుతి కలుపు కొనుటకు నాదుపట్టగనే పజ సద్దు మణగును. చిటి తాళములు వాయించుచు బిళ్ళారి జేజేకు జేజేలిడ ముక్కంటిసొమ్ము నెత్తికొని యాలపించుచు నొకటి రెండు మెట్లుదాటి చుక్కచోటు నందెనో యప్పుడోలగము గూడ నేలనున్నామను కొనలేదు. ఆ విన్నాణి తిన్నెపై నిలిచి కనుకని వినుకని కలిమిని తెలగుచు నరుదెంచిన మానిసుల నట్టె యొక్కసారి తేటి పాటఁ జూచును. వారి వారి చదువు తెలివితేటల మదులఁ గూరిన కోరికల పాటలనట్టె పసివట్టును. పెద్దలదారి నీటికొలఁది తామర తీరుగదా. ఇంకనేమి? ఆచదురు నొకసారి పాటకచేరి చేయును. ఒకపట్టున నట్టువగుట్టులఁ జూపును. ఒకతేపనుద్దవడి పద్దెములఁ గుమ్మరించును. ఒకమాటు మాటలతేటలఁ జూపును.

ఆ బత్తుడు కతలో రంగారు సింగారము పొంగారఁజేయును. నవ్వుల మువ్వంపుఁబువ్వుల నువ్వున రువ్వును. అచ్చెరువు హెచ్చుగవిచ్చుకొన వాక్రుచ్చును. జాలి జాలు జాలుకొనఁజేయును. ఎత్తటినే బత్తి ముత్తులపై నెత్తికో లెత్తికొన నుత్తులగు పలుకుఁబొత్తుల నొత్తిచెప్పును. ఒక చేమిటి? ముత్తిగ చవుల జవులనే మెయినేఁ ప్రాముకొనఁజేసి సోము గోముతో నామెతలిచ్చును. ఆ గద్దటి కొలువు వారలఁ జాడుచుఁ జేటచెవుల వేల్పులుగా, నాడుచు దుగబొట్లపిటీఁదియైదు కనుంగవల సామిలుగాఁగత వినుచుచుఁగంటి విన్కరులుగాఁ జేయును.

మైసూరు

మైసూరు దొరవారు ముందుగా బయనపు వెచ్చమునకు నొడమినంపి వారిం గారవమునఁ బిలిపించుకొని రెండుసారులు కతలు నెప్పించుకొని విని తనవి దీఱక వీణియంగూడ వాయింపుమనెను. మన బయకాఁడు వల్లెయనియొకనాటి సంజత రాచకొలువులో వీణయనందుకొని తంతులు దీటి బిరడలు బిగించి కరివెనిమిరిశాయము చేసికొని జాలు వాటుగనొక్కసారి మీటి యొకింత జాటిన సారెలు చక్కనొత్తి మేళగింపు సరిగనున్నదని యెఱిఁగి యావల మొరయింపునకు దొరకొనివావిరి సాలతి బెళుకులు సొరమల కులుకులు తందనపుఁ బలుకులు దరువుల పొలుపులుముక్తాయింపులు నొకటియేమిటి? ఆవిద్దియ యొద్దియయందుఁ దనకున్న యొద్దిక చెతురునెల్ల నాగద్దటికాఁడు చూపి పుడమిఱేని కెం తయో సంతసము కల్గించెను. అపుడాసామిమిగుల మెలుగుపని తనముగలవసిఁడి మురుగులను రెండు జతల నేలువలను ఒక వీణియను ఒక తంబురాను 1116-00 లుంచిన రొక్కపుసంచి నిచ్చి గారవించిరి, ఇది రాచకొలువులోనిచ్చు మొట్ట మొదటి పసదనము.

మైసూరు కొలువు కూటమున కంతంతవాఁడు పోయి నెగ్గిరాజేఁడు. అందు శ్రీ వి. రాచప్ప

మున్నగు కొమ్ములు దిరిగిన పెద్దగాణ లున్నారు. అసలుదక్కినపు విలాతియే పాటకుఁ బెట్టినపేరు. వారు పెద్దలకు వంకలుపెట్టి తీయుదురు, అట్టిగిట్టని తావున మనలెంకగా రుల్లసమునఁ దన విద్దెం జూపి యందలి గాణల నెల్ల నలరించివచ్చిరి. మన తెలుఁగు వారలలో నాటికి నేటికి నొక్క శ్రీనాథ కవి మా త్రమే యిట్టి పేరల మన్ననలనంది వచ్చినది.

చల్లపల్లి

చల్లపల్లిరాజావారు శ్రీరాజా అంకినీడు మల్లి కార్జునప్రసాదరావు దొరవారు వీరిం బిలిపించుకొని కత చెప్పించుకొని వినియు, వీణెపాటను వినియు మిక్కిలి యరుసమందిరఁట. అందు మనలెంకగారు కుడిచేతితోను కదరువు, నెడమచేతితో మ జో క కదరువు నొక్కయదననే వేయఁగా దొరవారవి చూచి మిక్కిలి యబ్బుర మొంది యెవ్వరిదేశఁ గాని పనియని మెచ్చుకొని పలికి కాలికి బంగరు గండ పెండారము వేయించిరట.

ఎదురొత్తు

నారనకయి సరుఁడెంత ననువో యెదిరిన వారి కంత మముఁడు. ఆయన కత నెప్పుచో నెల్లరు సద్దు లేకుండనే వినుచుందురు. ఎప్పుడైన మోఅకుఁ దెవ్వఁడేని కిక్కురుమనెనో టక్కున వానికిం గతకు ముడివెట్టి పక్కునఁ బ్రజల నవ్వించును. దాననా మానిసినానగలిగి రొదమాని మోము వా లు చు కొనును. ఆయన్న ప్రక్క మద్దెల ఫిడేలు వాయిం చుటకును నెవ్వరు పీతు సెందుదురు. ఎటొవాజ్జ గాంధ్రలో నెవరేని యడఁకువ సూపక లేనైనఁదల విఱుసుఁదనము సూపినట్టు పొడకట్టెనో యిఁక వారింబట్టి సూచును. సయింపఁడు. కతముఁగించు లోపలివాని కతగనుఁగొనును, ఎచిటనో యిఁటుకు నఁబెట్టి జంపెంజంపితివి. పదియక్కరు లేవియనియెనో ముసుకియలేదు సామీయనియెనో మలహరి సావేరి వంటి రెండు దగ్గఱగానుండు రాగములలో నొక దాని నంతుపట్టకుండు నట్లాలపించి వాయింపుమని పలికి యొకటి పాడిన మఱొకటి వాయించితివి రాగము నెఱుఁగనైతివని యేదోయొక నెరసు సూపి నిగమ పదగరిమ మాదారి. పాపగానిపని నీ దారిగాఁగానీ పనిసరిగా దప్పా. నీ దా ; నీదారి మాదారి మాదారి. మరిమాపని నీదరినిఁ దగదప్పా దారిఁదప్ప పస గద్దా. పసమాపగా సరిగాదప్పా. పనిసేప్పగదా పదపద' అని చెతురు సూపి గిక్కురు పెట్టును. మరియాద సూపువారి జోలికిఁ బోఁడు కరువలి తలవంచుపులు పోచలపరి తోనాడుకొసును.

ఆయన ముందు చూచునది మన్ననగానిరొక్క మును గాదు. 1924 లో నొక జమీందారు గారి కూఁతుపెండ్లి పిలుపు కాగితమున "హరికథ" అనియే కలదు. ఏకతమునను పీరి పేరందుపడ లేదు. అందు శ్రీద్వారము వేంకటస్వామినాయఁడు శ్రీ వ. సంజీవరావు శ్రీ వి. రాచప్ప శ్రీ తు. సంగమేశ్వరశాస్త్రిగార్ల పేర్లున్నవి. ఆవల నెవరు వెళ్ళి యెంత బతిమాలినను గతను నుడువరాలేదు; అటకు 112 మంది కయిసరులు వచ్చి దీవించిరి. వీరు దీవెన పద్దెమును గూడ నంపలేదు,

శ్రీ రాయఁడు శాస్త్రులుగారు శ్రీతిరుపతి వేంకటేశ్వర కవులు మున్నగు పెద్ద చదువరులు నైత మీయనపై నొక కన్ను వెట్టి మెలఁగెడివారఁట.

చేబోలు

ఒకతూరి చేబ్రోలులో "రుక్మిణీకల్యాణము చెప్ప నరిగిరి. అందు సాలకరుగుచుండ దారిలో నెవరో హరికథా గిరికథా అని యెగతాళిగా ననుకొను చుండ వీరిచెవిఁబడినది. అదివిని చని చదురున నరు గెక్కి ఇపుడు హరికథ చెప్పనా? గిరికథ చెప్పనా?

అని యడిగిరఁట అమ్మాట విని యచటఁ గూర్చు న్న వారిలోఁ గొందఱీయన యొడలు తెలిసిమాటాడు చున్నట్లులేదు. గిరక థే చెప్పమందుము. ఏమి చేయునో చూతమని యనుకొని గిరికథేచెప్పుఁడని కట. అప్పుడు సరేయని నవ్వుచు వెంటనే కొండ కత (గోవర్ధనోద్ధారము) చెప్పిరఁట అప్పటి కప్పుడే డబ్బాటుగా దరువులు పద్దెములు తోవా చాలు నల్లుచుఁ గత సెప్పుట కెంత సత్తినేర్పు నుండ వలెనో చూడుఁడు. వడిక్రై తలల్లువారికిఁ గాక పెరల కిది తరమా ?

చట్టులు

మన లెంకగాడు తాము వ్రాసిన కతలనే చెప్పు చుండురు. అప్పటికి పెర లెవరును వ్రాయలేదు. గూడ. ఆయన కతలఁ జూచిన పిదప నెన్ని యో కతలు పుట్టినవి. ఆయన యెన్ని కతలో వ్రాసి యెందఱికో నేర్పెను. వారు వెరిమ మమదనులు సలుపు సిసువులకు వలసిన యాట పాటల నేర్పుట యింటనేకాదు. సందెలయందు వయాళి కరుగుచు నొక్కొక్కప్పు డాయావానిఁగూర్చి మాటా డు చు చప్పున నడిబాటలో నిలిచి తకిట తకిట యని దరువు వైచుచునట్టువ ద్రొక్కుచు నేర్పుదురఁట. ఆయనకు బిడియములేదు. ఎవరిని లెక్కఁ బెట్టఁడు. ఎంతవాఁడు నాయన యెదుటనోరు విప్పలేఁడు. తెలుఁగుగడ్డ నిండ నాయన చట్టులు ముసురుకొనిరి. వింత యే మన, నెఱకు దొర దొన్నె యొజ్జపజ్జంబోలె నాయన కడఁ జదువనివారు సైత మాయన చట్టుఁమనిచెప్పు కోసాఁగిరి. అటులైనఁ దమచేఁ గతలు సెప్పించు కొని విందురని వారియాస. ఎటులైననేమి వీరిం జూచి యాప్రౌఢులలోవెన్నుకతలుసెప్పుదామారులు తెనుఁగుగడ్డవైఁ కొల్లలుగా వెలసిరి. నాఁడుకాలాజీ దాసునకును బెద్దకతగాఁడన్న పేరున్నది.

వెన్నునికత వట్టుక

ఈ వెన్నునికతలు మఱాటానుండి మనకు దిగు మతియైనవని కొందఱితలంపు. ఎట్లన, మహారాష్ట్ర మున 16 శతాబ్దిలో "ఏకనాథపంత్" అను గొప్ప వెన్నుని బత్తుఁడు వెలసెను. ఆయన వెన్నుని లొగ డుచుఁ జాల పాటలు వ్రాసెను. వానిని "కీర్తన లందురు. ఆకీర్తనలు పాడుచు వినుచున్న వారికిబ త్తిని గఱపుచు నడుమ నడువఁ బిట్ట కతలు, నవ్వుల కతలు చెప్పుచు వినువారి నాపంతు సంతసపెట్టుచుం డును. ఒక్కొక్కప్పుడు తానేగాక వినువారిచేఁ గూడ "పుండరీక వరదహరి విఠల్" అని బిగ్గఱగా ననిపించుచుండును. ఇతని తరువాత వచ్చిన "తుకా రామ్" కూడ నీ యేకనాథుని వలెనే చేయుచుం డెను. అదియొక "కీర్తన సంప్రదాయము" ఐనది. పిమ్మట బౌంక్ సంస్థానాధిపతి "బాళీసాహేబు పంతు" గూడ నీకీర్తన సంప్రదాయ మవలంబించి తానేగాక తనతోఁ దన పిల్లలను గూడ గలుపుకొని కీర్తనలు పాడెడివాఁడట. ఇదే మన తెలుఁగునాట హరి కథయైనదని కొందఱందురు. కాని యదినాకు సరిగా నుండలేదు. మనకు బత్తిలేకపోలేదు. కీర్తనలు లేక పోలేదు. పాల్కురికి సోమన (12 శతాబ్ది) బసవపురాణము 4వ. ఆశ్వాసమున "మేటియై చను భక్తకూటువులందు - పాటలుగాఁగట్టెపాడెదువారు. ప్రస్తుతోక్తుల గద్యపద్యకావ్యముల-విస్తారముగఁ జేసి వినిపించువారు. అటుగాక సాంగభాషాంగక్రియాంగ పటునాటకంబుల సటియించువారు" అని కలదు. కాన మన కాటలు పాటలు నానాటికే కలవు. 18వ శతాబ్దిలో రామదాసు కీర్తన లున్నవిగదా. వానినే 1880 లో నాగండ్లవరదరామదాసు హరికథగా గూర్చెను. ఆవల మనలెంకగారందుకొని యీకతలు చెప్పుదారిం బెద్దది చేసిరి. ఆడెమున బత్తిరాణించి

నది. వెన్నుని కతలు మిన్నుమన్ను నలముకొన్నవి. వారనగారు వచ్చిన పనియైనది. నాపనియు నైనది. ఇప్పటికే దోసిలినిండినది. ఇక నొండు రెండుమా త్రము విరులు గిల్లెదను.

కబ్బములు

వారనగారికి వేలుపు కాసయన్న నీసుగాని రోస ముగాని లేదు, గాని తేట తెనుంగన్న మాట వినం గనే యేటికో పొంగిపోవును. తెలుఁగువారికిఁ దల్లి కాసపై మురిపె ముండదా? వింటిరా? వేల్పుకాస యొత్తిళ్లచేనాటికిఁ దెలుఁగున లింగివెలుంగుమాసి కలంగిపోయెను. మాటాడు దానికింగూడఁ గొఱ గాని దయ్యెను. కాననే "అచ్చతెనుంగు పద్దెమొక్ కైనను గబ్బములోన మండినన్ - పొచ్చనియాడు చుఁదురు."

అని తెలఁగనార్యుఁడన్నంత మేరకు దిగెను, అంతేగాదు తెలుఁగు స్వాతంత్రమైన కాసగాదన్న వారును బయలుదేఱిరి. ఇది చూచికాఁబోలు మన వారన తెంగాగు తెలఁగువాడుకొని యెన్నియో కబ్బములు వ్రాసిరి. ప్రామిసుకులకొనలఁ గొన్నింటి నందుకొని దెనిఁగించిరి. వెన్ను నిపాటంగూడ (భగవద్గీత) వేల్పుకాస పలుకులేకుండ వ్రాసిరఁట. తెనుఁగుతేనెసోనలనానిన యామానిసి మానికము వూనిక నేమన, నొకసారి శ్రీనిడదవోలు వేంకట రావుగారు చెప్పఁగా వింటిని. వీరు తద్భవపదములం గూడ నంటక నేమముతోడి బతముగాఁ దెనుఁగుఁ బలుకులతోడనే కబ్బములల్లిరఁట. ఇందుల కెంత చదువు, ఎంత చెదురు, ఎంతసత్తి, ఎంతబత్తి, ఎంత నేమము, ఎంతవేరుపు, ఎంత తెలివి, కావలయునో చూడుఁడు. ఇఁక నొక్కమాట చెప్పి ముగించెద.

నేను భాగవతము 11-12 స్కంధములఁ దెలిఁ గించితి. దానికి "శ్రీసంపత్కుమార" గారు "జయంతి"లో సంస్కృతవాచకుచు "పబువు" వంటి క్లిష్ట తద్భవ రూపాలూ "అతసీసుమాతను" వంటి లక్షణ విరుద్ధప్రయోగాలూ అక్కడక్కడా కనుపిస్తవి" అని తెలిపిచ్చిరి. "అతసీపుష్పసంకాశః"అను దానికి "అతసీసుమా తనుద్యుతి తతుక్ దళదిళా భాగంబులందును వ్రక్కొనఁగ" అని దెనిఁగించితి. అతసీసుమ + అతనుద్యుతి అని పదచ్ఛేదము. అతనుద్యుతి యనఁగా నధికకాంతియని యర్థము. దానిని వారెఱుంగక సుమశబ్దమును స్త్రీలింగము చేసితి ననుకొన్నారు. ఇఁక రెండవది. నా రెండుస్కంధములలోఁగల శివేల పద్దెములలోఁ బదమైన నచ్చ తెలుఁగు పద్దెము లుండునో యుండవో అందొకటి యిది.

చ॥ "ఒఱఁగితిఁ గాఁపురంపునుయి
మక్కిరి బిక్కిరియైతి, నైతిగా
దొఱకటముం దొఱంగఁ బెర
యొక్కఁడు నేడ్డడలేఁడ; నిన్నె వే
నొరిమిక వేడెదం బబువ !
యొత్తిలి పట్టితి నంజదోయి నా
యెఱిఁగల చాలునంచుకొని
యొయ్యన నోమఁగదయ్య వేలుపా!"

ఈ యచ్చతెనుఁగు పద్దెమందలి "పబువు"పలుకు వారికిఁ క్లిష్టమైనది. భాగవతము మంచిచెడ్డలఁ దెప్ప బూనుకొన్న వారే యిట్లన్న నేమనఁగలము."అచ్చ తెనుఁగున వ్రాయఁగల్గుటయు నరిది. వానింబదివి తెలిసికొనగల్గుటయు నంతకంచె నరిది. అయిన నేమి? తెనుగుగడ్డ గొడ్డువోలేదు. వారన తెంగ గారియందు బత్తిగల సిసువులు వారి కబ్బముల నెల్ల నచ్చువేయుంచి వాని దెలుఁగు మాగాణమున నలుముకొనఁ జేసిన లెస్సగానుండునని మనవి.

FOR ALL YOUR REQUIREMENTS OF

SOFTWOOD PLANKS, PACKING CASES, BATTENS,

CRATES, BALEBOARDS ETC.,

Please contact :

MOHAN TIMBERS AND SAW MILLS,

PERAMBAVOOR,

(KERALA)

Approved suppliers to :

M/S. I. L. T. D. C. Ltd., Chirala,

M/S. Tata Oil Mills Co. Ltd.,

Leading Textile Mills,

Engineering Industries etc.



"హరికథకపితామహ"

శ్రీమదజ్జాడాదిభట్ట నారాయణదాస వైశిష్ట్యము

— శ్రీ దీక్షితదాసు

శ్రీయుతుఁ డాదిభట్టకుల సింధు సుధాకరమూ ర్తియైన నా
రాయణదాసవర్యు ధిషణాధికతన్ సరితూఁగజాలు, వా
ణీయులు పుట్టియుండ రవనిన్ గతమందున, వర్తమానమం
దేయెడ లేరు, జనియింపరు, మచ్చున కొక్కఁడేనియున్.

సీ॥ ఇరుహస్తములతోడ చెరియొక తాళంబు - చరణద్వయాన నేమరక రెండుఁ
బచరించి పల్లవిఁబాడుచుఁ గోరిన - జాగాకు ముక్తాయి సరిగ నిడుట;
నయమొప్ప వ్యస్తాక్షరియను, న్యస్తాక్షరి - ఆంగ్లంబులో నుపన్యాస; మవల
నల్వురకున్ దెమ్మనన్, నల్వురకు సంస్కృ - తంబున వలయు వృత్తాలఁగైత;
గీ॥ సంశయాంశమ్ము శేషపూరక్తితోఁ బ - రిష్కరించుట, గంటల లెక్కఁగొంట
మరియు ఛందస్సుతోడ సంభాషణమ్ము - దార బోధరించె నష్టావధాన మతఁడు.

సీ॥ "అహహా! యీతండు పాణ్యపరావతారమే - వేయేటి?" కని నుతిసేయువారు;
పలుబాసలందు నేర్పరి, వీరికిన్ సాటి - పుట్టఁబో రొరు"లని పొగడువారు;
"కంఠరావము ఘనాఘన గర్జనంబుల - కెదురొడ్డు" నని యుగ్గడించువారు;
"గానసాహిత్య లసమానముల్, సౌందర్య - మంతకె"చ్చని కొనియాడువారు;
గీ॥ తెనుఁగు గడ్డకు వన్నియఁ దెచ్చినట్టి - యీ మహామహుఁగని తరియించినాము,
బాపురే" యంచు సంతృప్తిఁ జూపువారు - వైరి సభలందు, భావుకు లాతనిఁగని.

సీ॥ అష్టావధానంబు లవలీల సల్పుచు - వైణికవిద్యఁ గేవలతఁగనుచు,
హరికథాగానవిఖ్యాతిఁ "బితామహ" - బిరుదాన గండపెండరముఁగొనుచు,
పల్లవి ద్రుతవిలంబమ్ములఁ బాడుచు, - నధ్యాత్మచింత నిత్యంబు మనుచు,
భరతశాస్త్రము నృత్యపటిమ వెలార్చుచు, - ముక్తి సుస్వరయుక్తి ననుచు,
గీ॥ అప్రతిమమైన సర్వకళాప్రపూర్ణ - మూర్తియై, దేశదేశాల ప్రమోగిన యశ
మాశలన్ వెల్లఁబూయ, నారాయణబుధు - డాంధ్రులకు గర్వకారణుఁడై లసించె,

—: వేడుకోలు :—

సీ॥ నీగజ్జె కదలింపు నేర్పున భరతశా - స్త్రంబు వినూత్న తేజమున మించె;
నీదివ్యసాహితీనిపుణతకున్ బృహా - స్పతియైన మెచ్చి అంజలి ఘటించె;
నీమేఘగంభీరనిస్వనంబున దిశా - వలయంబు మారుమ్రోతల ధ్వనించె
నీయోష వాగ్గర్భిణీకాంత వేణు భా - వాల బిడ్డల నవలీల గాంచె;

గీ॥ నాంధ్రభారతి వీవయి యవతరించి - నావు, శ్రీ యాదిభట్ట మాన్యకులజాత;
వానికెక్కిన శ్రీహరిదాసవర్య! - నన్ను దీవింపరమ్ము. వందనముఁగొమ్ము.

TELEGRAM :
"Manju" OLLUR.

TELEPHONE :
60, OLLUR.

Messrs. FAKHRUDDIN & Co.,

General Hardware Machinery & Metal Merchants,

38, Netaji Subhas Road, P. B. No. 2384,

CALCUTTA-1.

With Best Compliments from

Messrs. Sudershan Timber Trading Co.,

25-A, SWALLOW LANE,

CALCUTTA-1

(MAKERS OF QUALITY PACKING CASES)

★ శ్రీమదజ్జాడాదీభట్ల నారాయణదాసు ★

— శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణ

పురాకృత భాగధేయమునఁ బుణ్య పురుషులను స్మరించు నవకాశము గొందఱికి లభించును. నాకట్టి యదృష్ట మబ్బినందులకు నాజన్మము ధన్యము.

శ్రీనారాయణ దాసుగారిని వీననివారీ కాలమున నుండరని నాయూహ. వారి చరిత్రము అజరామరమై వారి నెల్లరకు స్మరింపఁజేయును. వారు వాగ్గేయకారకులై యసంఖ్యయశము నార్జించిన వారు. వారాత్మోద్యమున సిద్ధవాస్తులు. ఆయా శక్తుల నుల్లేఖించుట యీ వ్యాసమునకు విషయము గాదు. ఆమహామహుఁడు హరికథా పితామహుఁడే గాక కవితా పితామహుఁడనియు; గవిసార్వభౌముఁడనియు నిరూపించుట యిందలి విషయము.

శ్రీదాసుగారి రచనలు వెక్కులుగలవు. అందు గొన్ని మాత్రము ముద్రితములు. చాల గ్రంథముల ముద్రితములయి యున్నవి. ముద్రితములలోఁ గొన్ని యనువాదాత్మకములు. మఱికొన్ని యక్షగాన సరణికిఁ జెందినవి. ఇంకొకకొన్ని శతకములు. మఱికొన్ని విమర్శనప్రధానములు. మిగిలినవి స్వతంత్రకావ్యములు. ఇందుఁగొన్ని సంస్కృత భాషలోఁ గలవు. కొన్ని యాంధ్రమున నున్నవి.

ఈ సువిశాల విశ్వమునఁ గొందఱు కర్మజన్ములు. కర్మఫలము ననుభవింప నీజగతియం దుద్భవింతురు. మఱికొందఱు కారణజన్ములు. వారి జన్మమునకుఁ బ్రత్యేకమగు కారణముండును. తన్మూలమున నా విర్భవించి తత్సాధనానంతరమునఁ దిరోహితులగుదురు. అట్టి మహోన్నతాత్ములెప్పుడో యొచ్చటనో యవతరింతురు. సర్వతోముఖపాండిత్య ప్రతిభా సంపన్నుఁడగు నీనారాయణదాసుఁడా కోవకుఁ జెందినవాఁడు.

సరస్వతి సకలకళా పరిపూర్ణ. తదంశమున జనించినవారే విద్వాంసులును, కవి పుంగవులును గాయనగాయనీమణులును. ఇందు మొదటివారిలో వేదశాస్త్రాది విద్యావిశేషములున్నట్లు కళలకుస్థానముండదు. రెండవవారు కవితల్లజులు. వారిలోఁ గొందఱికి శాస్త్రజ్ఞాన ముండును. కాని సంగీతాది కళాసంపద మృగ్యము. గాంధర్వమున గణుతికెక్కిన గాయన గాయనీమణులలోఁ గవితాశక్తియు, శాస్త్రవైదుష్యమును మచ్చునకైనఁ గానరావు. ముచ్చటగా నీమూఁడుశక్తుల మూర్తీభవించిన వ్యక్తులు కనుచూపుమేరఁగానరారు, పూతకాలమున నాఁటివాఁడుగదా కాళిదాసు. ఆదాసునకుఁగూడ సాహిత్యకవిత్వ శక్తులు గలవు. గాని గాంధర్వాంశ యున్నట్లు గాన్పింపదు అట్లే గాయకాగ్రేసరులలో పలువురు శాస్త్రవైదుష్యమంటని వారే. శ్రీత్యాగరాజస్వామియొక్క మా రామచంద్ర కరుణాకటాక్షమున నారదమహర్షి యుపదేశమహిమమున శక్తిత్రయసమున్నేతుఁడయి శోభించుచున్నాఁడని తోచును. అట్టివాఁడే కళాప్రపూర్ణుఁడు. ఆత్యాగబ్రహ్మమువలె శ్రీదాసుగారు సకలకళాపరిపూర్ణమగు సరస్వతి యవతారము.

కవిత్వము పురాకృతకర్మఫలము. అదిసమ్యులకు సముపలభ్యముకాదు. అందుచేతనే నా కవిత యువయించుట మఱియు నరుదు. అందులో బ్రి పాకము నందినకవిత బహుదుర్లభము. అట్టికవితా శక్తినముపేతులే మహాకవి పదవాచ్యులగుదురు. "వాల్మీకికాళిదాస ప్రభృతయో హ్యేతా పంచ మహాకవయః" అనునానంవవర్ధనాచార్యోక్తి పరిణత కవితా పరిణీరుచకే చెందును. ఆ స్థానమునలం కరించవఁదగిన మహాకవి శ్రీనాథుఁడొకఁడు.

ఆదికుండియు నీకవులు కొన్ని కొన్ని బిరుద ములతో నొప్పుచున్నట్లు గ్రంథాదములను బట్టి యవగతమగుచున్నది. ఆనాటి భాపులు వారి ప్రతిభా విశేషములకు ముగ్ధులయి యీయీ బిరుద ముల వారి నాదరించుట యలంకరించుట చరిత్ర ప్రసిద్ధము. కవి జీవించి యున్నప్పటికంటె యాతని యనంతరమున నట్టిని యొక్కువగ లభించుటయు నందఱికిని విదితమే. సంస్కృతమున మొదటి కవి వాల్మీకి. ఆతని కెప్పటికిలో తెలియముగాని "కవి కోకిల-కవిసింహ" బిరుదములు రెండుగలవు. కాళి దాసునకు "మహాకవి" యను బిరుదమున్నది, ఇట్లు మహాకవి బిరుదమును ధరించినవారు కాళిదా సుని తరువాతి కవులలోఁ గలరు. వారాతని యను యాయులేగాని అగ్రగయాయులు మాత్రముగారు ఇట్లే యాంధ్రభాషయందుఁ గవిత నుద్ధంచిన పెద్ద లకును బిరుదము లున్నవి. నన్నయ భట్టారకుని మొదలు నాధునిక కవి వఱకు సందఱునేదో యొక బిరుదమును ధరించిన వారలే. కొందఱు కవి బ్రహ్మలు. మఱికొందఱు కవిసార్వభౌములు ఇం కొక కొందఱు కవితాపితామహులు. కొందఱు కవిపక్రవర్తులు. ఇట్లువారు బిరుదములను ధరించు టకుఁ గలకారణములను గమనింతము.

ప్రాచీనాలంకారికులు కవుల కవితా విశేషముల నాధారముగఁ గైకొని పలువిధములవేళ్ళనిడినారు. అష్టదంగ్రహాకవుఁడాత్మకవి. గుణదోషవిధాత జ్ఞుఁడు విధాత. ప్రబన్ధేషుఘుణాయత్త వచనుఁడు రోచిష్ణుఁడు. అనుప్రాసయమాబద్ధ పదబంధుఁడు వాచికుఁడు. యమకాన్విత కవితా కల్పనుఁడు శిల్పికుఁడు. అలంకారయుక్త రచనా పరిణతుఁడు భూషణాఢ్యుఁడు. రసైకతానసృష్టి మార్దవి. వీనినిఁ బరిశీలింప నిమ్యుని బిరుదములుగ గోచరింపవు. వైనఁ బేర్కొనఁబడినవన్నియుఁ గవితాగుణములు, ఈయని యొక్కొటొక్కటిగ నాయాకవులయందు గోచరించుచున్నవి కానని కవిత్వైకదేశ జ్ఞాన మాత్రలబ్ధ సంజ్ఞానిశేషములు రాజశేఖరుఁడు మాత్రము తనకావ్యమీమాంసయందుఁ బదికవితా గుణములను బేర్కొనెను. అందుఁగల గుణాధిక్య మును బట్టి వాఁకిఁ బిరుదముల నిర్ణయించెను. కవిత్వకాముఁడై కావ్యవిద్యలను నుపవిద్యాలను సంగ్రహించుటకు గురుకులవాసము గావించువాఁడు విద్యాస్నాతకుఁడు. తన మనస్సునందే భావముల నల్లుకొనుచు, వాని నితరుల కెఱుక పడనీయక కప్పిపుచ్చు కొనుచునున్నవాఁడు హృదయ కవి. తానుకావ్యమును రచించి మఱియొకరి పేరున సభలో చదివి వినిపించువాఁడు అన్యాపదేశీయుఁడు. ఈతఁడు దోషముల నుద్ఘాటింతురేమో యనుభయ మునన న్యాపదేశమునుగావించును. తనకుఁ బూర్వ మునఁ బ్రస్తుతింపఁబడిన కవులలో దనకు నచ్చిన కవిచ్ఛాయల ననునరించి కవిత్వమును జెప్పువాఁడు సేవిత యనఁబడును. నిత్యము పద్యములల్లుచుం డును. ఆపద్యములు మనోహరముగనే యుండును. కాని యేనాఁటికానాఁడే యవి యంతరించుచుం డును. గ్రంథరూపమును ధరింపవు. అట్టివాఁడు "ఘటమానుఁడు," ఏదేనియొక ప్రబంధమును రచించినవాఁడు మహాకవి. పెక్కు భాషా విశే షములతో రసవత్తరములగు ప్రబంధములను రచించుచు స్వతంత్రుఁడై మెలంగునవాఁడు కవితార్కి.

ఇట్టివారు లోకమునఁగొలఁదిగ నుందురు. ఇఁక మంత్రశక్తిమహిమమున సిద్ధుఁడై ఆవేశమునఁ గవిత్వమును జెప్పువాఁ డావేశకవి. ఎవ్వఁడు కోరిననప్పుడే కవిత్వము జెప్పువాఁ డవిచ్ఛేది కవి. సిద్ధమంత్రుఁడై కవనము నల్లువాఁడు సంక్రామయిత యనఁబడు. ఈమువ్వురును మంత్రశక్తిచే మహిమల గొన్న వారు. వారి నటుండనిండు. నానాభాషా ప్రవీణుఁడు, నానావిధ ప్రబంధనిర్మాత. రసభావ నిరంతరముగఁ గవిత్వ మందఱు మెచ్చఁ జెప్పఁగలవాఁడు కవిరాజు. అతని దృష్టిలోమహా కవికంజె కవిరాజేయధికుఁడు. అట్టి కవిరాజులకు రాజుకవిసార్వభౌముడు. ఇదిప్రాచీనులనిర్ణయము.

వైద్యము - వేదాంతము-కవిత్వము-సంగీతము కొలఁదిగనో గొప్పగనో యందఱికిని దెలిసియుండును. అంతమాత్రమున నాతని నావిద్యలో సిద్ధహస్తుఁడని యనఁగలమా ? అట్లేకవిత్వమును జెప్పు ప్రతివానిని కవిరాజని పిలువఁగలమా? పిలిచినసామసమగును, పరిశీలింపఁగాఁ బరివాఁడునందిన కవిత యున్నవారినట్లు పిలుచుట సముచితము. కవిత యందలి పాకము గాంభీర్యము, " అర్థగంభీరిమా పాకః " అని లక్షణము. అదియే కవిత్వమునకుఁ ప్రాణము. పాకముఁ దప్పినకవిత యంతగారుచిఁ పదు. ఇంతకుఁ గవిత్వమునకు బంచావస్థలు గలవు. అయిదంతరువులనినఁ గాగుండును. రచన -వస్తువు-భావము-రసము-ధ్వని అనునియ్యవి యుత్తరోత్తర ప్రధానములు. ఉత్తరోత్తరప్రశస్తములును. ఒక్కొక్కకవి యొక్కొక్క యంతరువు నాశ్రయించును. దానినిఁ బట్టి వాని కవితాశక్తియుసుండును. ఇందు రసప్రధానములు ధ్వనిప్రధానములునగు రచనలు శ్రేష్ఠమోత్తమములని యభియుక్తుల యాశయము. రసభుష్టములు ధ్వనిప్రధానములునగు కావ్యములను రచించినవారలే మహాకవులు-లేక-కవిరాజులు లేక కవిసార్వభౌములు. ఆ భేదమును బరిశీలింపనినాఁడు పర్వతే పరమాణౌ చ పదార్థత్వంప్రతిష్ఠితం " అను సూక్తి సార్థకమగును. కాళిదాసుమహాకవి. అతని రచనగంభీరము. అతని పలుకు ధ్వని ప్రధానము. గసగుగిక లాతనిమాటలు. ఆంధ్రమున వన్నెకెక్కిన వారు నన్నయాదులు. వారియం దుత్తమ కవి లక్షణములు గోచరించును. సంఘటనాత్మకములు వాస్తవికములునగు కావ్యములు ముందడుగిడఁ జాలవు, భావ ప్రధానకావ్యములకుఁ గొంత స్థానమున్నది. గసాత్మకములగ్రస్థానమలంకరించును ధ్వని ప్రధానములుత్తమస్థాయినిఁ జేరును. సంఘటనా సూత్రైకబుద్ధి బాలకవి. వస్త్వేకతాన మతికవి. భావావిష్కరణ ప్రవణుఁడు కవీంద్రుఁడు. రసోల్లసదనన్య వాక్ప్రమత్కృతి మత్కృతి కల్పనా నల్పమతి మహాకవి. ధ్వనిబంధుర నిబంధనాను సంధాన విధాయి కవిరాజు, లేక కవిసార్వభౌముఁడు. శ్రీ నారాయణ దాసుగారి తుది రెండు లక్షణముల నార్జించిన ప్రతిభాశాలులు. ఆతని కవితయం దాప్రతిహత యెట్లుప్రతిపలించుచున్నదో మున్ముందు భావుకులు బరిగ్రహింపగలరు.

అనువాదము ద్వివిధము. యథామూలము. స్వేచ్ఛానువాదము. ఈరెండింటికిని మూలాధార మెద్దియో యొకింత యుండును. కాన ననువాద రచనలందు కవి ప్రతిభ యెక్కువగ గోచరింపదు. ప్రతిభావంతుఁడగుకవి యా యనువాదమునను దన ప్రతిభను జూప యత్నించినను దా ని ని మూ ల కర్తకే యంటఁగట్టుదురుగాని యనువాదయితకన్వ యింపదు. కావున కవి స్వతంత్ర రచనలయందే ప్రత్యక్షమగును. కవియొక్క భావనాపటిమయుఁ గల్పనాచాతుర్యమును స్వతంత్ర్య కావ్యములందే చూడనగును. "బాటసారి"కావ్యము శ్రీ దాసు గారి ప్రతిభకుఁదార్కాణము.

ప్రాచీన మహాకవులు చతుర్విధ కవితా విశారదులని ప్రశస్తికలదు. వారిదృష్టిలో కవిత్వము"ఆశు-బంధ-గర్భ-చిత్ర-భేదమునఁ జతుర్విధము- శ్రీదాసుగారియందీ నాలుగుశక్తులుగాక మఱినాలుగుశక్తులు గూడఁ గలవు. అందు మొదటి దనువాద కవిత. పారశీకభాషలోనున్న రుబాయత్తుల ననువదించి యీతఁడు ధానిని సాధించెను. అనువదించుటలో నీతనికొక ప్రత్యేకతగలదు. పారశీక భాషను గూలంకషముగ నాకళించి దాని యంచలి సారమును గ్రహించి యా "యుమరుఖయాం" అను కావ్యమును నాలుగు భాషలలోనికి మార్చి రచించుట యనన్యసాధ్యము. ఇయ్యది మానవ శక్తి శతీతము. ఇది యొక్కటియ యీతని పాండిత్యమునకుఁ గల్పనాచాతుర్యమునకు నిదర్శనము. ఆతఁడనువదించి మార్చిన నవరసతరంగిణియు నట్టిదియ. ఆంధ్రమున నన్నయతిక్కన యెట్టనసోమనశ్రీనాథాదు లనువాద కవిశారదులు కాని వాఁ యను వాదములు స్వేచ్ఛానువాదములనియు నయ్యవి స్వతంత్రమలనియు, వారు మహాకవు లనియు సర్వులు నంగీకరించిన విషయమే. అనువాదమున నీతఁడా మహాకవుల కేమాత్రము తీసిపోడని నా భావన. ఇఁక రెండవది గేయకవిశాశక్తి. ఇయ్యది తీసిలో యతుగాన ప్రబంధ రూపమున వెల్లి పరిసి వది. ఈమహా కవి పెక్కుయతుగానములను రచించెను. ఋగ్వేదమందలి కొన్ని ఋక్కు లను గ్రహించి వీణావాదనానుకూలముగ "త్రైయక్కుబడి యనుపేర నొక గ్రంథమును రచించెను. గేయాత్మకముగఁ బ్రసిద్ధినందిన యీ యతుగాన ప్రబంధము లన్నియు సించుమించు స్వతంత్ర కావ్యములవలెఁ దోచును. కాని వానిలోని వస్తువు మాత్రము పురాణకావ్య పురాణేతిహాసములనుండి గృహీతమే. కాని వానిని విదేచించి యందించిన పద్ధతియుసందలి రచనయు ననుపమానములు. మూఁడవది శతక రచన. శతకము మూడు నూరుపద్యముల సంపుటి. అందు ప్రతిపద్యము స్వతంత్రమై యొప్పును. సంస్కృతమునను నాంధ్రమునను నొండు రెండు దక్క మిగిలిన శతకములన్నియు సంబోధనాత్మక పద్య సమన్వితములు. పద్యాంతమున నేదో యొకపదము గాని పదజాతముగాని మకుటాయమానమై యుండును. సంస్కృతమున నమరుక సూర్య శతకములును నాంధ్రమున కాళహస్తీశ్వరా కాస్కర శతకములును గల్పనాత్మకములయి భావబంధురములయి స్వతంత్ర కావ్యములనఁ దగియున్నవి. ఆదిరున శతకములను రచించినవారు శ్రీదాసుగారు. వీరు సంస్కృతభాషలోఁ గల్పనాత్మకములుగ శతకములనురచించిరి. అందు శ్రీరామచంద్ర శతక మాధ్యాత్మిక విశేషముల నలరారుచున్నది. శ్రీకాశీ శతకము కల్పనమునందు విమర్శనము నందును నుత్కృష్టమయినది. మచ్చునకొక్కొక్కముక్క

"తరంగోస్తివార్ధౌ న వార్ధిస్తరంగే
తథా విశ్వమస్తి త్వయి త్వం న విశ్వే,
త్వమేవ ప్రమాణ ప్రమేయ స్వరూపః
కథం విద్మహే త్వాం ప్రభో రామచంద్ర."

వస్తువాదమునఁ జగదస్తిత్వమును ఋక్కని దృష్టాంతమునఁ జూపిన యాప్రజ్ఞాశాలి ప్రతిభయు యాత్మజ్ఞానమున నుపమానములుగదా !

"యథాంధా గజం జ్ఞాతి రే శాస్త్రిణస్త్వాం
తథై వా విదన్ పౌరుషేయ ప్రమాణైః,
అవాక్ఞానసం సత్య మాత్మైకవేద్యం
భవద్దివ్యతత్త్వం ప్రభో రామచంద్ర."

ఇందు "ఆత్మతత్త్వ మాత్మైకవేద్య మను మాట నెంత చిత్రముగ లోకానుభవమునకు ముడి వెట్టి చూపెనో గమనించునది.

"శ్యామలశ్యాం శీతలశ్యాం
సాధుత్వ మా నామ విందతి,
కృష్ణాచ్చంద్ర ధరాజ్జహ్నోః
కన్యామద్గంగా భగీరథాత్."

ఈ శ్లోకము కాళీశతకము లోనిది. ఇందెంతభావ మున్నదో వరికింపుడు. "కాళీయందలి గంగ, శ్యామల వర్ణ కృష్ణపాదోద్భవ గావున శ్యామలాంగి యయి నది. చంద్రశేఖర శిరోభ్రష్టయగుట శీతలజల యయి నది, జహ్నుముని పీతపరిత్యక్త యగుటంజేసి సాధ్వి యయినది. భగీరథ రథానుయాయినిగాన భాగీరథి యను నామము ధరించినది."

"త్రిగుణైరేవ సంసార
చక్రం భ్రమతి తత్త్వతః,
బ్రువన్నితీవాన డుద్భి
శ్చకటో గచ్ఛతి త్రిభిః."

"సంసారచక్రము సత్త్వ రజ స్తమస్సులను గుణత్రయమునం బరివర్తిత మగుచున్నది. ఇందణు మాత్రము సందియము లేదు, అని లోకమునకుం జెప్పుచున్నదా యనునట్లు ఈ శకటము మూండెద్దు లతో నడచుచున్నది." కాళీప్రాంతమున ఎద్దుబండ్లకు ముందొక యెద్దుకూడ నుండును. కాన నచ్చటి బండికి మూండెద్దులను గట్టుదురు. దాని నెట్లూహించి చమత్కరించెనో గ్రహింపుడు. శతక కవిత యీ తీరున భావబంధురమై యొప్పుచున్నది.

నాల్గవది స్వతంత్ర కవిత. ఇందులకు నిదర్శనము "కాటసారి" యను చిన్ని కావ్యము. ఇందితివృత్త మతిస్వల్పము, "భార్యాపుత్రులతో సముద్రమునం భయనించు నొక కాటసారి, పడవ పగుల సముద్ర మున మునింగి, యెట్టకేలకు గట్టుచేరి, భార్యాదు లకై పలవించి, విలపించి వారి నన్వేషించుచుం బయ నించి తుట్టతుదకు వారినిం గలిసి యానందించుట యిందలి వస్తువు." దీనినిం గడు మధురముగం జిత్రించి కావ్యదృష్టిని గంభీరముగం నొనర్చి, వర్ణ నాత్మకము గానించి, యాధ్యాత్మికముగ జీవున కుపాధి సంబంధమునం గల్గు వింతలను ధ్వనింపంజేసిన యా మేధావి భావనాశక్తి నిరుపమానము. ఈ కావ్య మొక్కటియ యాతని కవిసార్వభౌమత కుదాహరణము గాంజాలును. భాషలో భావములో సన్నివేశములలో సాదృశ్యములలో నాతని ప్రత్యేక త యడుగడుగునకు గోచరించుచునే యుండును.

సీ॥ ఒంటిపాటునం బొక్కి యురువయి కింపెక్కి
విన్న తూర్పునగం దూఱి వేగుంజుక్కి
ఱెక్కలు జాడించి ముక్కును గోడించి
కొక్కొరొకోయని కూనెంగోడి
నీటికావులం దాటి తోటల గడితేటి
యెడలు చల్లనసేయుచుండె గాలి
యెదుజాముల పద్దుగాం దోచునింకం బ్రొద్దు
పొడమెడునని చాటందొడంగె గంట
పట్టువెడంబాసి పిట్టలు బయటంబాఱం
దలలు విదిలించి మొక్కలు చెలువుమీఱ
బలిమితోడుత సిద్ధుర బరువుజూఱ
దెబ్బున న్వేసవిన్రేచు తెల్లవాఱ.

ఈ పద్యము వేసవికాలమందలి వేకువను వర్ణించు చున్నది. ఇందాతని భావన యెట్లున్నదో వేఱుగ వచింపనక్కఱ యుండదు. ఆ పదములకూర్పు, ఆ యంత్యానుప్రాసము. ఆ సహజస్థితికి మఱికొంత మెఱుగుదెచ్చుచున్నవి.

"మొదట పాపలెఱింగిన ముద్దుచూపుం
బిదపం గురులుంచు దాపున బెదరుచూపు
దగిలి యెడంబాయంజాలని దిగులుచూపుం
గనుల దూజూచి చూపు నా కన్నెచూపు."

నాయికా నాయకుల ప్రథమసమావేశమునం నాయిక చూపెట్టున్నదో యిందభివర్ణితము. అజ్ఞాది

భావములను చేష్టలద్వారా తెలియఁజేయు నాతని ధ్వని దృష్టి యనిర్వాచ్యము.

సీ॥ "నిను ఱెప్పపాటైన గనుకున్న నోర్వని
కన్నులు కాయలు కాయవలసె
నీమాటల నగసింతే న్వినవేరని
ములుచ చెవులు చెట్లు మొలువ వలసె
నీదుపేర్చివిఁగొంట నిమిసనేనియు మాన
నట్టినాలుక గడ్డి కట్టవలసె
నడియసేపయిన నిన్నెడసి నీరగుచుండు
గుండె బల్బండయై యుండవలసె"

ఈ పద్యము జాతీయములకుప్ప. తెలుఁగుతుది కార మెంతరమ్యముగఁ బ్రయోగించెనో తిలకింపుఁడు.

ఇట్లుడుగడుగునకు నచ్చతెలుఁగు పదములతో నతి మధురములయిన భావములను గ్రుమ్మరించిన యీ మనీషి మనీష యతిమనోహారము. సాదృశ్యముల నిడుటలో గాళిదాసునలె ననుభూతములయినవాని నెన్నుకొనుట యతని భావుకతకు నిదర్శనము.

"ఆ॥ పాలుపొంగుచూపి పైమూఁతలడ్డించి
పడెదుపోల్కి" ఆ ఱాటసారి కనులనీరుబ్బ పైకిఁ బడుచున్నదట !

"గీ॥ జడిసి పిల్లకు ఱెక్కలు చాటుచేసి పట్టునకుఁ బర్విడెడు కోడి పెట్టవలెను" ఎవ్వతో నొక్కతె యొక్క చిఱుత నక్కున గదించి వంగి చూచుచున్నదట !

"గీ॥ తీఁగెలబిగించి యాఱవ వడి వీణెవాయించు నెఱజాణ గానమాడ్కి" మింటికి న్మంటికి న్దఱచు మీఱు. వానదారలను నందములగుప్పి గాలిపాడఁ దొడఁగెనట !

ఇట్లు బహుముఖ ప్రతిభతో నూహించి రచించుట యత్యద్భుతముగ గోచరించును. ఇంత మంచి అచ్చ తెనుఁగున నా పద్దెములను పోనిచ్చిన యాతని మతి యతి సునిశితము. ఎన్నియయిన యుదాహరణ ముల నొసంగవచ్చును. మచ్చున కీ పద్యముల నిచ్చి యుంటిని. ఇఁక నాతని సంస్కృతరచనాపాటవ మున కొక్కయుదాహరణమునుఁజూపి యీ విషయమును ముగింతును.

"అనుచతఁ డంతఁగాంచెఁ
జటులానిల చంచల ధూమ్రమాలికా
ఘన వికటధ్వని ప్రబలకర్ణి
సమున్మీలనమాన రమ్ర నూ
తన రక్తాబ్ధి మొక్కఁదెసఁ
దక్కిన చక్కఁగ బిక్కటిల్లి యు
క్కున నడుమిన్నుదన్ను నొక
కొండను దండనుగాంచి వెండియున్."

ఇదు సంస్కృతమేగాదు. అచ్చతెలుఁగుకూడఁ గానవచ్చును. రెండు భాషలను మేళగించి తన యుభయభాషా పాండిత్యము నిందు చూపించెనా యనవచ్చును. అనుప్రాస బద్ధమగు నారచన శ్రుతి రమణీయముగ నున్నది. ద్వీపసమాసముతోఁగూడిన పద్యపూర్వార్ధమున నర్థాలంకారమును తదుత్తరార్ధ మున శబ్దాలంకారమును నుపయోగించి యీ పద్యమునఁ దనపాండిత్యమును కవితాసామర్థ్యమును వెల్లడించెను.

ఇంతయేల. ఈ మహోన్నతుఁడు లయబ్రహ్మయే కాడు. నన్నయభట్టారకునివలెఁ గవిబ్రహ్మయును సంస్కృతాంధ్రముల రచనలును గావించి తిక్కయజ్వవలె నుభయకవి మిత్రుఁడే కాఁడు అచ్చ తెలుఁగునను నాటుతెలుంగునను సూటిగ మాటల పాటల నల్లువాఁడీకవివతఁసుఁడు. నవీనగుణసనాథుఁడగు నాచన సోమనాధునివలె నలికమున నతిని

డాచిన సర్వజ్ఞ సోమనాథునివలె ననితరసాధ్య రచనా విలాస పరిశోభితుఁడీ నారాయణదాసు ప్రౌఢ కవితానిర్మితిని, నచ్చతెలుఁగున నందముగఁ బద్దెములను గూర్చుట యందును శ్రీనాథతిమ్మనా ర్యులకే మాత్రము తీసిపోడు-ఈకవిసార్వభౌముఁడు.

ఈహరికథా పితామహుఁ డాంధ్ర కవితాపితా మహునివలె నాంధ్రకవితా పితామహుఁడు. వేయు పడగలతో విజృంభించిన విశ్వనాథునివలె నీకవిసార్వ భౌముఁడు జగద్జ్యోతిని వెలిగించి ప్రకాశించిన కవి సమ్రాట్టు. ★

WE EXTEND FELICITATIONS ON THE EVE OF THE

CENTENARY CELEBRATIONS,

K. RAMAIAH K. RAMAKRISHNAMURTY CO.

LEAF TOBACCO MERCHANTS, IMPORTERS & EXPORTERS

P. B. 72 GUNTUR (S. INDIA)

AVAILABLE MOST UP-TO DATE

COTTON & SILK

SELECT FROM

SRINIVASA STORES

AUTHORISED DEALERS IN BINNY & METTUR

Nadimpally's Building

MAIN ROAD, ARUNDELPET — GUNTUR-2

Aik - Onkar

P — P lurality

S — S uperority

G — G emmiparity

'P S G'

An eggmark in Fir Tobacco Cases

M/s. PARSHOTAM SINGH GAMBHIR

YAMUNANAGAR *(Dist. AMBALA)*

(B. O 25, Bonomali Sircar Street, CALCUTTA-5)

Suppliers of :

Packing Cases, Shooks, Tea Chest

Battens, Planks, All kinds of

Wooden Materials.

Kiln Seasoned & Pressure Treated

Gram : 'CAMBHIR' **Phones : 128 & 168**

జాతకభాగంలో ★ దాసుగారు ★

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

"వైద్యానికి, జాతకభాగానికి దగ్గరచుట్టరికం. ఇది ఆయుర్వేదంలో ప్రావీణ్యం వున్నవారికి తెలుసును. జాతకభాగంలో కాగా ప్రవేశంవున్నవారికి తెలుసునని వేరేచెప్పనక్కరలేదు. కనక ఒకమనిషి రోగాలు వైద్యంవల్ల, జ్యోతిశ్శాస్త్రంవల్లా నిర్మూలించవచ్చు. కాని యీ ఆయుర్వేదాన్ని ఎందుకు శాస్త్రమట్టంలో మన పూర్వులు చేర్చలేదో-' అని అనేవారు బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాసుగారు. నాకీ మాట లానాడు వింతగాతోచేవి. ఈయన ప్రతిశాస్త్రాన్నీ తనసొంతముగా మాటాడు తాడేమిటా? అని ఆశ్చర్యపడేవాణ్ణి కూడా.

ఒకనాడు మావూరికి పడమటగా రెండున్నరమైళ్ళ లోవున్న సాలూరు వెళ్ళాను. మా నాయనగారికి ఆప్తులైన బ్రహ్మశ్రీ రాంభట్లలక్ష్మీనారాయణశాస్త్రి గారు సాలూరు వాస్తవ్యులు. ఆయుర్వేదానికి వారు అవరధన్వంతరి. ఆకారం, స్వరం- చూసి రోగికివున్న రోగాన్ని యిట్టేచెప్పేశక్తి శాస్త్రులు గారికి పుట్టుకతో వచ్చిందనే చెప్పాలి. రోగినిచూడ డానికి అవకాశాలు తక్కువయిన పక్షంలో ఏవో కొన్నిలక్షణాలు చెప్తే రోగాన్ని పోల్చుకుని ఆయన ఔషధం యివ్వడం నేను కాగా యెరుగుదును. అంతతో రోగవిముక్తి అయిందనడం స్వభావోక్తి. ఇక చేయిపట్టుకుని నాడిపరీక్షచేసి రోగం పోల్చడములో నాకు తెలిసినంతవరకూ వారికి వారే సాటి "సాగరస్సాగరోసమః అన్నట్టు మేము శివరామపురంనుంచి (మావూరు పేరది)సాలూరువెళ్ళామంచే శాస్త్రులుగారిని దర్శించి ఒక అరగంసైనా వారి సన్నిధానంలో ప్రసంగించి రాకుండా వుండేరోజులు లేవంచే నమ్మండి. ఆ నాడు శాస్త్రులుగారి దర్శనానికి వెళ్ళాను మామూలుగా. అప్పటికి ఆయన చాలావిసుగుగా కనిపించారు. ఎందుకో అని అనుకున్నాను. ప్రొద్దుపోతూంది. యీజాతకం కాస్త పరిశీలించవలసివుంది. అని ఒక కాగితం నా చేతికిచ్చారు వారు. ఫలానావారిది అని దాని మీద పేరులేదు. నేనుచూసి వెంటనే అడిగాను. ఇది స్త్రీజాతకమా? పురుషజాతకమా? అని. ఆయన పెదవిచిరునవ్వుతో మెరిసింది. మంద్రస్వరముతో అన్నారు. పరిశోధన చేస్తే తెలుస్తుందని అనుకుంటాను.'-అని "చిత్తం! తెలుస్తుందిశాస్త్రులుగారూ కాని కొంత సమయం ఖర్చుపెట్టాలి. వెంటనేమీకు ఏమి కావాలో చెప్పాలంచే దీని పరిశోధనకి నేను తంటాలు పడనక్కరలేదు-"అని మెల్లగా జంకుతూ అన్నాను. ఔను, మిమ్మల్ని దానికోసం బాధ పెట్టడం ప్రస్తుతం అనావశ్యకం కూడాను. దానిని తీసుకుని యింటికి వెళ్ళండి. వీలైతే రేపుచూచి రెండు మూడు రోజుల్లో ఫలితంచెప్పండి. ఆ జాతక చక్రం నాభార్యది. ఆమె ఆరోగ్యం సరిగాలేదు సరేకదా! మన వైద్యానికి ఆరోగం లొంగకుండా వుంది. అని గద్గదోక్తిగా అన్నారు. ఆమాటలు వినగానే నాకు విచారమూ, ఆశ్చర్యమూ ఒక్కమారుగా కలిగాయి. శాస్త్రులుగారు తనవైద్యానికి రోగం లొంగకుండా వుంది-అని అంటే వైద్యశాస్త్రం అంతదిగజారిపోయిందా? ఆమె జాతకం చూడవలసి వచ్చిందా? నా భావాలు ఆయనముఖం

చూసి గ్రహించివుంటారు. వెంటనే అన్నాడు. "ఉంటారా? మనింటి ఉండండి యీ రాత్రి. లేదంటారా మరిలెండి ఎర్రలు కుంకుతున్నాయి. చీకటి-వాటుదారి పరుగూ-పుట్రావుంటుంది. అని-"సరే నేనీ జాతకంచూసి రేపుసాయంకాలం వచ్చి ఫలితం చెప్తాను సెలవు తీసుకొని వస్తాను —అని లేచాను, 'మంచిది'-అని వీధిగుమ్మందాకా వచ్చి కంపెట్టి శాస్త్రులుగారు లోపలికి వెళ్ళిపోయారు. నేను బజారు లోనికి వచ్చి మావూరుకైతు లెవరో కనుపించగా వాళ్ళతో కలిసి మావూరు చేరుకున్నాను.

జాతకం ఆరాతీసే చూశాను. ఆమె ఆరోగ్యం విషమ స్థితిలో వుందని గట్టిగా నిర్ణయించుకోవలసి వచ్చింది. ఆ సాయంకాలం పాలూరు వెళ్ళాను. "రాచారా బాబూ! ఎలావుంది? సందేహించకుండా చెప్పండి-' అని గంభీరంగా అన్నారు శాస్త్రులుగారు. నేను ఏమీ చెప్పలేక పోయాను. ఆరోగ్యం విషమస్థితిలో వుందని మాత్రం నీళ్ళునములుతూ చెప్పాను. ఔను! మీరాసూట అంటారని నాకు తెలుసును. అయినా "కాలజ్యోతిషం! వృద్ధ వైద్యం అంటారు పెద్దలు అందుకూ జాతకం మీరు చూడాలన్నారు నేను నిశ్చయించుకున్నాను. ఆమె వన్ను విడిచిపోతుందని-శాస్త్రులు గంభీరంగానే అన్నారు, అయినా

"తచ్ఛాంతి రౌషధైర్వానైః-
జపహోమార్చనాదిభిః-'

అనికదా శాస్త్రం అన్ని చెయ్యడమయింది ముందు చెప్పినది ఔషధం. నా ఔషధం పనిచెయ్యలేదు - పరే- మరేమిటి విశేషాలు-అని విషయాంతరంలోకి దింపారు, మరికొద్దిరోజులలో (నాలుగైదు రోజులని జ్ఞాపకం) ఆమె దివంగతమయింది

ఇది నా అనుభవములో చెప్పాను. అప్పుడు తెలిసింది దాసుగారి మాటలకి అర్థం.

గ్రహనక్షత్రకాలనుబట్టి రోగాలు చెప్పవచ్చు. ఆ రోగాన్నిబట్టి వైద్యం చేయించవచ్చు. ఇది యెవ్వరూకాద లేదు ఏమంటావు అనేవారు దాసుగారు. ఆపైవాత జాతక భాగానికి సంబంధించిన పుస్తకాలు చదివాక బాగా తెలుసుకున్నాను.

వా కెప్పుడూ ఒక సందేహం-అది యిప్పుడూవుంది. దాసుగారు ఆయా శాస్త్రాలు ఎప్పుడు ఎవరి దగ్గర చదివారు ? అని అడిగితే అమ్మ చెప్పిందిరా వేను చదవడమేమిటి! అని తేలికగా చిన్ననవ్వుతో అనేవాడు. ఇటీవల ఆయనజాతకం పరిశీలించి తీయన త్రిపురసుందరీ దేవతోపాసకుడు- అని నిర్ణయించుకున్నాను

"సావిత్రిలో ఆయన సూచించినది నా నిర్ణయానికి ప్రోద్బలకం అయింది.

"ఇంత భక్త వాత్సల్యము నీకే

ఎంతయు గలుగునమ్మా! త్రిపురసుందరి-అని చెప్పివున్నారు దాసుగారు.

జైమిని సూత్రాల ననుసరించి చూస్తే

"సప్తమే—గురుణా సర్వవిత్ -గ్రాంథికశ్చ- అనేది దాసుగారికి దృఢంగా సమన్వితమయింది.

" సర్వవిత్—అన్నీ తెలుసుకునేవాడు-

గ్రాంథికశ్చ-గ్రంథకర్తయున్నూ అవుతాడు. ఇంకేమి! స్వప్రతిభాబలంవల్ల ఆయనకి అన్నీ కరతలామలకమవుతూ అవుతాయి. అమ్మచెప్పడం కూడా వుండవచ్చు దానికి తోడు..... కానేచాలా చోట్ల చెప్పుకున్నాడు. "స్వభావ పాండిత్యబలముతో యీ రచన చేస్తున్నాను-" అని. ఆలాగే అజన్మసిద్ధమైన ప్రతిభా వ్యుత్పన్నజ్ఞానబలముతో

సర్వవిషయాలూ స్వయంగా సంగ్రహించుకొని శాస్త్రబద్ధముగా రచించేవాడు, వచించేవాడునూ అయ్యాడు.

ఆయన జ్యోతిశాస్త్రంలో ఒక భాగమయిన జాతక భాగాన్ని సోపపత్తికంగా సమన్వయించి చెప్పడం ఇటీవల నా అనుభవములో సహజంగా భాసిస్తూంది. ఆ నాడు అంటే నేను ఆయన దగ్గర జ్యోతిశ్శాస్త్ర విషయాలు జాతక భాగానికి సంబంధించినంతవరకూ తెలుసుకుంటూన్నపుడు జ్ఞాపకం వున్న ఉదాహరణ జాతకాలుగా రెండు చెప్తున్నాను.

ఒక గృహస్థు తన జాతకంతీసుకొనివచ్చి దాసుగారి చేతికిచ్చి తనకు పుత్రసంతతివుందా అనిప్రాధేయపడుతూ అడిగాడు. ఆయన చిరునవ్వునవ్వి నేను పోదె చెప్తానన్నుకున్నావటరా! అని అడిగారు శాకితం తీసుకుంటూ.

" చిత్తం ! ఎంతమాట ! అలా అంటానా ! కాలయ్యా ! పెద్దలు ఒకరిద్దరుచూచి నీకు కొడుకులు ఓరసులు ఉండరు. దత్తపుత్రంయోగం వుంది. అని చెప్పారు. అందుకు తమ దగ్గరకు తీసుకువచ్చాను జాతక చక్రం-అన్నాడావ్యక్తి. అప్పటికాయన వయస్సు నలభై అయిదు. దాసుగారు జాతకచక్రం అయిదు నిమిషాలు చూచి నాచేతికిస్తూ ఏమిరా! కాకా! నువ్వేమంటావ్-'అనిఅంటూ చుట్ట వెలిగించారు. నేను చూశాను. నా కున్న పాండిత్యముతో ఆయనకు కదపాలి. పానుమంతుడి దగ్గర కుప్పిగంతులు. అయినా నాకు ఆయన ఎక్కువ చనువిచ్చేవాడు కనక అన్ని రకాల ఆటలూ ఆడేవాణ్ణి.

" కొడుకులు పుట్టే ఆస్కారం కనిపించలేదు కాకా! అన్నాను. తరువాత సంభాషణ యిలా జరిగిందిమాకు.

" సరిగా చూడరా !

"ఇంకెలా చూడడం—స్పష్టంగా తెలుస్తూంటే.

"ఏమిటితెలుస్తూందిరా! కోపడకురా -

"కోపంకాదు. మామూలుగానే చెప్తున్నాను. జాతకం. నువ్వు సింహాలగ్న జాతకుడవు. అంచేత నీమాట అంత బింకంగా రాజసంగా వుంటుంది. సరే-నీకు తోచిందేమిటో చెప్పరా.

" కారం భావనాశాయ-"అని శాస్త్రం పుత్ర కారకుడైన గురుడు పుత్రస్థానములో వున్నాడు. అంటే పంచమభావములో అన్నమాట. ఇంక కొడుకులు పుట్టడానికి ఆస్కారమేదీ-అన్నాను నేను. నా వాదం శాస్త్ర బద్ధం కనక-గట్టిగానే అన్నాను.

దాసుగారు పెద్ద నవ్వునవ్వారు. " భావనాశాయ-భవనాశాయ-అని రెండుమార్లు గట్టిగా అన్నారు స్వరం మార్చి.

" ఒరే నేనూ శాస్త్ర ప్రకారమే చెప్తున్నానురా! లేదా! వరమిస్తున్నానుకో. పననవళ్ళల్లాంటి కొడుకులు ఇద్దరు పుడతారు. అంటే ఏడాది లోపల ఒకడు. మరరెండేళ్ళకి యింకొకడున్ను. వెళ్ళు-వంశాభివృద్ధిరస్తు..... అని ఆ కాకితానికి నా చేత "కాపీ"రాయించి అతని కాగితం అతనికి ఇచ్చేశారు. ఆగృహస్థు అప్పుడే కొడుకును కన్న తండ్రిలాగా ఆనందించి దాసుగారి దగ్గర సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు. తరువాత మాకు చర్చయిలా జరిగింది.

పంచమ స్థానంలో గురుడుంటే పంచమభావం చెడిపోతుందన్న అర్థం చెప్పకూడదురా! ఈ జాతకంలో పంచమమందు గురుడున్నందు వల్ల భావం ఉత్తర జీవితంలో ఫలిస్తుందని చెప్పాలి. కారణం ఇదీ – వినరా కాకా ! మేషాది పంచకంలో ఒక

లైన మిథునం పంచమమయింది. అది ఊర్ధ్వరాశి. అక్కడ గురుడున్నాడు. ఆ స్థానాధిపతి బుధుడు రవి కుజులతో కలిసి మేషంలో వున్నాడు. లగ్నాధిపతి శని శుక్రుడితో వృషభరాశిలో వున్నాడు. నిజంగా యితగాడి జాతకం బాగా యోగిస్తున్నదే. ఉచ్చ రవితోకలిసి కుజుడికిస్వక్షేత్రం. ఆ రవికుజులలో పంచమాధిపతి కలిసిఉన్నాడు. ఇద్దరు కొడుకులు కలగడానికి యింకో ఊహా. మిథునం ద్విస్వభావరాశి. ఇలా వూహించాలిరా శాస్త్రాన్ని. "కారకో భావనాశాయ" అన్నంతమాత్రాన కొడుకులు పుట్టరంచే ఏమిటనాలిరా ఆ చెప్పినవాణ్ణి. ధనకారకుడైన గురుడు ధనస్థానములో వున్నాడనుకో - ఆ జాతకుడు దరిద్రగొట్టు దామోదర వెధవల్ల అయిపోతాడని చెప్పాలా? అలా ఎప్పుడూ చెప్పకూడదు. ధనస్థానములోగురుడుండి ఆ జాతకులు లక్షాధికారులుగా వుంటూన్నవాళ్లని వందలకొద్దీ చూశాను. ఏమంటావు – ఇంకో రహస్యం చెప్తున్నాను విను.

జన్మలగ్నం చాలా జాతకాలలో సందిగ్ధంగా వుంటుంది. శీర్షోదయమా? భూ పతనమా? శిరోదనమా? నాభీచ్ఛేదమా? మంత్రసానివచ్చి చెప్పిన సమయమా? ఏదినిర్ణయించుకోవాలి లగ్నానికి? యిన్ని వికల్పాలున్నాయి. వైగా పిడపర్తివారు ఇచ్చే లగ్నప్రమాణాలు వేరు. యింకొక పంచాంగకర్త యిచ్చేవి వేరు. యిందులో సాయన నిర్ణయాలని రెండున్నాయి. స్థూర్తం. వైష్ణవము అన్నట్టు. యింత తంతగం వుంది జన్మలగ్నాన్ని కట్టడానికి. ఆలాటి లగ్నాన్ని పట్టి జాతకఫలాలు చెప్పడానికి ఆరంభిస్తే తీర్థానికి తీర్థం – ప్రసాదానికి ప్రసాదం అన్నట్టు చెప్పేదొకటి-జరిగేదొకటి అయి చెప్పించుకొన్నవాడు చెప్పినవాణ్ణి తిట్టడం, తిమ్మడందాకా వస్తుంది. జ్యోతిశ్శాస్త్రానికి అప్రమాణకతదోషాన్ని అంటకట్టడమూ అవుతుంది. దీనికి విరుగుడుగా ఒక ఉపాయం చెప్తాను విను. చంద్రుడున్న రాశిని పట్టి ఫలితాలు చెప్పడానికి కృషిచెయ్యి. ఎంత నిద్రమొగం మంత్రసాని అయినా రెండున్నరరోజులయాక వచ్చి బిడ్డ పుట్టినట్టు చెప్పదుగదా. ఎందుచేతనంటావా? చంద్రుడు వాడి ధర్మమా అని ఒక్కొక్క రాశిలో సామాన్యంగా రెండున్నరరోజులు తిష్ఠవేసుకుని కూర్చుంటాడు. అందువల్ల చంద్రలగ్నం మారడానికి ఆస్కారం లేదు. ఇంకో విశేషం :– సూర్యుడు పిత, చంద్రుడు మాతృగోళకుటుంబానికి. తండ్రి కెంతప్రాధ్యతవుంటో యిల్లు దిద్దుకోడములో తల్లికీ అంత ప్రాధ్యత వుంది. అంతేకాక జాతకంలో మనఃకారకుడైన చంద్రుడికి బలం బాగా పట్టిందంటే ఆ జాతకంలో చంద్రుణ్ణి పట్టి చెప్పే ఫలాలు తారా పోకుండా జరుగుతాయి. మరో విశేషం :– చంద్రుడు బలంగా వుండడమే ప్రధానం అని భావించుకో. మనస్సు ప్రసన్నంగా వుంటే కదరా అవయవాలు సరిగా పని చేస్తాయి. అలాగే మనఃకారకుడైన చంద్రుడికి బలం పట్టితే ఆ జాతకుడు బలే మగాడవుతాడనుకో.

చూడు :– నీ జాతకం వుంది. లగ్నం సింహలగ్నం అది సందేహంలేదు. నేనూ స్ఫుటంచేసి చూశాను. నీ జాతకంలో జన్మలగ్నాన్ని బట్టి నీకు విద్య ఏది రావాలి అని తేల్చుకోవాలి అనుకో. చతుర్థం విద్యాస్థానం సామాన్యంగా చెప్తారు! విద్యాస్థానాధిపతి కుజుడయాడు. స్వక్షేత్రములో మేషరాశిలో వున్నాడు. వర్తమానం రావాలివో దళ. శనిక్షేత్రంలో ఆరింట వున్నాడు రావాలివు. నీకు విదేశీ విద్య రావాలి. అది రాలేదే–సంస్కృతమూ, తెలుగూ వచ్చాయి.

"రాకేమి నాకు ఆంగ్లీషు–హిందీ వచ్చునే."

"సుతరామూ నీకవి రావని చెప్పానా? సంస్కృతాంధ్రాలలో వున్న జ్ఞానం నీకు ఆంగ్లీషులోనూ, హిందీలోనూ వుందా?

"లేదు ఒప్పుకున్నాను. ఆయితే సంస్కృ తాంధ్రాలు ఎలా వచ్చాయంటారు?

అది చందుర్ణిపట్టి చెప్తున్నాను. నీ జన్మనక్షత్రం రోహిణి. చంద్రుడు ఉచ్చరాశిలోవున్నాడు. అక్కడే వున్నాడు. ఆ స్థానాధిపతి శుక్రుడు. లగ్నాధిపతి రవి. గ్రహరాశైనా శుక్రక్షేత్రంలో శుక్రునితో కలిసి వుండడంవల్ల విద్యాస్థానాన్ని చూస్తున్నా విశేషించి రాజకీయరంగంలో ప్రవేశం యివ్వలేక పోయాడు. శుక్రచంద్రులు బలిష్ఠులై విద్యాస్థా నాన్ని చూస్తున్నారు. చంద్రలగ్నంలో విద్యా స్థానాధిపతి అయిన రవి శుక్రక్షేత్రములోవున్నాడు. వాడింట వున్నవాడు వాడిమాట ఆడాలికదరా - ఏమంటావు?

"నిజమే"

"నిజమే - అని నీళ్లునమలుతూ అనకు. నిస్సం కోచంగా అను. అలాగే చంద్రుణ్ణి పట్టే చెప్పాలి. నీకు కవిత్వంరావడం అంతో యింతో కూనిరాగం తియ్యడం - యీరెండూ చంద్రుణ్ణిబట్టి ద్వితీయ ములో వున్న శని బుధులసమ్మేళనం వల్ల వచ్చాయి. శని వున్నందువల్ల ఆరంభములో ఆలశ్యం బుధుని వల్ల క్రమాభివృద్ధిన్ని ముందు ముందు చూడరా నువ్వు బళ్లతో రాస్తావురా, ఇంకోవిశేషం చంద్ర లగ్నాత్తూ శని నీజాతకానికి భాగ్యరాజ్యాధిపతి. ఆ మహానుభావుడు శుభుడయి మిత్రుడితో అంటే శుక్ర బుద్ధిస్థానాలకు అధిపతి ఆయిన బుధుడితో వాక్స్థానంలో కలిసివుండడం. ప్రారంభంలో రెండుమూడు వేజీలు నట్టుతూ నిదానంగా నడు స్తాయి. ఆ తరువాత నీ రచన పురివిప్పిననెమలిలాగ ఆడుతుందిరా....

ఇంకొకటి చెప్తాను విను,

నీ జాతకములో జన్మలగ్నం సింహం. తదధిపతి రవి. రవి రాచగ్రహం ఆయనగారు రాజ్యస్థాన ములో వున్నారు. రాజ్యాధిపతితోకలిసి ఇంకేం కావాలి. ఎవడుచూసినా చివరకు నిన్ను ఒక ఎమ్. ఏల్. ఏ అయినా అయివుండాలి అని చెప్తాడు లేదా ప్రభుత్వ సంబంధమైన ఉద్యోగం గొప్పది వస్తుంది, అనేనా చెప్తాడు.

"అవును అలాగే చెప్పారు చాలామంది.

"అవును నేనూ ఆ దారినే నడుస్తున్నవాడనైతే అలాగే చెప్తాను. నాది కొత్తదారి కనక మార్చి చెప్తున్నాను. నీకు ఉపాధ్యాయవృత్తి స్త్రీ ఆధి పత్యంవున్న సంస్థలో వస్తుంది. చూడువేను చెప్పాను యిక్కడ యీసంస్కృత కాలేజీలేక యింగ్లీషు కాలేజీ తెలుగు మేష్టరీకి ఎదురుచూస్తూ చుక్కలు లెక్కపెట్టుతూ కూర్చోరు. నీకు రాదు. రాదంటే రాదు, ఏదో గరల్స్‌హైస్కూల్‌లో ఉపాధ్యా యుడవవుతావు. అక్కడ నీమాట బాగా చలా మణి అవుతుంది. నీభాషరాణిస్తుంది. వేరు ప్రధా నులు తెచ్చుకుంటావు. ఆ వృత్తి ఇరవై సంవత్సరాలు ధోకాలేకుండా దినదినాభివృద్ధిగ నడుస్తుంది.

"దీనిని ఎలా నిర్ణయించడము?

"వెట్టివాడ! యింకా అడగడమెందుకురా? లగ్నాన్నిపట్టి లగ్నాధిపతి రాజ్యస్థానములో వున్నా అది శుక్రుడియిల్లు. రాజ్యాధిపతి అయిన శుక్రుడు అక్కడే వున్నాడు, శుక్రుడు స్త్రీగ్రహం. వాడో క్కడే చాలక చంద్రుడూ అక్కడే వున్నాడు. చంద్రుడు ఖగోళ మాతృస్థానీయుడు, యీ యిద్దరు ఆడవాళ్ల మధ్యపడిన ఆ ఒక్క రవి ఏమి చెయ్యగలడురా!

"ఇక మీచంద్రలగ్నాత్తూ ఎలా చెప్తారు?

"అదిగావా! అదేచెప్తున్నాను వినరా! చంద్ర లగ్నాత్తు రాజ్యస్థానం కుంభం. దానికి ప్రభువు శని, ఆ శని మహారాజు బుధునితోకలిసి బుధునియింట

వున్నాడు. ఇటు అంచే వెనక శుక్రచంద్రులు అటు అంచే ముందు వ్యయంతో కేతువు అంచే ఎటుచూచినా ఆడమళయాళమే. ఇక వారిచ్చేది అక్కడే అన్నమాట వృత్తి. ఇటు గురు మహాదశలో శుక్రభుక్తి ఆరంభించి, అటు శని మహాదశలో శుక్ర, గవి, చంద్ర భుక్తాలు అయేవరకూ స్త్రీ విద్యాపంస్థలో ఉపాధ్యాయ వృత్తి వస్తుంది. బాగా రాణిస్తుంది. మళ్లీ చెప్తున్నాను.

ఇది మీ వరం - అన్నాడు చేతులు జోడించి

"వెట్టివాడా! నావరమేమిట్రా! అమ్మ అనుగ్రహం.

"కాదు అమ్మమాట" - అన్నాను.

"పోని అలాగే అనుకో....ఇంతకీ నేను చెప్పేదేమంటే చంద్రుడున్న రాశిని తీసుకుని ఫలితాలు చెప్తే జన్మలగ్నాన్ని లెక్కకట్టి చెప్పేదానికంటె ఎక్కువ అసందిగ్ధంగ జరుగుతాయని. ఇది నేను పనిగా పెట్టుకుని చాలా జాతకాలు చూసి చెప్తున్నాను. అవి రైటవుతున్నాయి, నువ్వూ అలాగే చేస్తూవుండు. అయితే ప్రతిజాతకచక్రంలోనూ లగ్నం తప్పుగా వుంటుందని అనుకోను, అనను. అది చూడాలి చంద్రలగ్నం అనుమానానికి తావివ్వదని నా ఉద్దేశం.

తరువాత నేను చాలాజాతకాలు చూడవలసింది. చూస్తున్నాను. దాసుగారు చెప్పినది నూటికి రెండొంతులు అయిదు పాళ్లు సమర్థనీయంగావుంది. నూటికినూరుపాళ్లూ యెందుకు కాదంటారా? అది శాపదగ్గమని జ్యోతిశ్శాస్త్రానికొక దెబ్బవుంది. అంతే కాదు జ్యోతిష్కుడికి వాక్‌శుద్ధికూడ అవసరం. దాసుగారు అన్నివిధాలా ఉత్తమాసనంపై వున్న మహాపురుషుడు. కనక ఆయన ఏమి చెప్పినా ఆయనకు చెల్లింది.

దాసుగారు ఏనిర్ణయాన్ని తీసుకుని చెప్పారన్నాపరే పుత్రసంతతి వుంటుందా? అని ఆత్రంగా అడిగిన ఆ గృహస్థుకి వనసపళ్లలాంటి కొడుకులు ఒకడితరువాత ఒకడు కలిగారు, పోయిగావున్నారని వినికిడి.

యీ విద్య ఆ విద్య అనికాదు. ఆ బొజ్జ చదువులబొజ్జ. పుట్టినేర్చుకొనెనో పుట్టకనేర్చుకొనెనో అని పోతనామాత్యులవారు నెలవిచ్చినట్టు దాసుగారు అలాగ రాణించిన పురుషోత్తముడు.

నా వుద్యోగంకూడా ఆ మహానుభావుడు చెప్పినట్టు అతికాలా ఇలాటిచోటనే వచ్చింది. ఆలాగే జరుగుతూంది. ★

Telephone : 499

LAKSHMI MOTOR STORES

PERKINS, FORD, DODGE, CHEVROLET, JEEP.
LEYLAND, BENZ, DODGE KEW, SPARE PARTS
&
ACCESSORIES Etc.,

Stockists : ALL KINDS OF BATTARIES & SUPPLIERS OF TYRES & TUBES.

LALAPET, (Near Old Bus Stand) GUNTUR-1. (A. P.)

హరికథాపితామహుడు

శ్రీ దివాకర్ల వేంకటావధాని

దక్షిణాంధ్రయుగమున నాంధ్రవాఙ్మయమందు యక్షగానములు తండోపతండములుగా రచింపబడినవి అవి సంగీతసాహిత్యప్రధానమైన దేశిరూపకములు. అప్పటి రచయితలు కొందరు తమ యక్షగానములను నాటకములని కూడ బేర్కొనియున్నారు. కాని సంస్కృత నాటకములకును వానికిని సామ్యముకంటె వైషమ్యమే యెక్కువగా గోచరించును. ఇప్పుడాంధ్రమున మనము చూచునాటకములకు యక్షగానములకాక సంస్కృత నాటకములో ఆంగ్లనాటకములో ఆదర్శములని చెప్పవలయును. యక్షగానము లాంధ్రమున నాటక రచనమునకు గొంత ప్రోత్సాహమిచ్చినను వాని నిజమైన పరిణామము హరికథలలోఁ గనవచ్చునని విమర్శకులు చెప్పుదురు. ఆంధ్రమున హరికథలు క్రీ॥ శ॥ 19 వ శతాబ్ది ఉత్తరార్ధమునందే ఆరంభమైనవి. యక్షగానము లంతకు పూర్వమునుండియు కనిపించును. అవి ప్రధానముగా దృశ్యకావ్యములు, అందునే పద్యధారణముతోపాటు పాత్రప్రవేశసూచనలు, ఎడ నెడ సంవాదములు, సూత్రధారోక్త సంధి వచనములుకూడ గోచరించును. హరికథలందు నైతము సంగీతసాహిత్యాదులున్నను అవి హరికథకుఁ డొక్కడే గానోపన్యాస వ్యాఖ్యాన పూర్వకముగా చెప్పదగినట్టివి. వాని నభినయ పూర్వకముగా నుపన్యసింపవచ్చునేకాని ప్రదర్శించుటకు వీలు లేదు. యక్షగానములనుండి మార్పుతో హరికథలవలె గానాభినయ పూర్వకముగా నుపన్యసించుటకుఁకూడ సవకాశమున్నది. యక్షగానములందును హరికథలందును వచనములుండినను గాని హరికథలందలి వచనములు వర్ణనాత్మకములై సుదీర్ఘములుగా నుండును. ఈ విధముగా హరికథా యక్షగానములకుఁ గొంత తారతమ్యమున్నను ఆ రెండింటను దేశిమార్గమునకుఁ జెందిన గేయములు, పదములు పెచ్చుగా నుండుటచేతను, ఆ రెండింటను గానాభినయములకు ప్రాధాన్యముండుటచేతను పండితులు కొందఱు హరికథలను యక్షగానములనియే పేర్కొనియుండిరి. 19 వ శతాబ్ది ఉత్తరార్ధమున అనంతపుర మండలమందలి హిందూపురమునకుఁ జెందిన శ్రీ బాగేపల్లి అనంతరామాచార్యులవారు హరికథోపన్యాసకులుగా ప్రసిద్ధికెక్కుటయేగాక పదిపండ్రెండు హరికథలనుగూడ రచించియుండిరి. వానిలోఁ గొన్నిటిని వారు యక్షగానములని పేర్కొనియుండిరి. యక్షగానములందు నాటక హరికథారీతులు రెండును కనిపించును. ప్రవర్తనయోగ్యతనుబట్టి అవి నాటకములుగాను, కాలయాన్వితములైన దేశికవిధారీతుల ప్రాముఖ్యమునుబట్టి హరికథలుగాను పరిణమించినవని చెప్పవచ్చును.

ఆంధ్రమున హరికథాప్రక్రియకపారప్రాచుర్యము కలిగించిన అపూర్వ ప్రతిభాపాండిత్య పాధోధులు కీ. శే అజ్జాడాదిభట్ల నారాయణదాసు గారు. వారికి తల్లిదండ్రులు పెట్టినపేరు సూర్యనారాయణ. కాని వారు హరిదాసులుగాఁ బ్రఖ్యాతులైన పిమ్మట నారాయణదాసను నామమే అధికప్రాచుర్యమును పొందినది. వారు బాల్యమునందే జీవత్పితృకత్వాభాగ్యమును గోల్పోయిరి. తల్లి లక్ష్మీనరసాంబగారు కనిష్ఠపుత్రులైన వారిని బుజ్జగించి

భాగవతమందలి కొన్ని ఘట్టములతోపాటు భాగవత తత్త్వమునుగూడ వారికిఁ జక్కగా బోధించిరి. షడ్వర్షదేశీయమైన ప్రాయమునసే వారు పోతన భాగవతమందలి వామనచరిత్రము నంతను శ్రావ్యముగా పాడి పార్వతీపురమునందలి పెద్దలను మగ్దులనొనరించి యుండిరఁట! ఒకప్పుడు వారు తల్లిగారితో శివరాత్రిసందర్భమున గుంప గ్రామమున జరుగు తీర్థమునకు బండిలో నతిగుచు నొక పుస్తకముల అంగడిలో నాంధ్రభాగవతమునుగాంచి యానందతుందిల హృదయులై బండినుండిదిగి, యాగ్రంథము తమకిమ్మని యచ్చట వర్తకుని వేఁడిరఁట. రంగయ్య యను పేరుగల యా వర్తకుఁడు వయస్సునుబట్టి వారు భాగవత మేమి చదువఁగలరని భావించి "నీవెక్కడ—భాగవతమెక్కడ" అని వేళాకోళము చేసెనఁట. నారాయణదాసుగారు భన్నులగుటచూచి బండిలోనున్న తల్లిగారు వారు విజముగాఁ జదువుకొందమను నాసక్తితోనే యా గ్రంథము నర్థించిరని చెప్ప రంగయ్య యాశ్చర్యపడి వారిని భాగవతమునందలి కొన్ని భాగములను జదువుమనెఁనట. అంత దాసుగా రాభాగములన్నిటిని స్పష్టముగను శ్రావ్యముగను జదువ నతఁడు పంతోషించి భాగవత గ్రంథముతోపాటైదు రూప్యములనుగూడ వారికిచ్చి సంతోషపఱచెనఁట. దీనిని బట్టి దాసుగారికి బాల్యమునందే భక్తియు నాంధ్ర భాషాసక్తియు నలవడెనని తెలియుచున్నది. తరువాత నారు పాఠశాలలోఁజేరి యుత్సాహమున విద్యాభ్యాసముసాగించుచు పదునాఱవయేట మెట్రిక్యులేషను పరీక్షలో నుత్తీర్ణులైరి. విమ్మట ఎఫ్. ఏ. కూడా చదివి కళాశాలా విద్యాభ్యాసముముగించి సంస్కృతము, ఉర్దూ, పారశీకము, అరబ్బీమున్నగు భాషలెన్నో నేర్చుకొని వానియం దుత్తమమైన పాండిత్యము గడించుటయేకాక కవిత్వముకూడ చెప్పనేర్చి విద్వాంసుల మన్ననలందిరి. ఈ విధముగా వారు గురుముఖమున నభ్యసించిన విద్యకంటె స్వయంకృషిచే నలవఱుచుకొన్న విద్యయే యెక్కువ.

ఆంధ్రగీర్వాణములందు మహాకవి యగుటకుఁ దగిన ప్రతిభా పాండిత్యములు కలవారయ్యును, బాల్యమునందే ఆయుభయ భాషలందును కవితా రచన కావించుట కారంభించిన వారయ్యును దాసు గారు హరికథకాగ్రగణ్యులు కావలెనని భగవంతుఁడు నిర్దేశించి యుండుటచే వారు సంగీతమును, వీణా వాదనమును, అభినయమును బాగుగా నేర్చుకొని భక్తిరసభరితముగా హరికథలు చెప్పుట కారంభించిరి. మొట్టమొదట దాసుగారిచే హరికథాకాలక్షేపము చేయించి యుదాత్తముగా సత్కరించిన గౌరవము బగంపుర నివాసులైన జయంతికామేశ్వరము గారికి దక్కినది. అప్పటినుండి దాసుగా రాంధ్రదేశమునందేకాక మదరాసు, మైసూరు మున్నగు పరప్రాంతములందుఁగూడ హరికథలుచెప్పి అచ్చటి పెద్దలచే అఖండసత్కారము లందఁజాలిరి.

సాహిత్యము, సంగీతము, నాట్యము, కవిత్వము మున్నగు కళలయందారితేరి యుండుటయే కాక ఉత్తముఁడైన హరికథకుఁడు బహుపురాణ విజ్ఞాన నిధియు, వాగ్మియు, హాస్యచమత్కార నిపుణుఁడును ధారణాశక్తి సంపన్నుఁడునుగూడనై యుండవలయును. అప్పుడుకాని యతఁడు పండిత పామరజనరంజకుఁడు కాజాలఁడు. అదృష్టవశమున దాసుగారి యందు హరికథకుని కుండవలసిన పైలక్షణములన్నియు పుంజీకృతములై యున్నవి. సంగీతమున జంత్రిగాత్రములందు వారికున్నప్రజ్ఞ అప్రతిమానమైనది. ఒకప్పుడు వారన్నగారితో గూడ బెంగుళూరు మైసూరు నగరములకరిగి యచ్చట మహావిద్వాంసులను తమ సంగీతకళా కౌశలముచే నాశ్చర్యచకితులను గావించి, మైసూరు

మహారాజుగారినికూడ నాకర్షించి వారిచే నపూర్వ సత్కారములంది వచ్చిరి. వారికిఁ గల లయజ్ఞాన మనన్య దుర్లభమని పెద్దలు చెప్పుదురు. ఒక సంద ర్భమున వారు పణ్ముఖీరూపప్రదర్శనమునఁ నప్పటి చల్లపల్లి జమీందారుగారిని మెప్పించి వారిచే గజా రోహణోత్సవమును గండపెండేరమును బొంది యపారప్రఖ్యాతి నార్జించిరి. ఆనంద గజపతి మహా రాజులుంగారు వారి బహుముఖ వైదుష్యము నాక ర్ణించి వారిని తమ యాస్థానమున విద్వాంసులుగా నియమించి గౌరవించిరి. విజయనగరమందలి సంగీత కళాశాలలో సుమారు పదునేడు వత్సరములు వార ధ్యక్షులుగా నుండి తమ సంగీతపాండితీ విధానమును వలువురు శిష్యులకు పంచిపెట్టిరి.

దాసుగారు సంస్కృతాంధ్రములందేకాక పెక్కు తరభాషలయందును కవిత్వము చెప్పఁజాలియుండిరి. తెలుఁగున జాసకీశపథముఁ రుక్మిణీకల్యాణము, గజేంద్రమోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యా నము, మార్కండేయోపాఖ్యానము, భీష్మచరిత్రము, సావిత్రీచరిత్రము, భగవద్గీత (వేల్పుమాట) యథా ర్థరామాయణము, మున్నగునవి వారు రచించిన హరికథలు. సాధారణముగా హరిదాసులు పలువురు దాసుగారి కథలనే వల్లించి హరికథాకాలక్షేపము చేయుచుందురు. అవియొక వంక గంభీర భావసంప దకును, ఇంకొకవంక మృదుమధుర పద ప్రయోగ ముఁకును, వేఱొకవంక రసభరితమైన కవితా సంప దకును, వేఱొకవంక నవరసభరితములైన కవితా సంపదకును ఆలవాలములై యలరారుటయే యిం దుకుఁ గారణము. దాసుగారి వలె సంగీత సాహి త్యములందును కవితా కౌశలమునందును సమాన ప్రజ్ఞ గల హరికథా రచయిత లెందఱో యుండరు. వారి వర్ణనలు సహజములును భావ గంభీరములనై దృశ్యమును పఠితలకు సాక్షాత్కరింపజేయఁ జాలి యుండును. హరికథలో వారెడనెడ రచించు చుండు దీర్ఘసమాసము లర్థాలంకార బంధురములై అను ప్రాసాది శబ్దాలంకారముల కాలవాలములై వినువారికి వీనులవిందుచేకూర్చుచుండును. ఇన్ని గుణవిశేషము లుండుటయే హరిదాసులు పలువురు వారి రచనలను వల్లించుటకుఁ గారణము. అవి హరిదాసులకు జీవనోపాధిని, యశస్సంపదను జేకూ ర్చుటకుయే కాక సాహిత్య వైభవమును గూడ కల్గింపఁ జాలిన కావ్య ఖండములు. ఈ హరికథలను రచించుపట్ల దాసుగారాయాసందర్భములం దౌచిత్య పరిశీలన దృష్టితో కొన్ని మార్పులను గూడఁ గావించి యుండిరి, వారివధ, అహల్యా సంక్రం దన వృత్తాంతము మున్నగు వానిని తమ యథా ర్థరామాయణము నుండి వారుతొలగించుట యిం దుకు నిదర్శనము. హరికథలుకాక దాసుగారు పెక్కుశతకములను, కావ్యములను, విమర్శనలను గూడ వెలయించి యుండిరి. రామశతకము, శివశ తకము, ముకుందశతకము, మృత్యుంజయ శతకము సూర్యనారాయణశతకము, సత్యవ్రతశతకము, వేఱు వంద, నూరుగంటి అనునవి వారు రచించిన శతక ములు. కాటసాని యనుపేర వారు రచించిన కా వ్యము త్రాత్వికార్థ సంభరితము, రసవత్కవిత్వమ నీయములై పెక్కుసార్లు కళార్థులకు పాఠ్యముగా నియమింపఁబడి ప్రసిద్ధి నందినది. దాసు గారు కాళిదాసు, షేక్స్పియరు కవుల కవిత్వములందలిసొగ సులు ప్రదర్శించుచు నవరసతరంగిణియను విమర్శక గ్రంథమును వెలయించిరి. ఇది వారికిసంస్కృతాంధ్ర ములందేకాక ఆంగ్లమునందుఁ గూడఁగల యపూర్వ పాండిత్యమునకుఁ దార్కాణము. ఋక్సంగ్రహా మను పేర వారు ఋగ్వేదమునందలి కొన్ని ఋ క్కులను గేయములుగా నమవదించిరి. విష్ణుసహ స్రనామములను వెన్ననివేయి పేరుల వెనకరియను

వేర నచ్చ తెలుఁగున కనువదించిరి. దాసుగారి బహుభాషాపాండిత్యమునకును కవితాకౌశల మున కును నిదర్శనమని చెప్పఁదగిన మరొక గొప్పగ్రం థము "ఉమర్ ఖయామ్" రుబాయతుల అనువా దము. వారు పారశీకమునందలి యీ మధురవృత్త ముల తెనుఁగు సంస్కృతములలోనికి రసవంతముగాఁ బరివర్తనము చేసియుండిరి, ఇదిగాక వారు పురు షార్థ బోధిని మున్నగు నితర గ్రంథములను గూడఁ దెనుఁగున వెలయించి యుండిరి.

దాసుగారికి తెనుఁగు భాషయందలి తియ్యఁదన ముపై మక్కువ యెక్కువ "మొలకలేఁతఁదనము తనిరుల నవకంబు, మొగ్గసోగఁదనము, పూవుతావి, తేనెతీయఁదనము తెన్గునకేకాక పరుష సంస్కృ తాఖ్యభాషకేది " యను వారు వ్రాసిన పద్యమిం దుకుఁ దార్కాణము. అందుచేతనే వారు తమరచ నలు పెక్కుచ్ఛతెనుఁగుననే రచించియుండిరి. అచ్చ తెనుఁగునంత అక్షరముగా నతి ధారాళముగా రచించు నేర్పు దాసుగారి కలవడినట్లు మఱి యెం దఱికో యలవడి యుండలేదని చెప్పుటలో నతిశ యోక్తి యుండదు. ఎంతక్లిష్టగంభీరభావములై నను వారు క్రొత్తపదము లు, పదబంధములు సృజించి యలవోకగాఁ జెప్పివైతురు. వారి గుబాయసులు, మారుగంటి, వేల్పువంద మున్నగునవి పరిశీలించిన నీవిషయము తేట తెల్లము కాఁగలదు.

దాసుగారు సంస్కృత మున కాశీశతకము, రామ చంద్రశతకము అనుశతకములను, వారి కథామృ తమను హరిగాథను, తారకధును కావ్యమును రచించిరి. ఆంధ్రమందువలెనే సంస్కృత మందుఁ గూడ వారి రచన భావగంభీరమును ధారాశుద్ధి శోభితమును నై యలరారుచుండును. వారి తారక కావ్యమును బఠించి మార్కండేయనందలి శిల్పిన్ని అను ఆచార్యవర్యుడు పంపిన యీ క్రింది శ్లోకము వారి సంస్కృత కవితాకౌశలమునకుఁ గర్ప్యార నీరాజ నము నెత్తుచున్నది.

"జానాతేయన్న చంద్రార్కౌ,
జానాతేయన్న యోగినః
జానీతేయన్న భర్గోఽపి
తజ్జానాతి కవిస్వయమ్.
వచస్సుధామయంకావ్యం
పిత్వాహం హృత్తమానసః
కృతజ్ఞోఽభిప్రణంసామి,భపంతంకవిశేఖరమ్"

దాసుగారట్లాయాభాషలలోనేకాక నాలుగైదు భాషలలో నొక్కొక్క భాషయం దొక్కొక్క పాదముచొప్పున చెప్పినపద్యములుకూడఁ గొన్ని గలవు.

శ్రీదాసుగారు బహుముఖ ప్రతిభావంతులై నను వారికథాప్రవచనమున వారికిగల యనన్యసాధారణ మైన కౌశల మితర ప్రజ్ఞల నన్నిటి నతిక్రమించి వారి కఖండమైన యశస్సు నార్జించినది. వారువారి కథచెప్పుచుండఁగా విను భాగ్యమునకు నేను నోచు కొని యుండలేదు. కాని వారు మధుర గంభీర మూర్తితో నిలఁబడి పాటలు పద్యములు పాడుచు విశేషార్థములను వెల్లడించుచు, నెడనెడనాట్యము వారికథోపన్యాసము కావించుచుండ సాహితీ సంగీత నృత్య సరస్వతు లేకమూర్తిధరించి సాక్షాత్కరించి నట్లుండెడిదని చూచినవారు చెప్పుదురు. వారికథా కథనమున వారి ప్రజ్ఞాశ్లాఘాలంఘనజాంఘికమైన ట్టిది వారిశిష్యులనిపించు కొనుట ఆంధ్రప్రదేశ మున హరిదాసులకొక యపూర్వగౌరవము. ఈ విషయమున దాసుగారిని సుగృహీత నామధేయు లైన తిరుపతి వేంకట కవులతో బోల్చవచ్చును. ఆధునికయుగమునందలి కవులకు తిరుపతి వేంకట కవులు కవిత్రయగురువులని చెప్పుకొనుట యెంతపరి పాటియో అంత సత్యము, దాసుగారి హరికథా

వ్రీవచసమునందలి మరొకవిశేషమువాడు హరికథల నాకువుగాఁ జెప్పఁబాలుట. ఇతరులవలె వారు హరి కథలను శ్రీమఫడి వల్లింపవలసిన అక్కఱ లేకుండె డిది. ఒప్పుడువారు హరికథ చెప్పుట కారంభిం చుచు "హరికథకావలెనా గిరికథకావలెనా, అని సామాజికుల నడిగిరనియు నప్పుడు సామాజికులు వారిని పరీక్షించుటకై గిరికథయే కావలెనని పలుక వారాకువుగా గిరిజా కళ్యాణమును జెప్పివారి నల రించిరనియుఁ జెప్పుదురు. వారి పాండితీ కవితా వ్రాగల్భ్య మట్టిది!

దాసుగారు సుందర గంభీర విగ్రహులు. ఐహిక భోగములందువలెనే ఆముష్మిక సౌఖ్యము లందును ఆసక్తి గలవారు. వారుజీవించినంత కాలము ఏ లోపమును లేక సర్వభోగముల ననుభవించిర. వా రెంత భోగానురక్తులో అంత భక్తాగ్రేసరులు. వారి యందలి అపారమైన భక్తిసంపదయే వారిదే నన్ని భక్తి పూరితములైన హరికథలు కావ్య ము లు వ్రాయించినది. వారు శ్రీచక్రము నారాధించెడి వారనియుఁ పరమేశ్వరీ కృపాపాత్రులై యుండి రనియుఁ జెప్పుదురు. ఒకప్పుడు వారి మనుమఁడు మశూచివ్యాధి కగ్గనై యసాయదళయం దుండ వారు పరమేశ్వరుని ప్రార్థించి తత్కృపచే మనుమని ప్రాణములు దక్కించుకొనిరని చెప్పుదురు. శ్రీనారా యణదాసుగా రాధునికాంధ్రదేశమునఁ బలుచోవు లందుఁ బలువురిచే పలువిధములైన సత్కారము లంది ఆచంద్రతారార్కమైన యఖండ యశస్సు నార్జించిన అప్రతిమాన ప్రతిభాశాలులు. ఆయన ప్రతిభవలెనే వ్యక్తిత్వమును అపూర్వమైనది. ఆం ధ్రుల ప్రతిభా పాండితీ శౌండీర్యముల కాదర్శ ముగాఁ జెప్పుకొనఁదగిన అపూర్వమేధానిధి దాసుగారు. ఆంధ్రదేశము కీర్తి నభిలాషల నలమఁ జేసిన యామహనీయమూర్తి యాంధ్రుల కెల్లరికి ననవరత స్మరణీయుఁడు. ★

Telegram : PACKINC

Telephone : 264

With Compliments from :

Northern Saw Millers,

Office :
MISSION ROAD,
PATHANKOT.

Post Box No. 63
PATHANKOT,
(PUNJAB)

FACTORY & DEPOT
GURDASPUR ROAD,
PATHANKOT.

దాసుగారి ఫక్కీ

— శ్రీ సంగీతరావు

కొంతకాలంగా ఆంధ్రదేశంలో పలుచోట్ల త్యాగరాజ నారాయణదాస ఉత్సవాలు జరుగుతున్నాయి. కర్ణాటక సంగీత యుగకర్తగా శ్రీ త్యాగరాజస్వామికిగల ప్రాముఖ్యత హరికథా సంప్రదాయ నిర్మాతగా శ్రీ నారాయణదాసుగారికి కలిగి ఉండడంచేత ఈ త్యాగరాజ నారాయణదాస ఉత్సవాలు సార్థకమైనవనేది నిశ్చయం.

శ్రీ త్యాగరాజస్వామి, అనంతరం పలువురు మహానుభావులైన వాగ్గేయకారులు ప్రభవించినా ఆంధ్రప్రజాహృదయంలో శ్రీ నారాయణదాసుగారు కలిగించినంత ప్రభావం యితరులు కలిగించలేదనేది నిర్వివాదమైన విషయం.

శాస్త్రీయ సంగీతం యడల ఆంధ్రదేశంలో గణించదగిన పూజ్యభావం ఉన్నా హరికథాగానం అబాలవృద్ధులకూ, పండిత పామరులకూ అనుభవయోగ్యమైన కళగా రూపొంది అత్యధిక జనాదరణ పొందుతూ ఉంది. శ్రీ నారాయణదాస త్యాగరాజ ఉత్సవములు కలిపి చేయడంలో మరో ఉద్దేశం కూడా ఉన్నదని విన్నాను. ఈ మహాపురుషులు యిద్దరూ దివంగతులైన తిథి పుష్య బహుళ పంచమి కావడం నిజంగా దైవికమైన విశేషంగా కనిపిస్తుంది.

ఈ సందర్భంలో హరిదాస మిత్రులొకరు అన్నమాట జ్ఞప్తికి వస్తూఉంది. హరికథా సంప్రదాయ నిర్మాతగా శ్రీ నారాయణదాసు గారికి ఉన్నంతస్థానం శ్రీ కాలాజీదాసుగారికి, శ్రీ చేవూరు ఎరకయ్యదాసుగారికి కూడా ఉన్నదనీ. ఆ పరిస్థితులలో శ్రీ నారాయణదాసు గారికి మాత్రం ఉద్దేశించి జరపబడుతున్న ఈ ఉత్సవాల్లో మహోన్నతులైన యితర హరికథా సంప్రదాయ నిర్మాతలయడల ఉపేక్షచేయబడుతున్నదనే అపోహ నేటి హరిదాస సంఘంలో ఉన్నదనీ చెప్పేరు.

నిజానికి యిలాంటి అపోహ అర్థంలేని దనవచ్చును. కర్ణాటక సంగీత మూర్తిత్రయంలో శ్రీ త్యాగరాజస్వామితో తుల్యమైన స్థానమే శ్రీ ముద్దుస్వామి దీక్షితులు శ్యామశాస్త్రిగారలకు కూడ ఉంది. శ్రీ త్యాగరాజస్వామి పేరుగా జరపబడుతున్న ఉత్సవాలలో ఆ మహనీయుల ఆరాధన కూడా జరుగుతున్నదనే భావమే సంగీత ఉపాసకుల హృదయాలలోఉంది.

అదేవిధంగా నారాయణదాసుగారి పేరున జరపబడుతున్న ఈ ఉత్సవంలో ఇతర ప్రముఖ హరికథా సంప్రదాయ నిర్మాతల పూజకూడా జరపబడుతున్నట్లే భావించవలసిఉంది. ఇంతేకాకుండా ఈ ఉత్సవాలు త్యాగరాజ నారాయణదాసుల పేరున జరపబడడం ఆ మహాపురుషుల వ్యక్తిత్వ విశేషంగాని అన్యం కాదు.

ఇది ఏ పేరున జరిగినా ఈ ఉత్సవం కర్ణాటక సంగీత ఉత్సవంగానే భావించడం ఉచితం.

ఈనాడు కర్ణాటక సంగీతం బహురూపాలుగా గానం చేయబడుతూఉంది. శాస్త్రీయ సంగీత

సభలలోనే కాకుండా దక్షిణదేశమందలి భరత నాట్యము, కథాకళి, ఆంధ్రదేశంలోని కూచిపూడి మొదలైన నాట్యసంప్రదాయకార్యక్రమాలలోనూ, హరికథలలోనూ, వీధిభాగవతములలోనూ, పౌరాణిక నాటకాలలో పద్యపఠన రూపంగాను కర్ణాటక సంప్రదాయ సంగీతమే గానం చేయబడుతూఉంది. అయితే ఆయా కళారూపాల ప్రయోజనాన్ని అనుసరించి మాత్రమే సంగీతకళలను సంధింపచేయ బడుతూఉంది.

శాస్త్రీయ సంగీతంలో కీర్తనరచన ప్రధానంగా రాగవసపోషణకి మాత్రమే ఉద్దేశింపబడిందన వచ్చును. సాహిత్యం ఉన్నా సంగీత విద్వాంసుల మమకారం కీర్తన యందలి రాగతాళములపైనే ఉంది.

నాట్య సంప్రదాయంలో నాట్యకళను పోషించేటంత వరకే సంగీత సాహిత్యములు ప్రయోగింపబడుతున్నాయి. ప్రధానంగా నాట్యకళలో సంగీతంలోని గమనసౌందర్యాన్ని మాత్రమే ప్రముఖంగా స్వీకరింప బడుతూఉంది.

వీధిభాగవతములు, తోలుబొమ్మలాటలలోని సంగీతం విశేషంగాఉన్నా రాగతాళ ప్రయోగంలో తగినంత ప్రామాణికత ఉన్నట్టు కనపడదు పోతే నాటక సంగీతంలో పద్యపఠనానికి ప్రత్యేకశ్రద్ధ ఉంటూ సంప్రదాయ రాగాలను గానంచేస్తున్నా పాటకులుగా గుర్తింపబడుతున్న ఆ నటుల సంగీతంలో నిగ్రహంగాని హరిగాగ పరిజ్ఞానంలో స్వచ్ఛతగాని ఉన్నట్టు కనపడదు.

శ్రీత్యాగరాజస్వామి అవతరణతో కర్ణాటక సంగీతసంప్రదాయంలో విశేషమైన అభివృద్ధి వచ్చింది. శ్రీత్యాగరాజస్వామికి పూర్వమే కృతి లయ మర్మములను తెలియబర్చే సంగీతశాస్త్రం అపారంగా ఉన్నా రాగతాళ ప్రయోగంలో లక్ష్యరూపమైన స్వరరచన కీర్తన విధానంగా ప్రౌఢశైలితో శ్రీత్యాగరాజస్వామినుండే ప్రారంభం అయినదని చెప్పవచ్చును. అంతేకాకుండా శ్రీముద్దుస్వామి దీక్షితులు, శ్రీశ్యామశాస్త్రి మొదలగు పలువురు వాగ్గేయకారుల ప్రతిభావంతమైన రచనలతో ఒకనూతనమైన సంగీత సంప్రదాయం యేర్పడి ఈనాటి సంగీతకచేరీవిధానంగా పరిణమించింది.

నిరుపమై వివిధరాగతాళములతో గమక సూచికలగి భక్తిరసోద్దీపనములైన త్యాగరాజాది వాగ్గేయపరుల కీర్తనలు పండితపామరులలో ఆబాల వృద్ధ పర్యంతము ప్రచారం పొంది మిక్కిలి ఆదరణ పొందడం జరిగింది. అంతేకాకుండా శాస్త్రీయ సంగీతం అంటే త్యాగరాజకీర్తనలే అనే అభిప్రాయం ఏర్పడింది. ఈ కీర్తనలకి భిన్నమైన యితర సంగీత రచనల యడల చిన్నచూపు ప్రారంభం అయింది.

ఈ పరిస్థితులలో శ్రీ నారాయణదాసుగారి అవతరణ జరిగింది. శ్రీ దాసుగారిది అపూర్వమైన వ్యక్తిత్వం. సంగీత సాహిత్యములలోనేకాక, బహు భాషాపాండిత్యం మధురకవిత్వనైపుణ్యమూ, విశిష్టమైన కవితాశక్తి విశేషమైన లోకజ్ఞత నిరంతర భావసామ్రాజ్యముగల దాసుగారి ప్రతిభ సంగీత సంప్రదాయశైలి పరిధిలో యిమడలేక పోయింది.

శ్రీ దాసుగారి ప్రతిభావ్యుత్పత్తులకు అనుగుణ్యమైన కళాస్వరూపం అవసరం అయింది.

సంగీత సాహిత్య నృత్యకళలను సమన్వయపరుస్తూ భగవద్గుణగానానికి అనుకూలమైన కళారూపంగా "హరికథ" గా అవతరించింది.

"గీతవాదిత్ర నృత్యానాంత్రి భిస్సం గీతముచ్యతే" అనే నిర్వచనాన్నిబట్టి 'హరికథ' అనే కళారూపం

ఏకముఖమైన కళాస్వరూపాలన్నింటిలోకీ సంపూర్ణమైనదని గ్రహించవచ్చును.

శ్రీ నారాయణదాసుగారినుండి సర్వాంగసుందరంగా అభివ్యక్తమైన "హరికథ"కి పూర్వరూపమేదైనా ఉందాలేదా అనే జిజ్ఞాస కలుగుతుంది.

ఈ హరికథా విధానం దక్షిణదేశంలోనూ మహారాష్ట్రదేశంలోనూ కూడా ఉంది. దేశంలో ఇతర రాష్ట్రాలలో కూడా ఉండవచ్చును.

దక్షిణదేశంలో హరికథాకాలక్షేపాలలో వివిధ వాగ్గేయకారుల, వివిధభాషలలో భక్తుల భక్తికీర్తనలు గానం చేయబడుతూ, రామాయణాది పద్యాలలోని శ్లోకములు కథా సందర్భాన్నిబట్టి ఉటంకించబడుతూ ఉంటాయి. అంతేకాని ప్రత్యేకించి హరికథా విధానాన్ని అనుసరించి రచింపబడిన కావ్యము లేవీ ఉన్నట్టు కనపడదు. ఏమైనా దక్షిణదేశంలోని ఈ హరికథా కాలక్షేపాలు దాసుగారికి పూర్వం నుంచి ఉన్నదీ లేనిదీ. ఒకవేళ ప్రాచీనంగాఉన్న పక్షంలో శ్రీ దాసుగారి యడల వాటి ప్రభావం ఎంతవరకు ఉన్నదీ విజ్ఞులు తెలియజేయ వలసిఉంది.

ఒరిస్సాలో ప్రచారమైన ఒకవిధమైన యక్షగాన ప్రభావంతో శ్రీ దాసుగారి "హరికథ" వ్యక్తమయిందని పెద్దలు చెప్పగా విన్నాను.

అంతేకాకుండా మనకు అనుక్షణంగా పురాణ ప్రవచనంచేసే సంప్రదాయం ఉంది. నాట్యసంప్రదాయం ఉంది. అనేకమంది భక్తుల భజన కీర్తనలు ప్రచారంలో ఉండనే ఉన్నాయి. విభిన్నరూపములుగా ఉన్న ఈ కళాస్వరూపాలన్నీ శ్రీ దాసుగారి హరికథా గానం యొక్క ప్రాతిపదికలుగా కూడా ఊహించవచ్చును. ఈ విధమైన జిజ్ఞాస, శ్రీ నారాయణదాసుగారు హరికథా పితామహులుగా గ్రహించడంలో బాధకంగా ఉంటుందని అనుకోను.

అసాధారణ ప్రతిభావ్యుత్పత్తులుగల దాసుగారు నృత్య గీత వాద్యములు హరికథకు సమన్వయ పరచడంతో "హరికథ" సర్వాంగసుందరమైన కళారూపంగా పరిణమించి ప్రామాణికత సంతరించుకొంది.

కేవల సంగీతాన్ని ఆనందించడానికి కొంత పారిభాషిక జ్ఞానం, రసజ్ఞత, అభ్యాసం అవసరం. అదేవిధంగా నాట్యకళ విషయంలో కూడా. ఆయితే కథా సంవిధానాన్ని అనుసరించి సంగీత సాహిత్యములు నృత్యము సమన్వయ పరచడంతో హరికథ పండితులలోనే కాకుండా, పామరుల్లో కూడా సుబోధకమై రాగతాళములు, నృత్యము సార్థకంగా ఆనందించడానికి అవకాశం కలిగింది.

దక్షిణదేశంలో కేవల సంగీతకచేరీలు, నాట్య ప్రదర్శనలు బహుకాలంగా ప్రచారం అవడంతో అక్కడ జనసామాన్యంలోకూడా ఆ యా కళలను ఆనందించే రసజ్ఞత పెంపొందింది. కాని తెలుగు దేశంలో జనసామాన్యంలో హరికథ ఆకర్షించినంత విరివిగా సంగీత సభలు గాని నాట్యప్రదర్శనలుగాని ఆకర్షించ లేదని చెప్పవచ్చును.

ప్రజాబాహుళ్యంలో యింతటి ప్రచారాన్ని కలిగించినా సంప్రదాయ ఆగ్రహం కలిగిన సంగీత విద్వాంసులు హరికథాగానం విషయంలో తగినంత ప్రామాణికతను గుర్తించక పోవడమే కాకుండా శ్రీ నారాయణదాసుగారివంటి వాగ్గేయకారుల విషయంలోకూడా ఔదాసీన్యత వహించడం జరిగింది. ఈ పరిస్థితిని శ్రీ దాసుగారు అతినిర్లక్ష్యంగా ఎదుర్కొన్నారు. సరిగమలు పారాయణచేసే ప్రతిభాంధసుడు. పండిత వేషంవేసుకొని ప్రదర్శించే వేషం దాసుగారికి వేడుక కలిగించేది. రసదృష్టిగాని నవ్యతగానిలేని సంప్రదాయ సంగీత విద్వాంసులను అపహాస్యభాజనులుగాచేసి రెచ్చగొట్టేవారాయన.

ఇది ఎంతవరకు వెళ్లిందంటే సమకాలిక సంగీతజ్ఞులనేకాకుండా సంగీతకళలో యుగకర్తగా భావింపబడుతున్న త్యాగరాజస్వామి విషయంలో కూడా శ్రీదాసుగారు వేళాకోళపు ధోరణినే అవలంబించేవారని ఈ క్రింది ముచ్చటవలన తెలుస్తుంది. ఈ విషయం ఒక జనశ్రుతిగా మాత్రం ఉంది. ఎంత వరకు యథార్థమో తెలియదు.

శ్రీ దాసుగారి యడల ఎంతో మెప్పుదల కలిగిన పండితకవులు ఒకరు శ్రీదాసుగారిని ప్రశంసిస్తూ కొన్ని పద్యాలురాసి వినిపించారట. అందులో ఒక సీసపద్యంలో దాసుగారిని భాషాపాండిత్యంలో అనంతుడనీ, నాట్యశాస్త్రంలో భరతుడనీ, సంగీతంలో త్యాగరాజంతవాడనీ శ్లాఘించేరట. ఆ పద్య పాదం వినగానే దాసుగారు ఆగమని నవ్వుతు అన్నారట.

"అవురా ఆరుమాసాలు సాముచేసి ఆడదాని మీదికి యుద్ధానికి పోయేడట. అలా ఉంది. యింత వాణ్ణి నన్ను పట్టుకొని రానురాను త్యాగరాజుతో పోల్చేవేమిరా సాఖర్మం" అన్నారట.

పై మాటల్ని బట్టి శ్రీదాసుగారి ఆత్మవిశ్వాసం ఎంతటిది? అన్న విషయం మాత్రమే మనం గ్రహించవలసి ఉంటుంది.

సంప్రదాయ సంగీతంలో కీర్తనరచనా విధానాన్నిబట్టి పరిశీలిస్తే శ్రీదాసుగారు హరికథలో ప్రవేశపెట్టిన 'మట్టు' ఒక విశిష్టమైన సంగీతరచనగా అర్థం అవుతుంది.

సంప్రదాయ సంగీత కీర్తనలో రాగపోషణ ప్రధానంగా ఉంటుంది. వివిధ సంచారములతో, గమన స్ఫూర్తితో కీర్తన రచన చేయబడి, లయ అంతర్వాహినిగా ఉంటుంది. సాహిత్యం రాగ భావాన్ని అనుసరించి ఒదిగి ఒదిగి ఉంటుంది. కీర్తనలో మాటమాటగా తెలియకుండా రాగంతో సాగిపోతు ఉంటుంది. ఆ కారణంచేత కీర్తనలో రసనిష్పత్తి రాగాన్ని ఆశ్రయించి ఉంటుంది.

హరికథమట్టులో సంగీత సాహిత్యములు సమాన స్థాయిలో నడుస్తాయి. అంతేకాదు పరస్పర పోషకంగాఉంటాయి. గమనసౌందర్యంతో సంగీత సాహిత్యములు తూగుతూ నడుస్తాయి.

రసనిష్పత్తికి రాగతాళములు, సాహిత్యమే కాకుండా నృత్యంయొక్క ప్రాముఖ్యతని శ్రీ దాసుగారు గుర్తించడం వలన ప్రతి 'మట్టు' కూడా నృత్యానుగుణ్యంగా రూపొందించ బడింది.

శ్రీదాసుగారి 'మట్టు' గానం చేసేవారు ఈ విషయాలన్నీ గ్రహించడం అవసరం, కాని పక్షంలో వారి సంగీతానికి న్యాయం చేయడం జరగదు.

ముఖ్యంగా మట్టులో వారు ఉద్దేశించిన విరుపులు అర్థంచేసుకొని మృదంగము మొదలగు తాళ వాద్యములు అనుసరణ క్రమాన్నిముందుగానే నిర్ణయించుకోవడంఅవసరం. 'మట్టు' లో ముఖ్యంగా నృత్యాన్ని మనస్సులో పెట్టుకొని అనేక నడకలు సమకూర్చబడి ఉన్నాయి. ఆ యా కారణాలచేత గాయకులు దాసుగారి మట్టుని గానం చేయడంలో ఎంతో రసదృష్టిని పెంపొందించు కొనవలసి ఉంది.

నవరసములను పోషించడంలో రాగముల ప్రాముఖ్యత శాస్త్రజ్ఞులచేత గుర్తింపబడినదే. అయితే త్యాగరాయుడి వాగ్గేయకారుల కీర్తనలు కేవల భక్తిరసోద్దీపితములు మాత్రమే. శ్రీ దాసుగారు కథా సంవిధానా న్ననుసరించి వివిధరాగములను సమర్థంగా వివిధరసములను పోషిస్తూ కీర్తనలను రచించేరు. దగ్గరగా ఒక శతాబ్దికాలంనుండి రసజ్ఞుల

హృదయాలలో శ్రీ దాసుగారు గానంచేసిన "మట్లు" చెరగని ముద్రవేశాయి.

పోతనగారి భాగవత పద్యములు శ్రీజయదేవ కవి అష్టపదులు శ్రీనారాయణతీర్థుల తరంగాలు రామదాసు కీర్తనలు ప్రజలలో ఎంతప్రచారాన్ని పొందాయో శ్రీ దాసుగారి మట్లుకూడా అంతటి ప్రచారాన్ని పొందేయి.

రుక్మిణీకల్యాణంలోని " లేజవ్వనంపుపసందు " " సామిభావదేమిరా యోసర్వాంతర్యామిరా " సీతాకల్యాణంలో "తపసిమిన్న నీరాకచే ధన్యుడ నైతి" "నాకులసతి జెరుప నేగినాడవా భడవా" " వెదకి రావె వేవేగపోవె " "సీతారాముల కున్నపరస్పర ప్రీతిదెల్పతరమా" "పెండ్లికొడుకు లును పెండ్లికూతులును వెలుయుసభ భళిరా" "కన్నవార లెంతధన్యులో" సుందర కాండలో "అమ్మనీవే సీతవా" మార్కండేయలో బాలచంద్ర యేల పాదంబులిడవా" హరిశ్చంద్రలో "జాతి చెరచెగాని నానీతిచెరుపగలదావిధి" సావిత్రిలో అవును "నీవే నానాధుడవు" జానకీ శపథంలోని "ఏయూరు ఎవ్వారు తనయులు" వినుమందు "మాయూరు" మొదలైన మట్లు ఏనాటికీ రసిక లోకానికి తన్మయత్వాన్ని కలిగించే సంగీతరచనలు. ఆ యా మట్లు గానంచేసే కథకులు శ్రీ దాసుగారి కళాహృదయాన్ని అర్థంచేసుకొని గానం చేయడం అవసరం.

అయితే శ్రీ దాసుగారి శిష్యపరంపరలో వారి వ్యక్తిత్వాన్ని అనుకరించినంతగా వారి కళాసంప్రదాయాన్ని సాధన చేస్తున్నవారలు అరుదు అయిపోయే రనిపిస్తుంది. నేడు పలువురు హరికథకులు తమ హరికథాకాలక్షేపాలలో రక్తి కలిగించక పోలేదు. అయితే శ్రీ దాసుగారు సృష్టించిన నృత్యగీత వాద్య సమ్మేళనతో కూడిన ఉత్తమ సంప్రదాయాన్ని నిలబెట్టే అర్హత చాలామందికూ లోపించిందని చెప్పవచ్చును.

కొందరు కేవలం పాటమీదే ఆధారపడుతున్నారు. మరికొందరు కేవలం కాలక్షేపం కబుర్లతోనే కథ కంచికి పట్టిస్తున్నారు. నేడు హరికథా కాలక్షేపాలు శుష్కరాజకీయ ఉపన్యాసాల లాగ బోలో స్వతంత్ర భారత్‌కీజై, గాంధీమహాత్మాకీజై అనే నినాదాలు తెప్పించి కళాపరంగా ఆనందించడానికీ ఏమి మిగలకుండా ఉంది. కొన్ని కాలక్షేపాలు చవకరకం సాహిత్య ప్రసంగాలలా పరిణమించేయి.

ప్రజలను ఏదోవిధంగా ఆకర్షించడమేకాదు ఆ ఆకర్షణ ఉత్తమ కళాసంప్రదాయాన్ని అనుసరించినప్పుడే ఉత్తమకళారూపంగా "హరికథ" శాశ్వతంగా నిలుస్తుంది.

With Best Compliments

FROM

SRI LEELA MAHAL

VIJAYAWADA ★ GUNTUR ★ VISAKHAPATNAM.

K. P. V. Shaik Mohamed Rowther & Company,

Shipping, Clearing & Forwarding Agents, and Stevedores.

41, LINGHI CHETTY STREET,

MADRAS-1

POST BOX No. 1264. PHONE 22761 (5 Lines.)

Branches at :

Nagapattinam. Kakinada, Masulipatam, Guntur and Karaikal.

Agents For :

The Scindia Steam Navigation Co , Ltd., Bombay.
The Shipping Corporation of India Ltd. Bombay-
The Jayanti Shipping Company Limited, Bombay.
The United States Navigation Co., Ltd., New Yark.
The United Arab Maritime Co., Alexandria.
Esso Standard Eastern Inc.

Coastal and Overseas Service.

Regulr cargo service to. Coastal Ports of India/Burama.
India — U. K/Continent
India — Black Sea
India — U. S. A
India — Far East
India — Australia

Passenger and Cargo Service.

Madras/Singapore
Madras/Andamons.

శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారి

జీవిత సంగ్రహము

— శ్రీ వాజపేయయాజుల వేంకటరమణయ్య

కం॥ శ్రీ నారాయణ దాసుని
గానవిశారదుని యతుగానాఖ్య కళా
జ్ఞాననిధి విమల చరితము
శ్రీ నారాయణుఁ డొకండె చెప్పఁగ నేర్చున్.

ఆ॥వె॥ ఆతఁడెన్ని విద్య లభ్యాస మొనరించె
నన్ని విద్యలందు నారితేరి
నట్టివారె కాని యమ్మహామహుగాథఁ
జెప్పఁజాల రొరులఁ జెప్పనేల?

చంపక మాలిక.

అతని కతండె సాటియగు
నాంధ్రుల భాగ్యపుఁ బంటయై బృహ
స్పతి సమబుద్ధిశాలియయి
వాగ్జిత సర్వ కులాధి నాథుఁడై
చతురత యతుగానకృతి
సంచయమున్ రచియించి శిష్యసం
తతికవి నేర్పి సర్వజనతా
ఘనతోషణరీతిఁ దత్కృతి
ప్రతతిని బాడి యాడఁదగు
పద్ధతిఁ దా నొనరించి చూపి గ
ర్వితమతులై న పండిత కవీశ్వర
గాయకరత్న గర్వప
ర్వతపనియై విదేశ కవి పండిత
సమ్మతిఁ గూడఁ గాంచి సం
తత భగవత్పదాబ్జ యుగదత్త
మనస్కుడుగా జెలంగి సం
స్కృత మఖనైక భాషల విశేషముగాఁ
గృషిఁజేసి యన్నిటన్
గృతమతియై కృతార్థుఁడయి కీర్తి
లతాంగి మనోహరుండునై
యతుల విరాగియై యతుల
కందని బ్రహ్మపదార్థమందు శా
శ్వతముగనుండు నా ఘనుని
చారు చరిత్రముఁ జెప్పశక్యమే?

అయినను నారాయణదాసు వంటి పుణ్యశ్లోకుల చరితంబు రచించుట పాపహరణ కారణం బగును. కాన నందులకు గడంగితిని.

శ్రీ నారాయణదాసుగారు భారద్వాజస గోత్రులు. అన్యగోత్రులందుఁగూడ సాదిభట్లగృహనామము గలవారు దివిల ద్రావిడులందు గలరు. అందుచేతనే శ్రీదాసుగారు "శ్రీమదజ్జాడాదిభట్ల" యని వ్రాసికొను నావశ్యకత యేర్పడియె. శ్రీవేంకట చయనిగారు దాసుగారి జనక పాదులు. వీరు పండితులు, పౌరాణికులు, భాస్కరారాధకులునై విరాజిల్లుటయేకాక దేవభాషయందు "ధనంజయ విజయ" మను మహాకావ్య కర్తయై గణించినారు. కాని యాకృతి ఖిలమగుటఁ బ్రచారమునలేదు. వేంకట చయనిగారు "బొడ్డమడి" యను తమ పొలమున నొకమూయి త్రవ్వించునెడ నెప్పటికిని జలదర్శనము గాకపోవుటచే సువర్ణముఖి యందు సుస్నాతులై వార్చి కేల గంటమూనియొక

కాళపత్రమునపై గంగనుగూర్చి నుతించుచు నొక యష్టకంబు వ్రాసి యామాత వద్దకువచ్చి యొనిమిదవ శ్లోకంబు పఠించునప్పటికి జలావిర్భావ మయ్యెనట. దీనింబట్టి యాఘనుండమోఘ వచస్కుండని తెల్ల మయ్యెడిని.

వేంకట చయనిగారి కొకప్పుడు భయవ్యాధి పట్టుకొనఁగా భాస్కరారాధనమున దానిఁబోగొట్టు కొనిరి. ఆ సమయమున వీరి ధర్మపత్ని నరసమాంబ గర్భవతియైయుండి శ్రీదాసుగారిని ప్రసవించెనట. అదికారణముగా వేంకట చయనిగారు కుమారునకు సూర్యనారాయణయని పేరు పెట్టిరట. ఇంటనుండు శ్రీదాసుగారిని సూరన్న యనియు, సూర యనియు పిల్చుచుండెడివారట. కాలక్రమంబున పెరిగి పెద్దయై యాసూరియే సర్వ జగన్మనోహరులై శ్రీ నారాయణదాసుగారై విరాజిల్లిరి.

ఒకప్పు డజ్ఞాడకొక యతీశ్వరుఁడు రాగా నాస్వామిని దర్శించుట కనేకులు పోవుచుండుట చూచి శ్రీదాసుగారుకూడ రెండు పువ్వులుగైకొని స్వామియొద్దకేగి వానిని సమర్పించి నమస్కరించి రట. అస్వామి శ్రీదాసుగారిని చూచినతోడనే, యీతండు మహావిద్వాంసుండును, మహాభగవ ద్భక్తుండును కాగలడని పలికి రెండనంటి పండ్లను కోర్కెఁ ఒక కాటిని ప్రసాదించిరట. తరువాతఁ గొంతకాలమునకు ఆసన్యాసి యూహించినట్లు దాసుగారు మహావిద్వాంసులుగను మహాభక్తులు గను విరాజిల్లి యనేక యక్షగాన ప్రబంధములను రచించి, వానిని మహాసభలలో కూడి యాడి యనేక లక్షల జనులకు శ్రోత్రాహ్లాదపర్వం బొనర్చి వారలఁ బవిత్రులనొనర్చి ప్రహ్లాద నారద పరాశరా దులకుం దులయైన భగవద్భక్తు లనిపించు కొనిరి.

ఒకనాడు వేంకట చయనిగారు సువర్ణముఖీ నదీతీరంబున తమకుగల యొక భూఖండమును దున్నించి వంగనారు కాలించు చుండగా శ్రీదాసు గారు కాలుండయ్యు "నాయనగారూ! మీరు కడు శ్రమపడి వంగనారు నాటించుచున్నారు. కాని వరదలు వచ్చినచో నీ నారంతయుఁ గొట్టుకొని పోవునేమో" యన నాయశుభ వాక్యంబులకుఁ దండ్రిగారు కుపితులై శ్రీదాసుగారిందిట్టి జుట్టు పట్టుకొని వంచి వీపుపై నాలుగడచి యేటిలోబడ ద్రోసిరట. శ్రీదాసుగారంతట నేడ్చుచు నొడలు గడిగికొని తల్లియొద్దకు బోగా నామెయోదార్చె నట. అమ్మరునాడేటికి వరదలువచ్చి యానా రంతయు గొట్టుకొని పోయెనట. వేంకట చయని గారావార్త నాలించి కుమారుని వాక్సుద్ధి కాశ్చర్య పడి "నాయనా నీవెప్పుడట్టి యపశకునపు" మాట లాడ వద్దని బోధించి యాతని మిగుల లాలించిరట.

శ్రీదాసుగారు సుందర దృఢగాత్రులు. శీత వాతాతప వర్షంబులకు జంకనివారు. దబ్బపండు వంటి మైచాయ గలవారు. సమవిభక్తాంగులు. మందహాస భాసుర ప్రసన్న వదనులు. మహావృక్షం బుల నవళీల నెక్కుటకుగాని వాపీకూప తటా కాదుల వెరపింతయులేక యీదుటకుగాని వెను దీయని ధైర్యము గలవారు. గొప్పబుద్ధిబలంబును, నసాధారణశక్తియు, నమిత పరిశోధనా సక్తియు గలవారు. పట్టుదల గలవారు. భూతదయ కలిగిన శాంత స్వభావము గలవారు. సహజ సంగీత సాహిత్య పారంగతులు. ఉభయభాషలలో నసమా నాశుకవిత్వ రచనా ధురంధరులు. వేయేల, వీరా దర్శ పురుషులనఁదగును.

అప్పటి విజయనగరము కేవల విద్వాన్నగరముగా నుండెననుట యతిశయోక్తికాదు. పురంబున నెచ్చటఁ జూచినను పండితసభలే. ఎందుజూచినను వీనుల విందగు పాటకచ్చేరిలే. మనోరంజకములగు శాస్త్ర వాదముల తోడను. నేత్రోత్సవంబులగు

నాటకముల తోడను భజనల తోడను వివిధదేవోత్స
ములతోడను నగరము మార్మ్రోగు చుండెను.
శ్రీదాసుగారు బడిలో నేర్చుకొను విద్యకంటె నగ
రంబునఁ జూచియు వినియు నధిక విద్యను నేర్చు
కొనిరి. బడి పరీక్షలలో ఫస్టుమార్కులకై ప్రయ
త్నింపక దాసుగారు పండిత సదస్సులకు గానసభ
లకును వోజరై పండిత గాయకులను అనుకరించుచుఁ
బాడి వారికంటె నెక్కుడు చాకచక్యమును ప్రా
వీణ్యతను బ్రకటింపఁ జొచ్చిరి. కాలేజీలో నెపుడైన
నుపాధ్యాయులు రాకుండిన విద్యార్థులెల్లరు
శ్రీదాసుగారి చుట్టునుమూగి వారి పద్యములను
పాటలనువిని మిక్కిలి యానందించు చుండుట
పరిపాటి యయ్యెను.

మొత్తమునకు శ్రీదాసుగారెంత నిర్లక్ష్యముగా
జదివినను 1883 లో మెట్రిక్యులేషన్ పరీక్షలో
నుత్తీర్ణులై రి. ఈ విద్యార్థిదశయందే శ్రీదాసుగారికి
శ్రీగురజాడ అప్పారావుగారును, శ్రీగిడుగు
రామమూర్తి పంతులుగారును మిత్రులై రి. ఆ కాల
ముననే కాలేజి ప్రిన్సిపాలు శ్రీచంద్రశేఖరశాస్త్రి
గారు స్వర్గస్థులుకాగా శ్రీదాసుగారు ఆశువుగా
చక్కని పదబంధమును, భావమును గల పద్యము
లను జెప్పి తమ గురుభక్తిని వెల్లడించుకొనిరట.

ఆంగ్ల విద్యకు స్వస్తి చెప్పిన తరువాత శ్రీదాసు
గారు పవలే కాక రాత్రులందుగూడ తమ
స్వగ్రామమగు నజ్జాడలో స్వగృహంబున నాముదపు
దీపము నొద్దఁ గూర్చుండి నిద్రాదూరులై యెన్ని
గ్రంథముల బఠించిరో చెప్పజాలను. వారి విద్యా
సక్తి యట్టిది. తగిన మేధాశక్తి సంపదయు వారి
కబ్బియుండుటచే సంస్కృతాంధ్రములందే కాక
ఉర్దూ, ఫారసీ, అరబ్బీ మున్నగు నితర భాషల
యందుగూడ వారు తగినంత పాండిత్యమును సంపా
దించి యా యా భాషలయందలి సారస్వతంబునం
గల రసంబును గూడ నాకంఠంబుగఁ గ్రోలి తమ
విజ్ఞానంబునకొక నూత్నమగు వన్నె చమకూర్చు
కొనఁ జాలిరి.

శ్రీదాసుగారు తమ యిరువదవ యేటనే హరి
కథ జెప్పనారంభించిరి. చత్రపురమున దాసుగారు
పండిత పామర రంజకముగా కథాగానము చేసిన
యనంతరము బరంపుర నివాసియు, వేరెనిక్కగన్న
న్యాయవాదియునగు శ్రీజయంతి కామేశం
పంతులుగారు శ్రీదాసుగారిచే ధ్రువచరిత్రమును
బాడించుకొని విని యైదు రూప్యములనిచ్చిరట.
దానికే దాసుగారు పరమానంద భరితులుకాగా
పిమ్మట దాసుగారు అంబరీష చరిత్రమును వ్రాసి
శ్రోతృజన రంజకముగా బాడిరి. అంతట పంతులు
గారు దాసుగారికి సింహతలాటములను వేయించి
శాలువుల నొసగి ఆరువందల రూప్యముల నిచ్చిరట.
నాటినుండియు పంతులుగారును, దాసుగారును
సోదర ప్రేమతో నుండిరట

జూటికా ప్రశంస

విజయనగరమహారాజుగారి దివానగు శ్రీపెన్నత్త
జగన్నాధ రాజుగారు పీఠికా పురాధీశ్వరులగు
గంగాధర రామారావుగారికి మిక్కిలి ప్రియ
మిత్రులు, జగన్నాధరాజుగా రొకనాడు తమవీధి
యరుగుపై గూర్చుండి దారినేగు శ్రీదాసుగారి
నీక్షించి పిలచి "జుట్టుకాగుగ దువ్వినాడవు. పీఠా
పురరాజుగారి కొక పరిచయలేఖ నిచ్చెదను. అచ్చటి
కేగి నీకథ రాజుగారికి వినిపించెదవా" యన
"చిత్తమట్లే" యని శ్రీదాసుగారు విలాసముగా
నుత్తర మొసంగిరి. అంతట దివానుగారు శిఫారసు ప
రము వ్రాయించి దానిపై దమ ముద్రవేయించి
దాసుగారి చేతనిడుచు "వెడలెదవుగాని యచ్చట
నీ జుట్టు జాగ్రత్తగ జూచుకొన వలయుఁజుమా"

For

STEEL STRUCTURES. FERROUS AND NON-FERROUS

CASTINGS AND MACHINING WORKS

Manufacturers of :

BARBED WIRE

CONTACT:

KOWTHA BUSINESS SYNDICATE (K. B. S.)

PRIVATE LIMITED.

95, BROADWAY, MADRAS-1

PHONE : 21817

FACTORY:

INDUSTRIAL ESTATE, A-1 UNIT, PADAMATTA (KRISHNA DT.)

PHONE : 6327

Registered Office :

KOWTHA BUILDINGS, GOVERNORPET, VIJAYAWADA

PHONE : 6315

యని మందస్మితముతో పెచ్చరించిరి. బ్రాహ్మణు లపై కోపము వచ్చినప్పుడు వారి జుట్లు కోయించి పంపుట గంగాధరరావుగారి కలవాటు. "మాజుట్టున కెంత మాత్రము భయములేదని శ్రీదాసుగారు హేలగా నుడివి యుత్తరము గైకొని పీఠికాపుర మునకేగి యచ్చటి కుక్కుటేశ్వరాలయమున నొక హరికథను చెప్పి యచటి దివానును మెప్పించి కోటలోని కావ్యోనింపఁబడి రెండు హరికథల గానముఁ జేసెను.

అంతట రాజుగారు శ్రీదాసుగారి ప్రతిభా విశేషములను గొనియాడి పేరన్నగారి ప్రక్కపాట లడ్డుపై పన్నీరు చల్లినట్లున్నదని ప్రశంసించిరి. తరువాత నొకనాడు రాజుగారు పేరన్నగారిని శ్రీదాసుగారిని ఆస్థానమునకు బిలిపించి సగౌర వంబుగ గూర్చుండ నానతి నొసంగి సేవకునింబిలిచి కైజాయుం దెమ్మనిరి. అదివిని శ్రీదాసుగారు జగ న్నాధరాజుగారి "జూటికా ప్రశంస" నొకమారు స్మరించి మందస్మితవదనార వింమలై కూర్చుండిరి. అంతట శ్రీరాజుగారు ప్రశంసా పూర్వకంబుగ నక్కైజారు మీదుగా మూఁడువందల రూపాయలు శ్రీ దాసుగారి దోసిటబోసి "మీకు సంతుష్టియా? అసంతుష్టో ద్విజో నష్ట" అనిరి. అందుకు శ్రీ దాసు గారు "సంతుష్ట ఇవపార్థివ" అనిరి. అందులకు రాజుగారు పెచ్చుగవచ్చు నవ్వుఁ బట్టజాలరైరి. మటియు నొక యమూల్యమగు శాలువను శ్రీదాసు గారిపై గప్పుచు "దీని నేను కలకత్తా నగరమున కేగి నప్పుడు కొంటిని. నేఁడు పాత్రులగు మిమ్ము బల కరించితిని. సంతుష్టియా?" యనిరి. అందులకు దాసుగారు మందస్మితముతో "మహాప్రభూ! నాకెప్పుడును సంతుష్టియే. ఒకరన్న మాటపై నొకమాట యనుట నా స్వభావము. అది నేను తప్పించు కొనఁజాల నైతిని. క్షమింపవలయు ననిరి. రానికి రాజుగారు మిక్కిలి సంతోషించి "ఇట్టిబహు మానమును మీకు వార్షికముగా నిచ్చెద" మనిరి.

ఒకనాటి కాకినాడ గానసభలో దాక్షిణాత్య గాయకుఁ డొకడు పల్లవి పాడుచు దారుణంబగు నసహ్యంబగు రణగుణధ్వనిఁ జేయుచుండ శ్రీ దాసు గారచ్చటికి వచ్చి కొంతతడ వాగానమును విని తమ ప్రియశిష్యుఁడైన శ్రీవాజపేయయాజుల సుబ్బయ్యతో "ఓరీ! సుబ్బా! ఆ మువ్వురచ్చట నేమి చేయుచున్నారురా" యని పల్లవిఁపాడు గాయకుని జూపుచు నడిగిరి. అందుకు శ్రీ సుబ్బయ్య గారు "స్వామీ వారు సంగీతముఁ పాడుచున్నా" రని సవినయంబుగ విన్నవించెను. అదివిని శ్రీ దాసు గారు "ఆ! ఏమంటివి! వారు సంగీతము పాడు చున్నారా? తిన్నగా బరికించితివా? అది సంగీతమా? గ్రుడ్డులాటయా?" యనిరి. అది యాలకించి సభీ పస్థు లెల్లరును కడుపుబ్బ నవ్వ నారంభించిరి. గాయకునకు సభారంజనమే కర్తవ్యముగాని పెద్ద గడబిడ యొనర్చుచు వాతరోగమున నేలబడి తన్ను కొను గొడ్డువలె గింజుకొని సకలాంగ వైకల్యముఁ బ్రకటించుట పాడిగాదని శ్రీదాసుగారి యభి ప్రాయము.

ఒకప్పుడు రాజమహేంద్ర నివాసియగు నొక సంపన్న గృహస్థుఁడు శుభకార్య సందర్భమున శ్రీ దాసుగారిని, బెంగుళూరు నాగరత్నము నాహ్వా నించిరి. నాగరత్నము కూడ తన పాటకు రమ్మని సగౌరవముగ వర్తమానము చేసియుంటచే శ్రీదాసు గారేగి నాగరత్నముపాట కొంతసేపువిని "బాలా మణీ! తరించితి" వని యభినందించి తిరిగి వచ్చుచు తమ ప్రియశిష్యుఁడగు శ్రీవాజపేయ యాజుల సుబ్బయ్యతో" చూచితివా ఆడుది పాడలే కాని కృతిగాని పాడునప్పుడెంత సొగసుగా నున్నదో. పల్లవి పాడునప్పు డట్లున్నదా" యనిరి.

శ్రీదాసుగారు ఇందరులోని పంతులుగారి మేడ మీద నొకయష్టావధాన మొనర్చిరి. టిక్కెట్లు పెట్టగా నానాడు ఖర్చులుపోగా దాసుగారికి నూట యెనుబది రూప్యములు మిగిలినవట. ఆ నాఁడు శ్రీ దాసుగారు రెండు చేతులతో రెండు తాళము లను వైచుచు బల్లవిఁబాడి సభాస్తారుల నెక్కుడుగ రంజిఁచిరట

ఒకమారు శ్రీదాసుగారును బేరన్నగారును, బ్రక్కవాద్యముల వారిని వెంటబెట్టుకొని మహా రాజుగారి భవనమునకేగిరి. దాసుగారు చందనద్రవ దిగ్ధాంగులై కన్నులకంజనంబు వెట్టుకొని నుదుట తిలకంబుదిద్ది జుట్టుముడికిఁ బూలదండఁజుట్టి మెడ నొక పుష్పమాల వ్రేలుచుండ బట్టుపంచె ధరించి నడుమున నొక బనారసు కండువా జుట్టి కాళ్ళ గజ్జెలతో జేతనొక శ్రీరామపట్టాభిషేక చిత్ర పటంబు దాల్చి సభారంగమున కేగిరి. అంత దాసు గారు చేతనున్న చిత్రపటంబు నొక కుర్చీపై నుంచి దాని నొక పుష్పమాలచే నలంకరించిరి. వెంటనే మహారాజు గారొక పుష్పమాలికను గైకొని స్వయముగ శ్రీ దాసుగారి మెడలో వైచిరి. వెంటనే దాసుగారు ప్రార్థన శ్లోకమును కమాచి రాగమున పాడగా రాజుగారలరి "యువర్ మ్యాజిక్ ఈజ్ వెరీ స్వీట్" అని పొగడిరి.

ఒకప్పుడు దాసుగారానందగజపతి యొద్దనుల్లా సంబున పల్లవి పాడుచు నొక సంగతి వేయఁగా రాజుగారు మితిమీరిన సంతసంబున ఏదీ యింకొక సారి యా సంగతిరానిండనిరి. శ్రీదాసుగారు కొంచె మాగి మంద మలయానిలుం డొకసారి వోయిగ వీచుట గమనించి మలయా నిలు నుద్దేశించి ఏదీ మరొక్కసారి" యనిరి. ప్రభువు వారు సంగీత సారస్యము నెఱింగినవారును, విశేషించి శ్రీదాసు గారి పాట వల్లించి నేర్చిన సాధారణ గానముకాక సహజగానమగుటచే వేసిన సంగతి మరల వేయు టకు శక్యము గాదన్న సంగతి నెఱింగిన వారగు టచే సంతసించి యూరకుండిరి.

1904 లో బెంగుళూరు సందొక గొప్ప గాయక సభ యయ్యెను. దానికి భరతఖండము నలుమూ లలనుండి గాయకవతంసు లాహ్వానింపబడిరి. శ్రీ దాసుగారును ఆహ్వానితులై పేరన్న గారితో నచట కేగిరి. అందు దినమున కొక గాయకుని పాట కచ్చేరి జరుగుచుండెను. ఒకనాడు శ్రీదాసుగా యఁడుగాన కథాకాలక్షేపము నిర్వహింపబడెను. దాసుగారి లయజ్ఞాన పాటవము బెంగుళూరి వాఁకి పరిచితమగుటచే దక్షిణ దేశమునఁ బ్రసిద్ధి కెక్కిన దక్షిణామూర్తి పిళ్ళైగారిని మృదంగ వాద్యమున కేర్పాటుగావించిరి. శ్రీదాసుగారానాఁడు రుక్మిణీ కల్యాణముఁ జెప్పుచుండిరి. కథా ప్రారంభమైన కొలఁదిసేపటికే మార్దంగికుఁడు తనప్రాగల్భ్యమును జూపుచు లయలో దాసుగారిని మించునట్టు వాయింప దొడంగెను. వాని యౌద్ధత్యమును గుర్తించి శ్రీదాసుగారు జంపెతాళమున నొక కీర్తన నెత్తికొని యొక గతిలో పాడుచు మరి యొక గతిలో తాళము వైచుచుండిరి. అపుడు పిళ్ళైగారికి మృదంగముపై జేయి పడకుండెను. శ్రీ దాసుగారు నాలుగైదు నిముసము లట్లుపాడి సభాధిపతులవైపు చూచి తిరిగి మార్దంగికునితో "ఏమి దక్షిణామూర్తి" అనిరి. "సామీ! జాగాదొర కుట లేదని యాత డుత్తరమొసంగెను. అంత దాసుగారు "సరే, నాసంగతి నీకును, నీసంగతి నా కును అవగతములయ్యె ఇక నైన ఔద్ధత్యము దక్కి సరిగావాయింపు"మని జాగా వెల్లడిగావించిరి. అంత నుండి యా తఁడు వినయంబున జాగరూకుడై వాయించెను. శ్రీదాసుగారామీదనొక గతిలో

కాడుచు మరియొక గతిలో దాళము వేయుచు మూడవగతిలో నృత్యము చేయసాగిరి. సభవారు మిక్కిలి యాశ్చర్యపడి దాసుగారిని వేనోళ్ళ నుతించిరి. శ్రీదాసుగారికి నాటి నుండి 'లయ బ్రహ్మ' బిరుదము నలుమూలల వ్యాపించెను

1922 లో శ్రీదాసుగారి కేకలవ్య శిష్యుండును బరంపురము కళింగోట కాలేజీలలో తెలుఁగు పండితుఁడునునగు శ్రీపసుమర్తి కృష్ణమూర్తి యను సంగీత సాహిత్య విశారదుడు పార్వతీ పరిణయమును యక్షగాన ప్రబంధముగా రచించి శ్రీదాసుగారి కంకితమొనర్చెను. ఆ సందర్భమున శ్రీదాసుగారు సభ చేయించి కృతి స్వీకృతిగావించి యా కవికి బహుమతు లొసంగి యాగ్రంథము నచ్చొత్తించిరి. కృతి సమర్పణ సమయమున కవి చెప్పిన పద్యము.

" ఏయెడనైన నన్నుఁగని యే
నభినందన మాచరింప గృ
ష్ణాయని పల్కరించి హృదయం
బలరించెడు నట్టి యాగురు
ప్రాయున కాత్మశుద్ధిగ దిరం
బగు గౌరవ మాచరించు చె
ల్లాయని చింతసేతు ననయం
బనురక్తిని భక్తియుక్తులన్.

అనుపమమున్ సిరంబును
దిగంతపరీతము నిర్మలంబునై
తనరు భవద్యశంబునకు
దద్దయు గౌరవబుద్ధితోడజం
ద్రువకటు మూలుపోగటు
లిదోయని తెచ్చితి గావ్యకన్యకన్
వినుతిగ వాడు భక్తి మెయి
విప్రకులర్షభ ! స్వీకరింపుమా!

ఈపద్యములు దాసుగారికి గల శిష్యవాత్సల్యమును, శిష్యునకు గల గురుభక్తిని దెల్పుచున్నవి.

పూర్వ మొకప్పుడు "సుబ్రహ్మణ్యాయ్యర్" అను దాక్షిణాత్య విద్వాంసుడు రెండు చేతులతో దాళము వేయుచు పల్లవిఁ గాడి యాప్రజ్ఞకునై చేతికొక సువర్ణ ఘంటా కంకణము బహుమతిగా నంది యది వేసికొని విద్వదవలేపంబున ఆంధ్రదేశ సంచార మొనర్చుచు విజయనగరమునకు వచ్చెను. అపుడు శ్రీదాసుగారొక సభజేయించి తత్రత్య విద్వత్సన్నిధానమున నాతని ప్రజ్ఞావిశేషంబు బ్రస్తుతించి "మీరు మూడు నాలుగైదు తాళములతో బల్లవిఁ గాడఁగలరా? యని యా విద్వాంసు నడుగ నా పండితుఁడు నావలె రెండు తాళములతో బల్లవి గాడిన వారిని నేనెందును జూచియుండలేదు. ఎక్కడనైన నున్నయెడల నా ఘంటా కంకణంబు దీసివైచెదనని " పల్కెను. అంతట శ్రీదాసుగా రచంచల ధారణా బలంబున నైదు తాళములతో నల్లనబల్లవిఁ గాడి వినిపింప నాశ్చర్యచకితుఁడై తన వీర ఘంటా కంకణంబును విసర్జించి శ్రీ దాసుగారికి నమస్కరించెను. అప్పటినుండియు దాసుగారికి " పంచముఖేశ్వర" అను బిరుదము సార్థక మయ్యెను.

విజయనగరమున నేటేట జరుగు రథయాత్రోత్సవంబుల కేగునప్పుడు శ్రీదాసుగారు పదిరూపాయలు కానులుగ మార్చి మార్గమున కిరువంకల సకరుణంబుగ యాచించు చుండు బిచ్చగాండ్రకు దాన మొనర్చి మిగిలిన కొలఁది కానులతో నొక చెంకాయ గొని యది దేవుని కర్పించివచ్చుచుండెడివారు. జంతుహింసను ప్రోత్సహించుట యగునని తోలుజోళ్ళ వాడ నొల్లకుండెడివారు. అట్టి యతి ప్రాయముతోడనే కొమ్ముదువ్వెనల నెన్నడు వాడెడువారు గారు:

కాకినాడ గానసభలో నొకప్పుడు జనులు మిక్కిలి క్రిక్కిరిసి కూర్చుండి యాలకించు చుండ నొక జమీం

దారుడు కూర్చున్న పెద్దలనందఱను తోసికొనుచు వచ్చి మున్ముందు కూర్చుండి కొలదిసేపటికే లేచిపోయెను. శ్రీదాసుగారిచూచి యాజమీందారుగారి యౌద్ధత్యమును సహింపజాలక యాతడు సభవీడి యావలికి వెళ్ళిపోవుటనే "పుట్టగనే చచ్చుబిడ్డ యీలోకమున కేలపచ్చెనో యే మనుభవించెనో యా యీశ్వరునికే యెరుక" యని వితర్కింప సభవారందరు శ్రీ దాసుగారి భావమెఱింగి కడుపుబ్బ నవ్వి యూనందించిరి.

ఒకప్పుడు రాజమహేంద్రవరమున శ్రీ దాసుగారి హరికథ పిని బాలకోటిగురుమూర్తిగారు బ్రహ్మాండమైన శ్రీదాసుగారి కంఠధ్వని కాశ్చర్యపడి "అయ్యా దాసుగారూ! వసుధీ వయస్సున నింతటి యుచిత ప్రజ్ఞాభిమాన మాశ్చర్యకరము. చక్కని గుండెయోగిని నాగిపోవుచున్న" "నన శ్రీ దాసుగారు "నాకంతటి యదృష్టమా? హరికథా కథన సందర్భమున నాప్రాణంబులా హరిలో లీన మగుట కంటె గావలసిన దేమున్న" దనిరి. మరియొక సమయమున మరియొకరు "మీరు పెద్దలైనారు. ఈపాటికి హరికథ జెప్ప మానుకొనుటమంచిదన" నాది ధ్వన్యాత్మకమైన లాక్ష్యవృత్తిగాదు వరమేశ్వర గుణగానము. దీనికి విరమణమన నెట్టిది: యావజ్జీవ మిట్లుజరుగవలసినదే. మరణమునకే దీనికి విరమణ" మని శ్రీ దాసుగారనిరి.

లోకమున నందర కుండు నట్లే శ్రీదాసుగారికిని గొన్ని యలవాట్లుగలవు ఎచ్చటికైన నేగునప్పుడు సుళకునమున కెదురు చూడ కున్నను దుళ్ళకున మొనెడల లోనికేగి తులసీ ప్రదక్షిణముల నొనర్చి వచ్చెడి వారు. వేరన్నగారు స్వయముగా గూర్చిన పుష్పమాలను శ్రీ దాసుగారు హరికథారంభమున దామే స్వయముగ దమ మెడలోవైచుకొను చుండెడివారు. హరికథకు చెప్పటకు బట్టువస్త్రము వెనుక దమ్మెవ్వరు దాకరాదు. కథాకాలక్షేపము జేయునపుడు నడుము నడుము దాసుగారు గోటీరముల ద్రాగు చుండెడివారు.

"మహామహోపాధ్యాయ" బిరుదమెట్టివారికిదగునని శ్రీ అవధాన పంతుల రామలింగస్వామివారడుగ "నీశ్వరునకు దక్క నన్యుల కాబిరుదము చెల్లదనిరి. ఉదేకపూరిత చిత్తమున నుదాత్తావేశమున దోచు రమ్య భావములకుచిత శబ్దముల గూర్చుట రచనయనఁ దగును. కాని తక్కిన దంతయు దుక్కును దూగరము ననదగునని శ్రీ దాసుగారి భావము. అట్టి రచనకు నెవ్వడు సమర్థుడో యట్టి దానికెట్టి బిరుదములనైనను నీయవచ్చును గాని యెల్లరు బిరుదంబుల నందడగరని శ్రీదాసుగారి నిశ్చితాభిప్రాయము. కాదేని కమ్మని ముక్కుపొడి జేయఁగల వానికైనను "మహామహోపాధ్యాయ" బిరుద మొసంగ వచ్చునని శ్రీ దాసుగారెక్కసక్కెముగఁ బల్కిరి.

విశాఖ పట్టణము జిల్లాలో లక్కవరపు కోట గ్రామస్థులొకనాడు శ్రీ దాసుగారి నాహ్వానించిరి దాసుగారి హరికథ యనువార్తవిని యా చుట్టుపట్టు వారనేకులు వేలకొలఁదిగ వచ్చిరి. జనకోలాహలమెక్కుడగుటచే శ్రీదాసుగారు హరికథఁ జెప్పుటకు వీలులేక పోయెను. అంతట వచ్చియుండిన జనులందరు నొక్కసారి శ్రీ దాసుగారి దర్శనమైన జేసికొని పోయెదమనిరట. అంత నాసభ నేర్పాటు గావించినవారు దాసుగారి దర్శనమున కర్థణాటిక్కట్టు నిర్ణయించిరట. అటులైన నానాడు శ్రీ దాసుగారి దర్శన మహోత్సవమునకు నూరురూపాయలు వసూలయ్యెనట.

1943 ప్రాంతమున జయపురము నుండియాహ్వానము రాగా శరీర దౌర్బల్యమునంజేసి శ్రీదాసు

గారు రాజాలనని నిరాకరించిరి. వేరన్న గారు వేయి రూపాయలు నిష్కారణముగ వదలుకొను చున్నామని విచారింపగా శ్రీ దాసుగారు " మన మిదివరకు గడించిన వేలుండిపోయినవా? ఈ వేయి మనల రక్షించునా?" అని వేరన్న గారి నూరడించిరి.

శ్రీ దాసుగారు తమ యాంధ్ర లలితా సహస్ర గ్రంథమును స్వీయధనంబుతో నచ్చొత్తింపఁ దలం చిన సమయమున విజయనగర వాస్తవ్యులు,నుద్యో గులును కలసి శ్రీ దాసుగారికి ఎనుబదియవ జన్మ దినోత్సవము జరిపి సన్మానింపఁ దలంచి వారికి దెల్పిరి. అంతట దాసుగారు " నాకనేక సన్మాన ములు జరిగినవి. కావున నాకు సన్మానముఁ బొంద వలెనను ఆపేక్ష లేదు. నేను నా యిరువదవయేట హరికథా కథన మారంభించితిని. కావున నా హరి కథకు షష్టిపూర్తి మహోత్సవము గావింపుడు. నేను కూడ మీతో కాల్గొనియెద" ననిరి. కాని సన్మాన సంఘమువారు ద్రవ్యసేకరణకు బర్యటించు చుండ గవే బ్రహ్మీభూతులైరని విని హతాశులైరి.

శ్రీదాసుగారిని సేవించి హరికథలను నేర్చుకొనిన వారనేకులు గలరు. వారిలో నలుగురు మాత్రము కొంచెము పెచ్చు తగ్గుగా గురువు ననుకరింపఁ జాలిరి. శ్రీవాజపేయయాజుల సుబ్బయ్య గారును, శ్రీ నేమాని వరహాలుగారును, శ్రీచిట్టిమళ్ళరంగయ్య గారును, శ్రీవేణి లక్ష్మీనారాయణగారును, శ్రీదాసు గారి శిష్యులలో ప్రముఖులు అందును శ్రీవాజపే యయాజుల సుబ్బయ్యగారు నిరంతరము శ్రీదాసు గారి నంటి పెట్టుకొని యుండి యెన్ని యో మారులు వారి కథలకు వంతఁబాడి హుంగొనర్చు వారి నర్తన విలాసమును లెస్సగా గనిపెట్టి చూచి యభ్యసించిరి. వీరు దాసుగారి పెక్కువిధముల నను కరింపఁ జాలిరి. కాని శ్రీదాసుగారి కంఠమాధుర్య మును మాత్రము సంగ్రహింపలేక పోయిరి.

సంగీత సాహిత్యముల కవిత్వభావ సంబంధము గలదని శ్రీ దాసుగారి భావము. కేవల సంగీతమునకే ప్రాధాన్యత నొసఁగి పాడుగాయకులను, వారి కథకు లన్నను శ్రీదాసుగారి కేవగింపు. అట్టి వారిని శ్రీదాసుగారు మిక్కిలి గర్హించుచుండెడి వారు. గాన విద్వాంసులయ్యు సభలలో ననేకులు "మఘూధేన పంబో, ఓరాగజా పంతమ్యాలరా, బృంహాకైన తెలుసునో, మొదలగు అపభ్రంశములను బల్కుచు శ్రోతలకు కీర్తనను రవంతయేని తెలియఁ జేయక పిశాచగ్రస్తులవలె పాడుచున్నారని శ్రీదాసుగారెంతయో బాధపడెడివారు."

తమ గ్రంథముల నితరులకుఁ జూపి వానిపై వారివారి తొలిపల్కులను, ప్రశంశలను వ్రాయించు కొను నభిప్రాయము శ్రీ దాసుగారికి లేనేలేదు. "నిరంకుశాః కవయః" అను భావముగల శ్రీ దాసు గారి కట్టిపనులు వెంగళిపనులని తలంపు. కాని శ్రీ దాసుగారి "ఉమరు ఖయ్యాము" విజయనగర మహారాజ్ఞి ప్రోత్సాహమున వ్రాయబడుటచే రాణి గారా గ్రంథము నచ్చొత్తించి డాక్టరు యస్. రాధాకృష్ణగారికి బంపి వారిచే తొలిపల్కు వ్రాయించిరి. ఆ పలుకులివి.

" I was greatly struck by his varied talents, remarkable linguistic equipment and technical Power of versification..... I am tempted to congratulate him on Performance which taking all things in to account is certainly astounding."

అంత్యసమయమున శ్రీ దాసుగారు జ్వరగ్రస్తు లయ్యు హరిస్మరణ మొనర్చిరే కాని తన వ్యాధిని గూర్చి యేరికిం జెప్పరైరి. ఒకసారి తమ కుమార్తె వచ్చి తమ మంచముకడ నిలచి కంటఁదడి వెట్టుటఁ జూచి "అమ్మా! విచారింపకుము. నేను కోరుకొన్న గాని నాకు చావు రాదు. నీకేల విచారము" అని

ధైర్యముఁ జెప్పిరి. ఆ నాటి రాత్రియే శ్రీ దాసు గారు భగవంతుని జింతించుచు శాంత చిత్తముతో నెట్టి యాయాసము నొందుంగక నానందమున బ్రహ్మీభూతులైరి.

"శ్రుతిసతి నసపునరావ
ర్తతే" యనుచుఁ బలుకు పలుకు తథ్యమయేనిన్
హితుఁడల వారాయణ దా
సు తరించెను మఱల నతనిఁ జూచుట యెట్టుల్.

అను కీ॥శే. చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి పద్యమిట స్మరణీయము. మహర్షివంటి శ్రీ దాసు గారి లోలు సంగీత సాహిత్యరస స్వరూపులు "నభూతో నభవిష్యతి" యనుట సాహసోక్తికాదు.

శ్రీ దాసుగారు కథాకాలక్షేపా నంతరము పఠించు మంగళ మిచట వ్రాయుట యెంతేని నముచితము.

సర్వభౌమీయా అపి సైక్ష్యా మోదంతామ్
ఉర్వీమండల మనవరతం కృతయుగ భర్తావర్తం
తామ్ వాగ్దేవీ కృపయా నిశాంతమ్॥ వాగ్దేవీ
కృపయా నిశాంతమ్.

ప్రతివత్సర మీదృగ్గానసభా పత్తనేషు జాయం
తామ్ పతత మాసేతు శీతనగం సత్సంగ గుడా
గీయంతామ్ వాగ్దేవీ కృపయా నిశాంతమ్॥
వాగ్దేవీ కృపయా నిశాంతమ్.

ఇతిశమ్

With Best Compliments

FROM

SREE KALANIKETHAN

1586 TOBACCO BAZAR

SECUNDERABD *(A.P.)*

WITH BEST COMPLIMENTS FROM

EastIndiaIndustries(Madras) Private Ltd.,

498. MINT STREET, MADRAS-3.

MANUFACTURERS OF:

POLYTHENE & PAPER LINED HESSIAN BAGS
OCEAN KRAFT WATERPROOF PAPER
THREADLINED WATERPROOF PAPER
POLYTHENE SHEETS & BAGS
ALLUMINIUM FOILED PAPER
WATERPROOF FLAT FILES
BITUMINIZED MESSIAN
HESSIANLINED PAPER
WAXED PAPER
AGASTHOID
ETC.

Telegrams : TIYENKEY

Phones : 20091
51263

★ శ్రీ ఆదిభట్ల నారాయణదాస హృదయము ★

— శ్రీ ఓరుగంటి నీలకంఠశాస్త్రి

పందొమ్మిదవ శతాబ్ది తుదిపాదము మొదలు యిరువదవ శతాబ్ది మొదటి పాదము ముగియువఱకు మన భారతదేశమునందు త్రికాపి ఆంధ్రదేశమున వేద విద్యకుగాని వ్యాకరణ తర్క మీమాంసాది శాస్త్ర ములకుగాని సంగీతాది లలితకళలకుగాని శిల్పాదు లకుగాని యెట్టిలోపమును గానరాదు. కాని ఆ నాడు విదేశీయపాలన మహిమచే జనసామాన్యము నకు జాతీయవిజ్ఞానమున కొంత యనాదరము పొడ చూపనారభించి విజాతీయాచార భాషావ్యవహారాను కరణము ఆరంభము కాజొచ్చెను. బ్రహ్మసమాజాది మతములు చెలరేగు చుండెను. ఈ స్థితికితోడు అగ్ర వర్ణములలో సత్పరిపాలకులు లేక పోవుటచే దారిద్ర్యము పొడచూప నారంభించెను. కొలది కొలదిగా విద్యతీణించి అలసత బలిసెను.

ఇట్టి సంకీర్ణ సమయమునందే శ్రీనారాయణ దాసావతరణము. కుటుంబము వేదవిద్వత్కుటుం బము, తండ్రి వేరొందిన సరససాహిత్య పారంగ తుడు. తల్లి వివేక సంపన్నయగు విదుషీమణి. సహో దరులు వైదికలౌకిక విద్వాంసరులు, తల్లిదండ్రుల సత్సంవృత్తి మహాభాగ్య విశేషముచేతనే ఈ మహా భాగుడు నిజముగా కారణజన్ముడైనాడు. జనకుని కడనే తన విద్యోపదేశము. అదియైనను కావ్యపఠన శ్రవణమాత్రమే. విద్యాలయవ్యయగు తన పల్లికడ పౌరాణికా దితర గాథాశ్రుతి.

"ఉపదేశమపేక్షన్తే విద్వాన్ సత్పాత్రసంగతాః" అనెడి న్యాయముచే నామమాత్రమగు జనకుని యుపదేశమే ఈతని సకలవిద్యలకు నిదానమైనది. "ప్రవేదితైప్రాక్తనజన్మవిద్యాః" శ్రీ దాసుగారి స్వరూప స్వభావములు నెఱింగినవారెవ్వరును ఈ మహానుభావుడు గురువులకడనెట్లు శుశ్రూష చేయ గడగునను నచ్చెరువునందక పోరు.

బాల్యమును గడపి కౌమారమున ప్రవేశించు సరికి విజయనగరవాసము వీరికి లభించెను. అది శ్రీ విజయరామగజపతి - ఆనందగజపతుల సమయము. పాకశాస్త్రము మొదలు పరబ్రహ్మశాస్త్రము వఱ కునుగల సకల శాస్త్రములయందేగాక, గాంధర్వ కళలయందును కొమ్ములుదిరిగిన దిగ్దంతులు ఆ ఆస్థా నమునగలరు. అసమాన్య విదుషీమణులగు గణికలు. నాటక సమాజములుగూడ అందువెలయుచుండెను, ప్రభువులు గూడ సర్వవిద్యలయందు నారితేరిన సరససాహిత్యచక్రవర్తులు. అట్టిచోట శ్రీదాస ప్రతిభా వల్లరికి సునిరూఢ విశాలావలంబనముగ బహు శాఖోపశాఖావిభాజమానమగు మహా పాదపము దొరకినది ఇక అది స్వేచ్ఛగా ప్రాకుట కేమి కొదువ? సరసులగు విద్వత్పోషకుల సత్కారముల నందుటకు నానా దేశములనుండి వివిధ విద్యల యందు పారంగతులగు మహావిద్వన్మణులు వచ్చు చుండిరి. సుమేధసులగు శ్రీదాసుగారు ఏ శాస్త్ర ములో ఏ పండితుని ప్రసంగము అయినను దానికి మూలకే స్వచ్ఛమగు పదార్థమే వర్ణములో సంబం ధించిన ఆ వర్ణమునంది ఆ వస్తురూపము నందుట సహజము గదా! ఇందువిశేషమేమనగా తాను గనిన

విద్యను దనలో జీర్ణింపజేసికొని స్థిరముగా నొన రించు కొనుటయే.

ఈ కారణముచే శ్రీ దాసుగారు తార్కికులలో తార్కికుడు, వైయ్యా కరణులలో వైయాకర ణుడు, మీమాంసకులలో మీమాంసకుడు, కవు లలో కవి, గాయకులలో గాయకుడు, వైణికులలో వైణికుడు. నటకులలో నటకుడు, హరిభక్తులలో హరిభక్తుడుగానయి తన విశ్వరూపత్వమును ప్రక టించు కొనుచుండెను. కావుననే శ్రీ దాసుగారు దన గురువుగా బరమేశ్వరునే స్తుతించెను.

"ఎవఁడు ప్రభువనదగినవాఁడెవని యిచ్చ
కడ్డులేకుండు నెవఁడు సత్యస్వరూపుఁ
డాదికారణ మెవ్వఁడీ యఖిలమునకు
నట్టి సర్వేశు మద్గురు నాశ్రయింతు"

(మార్కండేయ)

ఇట్లు సకల శాస్త్రపాండిత్యము సకలకళాకౌశ ల్యము బహుభాషావైత్తృత్వమును స్వప్రతిభాతి శయముచే సంపాదించుకొనినను శ్రీ దాసుగారు తనను ఒక మహాభక్తునిగానే ఒకభక్తి ప్రబోధకుని గానే ప్రకటించు కొనెను. తనమేధాశక్తికి ధారణా శక్తి సహకరింపగా గురుముఖమున కొన్నివత్స రములు మిగులశ్రమచేసి కాన: ఫున్యముగ చింత నము చేసినగాని యవబోధముగాని వైయాకరణ సిద్ధాంత కౌముదీ గ్రంథమువంటి శాస్త్రగ్రంథము లను దాను స్వయముగ స్వశేముషీ విశేషము చేతనే యవగతము చేసికొని జీర్ణింపజేసికొనిన వారని మా గురుపాదులు మహామహోపాధ్యాయ శ్రీకాకా సుబ్బారాయ శాస్త్రులవారు చెప్పు చుండగా మాకు అత్యంతాశ్చర్యము గల్గుచుండెను. "ఇది యెట్లు సాధ్యమా!" అని ఇట్టి మహామేధావి దన్ను సర్వతంత్ర స్వతంత్రుడగు ఒకమహా పండి తునిగా ప్రకటించుకొనక ఒకభక్తి ప్రబోధకునిగా మాత్రమే ప్రకటించుకొనుటకు కారణమేమని పలుపురకు సంశయము గల్గును. కాని శ్రీ దాస హృదయమును వారిగ్రంథములనుబట్టి గమనించి నచో దానొక మహాభక్త రూపమున నుండుటయే తనకు సర్వవిధముల అభీష్టమను విషయము గోచ రింపక మానదు.

"అరయంగా సకల శ్రుతిస్మృతి
పురాణాద్యర్థ సారంబుగా ప
ల్మురు వాక్శక్తికొలంది చూచి
తతుదకిమ్మై రూఢి గైకొంటి సం

With Best Compliments :

M/s. MEHABOOB KHAN AND SULEMAN KHAN

TOBACCO EXPORTERS,

GUNTUR.

చేయుట కీర్తనములను పాడుట తదనుకూలమగు నేదో నాట్యముచేయుట దక్క శాస్త్రీయమగు పద్ధతితో జరుగుటలేదు. విద్వాంసులగువారట్టిసమావేశములలో పాల్గొనుట అరుదు. కావున అద్దానిని సంస్కరించి చతుర్విధాభినయములతో సంగీత సాహిత్యాది శాస్త్రసమ్మేళనమున పండిత పామర జనరంజకముగ ఉత్తమపారమేశ్వర లీలలను కథా రూపమున గానము చేయుట యుత్తమ పద్ధతితో గూడిన భక్తి ప్రబోధమని శ్రీదాసుగారు నిర్ణయించుకొనిరి. కావున నూతన పద్ధతితో సోపజ్ఞముగ నొక హరికథను సంతరింపవలసిన యవసరము వారికి కలిగెను. అందుకు దన లోకానుభవము శాస్త్ర పాండిత్యము కవిత్వ శక్తి మున్నగు వలయుసామగ్రి నంతను ఘటింపజేసి "హరికథ"ను నిర్మించిరి. భారతీయ శాస్త్ర సంప్రదాయమున ఏ శాస్త్రమునందైనను సందర్భము ననుసరించి అన్య శాస్త్ర విషయములు గూడ చర్చింపబడును. కాని యా శాస్త్రగ్రంథమునకు ప్రధానవ్యపదేశముగా వ్యాకరణమనియో తర్కమనియో యలంకారమనియో నామము పగ్గుచుండును. ఉదాహరణముగా వ్యాకరణ గ్రంథమునందు కాణాద్యాదితరశాస్త్ర చర్చయు, ధర్మశాస్త్రగ్రంథముల యందు అర్థకామమోక్ష విషయ చర్చయు పరగుచున్నను ప్రధానముగ నా గ్రంథ మెద్దానిని చర్చించుచుండునో ఆ శాస్త్ర నామమే ఆ గ్రంథమునకు గల్గుచుండును. ఇతర శాస్త్రములా శాస్త్రమునకు అంగములగును. అట్లే శ్రీదాసుగారి గ్రంథములలో బహుశాస్త్రచర్చ ప్రసంగాను ప్రసక్తిగా పరగుచున్నను భక్తిప్రధానమగుటచే హరికథానామముతోనే వ్యవహరింపబడుచున్నది.

సకలశాస్త్ర విజ్ఞాతలు లోకవృత్తాన్తాను సంధాతలు, జనరంజకములగు మధురోక్తులతో గ్రంథరచ

అనివారే కంఠగవేణ దెల్పుకొనిరి. తన విజయనగరవాస సమయమున ప్రపంచముతో దనకు సన్నిహిత సంబంధమును గలుగజేసికొని జనుల యాభ్యంతర భావ్యచిత్తముల నన్నింటను గ్రహింపగల్గెను. దానినిబట్టి అత్యంత పవిత్రమగు భారత దేశము ఎంతభ్రష్టమాయెనో దెలిసికొని మిక్కిలి ఖేదపడెను. చూడుడు—

"వర్ణాః సంకలితాః ప్రియోవిచలితాః
వేదాః పరిభావితాః
గావః క్రూరవిభక్షితాః ఋషిమతం
భూమ్యాం వినిక్షేపితమ్
కన్యాళుల్క మపేక్షితం ద్విజగణైః,
నిత్యాశ్వ వృత్తిః సదా,
ధిక్ ధిక్ భారత వర్ష యోగ మధునా
కిం వర్ణనీయం మయా"

(శ్రీహరికథా మృతము)

తనకు భగవాను డనుగ్రహించిన ఈ విద్యా వైభవమును దాను జీర్ణింపజేసికొని లోకమున భక్తి ప్రబోధమును గావించియే తాను పరమేశ్వ రారాధనమును ధర్మప్రబోధమును తద్ద్వారా భార తోద్ధరణమును చేసి కృతకృత్యుడను కాగలనని తాము సంపూర్ణముగ విశ్వసించిరి. కావుననే—

"ఉపవోడు వ్రతైర్దానైః తపసానహిళక్యతే ।
జ్ఞాతుం త్వదీయ మాహాత్మ్యం భక్త్యైవ పరమేశ్వర"

(శ్రీహరికథా మృత)

అని నిర్ణయించుకొనిరి. కాని ఆ నాడు భక్తి ప్రబోధమనఁగా మేళ తాళాలతో ఏదో భజనము

వమును గావించి లోకమునకు మహానందము సమ కూర్చు మహాకవులుండ వచ్చును. కాని శ్రీ దాసు గారి యందలి విశిష్టత యేమనగా వైలక్షణ్యము లన్నింటితోపాటు సర్వలక్షణ సంపన్నమగు తమ గ్రంథమును దామే రంగమువై తమదివ్య శారీర ముతో భక్తికాండవింప నవరసములొలుక ఎట్టి విషయమునైనను శ్రోతలకు సాక్షాత్కరింపజేసి తన్మయులనుగావించుట. ఇయ్యది భక్తిప్రబోధకు నకు అత్యంతావశ్యకమగు లక్షణము. కావుననే

"హరిర్యథైకః పురుషోత్తమః స్మృతః
మహేశ్వరస్త్ర్యంబక ఏవనాపరః,
ద్వితీయగామీ నహిశబ్ద ఏషః" (కాళిదాసు)

అనునట్లు "దాసుగారు" అనుశబ్దము నారా యణదాసుగారియందే యోగరూఢమైనది. భక్తి ప్రబోధకుడెట్టివాడు కావలయునని విచారించి లక్షణము నిట్లు నిర్వచించిరి.

" కేవల సాత్త్వికాహారనిరతుడు. సూనృత వాక్కు, అహింసావ్రతుడు, సకలభూతదయాపరుడు ప్రళస్తోపజ్ఞాలంకృతుడు, ప్రతిభాశాలి, నృత్యగీత విద్యానిపుణుడు, సుందర మధురఘనస్నిగ్ధ గంభీర కంఠుడు, స్థిరస్థాయి గమకాలాప చతురకర్ణ పేయ విలంబిత మధ్యద్రుత లయ విశేషాపూర్వాద్భుత స్వరకల్పనాఽనుపమ కోవిదుడు, సర్వతంత్ర స్వతంత్రుడు, సార్వలౌకికుడు, సహజ పాండిత్యము గలవాడు, సకలజగన్మోహనాకారుడు, దినదిన ప్రవర్ధమాన సంపూర్ణయశశ్చంద్రికా ధవళితాఖిలదశ దిశావకాశుడు, శతాయువు. స్వచ్ఛంద జీవనుడు, సద్యశ్శత గ్రంథకర్త, సంస్కృతప్రాకృతానేక దేశ భాషావిచక్షణుడు, సకలవిద్యారహస్య కోవిదుడు, చతుర్విధాభినయ పరవశీకృత నానామహారాజ సభా స్తారుడు, ప్రతిధ్వానవిరాజితదివ్యశారీరుడు, సజ్జన విధేయుడు, సర్వపృథ్వీపతి జవహీకృతానే కాపూ ర్వానుపమితాభరణాలంకృతుడు, సతతసంతుష్టుడు సహస్రాధికప్రియశిష్య సంసేవ్యమాన పదకమలుడు, మహాకవి-గాయక వైణిక నటసార్వ భౌముడు, సంగీత సాహిత్యోభయ ప్రతిభావిశేషములచే జగ

TEL : GOLDLEAF PHONE : 117

Quality Tobacco Suppliers

Tupalli Seetha Rama Rao & Co.,

TOBACCONISTS

POWERPET - ELURU.

దేక పండితుడు, అగు శివభాగవతు డొకడే జగము నందు దేదీప్యమానముగ వెలుంగువాడు" (శ్రీ హరి కథామృతోపోద్ఘాతము-తెలుఁగుసేత)

ఇందలి లక్షణములలో పెక్కులక్షణములు భాగవతుని కత్యావశ్యకములైనను సహజపాండిత్యుడు కవియువు వశీకృత నానామహారాజ సభాస్తారుడు మున్నగు కొన్నిమాత్రము స్వాతిశయ సంపాదనము నకు మాత్రమే పేర్కొనబడినట్లు చెప్పవలయును. ఏది ఎట్లయినను పైని పేర్కొనబడిన లక్షణము లన్నియు అన్యూనముగ శ్రీదాసుగారి యందొప్పు చున్న వనుటకు ఎట్టి సందేహము గూడలేదు.

వీరు తమ ప్రతిగ్రంథమునందును ఎచ్చటనో యొకచోట తమ్ముగూర్చి—

"—శ్రీభరద్వాజగోత్ర, భవుల మాదిభట్టస్మార్త వైదికులము
ధరణి నన్ను నారాయణదాసుడండ్రు."
(రుక్మిణీకల్యాణము)

భారద్వాజసగోత్రుడు, పేరూరి ద్రావిడ స్మార్త వైదిక బ్రాహ్మణుడు" (వేల్పువంద) అని సగర్వముగ దెల్పుకొందురు. తమ్ము వైదికధర్మాభిమానియగు వైదికబ్రాహ్మణునిగా ప్రతి గ్రంథమునందును దెల్పుకొను వీరు భిష్టాచార విరుద్ధములుగా భేర్కొనబడు కుశలవ (నృత్య) గాయనాదులు ప్రధానముగాగల యీ హరిదాసత్వము వెట్లు చెబట్టినవెడి సందేహము కలుగక మానదు, కాని వారి విశాల దర్శనమున గాయనత్వము వేదవిహిత ధర్మమే, కావున వారు హరికథామృత గ్రంథాది యందు "బ్రాహ్మణో వీణా గాథినో గాయతో బ్రాహ్మణోఽన్యో గాయేత్। తస్మా ద్విద్వాన్ బ్రాహ్మణ ఏవవదేత్, వీణాగాథ్యేత్ దానకామాఅస్మై ప్రజా భవన్తి, యద్వీణా స్త్రియావా ఏతద్రూపమ్ వీణాఽస్మై వాద్యతే" అను శ్రుతివాక్యమును

"వీణావాదన తత్త్వజ్ఞ శ్రుతిజాతి విశారదః
తాలజ్ఞశ్చ ప్రయాసేన మోక్షమార్గంనిగచ్ఛతి"

అను స్మృతివాక్యమును బేర్కొని యిట్టి శ్రుతి స్మృతి ప్రామాణ్యమునబట్టి గాన నృత్యములు రెండును బ్రాహ్మణ ధర్మమునకు విరుద్ధములుగావని నిరూపించిరి, ధర్మము నష్టప్రాయమగుచు భారతీయు లందలు కేవల భౌతికవాదులే యగుదురేమో యను సందేహమును గర్భించు నిట్టి కరాళ మగుకాలమున సకలజనులను వశుల గావించుకొని భక్తిపరులనుగాను ధర్మపరులనుగాను గావించుటకు ఈ హరికథా ప్రబోధమే తన యవశ్యకర్తవ్య ధర్మాచరణమని శ్రీదాసుగారు భావించిరి.

"శిక్షుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణిః।
కోవేత్తి కవితాతత్త్వం శివోజానాతి వానవా."

అను వచనమును బట్టి సర్వజనైక హృద్య గాన రసప్రధానమగు హరికథాకథనమును ధర్మప్రబోధ సాధనముగా గ్రహించుట యుక్తమే యగును కావుననే శ్రీదాసుగారు—

"పొందుగ నిన్నఁబాడుట, కిందప్ప మఱొట్టి
వృత్తిఁ గొల్పింపకు న
న్నం దయతో నారాయణ, కందళితానంద
మూలకంద ముకుందా."

"ఇదలి లౌకికదంభము, లందున నామనసునిల్పకనవరతము నిన్ జెందింపుము నారాయణ, కందళితానంద మూలకంద ముకుందా."

"మచ్చికన్నను నీమచ్చటల్ పాడని, లేనిచో మనికి చాలింపనిమ్ము."

అని తన యిష్టదైవమును వేడుకొనిరి. "సకాంక్షేనాపి కార్యేణ లోకస్యారాధనం మత"మ్మును తలంపుగల వీరు తమవలన లోకమున కుపకృతి

గలుగవలయుననియు తన ప్రవృత్తి ధర్మబద్ధమే కావలయుననియు పరమేశ్వర కీర్తనమే సదా చేయ వలయుననియు తమ జీవితకాంక్షగా దలచెడివారు: దానికై వారెల్లప్పుడు—

"కన్నతల్లి అదిశక్తి కాలాత్రిపురసుందరీ..... తెలిసీ తెలియని నరపశువను నేను సర్వజగదుపకారముగా పోయిగా మాఱేండ్లు నన్ను పెంచుము, ధర్మమార్గమునుండి నన్ను జారిపోనీకు మో జగన్మాతా" (జగజ్జ్యోతి) అని పరదేవత ననవరతము వేడుకొను చుండెడివారు. తమ జీవితము సర్వజగదుపకారకము కావలయునను కోరిక యెంత యుదాత్తమయినది! బ్రాహ్మణాభిమానముగల తాను నారాయణరూపమగు జగమునకు ఎల్లప్పుడు ఉపకృతి నొనర్చుచు సేవించుచుండుటచేత జగద్దాసుడనను నామయము తోడనే 'నారాయణదాసు' అయ్యెను. వారాకాంక్షించు విశ్వస్వరూప మెట్టిదో గమనించినచో వారి నిష్కలంకహృదయము తేట పడగలదు.

"మహిం గడుసై కమన్యమున
మానవులందఱు నొక్కరీతిగా
సహనము సర్వభూతదయ
సత్యము జ్ఞానము గల్గి యొండొరున్
రహి ననుకూలదృష్టుల
ననారతమున్ గనుఁగొంచు సౌఖ్య మీ
యిహమునఁ బొందుచుంట
నిఁక నేఁబరికించెడి భాగ్య మెన్నఁడో" (అంబరీష)

"జంగమజీవులెల్ల మటి
స్థావర భక్షణచేసి వేడ్క లు
ప్పొంగఁ బరస్పరంబు హితముం
బచరింపుచుఁ జావులేక ని
శ్చంగొని దైవభక్తులయి
జ్ఞానవిభోగములన్ సనూనులై
తంగున నున్నయప్డు భళిరా
సుఖయించెద నెమ్మనంబునన్."

దాసుగారి ప్రకృతి చాల చిత్రమైనది. వారు చిన్నతనమునుండి తము తండ్రిగారికడ నుపదేశము

With Best Compliments from :-

UNITED ENTERPRISES

5, MISSION ROW

CALCUTT-1.

Gram : "GROWELL" CALCUTTA

Phones : Off. 23-7800
Resi. 66-2639

నందినది సంస్కృతభాష. ఆకాలమున నందఱచే భారతీయభాషలలో నత్యంతాదరమును గాంచినది గూడ నదియే. తమ సహాధ్యాయులు న్యాయతీర్థులు తర్కవేదాంతాచార్య సార్వభౌములు, తాముగూడ సర్వవిధముల గీర్వాణభాషా మహోదధిని తఱచి లోతు గనుగొన్న మందరము. అయినను తమకేలనో తెలుగునందింతాసక్తి! అందునను అచ్చతెలుగునందు పెంచిన మెచ్చుదల!

"తెలుఁగు వారలకున్ దేటతెల్లముగను
దెలుఁగులోనెల్ల విద్దెలఁ దెలుపనెంతు।
అన్నివిధముల ననుగాంచు నాంధ్రదేశ
మునకు నాయచ్చియున్న యప్పనముదీర్తు"
(జగజ్జ్యోతి)

అని వీరి ప్రతిజ్ఞ.

"మొలక లేతఁదనము తలిరుల నవకంబు
మొగ్గసోగఁదనము పూవుఁదావి
తేనె తీయఁదనము పాలునకేగాక
పరుష సంస్కృతాంధ్ర భాషకేది."

అని ప్రశ్నించినారు. ఈయభిమానమింతటితో ఆగినదా? తమ సంస్కృత కావ్యములయందు ఆంధ్రజాతి పద్యములగు సీసము, ఆటవెలఁది, తేఁట గీతలనుగూడ సంస్కృతమూపానిషక్తముల నొనర్చిరి. మచ్చునకు—

సీస—"కర్తాఽస్తి కింవాఽగత ఇతి కృత్రిమ,
శాస్త్రార్థ చింతనైశ్శంక్యమాన,
పండితమ్మన్యేషు వంచితేషు చతుర,
సంసృతిగణికయా సత్స్వ పీహ
భాగవతాస్సువిశ్వాసపాత్రాణి,
సంశయాప్తావక చరణ కమల
భజనామృతాస్వాద పరవశా నిత్య ర,
మాశ్లేషణేన సుఖ్యన్తి హంత।

తే॥గీ॥ తవదయాం న వినా శ్రద్ధధాతి కోఽపి
భవతి నశ్రద్దయా వినా భక్తిమాంస్తు
భక్తిప్రశాంతరేణ నముక్తిగస్తి
హే జగన్నాథ సంస్తుత హృద్విబోధ."

ఇట్టి యాదరముతోడనే బహుకావ్యములను అచ్చతెలుఁగులోనే సంతరించి ఆంధ్రప్రజానీకమున కందించిరి. తుదకు దన గ్రంథకర్తృత్వమునుగూడ

"విజయనగర మేలు ఱేని పాటల బడివెద చదువరి మాటకారి వేరూరి యవధానిని లయకాంద్ర మిన్న-అజ్జాడాదిబట్ల నారాయణదాసుడనైనను"
(వేల్పువంద)

అని దెలుపఁజొచ్చెను. అచ్చ తెలుగు కావ్యములు సర్వజనావబోధనులు కాకపోయినను వారిదృష్టిలో తమ యాదరమునకే ప్రాధాన్యము. నడిమి వైష్ణవములకు నామాలు మెండు గాబోలు!

ఈ మహోదాత్తుల దృష్టిలో స్వపర భేదములేదు. దోసిలియందలి కుసుమములు వామ దక్షిణ పక్షపాతము లేకయే ఉభయనాస్థలములను వాసింప జేయునట్లు తమాశ్రయించు శిష్యుల నందఱికిను సద్విద్యాసుమాంజలిని వాసింపఁజేయవలసినదే! దోషములున్నపుడు వాఁడలు ధన, అధికార, విద్యాధికుఁడైనను లెక్కసేయక దోషశోధనము చేయవలసినదే! శ్రీదాసుగారు సహజముగనే సునిశితలోక పరిశీలన శక్తిగల వ్యక్తి. దానికితోడు పరిశీలించిన దానిని ప్రకటింపగల వాఙ్నైపుణ్యము, పరికటించు వాక్కులను ఛందోబద్ధ మొనరించు కవితాచతురత, ఛందోబద్ధములను సుమనోహర గాత్రముతో తత్తదనుకూల రాగాలాపముల మేళవించి రసాను

గంధముగ ప్రకటించు మోహనశక్తి సామర్థ్యము, అన్నిటిని మించిన నిర్మొగమోటము నిర్భయత లతో రంగముపై ప్రకటించుట అను సుగుణములు గలవారట. వేనియంమను వీరికి స్వపరభేదములేనే లేదు. దేశమును శుద్ధిచేయుటకు ఇంతకంటె కావల సిన దిఁకేమున్నది? వాస్తవమును చెప్పవలసి వచ్చి నచో పైగుణముల సమష్టిరూపమే శ్రీ నారాయణ దాసు.

చిత్రకారుడు చిత్రఫలకముపై లేఖన ప్రతిబంధ కములుగానున్న అస్నిగ్ధతాది దోషముల నపన యింపక చిత్రణమునకు బూనుకొననియట్లు వీరు తాము ప్రబోధించు పారమేశ్వరభక్తిని జనుల హృదయ ఫలకములపై స్థిరముగా చిత్రించుటకు అందలి శుద్రములగు హృదయ దౌర్బల్యములను తొలుత శోధనము గావింతురు. కావున శ్రీ దాసు గారి హరికథలన్నియు వెక్కుఠకు దుఃఖాది సుఖాంతములుగ నుండును. తమ జీవితమును లోక మున భక్తిప్రబోధము కొఱకే యంకితము గావింప నెంచిన యీ మహానుభావుడు తమ గ్రంథముల యందంతటను కాస్తా సమ్మితముగ నీ ప్రబోధము లను వెల్లివిటియబోసెను. స్థాలీపులాకన్యాయమున దెలుపబడిన దిగువ విషయములను గమనించినచో పాఠకులకు శ్రీ దాసుగారి సునిశిత పరిశీలనాశక్తి, దేశమును గూర్చిన హృదయవేదనము, వారి యాశయములను లోకమునకు బోధించిన తెఱగు సుస్పష్టమగును. అందు తొలుత లోకపరిశీలనమును గాంచుడు—

సీ॥ "నిరుపేదలకుఁ గుక్కమురికి సంతానంబు,
కోటీశువాలికి గొడ్డు టీకము
చేతనైన కురూపిఁ జేరనీయదు చెల్వ,
అందగానికి లోనియంగు సున్న,
మృష్టాన్న మారోగ్య హీనులకుండును,
దినఁ గలవారికిఁ దిండిలేదు,
దాతను ముంగాళ్లఁ దన్నియేఁగును గల్మి
కడులోభి వానినిఁ గాఁగిలించు
ఉన్న వారున్నదని యేడ్వ నుర్విలోన
లేదనుచుఁ గుందెదరు సిరిలేని వారు
చూడ నీలోకమంతయు శోకహతము
సత్యముం దయయుఁ గల్గిన జనముదక్క"

(సావిత్రి చరిత్రము)

ఉ. "ఎన్నఁగఁ గోరనప్పులభియించును
సంపద జాతిబొమ్మకిన్
సన్నుతపుఁజనూడ్కి, వెలుచన్
దనుగోరిన రాదు లచ్చి బల్

GAS & GENERAL TRADERS

SAVE TIME; AND LABOUR

SAVE YOURSELF FROM SOOT AND SMOKE

USE CALGAS.

Ideal for HONES HOTELS HOSTELS OSPITALS

Dealers : PRESTIZE ANE HOWKINS PRESSURE COOKERS ETC,

4 th LINE BRODEPET, GUNTUR.

చమ్మలు మాచకమ్మకటు,
చావక తీరని గూనివంపు లా
గున్నది స్వేచ్ఛలేని బ్రతుకో జనులార
యీకేటి సౌఖ్యములో." (సావిత్రీ చరిత్ర)

"లోకం శోకహతం చ సమస్తం" అను శ్రీ శంకర భగవత్పాద సూక్తి కిది వివరణము. అక్కే ప్రయోజనములేని వారలకు ప్రయోజనము లేని సమయమున ఆ యా సాధనములు సమకూగుట గూడ శోక హేతువే! ఈ విషయము అందఱి మనసునకును వొత్తునట్లు హాస్యోక్తిగా చెప్పబడినది.

భారతదేశాతిశయము బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యములవారి స్వస్వ ధర్మములపై నాధారపడి యున్నదనియు అట్టి స్వధర్మముల మపేక్షించి బాహ్యావేషములనుమాత్ర మవలంబించి నిర్వీర్యులగుటచేతనే భారతదేశము వినాశోన్ముఖమైనదని శ్రీ బాసుగారి యాశయము—

భైరవి-మిశ్రగతి "పరమార్థ మెటుచిక్కు దంతము సేయ"

రంగుపాగాజుట్టి, దొంగలంచముపట్టి,
పొంగుచు మీసలు పెనవెట్టి
ఎంగిలై న కాకి కిడఁబోక తినిక్రొవ్వి,
వెంగలి సంపదలం గొనువారికి

(హరిశ్చంద్రో పాఖ్యానం)

సీ॥ "సర్వశ్రుతి స్మృతి శాస్త్రంబులకు
మూలకందమై విఖ్యాతిఁ జెందెనెద్ది,
సంతత జపతప స్స్వాధ్యాయ సత్యవ్రతావనీ
సురులచే నలరె నెద్ది
స్వచ్ఛంద రాజ్యసంపదగల్గి పావన,
చరితులౌనృపతుల వరలె నెద్ది
గణియించుటకు నళక్యంబైన
కాలంబునుండి నాగరకత నిండె నెద్ది

మొదట దేవునియున్కి నీ భూజనములు
నందఱకు నెద్ది దెల్పెనో యట్టిభరత
ఖండమునఁ జెట్టు చచ్చెడి కాలమునకు
ముందుగు విందెలవలె నిప్డపుట్టె జనము"

(హరిశ్చంద్ర)

"జపము భిక్షయు తపస్స్వాధ్యాయములమా ని
కానినగాఁగోరు బ్రాహ్మణుండు
పరులె త్తియిచ్చిన భరణముల్ బ్రింగుచు
శౌర్యముల్ దొరఁగిన ఘాధిపుండు
"బ్రాందికిఁదోడుగా భక్షించు బ్రాహ్మణ
'బ్రాహ్మణస్య' చే బీపుముక్కఁజూచి
మునలిముద్దకుఁగడు వసిపాపకర్థపుం
బేరాసతోఁ జేయు పెండ్లిసూచి
యెట్లుసైఁచుచున్నావో యింతజాలి
మాలి పాపాట వీడవకీలి యోగి
భావిత గుణావిత్రి లోక్యదేవమౌళి
యాత్రిభావనకేళి యయ్య! వనమాలి"

అని సృష్టికర్తయగు పరమేశ్వరునే యిట్టి దుస్థితి నెట్లు సైచుచున్నావని యడిగెను, ఔను: ఆతఁడు ధర్మసంస్థాపనమునకు జన్మించువాడు గదా!

జగత్ప్రవృత్తి యంతయు సూనృత వాక్యము పైనే యున్నదనియు, అట్టి "సత్యమేవ జయతే" యను జయశీలమగు సత్యముగూడ మ్లానమగుచున్న దేయని వీరివాపోక.

ధనముల నాశించి తగనిబేరము చెప్పు
వర్తకునోటికి వడఁకి వడఁకి
దీనుల కొంపలు దీసెడు ప్లీడరు
కూటసాక్ష్యంబులఁ గుందికుంది
మిగులలంచముమేసి నెగడెడు నుద్యోగి
కలమువఁ గన్నీరు కార్చి కార్చి

సానిపాపకు మంటియు సీసాల కొఱకు
నిచ్చునుద్యోగికి కప్పెచ్చు వచ్చుచెట్టు"
(మార్కండేయ చరిత్ర)

శా॥ "మర్మం బెద్దియు లేని మానవులకున్
బల్వాదు పుట్టించుచున్
ధర్మస్థానములోన వారి దర్శనమున్
వ్యర్థంబు గావించుచున్
దుర్మార్గంబున న్యాయవాది మిసమెంతో
కూట సాక్ష్యంబులన్
నిర్మాణించెడి వారినాలుకల
ఖండింపుఁడు శాపోజులన్'
(సావిత్రీ చరితము-యమవచనము)

ఇట్టుబహుళంగుల జనులలోని మాలిన్యమును గడిగి కడిగి ఇక భక్తిచిత్రమును వారల హృదయ కుడ్యములయందు మనోహరముగఁ జిత్రింప గడం గెడివారు. ఆ నాటి స్థితిని గాంచినచో జనుల హృదయములయందు భక్తిదక్క వేఱొండుమార్గము ప్రసరించు నట్లుగానరాదు, అందువలన శ్రీ రామ గారు "నహినిందా" న్యాయముచే భక్తికే పర్య విధములఁ బ్రబోధింపనెంచిరి అందులకై శాస్త్ర

సోమరి పోతులై సోదెలు పల్కెడు
మతగురువుల చెంత మాడిమూడి
ఎట్టులుంటివి చెప్పుమా యెల్లవేద
సరసులం బొల్చురాయంచ సాధుమైత్రి
.....
సుప్రతమ్ములముఖ్యంబ సూనృతంబ"
(హరిశ్చంద్రోపాఖ్యాన.)

మఱియు సేవావృత్తి శ్వవృత్తిగావున పొట్ట కక్కుర్తితో నెట్లోఅద్దాని నవలంబించిన వాడును, న్యాయముతో ప్రవర్తించుచు దనపేరు సార్థకపఱచు కొనదగు న్యాయవాదియు ఇతరులకు చేతనైనంత యుపకృతిచేసి సత్యప్రవృత్తి గల్గి ఉన్నంత వఱకు మంచిమార్గంబున చరింపవలయును గాని యది యేదో గొప్ప యుద్యోగమని దురభ్యాసములకు లోనయి పేదకునోరు గొట్టి ధనమార్జించుట శ్రీ రామ దాస దృష్టిలో మహాపరాధము. వారు అన్ని చోటులందు అట్టి పనులను తీవ్రముగ విమర్శించెడి వారు.

"పాలకులు దమ పెట్టు జీవనముకన్న
రెండు రెట్టులు గుట్టుంపుబండికొఱకు

Tel : CHATRAPATI. PHONE : 230 & 230-A
SHIVAJI POWER PRINTERS, (Regd.)
Central & Provincial Government Contractors and
High Class Colour Printers.
SHIVAJI BINDING WORKS, (Regd.)
Account Books & Central Excise Books Manufacturers.
SHIVAJI & Co., (Regd.)
Wedding Cards, Files and Covers Manufacturers.
PROPRIETOR :
P. Ch SUBBAIAH,
Paper & Stationery Merchant
SHIVAJI BUILDINGS, MAIN ROAD,
GUNTUR-1. (Andhra Pradesh)

విరోధమెందైన వగపడినచో అద్దానినిశాస్త్ర జ్ఞులుగావున శాస్త్రీయముగ పరిహరించుము నొక శాస్త్రీయ ప్రణాళికను నిరూపించిరి,

భక్తి పరమేశ్వరానుగ్రహ సంపాదనమునకు ప్రధానసాధనమనియు అద్దాని వనుసరించినవారలు తనప్రియతము లనియు శ్రీభగవానుడు తన గీత మున నిట్లు ప్రబోధించెను—

"మయ్యర్పిత మనోబుద్ధిర్యోమద్భక్తఃసమేప్రియః"
(భ.గీ.12-14)

"మన్మనాభవ మద్భక్తోమద్యాజీమాం నమస్కురు।
మామేవైష్యసి సత్యంతేప్రతిజానేప్రియోఽసిమే
(భ. గీ, 18-65)

సకల సంసారోత్తారకమగు మహా మంత్రముగా వేరొక్కనిబడు చరమమంత్రము గూడ ప్రధానముగ నీ భక్తినేగదా బోధించుచున్నది.

"సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణంవ్రజ।
అహంత్వాసర్వపాపేభ్యోమోక్షయిష్యామిమాశుచ.
(భ.గీ,18-66

ఇట్టి భక్త్యాది శయమును గ్రహించియే శ్రీదాసు గారు పరమపురుషార్థ సాధనములలో నుత్తమసాధ నము భక్తి యే యని తనగ్రంథముల యందన్నింటి యందును నిరూపించిరి.—

" జపహోమవ్రతైర్దానైఃతపసా నహిశక్యతే।
జ్ఞాతుంత్వదీయమాహాత్మ్యంభక్త్యైవపరమేశ్వర"
(హరికథామృత)

జపహోమ వ్రతదాన తపాదులచేఁ దెలియరాని పరమేశ్వర మాహాత్మ్యము భక్తిచేమాత్ర మెట్లు దెలియబడునను పండేహము సహజముగాఁ గల్గును గావున అద్దానికి సమాధానముగూడ శ్రీ దాసు గారే యివ్విధమున చెప్పినారు—

"వాంఛ్యం కవ్యం గవ్యం సవ్యం
ప్రాపయసి భక్త సంఘేభ్యః
దేవాఃపితర స్పృహ్యన్తి అహాగ్నిశ
మనుగ్రహాణ తవ కృష్ణ" (హరికథామృతము)

శ్రీకృష్ణానుగ్రహము చేతనే భక్త సంఘములకు హవ్యకవ్యాదులు సిద్ధించుచుండఁ దదధీనులగు దేవ పితృతృప్తిగూడ సిద్ధప్రాయమే. కావుననే దేవకా పితృ తృప్తికొఅకుఁ బృథకయత్న మనవసరమని భావము. ఇట్టి యాశయముతోడనే లీలాశుకులు తమ కృష్ణ కర్ణామృతమున—

"సంధ్యావందన భద్రమస్తు భవతే
భోస్నాన తుభ్యం నమఃభో
భోదేవాఃపితరశ్చ తర్పణవిధౌ
నాహం తమఃతమ్యతాం,
యత్రక్వాపి నిషద్య యాదవ
కులోత్తంసస్య కంసద్విషః,
స్మారం స్మారమఘం హరామి
తదలంమన్యే కిమన్యేన మే" (కృష్ణకర్ణామృత)

అని వాక్రుచ్చిరి. మఱియు జీవన్ముక్తుఁడనగా హరిభక్తుడే యనియు నట్టివానికిఁ గర్మాచరణ ముతో సంబంధము లేదనియు శ్రీ దాసుగారి సిద్ధాంతము.

"హరిరాత్మైశ్మ తద్ధ్యానం భక్తి రిత్యభి ధీయతే
జీవన్ముక్తో హరేర్భక్తఃకర్మణా న విలిప్యతే"
(హరికథామృతం)

"హరిరేవ జగజ్జగదేవ హరిర్హరితో
జగతోనహి భిన్నతనుఃఇతియస్యమతిఃపరమార్థగతిఃస నరో భవసాగర ముత్తరతి"(హరికథామృతం)

కావున 'హరిని జగదాత్మ స్వరూపునిగా భావించిన భక్తునికి సర్వము హరిరూపమే గావున


ద్వితీయవస్తువు లేకపోవుటచే గర్మా చరణమే సంభవింపదని భావము. దీనినే శ్రీదాసుగారు తమ గ్రంథమునందు భంగ్యంతరమున

"జలేవిష్ణుః స్థలేవిష్ణుః
విష్ణుః స్థావరజంగమాః
అంతర్విష్ణుః బహిర్విష్ణుః సర్వం
విష్ణుమయం జగత్" (హరికథామృతం)

అని సార్వాత్మ్య భావమును నిరూపించిరి. ఇట్టి యభిప్రాయమును వారు బహువిధములఁ దమ గ్రంథములలో నెక్కుచోటుల నిరూపించిరి. ఒకచో జీవుఁడవిద్యయను నిద్రాపరవశుడై సంసారమనెడి స్వప్నమునుగాంచి యందు సుఖదుఃఖములతో దాను నానాయాతనల ననుభవించి తుదకు నవవిధ భక్తులలో నొక్కటియగు హరినామ శ్రవణము చేతనే మేల్కాంచి వాస్తవికస్థితి నందగలడని మనోహరమగు రూపకాలంకారముతో సుగమముగ చిన్నశ్లోకముతోనే అధ్యాత్మ తత్త్వమును దెల్పిరి.

"అవిద్యా నిద్రయా జంతుః
భవస్వప్నం ప్రపశ్యతి
జాగర్తి శ్రీపతేర్నామ
శ్రవణేన వసంశయః" (హరికథామృతం)

ఇందు విశేషమేమనఁగా నిద్ర స్వస్వరూపమును మఱుగు పఱచి అవాస్తవమగు నొక స్వప్నరూప మిథ్యాలోకమును గల్పించి జనుని బాధించు చుండుట అందు ఆ జనుడు అనేకవిధముల భయ భ్రాన్తుడై కలవరించుట సర్వప్రాణ్యనుభవ సిద్ధము. అట్టి స్థితిలో హితుడు నామధేయాదులతో బిలిచి వానిని మేల్కొల్పి స్వస్థపఱచుట గూడ మనము గాంచుచునే యున్నారము. ఇట్టి సర్వానుభవ ముతో సంసారమును తోల్పి సంసారమిథ్యాత్వ మును శ్రీహరినామ ప్రబోధకత్వమును చాల సులభముగా సామాన్య జనులకుఁగూడ వేదాన్త తత్త్వ మవగత మొనర్చుట. ఇట్టి సంసారస్థితినిదెల్పి శ్రీదాసుగారు సంసార తరణోపాయము నైని నిరూపించిన హరిభక్తి యొకటియేగాని యితరము



PHILIPS *MAESTOR*

LOOKING
FOR
QUALITY ?
GET IT IN
PHILIPS RADIO

DEALERS

VIJAYA & CO.,

MIAN ROAD, GUNTUR.

లగు కర్మాదు కైంకర్యమాత్రము గావని మనోహర ముగ నిట్లుచెప్పిరి.—

"హరిభక్తినౌకయైవ ప్రకటితసంసారవారిధింతరతి।
ఇతరేణకర్మణా ఖల్వేనవనర: ప్రజ్వాలయతిభవనహ్నిం"
(హరికథా)

కావున హరిభక్తియనెడి నావయే సంసారసముద్రమును దరింపజేయును. కర్మయనునది ఆజ్యము వంటిది, అట్టియాజ్యము సంసారమను నగ్నిని వెంపొందింపజేయునుగాని చల్లార్పదు. అనగా కర్మచేసి తత్ఫలానుభవముకొఱకు మఱల జన్మించుట జన్మించిన వెనుక మఱల కర్మచేయుటయను నీ విధమున సంసారమును గర్మమధివృద్ధి పఱచునేగాని యెంత మాత్రమును జల్లార్పదనిభావము, ఇట్టిభక్తిభావము సేవ్య సేవక సేవారూపమగు భేదముతో నొప్పుచుండుటచేతను భేదభావము సంసారహేతువని శ్రుతులు దెల్పుచుండుటచేతను ఈభక్తి మోక్ష రూపమగు పరమార్థము నెట్లు పొందించును? శ్రుతి సర్వత్ర "జ్ఞానాదేవతుకైవల్యం" " జ్ఞాత్వాదేవంముచ్యతే పర్వపాపైః " తరతిశోకమాత్మవిత్ " మున్నగు వాక్యశతసహస్రములచే ఆత్మజ్ఞానముచేతనే ఈ సంసార తరణ రూపమగు మోక్షప్రాప్తియగునని తెలుపుచున్నదే యను ప్రధానమగు సందేహము గలుగును. దీనికి శ్రీదాసుగారు శాస్త్రీయమగు సమాధానము నిట్లు తెల్పిరి.

"జ్ఞానేనమోక్షమాప్నోతి, భక్తిఃజ్ఞానాయ కల్పతే।
కృష్ణప్రసాదాత్భక్తిఃస్యాత్,
తస్మాత్సేవ్యో హరిస్సదా " (శ్రీహరికథామృత)

శ్రుతిబోధించినట్లు జ్ఞానమే మోక్ష సాధనము. అందు సందేహములేదు. అట్టిజ్ఞానమును గలుగ జేయునది భక్తియే. కావున భక్తిగలవాడు జ్ఞాని యయి మోక్షము నందును. కావున భక్తి జ్ఞాన-సంపాదనముద్వారా మోక్షమును పొందించును. అనగా మోక్షమునకు భక్తి పరంపరాసాధన మగును, అట్టిమోక్షమును తప్పక సమకూర్చు భక్తి శ్రీకృష్ణానుగ్రహము వలన గలుగును గావున శ్రీహరిపాదకమలసేవయే జనునికవశ్యక కర్తవ్యము. ఇట్టిసేవచే సర్వదా భక్తుడు జగత్తత్వమును విచారించి విచారించి తుదకిట్లు తెలిసికొనెను—

"మృదఃకుంభోయథాఽభిన్నఃతథైవ హరిణో జగత్,
ఇతిమత్వావీతరాగద్వేషోభవతిభక్తిమాన్
(హరికథామృతం)

మట్టికంటె కుండవేఱుకానట్లు ఈ ప్రపంచము హరికంటె వేఱుకాదు. అనగా కుండ మట్టిరూపమే యయినట్లు జగత్తు హరిరూపమే యని భావము. దీనినే శాస్త్రీయముగా జెప్పినచో ఘటమునకు మృత్తు ఉపాదాన * కారణమైనట్లు జగమునకు శ్రీహరి యుపాదాన కారణమగుచున్నాడు. అంతియేగాదు మట్టికంటె వేఱగు కుమ్మరి ఘటమును చేయునట్లు హరికంటె వేఱొకడు ప్రపంచమును సృష్టింపక హరియే సృష్టించుటచే హరియే ప్రపంచమునకు నిమిత్తకారణముగూడ అగుచున్నాడు. కావున ఈ విశ్వమునకు శ్రీహరి నిమిత్త ఉపాదాన కారణమగుటచే ఈ జగత్ స్థితి యంతయు శ్రీహరిపై నాధారపడి యున్నదని పైశ్లోకములోని నిగూఢార్థము.

ఇట్లు జగత్తునకును పరమేశ్వరునకునుగల సంబంధమునుదెల్పి సుదృఢ విచారణవలనను శ్రుతి విచారణము వలనను హరిభక్తుడు తెలిసికొనిన పరమార్థతత్త్వము నిట్లు శ్రీదాసుగారు వెల్లడించి నారు.

"హరిరాత్మైవ, తద్ధ్యానం భక్తి రిత్యభి ధీయతే
జీవన్ముక్తో హరేర్భక్తః, కర్మణా నవిలిప్యతే"
(హరికథామృతం)

శ్రీహరి రూపమే జగమని తెలిసిన భక్తుడు విచారించి జగదంశపాతియగు (జగత్తులో ఒకటి యగు) ఆత్మస్వరూపముగూడ శ్రీహరి రూపమే యగును గావున తనకును శ్రీహరికినిగూడ అభేదమును తెలిసికొన గల్గెను. ఇట్లు స్వస్వరూపము యొక్క వాస్తవస్థితిని ధ్యానముచేఁ గనుగొనఁ గల్గెనో యట్టి ధ్యానమే వాస్తవమగు భక్తి యనియు అట్టి భక్తిగలవాడు(భక్తుడు) ప్రాణ ధారణరూపమగు వ్యాపారమును జేయుచున్నను (జీవించియున్నను) స్వస్వరూపమును తెలిసికొన గల్గుటచే ముక్తుడయ్యెననియు, అట్టి వానిని పుణ్య పాపరూపమగు కర్మమెంతమాత్రము స్పృశింప నేరదనియు ఉపనిషద్రహస్యమును సుబోధముగ శ్రీ దాసుగారు నిర్వచించిరి. ధ్యానవిశేషముచే స్వస్వరూపమును శ్రీహరిరూపముగాఁ తెలిసికొను భక్తుడు శ్రీహరియే యగునా యను సందేహమును జిజ్ఞాసువులగు భక్తులు పొందనక్కఱ లేదనియు నద్దానిని సాక్షాత్తుగా శ్రుతిమాతయే బోధించు చున్నదనియు ఇట్లు వాక్రుచ్చిరి.

"బ్రహ్మైవభవతి బ్రహ్మవిదితి శ్రుతి రబ్రవీత్
నారాయణం విజానీహి నవివత్వమసి ధ్రువమ్"
(హరికథామృతం)

ఓ భక్తుడా! చిత్తశుద్ధిగల్గి విచారణారూపమగు భక్తిని గని నారాయణ స్వరూపమును తెలిసి కొనుము. అట్లు తెలిసి కొనినచో ఆ నారాయణుడవు నీవే యగుదువు. నిశ్చయము. ఏలయన శ్రుతి బ్రహ్మవిదుడు బ్రహ్మయే యగుచున్నాడని కంఠ రవేణ బోధించుచున్నది సుమా!"

ఇట్లు శ్రీదాసుగారు "కర్మణానవిలిప్యతే" అను వచనముచే " అనన్వా గతంపుణ్యేన, గతం పాపేన తీర్ణోహితదాసర్వాన్ శోకాన్ హృదయస్య భవతి (బృహదారణ్యక 4-3-22) " తరతిశోకమాత్మవిత్ (ఛాందోగ్య(7-1-3) అను శ్రుత్యర్థములను, "సఏవ త్వమసి ధ్రువమ్" అనువచనముచే "సయోహవై తత్పరమం బ్రహ్మవేద బ్రహ్మైవభవతి" (ముండక 3-2-9) "ఐతదాత్మ్యమిదంసర్వం తత్సత్యం తత్వ మసి శ్వేతకేతో" (ఛాందోగ్య 6-13-3) " నతస్య ప్రాణాఉత్క్రామన్తి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" (బృహదారణ్యక4-4-6) "అను శ్రుత్యుపదేశమును "తదాత్మానమేవావేత్-అహంబ్రహ్మాస్మీతి" (బృహదారణ్య1-4-10) అనువిద్వదనుభవమును గూడ కోడీకరించి బోధించిరి.

ఇంత విపులముగ శ్రుతి ప్రామాణ్యముతో వాస్తవభక్తి స్వరూప ఫలములను బోధించినను జీవుడు, అద్వితీయుడు సర్వస్వరూపుడుఅగు శ్రీహరి రూపుడే యైనచో తనకంటె ద్వితీయవస్తువే యుండదుగావున జీవునకి రాగద్వేషాదులుండుట కవకాశమే లేదు! అట్టిచో లోకమున జీవునకగపడు రాగద్వేషాదులెట్లు కల్గుచున్నవి. అను సందేహము సామాన్య బుద్ధు లకు గల్గునని యెంచి అట్టి సందేహమును దొలగిం చుటకై సర్వజనప్రత్యక్షమగు దృష్టాన్తముతోసమా ధానమును బోధించుచున్నారు.

"స్వచ్ఛాయాం దర్పణే పశ్యయుధ్యతేచటోయధా
మాయాయాంస్వనిర్మితమాణః
తథామూఢోవిముహ్యతి" (హరికథామృతం)

పిచ్చుక వేలోకపిచ్చుక లేకపోయినను ఆకాశ రూపోత్పాదన సమర్థమగు అద్దమునందగపడు స్వప్రతిబింబమునే వేలోకపిచ్చుకయని తలచి ఎంతో వారించినను మానక ద్వేషముతో ఎల్లపుడును

పశ్యన్ జ్ఞానీ ప్రజ్ఞయా ఽఽత్మాన
మేవానందత్యన్యత్ జ్ఞాపనీయంకి మస్తి "
(హరికథామృతం)

అని సారరూపముగా నిరూపించి, భవసాగరో త్తరణమునకు వాస్తవిక భక్తియొక్కటియే ప్రధాన సాధనమని ప్రబోధించి తుదకు- ఓ జనుడా, నీ కుక్షి వేదాంతసుధను గట్టిపెట్టి సర్వమాత్మ స్వరూపమే యని భావన సేయుచు శాంతచిత్తుడవై శ్రీకృష్ణ కథామృతామును గ్రోలుము. అద్దానియందలి శ్రద్ధచే నీకు నిరూఢమగు భక్తియు, ఆ భక్తిచే మోహము గల్గును, కావునఁ దొలుత ఆద్య సాధన మగు శ్రుతి స్మృతి పురాణాదుల శ్రవణమునందా సక్తుడవు కమ్ము" అని యిట్లుపదేశించిరి—

"ఆత్మైవేదం సర్వమితి శాంతచిత్తో భవానిశమ్ ।
ఉక్త్వాఽలం కుష్ణ వేదాంతం, పిబకృష్ణ కథాఽమృతం।
శ్రద్ధయా లభసే భక్తిం, భక్త్యా మోహంచ విందసి ।
శ్రుతి స్మృతి పురాణేషు శ్రద్ధధీతా తతోఽనిశమ్ "
(హరికథామృతం)

వీరి యుపదేశము నొక్కమాటలో చెప్పవలయు నన్నచో "జ్ఞానహీనులౌ వారికి భవసంకటంబులు మదినిండున్, శ్రీ నారాయణదాసులకే సుస్థిరానంద ముండున్" (అంబరీష) అని.

ప్రతిశాస్త్రమునకును దొలుత ఆ శాస్త్రమును గ్రహింప నర్హులెవరో గ్రంథకర్త నిరూపించును. దీనినే "అధికారినిరూపణము" అని యందురు. అయ్యది శాస్త్రసంప్రదాయము. శ్రీదాసుగారు కూడ స్వోపజ్ఞమగు నీ హరిభక్తినిగ్రహింప నర్హులగు వారి నిట్లు నిరూపించిరి.

"సాత్త్వికాహార నిరతః సర్వభూత దయాపరః ।
సంసార విముఖో యోగీ హరిదాస ఇతిస్మృతః"
(హరికథామృతం)

దానితో పోట్లాడుచుండుట సాధారణముగ అంద ఱును చూచుచున్నవిషయము. దానిభ్రాంతినిబాపి మనము వినోదింతుము. అట్లే అభాసరూపోత్పా దనసమర్థమైత్రికోణదర్పణతుల్యంబగు త్రిగుణాత్మక మాయయందు ప్రతిబింబించి అనేక చిదాభాసరూప ములతో సొప్పుస్వస్వరూపమువే గాంచి ఇతరులను భ్రాంతితో మూఢజీవుడు రాగద్వేషాదుల నందు చున్నాడు. ఇయ్యది అవివేకిపొందునట్టి సంసారస్థితి,

ఇక వివేకియన్ననో—

"నాత్మనోఽన్యత్కించిదపి వస్త్వస్తిపరమార్థతః
బుద్ధ్యాబుద్ధ్యేతి సతతం పండితోనానుశోచతి "
(హరికథామృతం)

ద్వితీయవస్తువును గనుటభ్రాంతికల్పితముగావున వాస్తవముగా ఆత్మకంటెభిన్నమగు వస్తువే లేదని ఎల్లప్పుడు తలచి తలచి విద్వాంసుడు ఎన్నడును శోకమోహాముల నందడు,

ఇట్లు "యస్మిన్ సర్వాణి భూతానిఆత్మైవాభూ ద్విజానతః। తత్రకోమోహా కఃశోక ఏకత్వమను పశ్యతః" (ఈశావాస్య-7)

అను మంత్రార్థమును శ్రీదాసుగారు అతిమంజు లముగ బోధించినారు.

కాఁగా, ప్రకృతము తేలిన సారాంశమేమన - " అవిద్వాంసుడు స్వస్వరూపమునందే అజ్ఞానముచే స్వప్నతుల్యమగు నీ విశ్వమును గాంచుచు, అందలి సత్యత్వ దృష్టిచే శోకమోహాముల నందుచుండగా విద్వాంసుడు తన జ్ఞానముచే అంతటనుదనయాత్మనే గాంచుచు స్వస్వరూపానంద జలధి నిమగ్నుడగు చున్నాడు" అని. దీనినే

"ఆత్మన్యేవావిద్యయాస్వప్నవస్తు
ప్రాయం విశ్వంపశ్యన్ముహ్యత్యవిద్వాన్

★ స్టార్ స్టుడియో ★

పేరాల [చీరాల (ఆంధ్ర)]

లైఫ్‌సైజు ఎన్లార్జిమెంట్సు
గ్రూప్ ఫొటోస్
ఫ్లాష్ ఫొటోస్
డాక్యుమెంటరీ ఫొటోస్
స్టిల్ ఫొటోస్
ట్రిక్ ఫొటోస్
న్యూస్ సర్వీస్

ప్రొప్రైటర్ : శంఖం లోకేశ్వర్

Contact

★ STAR STUDIO ★

PERALA - [CHIRALA - (A. P.)]

Prop :

SANKHAM LOKESWAR

FOR

LIFE SIZE ENLARGEMENTS
GROUP SITTINGS
FLASH WORK
DOCUMENTARIES
STILL PHOTO GRAPHY
TRICK PHOTO GRAPHY
NEWS SERVICE

ఇందు "సాత్త్వికాహార నియతః" అను పద మును తొలుతనే పేర్కొనుటచే హరిదాసత్వసిద్ధికి ఆహారశుద్ధి యత్యావశ్యక సాధనమని గ్రహింప వలయును. అయ్యది యెంతయో యుక్తము. ఏలయనగా ప్రాణిగ్రహించు నన్నపానీయముల ననుసరించియే యాతని ప్రవృత్తులుండునని "అన్న మయంహి సోమ్య మనః ఆపోమయః ప్రాణః తేజోమయీ వాక్" (ఛాం. 6-6-5) "ఆహార శుద్ధౌ సత్త్వ శుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః"(ఛాందోగ్య 7-26-2) అనునుపనిషద్వాక్యములు తెల్పుచున్నవి. కావున హరిదాసత్వ సిద్ధికి చెప్పబడిన తక్కిన రెండు లక్షణములును తొలిలక్షణముపైనే యాధారపడి యున్నవని చెప్పవలయును.

ఇట్లు శ్రీ దాసుగారు తమమిగిలిన గ్రంథము లందు బోధింప బడిన హరిభక్తికి ఫలితముగా గల్గు జ్ఞానము వలననే యీ యమృతత్వసిద్ధి (మోక్ష సిద్ధి) గల్గునని యీ హరికథామృత గ్రంథమునం జెప్పుటచే వారి గ్రంథములలోకెల్ల ఈ హరికథా మృతము ప్రధాన గ్రంథముగా నగపడుచున్నది.

ఇంతవఱకుం దెల్పిన శ్రీదాసుగారి భక్తిప్రబోధ కతారీతినిబట్టి గాంచినచో ధర్మబోధసేయువానికి వలసినపుడు ఆరోపిత హృదయ కాఠిన్యము, సర్వ దీనానుతాపము వాజ్మైనిష్ఠ్యము నిర్మోహగమోటమి అనునవి యుండవలసిన ధర్మములని తెలియును. యథార్థముగా అదియే సజ్జనలక్షణము, సజ్జనులు నారికేళములనియు నితరులు బదరీఫలము నియు పెద్దల నిర్వచనము. "నిండుమనంబు నవ్యనవనీత సమానము, పల్కు దారుణాఖండల కస్రుతుల్యము"ని గదా వారలు పేర్కొందురు! ఇట్టి సజ్జనతా విజ్ఞా నము విశేషదృష్టి గలవారలకేగాని సామాన్య బుద్ధులకు అందదు. బాహిరముగా నగపడునది మాటయేగాని మదికాదుగదా! దీనికితోడు నిర్మోహ మోటమి, నిర్భయత, దోషాసహనము గూడ నున్నచో అకారణ వైరములకు కొఱత గలుగదు. శ్రీ దాసుగారు ఈకోవకు జెందినవారు. వీరిహరి కథలలో ఒకప్పుడు యజమానియే పిరుచేయు దోషక్షాళనమునకు గుఱియయ్యెడువాడు. అందుచే దాసుగారిచే హరికథను జెప్పించుటకు సామాన్య జనులు జంకుచుండెడివారు కాని మధుకరములు బాధించునని మధుపటలమును దూరీకరించు వెంగళు లెవ్వరుందురు?

"భీమకాన్తైర్గుణై రధృష్యశ్చాభి
గమ్యశ్చ యాదోరత్నైరి వార్ణవః" (రఘువంశ)

అను మహాకవి సూక్తికి ప్రథమోదాహరణ ముగా నుండెడివారు శ్రీ దాసుగారు. అమూల్య రత్నాకరమున భయంకర జలజంతువులు గలవని యెవ్వ డద్దానిని సేవింపకుండును? అదితప్త హృద యుల కెంతటి చల్లదనము నిచ్చును?

శ్రీ దాసుగారిని దలచినపుడు నాకు ఛాందో గ్యమున కీర్తింపబడిన మహాజ్ఞాని రైక్వుడు స్ఫురించును. రైక్వుడు సంవర్గోపాసకుడు. ఎవ్వ రను గూడ లెక్కపెట్టువాడుకాడు. ఒకనాడు శ్రద్ధాదేయుడు బహుదాయి బహుపాక్యుడునగు జానశ్రుతియను భూపాలుడు తనయొద్దకు వచ్చి దక్షిణను సవినయముగ సమర్పించి సంవర్గ విద్య నుపదేశింప గోరగా శిథిలశకటముక్రింద గూర్చుండి దురదలను గోకికొనుచు రైక్వుడు "హారేత్వా శూద్ర తవైవ సహగోభిరస్తు" (ఛాం. 4-2-3) (ఈసుణివోరము రథము గోవులు నీవేతీసికొని పొమ్ము) అని రాజును లెక్కసేయక కఠినముగ

మహారాజునగూడ నిరాకరించెను. సిద్ధపురుషులకు సామాన్యులకువలె మొగమోటములతో పనిలేదు,"

ఇక్ష్వాకు వంశమునకు వసిష్ఠమహర్షి పౌరోహిత్య మువలెనే శ్రీదాసుగారి విజయనగర సంస్థానరాజా శ్రయ మొప్పినది గాని దైన్యజీవనము సేవకత్వ మును ఈ మహాభాగుడెఱుగడు. సంస్థాన మహా రాణి తన రుక్మిణీ కల్యాణ కథను విని అమితానం దము నంది గొప్పగా సత్కరింపవలయునని తలంచి యేమికావలయునని యడుగ ఈశ్వర కటాక్షము దక్క కోరదగినదేమి యున్నదని తెల్పిన నిత్య శ్రీపుడు మానుషసహజములగు కొన్ని లోప ములు తన యందున్నపుడు అవ్వానిని మఱుగు పఱుపక కావ్యాముగా అయ్యవి తన దోషము లని చెప్పునట్టి దంభవిహీనుడగు ధీరుడు స్వాత్మపరీక్ష కుడును. "యాన్యనవద్యాని కర్మాణి కానిత్వయా సేవితవ్యాని, నో ఇతరాణి; యాన్యస్మాకం సుచరి తాని తానిత్వయోపాస్యాని,(తై త్తిరీయశిక్ష) అను నుపదేష్ట,

"శిష్టాచారము సల్పలేను
మఱి దుశ్చేష్టన్ విడన్ జాల బల్
నష్టంబందియు నీపదాబ్జముల
డెందంబున్ గడున్ నిల్పకే
నిష్టంబుండియుఁదెన్నెఱుంగియును
దుర్వృత్తిన్ వడిమానలేఁ
గష్టాత్ముండను గాచెదెట్లొనను
నింకన్ సూర్యనారాయణా"

అని పరమేశ్వరుని ప్రార్థించినారు.

తన వంశమునందలి పూర్వపురుషులు తన బంధు వులందఱును శ్రుతివిహితములగు సోమాది యాగ ముల నొనరించిన వారలే యైనను దాము శ్రుతిప్రా మాణ్యవిదులైనను శ్రీదాసుగారికి శ్రౌతధర్మము లలో ఆయాయజ్ఞకర్తృత్వము ఎంతమాత్రము రుచింప

WITH BEST COMPLIMENTS OF

HIND TIMBER INDUSTRIES,

(ON APPROVED OF GOVT. CONTRACTORS WITH D. G. S. & NEW DELHI)

Manufacturers of

PLANKS, SHOOKS, BOXES, CRATES, CABLE DRUMS, DRAWING BOARDS & TEA CHEST BATTENS

KILN SEASONING OUR SPECIALITY.

H. O. & FACTORY :
YAMUNANAGAR,
(Rly. Stn Jagadhri. N Rly.)
Telegrams : HINDBATENS
Telephones : FACTORY 30

Godown-13/6, Harachandra
Mullick St., Calcutta-5
Telegrams : Hindbatens Calcutta,
Telephones : Office 23-3765
Godown 55-2848
RESI: 25-5132

P-39, Mission Row Extension,
CALCUTTA-13.

లేదు అందలి పశుహింసను వారు సహింప లేకపో యిరి. తుదకు వారి యహింస తోలుచెప్పులనుగూడ ధరింపనోర్వ లేనంతటి పరమావధి నందినది. అహింస సత్యము, పరదారానభిగమనము- భక్తిఅనునవియే సంసారోత్తారకములనియు ఈ యాగములు సంసా రాంబుధిఁ దరింపజేయుటకు అసమర్థములనియు వారి భావము. ఇట్టి భావమును తమ నిశితములగు వాక్కులతో—"మాకార్షిస్త్వం కృతుముఖ దారుణ కర్మాణి దనుజక్ష్యాని భయశోకవర్ధనానిస్మరక్షై వ ల్యాయ హరిమహోరాత్రం"(శ్రీహరికథామృతము)

భయశోక వర్ధకములు దారుణములు నగు నీ క్రతాదిదనుజక్ష్యములు నొనరింపక కైవల్యము నకు హరినహోరాత్రములు సేవింపుమని యుప దేశించిరి. ఉత్తమ చిత్త సంస్కారులను గూర్చి తెల్పిన—"ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపా అష్టా దశోక్తమవరం యేషుకర్మ ఏతచ్ఛ్రేయోయే ఽభి నందంతిమూఢా జరామృత్యుంతేపునరేవాపియన్తి" (ముండకోపనిషత్ 1-2—7) అనుశ్రుతి వచనమునను సరించి తాము పెయభిప్రాయమును తెల్పినను అసం స్కృత చిత్తులగు వైదిక ధర్మపరులు ఈ క్రతువుల నాచరింప వలసియేయున్నట్లు శాస్త్రములు చెప్పు చునేయున్నవి. కాని శ్రీ దాసుగారికి మాత్రము క్రతాచరణము బొత్తుగా రుచింపలేదు.

వారు ముక్తి మార్గముగా

"భక్తికొలఁది నుపకారము-సల్పుచుఁనులఁ బెంచుచు ముక్తిమార్గములగు సత్య-ముం భూతదయయుఁ గల్గిన సలలితస్వీయ వర్ణాచారంబుల వదలఁబోక కల నైనం బరధామల కలియరాక" అని చెప్పి "అర యంగా సకలశ్రుతిస్మృతి పురాణాద్యర్థ సారంబు పల్మరు వాభక్తికొలంది చూచి తుదకిమ్మై రూఢిఁ గైకొంటి సంసరణా బోధిఁదరింపఁ జేయుటకు యుష్మద్భక్తి దక్కన్య మీనగలోకంబున లేదుపాయ ముర యన్నా సూర్యనారాయణా" అని దెల్పిరి.

శ్రీ దాసుగారు తమ యమూల్యాళయ రత్న ములను మనోహరగ్రంథమంజూషలయందు భద్ర పఱచి తమ జనుల కొప్పగించిరి: వారు అరవము కన్నడము హిందీ బెంగాలీ ఫార్శీ మున్నగు పలు భాషలయందు పాండిత్యము గలవారలే యైనను తమగ్రంథములను సంస్కృతాంధ్రాంగ్లముల యందే తమ వారల కొఱకు సంతరించిరి. మన దేశమున ఆంధ్రమున రచించిన వారి హరికథలు మాత్రమే జగద్విదితమగు ప్రచారమునుగన్నను మిగిలినవాని కంతటి ప్రచారము గలుగలేదు, అందు సంస్కృత భాషయందు "తారకము, శ్రీహరి కథామృతము" అనునవి స్వతంత్ర గ్రంథములు. "ఉమరుఖయ్యాము (రుబాయతు) అనునది పరివర్తన రూపము. శతక ము శ్రీరామచంద్రశతకము అనునవి శతకగ్రంథ ములు, ఇంకను వానా ప్రస్థానములకు చెందిన కొన్ని సంస్కృతగ్రంథములను రచించిరి గాని యయ్యవి భారతీయదుర్భాగధేయ వశమున రశ్మి సోకునంతటి స్థితి గనలేదు. వీరి గ్రంథములలోఆంధ్ర గ్రంథములలోని విషయమును గొంతవఱకు మన మర్థము చేసికొనవచ్చును, కాని సంస్కృత గ్రంథ ముల లోని విషయమును అందఱు నర్థము చేసికొ నఁదగునంతటి యదృష్టమింకను మనదేశమునకుగలు గక పోవుటకు మనము సిగ్గుపడవలసినదే! ఈ గ్రంథ ములయందువారు తమ పవిత్రాశయములను తమ సిద్ధాంతప్రబోధములను తమపాండిత్య ప్రకర్షమును నిక్షేపించి భారతమున కందిచ్చిరి. ఇందు "శ్రీహరి కథామృత" విషయమునాధారముగా జేసికొని కొంతముందు చర్చించియే యుంటిమి. గ్రంథము స్వరూపముమాత్రం తెలిసికొన లేదుగావున నిక నది

దెలియవలసియున్నది. అద్దాని నిట సంగ్రహముగ ప్రదర్శింప యత్నించెదను.

శ్రీదాసుగారు రచియించిన సంస్కృత గ్రంథములలో తారకము తొలిగ్రంథముగా నగపడుచున్నది. రెండవది శ్రీహరికథామృతము. తారకము ఒక కావ్యము. హరికథామృతము హరికథయను నామాంతరముగల యట్టిదానము. శ్రీదాసుగారు ఆ నాడు తమ హృదయమునగల యాశయములను వ్యక్తపఱచుటకును, తాము స్వయముగా నన్వయించుకొని చదివిన వ్యాకరణ విజ్ఞానమునగపఱచుటకును ఈ తారకమును వారు వ్రాసినట్లు ఊహింపవచ్చును. శ్రీహరికథామృత మన్ననో తామాచార్య రూపమున భక్తిప్రబోధకులై లోకవిమర్శనపూర్వకముగ దనభక్తి సిద్ధాన్తము చిత్తమునకు హత్తునటుల రచించిరి. అందు తారకము.

రెండువందల తొంబది యెనిమిది శ్లోకములతో గూడి ఐదు సర్గములతో నొప్పు చిన్న కావ్యము. దినిరచన 1909-1910. వత్సరమున జరిగినది. దేశభక్తులగు జాతీయనాయకులు దేశదాస్య విమోచనమునకై "వందేమాతరం" ప్రచారమునకు గడగిన రోజులవి. ఆంగ్లప్రభుత్వమును తీవ్రముగా ప్రతిఘటించి దేశ స్వాతంత్ర్యమును సంపాదింపవలయునని కొందఱు దేశనాయకులు కోరుచుండగా, వేఱొక కొందఱు ప్రభుత్వమును సామముచే వశమగావించుకొని స్వాతంత్ర్యము సంపాదింపవలయునని ఆకాంక్షించుచుండిరి. శ్రీదాసుగారీ రెండవకోవకు జెందినవారు. ఇట్టి తమ యాశయమునే దీనియందు వారు ప్రధానముగ నిరూపింప గ్రంథాదియందు "సాదేవభాషాఽఖిలలోకమాన్యా ప్రసాధయామ్యద్య తయావదూహం" అని ప్రతిజ్ఞ చేసిరి. ప్రకరణ వశమున ఆ నాడు భారతదేశము నందలి అధర్మ ప్రాబల్యము, స్వాభీష్ట భారతస్వరూపము భూమనౌకాయానము, యుద్ధము, అధ్యాత్మతత్త్వము మొదలగునవి వర్ణింపబడినవి కథాసంగ్ర

With the Best Compliments of:

USE ALWAYS

TAJMAHAL BEEDIES

Mfrs. M/s. SYED N. RAMULU

No. 8 East Muthiah Chetty Lane, Washeraman Pet,

MADRAS-21.

హాము:-వింధ్యదేశమున సంశ్రితకల్పమను గ్రామము నందలి మాహేశ్వరుడను విప్రవరుని కనిష్ఠతనూజుడు తారకుడు. దేవాంశసంభూతుడు. ఉపనీతుడై సకల విద్యలనేర్చి సమీపమునందలి విబుధనగరముచేరి జనుల అధార్మికప్రవృత్తులనుగని బాధనందును. తనమనోవేదనము నొకయుద్యానమున మంజుల గాత్రముతో గానముచేయగా అచటకు విహారము నకై వచ్చిన రాజపుత్రు డదివిని ఆతని రప్పించి గౌరవముతో దన తండ్రికి పరిచయము చేసెను. మిత్రులగు తారకరాజపుత్రులు తమ మాతృదేశ స్థితి నేకాగ్రతతో నాలోచించి అద్దాని స్వాతంత్ర్యమును సంపాదింప దేశాంతర గతుడగు చక్రవర్తి కడకేగ నిశ్చయించి ధూమనౌక నెక్కిరి

వారిరువురు చంద్రద్వీపముచేరి చంద్రమతిపురము చక్రవర్తి పురమును ప్రవేశించి దేశభాషతో మనోహరముగ గానముచేయుచు జనుల మనములను క్రమముగా చక్రవర్తి హృదయమును ఆకర్షించిరి. చక్రవర్తి వారల పిలిపించి వారి వృత్తాంత మడుగగా.

"మీచేపాలింపబడు కర్మభూమియగు భారతము మా జన్మభూమి. మేమిరువురము బ్రాహ్మణ క్షత్రియులము. మీ యుత్తమ పాలనముచే మేము సుఖవంతులమని సవినయముగ దెల్పిరి. వారల సౌజన్య సౌవర్చ్యంబులను చక్రవర్తి దెలిసికొని వారిరువురను సేనాధిపతులను జేసెను. అంత నొకప్పుడు శత్రువులచే బద్ధుడైన చక్రవర్తి యనుజుని వారిరువురు శత్రువుల నోడించి విడిపించిరి. చక్రవర్తి సంతోషించి తనపుత్రికగా భావింపబడుచు దనచే పెంపబడుచున్న భారతక్షత్రియకన్యను రాజపుత్రునికిచ్చి వివాహము గావించి తారకుని మిగుల గౌరవించెను. వివాహానంతరము తన యనుజుని సాహాయ్యమున వారలను మువ్వురను భారతదేశమునకుఁబంపి భారతదేశము నకు రాజపుత్రుని సర్వస్వతంత్రునిగాఁ బట్టాభిషిక్తునిగావించి సకలసైన్యముల నాతని వశము గావించెను. తారకుడును తన ఇల్లు చేరి యోగ్యమగు కన్యను వివాహమాడి సంతానమునుగనెను. కర్మభూమి స్వతంత్రమాయెను. ఇది కథ.

ఇతివృత్తములోని సౌందర్యము అంతగా కానరాకపోయినను గ్రంథకర్తయొక్క ఆశయము స్పష్టముగా దెలియుచున్నది. మఱియు గ్రంథమును విశేషించి పరిశీలించినచో తారకుని తల్లిదండ్రులను పౌరాణిక ధర్మప్రబోధకులుగాను తారకుని వారల కనిష్ఠసుతునిగాను, వర్ణించుట, తారకుడు తనగాన మాధుర్యిచే జనులను రాజులను వశముగావించు కొనియెనని చెప్పుట ఇత్యాదికమును గాంచినచో ఈ తారకుడు గ్రంథకర్త రూపుడే యనియు తారకుని యాశయములు గ్రంథకర్తవే యనియు సుస్పష్టము. విదేశయానమునకేగాక లంకమున్నగు సమీపదేశములకు గూడ పొగయోడ నెక్కిపోవుట మహాధర్మభంగముగా దలంచు నక్కాలమున విప్రుడగు తారకుని రాజపుత్రునితోపాటు పొగయోడపై దేశాంతరమున కంపుట, ఆతనిచే యుద్ధముచేయించుట, మున్నగునవి గ్రంథకర్త సాంఘిక ధర్మసంస్కార ప్రియత్వమును దెలుపును. "శిక్షార్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ॥ కోవేత్తి కవితాతత్త్వం శివోజానాతి జానవా" అని తెలుపబడిన సంగీత సాహిత్యముల యతిశయము చక్రవర్తులకు గూడ వశముగావించుకొని సామ్రాజ్యమును సంపాదింప ప్రథమసోపానము లైనవని గ్రంథకర్త వర్ణించుటచే వీనియందు గ్రంథకర్తకుగల యభిమానము ద్యోతితమగుచున్నది. స్వాతంత్ర్య సంపాదకులనుగా బ్రాహ్మణ క్షత్రియులను మాత్రము వర్ణించుట సాభిప్రాయమా యనిపించును. తమ యాశయ

ప్రకటనము తోపాటు వ్యాకరణ విజ్ఞానమును గూడ ప్రకటించుట శ్రీదాసుగారి యభిమతము. అందుచే వీరు ధాతుసమాస–కారక – తద్ధిత – సంధ్యాదుల యందలి వ్యాకరణ విశేషములు గోచరించునట్లు ఇద్దానిని రచించిరి. అందు మొదటి సర్గమున విశిష్టములగు ఉజన్త ధాతుప్రయోగములను, ద్వితీయ సర్గమున లజన్త ధాతుప్రయోగములను, తృతీయ సర్గమున లిడన్త ధాతుప్రయోగములను ప్రౌఢముగా గనపఱచిరి. వ్యాకరణ పరిజ్ఞానము వకు భట్టికావ్యాదులెట్టివో ఇదియు అట్టిదేయని చెప్పనగును.

ఉదాహరణమునకు – అవాక్షీత్, అశిషత్, న్యవీవృతత్, అన్వసార్షీత్, అజీజనః అపప్రథత్, న్యభాక్షీత్ అపిపతత్, ఆశిశత్, అన్వలోఠూయి, అసోషుపిష్ట, అమమ్రదత్, అను మున్నగునవి గణపఠిత ధాతు రూపములు, అపూర్ణ చంద్రత్, ఉదమనాయన్త, వైద్యమాస, మున్నగునవి నామధాతువులు; "పరిష్కరోతి జనోఽనుత్తమ భూషయైవ" "సదోష మప్యున్నయతే కవిత్వం," వదావదా;" "అజయ్యుః", మున్నగునవి విశేషప్రయోగములు; "కిమ్యుక్తం" "గవ్యూతి" ద్వయ పరిమితం. మున్నగు అపూర్వసంధి ప్రయోగములు "గురోరధ్యయనేన" "అధ్యాస్తే ధర్మసీతం," "తస్యైశ్వర్యాయతి కుమారీ" "మత్పితేరుచత్" "నరుదతి ప్రావ్రాజీత్" మున్నగునవి విశిష్ట కారకప్రయోగములు.

"దేవసభం, ప్రత్యర్థిసేనం, గేహేకూరఃచంద్రాన్తరీపం, అగ్నితపిబశాయాం సముత్సుక్తైఃముష్టి ముష్టి, పళ్యతోహారిః, తిష్ఠద్గు, సుప్రజసః, దివస్పృథివ్యౌ, సమయాకృత్య, పాణాకృత్య అన్వాజేకృత్య, మున్నగు విశేష సమాస ప్రయోగములు,

"కంబదఘ్నం, వాస్తిపక్షకః, కావచికాః, శాక్తికాః, దవిష్ఠం, అహాంయుః, మున్నగు సపూర్వతద్ధిత ప్రయోగములు అగపఱచి వైయాకరణులకు మహానందము కల్గునట్లు తమవైదుష్యము, ప్రయోగకుశల

Homage to

PANDIT SRI NARAYANADAS

THE VERSATILE GENIUS OF ANDHRA

M. S. PRAKASAM, B. A.
MATURI CHINA SANYASI LINGAM
SURYA PRAKASAM

VIZIANAGARAM

తను ప్రకటించిరి. ఈకావ్యమున నిట్టి ప్రయోగములు మిక్కుటముగ నున్నను సంగ్రహముగ మాత్రమే యుదాహరణమునకై చూపి యవ్వాని వివరణమునుండి గ్రంథవిస్తర భీతిచే విరమించుచున్నాను.

ఇట్లే దీనియందు తారకావతరణమున దైవాంశ సంభూతుడగు నాతని దేవతలు స్తుతించుచున్నాడని తమ యాధ్యాత్మికతత్త్వ జ్ఞాన ప్రదర్శనమునకు గూడ అవకాశమును గల్పించుకొనిరి. గంభీరమగు ఔపనిషద విజ్ఞానమునెట్లు సుగమముగ బోధించిరో గనుడు —

"భేదోయథాకాండతరంగయోర్న,
స్యాత్తేఽస్యలోకస్యతథైవదేవ
సర్వఃప్రపంచఃత్వయికల్పితోవా,
స్థాణౌభవేద్దస్యురివభ్రమేణ" (తారక 1–13)

"జలతరంగములకు వలెనే దేవా! నీకును జగత్తునకును భేదములేదు. స్థాణువునందు దొంగ యను భావము భ్రాంతిచే కనుచీకటియందు కలుగునట్లు నీయందీ జగద్భ్రాంతి గల్గుచున్నది."

చీకటి స్థాణువునందు చోర భ్రాంతిని కల్గింప వచ్చును, కాని అద్వితీయుడవగు నీయందు నానా కృతులతోగూడిన జగద్భ్రాంతి దేనివలన కలుగుచున్నదను సందేహము నిట్లు దీర్చుచున్నారు —

" దృశ్యాఽదృశ్యా సదసత్స్వరూపా,
త్వదీయమాయాభ్రమకారణం సా।
దిగంతరేఖావదతీంద్రియంతే,
తత్త్వం జగన్నాటక సూత్రధార "
(తారక-1–15)

"దిగంతరేఖవలె (భూమ్యాకాశసంధిరేఖ) దృశ్యమగుచున్నను వాస్తవమును విచారించినచో అదృశ్యమగుచు సదసత్స్వరూపమగు నీమాయయే ఇట్టి భ్రాంతిని జగత్తునకు గల్గించుచున్నది. కావున నీ తత్త్వమింద్రియ వేద్యమెంతమాత్రముగాదు.

ఇట్టి దురవగాహమగు నీ తత్త్వ మెట్లు దెలియ నగును? అయ్యది తెలియనిచో జనునకు ప్రధానపురుషార్థము లేదుగదా యనుచో సకలస్వరూపములను దనకు అగపడుచు తననేత్రమును తాను చూచుటకు ఎట్లుదర్పణము అవసరమో అట్లే సకల ప్రవృత్తులకు మూలమగు పరమాత్మ చైతన్యమును మనము గనుటకు భక్తి దక్క వేఱొండుపాయము లేదని యిట్టు చెప్పిరి.

" భక్త్యైవతేఽధీశ్వరదేవతాఽపి,
శక్నోతివేత్తుంపరమార్థ తత్త్వం।
దృష్టిః, స్వరూపం ముకురశ్రియైవ,
విలోకితుం శక్యత ఆదిదేవ (తారక. 1–17)

చూచునది చూడబడునదియు నభిన్నమైనపుడు తద్భిన్నసాధన మొకటి ఆవశ్యకమగును గదా!

లోకములో రూపముగల వస్తువు కార్యసాధనమై యొప్పుట యనుభవసిద్ధము. ఈశ్వరమాయ సదసత్స్వరూపము, అనిర్వచనీయమై యొప్పుచున్నది. అట్టి మాయ అద్వితీయుడగు పరమేశ్వరుని అనంత రూపపరిభాషితమగు జగత్తుగా నెట్లు ప్రకాశింప జేయునను సందేహమును దీర్చుటకై శ్రీదాసుగారు—ప్రత్యేకస్థితిగాని విలువగాని లేనట్టి బిందువు ఏకాంతముతో గూడి పెరుగుచు నా యేకాంతము లను గూడ ఎంతెంత పరిమితిని సమకూర్చునో యట్లే అనిర్వచనీయమగు మాయ పరమేశ్వరునిగూడి అనంత సృష్టిని గలుగజేయుచున్నదని మనోహరముగా నిట్లుబోధించిరి —

ఏకత్వసంఖ్యాప్రతిపాదకోఽంకః,
నిరంతరంబోధయతేబహుత్వం

బిందున్వితః సుష్టుయథాస్వభావ,
యుతఃత్వమేకోపితథాఽనిదేవా''

(తారక. 1-20)

ఇట్లు శాస్త్రీయవిషయములనేగాని ధూమనౌకా యానము మున్నగువాని యనుభవములను గూడ శ్రీదాసుగారు చాల యింపుగా అలంకారములతో వర్ణించిరి. గురుకులక్లేశము నందకపోయిననుశాము ఎంతకష్టపడి యిట్టి పాండిత్యమును సంపాదించిరో యా విషయమును మనోహరమగు నుపమాన ముతో నిట్లు వ్రాక్రుచ్చిరి,

" స్వభావపాండిత్య బలేన కుర్వే కావ్యం
పతత్రీ సహానేవ నీడమ్ " (తారక 1-2)

ఔను ! గిజిగాడు మహోతపవాతవృష్టులకుగూడ చలింపని తన నీడమును నిర్మించుట ఎందుండి నేర్చెను?

భారతదేశము పూర్వఔన్నత్యమునుండి నేడు ఎట్లు దిగజారిపోయినదో ఆ విషయమున దనమనో వేదనమును ద్వితీయసర్గమున కన్నులకు కట్టినట్లు వర్ణించిభారతీయుల నందఱను వీరుమహోబాధ పెట్టిరి.

శ్రీ హరికథామృతము

శ్రీ దాసుగారికి శ్రీ హరికథామృతము అత్యంతాభిమాన గ్రంథమని నా తలంపు. వారు అందు తమ యభీష్ట సిద్ధాంతములను ప్రౌఢపాండిత్య బలమును, తమలోకానుభవమును లోకమునకు వెల్లడించిరని పూర్వమే సోదాహరణముగ వేర్కొంటిని. ఇద్దానిని గీర్వాణభాషలో వ్రాయుటకుగూడ వారి యాశయము. ఇయ్యది విశ్వవ్యాప్తము కావలయుననియే.

ఈ గ్రంథము శ్రీకృష్ణచరితమును వర్ణించు బిందుత్రయరూపము. అందు ప్రథమబిందువు శ్రీకృష్ణ జననము ద్వితీయ బిందువు పితృబంధ విమోచ నము తృతీయ బిందువు ధర్మసంస్థాపనము.

గ్రంథకర్త గ్రంథారంభమునే "మందః కవి యశఃప్రార్థిగమిష్యామ్యుపహాస్యతాం " అను కాళి దాసుని పలికే తన విధేయత నిట్లు కనబఱచెను —

"యథాకరూపేతి విదన్నపి స్వయం
వినోదయత్యల్పమతిః సదర్పణే
తథాఽహమజ్ఞోఽపి ధనత్సమక్ష
మాత్మానమోదార్థ మిదం బ్రవీమి"

(తానుకురూపినని తెలిసినవాడు గూడ అద్ద మును జూచుకొని వినోదించునట్లు అజ్ఞుడనని తెలిసి కొన్నను నేను ఆత్మానందము కొఱకే దీనిని మీ ముందు పలుకుచున్నాను.)

With The Best Compliments of

K. C. CHANDY,

NAGAMPADAM, KOTTAYAM, S. India.

Saw Miller, Timber Merchant, Comission Agent, Exporter & Importer.
Manufacturer of Packing cases, Furniture, Electrical Accessaries.

దేహోఽస్మిన్ యథా దేహే
కౌమారం యౌవనం జరా ।
తథా దేహాన్తరప్రాప్తిః - " (భ. గీ. 2-13)
"అన్తవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః।
అనాశినోఽప్రమేయస్య—" (భగీ.2—18)
"బహూనిమేవ్యతీతాని జన్మానితవచార్జున ।
తాన్యహంవేద సర్వాణి నత్వంవేత్థపరంతప"
(భ. గీ. 4-5)

ఇట్టి విశ్వాసమునే హరిభక్తియం దధికారి తొలుత కల్గి యుండవలయునని శ్రీ దాసుగారు చెప్పిరి—

"దేహప్రకృతిమాశ్రిత్యవ్యక్తావ్యక్తవిభేదతః ।
చేతనాఽస్థితియోవేత్తితస్యమృత్యుర్భ్రమోనహి"

ఇట్టి దృష్టికల్గిన మోహకామికిఁ గర్తవ్యమునిట్లుప దేశించెను —

" దీనాయవిత్తంసందేహి
గానలోలభక్తమవేహి।
ధ్యాన—ఆకర్ణన-కథనోల్లాసః
త్వరయాభవనారాయణదాసః "

(ధనాశాలతను దెగగోసి పరమేశ్వరగానలోలు నిని దెలిసికొని నీవుగూడ నాతనివలె తద్ధ్యాన శ్రవాకర్ణన కథనములందుల్లాసివైయె యున్నచో (నీమనుగా నారాయణదాసుడ వగుదువు) ఇట్టి నారాయణదాస స్థితిఫలము పారమేశ్వరరూప జ్ఞానమే యని —

"యద్వస్తు తత్త్వం సుధియోఽప్య వేద్యం,
బ్రహ్మేతు భావఃజగతఃపటస్య
యద్భంగవత్ కారయతే స్వమాయాం,
తత్నః ప్రసన్నం భవతీశరూపం"

(జగత్పటమునకు తంతుభావమునంది విద్వాంసు లకుగూడ అందరాని తత్త్వము భగవద్భక్తులకు ప్రసన్నమగును) చెప్పెను. ఇట్లీశప్రసన్న తోపాయ మును జగమునకు శ్రీదాసుగారుపదేశించిరి. ఇందు శ్రీదాసుగారి వేదాంత విజ్ఞాన చతురత నిరూపిత పూర్వమేయగుటచే ఇటమఱల చర్విత చర్వణ ముగా దెలుపుట యనవశరము.

కావ్యశరీరికి ధ్వని యాత్మయనియు శబ్దార్థ ములు స్వరూపమనియు (శరీరము) ఉపమాద్యలం రములు కాహారాదులనియు అలంకారిక సిద్ధాన్తము. అలంకారము రసభంజకముకాక రసపోషకముగా నుండవలయునని వారల యనుశాసనము. కాళి దాసుని యుపమోత్ప్రేక్షలు శ్రీశంకర భగవత్పా దుల రూపకము మున్నగునవి యిట్టివే. శ్రీదాసు గారుగూడ తమ కావ్యములయందు అలంకారము లను రసపోషకములుగానే మనోహరముగా ఉపని బంధింతురు. వీరలకు ఉపమా రూపకములనిన అత్యంకాదరము. జాంబవంతుని మహాబలముగూడ శ్రీకృష్ణుని విషయమున వ్యర్థమాయెనట ఎట్లు?

"లీలామానుషరూపే పరమాత్మనికే
శవే వృద్ధే వాభూత్।
జాంబవతః సామర్థ్యం,
జీవన్ముక్తే యథా భవౌద్ధత్యమ్"

లీలామానుష రూపుడగు శ్రీకృష్ణునియందు జాంబవంతుని మహాశక్తి జీవన్ముక్తుని సంసారోద్ధ రణము ఏమియు చేయలేనట్లు వ్యర్థమాయెనట! ఇందు "భవౌద్ధత్య" శబ్దము సంసారమునకు గల బాధకత్వమాహాశక్తిని సూచించుచు జీవన్ముక్తుని

విషయమున కుంతీశాపము నందుటకు యుక్తముగా ప్రయోగింపబడినది. అట్లే వై ప్రకరణమునసే "ఆకాశశరీరంబ్రహ్మ" అను శ్రుతిని స్మరింపజేసి ఉదాత్తార్థమును దెల్పు నీ పద్యమును చూడుడు-

" దరితుంపాశయితుంసంచల
యితుమయతిష్టబహువిధోపాయైః ।
కృష్ణం భల్లూకపతిః,కింత్వాకాశ
ఇవావారిభూదచలః"

శ్రీకృష్ణునోడించుటకు భల్లూకపతి చేసిన ప్రయత్నముఆకాశమున జేసినప్రయత్నమువలె వ్యర్థమైన దట ! ఇందు శ్రీకృష్ణునికి ఆకాశోపమానము ఎంతయో యుక్తము. మఱియు శాస్త్రీయోపమానముల నెట్లు చూపునో గమనింపుడు- సీతతో అడవి కేగుచున్న రాముఁడిట్లనుకొనెను. " తన భార్యన్ వెంటనిడుకొనివిదేశంబున కరుగు వాఁడు- ద్రుతకాలంబున నుఱుకుజాఱులచూపు సంగీతజ్ఞుని పొలపున, కారకార్థవాదమొనరించు తార్కికునిచంద మున, అధ్యారోపావవాదంబుల నిరూపించు నద్వైతి చెలువున, అనుమానంబు సాధించునైయా యికుని తీవిన్, విధిలిఖితంబును బఠియించుమోవలా

ర్తికులవడువున, లంచగొండిన్ గొలుచు సత్యాలుని గమనికన్,మ్లేచ్ఛాధీనుండగు నార్యుని విధమున, లుబ్ధురాలితోఁ గాపురముసేయు దాతలాగున, సం సారమునఁజిక్కు ముముక్షువు తెఱఁగున- ఇయ్యవి అనుభవైక వేద్యములు. సంసారగతుడగు జీవుని నిట్లు రూపకాలంకారముతో వర్ణించినారు.

సీ॥ " సంవర్ధ్యమానతృష్ణారుజాక్రాంత,
వయసిగలితేమిథ్యావివేక
తస్కరేడాపహృత నిజవిశ్వాసవి,
భవ ఇహ తావకభక్తిహేతి –
మహాహాసముద్ధర్తుమవ్యాకోభవన్,
దుఖ్యన్ పరిభ్రమన్ దుస్తరభవ-
విపినేఽరిషడ్వివీషణ ఈషణ
కంటకే విభ్రాంతి కష్టమార్గ
తే.గీ. ఏవకాపత్రయా ఖిలదావపావ,
కావృతేమర్త్యఉగ్రమృత్యుజగరేణ
కబలితో నశ్యతితరాంప్రకంపమాప్య
పాఱగవాగ్థసంక్షితహృద్వివోధ"

(గొప్పగొప్ప తృష్ణారుజాది సాధనములతో మిథ్యావివేక తస్కరుడు తన ఆత్మవిశ్వాస ధనమును

The Universal Engineering Co.,
VIJAYWADA.
MANUFACTURERS OF OIL ENGINES
APPROVED BY THE ANDHRA, MYSORE & MADRAS GOVERNMENTS
Ask For
UNIVERSAL OIL ENGINES FOR GROW MORE FOOD
Tel : Address : UNIVERSAL Telephone : 6074

అంతను హరింపగా అతనివధించుటకు తనకుగల హరిభక్తి ఖడ్గమునుగూడ చేతబట్టుటకు అశక్తుడై శీవుడను కాటసారి లోలోక్రుంగుచు ఈషణత్రయ కంటకాకీర్ణము అరిషడ్వర్గ క్రూరమృగ భీషణము కాపత్రయాభీల దావపావక పరివేష్టితము అగు సంసార విపినమున పరిభ్రమించుచు మిత్తి కొండ చిలువను గాంచి వణకుచు తుదకు దానిచే భక్షింప బడుచున్నాడు) ఈ గీర్వాణ వాణీ దేవికిగూడ ఈ సీసాలంకరణము ఈ మహోన్నతావున కత్యంత ప్రీతికరము కాబోలు!

ఇట్లే ఉత్ప్రేక్ష విరోధాభాసము మున్నగు నలంకృతులను గూడ మనోహరముగ జూపును —

"దయా సముద్రః సర్వేశః ఆర్తజన్తు హృదిస్థితః
ఆక్రందనచ్ఛలేనైవ సమాహ్వాయతి ధార్మికాన్"

ఇందు ఆర్త జంతువుల యాక్రందన ధ్వనిని వారల హృదయగతుడగు పరమేశ్వరుడు ధార్మికు లను పిలుచు పిలుపుగా నూహించెను. అట్లే విరోధాభాసము.

"సగుణోఽపి నిర్గుణస్త్వం
సుశ్యామల విగ్రహోఽశరీరోపి
కార్యమపి కారణమథాఽ కృష్ణ
త్వాం వేత్తికఃశివేనవిధా"

ఇట్లే శృంగారాది రసవర్ణనములందు గూడ శ్రీదాసుగారు అతులిత విహార మొనర్తురు. పాఠకుల రసానుభవము కొఱకు వారి యాంధ్ర గ్రంథముల నుండియే మచ్చున కుదాహరింతును-శివుడు మోహినిని నెంతముద్దుగా పలికెనో!

"నీఁడఁజూచినన్ జిలువఁజేఁదుస్ఫురించె
రంగదత్తుంగసారంగగమన,
నీ నెఱిదురఁగన్నవెలవంకతలఁపయ్యె,
రాజనీ, వారం, యర,

నీవళులరయగంగా వీచికలు దోఁచె,
రమ్యవిలోలసారంగచికుర.
నీకొనుఁగాంచినన్ విన్నఫ్తిఁ బ్రకివచ్చె
రమణీయకాఁలసారంగపాణి

చెలువమునఁ గొంతపోలిక గలుదుమనకు
గానియిసుమంతయైన నామానసంబు
మాడ్కినీమనసున్న మన్మథునిపీడ.
నన్నుసోఁకుటయెట్టులోసన్ను కాంగి"
రూపసామ్యమున్నను భావసామ్యములేదే

యని స్థాణునికి గూడ ఆవేదనము! దీనితోసరికా లేదు! శివుడిటులు వల్కుచుండ—

"క్రొవ్వాడి వాల్చూపు గాలంబునం దగులు కొన్న నామనోమీనంబున్ జప్పునం బైకిలాగి తన మిటారంపు గబ్బిగుబ్బ జక్కవలకుం విందొనర్చి జారిపోనీయనట్లు ఒయారంబుగఁ బయ్యెదన్ సద్ది"

(అంబరీష చరిత)

ఇందు "మనోమీన గుబ్బజక్కవల"నెడి రూపకము "జారిపోనీయనట్లు" అను ఉత్ప్రేక్షగూడి స్వభావోక్తికంగముకై శృంగారమునకెంత పోషకము లయ్యెనో ఊహింపుడు.

వీరి స్వభావోక్తిచతురత, ప్రకృతిపరిశీలనము రసమునకెంతో సహకారములు- ఒకసరసిని వర్ణించుచు-

"వినిర్మలజలాశయోత్ఫుల్లకఫరీకబలినోత్ఫుల్లకాశ
విలోలత్కవి ప్రతిబింబాం-అని చేపలకైటిపైకెగరు లకుముకి పిట్టలను మనోహరముగా వర్ణించెను. ఒక కురంగము నిర్భయదేశమును వడిగాచేరి యట నుండి తన కుటుంబమును పిల్చుచున్నదట—

"చండప్లుతైః భీతివశాత్ చలంతం.
పశ్చాత్ మృగీశాబకుటుంబమేషః
ధీరధ్వనేనాభయమాబ్రువన్ సః
పశ్యత్యహోవర్ధిత కృష్ణసారః"

ఎంతమధురమగు సాయంతనమో గనుఁడు.—

" జపాకుసుమచ్ఛాయాంబయమఖిలవస్తుషు కిరన్
ప్రతీచీదిగ్భాగే విగలతి రవిర్మందకిరణః ।
అహోసంధ్యావాతః ప్రసవమధుగంధ ప్రసవితా
తమాకాపం వా న్తి ప్రకటిత భుజంగోత్సవకరః"

ద్వితీయ శ్లోకమందు అక్రూరుని ఘోష ప్రవేశ సమయమున ఘోషవర్ణన మెంత మనోహరమో అంత సహజము.

శ్రీ దాసుగారి ఆదర్శమూర్తి శ్రీకృష్ణభగవానుడు. ఆ మహానుభావుడు దుష్టుల సంహరించి శిష్టులఁగాపాడి ధర్మసంస్థాపనము గావించినాడు. అట్టి భగవానునికిఁ గూడ జార చోర ప్రవృత్తులు దెలియజెప్పుచుండ నీతడు భగవాను డెట్లగునని తాము ("విష్ణుః కథం బ్రూహిమునేపరనారీరతోఽభవత్") శంకించుకొని ఇట్లు సమాధానమిచ్చిరి.

"నిఖిల పదార్థములను భక్షించు సర్వభక్షకుడగు వహ్ని వస్తుదోషముచేఁ దాను దోషమునందనట్లు తేజోమూర్తులు వస్తుగతదోషముచే లిప్తులెంతమాత్రముగారు, పరనారీ సంగమాభిలాషి విజయముం గాంచునా? కావున విజయశీలుడగుశ్రీహరి అట్టివాఁడు కాఁజాలఁడు. ఎవ్వాని పాదపంకజపరాగధ్యాన సంప్రాప్తయోగులై సకలకర్మబంధములనుండి ముక్తులగుచున్నారో అట్టి నిత్యశోభనుఁడగు విభువునకు ఎట్టున్నవేమి? గోపగోపాంగనా సకల జగన్మయుఁడగు నా మహాత్ముఁడు లీలామానుష విగ్రహుఁడు గావున ఆతనికిఁ బరాంగన లెవ్వరు? అందఱు స్వస్వరూపులేగదా!"

(శ్రీహరికథామృతమునకు తెలుగు)

సమాధానము తృప్తికరమేగదా? కానిచో ఆలోచింపుడు.

శ్రీ దాసుగారు అన్నివిషయములందును స్వతంత్రులు. పండితరాయలవలె అన్యకర్తృకములగు వానిని దాము స్వీకరింపమనియు స్వకర్తృకములనే ప్రదర్శింతుమనియు వీరి ప్రతిజ్ఞ. స్వపాండిత్య ప్రదర్శనమునకు అన్యకర్తృకములందు అవకాశము చాలకపోవుటయే యండులకు హేతువు, భావములందు గూడ అపూర్వకల్పనములందే వారిదృష్టి అట్లయ్యు ఇతరగ్రంథములందు హృదయంగమములగు భావములున్నచో అవ్వానికి తాము వశులై వానిని "మక్కికి మక్కి" గానే గ్రహింతురు. వానిని స్వకపోలకల్పితము లనునట్లు మార్చు భావ భాషాచౌర్యములు వీరికడ లేవు.

"నీపాద కమలసేవయు,
నీ పాదార్చకులతోడి నెయ్యమును నిశాం
తాపార భూతదయయును,
దాపసమందార నాకుం దయసేయగదే"

(పోతన భాగవతము)

అనుపద్యమును —

"త్వత్పాదకమలసేవాం
తవభక్తైస్సదాఽపి దృఢసఖ్యమ్ ।
భూతదయా మత్యంతం,
తాపసమందార దేహిమే సతతమ్" అనిచెప్పిరి.

(హరికథామృతము)

జాతీయపదములను, భావములను, పొదుగుటలో వీరందెవేసిన చేయి. వీరి గ్రంథములలో అయ్యది తటాలున గనపడును.

తన గుహను ప్రవేశించిన శ్రీకృష్ణుని జూచి ఆతనితో జాంబవంతుడు —

"రేరే గర్జసి కాలక
మిరే సాహసంతేఽధునా ।

త్రోతః శశ ఇవ మహోనసం
అచిరేణ మత్సకాశం విధినా" అనును.

(హరికథామృతము)

'వంటింటి కుందేలు' అనునది తెలుగుసామెత. గణనాథుని ఇట్లు ప్రార్థించును —

"సహజపాండిత్యమునఁ గావ్య సరణిఁ జేసి
ఎల్లరి హితంబుఁ గోరెద నేకదంత।
వేము నిన్నేదియడుగను గాని నీదు
నంబికొండయ్య సాయమె నాకుఁజాలు"

(అంబరీష)

గణనాథుని సాయము మనము చేయుటానికి అడ్డుతగులక పోవుటయేగదా! జాతీయ పదప్రయోగమునఁ గూడ —

మోహినీరూపమును జూచి మోహపడిన శివుడు —

"తొయ్యలివై మోహము పున్నమచందురు
త్రోసిరాజనింపురా।
వయ్యారికొప్పుచన తీమృగవాలము-
పైకోఁతకోయింపురా"

(అంబరీష)

ఇందలి త్రోసిరాజు-పైకోత కోయించు అనునవి చతురంగబలమునను చిట్లపేకయందును సుప్రసిద్ధములగు సాంకేతికములు. దానిపైది వేఱొకటి లేదనునర్థమున నీ పదము లుపయోగింపబడినవి. వీనిభావసౌందర్యము తద్విదులకు సువిదితముగా వివరింపబనిలేదు.

సామాన్యముగ వీరికవిత మృదుమధుర జాతీయ పద భూయిష్ఠముగ నొప్పుచున్నను వలసిన యెడల మహోద్రేకముగఁ గూడ జాలువాఱును. కృత్య శక్తి వర్ణనా ప్రసంగమున-

"ఆభ్రంఘినోదభ్ర విభ్రమాభ్రభ్రమ
త్కృన్నీల దీర్ఘ శరీరమమర
ప్రళయకాలానలప్రభను
జక్రీకృతేక్షణములరౌద్రమత్యయముగాఁగ
త్రైలోక్యకబలనోత్సాహసూచక
ఘనవక్త్రత్రయోగ్రతవాసికెక్కి
బర్బుబర్బరకేశపాశారుణప్రభ
కాలసంధ్యారాగ కాన్తిదనర"

అని భయానకరసాను గుణముగ వర్ణించిరి.

రసానుగుణమైలి, ఉత్తమభావస్ఫోరక జాతీయ పద సంఘటనను, వర్ణ్యస్వరూప సాక్షాత్కారిత మున్నగు మహాకవికివలయు సాధనసంపద శ్రీదాసు గారి కవిత యందుకొల్లలుకొల్లలుగా అగపడును. ఇక వారి గానమాధురికథనమైపుణ్యము శ్రోతృజనైకవేద్యము.

బాధాకరమగు విషయము. భూతభవిష్యత్తులను గూడ వర్తమాన స్థితికి గొనివచ్చి సకలజన ప్రత్యక్షము చేయగల శాస్త్ర సంపద ఆనాడే మనకున్నను "ఈరేడియోలు" — 'గ్రామఫోనులు' "ఫోటోగ్రఫీ'లు అన్ని మహాత్ముల గానామృతమును నృత్య దృశ్యములను శాశ్వతీకరింపలేక పోవుట భారతదేశమున కెంతయోతలవంపు అనుట కెట్టి సందేహము లేదు. ఆ నాటియధికారిబృంద మట్టిది. వారలు విశ్వమునకు త్రికాపి భారతీయులకు మహోద్రోహము చేసినట్లు తలంపవలసియున్నది. ప్రకృత మేమను కొనిన నేమి భాగ్యము!

"ముకుటేరోపితఃకాచఃచరణాభరణేమణిఃl
నహిదోషోఽణేతస్తిఁంతు సాధోరవిజ్ఞకా"

కిరీటమున గాజుముక్క, అందెకు మణిఖండము పొదిగినచో అదివాని యజ్ఞతయేగానిమణిదోషము గాదు.

" శాస్త్రోపస్కృతశబ్దసుందరగిరః
శిష్యప్రదేయాగమాః
విఖ్యాతాఃభవయోవసన్తివిషయే
యస్యప్రభోఃనిర్ధనాః |
తజ్జాడ్యం వసుధాధిపస్యసుధియ
స్త్వర్థంవివాపీశ్వరాః
కశ్యాన్యఃసుఃకుపరీతకైఃనమణయో
యైరప్యుతఃపాతితాఃౘ"

(శాస్త్రసంస్కృత వాక్కులు, ఉపదేశ యోగ్య మగు శాస్త్రములు గల్గిన మహాకవులు ఏరాజు రాజ్యమున నిర్ధనులుగా నుందురో ఆ దారిద్ర్యము పార్థివునిదే గాని ఆ మహాకవి దెంతమాత్రము గాదు. మహాకవులు ధనములేకపోయినను ఐశ్వర్య వంతులే. కుపరీక్షకులు విలువకట్టలేనంతమాత్రముచే రత్నములు విలువలేనివగునా?) అను భర్తృహరి వచన మెంతయో సత్యము. విశ్వవిద్యాలయములు గూడ వీరివైదగ్ధ్యము వెలిందిగి యుండియు ఒక బిరుదమును సమర్పించుకొని తమ్మాశాము సార్థక పఱచు కొనలేకపోయినవి !!

శ్రీ దాసుగారు తమహరికథోపదేశ మూలమున సకల హృదయ క్షేత్రములందును భక్తిబీజములను నాటిరి. అయ్యవి క్రమముగా అశాఖోపశాఖలయి పుష్పించి ఫలించి తమ సువాసనలను నలుగడల వ్యాపింప జేసినవి. గురుమూర్తులై తాము తరించి పరులను తరింపజేసిరి. పితృమూర్తులై సహజ కరుణాతరంగితాంత రంగముతో తమ యన్తే వాసి గణముల కష్టసుఖముల గనిపెట్టి వారల సుద్ధరించిరి. దేవతామూర్తులై వారల హృదన్త రాళముల ప్రవేశించి సన్మార్గవర్తుల గావించిరి. అట్లుతారు తమ శిష్యసందోహమునకు ఋషి పితృ దేవతా మూర్తులుగా నొప్పిరి. తావున ధాత్రగణ మంతయు వారలకు తమఋణత్రయమును దీర్చి కొని ఋణత్రయ విముక్తులు గావలసి యున్నది. వేదమాత పుట్టినవెంటనే పురుషుడు మూడుఋణ ములతో పుట్టునని (జాయమానోహవై పురుషః త్రిభిఃఋణవాన్ జాయతే) చెప్పుచుండ శ్రుతి ప్రమాణైక గోచరుతగు మనుపు ఋణత్రయమును జనుఁడు అవశ్యముగా దీర్పవలసినదే యని

"ఋణాని త్రీణ్య పాకృత్య
మనోమోక్షే నివేశయేత్
అనపాకృత్య మోక్షంతు
సేవమానఃపతత్యధఃౘ" (మనుస్మృతి)

అని శాసించినాడు. తావున శ్రీ దాసుగారి యన్తేవాసి సంతతి యంతయు వారి యుపదేశ ములనంది తాము ఎట్టిమహాభక్తులు హరికథకులు వారివలననైరో యన్లే తమ శిష్యులనుగూడ తాము అట్టివారలనుగా శిక్షించి శిష్యప్రశాతంతు విచ్ఛేదమును గావింపక పితృఋణమును దీర్చుకొన వలయును. అన్లే తమ గురుపాదులు రచించిన యపూర్వములగు గ్రంథములను తాము తొలుక సంపూర్ణముగఁ బఠించి అశ్వానిని సర్వత్ర ప్రచా రము గావించి తద్ద్వారా వారి యాశయ వైదుష్య-కళా-విజ్ఞానములను జనతా ప్రభుతా సామ్రాజ్య మున వ్యాపింపజేసి తమ ఋషి ఋణమును దీర్చుకో వలయును. అన్లే ఋజ్ఞులవంటి గురుమూర్తుల జయన్తి వర్ధంతులను ఎల్లకడల జరుపుచు దేవఋణ మును గూడ దీర్చుకోవలయును, ఇట్టి ఋణత్రయా పాకరణమువలన శిష్యుడు తనకర్తవ్యమును నెర వేర్చి కృతకృత్యుడై ఆదర్శపురుషుఁడగును.

"అక్షరాంజలి"

— శ్రీ బృందావనం రంగాచార్యులు

శుంభన్మోహన యక్షగాన నిభవాస్తోక ప్రభావమ్ము సం
రంభమ్మౌచు రసజ్ఞలోకముల కాహ్లాదమ్ము సంధింపగా
"శంభో" యన్న భవన్ముతిప్రతతి విశ్వమ్మందు మార్మ్రోగుచే
అంబోధిప్రతిమాన గర్జనలతో - ఆ నాటి కీనాటికిన్.

చిటికెల్ కేల మనోజ్ఞనాద సుమవృష్టిన్ సృష్టి సల్పంగ ది
క్తటిన్ దిగ్భ్రమలోన ముంచినది నీ గాంధర్వమే; భవ్య సం
ఘటనమ్మాంధ్ర చరిత్రలో భవదమోఘప్రజ్ఞ - యుష్మత్కళా
చటుల ప్రోజ్జ్వలరీతి భారతికి శాశ్వద్భూష విద్వన్మణీ!

తెలుగుంబోకడ లొక్క పజ్జ మమతన్ దీండ్రింప గీర్వాణ సూ
క్తుల లీలా మహిమమ్ము లింకొకయెడన్ గూర్మిన్ రగుల్కొల్ప మం
జుల శయ్యాసుకుమార సంపదలతో శోభిల్లు కావ్యాంబుజ
మ్ముల వాణీచరణమ్ములన్గొలుచు నీ పుణ్యమ్ము నగ్గించెదన్.

సిరిగును జ్ఞానబలమ్మును
తరుణకళా సంపదయును ధార్మికగుణ త
త్పరతయు గవిశాచణతయు
వారికథకుల నీకెయబ్బె నధికాధికమై.

యక్షగానమునకే దక్షతం గూర్చె నీ
మోహన నవవచనామూల్య శక్తి;
సంగీతవిధులకే సఫలతన్ దచ్చె నీ
మధురగళస్రవన్మహితరీతి:
భరతభంగిమలకే పరువును నిల్పె నీ
నవనవోజ్జ్వల నటనాప్రశస్తి;
కావ్యవాహినులకే ఘనతను పెంచె
సత్యసంబద్ధ సాహిత్యసృష్టి.

తెలుగు జగమునకే క్రొత్త వెలుగు నిచ్చె శానకమనోజ్ఞరూప తత్త్వప్రదీపి
కాంతీయతకే నవప్రతిభ బెంచె యుష్మ దద్భుత మేధా మహోన్నతదశ.

మాయని కీర్తి గాంచితివి మానవ మానసపీఠమీద నం
స్తూయముగా రహించు జలధుల్ రవిచంద్రులు వెల్గుదాక నీ
తీయని గానగాథ - ఘనదేశిక గౌరవ కావకాస! శా
కాయణదాస! పూర్ణదరహాసవిశేషవిలాస! తే నమో!

నటనము గానమున్ కవననైపుణి ప్రేక్షకలోక భావనా
పటిమపయిన్ ఘటించెనట బంధురభక్తిమయ ప్రవృత్తి - ము
చ్చటవడి నీ కథాకథన చాతురిగాంచిన ధన్యజీవు లి
ప్పటికిని పారవశ్యమున వాగొనుచుండెద రీయథార్థమున్.

వలపుంజూపె మహోంధ్ర మవ్యయముగా శాశ్వల్యతన్ జీరి భూ
తల మెల్లన్ ఘనసత్కృతుల్ సలిపె నౌదార్యమ్ము నిండార నీ
మలు కొండాడిన వేమునీవిభవ సంపన్నుండవౌ నీ కళా
బలమున్ సంస్మరియించి మ్రొక్కులిడు యీవద్దేళ మీవేళలన్.

కళలు సర్వేశ్వరుని పాదకమలసేవ కర్పితముఁగుచే లత్యమని వచించి
వలచి వచ్చిన విద్యల బలము తోడ హరికథల కాడి యాడినా వనఘము .నీవు

నీ సంకల్పమె నిల్పె నుద్యమముగా నేడి మహోంధ్రమ్ము నం
దో సంగీతకళానిధీ! హరికథాయోగ ప్రవీణా! మహో
ల్లాస ప్రోజ్జ్వల సాహితీవిభవ లీలాలోల! వేదాంత వి
ద్యా సంపన్న! దయామయా! భరతనాట్యాచార్య! విద్వత్ప్రభూ!

మదికింపున్ ఘటియించు గానకళతో మాన్యుండవై జ్ఞానసం
పదలన్ బంచి హరిన్ స్తుతించి కవితా పాండిత్యసంపుల్లమౌ
హృదయమ్మున్ వివరించి మించితివహో! హేలాగతిన్ శ్వాదృకుం
డుదయమ్మందిన జాలు నొక్కరుడు జాత్యుద్ధారకుం డుర్వికై.

ఎనలేని గౌరవమ్మును ధనకనకమ్ములన నన్య దర్పముతోడన్
గొనఁజాలిన ఘనుడా వందన శతమో హరికథా పితామహా! మాన్యా!



ప్రశంసాశ్లోకాః

— శ్రీ జటావల్లభుల పురుషోత్తము

ఆవిర్భితాంధ్ర వ్యాదయ ఆదిభట్ట కులోద్భవః ।
ఆద్యో గురుశ్చ సర్వస్యా వారికథక్ సంతతేః॥

వ్యాపయి స్యిద్ధ మాంధ్రాణాం కృత్స్న దేశే సుధీఃయం ।
సర్వా న్విస్మాయయామాస స్వవైదుష్యేణ పండితాన్ ॥

జయదేవోఽథవా శ్యాగరాజో వా పునరాగతః ।
శ్రీ నారాయణతీర్థో వా వారాయణ కుథాహ్వాయః॥

ఆంధ్ర గీర్వాణ హూణాది వాణీ యద్వశగాఽభవత్ ।
యస్మిన్ సంగీతనాట్యాది కళాః పుంభావ మాగతాః॥

శ్రోత్రం గీతేన సర్వస్య నేత్రం నృత్యేన తోషయన్ ।
మనః కవిత్వశక్త్యాచ యోఽభవత్కథకాఽగ్రణీఃll

★ పరిచయస్మృతి ★

— శ్రీ గంటి జోగిసోమయాజి

త్రివర్గ ఫలదమయిన కావ్యము రసప్రధానమయి బహిరంతర్మనోహారముగ నుండును. సంగీత మానంద ప్రవాహారూపమున వ్యక్తికి క్షణ మాత్రమున తన్మయత్వమును గల్గించు చున్నది. నృత్యము ప్రేక్షక లోకమును ఈక్షణమాత్రమున రసమయ మొనర్చును. ఈ మూడిటిని తనయందు ఏకీకృత మొనర్చుకొని, ముఖ్యముగా ఆంధ్రమున ఆకాలగోపాలమును అఖిలభారతమున విద్వల్లోకమును, త్రివేణీ ప్రసంగ సంగతి తలెనే సుమారొక యర్ధశతాబ్దము ఆనందాబ్ధి లోలలాడించినవారు శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాసుగారు.

వ్యుత్పత్తి, ప్రతిభ, అభ్యాసము, అనునవి మూడును శ్రీ దాసుగారి ప్రసంగములందు సమముగా పరాకాష్ట నందినవి. సముద్రమథన విష్ణ్వవతారమైన మోహినీ స్వరూపమెట్లు మన్మథమథనుని గూడ మథించి సాధింపగల్గెనో, ఎట్లు వివిధరూపముల వివిధవ్యక్తుల కేకకాలమున గోచరింపగలిగెనో అట్లే రంగస్థలమున కానొక్కడేయయ్యు వివిధ వ్యక్తులకు భిన్న ప్రకారమున ఏకకాలమున గోచరింప జేసికొని, ఆత్మశక్తిని సహస్రముఖముల ప్రసారించిన అనంత స్వరూపుడు, కళాబ్రహ్మ, సాగ్ధక వాముడయిన శ్రీ నారాయణదాసు గారు.

వారి పాండిత్యము, సంస్కృతాంధ్రములయందు మాత్రమే గాక ఆంగ్లము, ఉర్దూ, పరిషయన్ భాషా క్షేత్రములం జరించి యందలి సారమయమయిన మృత్తికను, ఆంధ్రమున ప్రవహింప జేసిన నిరుపమానవ్యక్తి శ్రీదాసుగారు. వీరు తుదివరకు ఆంగ్ల పాఠశాలలలోనే ఏకదీక్షగా శ్రమించి న్యాయ శాస్త్రాదికమున ప్రవేశించినచో శ్రీ ముత్తుస్వామి అయ్యరు మొదలయిన న్యాయాధిపతులవలె విరాజమానులయి యుండెడివారని పల్కుచుందురు. అది-సత్యమే-కావచ్చును-కాని, ఆంధ్రమున సకల కళా స్వరూపమయిన వాఙ్మయమును సృజించి అనేక శిష్యపరంపరను శిక్షితులం జేసి, ఆకాలగోపాలమును, ఆంధ్రదేశమున ముదావిష్టులం జేసిన మహావ్యక్తి పుటియొకడా కాలమున నుండియుండడనుట సత్యము. ఈయన మహానటరాజువలె తాండవము సల్పి సీతని యనుచరులును, లాస్యతాండవములాడి యాటపాటల మేటులనిపించు కొనిరి. "శివుడుం తాండవమాడ నాడవె పిశాచీ భూత బేతాళముల్" అని కవి వాక్కు.

కేవల మానంద జనకమయిన కళాస్వరూపము మాత్రమేగాదు వాని మేధానిధానము. తర్క కర్కశమై, శాస్త్రనిశిత ధారారూపమై ప్రతివాది మత్తేభగండ ఖండన పటిష్ఠమయినది కూడననుట సత్యదూరముకాదు. ఆ నాడు వాద జయము నందినవాడే పండితుడు, అధికుడు అను సిద్ధాంతము ఆంధ్రమున నుండినది. ఆ మార్గమునను ఈయన సిద్ధహస్తుడై అనేక సభలయం దనేకులను గెలుచుకొని వాదమున విజయమందిన శాస్త్ర విజయుడు శ్రీ నారాయణ దాసు.

ప్రతిభావంతులైన జనులు తమ భక్తిచే రాజులను, విద్వాంసులమమాత్ర మారాధించుచుండిన కాలమున, దన యసామాన్యశేముషీ విశేషమున, నిరక్షరులయిన, స్త్రీ కాల వయోవృద్ధులను సయితము ఆనందపరుపగలిగిన వాగ్గేయకారమార్గమును స్వోపజ్ఞముగ సంతరించి తెలుగుదేశమున ఆనందమును వెల్లివిరియంజేయుట పండిత ప్రకాండుడయిన శ్రీ దాసుగారి వైశిష్ట్యము.

వీరి చరిత్రమును మృదుమధురమయిన తేట తెలుగున సుగమ మార్గమున కూలంకషముగా రచియించి ఆంధ్రులను సేవించిన శ్రీ దాసుగారి మేనల్లుడు శ్రీ మరువాడ వేంకట చయనులు బి.యే. వకీలుగారు రాజమండ్రి వాస్తవ్యులు ముఖ్యముగా ప్రశంసార్హులు.

ఇట్టి పుణ్యమూర్తి శ్రీ దాసుగారి స్మృతి చిహ్నముగా ఈ సంచికను ప్రచురించి ఆంధ్రులు తమ ఋణమును దీర్చికొనుట చాల యుక్తము.

'శ్లోకమాలా'

సాహిత్య మార్గో రస పూర్ణరూపః
ఆలోచనా నిత్య పటిష్ఠదీపః
జ్ఞానామృతః పూర్ణబుధైకగమ్యః
తత్ర ప్రసన్నస్సకలాధిరమ్యః॥ 1

గానం ప్రవో మాత్ర సుఖాతి రేకం
నృత్యం సమాలోక రసావ్యతీకం
త్రిణ్యేకరూపేణ సమా విశేత్కః
యధాత్రిపీణోక్ష్ణదివ్యగంగాం॥ 2

శ్రీకాళిదాసకవితాప్రసన్నః
శ్రీ వారదో గానసుధాధిగణ్యః
శ్రీశంకరోన్నృత్తవిధౌప్ర సిద్ధః
వాన్యత్ర లోకే త్రివిధేఒపి సిద్ధః॥ 3

కవితామధురో నటోద్ధతో
మృదుసంగీతకలాపిశోభితో
సురవాగ్జనవాగ్విశిష్టవాక్,
ఇతినారాయణదాస ఉచ్యతేః 4

సభాముఖే వాదజయప్రశస్తిమ్,
మత్తోఒద్య హర్తుం పటురత్రకోఒస్తి?
ఇతిబ్రువన్నేన వివాద ధీరః
సభాసు నారాయణదాస ఆసీత్॥ 5

పండిత పామరతోషణ వీరః
సత్యవచః పటుభాషణ ధీరః
అర్ధతృణీకరణోగణనీయః
ఆస్త, స, కీర్తన విత్ హరిదాసః॥ 6

WITH THE BEST COMPLIMENTS

FROM

A WELL-WISHER



★ హరికథా చతుర్ముఖుఁ ★

— శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి

కలా కాలే ప్యస్మిన్ విపుల భవ పాథోధి తరణ
క్రియాయాం దుర్భేద్యాఁ స్మృతి కృతి పురాణాది పటలాఁ
హృదీ త్థం కారుణ్యా ద్విరచిత మభూ ద్రామచరితం
యథార్థాభిధ్యేన ప్రణుత ! భవతా తారకమయం.

షట్తంత్ర ప్రతిభావిశేష మహిత స్తత్వ ప్రబోధాదర
స్సంగీకార్ణవపారగో హరికథాగానాబ్జ జన్మా సదా
ఛాత్రాణాం వరదఁ ప్రసన్న హృదయో నానాసభా పూజితఁ
శ్రీ నారాయణదాస దేశికవరశ్చే యో దదత్వవ్యయం.

శ్రీ నారాయణదాసానామ్ తత్త్వజ్ఞాన వైభవమ్

— శ్రీ వాజపేయాజి వేంకటేశ్వరశాస్త్రి

శ్రీమతి భారతేవర్షే సముత్పన్నమేవ జ్ఞానజ్యోతి స్సర్వేషాం లోకానా ముపకరోతీతి భగవాన్ బాదరాయణ స్సూచితేషు, బ్రహ్మసూత్రేషు ప్రోవాచ. "తదుపర్యపిచ బాదరాయణ," ఇతి. పరంతు నవీనా ఇవా వేదార్థమవగన్తు మశక్తా స్సంవృత్తాః. తత్ప ర్యాలోచ్య శ్రీకృష్ణస్య జ్ఞానావతారో వేదవ్యాసః వేదాన్విభజ్య అష్టాదశపురాణానిచ రచయామాస. సకలవేదసారం సంగృహ్య మహాభారత సంహితాంచ గీతాసమలంకృతాం లోకేభ్యోదదౌ. ఏతస్యాపి మూలం శ్రీమద్రామాయణ మేతే త్యవగమ్యతే. శ్రీమద్రామాయణస్య సాక్షాద్వేదస్వరూపత్వాత్. తదేవోక్తం భగవతా వాల్మీకిమహర్షిణా "పరం కవీనా మాధారమ్" ఇతి.

వర్తమానే కలియుగే జనానాం సంస్కృత భాషాయా మాదరఃకృశీభూతః. తథాపి సర్వలోకో పకారాయ మహర్షిభిః వేదార్థోప బృంహణార్థ మితిహాసపురాణాదికమ్ ప్రవర్తిత మాసీత్. ఏవమపి తత్వ జిజ్ఞాసా సర్వేషాం జనానాం నాఽభూత్. తదర్థమేవమహర్షిభిశ్చతుష్షష్టికలాఃప్రదర్శితాః. తాసు కాశ్చన లలితకళా ఇతివ్యపదిశ్యంతే. తత్రాపి గాన కలాయాః. కవితా కలాయాశ్చ ప్రాశస్త్యం నిశ్చ ప్రచమ్. ప్రత్యేకమేవ మనోహరయోస్తయో స్స మన్వయేఽపి వక్తవ్యం మాధుర్య మిత్యభిప్రాయేణ వాఙ్మయరూపక వాఙ్మయయోగః ప్రసిద్ధిం నీతః.

పూర్వీనకాలా దారభ్యాయా స్తస్యాః కలాయాః పరిపూర్తి శ్రీమదజ్జాడాదిభట్ట నారాయణదాస మహోదయైరేవ సంపాదితే త్యస్మి న్విషయే నకోఽపి సందేహః.

అత్రైరేవోక్త "ఆట పాటమాట మీటల వన్నె గాంచిన చదువరి మిన్న" ఇతి. తచ్ఛిష్యైరపి సంకీర్తనకాలే స్మర్యంతే "వేయి యిటేలమాటలు కవిత్వము గానము నాదిభట్ట నారాయణదాను సొమ్ము." ఇతి.

సాహిత్యరసేన, గానకలావైభవేన, నృత్యప్రద ర్శనేన జనానాంమనాంసి రంజయిత్వా కర్తవ్య ముపదేశం హృదయహారిత్వేషు నిపుణో హరిదాసః. హరిదాస బిరుదాంకితై ర్ముద్దపల్లాదాది మహోదైరిదమేవ కృతమ్. సర్వకలా మిశ్రణరూపే హరికథా ప్రవచనే పరిపీడానామపి కాస్త్రేషు, సంగీత కలాయామ్నృత్యే చాధినయే పరిపూర్ణపాండిత్యం నాస్తీతిలోకే కశ్చ నాపవాదోస్తి. తదపవాదాయైవ శ్రీమతాం నారాయణదాసానా మావిర్భావ ఇతి కథనే నకిమపిసాహసమ్.

"శ్లిష్టాకియా కస్యచి దాత్మసంస్థా
సంక్రాన్తి రన్యస్య విశేషయుక్తా
యస్యోభయం సాధుసమీక్షకాణామ్
ముదావహాపి యిత్వ్య ఏవ!!"

ఇతిన్యాయేన, శ్రీమన్నారాయణదాసః స్వయమే హరికథా ప్రవచనమకరోత్. ఆకారయచ్చ – స్వ శిష్యైః తేషాం కథా ప్రవచనసౌందర్యం దృష్టిక

ణాం సర్వేషాం మనసి గాఢమాధుర్య నృత్యకౌశలంచ స్థిరీభూతమేవ.

కిన్తు తేషామ్ తత్వజ్ఞానవైభవం కీదృశమితి బిజ్ఞానాం దిజ్మాత్రి మత్ర పదర్శ్యతే. శ్రీమద్భి ర్దాగవర్వ్యాఖ్యాల్యపవ "ఖాటసారి" వామ్నా పర్సిద్ధః కళ్పనగర్భిస్థో నిరమాయి. అస్మింశ్చ గ్రన్థే అన్యా పదేశేన పరమాత్మనో విభక్తస్య జీవస్యపునః పర బ్రహ్మప్రాప్తి స్సవ్య జ్నిరూపితా తైర్విరచితో "అగజ్యోది" ఇతిగ్రన్థః తత్తత్వజ్ఞాన వైభవస్య నిద ర్శనమ్. తైర్విరచితాన్ వారికథాగర్భాన్ సర్వా పత న్తి. తచ్చిష్యైః శ్రీవాజపేయయాజుల సుబ్బయ్య భాగవత, శ్రీనేతి లక్ష్మీనారాయణ భాగవత ప్రభృ తిభిః పర్దర్శితం వారికథా పర్వచన కౌశల మన్వ భవన్ అనుభవన్తిచ. తథాపి తత్తత్వజ్ఞాన వైభవం కీదృశమితి పరీక్షాం నకుర్వ న్తి

సకలవేదసారం ద్విధావిభజ్య జానంతి పండితాః ధర్మ్మః బ్రహ్మచేతి. ఉభయవిధస్యాపి వేదార్థస్యా వగమః వారకథయా భవతీతి తైర్నిర్మితాసు వారి కథాసు నిరూపితమ్ శ్రీమద్భాగవతకథాః భారత కథాః అంబరీష, ప్రహ్లాద, గజేంద్రమోక్షణం, సావిత్రీ చరితాదీన్యాదౌవారికథాత్వేన రచితాని. అనన్తరం జానకీశపథవామ్నా ప్రసిద్ధేనోత్తర కాండేన సహ శ్రీమద్రామాయణమపి వారికథా రూపేణ తైరా విష్కృతమ్.

తతో "రామో విగ్రహవాన్ ధర్మ్మః" ఇత్యేతా వానర్థః. అహల్యా శాపమోక్షణప్రస్తావే వివృతః. శ్రీరామః విశ్వామిత్రం పృచ్ఛతి. "అహమ్ మావ వః ఖలు ఏతా మహర్షిదంపతీ మాం భగవానితిస్తు వతః. కథమిదం సంగచ్ఛత" ఇతి. తతో విశ్వా మిత్రస్య సమాధానం, "యస్తువేదవిహిత మర్యా దాం నాతిక్రామతి సవవ మూర్తిమాన్ ధర్మ్మః. తాదృశలక్షణం తత్రభవతి భవతి దృశ్యతే. తస్మా త్వమేవ ధర్మ్మ స్వరూప" ఇతి వేదార్థస్య సంగృ హీతః "నిగమ మహపురుషేయ మితి పద్యే దాసవ రైవ్యః.

అపిచ శాస్త్రేషు ప్రసిద్ధాస్త్రయోవాదాస్సంతి. సంఘాతవాదః ఆరంభవాదః పరిణామవాదఃవివర్త వాద ఇతి. తత్ర సంఘాత వాదినో బౌద్ధాః. అవ యవేభ్యోఽతిరిక్తః అవయవీ నాస్తీతిశేషాంసిద్ధాన్తః, నైయాయికాస్తు అవయవినం ప్రసాధయన్తి అంగీ కుర్వన్తి చాగంత్ర వాదమ్. అవయవా వయినో రత్యంతం భేదఖతిశేషా మాళయః. సాంఖ్యాద యస్తు పరిణామ వాద మభ్యుపగచ్ఛన్తి. జగతస్సత్య త్వవాదినాం సర్వేషామపీదమేవ సమ్మతమ్. ఏతా న్వాదాన్ విరస్య శ్రీమచ్ఛంకర భగవత్పూజ్యపాదైః వివర్తవాదో నిరూపితః ఆరూఢే వివర్తవాదే కాద రాయణోక్త దిశా వాశిష్ఠ మహారామాయణేనిరూ పితాః దృష్టాస్సృష్టిరితి. దృష్టిరేవ సృష్టిరితి, సృష్టి రేవ నాస్తివాదాః సుగమాఃభవన్తి. పరిణామ వాదే ఉపాదాన సమసత్తాకమ్ కార్యమ్, దధిరూ పేణ పరిణతస్య క్షీరస్య, దధ్నశ్చ సత్తాసమానా. వివర్తవాదేచ కార్యం ఉపాదాన విషమ సత్తాకం భవతి. యథారజ్జ్వావారోపితే సర్పే నివృత్తేపి రజ్జురనువర్తత ఏవ. అత ఏవ జగతఃమిథ్యాత్వమ్ సిద్ధ్యతి. మిథ్యాత్వే నిశ్చితే చ జీవస్య జీవత్వే అవ గతే బ్రహ్మభావ స్సిధ్యతీతి.

అయమేవ సిద్ధాన్త ఉపనిషత్సమ్మతః. ఇమ మే వార్థం శ్రీ నారాయణదాస స్స్వీయరామాయణే నిరూపయామాస. స్వప్న దృష్టాంతేన విచిత్ర కార్యోత్పత్తిర్భవతి. అతః వృద్ధయోరపి సంతానో

వ్యక్తిర్దేవానుగ్రహోద్భవతీత్యాదిశ్య దశరథేనమిష్టిం పుత్రకామేష్ట్యా యాజయామాస. తత్ఫలత్వేన శ్రీరామోఽవతీర్ణః.

ఏవమ్ శ్రీరామో బ్రహ్మేతి నిరూపయామాస. శాపగ్రస్తా మహల్యా ముద్ధర్తుమ్ భగవత ఏవాధికారః న దాశరథి మాత్రస్య. అతః శ్రీరామః నారాయణత్వే నాహల్యా ముద్ధృత్య తస్యామ్ మునిపత్నిరూపతాం గతాయాం దాశరథిర్భూత్వా ప్రణనామ. ఏవమ్ జటాయు మోక్షణాదౌస్వీయాం భగవద్రూపతాం ప్రదర్శయామాస.

ఇమ మేవసిద్ధాన్తం బలాబల ముద్భోధయా మాస. అవస్థాత్రయానుగతమ్ జీవస్వరూప విశ్వ తైజస ప్రాజ్ఞరూపేణ నిరుచ్య అవస్థాత్రయాతీతస్య తస్యైవ బ్రహ్మస్వరూపం సిద్ధ్యతీతి

సీతాపహరణ ఘట్టే శ్రీవాల్మీకిః "బుద్ధిఃభే రోహిణీమివ" ఇతిస్మ పేణ రావణస్యసీతాయామ్ ప్రదర్శితా మాత్మబుద్ధిః నారాయణదాసేన నిరూపితైవ.

నిద్రాయాః కుంభకర్ణం ప్రబోధ్యరావణ ఏవం వదతి "తమ్మా! మనము తరింపగ తరుణ మిదియె సుమ్మా! తెమ్మా పరమాత్మలోన లీనమింకగమ్మా సమాధి యుత్తమము, రణముసల్పుట మధ్యమము క్రమముగ భక్తియె యధమము" ఇతి.

అతః శ్రీమన్నారాయణదాసః హరికథాసక్తాన్ సర్వానాంధ్రజాతీయాన్ సంసారసాగరాత్తారయిత్వా స్వయంచకీర్త్యాధన్య స్సంవృత్తః. అస్తేషాం తత్వ జ్ఞానవైభవ మనితరసాధారణమితి విశ్వసిమో వయమ్.

TEL. 254.

With The Best Compliments of :

SRI VENKATESWARA AGENCIES,

DISTRIBUTORS : THE VAZIR SULTAN TOBACCO Co. Ltd.,

RAVI ANJAIAH STREET, Door No. 19,

TENALI

కైవాడ్పు

— శ్రీ సామవేదం జానకిరామశర్మ

సిగలో పూవులుపెట్టి, అత్తరువు వాసింపూసి మైపూతగా
వొగి గంధమ్ము నలంది, మీసముల నొవో పుట్టగాద్రిప్పి, శీ
విగఁ దాళమ్ములు చేతఁబూనుచును బూవిల్కానిదౌ సోయగం
బగుపించన్, కతనెవ్వ నీ హాయలు మేమాసింతు మీనాటికిన్.

అడుగుల్ మువ్వలమోత నటువలకొ నా గుబ్బుగా నాడుచో
ఒడికమ్మొప్పగ వింతవింతలగు నీ వయ్యారపుం బోడుముల్
కడలేకుండగఁ జూచు మానిసుల కేలా వెన్నలందోఁచు నా
బుడుతం డాడిన ఆటపాట గొనబుల్ పున్నెంపుఁ గైవారముల్.

తెలుఁగు పడంతి కాన్పు, గడిదేటిన ఎక్కటిపాటగాడు, మేల్
తలపు హారంగుపాఁడు, వఱుదారుల విద్దెలవాఁడు కైతకున్
నెలవగువాడు మా తెఱుఁగునేలకు సొమ్మగువాడు, ఎప్పుడీ
యిలఁ దిరమైనవాఁడనుట నెంచిన నాయెద పొంగి పాఱెడున్.

పాయని భక్తితో తెలుఁగువారలు నీదగు వందయేండ్లకున్
తీయని కోర్కిపాతులను దీయుచు వేడుకపుట్టు పండు గి
ట్లేయెడఁ జేయనెంతు; నెనరించుకఁ జూపుచు నాదిభట్ల నా
రాయణదాస; మేటికతలల్లిన ప్రౌడ; మొహారులందుమీ.

స్మృతిపథంలో

మా తా మ హా డు

శ్రీ ఉపాధ్యాయులు

శ్రీ నారాయణ దాసుగారిది ఒక అపూర్వ, వినూత్న మహోద్భుత వ్యక్తిత్వం! - సంస్కృతాంధ్ర గంధర్వగాయకుడు, సకలశాస్త్ర పారంగతుడు క్రాంత దర్శకుడైన మహాశాస్త్రికుడు, వీణావాదన విశారదుడు, బహుభాషావేత్త.

మనస్తత్వ పరిభాషలో చెప్పాలంటే శ్రీ నారాయణ దాసుగారిది "తిరుగుబాటు తత్వం" ఒక విధంగా ఆయన మహా విప్లవవాది. సామాజిక పరంగా గాని, సాహిత్యపరంగా గాని, సంగీత పరంగా గాని ఈ నాడు సాధారణంగా మనమంతా "సాంప్రదాయం," "శాస్త్రీయం" అనుకొనేవన్నీ ఆయన దృష్టిలో అతిచులకనగా హాస్యాస్పదంగా పరమ ఛాందసంగా ఒక "రియాక్షన్" లాగా కన్పించేవి.

మార్గి సంగీతం అంటే శాస్త్రీయ సంగీతం అనీ, దేశి సంగీతం అంటే జానపద సంగీతం అనీ-వర్తమానంలో సంగీత త్రిమూర్తులుగా పరిగణింపబడుతూన్న త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి చేసిన సంగీతం శాస్త్రీయ సంగీతం అనీ సాధారణంగా యీ నాటి సంగీతజ్ఞుల అభిప్రాయం అవే సంగతి మనందరికీ తెలుసు. దాసుగారి దృష్టిలో ఈ సిద్ధాంతానికి స్థానం లేదు, పైగా ఆయన దీన్ని బూటకంగా హేళన చేసేవారు. ఈ అభిప్రాయం కలవారికి అసలు 'మార్గి, దేశి' అనే మాటలకు అర్థం కూడా తెలియదని ఆయన ధంకా బజాయించి మరీ చెప్పేవారు. తమ 'జగజ్జ్యోతి' అనే గ్రంథంలో దాసుగారు ఆ 'మార్గి, దేశి' పదాలను సప్రమాణంగా చర్చించి ఒక అపూర్వ సిద్ధాంతం ప్రతిపాదించారు.

శ్రీ దాసుగారి దృష్టిలో వాగ్గేయకారుడు గాని వానికి సంగీతజ్ఞునిగా స్థానంలేదు.—"ఎందుకురా! ఆ త్యాగయ్య మూట విప్పుతావు? నీ స్వంతం ఏమేనా వుంటేచెప్పు" అని నిలదీసేవారు కొమ్ములు తిరిగిన సంగీతజ్ఞుల్ని కూడా. కాగా దాసుగారికి సంగీతంలో స్థానం గురించి మహాపండితుడూ, సుప్రసిద్ధ విమర్శకుడూ అయిన శ్రీ శ్రీనివాస శిరోమణి 1941 నవంబరు "ఆంధ్రపత్రిక" లో రాసిన ఒక్క వాక్యం ఉటంకిస్తే చాలు.

"శ్రీ దాసుగారు హరికథలు ఎందుకు మొదట్లోనో తెలియదు. తెలియజెప్పే వారూలేరు. కాని దక్షిణాపథంలో సంగీతంలో అంతవాడు ఇంత వరకూ పుట్టలేదు. త్యాగయ్య సంగీతంలో ప్రాథమికంగా తేలికగా చేసిన పనులు శ్రీ నారాయణదాసు అతిసమగ్రంగా సప్రమాణంగా పాఠంగా ప్రదర్శించి చూపాడు. మైసూరు సంగీత దుర్గంమీద దాడిచేసి ఛిన్నభిన్నంగా దాన్ని బగులగొట్టి ఆ మైసూరుతో బాటు దక్షిణాపథం అంతటా విజయవీథిలో తన జయపతాకం ఎదురులేని రీతిలో ఎగురువేసిన దెగ్గట్టి శ్రీ నారాయణదాసు."

ఒకప్పుడు సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు శ్రీ కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు మా తాతగార్ని దర్శించటానికి మాయింటికి వచ్చారు. ఆయన్ని చూడగానే శ్రీదాసుగారు ఆ ప్యా య ం గా "పంతోయ్ ! రా! రా !" అని పలుకరిస్తూ కూర్చో మన్నారు. శ్రీ శాస్త్రిగారు"చి త్తం చి ష్టం"అంటూ కూర్చుని చేతి సంచీలోంచి "సాహిత్యకల" అనే అచ్చు పుస్తకాన్ని తీసి శ్రీదాసుగారి కందించి "దీనిపై తమఅభిప్రాయం కావాలి" అన్నారు. సుమారు పాతిక సంవత్సరాల క్రితం జరిగిన సంఘ టన యిది - అప్పటిదాకా వచ్చిన ఆధునిక కవి త్వాన్ని, అటు శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రి, ఇటు శ్రీ శ్రీశ్రీ తో సహా ఆధునిక కవు లందర్నీ అతి కఠినంగా దుయ్యబడుతూ సోదాహరణంగా ప్రచు రించిన గ్రంథం అది-

శ్రీ దాసుగారు ఆ పుస్తకాన్ని అతిత్వరగా పుటలు తిరగవేస్తూ " సా హి త్య క ల !?" అని వ్యంగ్యంగా పలికి " కళపదో నిద్దపదో భేదం తెలి యని విమర్శకులున్న దేశంలో పాపం పిల్ల కవిత్వం చాలింది కాదేం?" అని ఒకసారి హుంకరించారు.

అప్పటికే శ్రీ శాస్త్రిగారు చాలవరకు నీరుగారి పోయి దానిపై తమ అభిప్రాయం " అం టూ జంకుగానే అడిగారు. " ఓ ! దానికేం? అందరికీ తెలిసేలాగే చెప్తానులే" అనేసి ఆరోజుపోస్టులోనే "పిచ్చికల సాహిత్యకల" అనే శీర్షికతో ఈ క్రింది రెండు పద్యాలూ కృష్ణాపత్రికకు పంపారు.

" పల్లెటూరి మాట ల్లువాడొక్కడు
వాని నట్టె దిట్టువాడొకండు
సిద్ధ కొఱుక నొకడు చెప్పుగొఱుకవొండు
వ్రాత కూత లిట్లు పచ్చిబూతు.

" తత్సమమా? తద్భవమా?
మన్నన్నలు లికెవ్వరనుచు మత్సరమతులై
యుత్సాహంబుచెడి విచి
కిత్సన్గుత్సితము వ్రాయఁగేలెటు వచ్చెన్ "

శ్రీదాసుగార్ని తనలాగే ఒక సనాతన వాదిగా భ్రమసిన శ్రీ సుబ్బయ్యశాస్త్రిగారు ఆ పద్యాలు చూచాక నిరాశ చెంది వుంటారు.

తెలుగుదేశంలో ఒకవర్గానికి కొంతకాలం చిన్న నిపాలా పనిచేసిన భావకవిత్వం ముమ్మరంగాప్రచా రంలో వున్నరోజులవి. దానికి సూత్రధర్శకులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. వీరి " కృష్ణపక్షం " అందటికీ తెలిసినదే గదా! ఈ భావకవిత్వాన్ని అతి నిశితంగా అతి సున్నితంగా వ్యం గ్యధోరణిలో విమ ర్శిస్తూ "శుక్లపక్షాన్ని" రచించినవారు శ్రీ అనంత పంతుల రామలింగస్వామిగారు. మానవుడిని ఉన్నత పథానికి తీసుకుపోయి అతడిలో నైతిక స్థాయి సచ్ఛీ లం ఉద్దీపనం కావించుటే ఉత్తమ కవితకు లక్ష్యం – అదే వినంలో కవిత్వా త్యుత్తమాలు నిర్వచిస్తూ అంగ్లంలో ఈ "శుక్లపక్షా" నికి ఒక సమగ్రమైన ఉపోద్ఘాతం కూడా సమకూర్చబడింది.

ఒకప్పుడు శ్రీ దాసుగారు భోంచేస్తున్న సమ యంలో పోస్టుజవాను "శుక్లపక్షం" అనే గ్రంథాన్ని తెచ్చియిచ్చాడు. దా న్ని మా తండ్రిగారయిన శ్రీ అప్పలనరసయ్యగారు చూస్తుంటే " ఏమిట్రా అది?" అన్నారు శ్రీదాసుగారు భోంచేస్తూ.

" శుక్లపక్షం " అని మానాయనగారు చెప్పారు. " ఎండవేళ వెన్నెలొచ్చిందిరా!; ఊఁకానీ " అని నవ్వుతూ " ఎవడ్రావాడు?" అన్నారు. కృతికర్త పేరు చెబుతూ మానాయనగారు ఆ గ్రంథంలోని " భావనాగుట్టం " "భావకవి " మొదలైనకొన్ని

శీర్షికల్లోని పద్యాలు చదివారు. వాటిని విని శ్రీదాసుగారు పగలబడినవ్వుతూ "అమ్మా! చంపే శాడురా!" అని మెచ్చుకొన్నారు హృదయపూర్వకంగా.

చార్వాకుని పేరు వింటే మయలపడిపోయినట్లే సాధారణంగా సనాతన పండితులు బాధపడుతూ వుంటారు. కాని అద్వైతసిద్ధి నందిన శ్రీదాసుగారికి చార్వాకుడు ప్రబోధించిన మానవతావాదం అంటే ఎంతో ఆసక్తి, మక్కువా వుండేవి.

ఒకసారి శ్రీరంగం నారాయణబాబు యింటికి ఇద్దరు ఆధునిక రచయితల్ని వెంటబెట్టుకొని మాయింటికి వచ్చాడు. వచ్చిన వాళ్ళంతా నమస్కరించి ఎదురుగా కూర్చున్నాక "ఏంరా? వీళ్ళెవర్రా?" అన్నారు శ్రీదాసుగారు నారాయణబాబుని ఉద్దేశించి. "వీళ్ళూ రచయితలు తాతా" అన్నాడు నారాయణబాబు చనువుగా. "రచయితలు! అమ్మా! చంపేసేవురా! తొండ ముదిరితే ఊసరివెల్లిలా ఈ రచయిత ముదిరితే కవి అవుతాడేమిట్రా?" అన్నారు.

అంతా ఓసారి నవ్వుకున్నాక "తాతా! చార్వాకుడంటే మీదగ్గర తెలుసుకోవాలని వచ్చాం." అన్నాడు నారాయణబాబు. "ప? ఎందుకు?" అన్నారు శ్రీదాసుగారు. "సంస్కృతంలాని మాకెలా చార్వాకతత్వం తెలుస్తుంది?" అన్నాడు బాబు. "మరెవర్ని అడగలేదూ?" అన్నారు దాసుగారు. 'నిజంచెప్పు' అన్నంత ధీమాగా. "మనో పనోపాధ్యాయ శ్రీరాయడి శాస్త్రిగార్ని అడిగాం. ఆయన చీదరించుకున్నారు. పరిగా చెప్పలేదు." అన్నాడుబాబు. "ఏంతెగులా? మొదట వాడి దగ్గర కెందుకెళ్ళావ్? అని చివాట్లేసి "చార్వాకుడు పేరు చదివితేనే మయలపడిపోతాం అనే ప్రిజుడిస్డ్ అండ్ జాండిస్డ్ నోషన్ను వున్న ఛాందసులకు చార్వాకుని యథార్థతత్వం అసలు అర్థమై చస్తుందిరా?" అంటూ పదినిముషాల్లో చార్వాక తత్వాన్ని వివరంగా చెప్పారు.

ఒకసారి శ్రీసెట్టి ఈశ్వరరావు మొదలైన అభ్యుదయ వాదులు వచ్చి" మీ అభిప్రాయంలో ఆదర్శసమాజం ఎట్లా వుండాలి?" అని అడగ్గా శ్రీదాసుగారు "ఆత్మవివేచనా, అంతర్ దృష్టి, సహనం సమభావం ఎవరికివాడు సాధించాలి. అప్పుడే ఆదర్శసమాజం నిర్మాణం చేయబడుతుందని నచ్చచెప్పేశారు.

శ్రీదాసుగారికి శిష్యవాత్సల్యం అపారం. క్రొత్తగా చేరే శిష్యులకు అన్నిరకాల సదుపాయాలూ శ్రీదాసుగారే సమకూర్చేవారు. సాయంత్రం సమయాల్లో రోడ్డుమీదే శిష్యులకు పాఠంచెబుతూ వాళ్ళచేత నాట్యంచేయిస్తూ వ్యాయంగా ఆడిపాడి చూపుతూ ఆరుగంటలకు ఇంటి దగ్గర బయలుదేరితే అధమం రెండుగంటలు పట్టేది ఆయన సిటీక్లబ్బుకో, శ్రీకమ్మ వెంకటేశం దొరగారి యింటికో చేరుకొనేసరికి. దార్లో ఒక చెప్పుల షాపు దగ్గర ఆగి దాని యజమానియైన సాయిబు గార్ని పిలిచి ఉర్దూభాషలో ఆయనతో అనర్గళంగా మాట్లాడుతూ ఓ శిష్యుణ్ణిచూపి—"వీడు నాకథ చెప్పుకోటానికి మనవూరొచ్చాడు. ఎండలో చాలా దూరం నడుస్తున్నాడు. వీడికో జోడుయియ్యి." అనేవాడు. "జీ! పండిత్‌జీ!" అంటూ ఆ షాపుయజమాని జోడు ఇచ్చేశేవాడు. అట్లాగే ఆకాశపు అప్పలస్వామి బట్టలదుకాణానికి వెళ్ళి యింకో శిష్యుడికి బట్టలు ఇప్పించేవారు.

ఏ శ్రీమంతుని యింటికో ఒక శిష్యుణ్ణి తీసుకుపోయి "ఏదిరా, నృత్యంచేస్తూ ఒకకీర్తన పాడరా!"

అని అడించి పాడించి శ్రీదాసుగారు ఆ శ్రీమంతునికేసి తిరిగి "విన్నావయ్యా సంగీతవిద్య అంటే ఎంత కష్టమో! తండ్రో, కాసో గడిస్తే తేరగా తినడం అనుకున్నా వేమిటి! వాడికి ఆ సత్రం మెతుకుల బలం చాలక నీరసిస్తున్నాడు. వాడు నాదగ్గర నేర్చుకున్నంత వరకూ నెలకొక పది రూపాయ లియ్యి. నీపేరుచెప్పి రోజుకో అర్ధసేరు పాలు క్రాగుతాడు" అని ఒక ఆర్డరు వేశేవారు. దాని కెంతవాడైనా సరేననాల్సిందే.

ఒకసారి ఒకశిష్యుడు జపంచేస్తుండటం శ్రీ దాసు గారి కంట బడింది. "ఒరే!" అని అతడ్ని పిలిచారు. వాడు లేవలేక లేవలేండా వుండలేక వుక్కిరిబిక్కిరవుతూ ఎలాగయితేనేం కొంత సేపటికి "చిత్తం" అన్నాడు. "ఏంరా! దేవుడు కన్పించాడా?" అన్నారు శ్రీదాసుగారు తీవ్రంగానే. దానికి గాభరాపడ్డ శిష్యుడు దె....దెదె అన్నాడు గాని మాట కాగా పెకిలిరాలేదు "ఏమిట్రా? దేవుడా? దెయ్యమా?" అంటూ ప్రశాంతంగానే "ఒరేయ్! ఎనభై యేళ్ళు దాటాయి నాకు. ఆ దేవుడు నల్లగా వుంటాడో పుల్లగావుంటాడో యింకా తెలియక క్రిందామీదా పడుతున్నాను. గుంటగాడిదవు నీ కెందుకురా వాతిగోల, నీవు చదివే విద్యలో సంపూర్ణంగా మనస్సును లగ్నంచెయ్యి." అని హితోపదేశం చేశారు.

శ్రీ దాసుగారి దృష్టిలో బొత్తుగా డబ్బుకి విలువలేదు. భోగం త్యాగం ఆయన నిత్యజీవితంలో కన్పడేవి, ఏక్రొత్తవీటివాడు వచ్చి గుమ్మం ముందు డప్పుకొట్టి "ధర్మప్రభువులు మావిద్య చూడాలి మాకడుపు నిండాలి అంటే శ్రీదాసుగా రేపని చేస్తున్నా లేచిపోయి వీధి బజారు పిట్టగోడమీద ఒకకాలుపెట్టి నిలువబడి వాడివిద్యచూచి "అద్భా! ఏవూర్రా మీది?" అని మెచ్చుకొని లోనికిపోయి ఐదురూపాయల నోటుతెచ్చి పడేశేవారు. ఆ నాటికి ఐదురూపాయలంటే అధమం అరబస్తా బియ్యం.

ఒకప్పుడు శ్రీ పేరి లక్ష్మీనారాయణశాస్త్రి గారిని బ్రిటిష్ ప్రభుత్వము సన్మానించు సభలో నామిత్రులు శ్రీ వాసా కృష్ణమూర్తిగారు వీణ వాయించారు. శ్రీ దాసుగారు ఆ కచ్చేరి విని మిక్కిలి సంతోషించి ఒకగంట కావటం తోచే వేదికమీదికి వెళ్ళి "ఈ గుంటడు చౌక పల్లవిని మాంచి పొంకంగా, బింకంగా, సొగసుగా వాయించాడు." అని చెప్పి శ్రీ కృష్ణమూర్తిని ఆశీర్వదించారు. తన శిష్యుడై వీణలో అంతటి పాండిత్యం సంపాదించిన, ఆశిరయ్యకు శ్రీ దాసుగారు "కళ్యాణదాసు" అను బిరుదము నిచ్చారు. ఈ ఆశిరయ్య గారిచే షణ్ముఖి శాళసహిత నాట్య ప్రదర్శన చేయించి గౌరవించుట ప్రశంసనీయము.

1988 లో శ్రీ దాసుగారు ఆంధ్రదినపత్రికలో "సంగీత సాహిత్యోభయ విద్వదాహ్వానము" అనే శీర్షికతో వ్యాసరూపంలో ఒక ప్రకటన చేశారు. "గాయకులు, వైణికులు, నర్తకులు" అనే త్రివిధ విభాగాల్లో కొన్ని విద్యా నిర్ధారిత బడినవి. ఒక సంవత్సరం గడువులో ఏ విద్యలో ఉత్తీర్ణులైనా 118 రూపాయల బహుమానము. ఒకే వ్యక్తికి మూడు విద్యలయందు ప్రతిభయున్నచో 118 రూపాయలూ, సువర్ణఘంటాకంకణము, కాక దిగ్విజయ చిహ్నంగా ఎడమకాలికి బంగారు గండ పెండెరం తొడుగబడుతుందని ఆ ప్రకటనకు సారాంశం.

శ్రీ దాసుగారు విసిరిన ఈ "విద్వదాహ్వానమును" తీవ్రముగా విమర్శించుచు బందరు నుండి శ్రీవారి నాగభూషణముగారు కృష్ణాపత్రికలో ఒక వ్యాసాన్ని ప్రచురించారు. దాంతో తెలుగు

దేశంలోని సంగీతలోకంలో ప్రళయ భీకరమైన సుడిగాలి రేగింది. శ్రీనాగభూషణంగారు తమ విమర్శలో డొంకతిరుగుడు సమాధానాలలో వ్యక్తి దూషణకు దిగజారి ఆ విద్యలన్నీ ఆయనొక్కడే ప్రదర్శించగలడనే అహంకారంతో ఈ ఆహ్వానం ప్రకటించాడు. నిజానికి ఆహ్వానం కాదు-సవాల్. ఆంధ్రసంగీతలోకం అంతా దీనికి తల ఒగ్గాల్సిందేనా? "ఉలిపికట్టె" అనే ధోరణిలో సాగింది విమర్శ.

దానిమీద బందరునుంచే ప్రముఖన్యాయవాది శ్రీదాసు గోవిందరావుగారు శ్రీ నాగభూషణం గారి విమర్శనుఖండిస్తూ "ఒరిజినల్ జీనియస్" అనే దాన్ని వెలికితీసి ప్రోత్సహిద్దామని ఆ ప్రకటనచేశారని, "చేతనైతే పందెం గెలుచుకోవాలి కాని శ్రీదాసుగారిని తూలనాడటం తుంటరితనం" అని కృష్ణాపత్రికలో ఒక వ్యాసాన్ని ప్రకటించారు. దానిపై "కె. యస్. ఆర్. అడ్వకేట్" అనే పొడి అక్షరాల సంతకంతో ఒక వ్యాసం వెలువడి ది. సంగీతజ్ఞుల వాదాల్లో న్యాయవాదులకేమి సంబంధం అని దాని సారాంశం. దానికి ఇంకొక న్యాయవాది శ్రీ కట్రా సూర్యనారాయణగారు సమాధానం రాస్తూ శ్రీదాసుగారి ప్రకటనపై శ్రీనాగభూషణం గారు చేసిన విమర్శ నీచమగు వ్యక్తిదూషణతో నిండిన దనియు వాగ్దానం వెంటనే శ్రీ దాసుగారిని తమూహిత వేడుకోటం మంచిదని స్పష్టీకరించారు. తరువాత ప్రసిద్ధవాగ్గేయకారకుడు శ్రీ పసుమర్తి కృష్ణమూర్తిగారు శ్రీనాగభూషణం గారి విమర్శ అసూయా పూరితమనియు శ్రీదాసుగారి ప్రతిభకు జోహార్లు చేయవలసినదే కాని ఈర్ష్యచెందిన ప్రయోజనం లేదని నిరూపిస్తూ "జనవాణి" యను పత్రికలో తమవ్యాసాన్ని ప్రచురించారు.

ఈ దుమారంలో 'రాజీ' చేద్దామనియత్నించే కావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి అభిప్రాయాన్ని సంగీత సాహిత్యవిద్వాన్ శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు తీవ్రంగా నిరసిస్తూ "ఏమిగుతో ఎలుకకు రాజీతగద"ని జనవాణిలో సమాధానం ప్రచురించారు.

ఇంత రభస జరుగుచున్నా శ్రీదాసుగారు తమకు కాముగా కలం పట్టి ఒక్క ముక్కకూడా వ్రాయలేదు సరికదా నోరెత్తి పల్లెత్తుమాటకూడా అనలేదు. "జనవాణి" సంపాదకులు శ్రీ ధర్మారావు నాయుడుగారు ఒక ప్రత్యేక విలేఖరిని శ్రీదాసుగారికడకు పంపి ఏమంటారో తెలిసికొని రమ్మని పంపారు. శ్రీదాసుగారు "ఎవడో గుంటడుపదో వాగుతే దానికి నా సమాధాన మేమిట్రా? బుద్ధిలేని పని - ఈసంగతే మీ ఎడిటర్‌కి చెప్పు." అని ఆ విలేఖర్నికసరి పంపించారు.

అంతట తెలుగు దేశంలోని సంగీత సాహిత్య విద్వాంసులు గుంటూరునందు 'అఖిలాంధ్ర గాయక మహాసభకు హాజరై గాయకసార్వభౌము శ్రీపారుపల్లి రామకృష్ణయ్యగారి అధ్యక్షతన శ్రీ నాగభూషణం గారి వ్రాతలనుఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. మఱియు శ్రీదాసుగారి ప్రకటనకు జోహార్లు అర్పించారు.

దీనితో శ్రీ నాగభూషణంగారి ఆట కట్టింది. ఇక మార్గాంతరంలేక "త్రాహి త్రాహి" అంటూకాళ్ళ బేరానికి దిగి "ఉపసంహారం" అంటూ సంస్కృతంలో తమూహితవేడుకొన్నారు. తమూపణ తెలుగులోనే వుండాలని కొందరు నిలవేస్తే శ్రీనాగభూషణం గారు తనకుమారుణ్ణి శ్రీదాసుగారికడకు "నానమస్కారాలు తెల్పమంటూ" పంపించారు. ఆ కథకేంగాని శ్రీదాసుగారు కారణ జన్ములు. వారిని మించిన సంగీత సాహిత్యకోవిదులు తెలుగునేలపై లేనేలేరని చెప్పటం సాహసోక్తికాదు. ✱

PACKING CASES, TIMBER SIZES AND WOODEN SCANTLINGS UP TO ANY QUANTITY
PLEASE CONTACT :

P. K. D. NAMBIAR

MANUFACTURER AND SUPPLIER OF
PACKING CASES AND TIMBER MATERIALS

ASRAMAM QUILON-2.

★

Suppliers to :

The Indian Leaf Tobacco Development Co. Ltd.,
The Imperial Tobacco Co. of India Ltd.,
The Vazir Sultan Tobacco Co Ltd.,
& other firms of repute.

ఆత్మత్యాగము

— శ్రీ "దీక్షితదాసు"

శ్రీ నారాయణదాస మహోశయుల దౌహిత్రునకు మసూరి తవిలినది. అతనిస్థితి జీవన్మరణ సంధ్యగాఁ బరిణమించినది. అతడే యిరువంగడములకు వంశాంకురము. దేవికిఁ దన్ను బలిదాన మొనర్చు కొని, మనుమని బ్రతికించుకొనుటకు, నీరాహోగముల వర్జించి, శ్రీదాసుగారు నిశ్చల భక్తితో నిరుపమానత్యాగ దీక్షతో, శ్రీకాత్యాయినీదేవి నిట్లు ప్రార్థించినారు.

సీ॥ నిన్ను పాసించి, యెన్నేఁగృతుల్ రచియించి
వేరోలగంబుల నోరుఁగలిగి;
ప్రతివాదులకును వాగ్బంధన మొనరించి
'అహామేవ' యంచు జయంబుఁ గంటి;
బహుభాషలన్ సార్వభౌమత్వ మందితి,
గండపెండెరము డొక్కాలఁ గొంటి;
ఖండాంతరఖ్యాతి గడనఁజేసితి; శిష్య
గణములకున్ జీఁగట్టనైతి;

గీ॥ కడచె నెన్నఁబదిరెండేండ్లకాల, మేను
కాటికిం గాలుసాచి, తికేటియాస, ?
వాడు దౌహిత్రుమననిమ్ము, నన్నుగొమ్ము
కల్పశాఖిసుఖవర్గ ! కనకదుర్గ ! 1.

కా॥ ఓహోగానము సల్పు మూర్ఖుఁడనుగానోయమ్మ! బుగ్వాణియే
కాహోటంబుగఁ జాటు జీవులఁదరింపంజేయఁగాఁ జాలుటన్
"దౌహిత్రఃకుతపస్తిలాఃయ" వెడి సూత్రం; కాత్మధర్మంబు వ్యా
మోహంబంచు నిరాకరింప నెటు లొప్పున్? దెవ్వవే శ్యామలా ! 2.

మ॥ మును నా జీవిత గాథ నెన్నఁడును మోమున్ సైతమున్ జూవఁబో
ని నిరాకారపుదైన్య, మెల్లెడఁద శాంతిన్ రూపఱన్ జేసి పు
మ్మని నన్నున్ భయదాకృతిన్ బొడమెనమ్మా! మేరువున్ గాలఁద
న్ని నాధైర్యము కాందిశీకదళఁబొందన్; బ్రోవవే శ్యామలా! 3

శా॥ నానాకష్టములన్ సహించుచుఁ, బ్రయాణంబం దసౌకర్యముల్
గానీ, భోజన భాజనాదివిధులన్ గన్పట్టు లోపంబులున్
గానీ, సైచుచు, దేశముం దిరిగి, రక్తంబోడ్చియార్జించు సై
సా, నాయొక్కనిపొట్టకేన? యడియాసం గొల్పకే శ్యామలా! 4

శా॥ ఎన్నాళ్ళైనదో రాలిపోయినది నన్నేకాకిగాఁ జేసి నా
పున్నెంపున్ మగనా; లెవండో తెలుపన్ మున్ముందె, "దౌహిత్రుఁడా
వన్నుం డయ్యో" నటంచు, నామె పరితాపంబందుఁ; నేఁబోయి, "వాఁ
డున్నాఁడాపదఁ దప్పి, దుఃఖపడ" కం చోదార్తునే; శ్యామలా! 5

శా॥ నామేనన్ నటియించు రక్తకణములో, నానాట యుష్మత్ప్రభా
వామోదామృత మాధురీగరిమ కావాసంబులై, యాస్తిక
ప్రామాణ్యంబున, నీపు తృప్తిఁడ, సంభావించు, రారమ్మ, త
ల్లీ! మారాడక అస్మదీప్సితముఁ జెల్లింపన్ దగున్; శ్యామలా! 6

మ॥ కల దీరీతిఁ బ్రతీతి; "దాసునకు శ్రీకాళ్యాయనీదేవి క
న్నుల నర్తించుచుఁ దోడుబల్కు" ననిఁ; దొన్నోమార్లు నేవింటి; నెం
దులకై పుట్టెనొ యంతమూట జగమందున్! నీవు సుద్యాంచితం
బెలమిన్ దీర్చ సమర్థనీయమగుఁ గాదే యద్ది? కామేశ్వరీ! 7

ఉ॥ కోరినయట్ల దాసుని యకుంఠిత భక్తికిమెచ్చి మృత్యువున్
జేరఁగనీక యున్మని విచిత్రగతిన్ బ్రదికించెఁ; దాతకా
దారుణహార్ద్య మచ్చువడ, దక్షిణ మైహికబంధములో తెగన్
స్థిరదుదారమూర్తి యయి, స్వర్గసుఖంబు ఘటించె నంబయున్. 8

What does one associate with a Bank?

— *Safety & Security* —

Add to this SPEED and SURETY and you now have

Southern Shipping Corporation Private Limited

SHIPPING, CLEARING AND FORWARDING AGENTS

Post Box No. 32, KAKINDA

AGENTS :

YUGOSLAV LINE

Telegrams : "SOUTHSHIP"

Telephone : 218

We are here to see to your exports to the Far East.
Our name Spells Safety, Security, Speed & Surety.

★

Agents for :

JUGOSLAVENSKA LINIJSKA PLOVIDBA

(YUGOSLAV LINE)

RIJEKA YUGOSLAVIA.

Maintaining regular monthly service to Penang, Singapore, Hongkong and Main Japanese Ports, With modern fast vessels.

సరస్వతీ మూర్తి

— పి. గణపతిశాస్త్రి

ఇది చిరకాలంక్రితం జరిగిన సంఘటన. అప్పుడు నేను "విజయనగర మహారాజా సంస్కృత కళాశాలలో చదువుకుంటున్నాను.

ఒకనాటి ఉదయం నడిరోడ్డుమీద బలిష్ఠమ్మకి ఒకరు నడుస్తూ నడుస్తూ తటాలున ఆగి చేతులతో తాళంవేసి అలాగేనిలుచుండి పోయారు. ఆయన వెనక అయిదారుగురు శిష్యులు ఆ తాళం గమనించి అనుసరించి చుట్టూరా ఎంతో భయభక్తులతో నిలబడ్డారు. వారాయన నోటినుండి వెలువడుతున్న ప్రత్యుత్తరము బహుశ్రద్ధగా ఆలకిస్తున్నారు.

"ఎవరాయన?"

నేను కొంచెం దగ్గరకి వెళ్ళి నాపక్కనే నిలుచున్న ఒక వెద్దమనిషిని అడిగాను.

"ఆయనే నారాయణదాసుగారు! మీరాయన నెప్పుడు ఇంతకుమునుపు చూడలేదా?"

ఆయన ఎంతో ఆశ్చర్యపడి అడిగారు.

ఇది జరిగి దరిదరిగా నలభై సంవత్సరాలు కావస్తూంది. అంతకు మునుపు నారాయణదాసుగారి కీర్తి హరికథలద్వారా ఆంధ్రదేశంలోనే కాక యావద్భారత దేశంలోను వ్యాపించింది. ఆనాటికే ఆ మహనీయుని శిష్య ప్రశిష్యులెందరో నారాయణదాస శిష్యులమని గర్విస్తూ మన పల్లె పట్టులలో పట్టణాలలో సుప్రసిద్ధులయినారు.

ఆ రోజులలో విజయనగరంలో ఒక సంపన్నుల ఇంటనాకు వారాయణదాసుగారి "రుక్మిణీకల్యాణం హరికథ" వినే మహాదృష్టం కలిగింది. నారాయణదాసుగారి ముఖతః అనర్గళంగా ప్రవహించిన హరికథా తరంగిణిలో ఓలలాడిన వారికి దానిని గూర్చి ఎంతగా అభివర్ణించినా అది న్యూనోక్తి మాత్రమే అనిపిస్తుంది.

అజ్జాడాది భట్ట నృత్యస గీతాది కళలలోనేకాదు సంస్కృతాంధ్రాంగ్లాలలో, ఇంకా పర్షియన్, ఉర్దూ మొదలయిన ఇతర భాషలలో మహావిద్వాంసులు.

తర్క వ్యాకరణాలలో, ధర్మ శాస్త్రంలో, మీమాంసాశాస్త్రంలో, వేదాంతంలో వీను మిగిలిన మహామనీషి. అనేక విషయాలలో ఆయన వ్రాసిన అసంఖ్యాక గ్రంథాలు పరిశీలించిన వారికి ఇన్ని శాస్త్రాలలో ఈయన ఇంతటి ఘనవైదుష్యం ఎట్లు గడించుకున్నారా? అని ఆశ్చర్యం కలుగుతుంది. నారాయణదాసుగారు తెలుగునాట హరికథా పితా మహులుగానే, సంగీత విద్వాంసులు గానే గాయక శిఖామణులు గానే సుప్రసిద్ధులు. కాని తర్క వ్యాకరణాది శాస్త్రాలలో ఆయన అఖండ విద్వాంసులని గుర్తించిన వారెంతో మంది లేరు. అసంఖ్యాకంగా ఉన్న ఆయన గ్రంథాలలో కొన్ని నేటికీ అముద్రితాలుగానే ఉండిపోయాయి! నారాయణదాస కృతులన్నీ సంపుటాలుగాసంపూర్ణంగా వెలువడే భాగ్యం మన కెన్నటికి కలుగుతుందో తెలియదు!

నా విజయనగర విద్యాభ్యాస కాలంలో నారాయణ దాసుగారు మహారాజా సంగీత కళాశాలలో

పతానాచార్యులు. ఒకనాటి సాయంకాలం ఆయన ఆకళాశాలలో ఒక గొప్పసభ ఏర్పాటు చేశారు. దానికి దివాన్ మొదలయిన ప్రముఖులెందరో విచ్చేశారు. ఆ నాడాయన తమ శిష్యులచేత వీణలమీద సామవేదం వినిపించి సభ్యుల నందరిని ఆనంద తన్మయంలో ఓలలాడించారు.

"అలనాటి రావణాసురుడు సామవేద గానంలో శంకరుణ్ణి మెప్పించాడు. నేనీనాడు సామవేదం స్వరపరిచి మీకందరికి వినిపిస్తున్నాను." అన్నారు తమగంభీరమైన గొంతెత్తి.

నారాయణ దాసుగారు వారికథకులే కాక కండగలిగిన కైతలు, కావ్యాలు విశేషంగా వించిన కవీశ్వరులు. వారి "ఒమరు ఖయ్యాం" బహు భాషానువాద సంపుటి పరిశీలించిన వారికి వారిబహుభాషావైదుష్యం మహోన్నతంగా లిగిస్తుంది.

వారికథా పితామహునిది ఎరుపువన్నె మీరిన చామనచాయ. కండలు తేరిన బలిష్ఠమయిన గంభీరాకృతి. ఆయనవారికథలలో "శంభో" అని గొంతెత్తి నపుడు సభలో స్తంభాలు ఒమ్మని మారు పలికేవి!

నారాయణదాసు లయబ్రహ్మ విసుదాంకితులై మైసూరు మొదలయిన సంస్థానాలలో మహారాజుల మన్ననలందుకున్నారు. కొమ్ములు తిరిగిన మదపు టేనుగులవంటి సంగీతాది విద్వాంసుల చేత ఔనా ననిపించుకున్నారు. ఆయన మహోద్యోగి, దేవేంద్ర భోగి. నేటికీ వింత వింత కథలలో వెలుగొందుతున్న విఖ్యాత విశదకీర్తి. ఆంధ్రజాతి నిండుగుండెలో అజరామరంగా నిలిచిన అపరసరస్వతీమూర్తి. ★

సదా హస్తం బీడీలనే వాడండి!



మా తాతయ్య మధురస్మృతులు

— శ్రీమతి కె. యస్. దేవి

మా తాతయ్యకి నామీద అమితమైన ప్రేమ. అసలాయన రోజూలేస్తూనే క్రిందకి చూస్తూ మేడ మెట్లుదిగి చివరి మెట్టుపైనుండి నన్ను "శ్యామల దేవీ" అంటూ పిలిచేవారు. నేవెళ్ళి చూడగానే "నాయమ్మ, నాయమ్మ" అంటూ నాతోదిగివచ్చే వారు. నెలపొడుపునాటి సాయంత్రం పైకువెళ్ళ బోయేముందు నన్నుపిల్చుకుని డాబాపైకి తీసి కెళ్ళి యింక చంద్రరేఖకోసం నిరీక్షిస్తూ "అల్లంటు చూడు నాయనా. యిటుచూడమ్మా అంటూనే చూపించగానే" ఆ, అంటూ చంద్రరేఖను చూసిన వెంటనే నాముఖం చూసి పద, నాయన్నాయన, అంటూదిగి పైకువెళ్ళి పోయేవారు. ఇంకతను యే వూరు బయలుదేరుతున్నా బయలుదేరే ముందుగా నన్ను చేరబిలిచి నాకేసిచూసి "ఓసి, నాతల్లీ" అని బయలుదేరటం ఆయన ముఖ్యమైన అలవాటు. యెప్పుడు తలంటుకున్నా స్నానంముగిసిన వెంటనే ముందు సూర్యుణ్ణిచూసి నన్ను చూడాలి.

నాబాల్యంలో నేను ఒకసారి డాబాపైన మీమీద అభోగివర్ణం సాధకం చేస్తూవుండగా ఆయన షికారు బయలు దెరటానికి మేడదిగుతూ నాదగ్గర కొచ్చి "యేది వీణతో కలిపిపాడు నాయనా" అన్నారు. వెంటనే నేను మెల్లగా పాడాను. విని మరేమీ నాతో అనకుండా వెళ్ళిపోయేరు. వెంటనే అమ్మా! అంటూ కూతుర్ని పెద్దకేకతో పిలిచి ఆమెతో "శ్యామలమ్మ దేవతా అంశ నాయనా, కాకపోతే ఆ రాగంలో ఆగాత్రం అంతస్వరస్థానంలో పడదు అన్నారట. నా పాటవిన్న వెంటనేవెళ్ళి అమ్మని పెద్దకేకేసి పిల్చిన కారణం యేమై వుంటుందా అని ఆమెని నేను తరువాత ప్రశ్నించగా యిల్లాఅన్నారంటూ చెప్పింది. చివరిదశలో ఆయన తెనిగించిన "లలితా సహస్రం" నాకు నేర్పాలని సంకల్పించి శ్లోకాలన్నీ నాచేతవ్రాయించి వర్ణించ మని రోజూ మధ్యాహ్నం తాను నిద్రబోయే ముందు అప్పచెప్పించుకుంటూ అర్థం చెప్పేవారు. " నువ్వు యీ "లలితాసహస్రం" చదువునాయనా నీకు సమస్త సౌభాగ్యాలు కలుగుతాయి," అంటూ యెప్పుడూ ఆశీర్వదిస్తూ వుండేవారు. నే చదువుతూ వుండగా చూసినప్పుడు "నాయనా! స్త్రీకి గృహ నిర్వహణ బిడ్డలపోషణ ముఖ్యం" అనేవారు. వారి ఆశయసిద్ధి వల్లనే అన్నట్లు నేను ముఖ్యంగా అదే తీసికోటంవల్ల నాకు కళల యందు యెంత ఆసక్తి వున్నా తగినకృషిలేక రాణింపలేదు. ఆయనకి నాయందుండే అపారప్రేమని తల్చుకున్నప్పుడు కళ్లుచెమర్చకుండా వుండవు. ఆయన దివినుండి భువికితెంచిన వాణి అపరావతారం. ఆయన్ని కీర్తించ మనమెంతవారం? ఆయన యెల్లప్పుడు మన హృదయాల్లో మెరిసే ధ్రువతార.

శ్రీ నారాయణదాసుగారు, శ్రీవారి హరికథా యక్షగాన ప్రబంధములు

— శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి

"హరికథ" అనే పేరువించే, శ్రీ నారాయణ దాసుగారూ," శ్రీ "నారాయణ దాసుగారు" అనే పేరువించే, "హరికథా" ఆంధ్రప్రదేశంలో వెంటనే స్మరిస్తాయి. హరికథా రచనవల్లనూ, హరికథా ప్రయోగమువల్లనూ, శ్రీదాసుగారి వలె అఖండ ప్రఖ్యాతిని పొందినవారు-వేరొకరు కనిపించరు.

కనుకనే "దాసుగారు" అనేసరికి, ఆంధ్రలో శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారే కనిపిస్తారు. శ్రీహరిదాస, భాగవతారులలో. శ్రీ దాసుగారి కంటె ముందున్న వారు గాని, వెనుకవచ్చిన వారుగాని ఆ మహాప్రతిభాశాలిని అందుకోలేదనడం అతిశయోక్తి కాదు.

"హరికథ" అనేకావ్య ప్రభేదము-దేనిపరిణామం? ఇది యెప్పుడు వ్యాప్తిపొందినది? అనే విషయాన్ని చెప్పుటకు-దానిమూల పరిణామమును సంగ్రహంగా చెప్పి, తరువాత శ్రీదాసు ప్రతిభను గుణించి, శ్రీవారి శ్రీకృతులను గురించి యీ వ్యాసంలో ముచ్చటిస్తాను.

పల్లెసీమలలో యీనాటికీ "జక్కులోళ్లపదాలు" "జక్కులోళ్లపాట." అనే వ్యవహారమూ, వాటిని పాడేవారూ, నిలిచి ఉన్నారు. అయితే యిప్పుడు యీ జక్కులపాటలు పాడేవారు-జక్కుల జాతికి సంబంధించిన వాళ్లుగా తోచరు. ఈనాటికీ మిగిలి ఉన్న యీజక్కులపాటలు-ఏనాటివో సరిగాచెప్పడం సాధ్యపడే విషయం కాదు.

చాలా ప్రాచీనకాలంలో దేవతోని విశేషులయిన యతుల వేషములు ధరించి, "ఆ యతులే వీరు" అని తోచేలాగున, తారస్థాయిలో మనోజ్ఞంగా, ఆడుతూ, పాడుతూ, ప్రజాసామాన్యమును రంజింపచేసే "జాతి" యేదో ఉండేది. యతుల వేషాలను ధరించే యీ జాతి వారిని ప్రజలు-యతి శబ్దభవమైన జక్కుల పదంతో "జక్కులశాళు" అని పేర్కొనడం పరిపాటి అయింది. "జక్కుల" అనే శబ్దం-యతిశబ్దభవ మనడంలో సందేహము లేదు. శివుడు "జక్కులజోని చెలికాడు" అని పేర్కొన బడ్డాడు గదా! ఈ జక్కులపాటకు సంస్కృతీ కరణమే యతిగానము.

ఆ ప్రాచీనకాలంలో, ఈ యతిగానాలు, ప్రక్క వాద్యాల సహాయంతో ఒకే వ్యక్తిచేత పాడబడేవని విమర్శకు లూహిస్తున్నారు. ఇవి కథా విధానంతో కూడిన సంగీత నృత్య నాట్యాభినయ రూపకృతులు. ఇవి యేవీ-యిప్పుడు మనకు గ్రంథరూపంలో లభించడంలేదు. వీటిని, ఒకేవ్యక్తి వంతపాటకుల సహాయంతో కూడాపాడి ఉండవచ్చును. జంగాలు అనే జాతివారు చెప్పే జంగం కథలుకూడా యిటు వంటివే, ఆకాలంలో ఉన్నట్లు తెలుస్తూన్నది. "ఈనాడుకాగా ప్రచారంలోఉన్న బుల్లికథలు-ఆ జంగంకథల పరిణామాలే అయిఉండు" నని విమర్శకు లూహిస్తున్నారు. జంగంకథలు, జక్కుల పాటలు, అనేవాటిలో ఏవిమొదటివో నిర్ణయించడం కష్టం. శ్రీనాథమహాకవి రచనలవల్లనూ, శ్రీపాల్కురికి సోమనాథాదుల రచనలవల్లనూ, 18 వ శతాబ్దమునకే ఈజక్కుల పాటలనే యతిగానాలు-నాగరక ప్రజామోదాన్ని పొందినట్లు స్పష్టపడుతున్నది.

క్రీ. శ 14వ శతాబ్దంలోనూ, 15వ శతాబ్దంలోనూ, ఉన్న ఆంధ్రమహాకవులుగాని, తరువాత 16.17,18 శతాబ్దాలలో ఉన్న మహాకవులుగాని భరతముని ప్రభృతులచేత చెప్పబడినవీ, శ్రీ భాసకాళిదాసాదులచేత రచింపబడినవీ, అయిన సంస్కృత రూపకములలో, మార్గ రూపకములను గాని, దేశ రూపకములనుగాని, తెనిగించక పోవడానికి-ఈజక్కుల కథలయొక్కయూ వాటి పరిణామ రూపాలయిన నాగరక యక్షగానముల యొక్కయూ ప్రాబల్యమే కారణమని తోస్తూంది.

క్రీ. శ. 15వ శతాబ్దము ముగిసేసరికి, ఏకవ్యక్తి ప్రదర్శితమైన యక్షగానం-బహువ్యక్తి ప్రదర్శనమైన యక్షగానముగామారి, రాజాదరణాన్ని కూడా పొంది, ఉత్తమనాట్యస్థాయినీ, సాహిత్యస్థాయినీ సమీపిస్తూఉన్నట్లు విమర్శకు లూహిస్తున్నారు. ఈకాలంలోనే "ప్రోలుగంటి చెన్నకారి" అనే మహాకవి "జక్కులకథ" (యక్షగానము) చెప్పి, సాళ్వ నరసింగరాయలచేత, అగ్రహారములు బహుమతిగా పొందినట్లు తెలుస్తూన్నది. క్రీ. శ. 16వ శతాబ్దంలోనే రూపకలక్షణాలను సంతరించుకొన్న యీ యక్షగానము 17వ శతాబ్దములో క్రొంగ్రొత్త మెఱుగులను దిద్దుకొని, శ్రవ్య, దృశ్య కావ్య లక్షణాలను సంఘటించుకొని, దేశినాటక రూపమైన యక్షగానమైనట్లు స్పష్టపడుతూన్నది తంజావూరు రాజ్యమును క్రీ శ. 1614 నుంచీ పరిపాలించిన రఘునాథ నాయకుని కాలంలోను 1633 నుంచి 1673 వఱకు దానినే పరిపాలించిన రాఘవనాయకుని కాలంలోను. ఉదాత్త సంగీత నాట్య నృత్య ప్రదర్శనమునకు వీలిచ్చేవీ, నాగరక జనరంజకములైనవీ అయిన నాటకరూప యక్షగానములు రచించబడి ప్రదర్శించబడినవి.

ఆనాడు తంజావూరు కొలువుకూటము కారదా నాట్య మందిరమైనది. వాగ్గేయకారులయిన యెందరో మహాకవులు వాగ్గేయకారిణులైన ఎందరో కవయిత్రులూ, గాయకీ గాయకులూ, నర్తకీ నర్తకులూ, నటీనటులూ, తంజావూరుసంస్థానంలోనూ, మధుర సంస్థానంలోనూ, మైసూరు విజయనగర సంస్థానాలలోనూ, సంగీత, నృత్య నాట్యకారతిని, ఆరాధించేరు.

నాటకరూపమైన ఈయక్షగానమునకు మృత్యుంజయవిలాసకర్త అయిన గోగులపాటి కూర్మనాథ మహాకవి, పంతుల బ్రహ్మదేవకవి, మొదలయిన వారు, కొంతవఱకు శ్రవ్య కావ్య లక్షణాలను చేర్చి, దీనిని, ఆధునికమైన హరికథ వంటి దానినిగా చేసిరి. "స్వాతితిరునాళ్" అనే తిరువాన్‌కూరు మహారాజు సువాసిన్యాష్టి సంప్రదాయములో ఉన్న హరికథను, సంస్కృతములో- మొట్ట మొదట రచించెను.

ఆంధ్రదేశములో పుట్టిన హరికథలు—మహారాష్ట్ర హరికథలను అనుసరించినవి కావు. "ఆంధ్ర దేశములో పుట్టిన యక్షగానముల రూపాంతరములే యీ హరికథలు" అనేది నిర్వివాదమైన విషయం. మునిపల్లి సుబ్రహ్మణ్యకవి రచించిన అధ్యాత్మరామాయణము ఒకవిధంగా హరికథ అని చెప్పవచ్చును. శ్రీనారాయణదాసుగారుకూడా అంగీకరించి ఉన్నారు. కాని హరికథారూప యక్షగాన ప్రబంధలక్షణములు - దానిలో సమగ్రముగా కనిపించవు. తరువాత వచ్చిన హరికథలలో కాళహస్తి నారాయణకవి రచించిన మోక్షగుండ రామాయణము హరికథగా వేర్కొన బడ్డది. కాని అది—సర్వాంగలక్షణ లక్షితమైన హరికథా యక్షగాన ప్రబంధముకాదు. 19వశతాబ్దము చివరను

సర్వాంగ లక్షణ లక్షితమైన హరికథారూప యక్ష గానప్రబంధము-శ్రీదాసుగారిచేతనే రూపొందించ బడి ప్రదర్శించబడింది, వ్యాప్తిలోనికి వచ్చింది. శ్రీనారాయణదాస నిర్వచనాన్నిబట్టి, హరికథా యక్షగానమూ అనేవి వేరుకావు. తాను రచించి, ప్రదర్శిస్తూ వున్న హరికథలన్నీ—"యక్షగాన ప్రబంధములే" అని శ్రీదాసుగారు—అ బరీషు యక్షగాన ప్రబంధరూపహరికథా పీఠికలోనూ, ప్రహ్లాదచరిత్ర హరికథాపీఠికలోనూ, మఱికొన్నిటిలోనూ, స్పష్టముగా చెప్పిఉన్నారు. అంతేగాదు యక్షగాన ప్రబంధ లక్షణాన్నికూడ వివరించి చెప్పినారు. హరికథలనేవి-"ఏకవ్యక్తి ప్రదర్శితములయిన సంగీత నృత్య నాట్యాభినయ రూప ప్రబంధాలు" అని పేర్కొన్నవారు-శ్రీనారాయణదాసుగారే కాని వేరొకరుకారు,

"హరికథ" అనేకృతి - కేవల పద్యకావ్యము కాదు. కేవలగద్యకావ్యమూకాదు. త్రిత్రయ్యపదాల వంటి కేవలశ్లోకగారపద యుక్తకావ్యమూ కాదు. త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షిత, శ్యామశాస్త్రుల కీర్తనలవంటి కేవల భక్తిగేయములు గల కృతి కూడాకాదు. అధ్యాత్మరామాయణం వంటి ఏక కథాసూత్ర నిబద్ధకీర్తనలుగల గేయకావ్యమూకాదు. కేవలమనుచరిత్రాదులవంటి శ్రవ్యకావ్యమూకాదు. కేవల దృశ్యకావ్యమైన నాటకమూకాదు. జయదేవుని గీత గోవిందమువంటి, సంగీతనృత్యప్రబంధము కూడాకాదు. తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనములవంటి గేయ ప్రబంధమూ కాదు. అయితే "హరికథ" అనేది యేది? వీటి అన్నిటి యొక్క సమ్మేళనమూ. శ్రీనారాయణదాసుగారే గజేంద్రమోక్షణ హరికథోపోద్ఘాతంలో ఈలా గున చెప్పి ఉన్నారు.

"(శ్రవ్య కావ్య దృశ్య) రూపక సామాన్య లక్షణయుక్తమై, పద, పద్య, గద్యాత్మకమగు యక్షగాన ప్రబంధము—ఉత్తమకవితావధి" యని వేరే నొక్కివక్కాణి పనేల?"

"యక్షగానప్రబంధములు" అనబడే హరికథలు శ్రవ్యకావ్య లక్షణములైన పద్యములు, గద్యములు, గలిగి యుండవలెను. వాటిలో ఉండే, నగరార్ణవశైలాది వర్ణనలవంటి వర్ణనములుకూడ కలిగి ఉండవలెను. అభిజ్ఞానశాకుంతలము మొదలైనమార్గ, రూపకాలలో ఉండే, చతుర్విధాభినయరూప నాట్యమూ, దేశి సంగీత రూపకాలలో ఉండే, పదార్థాభినయ రూప నృత్యమూ, ప్రధానమైన ఒక కథా, ఉండవలెను. — గీతప్రబంధములలో ఉండే కీర్తనల వంటి కీర్తనలు ఉండవలెను. ప్రధానకథోపకథలయినవీ, నీతి ధర్మప్రబోధకములయినవీ: మనోరంజనము కలిగించేవీ, అయిన చిన్నకథలుకూడా ఉండవలెను. వీటి ఆర్థములు చెపుతూ, వీటియందు హరిభక్తిని ఉపన్యసించవలెను. భగవత్కథలే వీటియందు ప్రధానముగా ఉండవలెను. లేదా, భగవద్భక్తులైన ధర్మాత్ముల చరిత్రము లుండవలెను. ఇవి - దృశ్యకావ్యశ్రవ్యకావ్యలక్షణములు రెండింటిని కలిగి ఉన్న యక్షగాన ప్రబంధములే, అయినప్పటికీ, వీటియందు హరిభక్తి ఉపన్యసింపబడడం వల్ల, వీటికి "హరికథలు" అనే పేరు వాడుకలో వచ్చినది.

రూపకలక్షణమూ, ఆంధ్రప్రబంధ లక్షణమూ, కలిగి ఉండడంవల వీటికి "యక్షగాన ప్రబంధములు" అనే పేరు వచ్చింది. "యక్షగాన ప్రబంధము" అనే ఈపేరు - శ్రీదాసుగారికి ముందున్న వాగ్గేయకారులు-ఎవరూ వాడినట్లు కనిపించదు.

"యక్షగాన ప్రబంధాన్ని ప్రదర్శించే వ్యక్తి శంఖారావమువంటి కంఠధ్వనిని కలిగి ఉండవలెను.

దానిని కాగా పూరించవలెను. (ధ్వని-నాభిస్థానము నుంచికూడా రావలెను) గళధ్వని - భ్రుకుటిలో లీనంకావలెను. ప్రదర్శించేవాడు-లయనీ కాళాన్ని కూడా తెలిసి, కాళం తప్పకుండా పాడవలెను. మేళకర్తలయిన రాగాలను, జన్యరాగాలనూ, శాస్త్రీయం గానూ, ప్రయోగ యోగ్యంగానూ, పాడాలి. కాలము తెలిసి, జాతిమూర్ఛనలతో బంతులను ఎగరవేసినట్లు స్వరాలనుపాడాలి. అనేక దేశాలలో హరికథలు ప్రదర్శించవలెనంచే- ఆయా భాషలుకూడా వచ్చిఉండాలి. అర్థం చెప్పాలి. పీటలో, హరిభక్తిని ఉపన్యసిస్తూ ఉండాలి. పండితులనూ, పామరులనూకూడా రంజింప జేయాలి." ఇది—శ్రీదాసుగారు చెప్పిన - యక్షగాన ప్రబంధ హరికథా ప్రదర్శనవిధానము.

వాకు తెలిసినమట్టుకు దీనితో (అంబరీషచరిత్రముతో) యక్షగానముల కుదాహరణములుగా పది విరచించి నాడను! అని, అంబరీష చరిత్రములోని ఉపోద్ఘాతములో శ్రీ దాసుగారు చెప్పడంవల్ల, శ్రీ వారు రచించిన హరికథలన్నీ – "యక్షగాన ప్రబంధములే" అని తెలుసుకోవలసి ఉంటుంది. ఇందులో సంశయములేదు. శ్రీనారాయణదాస విరచితములయిన యక్షగాన హరికథలు అచ్చు పడినవి పన్నెండు. అందులో ఒకటి సంస్కృత యక్షగాన ప్రబంధము.

ఇవి - వాటి పేర్లు,

1 శ్రీహరికథామృతము. (సంస్కృతము) (2) జానకీశపథము, (3) రుక్మిణీకల్యాణము, (4) మార్కండేయ చరిత్రము (5) హరిశ్చంద్రోపాఖ్యానము (6) సావిత్రి చరిత్రము (7) అంబరీషోపాఖ్యానము (8) భీష్మచరిత్రము (9) గజేంద్రమోక్షణము (10) ప్రహ్లాద చరిత్రము 11 యక్షగాన రామాయణము (12) గౌరమ్మపెండ్లి.

(నాటుతెలుగు)

శ్రీ విజయనగర సంస్థానాధీశ్వరులూ, కవి పండిత పోషకులూ, మహావిద్వాంసులూ, ఆంధ్రభోజులూ, అయిన శ్రీమదానంద గజపతి మహారాజావారు–జీవించి ఉన్నప్పటికే, శ్రీకృష్ణజననము అనే సంస్కృత యక్షగాన ప్రబంధ హరికథనూ, హరిశ్చంద్రోపాఖ్యానమునూ, ప్రహ్లాదచరిత్రమునూ, రుక్మిణీకల్యాణమునూ, గజేంద్రమోక్షణమునూ కూడా రచించినట్లు, గజేంద్రమోక్షణము యొక్క తొలిముద్రణ ప్రతివల్ల తెలుస్తూఉన్నది దీనియందే శ్రీ మదానంద గజపతీంద్రుల ప్రశంసతోకూడిన విజయనగర వర్ణన యీలాగున్నది.

సీ॥ తరచుగనల్లి కామరతంపరగఁ
జివురించెడు విద్దెల మించునెద్ది ?
సముదగ జేంద్రాశ్వ సంపదనలరారి,
విజయరామ విభూతి పెంచునెద్ది ?
సంతత రత్న కాంచనముల వీసిల్లి
నెరినల కారేఁ డించునెద్ది?
"ఆనంద" పరవళంబై జగన్నాథ
వీక్షణమున నభిన్నద్దిఁ గాంచునెద్ది?

గీ॥ కోట పేటలకును, బూవుఁ దోటలకును
నీటుబోటుల కతిచిత్ర నాటకముల,
కాటపాటల కుద్యోగి కూటములకు
నాటపట్టెద్ది? అవ్విజయనగరమిది.

గీ॥ తొల్లి గజపతిఁ బ్రోచుట తెల్లమనుచు
పెల్లజనములు వెలుఁగంగ నిచట వెలసి।
కరుణతోడుత నానంద గజపతీంద్రుఁ
కాలనముసేయు వేణుగోపాలమూర్తి.

Phone : Trichur 936.

When you are again in the market of

Wooden packing cases

PLEASE CONTACT

M. T. RAPPAI,

TIMBER MERCHANT,

Packing cases manufacture-A Speciality.

Post Box No. 19,

OLLUR

(Kerala State.)

శ్రీ దాసుగారు మైసూరులో సంగీత ప్రదర్శనమూ, హరికథాప్రదర్శనమూ, అసమానంగాజరిపి అఖండ సమ్మానము పొంది, విజయనగరము వచ్చిన పిమ్మట శ్రీమదానందగజపతిమహారాజు సమ్మానమును పొంది ఆస్థానవండితులై నట్లుతెలుస్తూన్న ది. శ్రీదాసుగారు రచించిన, హరికథారూప యక్ష గాన ప్రబంధములు శ్రీకాలాజీదాస, పరిమిసుబ్ర హ్మణ్య దాస ప్రభృతుల హరికథాయక్షగానప్రబంధ ములకు మార్గదర్శకము లయినవి. ఆంధ్రదేశము లో ప్రఖ్యాతి పొందిన హరిదాసులు (భాగవతారులు) శ్రీదాసుగారికి శిష్యులో, ప్రశిష్యులో అయి ఉన్నారు. హరికథా వాఙ్మయ ప్రాచుర్యానికీ, హరికథాప్రదర్శన నైపుణ్యానికీ, మూలపురుషులు శ్రీనారాయణ దాసుగారే అయి ఉన్నారు.

కనకనే-వీరు

"హరికథా పితామహా" బిరుదానికి సర్వవిధ ములచేతా పాత్రులయేరు. వీరి శిష్యులు – ఆంధ్ర ప్రదేశమంతటా వ్యాపించి యున్నారు, కీ. శే. వాయవేయాలు–సుబ్బయ్యదాసాదులు కొండఱు కీర్తిశేషులయేరు. శ్రీనారాయణదాస ప్రతిభ - అనన్యసాధారణమూ, అప్రతిహతమూ అపూ ర్వమూ, అత్యద్భుతమూ. అనడంలో అతిశయోక్తి లేదు.

"వీరు మహాకవి గాయక నటనర్తక శిరోమణులు" అనే విషయం - సామాన్య జనానికి సరిగా తెలీదు. ఇన్ని ప్రజ్ఞలుగలవారు - ఆంధ్రదేశంలో వేరొకరు లేరనడం సాహసంకాదు.

పదార్థాభినయరూపమైన నృత్యములోనూ, వాక్యార్థాభినయరూపమైన వాట్యములోనూ, సాటి లేని మేటి నేర్పుగల యీ మహావాగ్గేయకారుడు- త్రిస్థాయిగమకములతో, రాగాలాపన నైపుణితో, కొండలను మాటుమ్రోగించే, సుస్నిగ్ధదేవదత్త శంఖారావ రమ్యకంఠస్వరముతో, నవనవరసమూర్తి అయి, సమవిభక్తమూ, సుదృఢమూ, అరుణమూ, సుందరమూ అయిన నమున్నతాకారముతో, దిన దిన ప్రవర్ధమాన యశస్సంపూర్ణ దశదిగంతరుడూ, తృణీకృతపురందరుడూ, దీర్ఘాయురారోగ్యభోగ భాగ్యప్రాభవయుక్తుడూ అయి, యక్షగాన ప్రబంధ హరికథా ప్రయోగము చేస్తూ ఉన్నప్పుడు చూచిన వారు-ధన్యాత్ములనడంలో సందేహంలేదు.

ఈ మహాభక్తుడు, శ్రీపోతన్నగారి వలె తన హరికథా యక్షగాన ప్రబంధరూపములూ సంస్కృ తాంధ్రకావ్యశతకరూపములూ అయిన కృతులలో దేనినీకూడ నగాంకితము చేయని మహాధీరుడు దేశ్యభాషయందు (నాటుతెలుగునందు) గాఢాభి మానముగల యీ మహాశయుడు - ఉమగా ఖయ్యామును, సంస్కృతభాషలోనేకాక నాటు తెలుగున అనువదించి, ప్రఖ్యాతి పొందెను. సీమ వల్మీకహా, అనే నాటుతెలుగు నిఘంటువు కూడా రచించి, తన నాటు తెలుగుపాండిత్యమును వెల్లడి చేసెను. శ్రీనారాయణదాసుగారు నాటకీయ యక్ష గానములను, మార్పు చేర్పు కూర్పులతో నూతన రూపములుగాచేసి. వాటికి యక్షగాన ప్రబంధము లను పేరుపెట్టి, భక్తిని ఉపన్యసించుతూ ఉండ డం వల్ల - వీటికి హరికథలను పేరు సార్థకమయింది.

శ్రీదాసుగారు - గేయప్రబంధములలోని, కీర్తన పద్ధతినీ, రూపకములలోని నాట్యమునూ, దేశీ రూపకములలోని, నృత్యవిన్యాసమునూ, ప్రబంధము లలోని, వర్ణనాంశములను, వృత్తములను, జాతీయ మలూ, ఉపజాతీయములూ, అయిన తెలుగు పద్య ములనూ, స్వకల్పితమలయిన కొన్ని పద్యములనూ,

మాత్రాచ్ఛందములోని గేయములనూచేర్చి, యక్ష గానప్రబంధములకు నూతనరూపము కూర్చిఉన్నాడు.

ఆంధ్రప్రబంధములలో ఉన్న, ఉత్పలమాల చంపకమాల, శార్దూలము, మత్తేభము, అనే వృత్తాలను తఱచుగా వాడి ఉన్నారు. మత్తకోకిల, తరళ, లయగ్రాహి, స్రగ్విణి, తోటకము, మంగళమహాశ్రీ, మాలిని, పంచచామరము, మున్నగు వృత్తాలను అరుదుగా ప్రబంధాలలో వలెనే వాడి ఉన్నారు.

కందము, సీసము, తేటగీత, ఆటవెలది, ద్విపద, మంజరి, తరువోజ, రగడ, మొదలయిన జాతీయోపజాతీయ పద్యములను వాడి ఉన్నారు, "త్రోహారాలు" మహారాష్ట్ర హరికథలనుంచి తీసికొనబడి ఉంటాయని కొందఱు విమర్శకులు ఊహిస్తున్నారు. శ్రీదాసుగారు - ఈత్రోహారాలనే - మంజరులనే పేరుతో వాడియున్నారు

వాటికీయ యక్షగానములలో లేని విశేషములలో ఈమంజరులు - ముఖ్యమైనవి. ఇవి - హరికథలలో విశేషించి, సంభాషణలకు నడుమునున్న కథాంశములను చెప్పే సందర్భాలలోనూ కథను త్వరితగా నడిపించ వలసిన సందర్భాలలోనూ ఉంటాయి,

త్రోహారాలను, మంజరులనే పేరుతో శ్రీదాసుగారే ప్రారంభించి ఉంటారని తోస్తూన్నది."నర్తకి" అనే మాత్రాచ్ఛందఋన్యమైన గేయాన్ని శ్రీదాసుగారే కల్పించినట్లున్నది ఇది శ్రీవారి మార్కండేయ చరిత్రములోనూ, సావిత్రీ చరిత్రములోనూ ఉన్నది. సావిత్రీచరిత్రములో ఉన్న "నర్తకికి" ఒకభాగములో 29 మాత్రలున్నవి. కనుక దీనిని పాడేటప్పుడు చివరను మూడుమాత్రల కాలము అకారముతోపాడితే, అదికాళమునకు సరిపోవును. మార్కండేయ చరిత్రములోని "నర్తకి" ఒక భాగమునకు 16 మాత్రలు కలిగి ఉన్నది కనుక అది చతురస్రగతికి సరిపోవును. రగడలకే యీ నామములు-ఉంచబడిన వని ఊహించవచ్చును.

మంజరులలోనూ, ఈ నర్తకులలోనూ, పల్లవీ, అనుపల్లవీ ఉండవు. అన్నీ చరణాలే ఉంటాయి. రెండేసి భాగాలుగల చరణాలు-రెండుగాని, మూడుగాని, నాలుగుగాని, వీటిలో ఉంటాయి. రెండేసి భాగాలకు-ప్రాస ఒకటే ఉంటుంది. ప్రతిభాగమునకు వేర్వేరుగా యతి ఉంటుంది.

ఇవిగాక, కందార్థమూ, సీసార్థమూ, గీతార్థమూ, యక్షగానాలలోవలె హరికథలలోనూ ఉంటాయి. చివరను మంగళారతి ఉంటుంది.

ఇవి-శ్రీదాసుగారు చెప్పినట్లు గానప్రబంధములు కనుక, ఇందులోఉన్న గద్యములూ, పద్యములూ, చూర్ణికలూ, వచనములూ, మొదలయినవి అన్నికూడా గానముచేయవలసినవేగాని, కేవల పాఠ్యములు కావు.

ఔచిత్యాన్ని అనుసరించి, రసభావములకు తగిన రీతిలో, శబ్దములు, చిట్టస్వరములూ, ముక్తాయిలూ, కూర్చే విధానంలో శ్రీనారాయణదాసుగారిది అందెవేసినచేయి. ఆయనను "లయబ్రహ్మ" అని అంటారు. దీనికి ఉదాహరణంగా చెప్పడానికి అసంఖ్యాక గేయాలున్నాయి. మచ్చుకు శ్రీరామ సుగ్రీవ మైత్రిలోని క్రింద కీర్తన సమీక్షించ వలసి ఉంటుంది.

రాగము-వసంత. కాళము—చతురస్రజాతి అట కాళము.

నాలుగవ కాలాక్షరములు నాలుగు అతీతముగా ఎత్తుబడి.

పల్లవి : (రెండవ కాలంలో)
రామా ! నవనవమేఘశ్యామా !
రఘుకులాబ్ధి సోమా !
అనుపల్లవి :- భూమిజా మానసాభిరామ సం
పూర్ణ సర్వకామ ॥రా॥
చరణము :- సత్యజ్ఞానానంత స్వరూప-
సజ్జన హృద్ద్వీప
స్తుత్యగుణ కలాప, ధృతహరచాప !
సురవినుత ప్రతాప ! ॥రా॥

(3) నిసగరి-సనిదని-సరిగమ-దమనిద-
మదమగ-నిదనిస-రినిదగ
రినిదమ-ధారిత-వాక్ష్ణుణు
(4) రిమా-తక్ష్ణుణు (4) తాకిట
తకధరి-కిటతకతోం-కిటతకతరి-
కిటతకతోం-సమగరిగ-
దమగ-మనిదమదసనిద-
రినిదమతద్ధితోం-దరికిటతక ఝణు
తధిమాతకిణతకు-దర్ధితకిటదధిగి-
ణతదధిగిణత-దధిగిణత ॥రా॥

(రెండావృత్తములు)

శ్రీదాసుగారి గేయరచన విశిష్టంగా ఉంటుంది సావిత్రీ చరిత్రంలోఉన్న ప్రతిగేయం చివరను, కథార్థములకు భంగము లేకుండా రాగముయొక్క పేరు చెప్పబడి ఉన్నది.

కుంతలవరాళి. చతురస్రగతి.
ప॥ పిలిచిన పలుకవదే మలుకా.
.....
చ॥ భక్తాళి మానస మరాళి ! కుంతలవరాళి !

శ్రీరాగము—చతురస్రజాతి.
ప॥ కాంతా కనుఁగొనవేయీ కాంతాగమునొగమూ

చ॥ నిరతనిశ్రేయస శ్రీరాగము

ఈ సావిత్రీ చరిత్రాన్ని శనకు కలలో కనిపించిన సావిత్రీ దేవత అయిన దుర్గకు అంకితం చేస్తూ, సావిత్రీ కటాక్షంవల్ల పుట్టిన "కథానాయికనూ," దీనిని రచిస్తూ ఉన్నప్పుడు తనకు జనించిన తన ఏకైక పుత్రికారత్నమైన "సావిత్రిని" సూచించి ఉన్నారు.

శ్రీదాసుగారు - హరిశ్చంద్రో పాఖ్యానమును తల్లిదండ్రులకూ, యథార్థరామాయణమును తన భార్యకూ, అంకితముచేసి, తదితర కృతులన్నిటినీ భగవదర్పితములుచేసినారు. క్రీ. శ. 1408 నుంచి 1507 వఱకు జీవించిన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారికంచె ముందున్న తెలుఁగు గేయములు మనకు దొరక లేదు.

అన్నమాచార్యులవారు తాను రచించిన సంకీర్తనలలో, తెలుఁగుకావ్యాలలో ఉన్న యతిప్రాస నియమాలను పాటించేరు.

శంకరా భరణము — ఆదితాళము
ప॥ " అలరులు కురియగ ఆడెనదే "
.....

ఈ కీర్తనలలో పల్లవీ అనుపల్లవీ, చరణమూ అనే విభాగము సామాన్యముగా కని పించదు. శ్రీ శివనారాయణ తీర్థులవారి కృష్ణలీలా తరంగిణిలోనూ, సిద్ధేంద్రయోగి రచించిన భామాకలాప యక్షగానములోనూ, పల్లవీ, అనుపల్లవీ, చరణాలూ ఉంటాయి. భామాకలాపంలోని ఉదాహరణ చూడండి.

ప॥ భామనే సత్యభామనే
అను॥ భామరో! శృంగార జగదభిరామనే ముఖ విజితహేమ భామనే ద్వారకాపురాధ్య - రామనే వయ్యారి సత్య ॥భా॥

చ. మదన జనకుని వదలకను నా
యెదను అదుముకు సుదతికో మరు
కదన మరుదుగ సలిపి నెమ్మది
ముదము గదియగనన్న సత్య॥ భా॥

త్రిత్రయ్యపదాలలో రాగసంచారం సంపూర్ణంగా ఉంటుంది. పల్లవీ, అనుపల్లవీ, చరణాలూ ఉంటాయి. స్వరసంచారము - భావానికీ, రాగానికీ, జీవం యిస్తూవుంటాయి. శ్రీత్యాగరాజ కృతులలో - సంగీతసాహిత్యములు (ధాతుమాతువులు) సమప్రాధాన్యంలో ఉండి, సంగతులకు అనుకూల్యము కలిగిస్తూ వుంటాయి.

మాత్రాకాలము- చాలాచోట్ల - తాళానికిసరిగా ఉండక, అక్షరాదులతో సరిపెట్టవలసి ఉంటుంది.

శ్రీదాసుగారు - ఈ వాగ్గేయకారులందరినీ బాగా సమీక్షించి, మాత్రాకాలము తాళకాలానికి సరిపోయేటట్లూ, సాహిత్యానికి ప్రాధాన్యం కలిగేటట్లూ, కీర్తనలు రచించి ఉన్నారు. యతిప్రాసాదిచందో నిబంధనల్ని పాటించడమేకాక, ఔచిత్యాన్ని బట్టి అనుప్రాసములూ, అంత్యప్రాసములూ, స్వేచ్ఛగా ప్రయోగించి, పండితపామరజనరంజకములయిన కీర్తనలు రచించి ఉన్నారు.

అంత్యప్రాసమునకు ఉదాహరణం చూడండి.

ప. విడువడు నను మట్టుకు నీ- ప్రేమ తెలిసెబాలు
అ. కడకు నవ్వుల పాలయ్యేగా-
నాబ్రతుకిటుల మేలు

చ. కౌసల్యకు వలె నాకన్ - గట్టవె పుత్తె
నాసవతికేలుబడియైన - నాపనిపత్తె
(పాదుకాపట్టాభిషేకము)

శ్రీదాసుగారి కీర్తనలలో స్వరమునకు ప్రాధాన్యమిచ్చే కీర్తనలు కూడా లేకపోలేదు.

అభోగి - ఆదితాళము

ప. ఎందుగల్గెనె - జన్మము లిట్టివి
.....

శ్రీదాసుగారు జాతీయపథములో ఉన్న గేయములలో, పెక్కింటిని స్వరపరచి ప్రకటించి ఉన్నారు. ఈ గేయములకు ఏర్పరచబడ్డ రాగాలలో, నాలుగో, అయిదో తప్ప, తక్కిన రాగములన్నీ వాడుకలో లేనివి, శాస్త్రముచేతనే సిద్ధించేవి, అయి ఉండడం వల్ల, సంప్రదాయసిద్ధంగా నేర్చుకొన్న శిష్యులకే గాని, వీటిని పాడుటకు వేరొకరికి సాధ్యపడదని తోస్తుంది. కలగడ, మంజుల, నాధనాళి, కనకాంగి, ఘంటారవము, సామవరాళి, వనస్పతి మొదలైన రాగాలలో రచించబడి ఉన్న యీకీర్తనలను, సంగీత విద్వాంసులూ, సాహిత్యవేత్తలూ, అయినవారు మాత్రమే- స్వయంకృషిచేసి సాధించవలసి ఉంటుంది. కలగడ - గాయకప్రియజన్యం. మంజుల - చలనాటజన్యం, నాధనాళి, హానుమత్తోడి జన్యం, అని, యీ జన్యరాగాల మేళకర్తలనూ, వీటి మూర్ఛనలనూ, గుర్తించడమే - మొట్ట కష్టము. తరువాత ధాతుమాతు సమ్మేళనం చేయడం మరీ కష్టము. శ్రీదాసుగారికి - సంగీతశాస్త్రంలోను, ప్రయోగంలోను, ఉండే అఖండపాండిత్యానికి చిహ్నాలుగా యివి నిలిచి ఉంటాయి, ఇంపుల్ ప్రసిద్ధరాగాలలో ఉండే కీర్తనలను మాత్రమే శ్రీదాసుగారు స్వరపరచి ఉండలేదు. వాటిని సులభంగా పాడుకోవచ్చును.

'గేయమునకు ఏర్పరచబడ్డ రాగంలోనే, దాని క్రింద ఉండే పద్యం కూడా పఠించాలనే నియమం' శ్రీదాసుగారు ఏర్పరచి ఉన్నారు. దీని వల్ల రాగం మార్చడం వల్ల కలిగే రసభంగం ఉండదు. ఆనకీ శపథంలో ఉన్న కీర్తనల క్రిందఉన్న పద్యాలు

పఠించేటప్పుడు మాత్రం ఈ నియమాన్ని శ్రీదాసుగారే సడలించి, వీలయిన రాగాలలో వాటిని పాడుకోవచ్చునని శిష్యులకు ఆదేశించేరు.

శ్రీమదానంద గజపతి మహారాజావారి ఆస్థాన పండితులందరూ దిగ్గంతులవంటివారు. యువకులైన శ్రీనారాయణదాసుగారికి సంస్కృతభాషాజ్ఞానం లేదనీ, ఏ శాస్త్రంలోనూ పాండిత్యంలేదనీ, ఆ పండితులలో ఎవరో అన్నారట.

సూర్యతేజస్సులోను యౌవనోత్సాహంలోనూ, విద్యావిశేషంలోనూ, భాసిస్తూ ఉన్న శ్రీదాసుగారికి ఒక మహావేళం కలిగింది. ఆ మహావేళంలోనే "శ్రీకృష్ణజననం" అనే సంస్కృత యక్షగాన ప్రబంధాన్ని రచించి, ప్రదర్శించి, "వీడు సంస్కృతంలోకూడా నిరాఘాటమైన పాండిత్యం గలవాడే" అని ఆ పండితులచేతనే ప్రశంసించ బడ్డారట. శ్రీదాసుగారు ఆ తరువాత, భాగవత కథను సమగ్రంగానూ, "శ్రీకృష్ణజననమ్" "సత్యభద్రవిజయనమ్" "ధర్మసంస్థాపనమ్" అనే పేర్లతో మూడు బిందువులుగానూ, సంస్కృతంలోనే రచించి "శ్రీహరికథామృతమ్" అనే పేరుతో ప్రకటించి ఉన్నారు. సంస్కృత గేయములలోని ఈ దోలయుగ వికాసము.

శ్రీశివనారాయణతీర్థులవారి యమండు-శ్రీదాసుగారికి మిక్కిలి భక్తి ప్రపత్తులు ఉన్నవి, కనుకనే శ్రీతీర్థులవారి కృష్ణలీలా తరంగిణిని అనుసరించి, శ్రీదాసుగారు-శ్రీహరికథామృతమును రచించినారు. ఆంధ్రపద్య, గేయములలో పాంటించవలసిన యతిప్రాసములను సంస్కృత (పద్య) గేయములలో పాటించ నక్కరలేదు. సంస్కృత పద్యగేయములలో పాటించవలసిన యతి - విశ్రాంతి రూపమేకాని వర్ణసాజాత్యము గలది కాదు. అయినప్పటికీ, శ్రీశివనారాయణ తీర్థులవారు - ఆంధ్రులవడంచేత ఆంధ్రగేయ నియతములైన యతిప్రాసములను భాగవతకథారూపములయిన తన తరంగకీర్తనలలో పాటించి ఉన్నారు. అంతేగాక, సంస్కృతగేయ నియతములైన అంత్యప్రాసములను కూడా పాటించి ఉన్నారు.

శ్రీ నారాయణతీర్థానుసారులైన శ్రీ నారాయణదాసుగారు కూడా తన బిందుకీర్తనలలో ఈ నియమాలను అన్నింటినీ సంపూర్ణంగా పాటించి ఉన్నారు. శ్రీ నారాయణతీర్థులవారు —

ఖగయాన సంచార! - ఖండితాసురనికర!
సకలగుణ సంపన్న! - సత్యపరిపూర్ణ!

అనే కీర్తనలోనూ, మరికొన్ని కీర్తనలలోనూ, ఆంధ్రములోని ప్రాసనియమాన్ని, సంస్కృతములోని అంత్యప్రాస నియమాన్ని విడిచి ఉన్నారు.

శ్రీ నారాయణదాసుగారు - ఈ నియమాలను వేటినీకూడా ఈ సంస్కృత గేయాలలో విడిచి ఉండలేదు. చూడండి —

కళ్యాణీ — రూపకమ్

ధ్రు॥ పాహిమాం గోపాల! - భాగవతజనానుకూల!
ధ్రు॥ దేవకాంతి విభినీల - దివ్యానందాలవాల!

శ్రీతీర్థులవారి తరంగాలలోనూ, దాసుగారి బిందువులలోనూ శ్రీభాగవతకథే వర్ణించబడి ఉంది.

కృష్ణలీలాతరంగిణిలో కథాకథన స్వల్పంగా ఉంటుంది. అందులో —

"ఆయాతి దేవకీ దివ్యసుందరీ" (దివ్యసుందరి, దేవకి వస్తూంది) అని, నాటకీయ యక్షగాన పద్ధతిలో పాత్రప్రవేశ స్వరూప వర్ణనము సంగ్రహంగా ఉంటుంది.

శ్రీ దాసుగారి హరికథామృతంలో ప్రబంధ పద్ధతి ననుసరించి కథాకథనం విస్తరించి ఉంటు ది. హరికథామృతంలో —

ఉ॥ సాదేవకీ సుగుణా । హరిజనన పూరణా
ధ్రు॥ భూదేవతా, సహనయుతా, - పూతచరితా.

.....

ఇత్యాదిగా దేవకీ స్వరూప స్వభావ వర్ణనము విపులీకరించ బడింది.

కొన్ని ఘట్టాలలో కృష్ణలీలాతరంగిణిలోని రస భావాలనూ, హరికథామృతములోని రసభావాలనూ సమీక్షించితే, హరికథామృతములోని రస భావాలే అతిశయించినట్లు స్పష్టపడుతుంది.

కంసుడు దేవకిని చంపబోయే ఘట్టంలో, తరంగాలలోని వసుదేవుడు - కంసునితో యీ లాగున అంటాడు,

మ ఉరి: హే కంస, రాజసుత-(హే) భోజ కులవర్ధన!
హే సత్యసంధకుల - బాంధవవరత్న!
ముచ్చటగనీమద్య ముహూర్తకవ్యాద్యాం!
సత్యం వదామి తవ - సత్యసంధోఽస్మ్యహం.
దాస్యామి తజ్జాన్య పర్యాయని.

"ఓనరశ్రేష్ఠుడవైన కంసా! రాజసుతా! సత్కుల ప్రసూత రత్నమా! మిక్కిలి అందకత్తె అయిన నీ చెల్లెలిని విడువు. ఈమెకు పుట్టిన సంతతిని నేను నీ కిస్తాను. సత్యం చెప్పుతున్నాను." అని సామాన్యంగానే వేడికోవడం యిందులో కనిపిస్తుంది.

ఇదే ఘట్టంలోని హరికథామృతబిందువులో వసుదేవుడు - కంసునితో అనేది చూడండి :

యదుకులాంభోజి - రూపకతాళం

ఉ : మా జహిస్వసారమ్ - మజ్జీవాధారమ్
ధ్రు: భోజకులావతంస ! - భూతదయో త్తంస !

Best Compliments of :-

Telegrams : "CIGARETTES" Post Box No, 96 Telephone No, 103.

Messrs. TADIKONDA RAMULU

Sole Proprietor: T. S S. PRAKASA RAO

Head Office : **GUNTUR**

Branches :	Distributors & Stockists for :
VIJAYAWADA	THE IMPERIAL TOBACCO Co OF INDIA Ltd.
TENALI	THE WESTERN INDIA MATCH Co. Ltd.,
CHIRALA	THE TAJMAHAL BEEDI Co ,
ONGOLE	PARRY & Co. Ltd.,
NELLORE	THE BRITANNIA BISCUIT Co. Ltd ,

ఇ పా: కిం విశ్వసిమం భూన్యమ్- కింతవభ్రమజన్యమ్
త్వం వృథానభిభీహి! మే-దారాన్ విజహీహి!

ఎ పా: త్రిజగదీశ్వర స్త్వమసి- స్త్రీ వాస్తుం నార్హసి.
త్యజ దయాలో! కోప-మఖిలజన్య తాపమ్॥

శ్లో॥ తవాప్యేకానుజాం బాలాం
త్వయ్యపి ప్రేమవిహ్వాలామ్ ।
త్వదధీనాం కరిష్యామి,
విముఞ్చ తవ సోదరీమ్.
.....భయవిలోల తాతోదరీమ్॥

ఈ నీ చెలియలిని చంపకు. ఈమె నా జీవనాధారము. నీవు భోజకులావతంసుడవు. భూతదయ కలవారిలో శిరోరత్నం వంటివాడవు.

మాయా భ్రాంతివల్ల పుట్టిన యీ ప్రపంచము-శూన్యం. ఇది విశ్వసింప దగినదా? నీవు వ్యర్థంగా భయపడకు. నా భార్యను విడిచిపెట్టు.

త్రిలోకాధీశ్వరుడవైన నీవు-ఒక స్త్రీని చంపడం తగని పని.

ఓ దయాళూ! సమస్తబంధువులకూ తాపం కలిగించే యీ కోపాన్ని విడువు.

నీకు ఒక్కగా ఒకే చెల్లె లీదేవకి. నీయందు ఎంతో ప్రేమగలది.

ఈ మెను నీకే అప్పగిస్తాను. భయంతో వణకుతూ ఉన్న సన్నని నడుముగల యీ నీ సోదరిని విడువుము.....

ఈ వేడికోలు - ఎంత కఠినహృదయులకైనా జాలి కలిగించేదిగా చిత్రించబడింది. శివనారాయణ తీర్థులవారు రచించిన మీది మంజరిలో - యతిప్రాసమలూ, అంత్యానుప్రాసమూలేవు. శ్రీనారాయణదాస కీర్తనలో, శృంగార కరుణరస స్ఫోరకమైన రాగంలో, శృంగార కరుణ రసాలు మూర్తీభవించి ఉండడమే గాక, యతిప్రాసములూ, అంత్యప్రాసమూ కూడా ప్రజారంజకముగా నెలయించబడి వున్నవి.

ఈ వారికథామృతంలో తెలుగుజాతీయమైన సీసంకూడా ప్రయోగించబడి ఉంది. చూడండి! అంత్యానుప్రాసతో కూడిన యీ సీసం—

ప్రతినిత్యము ఉల్లాసకరముగా నుండుటకు :

నాడార్సు బ్రాండ్ కాఫీపొడినే వాడండి

— మాన్యఫ్యాక్చరర్స —

నాడార్సు కాఫీ అండ్ జనరల్ స్టోర్సు

బిసెంటురోడ్, గవర్నరుపేట

విజయవాడ-2 (ఫోను నెం. 8148)

సీ॥ "పాహిప్రసన్నరూప! దయాకలాప! స
త్యాలాప! సర్వలోకైక దీప!"

శ్రీదాసుగారికి నృత్యములోనూ, నాట్యాభినయములలోనూ, ఉండే ప్రావీణ్యమును తెలియజేసే కీర్తనలూ, పద్యములూ, కొల్లలుగా ఉన్నవి. మచ్చుకు క్రింది కీర్తనలోని యీ భాగం చూడండి!

కాఫీ - చతురస్రగతి.

ప॥ పెండ్లికూతులును పెండ్లికొడుకులును
వెలయు సొగసు భళిరా!

అ॥ పెండ్లివంటి ముచ్చట యీ బ్రతుకున
వెదకిన మరి కలదా!

పా॥ మిసమిసమను నూనూగు
వయసుతో మేలమాడువగతో
ఒకరికొకరు పూసిన గంధముతో,
ఒయ్యారపు నడతో.

"ఒయ్యారపునడతో" ఇత్యాది స్థలములను అభినయించే టప్పుడు ఆ మహావ్యక్తి ప్రదర్శించే, "ఆ" భంగిమలు-చూచి తీరవలసినవే గాని వ్రాయడానికి వీలుపడేవి కావు.

శ్రీదాసుగారు నటనర్తక శిరోరత్నము గదా! స్పష్టమైన పాఠ్యమూ, నిరాఘాటమూ, నీతిప్రబోధకమూ, అయిన, ఉపన్యాస ప్రవచనమూ, గంభీరమైన మధురగాన ప్రసారమూ, క్రోసు దూరము వినిపించే "కంభో" నాదమూ సమున్నత, సుందరాకారమూ, శ్రీనారాయణదాసు గారికి సహజసిద్ధములైన అలంకారములు.

ఏ హరిదాసుల (భాగవతారుల) ప్రదర్శనలలోనూ, ఈ విశేషములు మనకు నేడు కనిపించవు. విభావమూ, అనుభావమూ, అనేవాటిని చక్కగా ప్రదర్శించి, వాటిచేత, సంచారిభావములనూ, స్థాయిభావమునూ, స్ఫురింపఁజేసి, వాటిచేఁకవల్ల, శృంగార హాస్యాది రసములను సభ్యులకు కలిగించే కవిస్వచాతుర్యమునకు హేతువులయిన ప్రతిభావ్యుత్పత్తులు-శ్రీనారాయణదాసుకు పెట్టని సొమ్ములై ఉన్నవి.

అచ్చతెనుఁగు పదములూ, నాటుతెనుఁగు పదాలూ ఎక్కువగా ఉండి, సంస్కృతపదాలు చాలా తక్కువగా ఉంటాయి. ఉదాహరణం చూడండి.

నర్తకి :- " చెలఁగి నెలయేటి యిసుక తిన్నెపై
చెరలాడు శార్దూలముల"

అయినప్పటికీ రౌద్రభయానకాది రసములను స్ఫురింపఁజేసేటప్పుడు కఠిన సంస్కృత పదప్రయోగం ఉండి తీరుతుంది,

స్రగ్ధర :- "కఠినజ్యాఘోష,మాళా ఘనకరటి ఘటా
కర్ణముల్ వ్రక్కలింపన్."

అవినీతిని, అధర్మాన్ని నూటిగా నిందించడంలో దాసుగారివాక్కు—వజ్రాయుధం.

సీ ఒకచోట రాజులయొద్ద నిచ్చకముల పల్కుచు
వెగడు విద్వత్కులంబు.
ఒకచోట లంచంబులొడిసిమ్రింగుచు
దంభమొయ్యనచూపునుద్యోగిగణము
(మార్కండేయ)
మంచిజీతములనుభవించియు
లంచములఁదిననేటికో. (హరిశ్చంద్ర చరిత్ర)
"పరమార్థ మెటుచిక్కు ను దంభముచేయ."

" అనే హరిశ్చంద్రచరిత్రలోని కీర్తనలో—

....

రంగుపాగాజుట్టి-దొంగలంచము ఐట్టి,
పొంగుచు మీసలు పెనఁబెట్టి
యెంగిలై నకాకికిడలోక తిని క్రొవ్వి
వెంగలి వంవద లంగనువారికి ॥పర॥అంటారు.

శ్రీశాస్త్రిగారి లోకానుభవము కూడా సమగ్రమై ఉన్నది.

సావిత్రి చరిత్రమునకు ముందుంచిన, ఉపన్యాసంలో దేశప్రసిద్ధమైన యీ పద్యరత్నాన్ని వినండి!

సీ॥ నిరుపేదలకు కుక్కమురికి సంతానమ్ము
కోటీశునాలికి గొడ్డుటీకము
రోగమైన కురూపి రోరనీయదు చెల్వ.
అందగానికి లోని అంగుసున్న
మృష్టాన్న మారోగ్య హీనులకుండును,
తినగలవారికి తిండిలేదు.
.....

చాలా పిన్నవయస్సులోనే శ్రీవారికి ఉండే స్వాతంత్ర్యాభిలాష చూడండి!

ఎన్నగఁ గోరనప్డు లభి
యించును సంపద రాతిబొమ్మకున్.....
చావఱతీరని గూనివంపులా గున్నది
స్వేచ్ఛలేని బ్రతుకో జనులార!
యిఁకేటి సౌఖ్యముల్!" (సావిత్రిచరిత్రంలో)

శ్రీ దాసుగారి పాత్రోచిత భాషాప్రయోగం కూడా సమీక్షాత్మకమై ఉంటుంది. భంతనునితో సత్యవతి అంటూంది.

మోహన - చతురస్రగతి

వ: వల్లికన్నియను పామి! వా-పై నీకి మనసేమి!
అ: తల్లిదండ్రుల చాటుదాన-
తత్తఱపడనేలా యిది వీలా?
చ: వినుచుంటిని నీగొప్ప నిన్గనుక వలసె గంగప్ప
.....

పాదుకాపట్టాభిషేకంలో మంథర కైకతో అంటూంది —

సీరాముఁడా ఱేడు - సీత పట్టపురాణి.

ఇందులోనే, కౌసెల్ల, కవుసెల్ల, దసరథుడు, కాగెము, తబిసి, రాగవుడు, అనే పాత్రోచితమైన తద్భవాలు వాడబడినవి. వచనముకంటె వేరుగా, గద్యబిరుదాది వర్ణన ప్రధానమైఉంటుంది.

గద్య: "అఖిలభువన నిర్మాణరక్షణ నిబ్బాణ. ధురీణ, శ్రీమన్నారాయణ దివ్యచరణారవింద మరంద ముందిలేందిందిరాయమాణ మానసయుక్తులై, సత్యధూతానురక్తులై జీవన్ముక్తులైన భక్తులు .....

వచనరచనలో శ్రీ దాసుగారి ప్రతిభ కల్పనలతో కూడి అపూర్వమై ఉంటుంది. శ్రీ జానకీపరిణయములోని కుశలవుల శ్రీరామచరిత్ర గానవర్ణనమును వినండి!

వల్లెయని అచ్చాలకులు తుమ్మెద రొదలమాడ్కిఁ దంత్రీనాదంబులు మనంబుల పెచ్చరింప, కోయిలలు క్రమోగునట్లు, నెమళ్ళు గూయుథంగి, నౌట్లు పేఁగరణి, కారాజువ్వ లెగయులాగున, తింకిపావురంపు మొగ్గలతీరున, మేల్బటాసామొనరినగతి, చక్రంబులు తిరుగుచాడ్పున.....సన్న జాజులు జల్లులెలంగునఁ, గపురఁపుటనటిపండ్లొలచు థంగి, మలయమారుతము వీచు సొబగున..... నెలయేటి కెరటంబుల విధంబున, పూలచెండ్లాడు

పొఁపున, గవ్వలు గిలకరించురీతి, తేనియఁలూరు తెన్నున, చిత్తఱల్లులాగున, పన్నీరొలుకుపోల్కి, పండువెన్నెల గాయుపోడిమి, నవ్యృతసారంబుగరిమ నిరుపమానంబుగఁబల్కు రాగభేదంబుఁన్ ద్రిస్థాయి గ్రామమూర్ఛనలొప్ప వెక్కు తాళంబుల, దళ ప్రాణంబు లేర్పడన్ బ్రస్ఫుట చ్ఛందోవ్యాకరణా ర్థంబుల, నవరసంబు లుట్టిపడ, వాడవాడల శ్రీరామ చరితఁబుఁ బాడుచుండఁ, గొంతవడి నిశ్చేష్టులగు తారును, తత్తత్తాళానుసారంబుగా నానందపరవ శులై గంతులిడువారును.....అని వ్రాసిరి.

"ఆంధ్రదేశంలో, ఎక్కువగా ప్రదర్శించబడేవీ, పండిత పామర ప్రజాసామాన్యంచేత బాగుగా ఆదరించబడేవీ, సొంపునింపు వెంపులుకలవీ, అయిన, యక్షగాన ప్రబంధరూప హరికథలు-శ్రీ నారాయణ దాస విరచితములే" అనడం-నిర్వివాదాంశం.

శ్రీదాసుగారి కీర్తనలకు ప్రజాసామాన్యములో ఉన్నంత ప్రచారము - ఇతర హరికథా కీర్తనలకు లేదు.

ప్రజాసామాన్య ప్రచారంలోఉన్న యీ ప్రసిద్ధ కీర్తనలు ఆంధ్రదేశము లో అంతటా వినిపించేవే.

"రామచంద్ర, సీతామనోహరా!" "ఓరోరి గణపతిరా" "రణధీరాకపివీరా!" "తేజవ్వనంపు వసందు" "ఏమి సేయుదు తపసిరాయా" "చాటు చున్నదదోఁజూరి," "ఏరీమహ్వారీ" "నమ్మగన్నతల్లి యో నల్వరాణి" "కాంతా కనుఁగొనవే" ప్రతి హరికథలోను ముదు, ధర్మమును భక్తిని, నీతిని, జ్ఞానమును గట్టిగా ప్రబోధించి, ప్రస్తుత కథా నాయకులకు ఆధర్మాదులను అన్వయించి, తరు వాతనే కథావిషయమును ప్రారంభించడము-శ్రీ నారాయణదాస యక్షగాన ప్రబంధములోని ముఖ్యవిశేషము. వీరి తరువాతనే రచయితలందరూ, ఈ మార్గాన్ని అనుసరించేరు.

శ్రీదాసుగారు 82 సంవత్సరములు ప్రజారాధ నమూ, భగవదారాధనమూ చేసి 1945 లో జగన్మాతలో ఐక్యముపొందిన ధన్యాత్ములు.

గీత, వాద్య, నృత్య (నాట్య) త్రయ సమ్మేళ నమే-సంగీత ప్రదర్శనము అనే సంగీత లక్షణమును ప్రమాణీకరించి, శ్రీ శివనారాయణతీర్థాదుల వలె, సత్యమైన సంగీతము నారాధించినవారు శ్రీ దాసు గారు. శ్రీనారాయణదాస శతవార్షిక జయంతీ మహోత్సవ సందర్భమున శ్రీవారి యక్షగాన ప్రబంధ హరికథలను, ప్రదర్శింప జేయడంతోపాటు. వారు ప్రబోధించిన, ధర్మమునూ. భక్తిని. నీతిని, జ్ఞానమునూ, అనుసరించడమూ, శ్రీవారి హరికథ లను సర్వాంగ సుందరముగా ప్రదర్శించగల విద్యార్హతలను విద్యార్థులకు కలిగించడమూ, నిర్వహించుట ప్రజాకర్తవ్యములని మనవి చేస్తున్నాను. ★

వెనుకొండం దఱక్రిందఁ బెట్టుకొని యుర్విన్ జూలకై దేవులా
డు నటుల్ మామక చిత్తపద్మమున నెప్పున్ జాదుకొన్నట్టి ని
న్ను నజస్రాశ్రిత వత్సలున్ భువనబంధున్ మాని యారోగ్య మి
మ్మని నే మర్త్యవిషక్కులన్ దలపనేలా? సూర్యనారాయణా!

శ్రీ దాసుగారి "సూర్యనారాయణ శతకము" నుండి.

With the Best Compliments of:

INDERJIT SINGH RAVINDER SING & Co.,

MANUFACTURERS OF PLANKS & CASES

We manufacture special P. F. cases for Export of Tobacco

★

Head Office:	*Branch Office:*
8 & 9, BENTINCK STREET,	P. O. YAMUNA NAGAR
CALCUTTA-1	Dist, Ambala.
Phone – 23-8081/82	Phone – 43
Telegram: "PINEPACKER"	Telegram: "PINEPACKER"

శ్రీ నారాయణదాసు: స్వరూప రేఖ

— శ్రీ దువ్వూరి వేంకటరమణశాస్త్రి

ఆంధ్రదేశమున హరికథాకథన ప్రక్రియ అరంభించిన దాదిగా నేటిదాక శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసువంటి కథకుడు వేలోక డవత రించి నట్లెఱుంగము.

నారాయణదాసు బహుభాషాభిజ్ఞుడు. సంస్కృతము, ఆంధ్రము, ఆంగ్లము, ఉరుదూ భాషలలో సాధారణ ప్రవేశమాత్రమగాక, ఆ భాషలలో కూలంకషముగ వైదుష్యము సంపాదించి, అందు స్వతంత్రముగా పేలగా కవితానిర్మాణ మొనరించి, కమనీయములగు కావ్యము లనేకములు సంతరించిన ప్రతిభావంతుడు. ఈయన రచించిన స్వతంత్రము లగు "కారకము" మున్నగు సంస్కృత గ్రంథము లును, "కాటసారి" మున్నగు నాంధ్రగ్రంథము లును, "ఉమర్ ఖయ్యాం" మున్నగు ననువాద గ్రంథములును చదువరులకు సుపరిచితములు. వీని అచ్చతెనుఁగు రచనమున కృతకత్వము లేశమును గోచరింపక ఆ కూర్పు మిక్కిలి సుబోధకమయి, రమ్యమయి చదువరుల నాకర్షించును.

బహుభాషలయందును, అనేక శాస్త్రసంప్రదాయము లందును, లలితకళా రహస్యము లందును ఈయనకుఁ గలిగిన విజ్ఞానము ముక్కాలు ముప్పావీసము స్వయంకృషిచే సమార్జింపఁబడుటయే తత్ప్రతిభా సంపత్తికి ద్యోతకము.

ఈయన వ్యాయ, వేదాంత, వ్యాకరణశాస్త్ర ముల సంప్రదాయములను సమగ్రముగా నాకళించు కొన్న అనుభవశాలి. గానశాస్త్ర మర్మములను సాకల్యముతో నెఱింగిన ప్రవీణుఁడు. శాస్త్రవిజ్ఞాన మాత్రమగాక శ్రుతిపేయముగా, సకల జనరంజకముగా, మహాసభలలో గానవిద్యను వెలయించిన ఉత్తమగాయకుఁడు. అఖిలానంద దాయకములగు హరికథా సంకీర్తనములను ఎన్నిటినో పండిత లోకమునకును, పామరజనానీకమునకును ఆకర్షకమగు లలిత మార్గమున వ్యాయముగా సంతరించి, ఆ మార్గమున ఎందఱెందరో శిష్యులను తీర్చిదిద్ది దేశమున కొసంగిన ధన్యజీవి. హరికథాకథన ప్రక్రియను ఒక కళగా తీర్చి లలితకళా విభాగములలో దానికొక సుస్థిరమగు నున్నతస్థానము కల్పించిన సుధీశిరోమణి. ఋగ్వేదమును శాస్త్రీయ సంప్రదాయాను రూపముగ, తాళలయాను బద్ధముగ గానమొనరించుటకు అనువుపఱుప సంకల్పించి, అట్టి సరణి నేర్పఱుప చిరకాలము తన కల్పనా నైపుణిని వినియోగించి, దీక్షతో కృషియొనరించి, ఋగ్వేద సూక్తములను శ్రుతి రమణీయమగు సంగీత సరణిలో తాను పాడుచు, ఇతరులచే పాడించుచు, ఇట్టి యెన్నో విద్యావినోదములతో కాలము గడపిన భాగ్యశాలి.

భాషాపాండిత్యము, రచనా వైదుష్యము, గాన ప్రావీణ్యము, కథననైపుణ్యము మున్నగు నిన్ని శక్తులు తనకుఁ గలవను గర్వమాతనిలో ఆవంతయుఁ గానవచ్చెడిదికాదు. పెద్దలతో పిన్నలతో అతిగారముతో అమితవాత్సల్యముతో నిరంతరము మెలంగు

టకు ముచ్చటపడు విశాల హృదయుఁడు. ఎల్ల వాఁని తానును, ఎల్లవారు తన్నును ఓరీ, ఓరే యని చనవుతో ఆప్యాయముతో సంబోధించు టకును, సంబోధింపఁ జేసికొనుటకును ఎక్కువ మక్కువ పడుచుండు సుహృద్భావ సంపన్నుఁడు. రండీ, కూర్చోండీ, పాడండీ, వినండీ అని యీ అండీలు మనకెందుకురా యని ఆయన తలుచు అనుచుండుమాట. ఆ సువిశాల కోమల హృదయ పరిమళమునకు ఎందఱో దఱో పిన్నలు, పెద్దలు, పౌరులు నిత్యము కోరి చేరుచుండు వారు.

ఆయన దినచర్య నియమబద్ధముగా నుండెడిది. ప్రతిదినము ఉదయము స్నానాదికము ముగించు కొని, ఒక కౌపీనము (కాసెకోక) ధరించి, మేడ మీఁది తనగదిలో ఇరుప్రక్కల గ్రంథము లమర్చఁ బడియున్న ఒక మెత్తని పాన్పుపయిని గూరు చుండి చదువుచునో, వ్రాయుచునో, పాడుచునో పరమోల్లాసముతో కాలము గడపుచుండెడివారు. ఆయన వసించు వీధికి కానుకుర్తివారి వీధియని వ్యవహారము. ఆ కానుకుర్తివారు సంపన్నులు, సహృదయులు, ఈయనకు మిత్రులు. తన గ్రంథావ లోకనమునలో, సరిశ్రమలో, పరిశోధనములో ఏ సమయమున ఎట్టి నూతన విశేషము స్ఫురించి నను వెంటనే దిగ్గునలేచి ఆ కౌపీనముతోనే వారి మేడకేగి ఆ విశేషము తెలిపి ఆనందించుచుండు వారు. వారండటను అది యొక మహాభాగ్యముగ భావించుకొనుచు ఈయనను గౌరవించుచుండు వారు.

10 గంటల ప్రాంతమున మహారాజా సంస్కృత కళాశాలా పండితులు పెక్కుమంది ఆ వీధినే కళా శాల కేగుచుండెడివారు. వారిలో పెద్దలు, వైయాకరణ సార్వభౌములునగు మహామహోపా ధ్యాయ శ్రీ గాతా రాయుఁడు శాస్త్రులవారు గాని, న్యాయశాస్త్రపారీణులు శ్రీ వేఁ లక్ష్మీ నారాయణ శాస్త్రులవారుగాని వచ్చినమయము గమనించి, మేడదిగి, వారినాపి "ఏమోయ్, కౌముదిలో ఈ పంక్తిని ఇట్లు అన్వయించినాను. ముక్తావళిలో ఈ పంక్తికి ఇట్లు అర్థము చేసి కొన్నాను, ధ్వన్యాలోకమున ఈ పంక్తికి ఇది అంత రార్థమని ఊహించినాను, తేడాలేదుగదా" అని ఏవేవో తలుచు అడుగుచు సంప్రతించుచుండెడి వారు. ఆయన అనుకొన్నదెల్ల, సాంప్రదాయిక మయిన చక్కని సమన్వయముతో నిరాక్షేప మయిన సాధుమార్గము కావలసినదేగాని తబ్బి బ్బుగా నుండదనియు, ఆ ప్రతిభ అసామాన్య మనియు ఆ పండిత చక్రవర్తులు అచ్చెరు పాటుతో మెచ్చుకొనుచుండువారు. అట్టిపండిత సార్వభౌము లతో ప్రసంగించునపుడు గూడ వారి పరస్పర సంభాషణమున ఏకవచన ప్రయోగములెగాని "అండి, కొండి" అను మన్ననలు వినవచ్చెడివికావు.

మధ్యాహ్నము 3 గంటలదాక ఇల్లు కదలు నభ్యాసముగాని అవసరముగాని ఎప్పుడును ఉండెడిదికాదు. 3 గంటలకు బజారువీధికి షికారుగా తలుచు బయలుదేఱు చుండెడివారు. ఆ బయలు దెఱుఁగపుడు ఆ కౌపీనము విడిచి ధరించువేషము మహారాజవేషమును మించి యుండెడిది. ఆ దుస్తుల శుభ్రత వాటివిలువ ఆశ్చర్యకరముగా నుండెడిది. ఆ కొండజాతి కౌపీనమో ఈ నాగరిక రాజవేషమో తప్ప, మధ్యరీతి వేషమునకు తగిన దుస్తులు ఆయన కుండెడివే కావు. చేతికిని కాలికిని ఏ సంస్థానముల లోనో మహారాజులు బహూకరించిన బంగరు కడి యములును, మెడలో నొక సున్నితమయిన బంగరు గొలుసును, వ్రేళ్లకు రత్నాంగుళీయకములును,

ఇంచు మించు ఎల్లవేళలను నుండెడిని ఆ విలాస వేషముతో, పొడవయిన బంగరుకట్టు చేతికఱ్ఱతో ఒయ్యారపు తలపాగతో ఒంటిగా ఇల్లువెడలి వీధి లోనికి వచ్చినది మొదలు త్రోవలో ఒకరొక్కరుగా వెంబడించుచు బజారునడుమ గంట స్తంభము చేరు నప్పటికి ముప్పది నలువది మంది అనుచరులయ్యెడి వారు ఆయన వేషమునకు అబ్బురపడుచు కొందలు. మాటలకు మురియుచు కొందలు, ఆ చేతికఱ్ఱకే తెల్లపోవుచు కొందలు. ఆ తలపాగనే తిలకించుచు కొందలు ఇటులనేకరీతుల ఆయనను పికారులో కలిసినవారు తిరిగి ఆయొగట్టల కిలుసేరువలకు విడిచెడివారు కారు ఆ ఆకర్షకత ఆట్టిది. దాసు గారి సానుచర సంచారమును రాజవీధిలో ప్రత్యక్ష ముగ పలుమాఱు తిలకించిన వాడనగుటచే గుఱుతులోనున్న కొన్ని వివరములు వ్రాయగలుగు చున్నాను.

ఆ బజారు గంట స్తంభమువద్ద నిత్యము ఎవరెవరో భిక్షుకులు కూర్చుండి పాటలు పాడుచుండువారు.

ఒక్కొక్కరోజున ఒక కంఠస్వరము వినబడి నప్పుడు మనదాసుగారు బయ్లెదేరి చేరుగడ్డ మున కానించి, ఇంచుక వగి నిలిచి ఆపాట విను చుండువారు. దాసుగారు ఆగి విచుచున్నారనగనే ఆదారిని రాకపోకలు గావించు వాహనాదులను అదొక పింతగా అచ్చటనే ఆగెడివారు. క్రమముగా కొలదిసేపటికి శ్రోతల సంఖ్య రెండు మూడు వందలకు పైబడి బజారుదారి కట్టువడెడిది. ఆ సెంటరులో పోలీసువారున్నను వారుగూడ దాసుగారి ప్రక్కకేచేరి శ్రోతలలోనే కలియుటచే మఱి ఆదారి తెఱపి అయ్యెడిదేకాదు. వచ్చిన బండ్లు ఒకొసన్తు ఈకొసను నిలిచి పోవలసినదే బండ్లుతోలువారు, బండ్లలోనివారు గూడ గిగి ఆసమ్మర్దములో జనులను తప్పించుకొని దాసుగారి దగ్గఱకే పోవుచుండెడివారు. ఈ జనసమంతయు పాటగానిని జూచుటకుగాదు. పాటవినుటకును గాదు. పాటనినుచున్న దాసుగారిని చూచుటకు. కొంతసేపునిని దాసుగారు "అచ్చా" యని ఆగొళకంఠముతో గట్టిగా పలికి తలయూపుచు జేబులో చేయిపెట్టి తోచినదితీసి ఆ భిక్షుకుని ఒడిలో పడవేసెడివారు. అయ్యా ఇక చూచు కొండి ఆ బిచ్చగానికి ప్రతివ్యక్తియు ఏకొంతో నేను నేనని ఉత్సాహముతో ఇచ్చెడివారు. ఒక్క క్షణములో ఆ భిక్షుకుని ఒడినిండిపోయెడిది. ఎప్పుడైనను బజారులో ఎచటనయిన ఒకగుంపు కాన వచ్చినచో అచట దాసుగారున్నారు కాబోలు ననియే జనులు భావించెడివారు.

రాత్రివేళలందు తఱుచు దాసుగారి యింట గానసభలు జరుగుచుండెడివి. అటు ఉత్తరదేశము నుండి హిందుస్తానీగాయకులో, ఇటు దక్షిణదేశము నుండి కర్ణాటకగాయకులో విజయనగరము వచ్చి నచో దాసుగారి యొద్దకే వచ్చెడివారు. విజయ నగరమున నుండెడి సంస్థానోద్యోగులు, ప్రభుత్వో ద్యోగులు, ఇక్కడి పౌరముఖ్యులు అందఱును దాసుగారికి ప్రేమమిత్రులే. గానసభ చేయింపఁ దలంచి దాసుగారు కబురంపగనే వాహనాదులను దాసుగారి యింటిలోనే జరుగు ఆ గానసభలకు తప్పక ఏతెంచు చుండెడివారు. అయాచితముగా ఆ శ్రోతలవల్ల ఆ గాయకులకు తృప్తికరమగు సన్మానములు జరుగుచుండెడివి.

దాసుగారు జీవితమున ఏ యంశములందును ఎట్టి లోటును లేకుండ, తృప్తితో, ఉత్సాహముతో,

ఉల్లాసముతో, విలాసములతో, భోగములతో, గౌరవముతో హాయిగా కాలము గడపిన ధన్య జీవి భక్తిపారవశ్యముతోడి హరికథా సంకీర్తనములచే పవిత్రహృదయుడయిన పుణ్యమూర్తి.

ఆయన హరికథా కాలక్షేపము సేయుచుండ; అది భక్తిరస ప్రపూరితమగు హరికథా కథనమా? మైమఱపు గావించు గానసభయా? కమనీయమగు కవితాగోష్ఠియా? సరసమగు శాస్త్ర విచారమా? లలితమగు నవన్యాసమా? అనిపించెడిది. ఇన్నింటి రుచులను అందు మిళితములయి యుండెడివి. కథా మధ్యమున తన్మయుడయి నృత్యము సేయుచు పద్యములో పాటలో అప్పటి కపుడు ఆశువుగా కల్పించుకొడ గూడ గానవచ్చెడిది.

సంతపట్టులలో సందుగొందులలో సంచారము గావించిన హరికథా ప్రక్రియకు, చక్రవర్తుల దర్బారు లందును, ప్రఖ్యాత నగరములలో పెక్కుటి పురమందిర మహాసభలయందును విశిష్ట స్థానమును గల్పించిన ఘనుగారి వైదుష్య ప్రావీణ్యములను ఎవ్వరెంత వర్ణించినను అయ్యవి సశేషములై యుండును.

అసామాన్య ప్రతిభ, అనేకభాషల పాండిత్యము, అనేకశాస్త్ర పరిచయము, కవితారచనా చాతుర్యము, లలితగాన ప్రావీణ్యము, సముచిత వక్తృత్వ కౌశలము, అసాధారణ కల్పనా నైపుణ్యము, అఖిల జనాకర్షణ సామర్థ్యము మున్నగు అనేక విశిష్ట శక్తుల సంమేళన సామరస్యముగల యిట్టి హరిదాసు మనదేశముననే కాదు - ఏ దేశమునను నభూతో నభవిష్యతి.

Codes used :
Bentley's A. B. C. 6th Edn,
Tel : "NICOTINE"

Phones : Factory : 1558
Gogineni : 824
Mittapalli : 846
,, 196

Gogineni & Mittapalli Co.,
(Lesses of Guntur Tobaccos Ltd., Tobacco Redrying Factory)
TOBACCO MERCHANTS & EXPORTERS
POST BOX No. 77,
GUNTUR-1.

ఆ మూ ల్య ర త్న ము - గ ణ ని య మూ ర్తి

— శ్రీ వడ్లమాని నరసింహదాసు

మద్గురువర్యులు శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణ దాస వర్యులను గూర్చి నాకొలది చిన్ని మాటలతో నుడువుచున్నాడను.

పార్వతీపురమునకు ఆగ్నేయదిక్కుగానున్న సువర్ణముఖీనదీతీరమున నున్న అజ్జాడ యను గ్రామమందున ఆదిభట్టకులమందు భారద్వాజస గోత్రమున వేంకటచయన లక్ష్మీనరసమాంబల గర్భ మున నావిర్భవించిన పుణ్యమూర్తి. రక్తాక్షినామ సంవత్సర శ్రావణ బహుళ చతుర్దశి దివసమున జనన మందిరి. వీరి ఐదవ వత్సరమున తల్లిగారితో కలిసి గుంపయను బలరామక్షేత్రములో లాంగుల్యజంఝూ వతి నదులసాగరసంగమమునగల సోమేశ్వరాయము నకు వెళ్ళిరి. అ చ్చ ట శివరాత్రి దివసమున శివుని దర్శించి తల్లిగారితోకలసి తిరిగి ఇంటికివచ్చుచూ మార్గమ్ములో పార్వతీపురపట్టణమున రంగయ్యగారి పుస్తకములకొట్టువద్దకువచ్చి భాగవతమున్నదా అని యీ ఐదుపండ్లబాలుడు అడుగగా యజమాని వికట ముగా నీకు భాగవతమేల ఎలుఎలుమన తల్లిగారు నాయనా యీ అబ్బాయి పురాణము చదువగలడన ఆశ్చర్యముగా 'యేదీ చదువుమని' భాగవతము చేతి కిచ్చి చదువమన అందు సప్తమస్కంధమున ప్రహ్లాద చరిత్ర 4 పద్దెములు చదివి అర్థము చెప్పగానే ఆశ్చర్యమున ఆ భాగవతపుస్తకము, ఒక్కరూపాయి తాంబూలమునకుంచి యీ తనికిచ్చెనని వింటిని. తండ్రిగారు వేదాధ్యయన సంపన్నులు. తల్లిగారు భారత, భాగవత రామాయణములు ఆమూలాగ్ర ముగా చదివి అర్థముచెప్పగల్గే సమర్థత కలవారు సొ పా రా య ణ చే సి ఆరుణము నిత్యమూ పఠించేవారట తండ్రిగారు. అట్టితపశ్శాలురగు శ్రోత్రి యులకు యిట్టి పవిత్రసంతానము కల్గుట వింతకాదు. అట్టి బాలుని సూర్యనారాయణ అను పేరుతో పిలచుచుండెడివారు. మాగురుదేవులు దినదిన ప్రవ ర్థమానులై కావ్యములు పఠించి తరువాత బొబ్బిలి వాసావారివద్ద సంగీతము నభ్యసించి కొలది మాసము లచ్చటనుండి విజయనగరము చేరిరట. అచ్చట మహారాజావారి ఇంగ్లీషు, కాలేజీలో ఎఫ్. ఏ. చదువుతూ పరీక్షలయందు మైసూరు నుంచి అనంతరామ భాగవతర్ గారు కథాగానము చేయుటవిని ఆవెంటనే కథాగానము చేసెదనని శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయములో గజేంద్ర మోక్షము కథాగానముచేసిరట. తత్ప్రభృతి హరి కథలలో ప్రావీణ్యముకలిగి ప్రఖ్యాతి గణించిరి. మహాఉపాసకులై హరికథలను రచించి సంపూర్ణ రామాయణమును యక్షగానముగా రచించిరి, వీరి అపారప్రజ్ఞ బహుముఖములుగా ఆ కళానిరస్వతి విజృంభించినది. వీరు శకపురుషులుగా గణించబడిరి, యేమన, వీరు పోతన, త్యాగరాజు, జయదేవులను సరిపోల్చదగువారే. త్యాగరాజు ఒక్క కీర్తనములు మాత్రమే రచించెను. పోతనామాత్యుడు గద్య పద్యరూపములలోనే రచించెను. శ్రీకృష్ణుడు నాదోపాసనచే మురళివాయించి లోకములను పశు పక్షి మృగాదులను రంజింపచేసెను గాని, మా గురు

వర్యులు బ్రాహ్మణోవీణా గాధినోగాయతః అన్నట్లు స్వయముగా వీణావాద్యముచేసి పాడి కీర్తనలు రచించిన వాగ్గేయకారులు. నవరసతరంగిణి అను గ్రంథము నవరసములు వుట్టిపడినట్లే యున్నది. సాహిత్యమున మహాకవి కాళిదాసు, భవభూతుల కవితతో సరిగా తూగుతున్నారు. హిందీ, ఆంగ్లము, పారసీ, అచ్చతెనుగు, ఆంధ్రము వీరి రచనలకు

గ్రంథము జగజ్జ్యోతి. అది యిప్పటి పండితులకు దురవగాహము. అది చదివి స్వయంగా ఊహించు కొనుట తప్ప వచింపనలవికానిది.

ఇట్టి స్తవనీయమూర్తిని యావద్భారత వర్షమున గల ప్రజలు నిత్యము స్తుతిస్తూ పూజిస్తూ వారి రచనలు పఠిస్తూ ఉన్న సకలసన్మంగళములు చేకూగును.

ఓం శాంతిశ్శాంతిః

With the Best Compliments of:

M/s. K. S. SUBBAIAH PILLAI,

TOBACCO EXPORTERS;

GUNTUR.

WITH THE BEST COMPLIMENTS

FROM

BROOKE BOND INDIA PRIVATE LIMITED

Blenders of Fine Teas & Coffees.

FOR QUICK AND SAFE TRANSPORT OF YOUR GOODS ALWAYS

REMEMBER

TRANSPORT CORPORATION OF INDIA (P) Ltd.,

Regd. Office : Unsohsum Road, SHILLONG.

Head Office : 25/27 Kalikrishna Tagore Street. CALCUTTA - 7

Hyderabad Office : IV-C-6-788 "Rath Khana" Near Mehboob Ki-Mehendi

HYDERABAD - 2

PHONES : { 47231 (P. M. B. X)
46355

Secunderabad Office : No. 92 Pan Bazar, SECUNDERABAD

(PHONE : 72468)


Sanatnagar Office : Plot Lo. 2 Jawahar Colony, Opp HYLAM

Sanatnagar HYDERABAD - 18 PHONE : 39240

Chirala Branch : High School Road, CHIRALA

RELIABLE AND REGULAR TRANSPORT IN INDIA WITH LARGE NET WORK OF

131 BRANCHES.



సర్వతోముఖ ప్రతిభాశాలి

"హరికథా పితామహ"

శ్రీ ఆదిభట్ల నారాయణదాసు

— శ్రీ కర్రి ఈశ్వరరావు

★

"ఆరవయేట నిన్నరయు వెరవు దెలిపి
వైచిరి కన్న వారోచ నాకు
ఆ నాటి నుండి నే నాడుచుఁ బాడుచు
నీ పేరు చాటుచుంటి నలు కొసల"

(వేల్పువంద)

ఆరవయేట ఉపనయనం జరిగింపట శ్రీ నారాయణదాసుగారికి. ముక్కుపచ్చలారని ఆ పసితనం నుంచీ పరబ్రహ్మ తత్వజిజ్ఞాస ధ్యేయంగా, జీవిత పరమావధిగా, జన్మాంతర సుకృతముతో లభ్యమైన సహజ సంగీత సాహిత్య ప్రతిభ వెలబోసి నిండు తనివితో ఆజన్మాంతం తెలుగు జాతికి భక్తి, జ్ఞాన ప్రకాశములను ప్రసాదించిన ధృవతార శ్రీ నారాయణదాసుగారు. వీరింటిపేరు ఆదిభట్లవారు. పూజ్యశ్రీ వేంకట శైనులు, నరసమాంబ శ్రీదాసుగారి జననీ జనకులు.

నాలుగవ యేటనే ఆంధ్ర మహాభాగవతం అనర్గళంగా చదువ నేర్చారు శ్రీదాసుగారు. ఏడేండ్లు నిండకుండా కొమ్ములు తిరిగిన సంగీతజ్ఞులకు వెలుపు కలిగే విధంగా రాగం, తానం పల్లవి పాడగలిగారు. నూనూగు మీసాల నూత్న యవ్వనంలో గీర్వాణాంధ్రాలలో మహాకావ్యాలు, యక్షగాన ప్రబంధాలు రచించ గలిగారు. స్వయం కృషితో అరబ్బీ, పారశీకము, ఉర్దూ, ఆంగ్లము మున్నగు భాషలలో కూలంకష పాండిత్యాన్ని అతిస్వల్ప కాలంలో స్వంతం చేసుకొన గలిగారు. ఇవన్నీ ఒక యెత్తైతే శ్రీ నారాయణదాసుగారి హరికథా సృష్టి ఒక్కటీ ఒకయెత్తు. నృత్యం, గానం, అభినయం, ప్రబోధం, విమర్శ, వినోద ప్రసంగం మొదలగు బహుముఖ ప్రజ్ఞలను ఏక

కాలంలో సమ్మేళనం గావించే ఒక వినూత్న పిశిష్ట కళారూపాన్ని సృష్టించి వేలాది వేదికలమీద కోట సంఖ్యలో ఆంధ్ర, ఆంధ్రేతర ప్రజానీకాన్ని రంజింప జేసిన కళాతపస్వి శ్రీదాసుగారు. అంచే చాసువాకుని దగ్గర్నుంచి కారల్ మార్క్స్‌దాకా ప్రపంచ చరిత్రలో మనం విన్న వాస్తిక వాదుల సిద్ధాంతాలన్నీ ఢేకమొత్తంగా దొంతి పెట్టినా, శ్రీ దాసుగారికి ఒకేఒక్క జన్మలో లభించిన ఈ అపూర్వ, అనితరసాధ్య దివ్య ప్రతిభకి భౌతిక పరంగా నిర్వచనం దొరకటం అసంభవం, అసాధ్యం, అనూహ్యం అనే సంగతి నిర్వివాదం.

శ్రీదాసుగారు రచించిన స్వతంత్ర సంస్కృత కావ్యం "తారకమ్" అనే గ్రంథానికి అంతర్జాతీయ ప్రఖ్యాతి లభించింది. మార్బర్గ్ విశ్వవిద్యాలయంలో ప్రాచ్యభాషల గురించి పరిశోధన చేసిన మేధావి కవి, అయిన ప్రొఫెసర్ కె. గిల్డనర్ శ్రీ దాసుగారి "తారకమ్" చదివి ఆనందపారవశ్యతతో—

జానాతేయన్న చంద్రార్కౌ జానతేయస్య యోగినః
జానీతేయన్న భర్గోపి తజ్జానతి కవి స్వయం॥
వచస్సుధామయం కావ్యంపీత్వాహం తృప్తమానసః
కృతజ్ఞోస్మి ప్రణంసామి భవంతం కవిశేఖరం॥

అని జోహార్ చేస్తూ రెండు శ్లోకాలను రచించి శ్రీదాసుగారికి పంపాడు.

1910 లో కలకత్తాలో శ్రీ దా సు గా రు స్వయంగా రచించిన సంస్కృత యక్షగానం "హరి కథామృతమ్" నుంచి సంస్కృత గేయాలు మేఘ గంభీరస్వరంతో గానంచేస్తూ, హిందీలో ధారాపాతంగా కథా నిర్వచనం వినిపిస్తూ నృత్యం, అభినయం ప్రదర్శిస్తూవుంచే వారి దివ్యసుందర విగ్రహాన్ని తిలకించి, ఆయన అపూర్వ, వినూత్నకళా స్పష్టిని పరికించి, నివ్వెరపాటుతో మూడున్నరగంటలకు పైగా తనువుమరచి పారవశ్యం చెందిన విశ్వకవి రవీంద్రులు శ్రీ దాసుగారిని ఆలింగనం చేసుకొని, "మీరు యింతటి గొప్ప సంగీతం ఎవరివద్ద అభ్యసించారు?" అని ప్రశ్నిస్తే శ్రీ దాసుగారు కొంచెంగా నవ్వుతూ చూపుడువేలుతో ఆకాశంకేసి అభినయిస్తూ "దేవుడిదగ్గర" అని అన్నారట.

* * *

తెలుగుదేశంలో యిటు బొబ్బిలి భాగవతం, అటు కూచిపూడి భాగవతం ఈ రెండింటికన్నా ముందునుంచీ "గొల్ల సుద్దులు", చెక్కభజనలు, పురాణపఠనం, తోలుబొమ్మలాట, అనాదిగా వస్తూన్న వినోద కాలక్షేపాలు. అయితే వీటిలో యే ఒక్కదానికి, సామాన్య ప్రజలకి ఏకకాలంలో వినోదం, విజ్ఞానం, భక్తి, ప్రపంచజ్ఞానం అందిస్తూ ఋజువర్తన, సత్శీలం ఉద్దీపింపజేసే శక్తి లేదనే చెప్పాల్సివుంటుంది. అయితే శ్రీనారాయణదాసుగారు సృష్టించిన హరికథా కళారూపానికి మాత్రం ఈ అన్ని ప్రయోజనాలు ఏకకాలంలో సాధించే శక్తి సాధన సంపత్తి దైవదత్తంగా పట్టువడ్డాయి అంచే - అది ఆ మహాపురుషుని తపఃఫలం. పోతే, శ్రీదాసుగారికి ముందు ఈ హరికథ ఉందా? లేదా? అనే ప్రశ్నకి తావేలేదు. ఎందుచేతంచే తెలుగుదేశంలో లేదు-మహారాష్ట్రదేశంలో ఒక స్త్రీ ఆడుతూ పాడుతూ వుంచే ఆమె కిరుప్రక్కలా యిద్దరు పురుషులు నిలుచుని వంతులువారిగా చెప్పే కథ ఒకటి వుండేది. అట్లాగే దక్షిణ దేశంలో ముఖ్యంగా తమిళప్రాంతంలో ఒక పురుషుడు నిలుచుని కథ మాటలలో చెపుతూ వుండగా వంతగా వేరొక పురుషుడు మధ్య మధ్య భక్తి కీర్తనలు ఆలపించే కథాకాలక్షేపం (హరికథ) ఒకటి వుండేది.

తమిళ సాంప్రదాయంలోవున్న ఈ కథాకాల క్షేపం యిప్పటికి సుమారు 85 సంవత్సరాల క్రితం విజయనగరంలో "కామకుర్తివారు" అనే ఒక సంపన్న గృహస్థుల యింట, "సూర్యనారాయణ" అనే పదహారేండ్ల విద్యార్థి వినటం తటస్థించింది. ఆ క్షణంలోనే యీ నాడు తెలుగు దేశంలో వేలసంఖ్యలో కళారాధకులకు జీవనాధారంగా పరిణామం చెందిన "హరికథ" కు అంకురార్పణ జరిగింది. అప్పటికే సంగీతంలోనూ, సాహిత్యంలోనూ మంచి అభిరుచి, ప్రవేశమూ అలవడిన చిరంజీవి సూర్యనారాయణకి ఆరుపదులు సమీపానగల ఆ తమిళ హరికథకుని "కథాకాలక్షేపం" వినిన క్షణంలో - "నేనూ, పాడగలను. స్వంతంగా పద్యాలతో, పాటలతో, కథలు రచించగలను. పొంకంగా, చమత్కారంగా మాటలు చెప్పగలను. అందంగా అభినయించగలను. ఈ కుప్పస్వామి "కథాకాలక్షేపం" నాముందు దిగతుడుపుకి కూడ పనికిరాకుండా పోతుందేమో?" అని యేవేవో భావాలు, ఆశలూ, ఆశయాలూ తలలో విద్యుల్లతలా తళుక్కుమన్నాయ్! ఆ మరుక్షణంలో ఆ సూర్యనారాయణ "నారాయణదాసు" గా మారటం, భగీరథుడు గంగని తెచ్చినట్లు శ్రీదాసుగారు ఆంధ్రదేశానికి హరికథా ప్రవంతిని ప్రవహింప జేయటం ఒక్కసారిగా జరిగిపోయాయ్!!

తెలుగుదేశంలో యీనాడు మనం వింటున్న ఖాణీలో మొట్టమొదటి హరికథ విజయనగరంలో అయ్యలోనేటి పడమటి గట్టునవున్న శ్రీవేణుగోపాలస్వామి మఠంలో చెప్పబడింది. ఆ దివ్యస్థలమ్‌లో శ్రీనారాయణదాసుగారికి వారి అగ్రజులు శ్రీసీతారామయ్యగారు కాళ్ళకు గజ్జెలుకట్టి నిండు హృదయంతో ఆశీర్వదించి - "పదిరా సూరన్నా! నువ్వు వ్రాసిన హరికథని యిక వినిపించరా!" అన్నారు. ఆ శుభసమయాన ఆరంభమైన శ్రీదాసుగారి గజ్జెల రవళి ఆసున్నర సుధీర్ఘ దశాబ్దాలు దక్షిణాపథం అంతా జయభేరి మ్రోగించింది!! శ్రీదాసుగారి యెదుటపడి తల బిరుసుగా తప్పించుకుపోయిన సంగీతజ్ఞుడు గాని సాహిత్య వేత్తగాని మచ్చుకు కూడా కన్పించలేదు అప్పటినుంచి!!

* * *

రాజమహేంద్రవరంలో కొమ్ములు తిరిగిన సాహిత్యవేత్తలతో కాపీ కాపీ పోరాడి, బందరులో కాకలు తీరిన సంగీతజ్ఞులతో కాటా కుస్తీలు పట్టి అటు వారిచేత యిటు వీరిచేత బేషరతుగా జోహారు చేయించుకున్న శ్రీదాసుగారు కన్ను మైసూరు దర్బారుమీద పడింది. అన్నగారు వేరన్న గార్ని వెంట తీసుకునిపోయి వీణ తంబురా సహితంగా శ్రీదాసుగారు ఉన్నపాటుగా మైసూరు సంగీతవర్గం మీద దాడి చేశారు. మహారాజావారు వచ్చిన ప్రతి గాయకునికి ప్రత్యక్షంగా దర్శనం యియ్యటం సాంప్రదాయం కాదు. బయట కూర్చుని వారి ఆస్థాన విద్వాంసులసమక్షంలో మందు తన విద్యప్రదర్శించాలి ఆసమయంలో ప్రభువుగారు అంతఃపురంలో జనానా స్త్రీల సహితంగా ఆసీనులై ఆ సంగీతజ్ఞుని ప్రతిభ చిత్తగించాలి. రెండుమూడు తరగతులకు చెందిన విద్వాంసులకు ఆ దర్బారులో స్థానంలేదు, పైరాష్ట్రాలనుంచి వచ్చిన సంగీతజ్ఞులకు కూడా 1–2తరగతులలోనే వారివారి అవ్గాహతలను బట్టి పారితోషికాలు లభిస్తూవుండేవి. మూడవ తరగతి గాయకులకు ప్రభువువారి దర్శనం కూడాలభించేదికాదు. శ్రమపడి వచ్చినందున రైలు ఖర్చులు మాత్రం ముట్టచెప్పి పంపించేశారు.

అలవాటు ప్రకారం శ్రీదాసుగారిని పాడమ నాలి. కాని, ఆయన చేతిలో వీణ వుంది, వారి అన్నగారి చేతిలో తంబురావుంది. మైసూరుఆస్థాన విద్వాంసులను యిరికొంత తికమకలు చేసి శ్రీ పేర న్నగారే ప్రధాన గాయకుడని పొరబడి "ఏదీ మీరు కొంచెం పాడండి" అన్నారు. శ్రీ వేరన్న గారిది సన్న జాతి స్త్రీ కంఠం. ఆయన పాడారు, తేలికగా వెదవులు విరిచి "అది సరే మీరు వీణ వాయించండి" అన్నారు శ్రీ దాసుగారికేసిచిరిగి. విషయం గ్రహించిన శ్రీదాసుగారు అతి నిర్లక్ష్యంగా తృణకాలం వీణ మీటి "ఇదికాదు నే పాడతా వినండి" అని కొంచెంగా అంటూ శ్రీకృష్ణునిపాంచ జన్యంనంటి కంఠాన్ని పూరించి దళదిళలాడు మారు మ్రోగేలా హిందూస్థానీ భైరవి ఆలాపించనారం భించారు. ఆ రాజప్రసాదం సర్వం ప్రతిధ్వనితోనిండి పోయింది. అజ్ఞాతంగా వున్న మహారాజావారూ, ప్రత్యక్షంగావున్న దర్బారులో విద్వాంసులూ ఆనంద పారవశ్యంలో చైతన్యం కోల్పోయి ఒక గ టి కాలం వున్నారు. వెంకితనంతో శ్రీదాసు గారు ఎంత ఆకస్మికంగా పాట ప్రారంభించారో అంత ఆకస్మికంగానూ తన గానం ఆపి పరిజ్ఞాధికా రుల హోదాలో కూర్చున్న సంగీతజ్ఞులకేసి "ఏం పాఠం అర్థమైందా ?" అన్న త తేలికభావంతో చూస్తూ "విన్నారయ్యా?" అని అడిగారు! పాపం ఏం చెప్పాలో, ఆసుడిగుండంనుంచి ఎట్లా బయట పడాలో తెలియక బిత్తరపోయిన ఆ విద్వాంసులు దిక్కు పరికిస్తూన్నసవయంలో శ్రీబఖీ (ఆంతరం గిక కార్యదర్శి) బయటకొచ్చి శ్రీదాసుగారికి నమ స్కరించి "మహారాజుగారికి మీ పాట కా గా నచ్చింది. గెస్ట్‌హౌస్‌లో మీకు బస ఏర్పాటుచేసి మీకు సర్వ సదుపాయాలూ జరిపించ మన్నారు. కొన్నాళ్ళపాటు మీరు యిక్కడ మా ఆతిథ్యం స్వీకరించి మరొక పర్యాయం మీపాటను వినిపించ వల్సిందిగా మహారాజా వారు తెలియజేయమ న్నారు" అన్నారు.

సరే, తరువాత మహా జావారికి శ్రీదాసు గారికి అత్యంత సాన్నిహిత్యం ఏర్పడటం, శ్రీదాసు గారి గానం మహారాజావారు ఎన్నిసార్లు వినినా తనివి తీరక "ఫోనోగ్రాఫ్"లో రికార్డు చేసుకోవ టం కూడా జరిగాను.

తమ ఆస్థానంలో కొమ్ములు తిరిగిన సంగీత విద్వాంసుల్ని మైసూరు మహారాజావారు, శ్రీనారా యణ దాసుగారి వద్దకు పోయి "హిందుస్థానీభైరవి అభ్యసించి రండి" అని ఆదేశించిన ఘట్టం శ్రీదాసు గారి జీవితచరిత్రలో చదువుతే సగర్వంతో మేను పులకరించని తెలుగువాడు ఉంటారా అనిపిస్తుంది.

* * *

శ్రీ ఆనందగజపతి ప్రభునికి గురుపాదులైన "విద్వత్కవి" శ్రీమాన్ ముడుంబై నరసింహాస్వామి శ్రీ దాసుగారికన్నా వయసులో బాగా పెద్ద వారు. శ్రీదాసుగారిది స్వతహాగా వెంకి తత్వం. పైగా అప్పటికి మాంచి కోడెవయస్సులోవున్నారు. శ్రీ ఆనందగజపతి ఆస్థానంలో (శ్రీదాసుగారిమాట ల్లో "వృద్ధ జంబుకాల్లా కాచుకు కూర్చుని క్రొత్త వారు ఎంతటి ప్రతిభావంతులైనా ప్రభుదర్శనంకానీ యకుండా నిరోధించే"—) ఉన్న సాహిత్య వేత్తల మీద, సంగీతజ్ఞులమీద నిర్భయంగా దాడిచేసి చిట్ట చివరకి ఆచార్య స్వామితోకూడా శ్రీదాసుగారు తలపడ్డారు. అయితే ఆ చా ర్య స్వా మి మం చి "స్పోర్టివ్" గా తీసుకుని "విజయవిలాస కారుని కవిత్వంలా వుందయ్యా నీ కవితాధార"అని మెచ్చు కున్నారు. " అయితే యీసంగతి ప్రభువులవారి

దగ్గర ఎందుకు మనవి చెయ్యరు స్వామీ" అని శ్రీదాసుగారు నిలదీస్తే - "ఏం చెయ్యమంటారయ్యా! మా "కుర్రో" దార్లని మెప్పించటానికి నిజం చెప్ప లేకుండా వున్నాను సుమా?"అన్నారు, ఈ ఉదంతం శ్రీదాసుగారు తమ స్వీయచరిత్రలో చేర్చుకొని"కలి మహిమ గాబోలు! ఇంత వయోవృద్ధుడు, పండితుడు, యథార్థం పలుకక పోవటానికి యింకే కారణం చెప్పగలనయ్యా!" అని నొచ్చుకున్నారు. ఆచార్య స్వామితో కలిసి ఒకసారి శ్రీదాసుగారు అష్టావధానం చేసారు. ఆచార్యులవారు అతిశ్రమతో అవధానం ముగించి "కోడెవయస్సులో వున్న అంబోతుతో ముసలిబక్కనుపూన్చినట్లుంది, దాసుగారూ!" అన్నారుటపాపం. అయినా అంతటితోటి శ్రీదాసుగారు విడిస్తేనా? " ఇంకా అవధానం పూర్తికాలేదు. స్వామీ! యిద్దరం ఎవరు చెప్పిన శ్లోకాలూ, పద్యాలూ వారు వరుసగా ఒకసారి చదివేయాలి" అన్నారు "కొంప తీసేశావయ్యా!" అంటూ పాపం వృద్ధాప్యంలో వున్న ఆచార్యులవారు అతికష్టంగా నెమరు వేసుకొని చదివేసారనుకోండి" కాగా, శ్రీదాసుగారు సభాల్ మనస్తత్వానికి ఇదొక చిన్న ఉదాహరణగా మాత్రం ఉపకరిస్తుంది.

* * *

శ్రీదాసుగారు మాంచి కోడె వయస్సులో ఢీకొన్న మహాపురుషుల్లో శ్రీకందుకూరి వీరేశలింగం గారు ఒకరు. శ్రీదాసుగారికన్నా వయస్సులో శ్రీవీరేశలింగంగారు బాగా పెద్ద. వీరేశలింగంగారు అభిమానించిన బ్రహ్మసమాజ మతాన్ని నారాయణ దాసుగారు దుయ్యబట్టుకునే వారు. శ్రీవీరేశలింగం గారికి అభిసన్నిహితస్నేహితులైన శ్రీన్యాయపతి సుబ్బారావుగారు ఆ నాడు చాలా ప్రముఖన్యాయవాది. "ఆంధ్ర భీష్మ" బిరుదాంకితులు. ఆనాటి జాతీయ కాంగ్రెసు ప్రముఖులు. శ్రీవీరేశలింగంగారి దృష్టిలో దాసుగారు "పోకిరి" గా నిలిచితే న్యాయపతి సుబ్బారావు పంతులుగారికి "పరమ భాగవతోత్తముడుగా" కనుపించారు. శ్రీదాసుగారిని సుబ్బారావు పంతులుగారు ఎంతో గౌరవంతో అభిమానంతో ఆదరించేవారు. అదిచూచి వీరేశలింగంగారు "ఏమయ్యా! ఆ పోకిరి గాణ్ణి అంతగా అభిమానిస్తావ్?" అనిప్రశ్నిస్తే "కాదయ్యా ఆయన కారణ జన్ముడు. మహా తపశ్శాలి." అని చిరునవ్వుతో సమాధానం చెప్పేవారు ఆంధ్రభీష్ములు.

ఒకానొక సందర్భములో వీరేశలింగంగారు కాళిదాసు రచించిన ఒక శ్లోకాన్ని రెండు పద్యాల్లో అనువదించారు, "హిందూసమాజం"లో ఆయన ఆ పద్యాలను చదివిన సమయంలోశ్రీదాసుగారు శ్రీసుబ్బారావుగారితో కూడా అక్కడ వుండడం తటస్థించింది. అనదలుచుకున్న మాట దాచుకోవడం దాసుగారికి పుట్టినప్పట్నుంచి అలవాటు కానిపని. అందుచేత వీరేశలింగంగారితో ఒక్కశ్లోకంలోని భావం అనువదించడానికి రెండు పద్యాలెందుకు స్వామి!" అని కొంచెంగా అన్నారు. ఆ మాటకు పంతులుగారి ఒళ్ళుమండి "పది చేతనైతే ఆశ్లోకాన్ని ఒక్కపద్యంలోచెప్పుచూదాం" అని సవాలు చేశారు. దాసుగారు సవాలును అంగీకరిస్తూ, అతిసునాయాసంగా ఆశ్లోకాన్ని ఒకే ఒక పదంలో అతువుగా అనువదించారు. దాసుగారి ప్రతిభ వీరేశలింగంగారితో పాటు అక్కడ చేరిన శ్రోత లందరినీ విస్మయంలో ముంచెత్తింది..

కాలం గడిచింది. దాసుగారు పెద్దవారయ్యారు. వయస్సుతోపాటు కీర్తి ప్రతిష్ఠలూ,

ష్యకోటి పెరిగాయి. వీరేశలింగంగారు కూడా పెద్దవారయ్యారు.

ఒకరోజు రాజమహేంద్రవరంనుంచి దాసుగారికి ఒక కవరు వచ్చింది. సుబ్బారావు పంతులు గారితో మహా, పలువురు మిత్రులు శిష్యులు ఆవూరినుంచి పరచు దాసుగారికి ఉత్తరాలురాస్తూ ఉండేవారు. ఆ అలవాటు ప్రకారం, దాసుగారు ఆకవరునుచించి చూశారు కాని, ఆఉత్తరం దాసుగారు వూహించ లేదు. శ్రీవీరేశలింగం పంతులుగారు ఎంతో ఆదరాభిమానాలతో దాసుగారిపేర ఆంగ్లంలో వ్రాసిన ఉత్తరం అది. ఆ రోజుల్లో ఆయన పాఠ్య పుస్తక నిర్ణాయక సంఘానికి అధ్యక్షులు. శ్రీదాసుగారు రచించిన స్వతంత్రతెలుగు కావ్యం "బాటసారి" తన కెంతో నచ్చిందనీ ఆ కావ్యాన్ని ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకంగా పెట్టడానికి అనుమతించ వల్సిందనీ ఆ ఉత్తరం సారాంశం. ఆధునిక తెలుగు సాహిత్యంలో దాసుగారి "బాటసారి" మైలురాయి వంటిదని శ్రీవీరేశలింగం గారు గుర్తించారు.

ఆ ఉత్తరాన్ని చదువుకున్న దాసుగారు వంతులుగారి "స్పోర్టివ్‌స్పిరిట్"కు ఎంతో ఆనందిస్తూ "మీదయగలజాబు అందింది. సాధారణంగా డబ్బు వస్తుందనో, లేక పేరువస్తుందనో ఎందరెందరో వారి పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా పెట్టించ మని మిమ్మల్ని ఆశ్రయించే వుంటారు. అయినా, మీ అంతట మీరే వెతుకుకుని నాగ్రంథం ఎన్నికచేశారు. సంతోషం,"అని జాబువ్రాశారు. అందుకే ఆ యిరు వురూ మహాపురుషు లయ్యారు.

* * * *

తెలుగు దేశానికి "నారాయణదాసు" అనే బహుముఖ ప్రజ్ఞాశాలినీ మహాకవినీ, గంధర్వగాయకుని, లయబ్రహ్మనీ – ఒక్కమాటలో చెప్పాలంటే దాసుగారనే ఒక మహాసంస్థని ఎరుక పరచిన ఘనకీర్తిని, బరంపురం వాస్తవ్యులు శ్రీజయంతి కామేశ్వరుగారిది! శ్రీకామేశ్వరంగారు మహా పండితుడు; గీర్వాణాంధ్రాల్లో గొప్పకవి సంగీతప్రియుడు. ఆ రోజుల్లో న్యాయవాదిగా లక్షలార్జించిన మహా మేధావి.

ఇరువదేండ్లయినా నిండకముందే, ఒక సారి దాసుగారు బరంపురం వెళ్ళారు జయంతి కామేశ్వరంగారనే ఒక ప్రముఖ వ్యక్తిని కల్సుకోవాలన్న ఉద్దేశంతో. కవిత్వం సంగీతం వలెనే అతిచొరవకూడా దాసుగారికి సహజంగా అమరిన గుణం, సాంబ్లో కోర్టుకాయితాలు చూస్తున్న గుమస్తా దాసుగారిని చూస్తూనే "ప్లీడరుగారు మేడమీద వున్నారు. ఎవరొచ్చారని చెప్పాలి?" అని మామూలు పద్ధతి ప్రకారం అడిగారు, "సరే! తమరేమీ చెప్పనక్కర్లేదు. దయచేసి యిక్కడే కూర్చోండి" అంటూ దూకుడుగా మేడ మీదకు వెళ్ళారు దాసుగారు. అక్కడ ఒక కారీ మంచంమీద కూర్చుని "స్కాంద పురాణం" పారాయణం చేస్తున్న కామేశ్వరంగారు మనిషి వచ్చిన సవ్వడి వినిపించి తలెత్తి చూశారు. ద్వారం ముందర ఒక దివ్యసుందరమూర్తి నిల్చుండడంచూసి క్షణకాలం నివ్వెరపడి"ఎవరయ్యానువ్వు"? అని సౌమ్యంగానే అడిగారు. అందుకు సమాధానంగా "మానవాకృతిలో వచ్చిన గంధర్వుడను" అంటూ దాసుగారు అతి ధీమాగాఅన్నారు, దాసుగారి ప్రత్యుత్తరానికి తళ్ళిపడ్డ కామేశ్వరంగారు ఒక్కసారి మంచందిగి "ఔను! అది యథార్థమే! నువ్వు కంటపడగానే ఈ గదిలో ఏదో దివ్యకాంతి ప్రసరించి నట్లనిపించింది. రా ఇలా వచ్చి కూర్చో" అని ఆప్యాయంగా ఆహ్వానించారు. అంతే కాదు.

ఆ వచ్చిన వ్యక్తి ఎవరో, ఎటువంటివాడో, ఎందుకు వచ్చాడో. తెలుసుకోకుండా " ఈ రోజు నుంచీ మనిద్దరం సోదరులం" అని బంధుత్వాన్ని కలిపి వేశాను. ఆతరుత కామేశంగారి అండదండలతో దాసుగారు గంజాం జిల్లా అంతటా కొన్ని వందల హరికథా ప్రదర్శనలు యిచ్చారు. ఒకసారి కామేశంగారు దాసుగారికి పిడ్కోలు చెబుతూ కొంత దూరం దాసుగారి బండి వెంట నడిచి వెళుతూ కంట తడి పెట్టుకున్నారు. ప్రియమిత్రుని వియోగ భారంతో పరధ్యానంలో ఉన్న దాసుగారు అక స్మాత్తుగా కామేశంగారు కంటనీరు పెట్టుకోవడం చూచి "అదేమిటన్నా?!"అన్నారు కలవరపడుతూ. "సూరన్నా! నిన్ను ఈలోకం సరిగా తెలుసుకో లేదేమోనని విచారంగావుంది సుమా !" అన్నారు ఎంతో దిగులుగా కామేశంగారు.

* * *

ఔను – శ్రీదాసుగారి అనితరసాధ్య బహు ముఖ ప్రజ్ఞను అర్థచేసుకోవడం, ఆనందించడం అంత తేలికైన పని మాత్రంకాదు. నారాయణ దాసుగారిని కేవలం "హరిదాసుగా" మాత్రమే ఆంధ్రప్రజ గుర్తించింది. గీర్వాణాంధ్రాంగ్లాది భాషా సాహిత్యాలలో, సంగీతనాట్య జ్యోతిషాది శాస్త్రాలలో దాసుగారికిగల ప్రజ్ఞాపాటవాలను అవగాహన చేసుకో గలిగే స్థితిని ఆంధ్రప్రజలు అందుకో లేదేమో! కాక పోతే ఆ మహనీయుని నిరంతర శ్రమ ఫలితంగా అవతరించిన అమూల్య సాహిత్య సంపద అంతా ఏనాడో వెలుగుచూసి, ఆయన విప్ల వాత్మక దృక్పథం ప్రచారంలోనికి వచ్చి తెలుగు సంగీత సాహిత్య, సాంఘిక రంగాలలో ఝుంఝూ మారుతం వీచి వుండేది! శతకోటి తరంగాల ప్రోతవంటి ఆ మహనీయుని అపూర్వ సంగీత సాంప్రదాయం ఆంధ్రావనిలో వాడ వాడలా ప్రతిధ్వనించేది! ఆలస్యమైతే నేం? ఇప్పుడైనా సమ యం మించిపోలేదు. శ్రీ నారాయణ దాసుగారి అపూర్వ వ్యక్తిత్వం, సర్వతోముఖ ప్రతిభ, విప్లవా త్మక కాత్త్వికదృక్పథం అర్థంచేసుకోవడానికి తెలుగు జాతి ప్రయత్నిస్తుందని, ఆమహనీయుని అమూల్య సాహిత్య సంపదను ఆంధ్రప్రజ అనుభవించడానికి పూనుకొంటారని. అందుకు ప్రతి ఆంధ్రుడూ దీక్ష కంకణుడై కృషి సల్పుతాడని ఆశించుదాం. ★

READ "MATRUSRI"

(TELUGU & ENGLISH)

MONTHLY JOURNAL

Subscription – Annual Rs. 10/-

ఆధ్యాత్మిక మాసపత్రిక చదవండి

జిల్లేళ్ళమూడి అమ్మగారు

సంవత్సర చందా రూ 10/-

వలయువారు :– మేనేజరు 'మాతృశ్రీ' కార్యాలయం

స్టేషనురోడ్, కాపట్ల – గుంటూరుజిల్లా (ఆంధ్రప్రదేశ్)

పుంభావవాణి

— శ్రీప్రతాప వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

ఎవ్వాని సాహిత్యసృష్టి యీ జగమున
స్థిరతరమై వాసిఁ జెందె నేఁడు
ఎవ్వాని శాస్త్రీయనృత్యమ్ము లోకాన
సురుచిరమై జనస్తుతుల నందె
ఎవ్వాని మధురవాగ్వృష్టి యీ భువియందు
స్వచ్ఛమౌ భక్తిసస్యమును బెంచె
ఎవ్వాని శాస్త్రీయదృష్టి వసుమతిలో
వేదాంతభావమ్ము శాదుఁబొలిపె
ధరణి మహనీయ గానగంధర్వుఁ డెవఁడు

లోక్కె మీరఁగఁ జెవిఁగోసి కొందురెవని
హరికథల్ విన నతఁడె నారాయణాఖ్య
దాసు లలితకళావేత్త ధన్యతముఁడు.

చక్కఁగా దువ్విన నొక్కుల క్రాఫింగు
వాసిఁ దెల్పెడు మంచి మీసకట్టు
చేతుల రెంటికి సింహతలాటముల్
డంబుమై మెఱయు దండకడియాలు
మెడలోన బంగారు మేలిమి పతకమ్ము
బంగరుటంచు దువ్వలువ సొబగు
శాలికిఁ దొడిగిన గండపెండేరమ్ము
చేమంతి పూవుల శిఖ దలిర్ప

తనదు శిష్యులు మేనఁ జందన మలంది
వంతఁ శాడఁగ మేఘ నిస్వనము వంటి
గళరవమ్మున శ్రీహరికథలఁ శాడు
భవ్యచరితుఁడు 'దాసు' పుంభావవాణి.

గంభీరమ్ముగు గాత్రసౌష్ఠవము శంఖధ్వానముంబోలు నా
"శంభో" రావము విశ్వవిశ్రుత కళాచాతుర్య మత్యంత సం
రంభ మ్మొప్పెడు గానకౌశలము గీర్వాణాది వేతృత్వమున్
శుంభ న్మూర్తికి నీకె కల్గె హరిదాసూ ! భూతలమ్మందునన్.

కమనీయ హరికథా గానమ్ము చేయుచో
బ్రహ్మాండముగ నష్టపదులు రాడు
నిరుపమముగఁ గథా నృత్యమ్ము చేయుచో
వలపు లూరించు జీవళులు రాడు
శాస్త్రీయ విషయ ప్రసంగమ్ము చేయుచో
తూకాన నుపనిషత్తులు పఠించు
ధర్మోపదేశ సందర్భమ్ము వచ్చుచో
మను పరాశరుల సమ్మతిని జదువు

వేదపఠనముఁ జేయు "షేక్స్పియరు" కవిత
జదివి తెలిఁగించి వినిపించు సరసముగను
నవ్వుచు విరోధి ముఖపిధానమ్ముఁ జేయు
ఘనుని "దాసు" ను గొనియాడఁగాఁ దరంబె?

భవదీయ హరికథా వాహిని నోలాడి
సురపతి మనమునఁ బ్రోద్యమంద
రావక పాండిత్య తత్త్వమ్మునకు మెచ్చి
సుగురుఁ డాత్మ నబ్బురమునంద
రావకీనాద్భుత హోపభావ విలాస
ములకు దివ్యాంగనల్ మురిపడ
యుష్మదుజ్జ్వల గాన రోషను దిలకించి
నారదాదులు మహానందమంద

సాగిలి పుష్యబహుళ పంచమి దినాన
స్వర్గలోకమ్మునకు సుపర్వాణు లెల్ల
స్వాగతమ్మునిపల్క నీ వసుధ విడచి
ఆదిభట్లాన్వయాబ్ధి చంద్రా ! నమస్తే.

Packing For Packing Sake?

But External Covering Counts a Lot For

The Quality Materials Packed Inside !

For Protection, Perfection, Fine Finishing, Workmanship And Above All Reliability

Contact :

SREE VENKATESH & Co.,

KADAPPAKADA;

QUILON-8

KERALA.

SUPPLIERS OF PACKING CASES TO FIVE BIGGEST COMPANIES

AND MANY REPUTED FIRMS IN INDIA :


తారకప్రబంధము

— శ్రీ కొల్లూరు లక్ష్మణమూర్తిశర్మ

ఏదేశమేనా సర్వాంగసుందరంగా వెలుగొందాలంటే ఎన్నెన్నో అంగులుండాలి. శత్రుదురాక్రమణలూ కవ్వింపుచర్యలూ లేకుండా చూసుకునేందుకు కొందరు తమ జీవితాలను ధారపోస్తూ ఉంటే, మరికొందరు యుద్ధపరికరాలతోపాటు నిత్యావసర వస్తువులతోసహా కూడు-గుడ్డలను వారికీ, వారి కుటుంబాలకూ అందించేటందుకు సర్వదా అప్రమత్తులై మెలగుతూ ఉండాలి. అంతఃకలహాలూ దొంగతనాలూ దోపిడీలూ హింసాకాండలూ మున్నగు స్వచక్రభయాలనుండి పౌరులకు రక్షణ కల్పించేందుకు మరికొందరు దీక్షాకంకణాన్ని ధరిస్తూ ఉంటే, వస్తువుల సరఫరాలతోపాటు ఆధివ్యాధులు దెబ్బతీయకుండా ఉండేటట్లు చూచుకోడానికి మరికొందరు నడుంకడుతూ ఉండాలి. వాళ్లందరికీ సర్వశాస్త్ర కళారంగాల్లో ప్రత్యేక శిక్షణ గరపి ఉత్తమపౌరులుగా తయారుచేసేటందుకు వజ్రసంకల్పంతో మరికొందరు ముందంజ వేస్తూ ఉండాలి. సర్వులకూ సర్వదా మహానందాన్ని ప్రసాదించేటందుకు మరికొందరు సంసిద్ధులవాలి. ఇట్లాంటి వింతవిశేషాల నన్నింటినీ ప్రాచీనానుభవంతోపాటు వర్తమానసిద్ధాంతాలను జతపరుస్తూ శాస్త్రీయ విధాతలుగా ప్రసిద్ధి కెక్కేటందుకు అధీత బోధాచరణ ప్రచారమార్గాల్లో సిద్ధహస్తులయిన కవిపండిత గాయకాదులు ఎంతేనా అవసరం. కళలు అరవై నాలుగయినా అనంతాలయినా అందులో సంగీత-సాహిత్యాలే ప్రముఖస్థానాన్ని అధిష్ఠిస్తాయి. వాల్మీకి మొదలు నేటివరకూ ఎందరెందరో మహాకవులు అవతరించి సంగీత సాహిత్యాలను మేళవించి మహాకావ్యప్రబంధాదులను రచించిన సంగతి జగద్విదితమే. దేశభాషలుకూడా దేవభాషాస్థానాన్ని అందుకొనేటందుకు గట్టిప్రయత్నాలను ప్రారంభించి నప్పటినుండీ సంస్కృత భాషతోపాటు ప్రాకృతము-శౌరసేని-మాగధి-పైశాచి-చూళికాపైశాచి-అపభ్రంశాది భాషలతోపాటు స్వదేశభాషల్లోనూ ప్రత్యేక నైపుణ్యంగల మేధావుల అవసరం పెరిగింది. మన తెలుగుభాషలో నన్నయాదులంతా అట్లాంటివారే. కాని తెలుగుకవులంతా సంగీత సాహిత్య సమ్మేళనంలో అశ్రద్ధ వహించారనే చెప్పాలి. త్యాగయ్యాది గేయకవులు ఆవిషయంలో అగ్రతాంబూలాన్ని అందుకున్నారు. భట్టుమూర్త్యాదులు మచ్చు తునకలగా అచ్చటచ్చటా స్పీయకవనల్లో సంగీత ప్రవృత్తి మాత్రంచేతనే తృప్తి చెందారు. పద్యానికీ పాటకీ తేడా లేనట్లే వాల్మీక్యాదులంతా స్పష్టంగా చెప్పినా ఆ పాడే పద్ధతి మాత్రం మనకాలంలో లోపించినట్లు కనబడ్డానికి కారణాలు ఏవేవో ఉంటాయి. అట్టి లోపాల నన్నింటినీ పూర్తిచేసి సంగీత సాహిత్యాల విశిష్టస్థానాన్ని పునరుద్ధరించేటందుకు అవతరించిన అవతార పురుషులు శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాస మహనీయులు. వీరిని యీ ప్రాంతం వారంతా "దాసుగారు" అంటారు.

ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకాలోని "అజ్జాడ" అనే అగ్రహారం శ్రీ నారాయణ దాసుగారి స్వస్థలం. తల్లిగారే దాసుగారికి ప్రథమ గురు వగుట విశేషం సోదర సోదరీమణులలో దాసుగారే చురుకుగా ఉంటూ ఉండడంవల్ల సర్వులూ వారినే ఆప్యాయతతో చూస్తూ ఉండే వారు. విజయనగరం రాక, ఆంగ్లవిద్యాభ్యాసమూ సంగీత స్వయంకృషి, కవిత్వాదులన్నీ మెరుపు మెరసినట్లు తలిదండ్రులయిన లక్ష్మీనరసాంబా వేంకటచయనుల ఆశీర్వాద ప్రభావంవల్ల ఒక్క సారిగా కారస్థాయీ అందుకొన్నాయి. క్రమంగా దేశాటనం రాజాస్థాన సమ్మానాలు ప్రారంభమయి సంగీతకాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమించాయి. వేల కొలదీ శిష్యులు విద్యాభ్యాసం ముగించుకొని హాయిగా సుఖజీవనాలు చేయడం ప్రారంభించారు. ఒక్కొక్క గ్రంథరచన సాగుతూఉండగా "హరికథ" అనే యక్షగానాన్ని ఆంధ్ర సరస్వతికి సమర్పించుకొని హరికథా పితామహులయ్యారు. సావిత్రి వరప్రసాదంవల్ల సంప్రాప్తమైన పైకైకకుమార్తె వివాహోదులూ, దౌహిత్రీ దౌహిత్రుల ఆటపాటలూ భాంధ్యప్రయోగాన్ని మరపిస్తూ ఉండగా శ్రీ దాసుగారు హరికథా కాలక్షేప గ్రంథరచనా విద్యాప్రదానాలతో కాలం వెళ్లిస్తూ ఉండేవారు.

శ్రీ దాసుగారు అచ్చతెనుగులోనూ సంస్కృతాంధ్రాలలోనూ అనేక గ్రంథరాజాలను వెలయించారు. పారశీక-ఆంగ్లభాషలలో గొప్పపండితులు. గజేంద్రమోక్షణం పాఖ్యానమూ అంబరీషోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, హరిశ్చంద్రోపాఖ్యానము రుక్మిణీకల్యాణము ప్రహ్లాదోపాఖ్యానము జానకీ శపథము సావిత్ర్యుపాఖ్యానము భీష్మచరితము యథార్థ రామాయణము వగైరా హరికథాగేయ కావ్యాలను మిశ్రాంధ్ర భాషలో రచించారు. ఉమర్ ఖయ్యాం అనే



THE IMPERIAL
TOBACCO COMPANY OF INDIA LIMITED

Registered Office Virginia House 37 Chowringhee Calcutta 16

VISAKHAPATNAM BRANCH

Thompson Road Visakhapatnam 1 Andhra Pradesh

Phost Box 12 Visakhapatnam 1
Telephone 3638
Telegraphic Address Powhattam

గ్రంథాన్ని అచ్చతెనుగులోను సంస్కృతంలోను అనువదించారు. శ్రీ హరికథామృతము, కారక ప్రబంధము అనువానిని సంస్కృతభాషలో రచించారు. మారుగంటి, గౌరమ్మపెండ్లి, మ్రొక్కుబడి, వెన్నుని వేయిపేర్ల వినతి, వేల్పుమాట, వేల్పు వంద మున్నగు కావ్యాలను అచ్చతెనుగులో వ్రాసేరు. సారంగధర నాటకము, నవగసతరంగిణి, సూర్యనారాయణ శతకము, కాటసాని, శివ - ముకుంద-సత్యవ్రత శతకములు మిశ్రాంధ్రభాషలో రచించారు. శ్రీ దాసుగారు సంస్కృతభాషలో రచించిన "కారకప్రబంధము" ను గొద్దిగా సమీక్ష చేస్తాను.

అయిదు సర్గలు గల సంస్కృత ప్రబంధము "కారక ప్రబంధము". ప్రథమ, ద్వితీయ, పంచమ సర్గలలో ఏభై చొమ్మిదేసి శ్లోకాలూ, తృతీయ సర్గలో ఏభై యొనిమిది శ్లోకాలూ చతుర్థ సర్గలో అరవై మూడు శ్లోకాలున్నూ వెరసి రెండువందల తొంభై యొనిమిది శ్లోకాలతో నీప్రబంధం రచించ బడింది. 1 ఉపజాతి 2 మాలినీ 3 అనుష్టుప్ 4 ప్రస్థర 5 వసంతతిలక 6 పుష్పితాగ్ర 7 ద్రుత విలంబిత 8 భుజంగప్రయాత 9 స్వాగత 10 శార్దూల విక్రీడిత 11 పృథ్వి 12 శిఖరిణి 13 హరిణి 14 మందాక్రాంత 15 ఉపస్థిత 16 గీతి 17 మత్త 18 పంచచామర 19 చంద్రలేఖ 20 హరిణప్లుత 21 శ్యేనిక 22 సుభద్రక 23 ఆర్యాగీతి 24 శంభు నటన 25 క్రౌంచపద 26 తన్వి 27 మత్తాక్రీడ 28 మత్తేభ 29 సుముఖ 30 మత్తమయూర 31 మౌక్తికమాల 32 అక్ష్మి 33 చంచరీకావళి 34 తోటక 35 లలిత 36 భుజంగవిజృంభిత 37 వాతోర్మి 38 వైశ్వదేవి 39 శుద్ధవిరాట్ 40 విశాన 41 ప్రహర్షిణి అనే వృత్తాలు వాడబడినవి. చక్రబంధాదికములు గూడ నున్నవి. ఉపమ, స్వభావోక్తి, ఉత్ప్రేక్ష, అర్థాంతరన్యాసాద్యలంకారాలు వాడబడినవి. క్వాచిత్కంగా శబ్దాలంకారాలనూ చూపేరు. ఇక కథా సంవిధానాన్ని పరికిద్దాం.

వింధ్యప్రదేశంబున చంచన్నదీతటంబున సంశ్రిత కల్ప గ్రామంబున సుదతీ మహేశ్వర బ్రాహ్మణ పుణ్యదంపతుల ముద్దులబిడ్డడు కారకుడు పెద్దల తపఃప్రభావంవల్ల ఉదయించే సరికి దేవతలంతా స్తోత్రం చేయగా లోక సంరక్షణార్థం అవతరించిన సంగతి వారికి చెప్పిన తర్వాత జాతకర్మాది సంస్కారాలతో పాటు చదువు సంధ్యలు సాగించాడు. వాగ్వివాదాలలో శాస్త్రచర్చలలో గొప్పవాడని పించుకున్నాడు. విద్యారంగంలో దిగ్విజయయాత్ర సాగిద్దామనే తలంపు కలిగింది. విబుధ నగరం వెళ్లేడు. రాజసన్మానం పొందాక రాజపుత్రునితో మైత్రిని వెరపి ఉభయులూ నావమీద చంద్రద్వీప మందలి చంద్రమతీపురికి వెళ్ళేరు. ఆగాజు గౌరవించి స్నేహితు డయాడు. ఇంతలో రాజాను జుని దుష్టులు నిర్బంధింప వారితో పోరాడి ఉభయులూ విజయంసాధించారు. రాజు సంతోషంతో కారకుని స్నేహితుడైన రాకుమారునికి తనకూతు నిచ్చి వివాహం చేశాడు. కారకుడూ గృహస్థాశ్రమం స్వీకరించి సుఖజీవనం చేస్తూ పుత్రపౌత్రాదులతో కాలం వెళ్ళించాడు.

ఇంత చిన్నకథను చక్కని ప్రబంధంగారచించిన దాసుగారి ప్రతిభావిశేషాలు అనన్య సామాన్యాలు. మేఘసందేశమంత చిన్నదీకాదు. మహాకావ్యాలంత పెద్దదీకాదు కారక ప్రబంధం. చినచిన్న వర్ణనలు స్వాభావికమైన అందాన్ని ప్రబంధానికికూర్చాయి.

పౌరు లందరికీ బ్రాహ్మణరాజకుమారులు ఆదర పాత్రు లయ్యారన్న విషయాన్ని దాసుగారు ఎట్లాచిత్రించారో చూడండి.

"కుమారికాప్రియా కులాంగనా
స్సహోదరా సుహృ
ద్వరా యువాన ఇత్యతీవ
పుత్రకా జరజ్జనాః
తదాహ్వయంత తా వుభా
వశేష లోక సమ్మతా
ద్విషంతి కే మహీతలే
నితాంత సద్గుణాన్వితాన్."4–19.

కుమారికలు ప్రియుళ్ళను, కులాంగనలుసహోదరులను, యువకులు స్నేహితులను, జరజ్జనులు పుత్రులనుఆహ్వానించునట్లు వీరిని ఆహ్వానించేవారట. వారిని ద్వేషించే వారే లేరట.

పూజ్యులను దూషిస్తూ, మద్యమ్మష్టాన్న లతులై గొర్రె పందేలతోనూ, కోడి పందేలతోనూ జీవితాన్ని గడిపే దుష్టుల్ని దాసుగారు ఎట్లావర్ణించారో చూడండి.

" అహారహా రిహా మేషాన్
కుక్కుటాన్ యోధయిత్వా
సతత మధిక పూజ్యాన్
దూషయిత్వా మదేన
ప్రతిదిన ముపదంశై
రేష మద్యం నిపీయా
గమయ దవధి మాత్మాయు
ర్యథాజాత ఇత్థమ్ । 2-18.

అట్లానే ధూర్తపీఠాధిపతులను దాసుగారు వర్ణించిన విధానమును తిలకింపుడు.

"ఉపతర మివాద త్తంపాదపూజాధనంచేత్
అయ మకురుత దాసీపుత్ర గేహేఽపి భిక్షాం
అనయమఖిల బంధూన్ స్వాన్పరిత్రా డసుప్యత్
సకలమతనియంతా ధ్రాంపీఠాధిగ తా 2–27.

అత్యధికమైన ధనం పాదపూజా సమయంలో సమర్పిస్తే దాసీపుత్రుని యింటిలోనై నాసరే భిక్షను స్వీకరించే టందుకు సిద్ధమేనట ఆపన్యాసి. బంధు పోషణ కోసం ఎత్తులట. చిత్రాతి చిత్రములయిన ఇట్లాంటి వర్ణనా విశేషాలింకా ఎన్నో ఉన్నాయి.

"ప్రబంధః కల్పనాకథా" అన్నారు పెద్దలు. ఒక్క కథేగాక వర్ణనలుకూడా కల్పితమనోహరాలే ఈ ప్రబంధంలో. వేదవిహితమైన సంస్కారాలకు ప్రత్యేకమైన గౌరవస్థానాన్ని ప్రథమసర్గలో చూపించిన దాసుగారి కవిత సర్వతో ముఖంగా ప్రవహించినదనడంలో సందేహం లేదు. ఇంచు మించు ప్రతిశ్లోకమూ ఒక వైశిష్ట్యాన్ని ప్రదర్శిస్తూనే ఉండడం వీరికవితలోని ప్రత్యేకత, ఇకవీరి కావ్యాది ప్రతిజ్ఞ చూద్దాం.

"పద పూరణమాత్ర ఫలకపదముగాని, ఉపసర్గగాని, ఉపసర్గ సమానాకారముగాని, పునరుక్తిగాని, అప్రసిద్ధోపసర్గగాని, అప్రసిద్ధోపసర్గసమానాకారముగాని, భిన్నలింగవచన సాదృశ్యముగాని, లోకాతీత పదార్థవాచక శబ్దము లేకుండా దివ్ధాతు ఘటితముగానిలేవు. భూతకాల క్రియా వాచకములగు లుఙ్ లఙ్ లిట్లులు, క్రమముగా ప్రథమ, ద్వితీయ, తృతీయ సర్గలలో చూపబడినవి. భూతేతర క్రియా వాచక తిజంతరూపములేదు. అవైదికము లైన పాణినీయ సూత్రములకు ఈ కావ్యము ఉదాహరణము."అని శ్రీ దాసుగారు కావ్యాదిని ప్రతిజ్ఞ చేసియున్నారు. దీనిని బట్టి దాసుగారి ప్రతిభ

సంస్కృతకావ్యంలో ఎట్లావున్నదో అట్లా ఊహించవచ్చు. ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు పాశ్చాత్యం భంగాయొంచిన దీనిమనతను గుర్తించి మిగిలిన విశ్వవిద్యాలయాలవారుకూడా పాశ్చాత్యభాగంగా ప్రకటిస్తే విద్యార్థులకు నవీన కావ్య నిర్మాణ పటుత్వాన్ని ప్రసాదించిన వారవుతారు. ఇట్టి పదవకాశాన్ని కల్పించిన పెద్దలను అభినందిస్తూ సర్వులూ కారకాన్ని పఠించి ప్రముదితు లగుదురు గాక ! యని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శివాయగురవేనమః

EVEREST PLASTIC & CHEMICALS

YAMUNANAGAR [Haryana]

Manufacturers of :—

Quality plastic Cane
Polythene Lay - flat Sheets, Tubes, Bags and Liners.
Kartex Car Seat Covers.
Moulding articles e. g. Chair Shoes, Umbrella Handles etc.

Prop :—

MESSRS. JAGDISH PARSHAD VIDYA SAGAR
Timber Merchants, Government Contractors & Order suppliers
YAMUNANAGAR-2 (Haryana)

With the Best Compliments of :

B. P. RANGA RAO

Beedies, Cigarettes; Matches Wholesale Merchants.


MAIN BAZAR

GUNTUR-1.



THE MUSIC COLLEGE AT VIZIANAGARAM.

This was the First of its Kind in the whole of South India. Inaugurated in the Year 1919 under the Principalship of Harikathapitamaha Pandit **SRI ADIBHATLA NARAYANDAS.** This Unique Classical Institution later on had the proud previlege of allowing its Curriculam to be adopted by the "VISWA BHARATI" of Gurudev Tagore at Santi Nikotan.



The Statue of Harikatha Pithamaha

SRIMADAJJADADIBHATLA NARAYANADAS

in the premises of the Maharajah's Music College. Vijayanagaram.

నారాయణదాస నవరత్నమాలిక

— కరుణశ్రీ

ఎవరీ ముగ్ధమనోజ్ఞ దర్శనుఁ! డెవండీ శారదామూర్తి! యీ
నవ శృంగార రసావతారుఁ డెవరన్నా ! శ్రీమదజ్జాడయే
యవునా ! ఆ దరహాస ! మానడకతీ! రాణివి! యాదర్శ ! మీ
కవితాదీప్తి ! యనన్య సాధ్యములురా ! కైమోడ్పు లందింపరా ! ౧

పండించె నీకాలి గడ్డపెండెరము రం
గారు ముంగారు బంగారు పంట
నర్తించె నీ కీర్తి నవనవ స్ఫూర్తి యా
సేతు శీతాచలాక్రాంతలాన
జోహారు లందె నీ సాహిత్యనందిను
కదలించి సహృదయ హృదయములను
గంభీరమయ్యె నీ "కళభళి" నినాదంబు
దిగ్దిగంతాలఁ బ్రతిధ్వనించి
కాంతులీనెను రాజసభాంతరాల
నీ జయశ్రీ దృగంత నీరాజనాలు;
యతుగాన కళా మహోధ్యతు పదవి
అతురంబయ్యె నీ పట్ల "నాదిభట్ల!" ౨

చిఱుతాళముల జత చేధరించినఁజాలు
లయతాళములు శుభోదయము పలుకు
తాలిగజ్జె లొకింత ఘల్లుమన్నంజాలు
భరతమ్మ నీ ముందు శిరసు వంచు
వీణ తంత్రుల మునివ్రేళ్లు సోకినఁ జాలు
సంగీత వాహిని పొంగి పొరలు
గంటంబుఁ బూని క్రీగంటఁ గాంచినఁజాలు
కవిత నీ యెదుట సాక్షాత్కరించు

వేటి కథలందు నీ పేరు చెప్పక
గజ్జె గట్టువాడు కావరాడు;
తెలుగు వెలుగు దేశదేశాల నింపిన
వారికథాపితామహా ! నమోస్తు ! ! 8

"కల్యాణి రుక్మిణీకన్య" మెల్లగ నల్ల
నయ్య బుజమ్ముపై చెయ్యివై చె
"జనని జానకి" మహోపథమ్ముతో సువ
థమ్ము చూపెను సతీధర్మమునకు
"వరగాత్రి సావిత్రి" వైవస్వతుని నిల్పి
మగనిప్రాణాలకై తగవులాడె
"చిన్ని మార్కండేయు" శివభక్తి పదమెత్తి
మృత్యుదేవత గుండె మీదఁదన్నె

"ప్రొక్కుబడిఁ" బిక్కువడి వేదబుక్కులెల్ల
నచ్చపుం దెల్గు కలకండ లచ్చువోసె:
నీదు ప్రతిభకు లోనుకానిది మఱేది?
స్వరసురత్రాణ ! అష్టభాషాప్రవీణ ! 9

చల్లపల్లి నృపాలు సంతోష మెంతయో
గండపెండెర మిచ్చి గౌఁవించె
ఆనందగజపతి మేనెంత పొంగెనో
రమణీయ రత్నహారము లొసంగె
మైసూర్ మహారాజు మదిముదమ్మొదిలెంతో
కనకాంబరమ్ములు కట్టఁబెట్టె
సరస విద్వన్మహా సమితి మేలెట్టిదో
ఘంటాసువర్ణ కంకణము లిచ్చె

లలిత సంగీత సాహిత్య కలిత యగుచు
భరత భారతి హారతి పట్టె నీకు
వారికథావ్యాసునకును – స్నేహార్ద్ర మధుర
హాసునకును – నారాయణదాసునకును – ౫

" నేతి " సౌవర్ణమాణిక్య పీఠము వెట్ట
"కుప్పా" జగా వెల్ల గొడుగుఁ బట్ట
"నౌడూరి" శిల్పసుందర కిరీటముఁ గూర్ప
"అమ్ములు" శ్రీతీలకమ్ము తీర్ప
"చీరాల" నవరత్న హారాలు కై సేయ
"చిట్యాల" మంజు మంజీరములిడ
"కూచిభట్ల" మనోజ్ఞకుండలా లర్పింప
"ములుకుట్ల" పన్నీరు చిలుకరింప
" కాణి " యును " వేణి " " రాణి " పారాణి దిద్ద
కొలువుదీరెను హారికథా కువలయాక్షి:
మ్రొక్కె నీకు సుగాత్రి నీ ముద్దు పుత్రి
నెట్లు దీవింతువో ఆదిభట్లబాబు! ౬

"కాలాజి" సరిక్రొత్త పారిజాతము లివ్వి
"భోగలింగము" జాజిపూవు లివ్వి
"పరిమి సుబ్రహ్మణ్యు" సరసీరుహాము లివ్వి
"పాతూరి" వకుళ పుష్పమ్ములివ్వి
"పెద్దింటి" మేల్ గులాబీ ప్రసూనము లివ్వి
"ములుకుట్ల" సంపెంగ మొగ్గలివ్వి
"కాల బ్రహ్మానందు" నీలోత్పలా లివ్వి
"తెల్లాకుల"వి మంచి మల్లెలివ్వి
కమ్మని సుగంధములు విరజిమ్మ నేఁడు
హారికథోద్యాన వనమందు; నందుకొనుము
నీవు వాటిన తోటలో పూవులొసఁగు
శ్రీసపర్య, నారాయణదాసపర్య !! ౯

"ఎవఁడురా! యచట తెండింకొక్క గ్లా" సంచు
అమృత రసికులకు వాఙ్మ యొసఁగి
"సుధకంటె మా హారికథలెస్స" యని బృహ
స్పతితోడ నర్మళాపణము నెఱపి

"పసుపు మ్మా వాణి! చేదీ వీణ! సరిక్రొ త్త
తీవలా" యని "గిరాందేవి" నడిగి
"ఆగవే రంభ! ... హా స్త మట్టులు గాదు
త్రిప్పిపట్టు" మటంచు తప్పుదిద్ది

"ఏమయా! క్రొ త్తసంగతు లే మటంచు
బ్రహ్మామానసి పుత్త్రిని పలుకరించి ;
ఆదిభట్ల నారాయణాఖ్యము మహాస్సు
తిరుగు నిందందు స్వర్గమందిరములందు.

సంగీత సాహిత్య జగదంగణము ధగ
ద్ధగిత మ్మొనర్పు గంధర్వకార
వాసి గాంచిన మహా వాగ్గేయ కారుడై
ధారతి నర్చించు భక్తమౌళి
అమరుడౌ "ఉమరుఖయ్యాం" రుబాయతు లాంధ్ర
సంస్కృతమ్ముల కెత్తు సవ్యసాచి
హరికథారాజ్య మూర్ధాభిషిక్తుండయ్యు
సార్థం బొసుంగని పార్థివుండు

వాలుమెలి మీసకట్టు, జులాయిజుట్టు,
నొసట కుంకుమబొట్టు, మేల్ పసిడి గట్టు,
పిడికిలి పట్టు! నడయాడు వేల్పుచెట్టు!
హరికథా శిల్ప సమ్రాట్టు! "ఆదిభట్టు"

★

కరుణాలోకన జాల రాత్రిచర మేఘస్తోమవాతూల సిం
ధుర చర్మాంచిత చేల మూర్ధవిలసద్ద్యోవాహినీకూల ప
ద్మినిజాచిత్త విలోల భక్తజన హృద్వీధీనటచ్ఛీల భా
స్వర దక్షిణ యశోవిశాల శశిరాజశ్ఛాల మృత్యుంజయా!

(శ్రీ దాసుగారి "మార్కండేయ చరిత్ర" నుండి.

FOR ANYTHING AND EVERYTHING IN TIMBER

(Logs, Sizes, Planks, Packing Materials & Furniture)

MANGO PLANKS A SPECIALITY.

★

Please Contact to :-

St. Stephen's Timber Depot

Telegram
"SANTHOMS"

Telephone
2147.

KOTTAYAM - 8

KERALA STATE.

హరికథా పితామహుడు

— శ్రీ దర్మవరపు సీతారామాంజనేయులు

పూర్వము ఉత్తరహిందూస్థానమున, మ్లేచ్ఛుల బాధలకు ఓర్వలేక, సౌరాష్ట్రమునుండి కొన్ని బ్రాహ్మణకుటుంబములు ద్రవిడదేశమునకు తరలి వచ్చినవి. అందు వదమూడు గోత్రములవారు, గోదావరీ తీరము సస్యశ్యామలమని విని అచటికి తరలి వచ్చిరి. వారు సకలశాస్త్రములయందు అపారమగు పాండిత్యమును సంపాదించిన ఘనులు. యజ్ఞయాగాది క్రతువులొనర్చిన పుణ్యపురుషులు. భూరి దానములు నొసగిన భూసురోత్తములు.

సుమారు 250 సంవత్సరముల క్రితము జయపుర సంస్థానమును కృష్ణప్రభువను మహారాజు పాలించుచుండెను. ఆయన బ్రాహ్మణభక్తుడు. వేదశాస్త్ర పురాణాదులయందు అభిరుచి గలవాడు. వానికి సంతానములేదు. ఆతడు గోదావరీ తీరమందు విడిసి యుండిన భూసురోత్తములలో శ్రేష్ఠుడు, భారద్వాజసగోత్రీకుడగు ఆదిభట్టును జయపురమునకు పిలిపించెను.

ఆదిభట్టు మహారాజునకు సంతానప్రాప్తికై నొక యజ్ఞమును గావించెను. పిదప కొన్ని నాళులకు మహారాజునకు పుత్రసంతానము గల్గెను. వానికి రామచంద్రుడని పేరిడిరి. మహారాజు ఆనందమునకు మేరలేదు. అర్ధరాజ్యమును బ్రహ్మణ్యుని ఆదిభట్టును వేడుకొనెను. అందులకు ఆదిభట్టు సమ్మతింపలేదు. వాని కర్ధరాజ్యమెందులకు? ఆయన తపస్సంపన్నుడు. అర్ధకామముల కాతడిచ్చు విలువ తృణప్రాయము. అప్పుడు ఆదిభట్టు, అట్టవర్ష ప్రాయుడై హయగ్రీవుడను నామము గల్గిన తన కుమారుని కృష్ణప్రభువున కప్పగించి తాను భార్యాసమేతుడై తపమాచరించుటకు వెడలిపోయెను.

ఆ హయగ్రీవుడు పెరిగి పెద్దవాడై సకల శాస్త్రములయందు నిష్ణాతుడయ్యెను. కృష్ణప్రభువు వాని కర్ధరాజ్యమొసంగెను. అంతట హయగ్రీవుడు నందాపురిని రాజధానిగా చేసికొని బహుకాలము పాలించెను. అనేక యజ్ఞయాగాది క్రతువులొనర్చి భూసురులకు అనేక అగ్రహారములను కాన్కగా నొసగెను. ఆ మహనీయుని కీర్తి దశదిశల వ్యాపించెను.

అట్టి హయగ్రీవునకు పితృఋణము తీర్చుకొనవలెనను సంకల్పము గలిగెను. అందులకు తాను గృహస్థుకావలెను. రాజ్య పాలనపై విసువు గల్గుటచే తన స్వగ్రామమగు పేరూరునకు బోవుటకు నిశ్చయించుకొని రామచంద్ర ప్రభువునకు తన అర్ధ రాజ్యము నొసగెను. రామచంద్రప్రభు వెంతవేడుకొనినను ఫలితము శూన్యమయ్యెను. హయగ్రీవుడు నందాపురమందు కొన్ని నాళులు గడపి పుట్టంగి, సీతానగరములలో కొన్ని దినములుండి కడకు అష్టాదశ అగ్రహారములకు ప్రభువై శ్రీకాకుళము జిల్లాలోని స్వర్ణముఖి నదీతీరమందలి అట్టాడయను గ్రామమున స్థిరనివాస మేర్పరచు కొనెను.

అట్టి సద్వంశమందు సోమభోక్త యను మహాపండితుడు జన్మించెను, వాని కుమారుడువేంకట

సైనులు. సంగీత సాహిత్యములందు నిధి ప్రసిద్ధి చెందిన పౌరాణికుడు. ఆయన ధర్మపత్ని రామాయణ, భారత, భాగవతాది పురాణములను పుణికి పుచ్చుకొనిన విదుషీమణి. ఆమె పేరే నరసమాంబ. చదువు లవ్వ అని ప్రసిద్ధనామము. ఈ పుణ్యదంపతులకు ఐదుగురు కొమార్తెలు గలరు. వారికథా పితామహుడు శ్రీనారాయణదాసుగారు అందు ఐదవవారు.

శ్రీ దాసుగారి తండ్రి వెంకటసైనులుగారి వద్ద శ్రీగంటి నీలకంఠావధానులు, శ్రీ ఆదిభట్ల శ్రీరామమూర్తిగార్లు శుశ్రూష చేసి సంగీత సాహిత్యములను నేర్చుకొనుచుండిరి. శ్రీ దాసుగారికి పసితనమునుండియు సంగీతమన్నను, పురాణమన్నను మక్కువమెండు. ఆయన ఏకసంథాగ్రాహి. పురాణము చెప్పుచుండు తండ్రిగారికి అడ్డమువచ్చి గ్రంథమువంక తదేకదృష్టితో చూచుచుండెడివాడు. ఎంతవారించినను వినెడువాడుకాదు. అవన్నియు కంఠోపాఠముగా వల్లెవేయువాడు. తల్లి రామాయణ, భారత, భాగవతా పురాణసారమునందించెను. అవన్నియు కరతలామలకమయ్యెను. "ప్రపేదిరేప్రాక్తన జన్మవిద్యాః" అను మహాకవికాళిదాసు సూక్తి వీనిలో చక్కగా మూర్తీభవించెను.

శ్రీదాసుగారి కుటుంబము సిరిసంపదలతో తులతూగుచుండెను. పెద్దన్నగారగు జగ్గావధాని అమేయ బలసంపన్నుడు. మహాపండితుడు. ఆయన బహుభాషాకోవిదుడు, చతురుడు, రసజ్ఞుడునగు విజయనగర సంస్థాధీశుడై ఆంధ్రజాతి మహారాజుకొల్వునందుండెడివాడు.

ఆనాటి విజయనగరము సిరిసంపదలకు, సంగీత సాహిత్య వేదశాస్త్రపండితులకు ఆలవాలము. ఎల్ల పేళలా పండితగోష్ఠులు, శాస్త్రచర్చలు, సంగీత నాటక సభలు, స్వామికి ఉత్సవములు జరుగుచుండెడివి.

శ్రీదాసుగారు స్వరబ్రహ్మ. వారిహృదయము నిర్మలము, నవనీతము, దయాపూరితము. విరసాదలన్న కడు ప్రేమ. శ్రీమంతులన్న నిర్లక్ష్యము. అర్థదృష్టి స్వల్పము. సత్యము, అహింసలు మహాప్రాణములు. అనృతము, జీవహింసలు మహాపాపములని వాని తలంపు.

శ్రీదాసుగారు సాహిత్యములో అమృతమగు కృషి సల్పిరి. తెనుగుభాషపై వారికిగల మక్కువ మెండు. ఉదా:—

మొలకలేతదనము । తలిరులనవకంబు
మొగ్గసోయదనము । పూవుతావి
తేనెతీయదనము । తెన్గునకేగాని
పరుషసంస్కృతాఖ్య । భాషకేది?

అని నుడివెను. అంతిమాత్రమున వారికి ఇతర భాషలపై ఆసక్తి లేకపోలేదు. సంస్కృత, కన్నడ, ఆంగ్ల, గ్రీకు, లాటిన్ పారశీకభాషలలో అనర్గళముగా నుపన్యసించుటయేగాక అనేక ఉద్గ్రంథములు రచించెను.

ఉద్రేకపూరితమగు మనస్సునందు, ఉత్సాహవశమునఁ దోచు వింత వింత ఊహాలకు యథోచితమగు అహుర సందర్భముల గూర్చుటయే రచన అని అభిప్రాయపడువాడు. సంగీత విద్వాంసునకు, కవికి పద్యమునకు, సంగీతమునకు గల భేదములను శ్రీదాసుగారు. "A poet is a thinker and a musician is a worker. poetry is abstract and music is concrete. poetry is theoritical and spiritual and music is Practical and material. poetry is the cause and music is the effect. Nobody

can criticise a poet's imagination, as it is absurd, if anyone attempts to know the knower అని (ఉమర్‌ఖయ్యాం ప్రస్తావనలో) చెప్పిరి. అదియును గాక గ్రంథరచన ధన సంపాదన కొరకు గాదని. మనస్సు తృప్తికి, కీర్తి కొరకు మాత్రమే అని పదే పదే చెప్పుచుండెడి వారు. దేహసౌష్ఠవము వలననే బుద్ధికసించునని, వృద్ధాప్యములో బుద్ధిమందగించునని, అందుచే, శరీరము సమ్యక్‌స్థితియందుండు నపుడు గ్రంథ రచన సేయుట సర్వోత్తమమని నుడివెడివారు.

శ్రీదాసుగారు రుక్మిణీ కల్యాణము, సావిత్రీ చరిత్రము, అంబరీషచరిత్రము, జానకీ శపథము, మున్న గుఅనేకహరికథలను శ్రీరామచంద్రశతకము, కాశీశతకము,సూర్యనారాయణశతకము. మున్నగు శతకములను ఉమర్‌ఖయ్యాం, కాటసారి మున్నగు కావ్యములను, జగజ్జ్యోతియను వేదాంత గ్రంథమును, కారకమను శృంగార ప్రబంధమును సారంగధర మున్నగు యక్షగానములను, "నవరసతరంగిణి" అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించెను. భగవద్గీతాను వాదమును, మ్రొక్కుబడియను మంత్రాన్ని వాదమును, రచించిశంకరభగవత్పాదులకు అంకితమొసంగెను.

శ్రీదాసుగారి కవిత్వసంపదకు ఉదా :-
కాటసారియను గ్రంథములో వేగిమికుడు ప్రియురాలిని తలచుకొని-

"మొదట వావులెరింగిన ముద్దుచూపు
బిదపగురులుంచు దాపునబెదరుచూపు
దగిలిహెడకాయజాలని దిగులుచూపు
గనులదూబూచిచూపు నాకన్నెచూపు"

మరియు

"నిడువాలుకనులు, తీయని
నుడువులు, ముంగురులు చెదలు నుదురు
త్తడిమేన, సన్ననడుము, పొన్నేలు
గడదగు నీ నడక, కనులగట్టున్నమీ!"

ఇక పసిపిల్లలపై వానికుండు వేగిమను-
"వెక్కి వెక్కి యేడ్పు, వెంటనేచిరునవ్వు
నడుము నడుము, బుస్సలిడుట.
గ్రుక్కగ్రుమింగినంత గున గునలాడెడు
వేడ్క తెలసి అనుభవించనైతి"

వెల్లడించెను. ఇక కాశీశతకములో శ్రీ కాశీ విశ్వనాథుని జూచి సంస్కృతములో

శ్లో॥ విశ్వేశ్వరాభిషేకాయ
సతి భాగీరథీ జలే
కాశ్యాం కో మాం వాంఛతీతి
నారికేలో నజాయతే.

(విశ్వేశ్వరుని అభిషేకించుటకు పవిత్రమగు భాగీరథీజలముండగా కాశియందు నన్నెవ్వడు వాంఛించును? అని కాశియందు నారికేళము పుట్టుటయే మానివైచెను.)

మరియు శ్రీరామచంద్రశతకమందు శ్రీరాముని ఈక్రింది విధముగా ప్రార్థించెను.

శ్లో॥ నభోనైల్యవద్రూప్యవచ్ఛక్తికాయాం
త్వయీదం జగత్సర్వ మధ్యస్తమేవ
అసంగోభవాన్సచ్చిదానంద మూర్తి
స్త్వయాపాలనీయావయం రామచన్ద్ర ॥

(ఆకాశమందు, నీలిమయు, ముత్తెపు చిప్పనుందు వెండియువలె, నీయందు అధ్యస్తమైయేయున్నది. నీవు దీనితోడి సంబంధములేని సచ్చిదానందమూర్తివై యున్నావు. మేము నీ చేతనే పాలింప దగినవారము.)

ఇక శ్రీదాసుగారు మానవ గంధర్వుడనని సగర్వముగా చెప్పుకొనువారు. సంగీత కళానిధి

హిందూస్థానీ కర్ణాటక ఖాణీలను మేళవించి, విచిత్రరీతులలో ఖాది పండిత పామరులను రంజింప చేయువారు. రాగము ఒక గంట, ఖానము ఒక గంట, పల్లవి ఒక గంట ఆలాపింపగల ప్రజ్ఞాశాలి. పంచముఖేశ్వర శాళమును పదారు స్వరములతో ఖానము, పల్లవి, శబ్దము, ముక్తాయింపు అద్భుత ముగా, ప్రదర్శించి, పంచముఖ పరమేశ్వరుడని బిరుదు నందుకొనిన మహనీయుడు. "దశవిధరాగ నవతి కుసుమమంజు స్తోత్రము"ను రచించి వీణి యపై మనోహరముగా పల్కింప గలిగిన ప్రతిభా శాలి. వేరు వేరుగా రెండు చేతులతో రెండు శాళములు, రెండు పాదముల రెండు శాళములు వేయుచు కోరిన ముక్తాయింపులతో పల్లవి పాడుట వీని అసాధారణ ప్రతిభకు నిదర్శనము. ఐదుశాళము లతో పల్లవి పాడి సుబ్రహ్మణ్యయ్యరు హేమకంక ణమును విసర్జించి చేసిన దిట్ట.

శ్రీదాసుగారి శారీరము ఘనగంభీరము. మృదు మధురము, మనోహరము, అంబర వీధిన ప్రతిధ్వనించుచుండెడిది. ఈతడు లయబ్రహ్మ. జంపె శాళపు కీర్తన నెత్తుకొని యొక గతిలో పాడుచు, వేరొక గతిలో శాళపు చిహ్నములతో లయవేయుట వీని ప్రత్యేకత. చతుర్విధ వాద్య విద్యా విశారదుల చాతుర్యమును పుణికిపుచ్చుకొనిన సంగీత సార్వ భౌముడు. సంగీతసాహిత్యములను మేళవించి అష్టావ ధాన మొనర్చిన మేధాసంపన్నుడు. విలంబకాల ములో పల్లవిపాడుట వినిసొత్తు. మైసూరు మహా రాజు, సరోజినీదేవి, రవీంద్రనాథఠాగూర్ మున్నగు మహనీయుల ప్రశంసలనందుకొన్న భాగ్యశాలి.

ఇక శ్రీదాసుగారు హరికథా కాలక్షేపమునకు వెళ్ళునపుడు సర్వాలంకార భూషితుడగుచుండును. ఉంగరాలజుట్టునకు సంపంగి తైలముబూసి, చక్కగా దువ్వుకొని, సిగడుపూలమాలను చుట్టుకొనును. విశాలమగు నుదుటిపై కుంకుమనుదిద్ది, కనులకు కాటుకనలముకొనును. చెవులకెంటికి కమలముల అంటుజోళ్లు, నెడలో బంగారపు గొలుసు, ధరించును. శరీరమంతయు చందనము బూసికొనును. రెండుముంజేతుల హేమకంకణములు, శ్రేష్ఠనవరత్న ఖచిత బంగరుఉంగరములు, కాలికి గండెపెండేరము దేదీప్యమానముగా ప్రకాశించుచుండును. పట్టు పంచను ధరించి. నడుమునకొక కాశీపట్టు ఉత్తరీయ మును బిగించుకొనును. కాళ్లకు చిరుగజ్జెలపట్టెడలు కట్టుకొనును. ఒకచేతిలో చిరుతలు, రెండవచేతిలో శ్రీ రామపట్టాభిషేకపటముండెడిది. కథపూర్తి యగువరకు యెవ్వరును వానినిముట్టరాదను నియ మము. పేరన్నగారిచే మనోహరముగా కట్టబడిన రెండుపూలమాలలలో ఒకటి రామపట్టాభిషేక పటమునకువేసి, రెండవమాలను తాను స్వయముగా మెడలోవైచుకొని కథాకాలక్షేపమునకుపక్రమించు వాడు. మధ్యలో అప్పుడప్పుడు పేరన్నగా రందించు ఆపుపాలను పుచ్చుకొను అలవాటుగలదు. ఆ మహనీయుడు నృత్యముచేయుచుండ దేవేంద్రుని కొలువునందుండి విచ్చేసిన రంభయో లేక ఊర్వ శియో యని సదస్యులు భ్రమచెందవలసినదే.

శ్రీ దాసుగారి కథాకాలక్షేపము విలక్షణమైనది. కథస్వీరచితము, గద్యపద్యములతో వాచికాంగిక, అభినయములతో నవరసభరితమై యొప్పారు చుండును. చక్కని సమయస్ఫూర్తి, కవితారసము ననుభవించువారిని కవిత్వముచేతను, సంగీతప్రియు లను పాటలవలనను, లయతాండ్రము క్లిష్టమగు ముక్తాయింపులతోను, పామరులను చమత్కార మగు మాటలతోను, మెప్పించువాడు. వేదాంతు లకు నిగూఢమగు రహస్యములను హృదయంగ

మముగానంచెంచువారు. ఉదాహరణకు రుక్మిణీ కల్యాణకథలో రుక్మిణియను బుద్ధిని బ్రాహ్మణు డను వేదాంతశాస్త్రములచేత కృష్ణుడను పరమాత్మ యందు ఐక్యమొందునట్లు చేయుట అని చమత్కరించువాడు.

శ్రీదాసుగారికి ఆప్తమిత్రుడు, విద్వత్ ప్రభువగు ఆనందగజపతి మహారాజు. వారిని సంతోషపెట్టుటయే శ్రీదాసుగారిధ్యేయము. అట్టి సంగీత సార్వభౌముని తనకొలువునందుంచుకొని పోషింపవలెననియే మహారాజు ఆశయము. రెండును నెరవేరినవి. విజయనగరరాజ వంశీయులతో శ్రీదాసుగారికి గల అనుబంధము అవిచ్ఛిన్నమైనది. తిరికసమయములలో ఆనందగజపతితో చిట్లపేకనాడువాడు.

విజయనగర సంగీత కళాశాలకు శ్రీదాసుగారు చాలకాలము Principalగానుండి దానినిచక్కగా నభివృద్ధిచేసెను.

శ్రీదాసుగారు అద్వైతి. విజయనగరమండలి అయ్యకోనేటివద్ద నవగ్రహాలయమును నిర్మించి అచటనొక శివలింగమును ప్రతిష్ఠచేసెను. నిత్యము ఆదేవాలయమునకు ప్రదక్షిణము సలుపవలసినదే. రాత్రి పరుండువేళ శంకర భగవత్పాదులు రచించిన షట్పదీ సూత్రమును పఠించువాడు. వృద్ధాప్యమందు హరికథలు చెప్పుట మానుకొమ్మని యెన్నో విధముల చెప్పినను వినువాడు కాదు. కథాకాలక్షేప సమయమున అలుపులకాయుట తనకు ఆనంద దాయకమని తరచు చెప్పుచుండువాడు. అట్టి శ్రీదాసుగారి కెందరో శిష్యులు, ప్రశిష్యులు ఆంధ్రదేశమందు గలరు. ఈనాటి హరికథా కాలక్షేపమునకు శీఘ్రపెట్టినది అమరనీయుడే అందులకే శ్రీనారాయణ దాసుగారికి హరికథా పితామహుడని పేరువచ్చెను. అయన కారణజన్ముడు. ఆంధ్రావని గర్వింపతగిన అల్లారుముద్దుబిడ్డ. తన పాండిత్యగరిమచే యావద్భారత దేశమందు తెనుగువారికి ఎనలేని కీర్తిప్రతిష్ఠలను ఆర్జించి పెట్టినఘనుడు.

With the Best Comliments from :

TEL : PACKWELL
PHONE : RES, 5130

Paramount Waterproof Products Pvt. Ltd.,

INDUSTRIAL ESTATE : : VIJAYAWADA-7. (A. P.)

With the Best Compliments of :-

M/s. Fathima Matha Saw Mills

QUILON

(KERALA)

హరికథ

— శ్రీ శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరం

శ్రీహరికథామృతమును రచించె సంస్కృ
తమున గద్యపద్యప్రబంధములఁ గూర్చి
హరికథాపితామహుడని ఖ్యాతిగనిన
ఆదిభట్టగురుండు నారాయణుండు.

హరికథయంట యుక్తమగు నక్కథ కయ్యది కృష్ణగాథయై
వరలుటఁ జేసి—యీ తెలుగుభాస విసంబడునట్టిదాక గా
నరపనిబద్ధ సత్కథలు నాడుమొదల్ శివకేశ వేఱరే
తర విషయంబులున్ "హరికథల్" గద! పేరుబడెట్టిదో!

హరిజనులన్న పేరట మహాత్ముడు దీనుల బిల్వ, సైవులన్
"హరిజను" లంచు బిల్వవలదా? యను సూచన వచ్చెనంట-యే
అరమరలేక యే హరిహరాద్వయ బుద్ధిఁ దెలుఁగు వాఁకిలి
"హరికథ" నియ్యకొంట మహదాశయమ్మని గదా బుధాళికిన్.

వేదవేదాంత సంవేద్యాంశములు దెల్పి
విజ్ఞాన వాహినల్ వెలువరించు
కృతికీర్తనముల సంగీతాభినయముల
భరతశాస్త్రామృత ఝురులు నించు
లోకానుభవ నవాలోక సుశ్లోకమై
నడతల సారంబు నెడద గూర్చు
చిత్తమ్ము ద్రవియింపఁజేయు భక్తిరసమ్ము
కానలకొలది జగాన బంచు

నచ్చటచ్చట నవరసాల్ వచ్చిపడగ
పావనోదంతముల పొందుపఱచి యిచ్చు
హరికథయటన్న మేటి పంచామృతమ్మ
పానపెమునరించి యిహపరాల్ వడయ రండు!

"హరికథకు" పేరు పెట్టెను
"హరికథ" నిర్మించి లోకమంతట నించెన్
హరికథకుల సృజియించెను
"హరికథకపితామహాఖ్య" అతనికె చెల్లున్. ★

తాగూర్ ట్యూటోరియల్ కాలేజి, పేరాల

స్థాపితము : 1959 బ్రాంచి : బాపట్ల

ప్రిన్సిపాల్ : శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు B. A, (Lit)

ఆంధ్రామెట్రిక్, S. S. L. C., P. U. C. తరగతులకు ఉత్తమశిక్షణ (స్త్రీలకు ప్రత్యేకశాఖ)

ప్యాస్ గ్యారంటీ సర్టిఫికెట్లు ఇవ్వబడును

హాస్టలు, లేబొరేటరీ వసతులు పట్టణ మధ్యమున నిర్మింపబడిన స్వంత భవనము.

ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్ట్సులో ఉన్నతశిక్షణ, హైస్కూలులో ప్రతరగతియందు అపజయము పొందినను మా కాలేజీలో చేరి కళాశాస్త్రులుకండి.

మీ భవిష్యత్తును మహోజ్జ్వలం చేసుకోవాలంటే ఉత్తమ క్రమశిక్షణగల మా కళాశాలలో చేరి ఉన్నత మార్కులతో ఘనవిజయం సాధించండి.

నూటికి నూరుపాళ్ళు మీ విజయానికి మా కాలేజి కృషిచేస్తుందనటానికి మా కాలేజి గతచరిత్ర సాక్ష్యం. పదిహేనుమంది అనుభవంగల అధ్యాపకులు వ్యక్తిగతమైన శ్రద్ధవహించి అనుక్షణమూ బాలబాలికల విద్యాభివృద్ధికి కృషిచేసే ఏకైక సంస్థ —

మా తాగూర్ ట్యూటోరియల్ కాలేజి

పరీక్షాఫలితాలు మార్చి, 1966

పరీక్షకు వెళ్ళినవారు 58 కృతార్థులు - 52, క్లాసులు - 10

ప్రిన్సిపాల్ : R. వెంకటేశ్వరరావు, B. A. (Lit)

కవిగా శ్రీ నారాయణదాసుగారు

— శ్రీ చెఱుకుపల్లి జమదగ్నిశర్మ

ఆట పాటలమేటి శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు పరదేవతానుగ్రహమునకు పాత్రుడైన ఒక మహోన్నతవ్యక్తి. ఆయనను నిమిత్తముగా చేసికొని పరదేవత ఈతెలుగుదేశమునే అనుగ్రహించినది కలి ప్రభావమున నాస్తికత ప్రబలి పురాణ వైరము పెంచుకొని కేవల మింద్రియవశులై పశుప్రాయులగుచున్న జనులకు బహుసుఖినమైన తమ ప్రజ్ఞచే జనులనాకర్షించి హరికథలు వినిపించి వివేకము కలిగించి ఆస్తిక్యము నిలువబెట్టిన దీ మహానుభావులే గదా! నారాయణదాసులే యవతరించి యుండకపోయినచో ఈ తెలుగుదేశమున నిప్పుడింత మాత్రముగా నున్న ఆస్తిక్యమైనను ఉండెడిదికాదని నా నమ్మకము. తత్త్వబోధక గ్రంథము లసంఖ్యాకముగా నుండవచ్చును. వానిని వివరించి చెప్పెడి పండితులకును కొఱతలేకపోవచ్చును. కాని విషయసుఖ పరవశులై ఈగలవలె శ్లేష్మమున దూకు జనులకు తత్త్వమునందాభిముఖ్యము కలుగుట యెట్లు? ఒక వంక సంగీతములో మఱొకవంక నభినయములో, వేఱొకవంక సాహిత్యములో సర్వతోముఖ ప్రజ్ఞాశాలియై నారాయణదాసు లవతరించి కళాచాతుర్యమున జనుల నాకర్షించి కాంతాసమ్మితముగా ఆస్తిక్యమును బోధించి తెలుగుజాతి నుద్ధరించినారు. వారికిని వారి శిష్యపరంపరకును తెలుగుజాతి మనినంత కాలము కృతజ్ఞులమైయుండి తీరవలయును.

శ్రీనారాయణదాసుగారి సాహిత్యము చాల విస్తృతమైనది. ఎంతవిస్తృతమో అంత అగాధమైనది. జగత్ప్రసిద్ధములైన సంస్కృతాంధ్రములందలి హరికథలేకాక వారిరచించిన ఇతరగ్రంథములసంఖ్యాకములుగా నున్నవి. వాని యందలి వైదుష్యము నింతయు నంతయుకాదు. పరతత్త్వము మొదలు పాకకళవఱకు వారు స్పృశించని విషయములేదు. దేనినిగూర్చి చెప్పినను స్వానుభవముతో, సంపూర్ణమైన ప్రత్యయముతో, నింతకంటె చెప్పుటకు వీలులేదనునట్లు చెప్పుటయే గాని పైపై స్పృశించుట కానేకాదు. అయినను దాసుగారికి లోకమునందు వేరు ప్రతిష్ఠలు కలిగినవి హరికథలను పురస్కరించుకొనియే. తక్కిన గ్రంథములను గూర్చి లోకమునకు తెలియనే తెలియదు. అది లోకము తప్పుగాదు. తన దగ్గరకు వచ్చినవాని నది మెచ్చుకొన్నది. రాని వాని దగ్గరకు పోవు వివేకను దాని కెన్నడును లేదు.

ఒకవిధముగా చూచినచో నారాయణదాసుగారు హరికథల కొఱకే జన్మించినారు. సాహిత్యప్రక్రియలలో హరికథ కొక ప్రతిష్ఠవచ్చినది వారివలననే. ఇది యంతకు ముందున్న యక్షగానముల కంటె విశిష్టమైనది. ఇందు కథకుడొక్కడే వక్త. పాటకు సహాయకుడు ప్రక్కవాద్యగాండ్రు నుండినను నుండవచ్చునుగాక! యక్షగానములలో వలె నితరుల తోడి సంభాషణ ముండదు. కథకుడొక్కడే సర్వపాత్రల నభినయించును, ఇట్టి వైశిష్ట్యముతోడి ప్రక్రియను దాసుగారికంటె ముందెవరైన నిర్మించియున్నను దానికి సంపూర్ణమై సర్వాంగసుందరమైన మూర్తి నేర్పరచి జీవముపోసిన వారు

మాత్రము దాసుగారే. కావునసే హరికథా పితా మహులని లోకము వారి నాదరించినది. అచ్చయిన హరికథలు వారు చెప్పినవానికి సజీవ ప్రతికృతులు కావు. సంగీతాభినయములు ప్రధానములయిన ఆహార్యకథలకు సజీవప్రతికృతుల సంపాదించుటయు సాధ్యముకాదు వారో వారి వంటి శిష్యులో వాని నావిష్కరింపవలసినదే. కాగా అచ్చయినవో అసలు వానికి ఎక్కువరే ఫోటోలవంటివి. వట్టి ఎముక గూళ్లు. వానినిబట్టి వ్యక్తుల కరీర సౌందర్యముల నూహించుట యెంతకష్టమో వీనినిబట్టి హరికథలు విన్నప్పటి పారవశ్యము నందుటయు నంతేకష్టము. వట్టి సంగీతాభినయముల చేతనేకాక కథకుని లోక జ్ఞత, బహువిషయపరిజ్ఞానము సమయస్ఫూర్తి మున్నగు ననేకాంశములచేత హరికథ రక్తికట్టును. దాసుగారి తక్కిన గ్రంథములన్నియు వారంత గొప్పకథకు లెందుకయినారో తెలిసికొనుటకు తోడ్పడు సామగ్రి. వానిలో సర్వజ్ఞత్వమునకై వారుచేసిన కృషియంతయు నున్నది. హరికథా కథనములో దాసుగారు ప్రకటించిన సర్వజ్ఞత్వ మునకు లోకమానందముగ్ధమైనది. కావున నే హరికథాకథనమున వారినిమించిన వారు లేరని అంగీకరించినది

అమాటలరే. హరికథా చక్రవర్తులుగా, హరికథ కులుగా వారిస్థానము సర్వోన్నతమైనదే. కాని కవిగా వారి స్థానమెట్టిది? హరికథ సాహిత్యములో నంతర్భాగమే అయినను, దాసుగారెన్నో అత్యు త్తమములైన హరికథలను రచించియున్నను వారికి మహాకవులుగా లోకము నీరాజనమేల పట్టదు? వారు రచించిన యితర కృతులలోని కవిత్వము మాట యేమి? ఈ ప్రశ్నములకు సమాధాన మరయుటయే ఈ వ్యాసము ముఖ్యోద్దేశము.

ఇచట కొన్ని విషయములను విస్పష్ట మొనర్చి కొనుట యవసరము. వాక్కుతో సంబంధమున్న వ్యక్తు లందరును కవులు కావలసిన యవసరములేదు. కవి యనిపించికొననంత మాత్రమున వ్యక్తుల వ్యక్తిత్వమున కెట్టి హానియు లేదు. గ్రంథకర్తలై యుండియు కవులు కాని వారనేకు లున్నారు. త్యాగయ్య వంటి మహానుభావులను వాగ్గేయకారు లనుటలో నున్నంతగౌరవము కేవలముకవులనుటలో లేదు. వారి నట్లనుట వారివ్యక్తిత్వమును తగ్గించు టయే. ఇట్లే శ్రీశంకరభగవత్పాదులవంటి వారి విష యమున గూడ. శ్రీవారిని ప్రస్థానత్రయ భాష్య కారులని, షణ్మత స్థాపనాచార్యులని, దేశికోత్త ములని, అపర శంకరులని శిరసావహింప తగినదే గాని, పరమ సుందరములైన, స్తోత్రములను రచిం చిరిగదా యని వట్టి కవులని దిగదీయరాదు.

కవియను వేరు రససిద్ధులై విశిష్టలక్షణ యుక్తము లైన కావ్యములు రచించిన వారికే చెల్లును. కాళి దాసాదు లట్టివారు. శ్రీదాసుగారి సముకాలికు లలో తిరుపతి వేంకట కవు లట్టివారు. వారి నన్న ట్లుగా దాసుగారిని గూడ కవులనవచ్చునా ?

ఈ దృష్టితో దాసుగారి సాహిత్యమును పరీ లించి నప్పుడగూడ వారిని కవులనియే కాదుత్తమ కవులని అంగీకరించి తీరవలసిన రచనలు కొన్ని యున్నవి. వానిలో బాటసారి సర్వోత్తమము. హరికథలలో కవిత్వ మెంతయున్నను వానిని బట్టి దాసుగారిని కవులనరాదు. దాసుగారు రససిద్ధులే. హరికథలు రసవంతములే. అయినను వానిలో కవి కాంక్షము కంటె సంగీతాభినయమ్ములకే ప్రాముఖ్య మెక్కువ. అక్కడి రసనిర్వాహణము కావ్యమార్గాను సరణమున మాత్రమే జరుగదు. వాని యందు తప్పనిసరియై వాగ్వ్యాపారము కావ్యమార్గము

కానుపంగికము అగుచున్నవి. అంతియే కాని కానికి ప్రాధాన్యము లేదు. అందుచే హరికథలను బట్టి దాసుగారిని కవులనుట వానియందలి తక్కిన వాని ప్రాముఖ్యమును గుర్తింపక పోవుట యగును. హరికథలుకాక దాసుగారు రచించిన యితరగ్రంథములలో ఎక్కువభాగము శాస్త్ర విషయికములు. శాస్త్ర గ్రంథములు పద్యరూపమున నున్నంత మాత్రమున కావ్యములు కావు గదా! ఇవికాక సంస్కృతమునను తెలుగునను కొన్ని శతకములున్నవి. ఉమర్ ఖయ్యామ్ రుకాయీల కను వాద మున్నది. వాని యన్నింటిలోని కవితాంశములమాట యటుంచి ఈకాటసారి యండలి విశిష్టత యెట్టిదో చూతము.

దీనిని రచించు వాటికి దాసుగారివయస్సు ఇరువది నాలుగేండ్లట. ఆయీడుననే యింత విశిష్టమైన కావ్యరచన చేయగలిగిన వారు కావ్యమార్గములనే అంటిపట్టుకొని యుండినచో వారి లేఖనినుండి జువోత్కృష్ట కావ్యములే వెలువడి యుండెడివి. వారవతరించిన కాలమున జాతి కవసరములైనవి వట్టి కావ్యములు కావు. కొంత అవసరమున్నను వాని కితరులున్నారు. కావున పరదేవత వారి నా మార్గమున నుంచలేదు. సంగీకాభి నయములలో ప్రావీణ్యమును సంపాదింపజేసి వారిచేత చేయింప దలచిన పని చేయించినది.

కాటసారి రచన నాటికే దాసుగా రెంతయో ముదిరిన కాత్వికులు, కథకథగా నిర్వహించుచునే వెనుక వెంతయో కాత్వికాగ్రము నిక్షేపించినారు. సౌకాభంగ హేతువున సొకా సొక గృహాస్థుధార్మ్య పుత్ర విముక్తుడయి వారికొఱ కాందోళనమంది దైవికముగా సొకానొక రాజపురుషా శ్రయము బడసి తిరిగి వారిని కలిసి కొనుట కథా వస్తువు. రసము నెంతైన పండించుట కవకాశమున్న యితివృత్తము. దాసుగారా పనిని అత్యంత సమర్థముగ నిర్వహించిరి. కొన్ని చోట్ల అనితర సాధ్యమైన పనితనమున్నది. సామాన్యుల కందని ఔచితీ నిర్వహణ మున్నది.

• కాటసారి నీటబడి స్మృతి హీనుడై యుండగా నొడ్డునకు నెట్టివేయబడినాడు. స్మృతికలిగిన వెంటనే అపరిచిత పరిసరములందుండుటకు విస్మయము ప్రకటించుచు నతడు స్మరించినది

చిన్ని కొడుకుతోడ నెలియ యేమయ్యెనో అని
సంసారమునే. అందును ముందు కొడుకు, తరువాత చెలియ. సంబంధమున చెలియ ముందును తకువాత కొడుకును. అయినను మోహమున నిది తలక్రిందులగునుగదా. కాటసారి దైవము చేతకు విస్మయమంది ధైర్యము తెచ్చుకొని జనసంచారము లేని యా ప్రదేశమలలో క్రొత్తలోకములో తిరుగాడినట్లు తిరుగాడి యొందును కార్యాపుత్త్రులనుగానక పోయిపోయి యొకానొక దివ్య సౌధమును ప్రవేశించినాడు. అక్కడను మనుష్య సంచారములేదు. స్త్రీ పుంరూపయంత్రములు నడయాడుచున్నవి. విస్మయముతో వానిని చూచుచుండగా అనుచరులతో దివ్యపురుషు డవతరించినాడు. కాటసారి మ్రొన్నది చూచుచున్నాడు.

వలుకు లెవ్వియులేక మ్రొన్నడిన వాని
నార్తిమూర్తీభవించిన యట్లుండిన్న
దిస్సమొలవాని మిక్కిలి దస్సియున్న
కాటసారిని కన్గొని పలికె నిట్లు
అదివ్య పురుషు డన్నమాట లొకమత్త కోకిలముల్లో నున్నవి.
" అని దువ్వులవ నొసిగినన్గొని "

ఈ నిర్వహణమునందలి ఔచిత్యమెంత లోతైనదో గమనింపుడు. కాటసారి ఒడ్డునబడి మేలుకొనునప్పటికే దిగంబరుడు. కాని యప్పటినుండి యింత వఱకు నతనిచే దిగంబరత్వమును స్మరింపనీయలేదు కవి. అతనిని జూచిన పురుషుడామాట యన వలదు పాఠకులకు గూడ నా విషయము స్మరింపనీయ లేదు. దివ్యపురుషుడామాట యని దువ్వలువ నిచ్చెనో లేదో కాటసారి దానిని గొని మొలచై బిగియఁజుట్టుకొని లేచినాఁడఁట. ఆ సౌధములో కాటసారి స్త్రీ పుంరూప యంత్ర సంచారమును గమనించి నప్పుడే తన దిగంబరత్వమునకు సిగ్గిలి కూర్చుండి నా దన్నమాట. దివ్యపురుష దర్శన ముతో మరింత సిగ్గిలి యున్నాడు. బట్ట కట్టుకొని లేచినాడు. ఈ నిర్వహణ మెంత లోతో త్తరముగా నున్నది? కాటసారి దిగంబరత్వమును మొదటనే స్మరింపఁజేసినచో తత్ప్రతిక్రియ వెంటనే జరిగింప వలెను. అట్లుచేసినచో భార్యా పుత్రులపైకంచె తనయందే మోహమెక్కువ కలవాడని చెప్పినట్లగును. అట్లు చేయక అతడనేక ప్రదేశములను దిగంబరుడయియుండియే చూచినాడన్నచో ఏత ద్వర్ణనా సందర్భమున పాఠకుల నాస్మృతి పీడక జుగుప్స కలిగించుచునే యుండును. మొదటకాక యిప్పుడా విషయమును చెప్పుటచే ఆ దుష్ఫలితము లేదు సరిగదా కాటసారి తన దిగంబరత్వమును గూడ పాటింపక భార్యా పుత్రాన్వేషణకై నిర్జ నారణ్య సంచార మొనర్చుటతోచి వారికై యాత డంది న తపనతప మెంతటిదో సువ్యక్తమైనది. ఇంతటి లోతైన ఔచిత్యముతో సన్ని వేశముల నిర్వ హించుట ఉత్తమ కవులయందే యుండును

కాటసారి యడవులలో తిరుగాడు నపుడు ఒకచో సొమ్మసిలి నిద్రించినాడు. లేచుసరికి తెల్ల వారినది. ఎదుట సూర్యుడు తోచినాడు.

ఔర గాఢడి సూర్యుండ యేబ్బర్ణము
కద బ్రతుకువలె నీకర కౌశలంబు
అల్ప భౌమంబు లన్జూపి యధిక దివ్య
ములను గన్పట్టనీయక మోసపుచ్చు.

అని యిట్లు బ్రతుకుపై రోతపుట్టి నిష్ఠురము లాడినాడు లోక బాంధవుని.

తరువాత నచటి ప్రకృతి సౌందర్యమునకు చకి తుడై తిలకించినాడు. స్నానమాడి తపనుగ్గని అర్ఘ్య ప్రదాన మొనర్చుచు.

అడలు గొలిపెడి చీకటి కడలినుండి
కడపి మముగాచు తరణి నీకిదెద మ్రొక్కు
అహితముల గొట్టి గొప్ప మేల్గాచరించి
యేలుచుండెడు మిత్ర నీకిదె జోహారు.

అని ప్రశంసించినాడు.

ఆ దెప్పేమి ఈ మెప్పేమి?

వీనిలో సృష్టితత్త్వమంతయు వ్యాఖ్యాతమైనది. సూర్యుని కరకౌశలము బ్రతుకువలె నధికదివ్యము లను గప్పిపుచ్చి అల్పభౌమములను జూపి మోస పుచ్చుచున్నదట. బ్రతుకువలె ననటలో పరమార్థ మంతయు నున్నది. అజ్ఞానకు బ్రతుకు చేయుచున్న దంతియేకదా! కాని ఆ బ్రతుకే లేకపోయినచో ప్రాజ్ఞుడైనను చేయగలిగినది లేదు. కాటసారి అజ్ఞత కాత్కాలికము మాత్రమే. జీవితము భోగమునకే కాక ముక్తినని తెలిసినవాడు. సూర్యుడా వివేక మును కలిగించుచున్నాడు. అజ్ఞానతమస్తరణము నకు హేతువగుచుండుటచే తరణి. అహిత విరా సములో హితకరుడగు చుండుటచే మిత్రుడు. జీవుడు ప్రకృతి వెట్లుపయోగించుకొనవలెనో, దేనికి మోహితుడు కారాదో, వివేకము వెట్లుపొంద వలెనో కవి యీ ఘట్టముచే ఉపదేశించి నట్లయినది

ఈ కావ్యము శాంత రస ప్రధానమయినది. అంగ భూతములై కరుణ శృంగార వీరాదు లన్నియు నున్నవి. కాని ప్రధానము శాంతమగుటచే వేనికిని పొంగుండదు. హద్దులోనుండి యెచటి వచటనే పొటమరించి యణగారు చుండును. ఇట్లునిగ్రహ ముతో రసనిర్వహణ మొనరించుట చాల కష్టసాధ్య మైనపని.

పాపపు దైవ మెంత పొర
పాటొనరించెను నన్నిగిల్చి న
య్యో పికవాణి! వికసి
తోత్పలలోచన ! నిన్ను బాసి యె
ట్లోపుదు నాము క్రింద మన
ముంటిని ముచ్చటలాడు కొంచు నా
వా! పరిపూర్ణ చంద్ర వద
నా! మన కింక బుణంబు చెల్లెనా!

....

కట్టుకొన్న చెలిమి కట్టులఁ దప్పితి
గట్టుకొన్న వాడ నెట్టులైతి
కట్టరాని మనసు కట్టి బ్రతికితి ని
గట్టుకొన్న వాడ గనుకఁ జెల్లె
బోటి బ్రతికిన దని నాకుఁ దేట వడియెఁ
గాని నాయున్కి నెఱుఁగ దచ్చాన యకట
ఓట్టవలె నాకు ఱెక్కలు వెలయునేనిఁ
బడఁతిఁ గన కుందునే ఱెప్పపాటులోన

....

తరుణీ ! కన్నవఁబోలి తెల్వియొడ ని
ద్ర పొక్కునట్లొంటి పా
టరయనోపని నిన్ను నన్నెడపె నే
యక్కూళ దయ్యంబు కా
ని రవంతైనఁ దొలంగకుండును గదా
నీ రూపు నాలోన న
ద్దిర నాకిద్దియెచాలుఁ జూచుకొనెద
న్నెల్లలంబుగా నెప్పుడున్.

ఇవి వేఱు వేఱు సందర్భములలో కాటసాని కార్యను తలపోసిన విధానము తెలుపునవి. సామాన్య కవు లిట్టి పట్టులలో ఉద్వేగము వల్లే పొంగించి పదు లిరువదులుగా పద్యములు వ్రాయు దురు. దాసుగారు ప్రయత్న పూర్వకముగా నొకటి రెండింటితో ముగించి విషయాంతరము నుపక్ర మించుట గమనింప దగిన విషయము. ప్రధాన

శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారి రచనలు

ప్రాప్తిస్థానము :

శ్రీ ఉపాధ్యాయుల సూర్యనారాయణరావు

కానుకుర్తివారి వీధి

విజయనగరం (ఆంధ్రప్రదేశ్)

N. B. శ్రీ దాసుగారి రచనలకు 12 వ పేజీ చూడుడు.

రసమునకు తక్కిన వొదిగి యుండపలెనను వివేకము కల వారే యిట్టి నిగ్రహము పాటింప గలరు.

కీయం దెత్తెడు మేను తోచెడు జగ
త్కార్యంబులు నిత్త సం
చలతన్ వాస్తవమందు చందమున నీ
సర్వ ప్రపంచంబు న
జ్జలకు న్నిక్కముగాఁ గనంబడెడుఁ బ్రా
జ్ఞుల్ పూర్ణ భావంబు ని
శ్చల మౌటన్ దమకన్న వేఱుగన రీ
శత్వంబు ప్రాపించుచున్.

కాటసారి కాశ్రయ మొసగిన పాదుసాహి పెద్ద లేర్పాటు చేసిన దిద్దుపాట్లు తెలిపెదనుచు అతనితో నాడిన మాటలలో నిదియొకటి. అసలీ కావ్యము తెలుపదలఁచిన మూలభూతమైన సిద్ధాంతమేయిది. ఉపాధి వశమున జీవులు భిన్నత్వమును భావింతురేగాని ఉన్నది పూర్ణమైన పరబ్రహ్మ మొక్కడు మాత్రమే. దాసుగా రన్నట్లు ఈ కాటసారి మాయాగర్భనరక విముక్తుఁడగుచుఁ బూర్వజన్మ వాసనచేఁ జింతనందుచున్న యాత్ముఁడు. దానసుతులు విద్యా వివేకములు. మహోదధి సంసారము. ఓడ పుణ్యము. ఓడను పగిల్చిన కొండ పాపము. పాపఫలముగ తరణోపాయము విచ్ఛిన్న మయి విద్యావివేకములకు దూరుడయి జీవుడావన్మగ్నుడైనాడు. కాని వానికి పూర్వపుణ్యము సమృద్ధిగా నున్నది ఒంటి కంబము మేడ కనవచ్చినది. అది పరమార్థ సాధనోపాయము. రాజదంపతులు కనవచ్చిరి. వారు జ్ఞానవైరాగ్యములట. కాటసారికి స్వదారసుత పునస్సమావేశమే కైవల్య ప్రాప్తియట. ఏమి యీ యద్భుత కల్పనము! అసంసారరూపమగు ముక్తికి మార్గము బోధించు కావ్యమున సాధనాంగముల నన్నింటిని సంసారాంగములతో నుపమించు సాహసమా? దీనికెంత విజ్ఞత, జాగరూకత, నిగ్రహము కావలయును? ముక్తిని భార్యాపుత్రాదిని గోవినంత గాఢముగా వాంఛించి వారికై తహతహలాడుట్లు ముక్తికై తహతహ లాడువానికే ముక్తి. కామిగాక మోక్ష గామిగాడన్న వాక్యమునకు నిదియే యర్థము కాబోలు.

ఈ కావ్యములో ఎనిమిది తొమ్మిది ముఖ్య పాత్రములున్నవి. ఒక్కదానికిని పేరులేదు. ఒక్క మహానుభావు డని యాగంథము. అతడే కాటసారి. అతని భార్యాపుత్రులు, ఆశ్రయ మిచ్చిన రాజు, ఆరాజు కన్న కొడుకు, అతనిని వలచిన మేనమామ కూతురు, ఇచ్ఛట కంగీకరింపని మేన మామ. ఇట్లే యింపలి పాత్రల కన్నింటికి వ్యవహారము, ఇట్లు ఏపాత్రకును పేరు లేకుండ కథనడపుట సాహిత్యములో నితర కావ్యములం దెచ్చటను నుండదు. కాళిదాసుని మేఘ సందేశములో పేరులేని కళ్చిద్యక్షుడొక డున్నాడు. అక్కడాతడొక్కడే యగుటచే సరిపోయినది. మరి యిచ్చట నట్లుకాదే! ఇన్ని పాత్ర లున్నను పేరులేల పెట్ట లేదు? నారాయణ దాసుగారు జీవనానాత్వము నంగీకరింపని పరమాద్వైతి. కావ్యము తత్త్వ బోధకము.

ఒక సూర్యుండు సమస్త జీవులకు కానొక్కొక్కడై తోచుపోలిక ఒక్కటియే పరబ్రహ్మము భిన్నోపాధుల యందు ప్రతిఫలించి భిన్నజీవులుగా తోచుచున్నది. భేద మంతయు వ్యవహారమున నవస్థాభేదముచే వచ్చినదేగాని వాస్తవము గాదుగదా! ఆయవస్థానామము లుండనే యున్నవి. మరి వేరు వేరు లెందుకు?

శ్రీదాసుగారి రచనలలో భక్తి పారవశ్య మున్నది. అద్వైతామృతము కోకొల్లలుగా నున్నది. అన్నింటి నన్నిటి కండి వెలువరించి చూపుట కింతకు మరింతసావకాశ ముండవలయును. ఇప్పటికే వ్యాసము చాల సుదీర్ఘమైనది.

శ్రీదాసుగారిలో పరమోత్తమవాగ్గేయకారుడు త్యాగయ్యయున్నాడు, అభినయ పరమార్థ వేత్త క్షేత్రయ్యయున్నాడు, అద్వైత దేశికోత్తములు శ్రీశంకరు లున్నారు. పై మువ్వురికంటె విలక్షణముగా దాసుగారికే చెందిన ప్రత్యేక వ్యక్తిత్వ మున్నది.

పుంభావ సరస్వతులగు శ్రీదాసు గారికి నా కైమోడ్పులు. నారాయణ సాహిత్య సేవ సౌభాగ్యము సర్వాంధ్రులకు కలుగు గాక ! ★

L. 5 No. 5/64.
L. 2 No. 1022/64.

With Best Wishes

QUALITY TOBACCO FOR SNUFF & CIGARETTES

CONTACT:

Phone No. : Office : 277. Res. : 448

Tupalli Ramachandra Rao & Co.,

TOBACCONISTS

Managing Partner : J. Satyanarayana Rao

★

POWERPET :: ELURU — [A. P.]

With the Best Compliments of :-

POTTI SUBRAHMANYAM,

Wholesale & Retail Beedi, Cigarette & Soda Gass Merchant,

MAIN ROAD,

GUNTUR *(A. P.)*



సుమాంజలీ

— శ్రీ పోకల ధనుంజయరావు

ప్రౌఢము నీదుశైలి. పరి-పక్వము కావకకావ్య విజ్ఞతల్
ప్రౌఢము గాత్రపాటవము-ప్రౌఢము తత్కథనా విధానముల్
ప్రౌఢము నీదు కల్పనలు-ప్రౌఢము నీ లయ కాళగాగముల్
ప్రౌఢము గాని వేవి తెలుపందరమా ద్రుహిణీస్తనంధయా॥

పంచమ ఖ కాళగతినొక
సంచారక్రమము దెలియ-సాధించిన నీ
వంచిత ప్రాక్తన జన్ముడ
వెంచెద కావకమనీష-నేపగు భక్తిన్॥

With the Best Compliments from :

Grams : CIGARETTES **Phone : 103** **P. B. No. 96**

PRAKASH TRANSPORT CORPORATION

Sole Proprietor : T. S. S. PRAKASA RAO

TRANSPORT OPERATORS

G U N T U R - 1.

Branch :

No. 3, DA' COSTA LAY OUT

COOKE TOWN

BANGALORE-5

H. O. : G U N T U R

23-1-122 Main Bazaar

కీ॥ శే॥ ఆదిభట్ల నారాయణదాసుగారు

(18—1—1935 సం॥ర ఆంధ్రవాణి నుండి)

ఈ పరమ భక్తాగ్రేసరుఁడు హరికథ అంటే యేమిటో తెలియని కాలంలో మన ఆంధ్ర దేశానికి దాన్ని రుచి చూపడమేకాక పలువురికి వుపదేశించిన మహోపాధ్యాయుడు. హరికథలకు సంస్కృతాంధ్ర సాహిత్యముండాలి. మంచి శ్రుతి లయ జ్ఞానంతో మిళితమైన గాన ప్రవేశముండాలి. ఈయనకు పూర్వోక్తమైన శక్తులేకాక ఉభయభాషలయందు, మంచిగా కవిత్వం చెప్పే నైపుణ్యం కూడా వుంది. ఈయన యెన్నో హరికథలు రచించారు. ఇంగ్లీషు, ఫారసీలోనైన దేశాంతర భాషలలో కూడా ప్రవేశం వుంది. ఇన్ని శక్తులు యేకత్ర వుండటం చాలా అరుదు.

శే.గీ. ఆది భట్టీతఁడయ్యెను హరికథలకు
ఆది భట్టీతఁడయ్యె గేయపు ఫణితికి
ఆది భట్టీతఁడయ్యె నాట్య పుంగళకు
ఆది భట్టీతఁడయ్యె లోకాదృతులకు.

ఈ యనతో నాకు ప్రథమపరిచయం నేటికి 50 సం॥ నాడు శ్రీ విజయనగర మహారాజుగారి ధర్మార్థం వెళ్ళినప్పుడు కలిగింది. ఆ వూళ్ళోనే యీయన హరికథ విన్నాను. అంతవరకు నేను సీస పద్యం కేగుప్తిరాగం మీఁదా ఆనందభైరవి రాగం మీఁదా చదవటమే విన్నాను గాని ఇతర రాగాల మీఁద చదివిన వారిని యెఱుఁగను. ఈయన ఆ వేళ కేదార బిలహరి జఝూటి-ఈరాగాల మీఁద చదవడం విన్నాను. ఈయన మనదేశపు గానానికే కొన్నిమార్పులు కలిగించి వన్నె పెట్టిన స్వతంత్రుఁడు. ఈయన గాత్రం చాలా గఁభీరమైనది. చాలామంది గాత్రాలు విన్న నాకు యెక్కడా ఈయన గాత్రం మాదిరి గాత్రఁశటస్థంకాలేదు. ఈయన దినచర్య ధీరోదాత్తలక్షణాని కుదాహరణంగా వుండదుగాని ధీరోద్ధత లక్షణానికి ఉదాహరణంగా వుండును. తృణీకృత బ్రహ్మపురందరుఁడు. గానమేకాదు, సంస్కృతాంధ్ర సాహిత్యమేకాదు, నాట్యమేకాదు, అదీ యిదీ అనడమెందుకు? ఈయనకు వశమైన సర్వవిద్యలున్నూ గురూపదేశం వినాగా లభ్యమైనవే. విజయనగరంలో అప్పుడు సర్వవిద్యలూ కాండవిస్తూ వుండేవి. ఈ వరప్రసాదునకు శ్రుతి మాతంచేత అవన్నీ స్వాధీనపడ్డాయి. వీణ గురుకృపావిశేషంగా లభించదని నాకు తోస్తుంది. ఈయనకు ఆ విద్యకూడా అలాగ స్వాధీన పడ్డది. ఆ సంస్థాన ప్రభువులు యీ యన్ని యేలా గౌరవించ వలెనో ఆ విధంగా గౌరవించి చరితార్థులైనారు. సంగీత పాఠశాలా ప్రధానాధికారిగా నేర్పరచి పూజించినారు. ఈయనవంటి సరస్వత్యావతారులు ఏ కాలంలోనో గాని అవతరింపరు. వాగ్గేయకారులో కూడా యీ పుంభావ సరస్వతి హరికథ అంటే వేలకొలదిగా జనం వచ్చేవారు. ఆ వయస్సులో (70 యేండ్ల దాదాపులో అన్నమాట) గాత్రం పలకమంటే పలుకుతుందా? దగ్గిఱ వాళ్ళకే విన

పడని స్థితిలో దూరస్థులకు చెప్పేదేమిటి? కాని యెప్పుడో ఖంభో అని తన సహజ మేఘ గంభీర ధ్వనితో వొక గర్జింపు గర్జిస్తే దానికే సంతోషించి తృప్తి పడేవారు.

బాలాజీ దాసుగారు ఈయనకన్న సుమారు పదేళ్లేనా పెద్దలు. ఆయన శ్రీ లివేఱుగాని అదీన్ని జనరంజకమైనదే. ఇంత సామగ్రిగల వారి కథకులు యింతకు ఘనులం లేరు. తరిష్యత్తులోనేనా బంగలు దేరతారనడం పుస్తకావేశమే. ఈ యన వయస్సిప్పుడు 84 వత్సరాల కించుమించు, యింతటి ధన్యమూర్తి యింతటి ఆదృష్టశాలి పటివ్రతుడు. ధన్యోధన్యో ధన్య నారాయణుని నారాయణుడు గౌరవించుగాక!

With the Best Compliments of :-

J. M. INDUSTRIS (Pvt) Ltd.,

SAHARANPUR

NAVA BHARAT ENTERPRISES
PRIVATE LIMITED.
(AN EXPORT HOUSE RECOGNISED BY THE GOVT. OF INDIA)
(Registered Office : HYDERABAD)
TOBACCO PACKERS & EXPORTERS
MANGALAGIRI ROAD P.B. No. 132,
GUNTUR-1
Cable : 'NAVENTER' Phones : 935 & 936
BRANCHES : NEW DELHI — CALCUTTA — COCHIN & MADRAS

చిరస్మరణీయుడు

— శ్రీ పిల్లలమఱ్ఱి రామదాసుభాగవతార్

సీ॥ ఆటపాటల వీణమీటుమాటల నీటు
గోటుజూపెడు నలవాటు వాఁడు
కోరమీసముదువ్వి కోర్కెలూరగ నవ్వి
మెప్పుగా హరికథల్ జెప్పువాఁడు
యొడ్డుపొడవులగల్గి యొయ్యారు నడకల
శృంగారమొలికించి చెలగువాఁడు
ధాత్రిన్ హరికథా పితామహుండను ఖ్యాతి
నార్జించి విద్వాఁసుఁడై నవాఁడు

గీ॥ సప్తతాళంబులన్ బ్రజ్ఞ చాటువాఁడు
నృత్యనాట్యాభినయముల నెఱపువాఁడు
ఆదిభట్ట్రాబ్ధి చంద్రుఁడై యలరువాఁడు
ఆట్టివారిదాస సదురు సన్నుతింతు.

సీ॥ ధన్యత్వమొంద యధార్థ గ్రామాయణం
బును యఖిలాన్వయంబును రచించి
జానకీ శపథంబు సాధ్వీత్రి చరితంబు
సత్యహరిశ్చంద్రు సచ్చరిత్ర
భక్తమార్కండేయ భక్తాంబరీష ప్ర
హ్లాద గజేంద్ర భీష్మాదులకథ
కమనీయ రుక్మిణీ కళ్యాణ హరికథ
రచియించి స్వరశబ్ద రాగతాళ

గీ॥ గతుల గ్రంథములందెల్పి ఖ్యాతిమీర
ఆదుచుంబాడ అన్న పేరన్న వీణ
హాయిగొలుపగ శిష్యులున్ స్థాయిగలుప
హరికథాగాన మొనరించు ననఘు గొలుతు.

సీ॥ వాజపేయాది సంభవుడైన సుబ్బయ్య
నేది లక్ష్మీకుఁడు నిన్ను గొలిచి
ప్రియశిష్యులై పెద్ద పేరొంద గల్గిరి
వరహాలుదాసు నీ వారసుఁడయె
వడ్లమాని నృసింహ భాగవతాఖ్యులు
కీర్తిగాంచు కరూరు కృష్ణదాసు
వేదనభొట్ల శ్రీ వేంకటరమణయ్య
రహిని పిల్లలమఱ్ఱి రామదాసు

గీ॥ మొదలుగాగల నీ శిష్యముఖ్యులు మరి
పరిమి, పెద్దింటి, పాతూరి హరికథకులు
నిన్ను గురువుగ భావించి నెగడినారు
"హరికథా పితామహ" గురువర నమోస్తు.

సీ॥ శంభోయనెడుమేటి శబ్దహుంకారంబు
యుఱుముచున్నట్లుండు మఱపురాదు
శ్రీ రుక్మిణీ కాల్య శృంగార భావంబు
మాకండ్ల ఫలమద్ది మఱపురాదు
సంగీత సాహితీ స్వరరాగలయనృత్య
మహనీయ గానంబు మఱపురాదు
ప్రక్క-వాద్యంబుల లెక్క-సేయక ప్రజ్ఞ
గఱపెడు పాండితి మఱపురాదు

గీ॥ అష్టభాషలలోశక్తి స్పష్టపరచి
యాంధ్రమాతను సేవించి యలరినట్టి
దాసువారాయణార్య నుద్దాము కథలు
మఱపురా వెన్నటికి మాకు మఱపురావు ★

తరంగోస్తి వార్ధా న వార్ధి స్తరంగే
తథా విశ్వ మస్తిత్వయి త్వం న విశ్వే
త్వ మేవ ప్రమాణ ప్రమేయ స్వరూపః
కథం విద్మహే త్వాం ప్రభో రామచంద్ర.

శ్రీ దాసుగారి "శ్రీరామచంద్ర శతకము" నుండి

ఆ ది భ ట్ల

(29–1–1945 సంఁర ఆంధ్ర దినపత్రిక నుండి)

ఈ పేరు నిన్న మొన్న కీర్తిశేషులైన జగద్విఖ్యాతకీర్తిమూర్తులైన హరికథాప్రథమావతారులైన నారాయణ దాసుగారి గృహనామం. భట్ట శబ్దం పండితవాచకం. ఆదిభట్ట వారిలో అజ్ఞాత ఆదిభట్టవారు నిష్టులని తెలియఁగలఁ. (ఈమాట దాసుగారివల్ల నేను విన్నాను.) ఆది భట్టుల్. మొట్ట మొదట యీ గోత్రీకులకు యీ పేరు వచ్చుటకు కారకు డేమహాపురుషుఁడో దాసుగారి బంధువులకు తెలిసియుండునేమో కాని మనకు వృత్తాంతం తెలియదు. యీ పేరు సంపాది చి పురుషోత్తములు మహా విద్వాంసులై యుండుట నిర్వివాదాంశము.

" భరతుని బట్టి యిందుజులు
కారకులై రి రఘుండుపేతువై
పరగిరి రాఘవాఖ్యనల
భానుకుల ప్రభువుల్."

అన్న రీతిగా ఒక్కొక్క మహాపు మునిపేరతో కొంతకాలమునకు ప్రసిద్ధికెంది మరల కొంతకాలమునకు ఎవరో మహాపురుషులు బయలు దేరినచో అయన పేర ఆ వంశం ప్రసిద్ధి కెక్కెతూ ఉంటుంది.

సూర్యవంశము, మనువంశము, ఇక్ష్వాకువంశము కాకుత్సవంశము, రఘువంశము ఇ త్యా దు లు చూడుడు. అట్లే ఆదిభట్ట వంశం నారాయణ వంశముగా ప్రసిద్ధికెక్కుటకు యీ నారాయణదాసు గారు కారకులగుచున్నారు. ఈయన భవిష్యత్కాలమునందు నారాయణునకు దాసుడు.

ల్లో. ప్రహ్లాద నారద పరాశర పుండరీక ....పరమ భాగవతాన్ స్మరామి. అన్నశ్లోకమునందలి పరమ భక్తులలోనొక్కడుగా పరిగణింపదగ్గ వాఁడు కాఁగ లఁడని తెలిసియే నారాయణ నామధేయ మీతనికి తలిదండ్రులు పెట్టి యుందురు. ఈయన కావ్యా రంగము బహునిర్మలమైనది. భక్తుఁడనగా, నారాయణదాసుగారు అని నేను కావుచెప్పి చెప్పగలను.

ఈయన చదవఁకుండగనే సమ (సంస్కృతాంధ్రములు లో నై న వి) పాఠించెను. ఒక్క ఆంగ్లీషుమాత్రము పాఠశాలా ప్రవేశమువలన సంపాదించెను గాని ఆ విద్య యితనికి ప్రధానము కాదు. గానము, కవిత్వము యితఁడు మాతృగర్భమునందే సంపాదించుకొనెను.

ప్రవేదిరే ప్రాక్తన జన్మవిద్యాః అను కాళిదాసోక్తి యీతనియందు సమన్వయించినట్లు మరి యొకరియందు సమన్వయించదు. ఈయనకు జన్మ వంశమునకు సంబంధించిన జ్ఞాతుల కన్నా విద్యావంశమునకు సంబంధించిన జ్ఞాతులే విస్తరించి యుందురని చెప్పుటలో అతిశయోక్తిలేదు. ఈతడీ హరికథాప్రణాళికను యెవరిని గురువుగా పెట్టుకొని (ఏకలవ్యుని వలె) అభ్యసించెనోకాని ప్రస్తుత మాంధ్రలోకమున హరికథచెప్పు ప్రతి వ్యక్తియు ప్రత్యక్షముగానో, పరంపరగానో యీయనశిష్యులు కాక తీరదు.

ఈగాయకు విన్నిన గాయకు డుండవచ్చును. గాని యీయన గాత్రము. వంటి గాత్రము (మేఘ గంభీర నిస్వనః) ఆ గాయకులలో ఒక్కరికిని భగవంతుడు యివ్వలేదనియే నా నిశ్చితాభిప్రాయము. త్యాగరాయల తరువాత యీ మహాపురుషుడు సంగీత సాహిత్యములకు వన్నె కల్పించినాడని నేను చెప్పగలను. ఇతని గానము దాక్షిణాత్య గానము ననుసరించునదిన్నీ కాదు. ఉత్తరదేశ గానమునను సరించునదిన్నీ గాదు. ఈగానములన్నింటిని కలియద్రొక్కి పెట్టిన కషాయమిది. శిష్యులలో చాలామంది కొంత వఱకు కనుకరించినను, కొన్నిపోలికలు దాసుగారితో అంతరించడగినవే గాని శాశ్వతముగా నిల్చిపోదగినవికావు. ఈ దోషము ప్రతిగాయకుల గానమునకూ తగిలేదే. ఒక్కొక్క గాత్రమందు ఒక్కొక్క వైలక్షణ్యముండును. అది ఆ గాత్రమునుండి విసరలసినదేగాని అనుకర్తల గాత్రముల నుండి వినదగినది కాదు. ఏదో మేనమామపోలికగా అనుకరించువారు మాత్రముందురు. ఈయనకు గానమందువలెనే కవిత్వమందు గూడ విశిష్టస్థానము యీయక తప్పదు.

కీర్తన (పున్నాగతోడి–త్రిపుట)

ప. బాలాచంద్రమౌళి, పాదాముల్ విడకా కాలు
నోర్చి వేగమె రమ్మ్ర కొందుకా.

చ. అంగముసైత్య సైత్యములంటా నీయకా
గంగాభవానీ నిన్ కాపాడు గాక.

చ. పవలురేయి శాపము చెందనీయకా రవిచంద్ర
ములు నిన్ను రక్షింత్రుగాక.

ఆ యీ కీర్తన మార్కండేయోపాఖ్యానము లోనిది. ఇది ఆయన గానముచేయుచున్నప్పుడు విన్ననాకు, (సంగీతజ్ఞానము లేకపోయినప్పటికీ) ఆ కవిత్వము నందును ఆ గానమునందును గల మాధుర్యముచే కంఠోపాఠము చేయాలని బుద్ధిపుట్టింది, ఎవ్వరు లేనప్పుడు వాలోనేనుపాడుకొని ఆనందించుచుండను. అది వేడు జ్ఞాపకము వచ్చి యిట్టి కీర్తన చెప్పిన దాసుగారికి పరమేశ్వరుడుమార్కండేయుని వలె స్థిరాయుష్యము నియ్యక పండ్రెండేళ్ళుమాత్రమే (పండ్రెండుయేళ్లు యెనుబది నాళ్లు) యిచ్చి బాలారిష్ట జాతకులలోఁ జేర్చినాడు కదాయని చింతింపవలసినవాఁడనైతిని. వాఙ్మయకులలో యిట్టి సన్మానము పొందినవారు గాని యింత నిరాఘాట ప్రవర్తకులు గాని యిట్టి శిష్యులనుతయారు చేసినవారు గాని మన ఆంధ్రదేశమంచే కాదు. యితర దేశములందు గూడా లేరనియే చెప్పవచ్చును. ఈయన సంస్కృతంలో రచించిన గ్రంథము పండితులెల్లరు శిరసావహించినదిగా నుండుటచే అందలి పాండిత్యమును గూర్చి వేరే వ్రాయనక్కరలేదు. తెలుగు మాతృ భాషయేగదా. గురుముఖాపాఠ్యమగు సంస్కృతము నందే యీయన సిరఘాట ప్రజ్ఞాకలవాఁడై నప్పుడు మాతృభాషయైన తెలుఁగులో యీయనకు గురువుండవలసి యుండునా? ఆయీ విషయాలు సుమారు అయిదాఱు యేళ్ళనాఁడు యీయనను గురించి కృష్ణాపత్రికలో నేను వ్రాసిన అనుబంధమందు చర్చింపబడినవే కనుక యిందు మరల పునరుక్తం చేయఁదలఁపలేదు. ఈయనతో పోల్చుటకు నాకు తెలిసినంతలో ఒక్కరును గోచరించుటలేదు. అధీత మధ్యాపిత మార్జితం యశః.

తే. గీ. బ్రతుకఁ దగినంత కాలమ్ము బ్రతికి కులము
వన్నె కెక్కించి జగతికిఁదన్నుఁ దెలిపి
అరిగె మతోన్మదరుండు నారాయణుండు
తనదు పేరి దేవునిఁ చూచుతలఁపువొలయ.

ఈయన ప్రజ్ఞ అనన్యసామాన్యమైనది.

శ్రీ నారాయణదాస ప్రశంసలు

సంగీత సాహిత్యాల మాధుర్యాన్ని చవిచూపిన మహనీయ మూర్తులలో "ఆదిభట్టాది భట్టు" అన్న శ్రీ చెల్లపిల్ల వేంకటశాస్త్రిగారిక్రింది పద్యములు ఆయన ప్రత్యేకతను స్పష్టపరుస్తుంది.

ఆదిభట్టీతడయ్యె హరికథలకు
ఆదిభట్టీతడయ్యె గేయపు ఫణితికి
ఆదిభట్టీతడయ్యె నాట్యంపు గళకు
ఆదిభట్టీతడయ్యె లోకాదృతులకు.

అలనారాయణు డప్పుకృష్ణుడయి గేయమ్మందు సంతోషముం
గొలిపెంగాని కవిత్వమందు గొలుపన్ గొంతేనియున్ నోచు కో
డల కోపమ్మును దీర్చుకోదలచి కాదా యిట్టి రూపమ్ముతో
నిల నారాయణదాస నామమున నిచ్లేపారె వాఁడెల్లదే.

గాయకమాత్రుడన్న నటుగా డితడందమొలర్చ సత్కృతుల్
నేయగలాడు వాక్పటిమచే నుతికెక్కినవాడు భాష లేవో
అయిదారు నేర్చిన మహోదయు డక్కట పోయెనేమి నా
రాయణదాసు ముక్తుడతడిట్టిడు భూస్థలిపుట్టబోడికను.

— చెల్లపిల్ల వేంకటశాస్త్రి

హాయనిపించునాట, యహాహాయనిపించును కాట తేనెసో
నా యనిపించుమాట, వహావాయనిపించును దేటకైత
నోహరికథామృతసాగర, యాదిభట్ట నారాయణదాస
నీకడ నమస్తము నన్వయమయ్యె నద్దిరా !

— శ్రీ కాళీ కృష్ణాచార్యులుగారు

విజయనగర సంస్థాన కవీశ్వరులు, భోగరాజు నారాయణమూర్తిగారు దాసుగారి నీ విధముగ స్తుతించిరి.

నీవు సూతమహర్షివై నిఖిల హరికథా
విశేషంబులు జెప్పి తనరు కతన
నైమిశారణ్యమయ్యె నంధ్రదేశ
మాంధ్రదేశీయులును శౌనకాదులైరి
దాసకవిచంద్ర కడు ధన్యతముడ వీవు.

శ్రీ నారాయణ దాస స్మృతి

— శ్రీ యామిజాల పద్మనాభస్వామి

గానమ్మునకును సత్కావ్యనిర్మితికి చా
లెండిగా మీసములెన్చినాడు,
వేదవేదాంత సద్విద్య చ్ఛిఖామణి
స్థాయి గుర్తుగ శిఖన్ ధరించినాడు,

బహుశాస్త్రభాషా ప్రపంచతేతగ హేమ
విజయధనుకణుడౌచు వెలసినాడు,
హరికథా దివ్య దివ్యత్ సృష్టికర్తగా
మించి పెండెరమున్ ధరించినాడు

పలుకుపలుకున కచ్ఛపీలలిత మంద్ర
మధుర గంభీర వాదమ్ము మహితరీతి
ప్రస్ఫుటముగాగ పుంఖావ వాణియౌచు
వాసికెక్కె నారాయణదాసకండె.

మేలుకొలుపు పాగడిక

శ్రీ విడదవోలు వెంకటరావు

(సుడిరతనపుఁగొడవు)

౧ దెబ్బదవఱేట ప్రొద్దల
మబ్బింపఁగఁదలఁపు తీపులూఱెడు నెలవౌ
నబ్బురపుఁ దెలుఁగుఁ గబ్బము
నిబ్బరముగఁ గూర్చితెంత నెఱికయిసరివో

౨ నుదుల బెడంగును, నడకల
మొదిపము, వడివడి తనంబునుడి వోవని కూ
ర్పడరించు నడుగు సొగసును
గడివోవని తలఁపు నీదు కబ్బపుఁ దొడవుల్

౩ తెలుఁగునను వేల్పుమాటల
నలఁకారసి రాచకాసయను నాలుగు మో
ములకైతల నలరించుచు
నలుగడ మెప్పొందు నీవు నలువవు కావే

౪ ఆటల పాటల మాటల
మేటివి నాపేరు నీకు మేలొనె, కన నీ
బోటి వలఁతి చదువరులే
నాటను నేనాటగలరు నాడెపుగడిమిన్

౫ మీ యచ్చతెలుఁగు పలుకుల
పోయగముంజూచి, తలఁపు చూడ్కులగని యా
మీ మొఱఁగును మది మెచ్చుచు
నీయెడ మీ కొనఁగినాడ నిది యుడుగరగన్

అపరజీవి - నారాయణదాసు

— శ్రీ కార్యంపూడి కృష్ణమూర్తి

నీ గాన మాధుర్య నియతిలో నాద స
ద్బ్రహ్మానుభూతినిఁ బంచిపెట్టి,
నీ కాలిగజ్జెల నిస్తుల రవళిలో
నాట్యవిన్యాసంపు నయముఁజూపి,
నీ మహోకవనంపు నిగ్గులో నమర సా
హిత్య రహస్యముల్ హాలఁ దెలిపి,
నీ మహోహారికథా నిపుణత్వరీతిలో
భక్తిభావంబునుఁ బాదుఁగొల్పి
యన్నిటను సాటినీకు నీ వనెడు కీర్తి
బడసి హితులను, బంధులఁబాసి యేల
యరిగినాడవో దాసుజీ! యమరపురికి
రమ్యగుణగణ ముఖ్య! నారాయణాఖ్య!

మ్రోళ్లుచిగుర్పు నీ విమల
మోహన గానము లేమిఁజేసి కొ
వ్వాళ్లుగ నాంధ్ర భూతలము
నన్ జనియించెను నీరసం బికె
వ్వాళ్లిటు చూచుచుండెదవు
నాకపురంధ్రుల కేకేమిలే
కళ్ళునఁ గ్రుమ్మరింపుము భ
వన్మధుగాన విశేష వర్షముల్.

ధనమా రాదు దులాళ పోదు పరతత్త్వజ్ఞానమా రాదు యో
వనమా నిత్యముకాదు వార్ధకమునన్ వామాక్షియోఁ గాదు నీ
వనమా యెన్నఁగ రాదు దుఃఖములకున్ బల్మాటులో గావునన్
నిను వే గొల్తు నికేల రాదు? దయగన్మీ సూర్యసోమాయనా!


శ్రీ రాముగారి "సూర్యసోమాయన శతకము" నుండి

With the Best Compliments of :-

QUILON WOOD INDUSTRIES Co-OPERATIVE SOCIETY

QUILON

(KERALA)



శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు

— శ్రీ కర్రా వెంకట్రావు

ఈమాట లోకమునకు "శ్రీఆదిభట్ల నారాయణ దాసుగారు అను అర్థమును స్ఫురింపజేయును. కాని "ఆ = సుప్రసిద్ధమయిన, నా = నాకు గోచరమయిన, దాసుగారు జ్ఞానులు, అని నా యభిప్రాయము. ఇట్టిభేదమునకు అవకాశ మున్నదా? యంచే ఉన్నది. ఉండడం సహజం. ఏ వస్తువైనా అందటికీ ఒకే రీతిగా గోచరింపదు. ఒకే మనిషికి కూడా అన్నివేళలందూ ఒకే రీతిగా మండదు. వస్తు గోచరత వ్యక్తియొక్క మనోవృత్తి ననుసరించి యుండును. మనోహరమైన గులాబీ పువ్వుయొక్క ఉపయోగము అనేకుల కనేక విధములుగా నుండును.

శ్రీదాసుగారు సత్కళలయొక్క సంపుటి. వారు కథకులు. ఒక్కవ్యక్తియే అన్నిపాత్రలను అభినయించి అన్ని పరిస్థితులను ప్రకటన చేయుట కథకుల ధర్మము. యథోచితముగా రస పుష్టితో ప్రకారాంజనముగా అనేక పాత్రల మనస్తత్వములను ఒక్కడిలినముంచుకొక్కి సామాన్యమయినది కాదు. శ్రీదాసుగారు అన్నిటిలో ఆరితేరి ఆటను పాటను మాటను సమ్మేళనము చేసి రక్తితో భక్తిద్వారా ముక్తికి దారి చూపించిన లోకైకనటుడు. అందరికీ అన్నీ అయి ఆనందమును గలుగజేసిన ప్రతిభాశాలి. ఆటకాండ్రకు కాటగాడు. పాటకాండ్రకు పాటగాడు. మాట కాండ్రకుమాటకాడు. వేషధారులకు వేషధారి. అందమును గోరువారి కందగాడు. పోకిరీలకు పోకిరి.

ఇది మహాపురుషునకు సామాన్య లక్షణము. దీనినే ఒక కవి మల్లరంగ సమయమున శ్రీకృష్ణుని గూర్చి వర్ణించెను.

" మల్లైశ్శైలేంద్రకల్పైః శిఖు -
రితరగణైః పుష్పచాపోంగసాభిః
గోపైస్తుప్రాకృతాత్మాదిభి
కులికభృతావిశ్వకాయోప్రవేయః
కృద్ధకంసేనలోభయంకిన
ధృతాయోగిధ్యేయమూర్తిః"

శ్రీకృష్ణుడు వస్తామీకు కొండగా, సామాన్యులకు పిల్లవానిగా, స్త్రీలకు మన్మథునివలె, గోపాలకులకు గోపాలబాలునివలె. దేవేంద్రునకు భగవంతునివలె, కంసునకు మృత్యు దేవతవలె, యోగులకు ధ్యేయమూర్తివలె గోచరించెను."

దీనికి కారణము భగవంతుని యోగ సిద్ధి కావచ్చును. లేదా అంతకన్న ముఖ్యముగా వ్యక్తుల చిత్తవృత్తి కావచ్చును. శ్రీ దాసుగారి విషయమునగూడ ఇది వర్తించును. ఈ లోకము శ్రీదాసుగారిని గ్రహించిన బయటి చూపు. బాహ్యలోక మీవిధముగ శ్రీదాసుగారి బాహ్యలీలలనే గ్రహించినది.

కాని నాకు వారి యీ చాతుర్యములలో ప్రవేశమూ లేదు. అనుభవమునకు తగినంత అవకాశమూ లేక పోయెను. కాని వారి అంతరంగిక వ్యక్తిత్వమును గ్రహించుటకు నాకు కొంత అవకాశము లభించెను. వారు మొట్ట మొదట శాఖాను సారముగా నాకు దూరపుబంధువులు. తరువాత వారితో సన్నిహిత బాంధవ్య మేర్పడినది. వారి ఏకైక పుత్రికను నా శ్యాలకునకిచ్చి వివాహము గావించిరి, అప్పటికి నేను ఎమ్ ఎ. పరీక్షలో నుత్తీర్ణుడనైతిని. నన్నుచూచి వారు ముచ్చటపడి వాత్సల్యముతో అనన్య సాధారణముగ నన్నాదరించిరి. ఇట్లు గావించుట వారిలో కొంచెం అరుదే. ఆవివాహ సందర్భమున ఏనాళ్ళకు వారింటికి పోవసన్ను నియోగించిరి. అది మామూలుగా మూడు నాళ్ళముచ్చటయే. కాని శ్రీ దాసుగారు మా దంపతులను చూచి పార్వతీపరమేశ్వరుల లాగున నున్నారని ముచ్చట పడి పదిహేనుదినములు వారింట నుంచివేసిరి. బంధుపుల నీతీనుగా ఆదరించుట కూడ వారికి అరుదే. వాసు తఱుచుగా వెళ్ళుగ్యబుద్ధితో అందరినీ చాలవరకు ఉపేక్షాభావముతో చూతురు. వారి సమక్షమునందు వారు నన్నింత కాలము ఆదరించుటలో వారికి ఫలాపేక్షయూ లేక పోలేదు.

వారు "నవరస తరంగిణి" అను దానిని రచించి వ్రాతప్రతిలో వుంచిరి. నాకు అవతల షేక్స్పియరుతోను ఇవతల కాళిదాసుతోను కొంత పరిచయమున్నదని వారు గ్రహించి యా ఉద్గ్రంథమును నాకు వినిపింప నారంభించిరి. అటులనే "ఉమర్ ఖయ్యాము"ను కూడ వినిపించిరి, మా కిరువురకు నవకాళము కలిగినపుడెల్ల నన్నుకూర్చుండ బెట్టి దీనితో ఈగ్రంథములను ఆమూలాగ్రముగ అనువిపులముగా వ్యాఖ్యానించుచు, అందలి రసమిళనాయాఘట్టముల నిరూపించుచు, తానెక్కడ ఏ విధముగ కవి భావము ననుసరించగలిగెనో, యెక్కడ దానిని పుష్టిచేయగలిగెనో వివరించుచు, నాకు కలిగిన శ్రవణాసక్తిని ఇనుమడింపచేయుచు, ఈ ఉభయ కారకమైన కార్యమును కొనసాగించిరి. తాను వ్రాసినదానిని ఎవరు చెప్పినా మార్కు నను దీనిని వారికి కలదు. అది స్వతంత్రులకు కవులకు సహజము. కాని ఒకచోట రెండభిప్రాయముల మాటకు

ఐదులుగా "పస' అమమాట వీర్యవత్తరమని నేను సూచింపగా అతికష్టముపై ఆ మార్పును మాత్ర మంగీకరించిరి. అటులనే కొన్ని షేక్స్పియరులోని వాక్యములను కూడ నేనుదాహరించగా అంగీక రించి తన వ్రతమును కొంచెం సడలించి'గుణగ్రహణ యోగ్యతను తెలియ జేసినా మొత్తము మీద స్ఫుటమైన స్వాతంత్ర్యమునే సాధించుచూ దాని ప్రాశస్త్యమునే పొగడుచుండిరి. ఇటులనే 'ఉమర్ ఖయాం'ను కూడ వినిపించి, ఫిట్జరాల్డు' కన్న ప్రతి అంశములోను తన ఆధిక్యమును చూపుచూ, అనఘు కవిభావములను తాను సరిగ్గా పొందుపర చిన వివరములను స్పష్టపరుస్తూ, ఆ గ్రంథ తత్త్వ మును నాకు బోధపరుస్తూ, తనకుగల అనేకభాషా ప్రావీణ్యమును, గ్రహణశక్తిని, ప్రకటన పటుత్వ మును, సమయాను కూలముగ వివరించి నన్ను పరవశుని గావించిరి.

ఇప్పటికిని యింతే. ఇంతకంటె మఱియొకవిశేష మున్నది. బంధుత్వము పూర్వము కంటె ఇప్పుడు బలపడినది. వారి దౌహిత్రిని నా జ్యేష్ఠ పుత్రునికిచ్చి వివాహము గావించిరి. నేను భీమునిపట్నము నుండి పదే పదే వారి సన్నిధికి వచ్చికాలముగడుపు చుంటిని. ఉభయులకు ఆనందముగా కాలము గడుచుచుండెను. ఆయాతరుణములలో నా అనుభవము విశిష్టమైనది. దానిని కొంచెం వెనుక పెట్టి ముందుగా ఈ వివాహ సందర్భమున జరిగిన కొన్ని విశేషములను చెప్పెదను. మేము సంకల్పించినది మేనరికము. ఇది యీదేశపు ద్రావిడులకు నిషిద్ధము. సనాతన సంప్రదాయాచార సంపన్నులై మాఅన్న గారు దీని నంగీకరించుటలేదు. నేనుకూడా అను కూలుడను కాలేదు. ఈవిషయము ధర్మశాస్త్ర మీమాంసకాస్పదమయి పోయినది. విజయనగరం లోని ధర్మశాస్త్రజ్ఞులుకూడా ఈవిషయమును విమ

With the Best Compliments from :—

Poly-Ene General Industries

INDUSTRIAL ESTATE

GUINDY

MADRAS - 32

శింప మొదలు పెట్టిరి. ఆతని కుమార్తెకు నా కార్యకు వీరిరువురకును ఎట్లయినా సంబంధము చేసి కొనవలెనను ఆసక్తి దృఢముగా కలదు. అప్పుడు వారు దానికి సంబంధించిన శాస్త్రగ్రంథములను క్రోడీకరించి, అందలిని సమాధాన పరచి కార్య మును సాధించిరి, దీనివలన వారికిగల ధర్మశాస్త్ర పరిచయము సర్వజనవిదితమయ్యెను. ఈ శాస్త్ర నిర్ణయమును లోకమామోదించినది. నాటినుండి యీమాతులకన్యా పరిణయమును ఈ నాటి ద్రావిడులు కూడ చేయ నారంభించిరి. పిల్లలజాతకము లను గూడ వారే పరీక్షించి జ్యోతిశ్శాస్త్ర పరిచయమును రూఢిపరచుకొనిరి. నా అనుమానం కొలది మఱెవ్వారిచేతనైనా సరిచూపించుదునా యంచే వలదని వారించి నన్ను నమ్మించిరి.

అన్నిటికన్న విశేషమేమనగా వారు ఉపనిషద్విజ్ఞాన సంపన్నులు. పరతత్త్వవేత్తలు. దీని ని వారి కథలలో సందర్భానుసారముగ ఉపయోగించిరి, కాని అది లీలా మాత్రమే. ఉపనిషత్తులందు వారికి గాఢాసక్తి కలదు. భాష్యసాహాయ్యము వారి కక్కరలేదు. కేవల మూలమునే యాధారముగ చేసికొని స్వతంత్రబుద్ధిచేతనే వారు తత్త్వమును గ్రహించిరి. ఇరువదియైదుపనిషత్తులు గల సంపుటమును చేతబూని కాలుమీద కాలువేసు కొని ఆడిస్తూ పరుండి ఉపనిషత్తులను కథలను కథానికలను జదువునట్లుగ విలాసముగ చదువుట వారి యలవాటు. నేనది చూచి ఆశ్చర్యపడుచుంటిని. కానివారికది క్రీడా మాత్రమే. ఇట్టి యాధ్యాత్మిక గ్రంథములందు వారికున్న యమితాసక్తికి నేనొకమారు గురి యయితిని.

వారివి కొన్ని వేదాంత గ్రంథములు మాత్రము నాకు వారియనంతరమున సంక్రమించినవి. అద్వైత సుధ – అనుభూతిప్రకాశము–అవధూతగీత–స్మృతి కౌస్తుభము – మొదలగునవి నా యుపయోగము క్రిందికి వచ్చినవి. ఇంకా ఎన్నెన్నో ఉద్గ్రంథములు ఉపయోగించువారు లేక పడియున్నవి. వానినన్నిటిని వారు విమర్శదృష్టితో చదివిరి. స్వతంత్ర బుద్ధితో గ్రహించిరి. ఈ పరిశ్రమ సారాంశమే వారి యుద్గ్రంథమగు జగజ్జ్యోతి. వారి గ్రహణస్వాతంత్ర్యమే యీ గ్రంథమునకు భూషణము. సాంప్రదాయ చ్ఛాందసులకు దూషణము.

వారి జీవితములో ఈ స్వతంత్రబుద్ధి బలిష్ఠము. ఒకసారి వారు కాఫీత్రాగుచుండగా ఎదుటనున్న దౌహిత్రుల నుద్దేశించి "మీకు చాలా తీరుబడిగదా! ఈ పిల్లలకు చదువు చెప్పరాదా!" అని నేనంటిని. దానికి వారు మామూలు ధోరణిలో నావైపు తీక్ష్ణంగా కళ్లువిప్పి చూస్తూ "హాఁ చదువుచెప్పడమా! ఒకరికొకరు చెప్పడమా! నా కెవడు చెప్పేడురా? నీ కెవడు చెప్పేడురా? విద్య చెలమ ఊరినట్టు ఊరాలిరా!" అని గర్జించి తాను విద్యలనార్జించిన విధమును విపులంగా వివరించి భగవద్గీతలోని—

"ఉద్ధరే దాత్మనాఽత్మానం నాత్మాన మవసాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధు రాత్మైవ రిపురాత్మనః
బంధురాత్మాఽత్మనస్తస్య యేనాత్మైవాత్మనాజితః
అనాత్మనస్తు శత్రుత్వేవర్తే తాత్మైవ శత్రువత్॥"

అనుశ్లోకముల నెత్తుకొని—

"తన్ను తానే యుద్ధరించుకొనవలెను. తాను తన్ను చెడునట్లు గావించుకొనరాదు. తనకు బంధువైనా శత్రువైనా తానే. ఇతరు లెవ్వరూలేరు. తన్ను తాను స్వాధీనము గావించుకొన్న తానే తనకు బంధువగును. అట్లుగానినాడు తానే తనకు

శత్రువగును" అనుభావమును చక్కని యుదాహరణములతో వివరించి విస్తరించి నన్నెంతయో ఆనందింపజేసినారు. అదియే వారి జీవిత చరిత్రకు మూలసూత్రము.

ప్రకృతము వారి తత్త్వజ్ఞాన సంపత్తి. ఒకనాడు నేను వారికడనున్న సమయమున వారు తైత్తిరీయోపనిషత్తును జూచుచుండిరి. అందులో "ఆత్మానం స్వయ మకురుత—తస్మాత్త త్సుకృత ముచ్యతే—యద్వై త త్సుకృతం—రసో వై సః—రసం హ్యేవా యం లబ్ధ్వానందీ భవతి"

ఆత్మ తన్ను తానే అనేకరూపములుగ జేసు కొనెను. అందుచేతనే దానిని సుకృతమందురు. అదియే సమస్త జగత్సారము. దానినిపొంది ఆనందమును పొందుదురు" అనిన దానిని విపులీకరించి సృష్టిస్థితిలయ తత్త్వమును బోధించిరి. సర్వోపనిష దుద్ఘుష్టమయిన తత్త్వమును విశదీకరించి నాకు వికాసమును గలిగించిరి. నే నక్కడఉన్నంత కాలము వారితోడనే సంభాషణ మూలమున కాల మును గడుపుచుంటిని. ఒకనాడు బజారులో నడుస్తూ వుండగా ఏదో సందర్భమున "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి" తనకోసమే అన్నింటియందు ప్రీతి" అని నే నంటిని. ఆ మాటవిని, వారి అలవాటు ప్రకారంగా నిలబడిపోయి తీవ్రంగా నావైపు చూస్తూ చాలావరకు దాసినే అనేక దృష్టాంతము లతో విపులీకరించి జీవనరహస్యమును గ్రహింపజేసిరి. మఱియొకసారి "తరతి శోక మాత్మవిత్—ఆత్మజ్ఞాని సంసారదుఃఖమును దాటును". అన్న వాక్యమును బహువిధముల వ్యాఖ్యానించి తరణ మార్గమును స్పష్టీకరించిరి. "ఆత్మానం చేద్విజానీ యాత్ అహమస్మీతి పూరుషః—కిమిచ్ఛన్కస్యకామా య శరీరమను సంజ్వరేత్—నేనే యాత్మను అను జ్ఞాని దేనికోసం శరీరముతో బాధపడును". అన్నదానికి వారి విశదీకరణమును వారిపల్లవిను కుతూహలముతో నేను కోరగా ప్రతిపదమును పరీక్షించి సమన్వయించి సముదాయ జీవిత రహస్య మును ఉద్బోధించిరి.

ప్రస్థానత్రయములో రెండవదయిన బ్రహ్మసూత్ర ములుకూడ వారికి కరతలామలకములే. దానిలో నాకు గొంత వ్యాసంగమున్నదని తెలిసి నన్నుపరీక్షించుటకు " ఆనందమయోభ్యాసాత్ " అన్న సూత్రమును గుఱించి ప్రశ్నించిరి. వారివద్ద నా పాండిత్యమును ప్రకటించునంత తెలివితక్కువ పనిచేయక మీరే చెప్పండని యూరుకుంటిని.

The Famous Name in Radios

TELESONIC

IN MOST ATTRACTIVE MODELS

CAN BE HAD FROM

MAIN ROAD, RAJAHMUNDRY

అప్పుడు వారు "చూచితివా? శంకరుని చాతుర్యము గురువునే విమర్శించుచున్నాడను దోషము తనకు రాకుండ సూత్రమందలి "మయట్" ప్రత్యయము యొక్క వికార ప్రాచుర్యార్థములను వివరించుచు, సమర్థిస్తూ ఉన్నట్లు ప్రయత్నిస్తూ, సవరణ ఎలాగు చేసినారో శ్రీ శంకరులు" అని వారినైపుణ్యమును వివరించి పరతత్త్వమెంత సూక్ష్మమో చూడుమని తమ నైపుణ్యమును నిరూపించినారు. ఆ కూటంలో మూడవదగు భగవద్గీతకూడ వీరికి కొట్టినపిండియే దానిలోకూడ అనేకవిషయములను చర్చిస్తూ కొన్ని అభిమాన విషయములను మొక్క వివులీకరించి. వాటిలో పైనిచెప్పిన "ఉద్ధరేదాత్మనా" అనునది యొకటి. రెండవది యింద్రియ నిగ్రహమునుగూర్చి నది. దీనిననుసరించియే సుఖదుఃఖములుకూడ మన యధీనములే యను చూపు వారికి గలదు. ఇది వారి రెండవ యభిమాన ఘట్టము.

"ధ్యాయతో విషయాన్పుంసః
సంగస్తేషూపజాయతే
సంగాత్సంజాయతే కామః
కామాత్క్రోధోఽభిజాయతే.
క్రోధాద్భవతి సమ్మోహః
సమ్మోహాత్స్మృతి విభ్రమః
స్మృతి భ్రంశాద్బుద్ధి నాశః
బుద్ధినాశా త్ప్రణశ్యతి.
రాగద్వేష వియుక్తైస్తు
విషయా నింద్రియైశ్చరన్
ఆత్మవశ్యై ర్విధేయాత్మా
ప్రసాద మధిగచ్ఛతి.
ప్రసాదే సర్వదుఃఖానాం
హానిరస్యోప జాయతే,
ప్రసన్న చేతసో హ్యాశు
బుద్ధిః పర్యవతిష్ఠతే
నాస్తి బుద్ధి రయుక్తస్య
నచాయుక్తస్య భావనా,
నచాభావయత శ్శాంతి
రశాంతస్య కుతస్సుఖం."

(భగవద్గీత-2 అధ్యాయము-62-65 శ్లో॥)

ఏ పదార్థమునైనా చింతించుచుండిన ఆ పదార్థ మందు ఆసక్తి కలుగును. ఆ యాసక్తివలన అదిఁబొందవలెననెడి కామము పుట్టును. ఆ కోరిక నెరవేరనిచో క్రోధము కలుగును. దానివలన నేమియుదెలియ నంత యజ్ఞానము జనించును. దానివలన స్మరణశక్తి యంతరించును. అద్దానబుద్ధి నశించును. తన్నాశ నమున ప్రతివాడును చెడును. ఆ రాగద్వేషము లను ఇంద్రియములనుండి మరలించి, ఆ యింద్రియ ములను తనకు లొంగునట్లు గావించుకొనిన వానికి మానసిక ప్రసన్నతలభించును. అట్టిప్రసన్నతలభించిన వారికెట్టి దుఃఖమును నుండదు. ప్రసన్నమనస్కు నకు బుద్ధియు నిలకడగా నుండును. యోగవిర హితునకు బుద్ధియులేదు యోగవిరహితునకు భావ నయులేదు. బుద్ధియు భావనయు లేనివానికి శాంతి యెక్కడిది? శాంతిలేనివానికి సుఖమెక్కడిది?" ఈ శ్లోకములో దుర్భావన నాశనముకొఱకున్నూ మనఃప్రసాదమును గలిగించే సుభావన శాంతి సౌఖ్యములకున్నూ మూలములని యాతని నమ్మిక. వీనిని ఉదాహరణములతో వివరించి నిరూపించిరి. భక్తికి నిర్వచనము వెక్కుచోట్ల వెక్కువిధముల నున్నను భగవద్గీతలోని భక్తినిర్వచనము సర్వో త్కృష్టమని, గీతలోనిభక్తి యగ్రస్థాన మలంకరించిన దని వారు ప్రశంసించుచుండిరి. 12 వ అధ్యాయము లోను, 18 వ అధ్యాయమున 51–55 లోను ఉన్న

థ్రిలక్షణములను ప్రశంసిస్తూ థ్రి జ్ఞానమునకు ఆధారమెట్టు అని చెప్పుచుండిరి. వారు అట్టిభక్తులు. ఇంకా కొన్ని యుదాహరింపవచ్చును. కాని గ్రంథ విస్తరభీతి వారించుచున్నది.

ఇట్లు వారు ప్రస్థానత్రయమును స్వయంకృషి చేతనే సాధించి తనయంతరంగమున నిలిపికొని లోకవిడంబనము అవసరములేని సమయములలో స్వస్వరూపానుసంధానము చేసుకొనుచుండిరి. వారి వారికథలుకూడా జ్ఞానయజ్ఞమునకు చెందినవే. కథలలో వారుచేసినది సర్వకారకమైన జ్ఞానమార్గ సాధనమే.

ఈ విధముగ వారిజీవితమంతయు తనయొక్కయు ఇతరులయొక్కయు, తరణము రక్తి భక్తులచే సాధింపవచ్చునని రూఢిగా ప్రకటించి సార్థకము గావించుకొనినారు. వారి స్వీయచరిత్రయందుగాని, దాని సంగ్రహరూపములయిన యితర చరిత్రలలో గాని శ్రీ దాసుగారి జ్ఞానసిద్ధినిగూర్చి ఎవ్వరును విశేషించి చెప్పలేదు. వారి లోకాతీతభక్తులను వారి యలవాటులను కాహిరమైనవానినే వివరించిరి.

వారితో నాకున్న యీ యసాధారణ సన్నిహిత పరిచయముచే నేను దృఢముగా గ్రహించిన దేమన "వారు సర్వతోముఖ ప్రజ్ఞాసురంధరులు—కేవల సరస్వత్యవతారము" అని. ఇది నా దృఢ విశ్వాసము.

ఈ భావమునే నేను సుమారు 20 సంవత్సరము లకు పూర్వము సభాముఖమున ప్రకటించితిని. విజయనగరం మారుతీ సమాజంవారు (అనిజ్ఞాపకం) విజయనగరంలో కోటవద్దనున్న మూడుదేవాలయముల ఆవరణములో శ్రీ దాసుగారి చిత్రపటావిష్కరణమునకుగాను ఒక పెద్దసభను ఏర్పాటు చేసి దానికి నన్ను అధ్యక్షునిగా చేసి ఆదరించిరి. ఆ సందర్భమున పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయములోని "మణిస్తంభ—సుముఖాసత్తుల" గుప్త క్రీడానోన్యానందానుభవము అనుభవైకవేద్యమన్నగాధను ఆధారముగ చేసుకొని నేనొక కల్పనము జేసితిని. "సరస్వతీబ్రహ్మలు ఆస్థితిలో ఉన్నప్పుడు సరస్వతి బ్రహ్మను ఆనందమేమని యడుగగా బ్రహ్మ అనిర్వచనీయమనియు అనుభవైకవేద్యమని యును చెప్పెను. సరస్వతి తనకట్టి అవకాశము ఎట్లు ఎప్పుడు కలుగునని ప్రశ్నింపగా బ్రహ్మ సంతోషించి యీ యఖిలాపి తన ప్రయోజనమున కనుకూలమని తెలిపెను. ఎటులనగా, భూలోకమునకు ఆమెను వంప నవసరమున్నదని చెప్పెను. భూలోకమున కాళిదాసాదులు నాటకాది సాహిత్యరూపములను సంస్కరించి సరియైన స్థితిలో నుంచిరి. కాని హరికథారూపమయిన యక్షగానమునకు మాత్రము కొరత తీర్చువారు లేరైరి. ఆ కార్యమును నిర్వహించుటకు నిన్ను స్వయంగా నియోగింపనుద్దేశించితిని. అంచ, నీ కోరిక సఫలమగునట్లు పురుషునిగా పంపించెదను." అని చెప్పసంపెను. ఈ సంస్కరణమునకు నియమింపబడిన సరస్వతియే శ్రీ నారాయణదాసుగారు. "ప్రవేదిరే ప్రాక్తన జన్మవిద్యాః" అనరీతిని వారికి సకలవిద్యలు లభించినవి. వారు చదువుల సరస్వతి. లేకున్న యీ యఖిలాత సర్వతోముఖసాధారణ ప్రావీణ్యము సహజమైన దేవశక్తికిగాక మానవమాత్రునకు సాధ్యముకాదు. దీనికి కారణముగ వారియందు స్త్రీలక్షణములే యెక్కువ. పెద్దతలకొప్పు, దానిపైన పుష్పాలంకారము - ఫాలమందు పెద్దకుంకుమబొట్టు. కళ్లకు

కాటుక-దేహమున చందనాద్యంగరాగము అతర కవిత్వధోరణిలో షడిరని క్లొంద్దను ధీనిని కవిసమ
ణాళిలాప - పురుషులనుగూడ మోహింపజేయు యముగ గ్రహించిరి. ఈ నాకల్ప గానుసరణమును
గంభీర మనోహరరూపము ఇవివారికి సహజ శ్రీ దాసుగారు వినిన పరమానంద భరితులయి
ములు. స్త్రీభావాభినయ నైపుణ్యమున అతని యంగీకరింతురని నా నమ్మకము. నా అనుభవ
కాతడేసాటి. ఈ లక్షణములన్నియు నాతని గత పర్యవసానమేమనగా వారు సంగీత సారస్వతమూర్తి
జన్మ స్త్రీత్వమునే దృఢపరచును."

ఈ కల్పనమునువిని సభాసదులు వారి యామోద
మును కరతాళముఖమున సూచించిరి. అధ్యక్షులు

WITH COMPLIMENTS

FROM

Road Transport Corporation (Pvt) Ltd

MADRAS

SPACE DONATED BY

Mr. K. DORAI REDDY

UPA SARPANCH
ANAPARTHY

With the Best Compliments of :-

M/s. Chebrolu Hanumaiah

TOBACCO Co., GUNTUR

CHEBROLU BROS., BUILDINGS

RING ROAD

GUNTUR-2



ప్రశంసాస్తుతి

★ రత్నమాల ★

— శ్రీ కలగ ఆంజనేయశాస్త్రి

కా॥ జ్ఞానాజ్ఞానవిచారసాగరమతిన్ పవ్యాగ్గసంవ్యగ్నున్
వీణావేణుమృదంగకాహళ కళాభిజ్ఞున్ శివాత్మజ్ఞునిన్
గానోల్లాస విలాస నృత్య లలితాకా రాదిభట్టాన్వయ
శ్రీనారాయణ దాసవర్యు మది సంసేవింతు నక్రాంతమున్॥ ౧

కా॥ ఎ జ్ఞాడం దెలియంగరాని శివు డిం దెందెందు దాగుండెనో
అ జ్ఞాడం దెలియంగ భక్తికలినుండై యాదిభట్టాన్వయుం
డ జ్ఞాడం దిలకించినాననుచు దా నజ్ఞాడలో బుట్టి యా
వజ్ఞాడన్ సకలైకపాండితిని సంభావ్యుండు నయ్యెన్ భువిన్ ౨

M. MUSTHAFFA

Prop. KHALEDIA SAW MILL. SULLIA. (S. K.)

TIMBER MERCHANT & PACKING CASES

MANUFACTURER.

R. S. Road CHALAKUDY [Kerala]

★

Manufacturer of Packing Cases from well Seasoned Soft-wood under expert Supervision and Slate - frames. Available Timber of all Species in Sizes & planks.

సద్గురు సన్నిధానము

— శ్రీ వేదనభట్ల వెంకటరమణయ్యదాసు

శ్రీ నారాయణదాస సద్గురువులు విజయనగరం లోని విజయరామ గానపాఠశాలకు ప్రథమప్రధానోపాధ్యాయులుగ నున్నప్పుడు వారికథాపితామహులును, సంగీత సాహిత్య విశారదులును అగు శ్రీవారివద్ద వారికథాగాన మభ్యసించు నాసక్తితో 1931 సం॥లో ఒకనాడు నేను పాఠశాలకరిగి కుర్చీలో కూర్చున్న శ్రీ దాసుగారిని దర్శించి నమస్కరించగా "ఎవరురానువ్వు" అని వారడుగ, నాప్రవరను మనోభీష్టమును విన్నవించితిని. "ఏదీ ఒకటిపాడు" అని వారన్న వెంటనే, నేనదివర కాపాఠశాల మృదంగవిద్వాంసులును, శ్రీవారి శిష్యులును అగు శ్రీపాద సన్యాసిరావుగారివద్ద నేర్చుకొన్న రుక్మిణీకళ్యాణంలోని సావేరిరాగకీర్తనను పాడుచుండ, మధ్యమధ్య నొకటిరెండుసార్లు "వ్వా" అని అదేవారు సంతోషించినట్లు "ఒరేయి, నాదగ్గర చెప్పుకోరా" అనినవెంటనే నేనువారి రెండుపాదములను పట్టుకున్నాను. వెంటనేవారు వారిథాక్లాసు ఎకౌంటెంటును రిజిష్టరును తెప్పించి నాపేరందులో వేయించి, ప్రప్రథమంగా నాకోర్కెపైని భీష్మచరిత్ర వారంభించి, దానితరువాత పాపుకాపట్నాభిషేకము, ఆటుపిమ్మట యథార్థ రామాయణము నంతటిని బోధించేవారు. నిత్యము సాయంకాలం గం॥ 5-30 కు పాఠశాల విడిచిపెట్టేక శ్రీవారు మిఠారుగాబజారులోదేరి, శిష్యులము వెంటనదేదో మాటుచెప్పలేని గొప్పగ, ఏనుగువెనుక నడచునట్లా నందముగ నడచుచుండ, మెల్లమెల్లగ వారు నడచుచు, మధ్యమధ్య నాగుచు, మాకుక్రొత్త పాఠములను బోధించుచు, మాకసిగ్గువుట్లు నడి బజారులో గంటస్తంభంప్రాంతంలో మాచేపాడించుచు, నృత్యమును చేయించుచుండ, దారినిపోవు జనము గుంపులు గుంపులుగ ఎక్కడి కక్కడే నిల్చి పోయేవారు. "ఒరేయి నారాయణదాసురా, వాళ్లంతా శిష్యులురా, విద్యలసరస్వతిరా, ఏమి నిరాడంబరమురా, ఆహాఏమి విగ్రహమురా" అని యిట్లనేక విధముల వారను కొనుచుండేవారు. దారిలోకనబడిన యెరిగినవారితోను, వారిస్నేహితులతోను ఏవేవోమిచ్చట లాడుచు, తెలిసికొను ఉద్దేశముతో ఎవ్వారైన ఏదైన అడిగినవారికి నచ్చ జెప్పుచు. కొంచెమైనను ఎవ్వరైన ఏదైన ప్రశ్నించువారికి ఒక్కమాటలోనే వాగ్బంధమునట్లు చెప్పుచుండెడివారు. తెలియక తెలిసినట్లు నటించువారన్నా, అబద్ధములాడేవారన్నా, వారికి చాలాకోపము. రెండుమాటలాడేపరికి, అవతలవాడెట్టివాడో వారు గ్రహించేసేవారు. ఒకనాడొకాయన "ఏమిదాసుగారూ! మీదే యథార్థరామాయణమా, ఇతరులవి కావా" అనిఅడుగగా "ఔను. యథా=సత్యముగ, అర్థ=ధనమును,యిచ్చే రామాయణం యథార్థరామాయణంనాది. "వందలు వేలు హరిదాసులకు బ్రతుకుతెఱువు చూపినది నా రామాయణం" అని దాని నిర్వచనంచేసేసరికి ఆ పెద్దమనిషి "ఔనుమహానుభావా!" అని నమస్కరించివెళ్లేరు. ఇంకొకప్పుడు ఇంకోఅయన "ఏమండీ

దాసుగారూ! మీయథార్థరామాయణంలో, అహల్య శనంటకానే రాయిగామారిపోయినదని, ఇంద్రుడి గొడవప్లమీలేకుండా వ్రాసేరే, దానికాధారమేమి" టని ప్రశ్నింప "దానికినేనే ఆధారము. అదిదేవ రహస్యము, చూసినవారెవరు? ఇంతకూ అంతటి మహాపతివ్రతకు జారత్వ మాపాదించట మనకు పాపముకాదా!" అని చెప్పేసరికాయన "ఆహా యెంతచక్కగా సమర్థించేరుస్వామీ" అని శెలవు తీసుకున్నారు ఇట్టి అపూర్వ విషయములను వారి వెంటనుండి మేమువింటూ తెలుసుకొనేవారము. 1936 సంవత్సరం ప్రాంతంలో ప్రభుత్వంవారు శ్రీవారిని రిజైరుచేయించగా వారు "అయ్యా! నన్నుపదవి నుండి రిజైరుచేయించేరుకాని నా విద్యను రిజైరు చేయించగలరా! ఇప్పుడొక మద్దిలపడవేయండి, నా తమాషాచూపిస్తా" ననేసరికి శ్రీవారికి రు. 100-00 లు గౌరవవేతనమును యావజ్జీవము వారింటికే చెక్కును ప్రభుత్వమువారు పంపేవారు. అప్పటినుండి శ్రీవారు దక్షిణాదియాత్రలు సలిపి తిరువాంకూరు రాజావారి ఆస్థానములోసంస్కృతం ఇంగ్లీషు భాషలలో కథాగానమును సలిపి ఘన సన్మానమునుపొందినారు. ఆ తరువాత ఎవరైన ఆహ్వానించినప్పుడు హరికథలకు వెళ్లుచు ఇతర సమయములందు స్వగృహంలోనే పదోయెప్పుడూ గణపతివలె కుర్చీలో కూర్చొని వ్రాసుకొనుచుండేవారు. ఎప్పుడూసన్నిధిలోనున్న నాకు, వేరి నరసింహమునకు, ఎంత వ్రాతలోవారు నిమగ్నులైయున్నా. పరాగ-కాళ-భావములనడిగినా విసుగులేక చెప్పేవారు. అడిగేవారుంటేచాలు సంతోషముగ చెప్పేవారు. "ఒరే! నేనింకాబ్రతికియున్నాను. నా దగ్గరకొచ్చి తెలుసుకోలేమిరా! వెఱ్ఱివాళ్లు" అని అనేవారు. ఒకనాడు చనువుగా నేను "కాబూ! హరికథ మీవలె కాగుగాచెప్పే సూత్రా

Grams : "FINANCE"

Phone No. 12

With Compliments of

The New India Finance Corporation,

AUTOMOBILE FINANCIERS

Branch : GUNTUR.

H. O. : CHIRALA.

GUNTUR Dt., (A. P.)

Managing Partner : G. CHINA VEERAIAH

లేమైనచెప్పరా" అని అడిగితే ఒరేయి, నన్నెప్పుడూచూస్తూఉండు. నామాట వినీ చూస్తూ ఉంటేచాలురా" అని వారనగా ఆదే మహోపదేశంగా భావించి నిత్యము కొన్నిగంటలైనా వారిని 10 సంగతులు ఏకగ్రీవముగచూసేను. వ్రాసుకొనుచు మధ్యమధ్య వారికి స్ఫురణకివచ్చిన అమృత విషయములను చెప్పుచూ పాడుచూ, నవరసము లొలుకునట్లు కుర్చీలోనుండే అభినయించుచు వారి కథచెప్పినంతరక్తిగా చెప్పేవారు. "ఎలాగుందిరా! నా ముసలిసోకు" అని తమాషాగా అడిగేవారు. ఒక్కొక్కప్పుడు వారు గణపతివలె, ఇంకొకప్పుడు సరస్వతివలె, మరొకప్పుడు మహావిష్ణువువలె కనుపించేవారు. అప్పుడునాకు వారన్నమాట "నన్ను చూస్తేచాలురా' అన్నదగ్గనైనది. వారి బాల్య స్నేహితులు శ్రీ కమ్మ అప్పన్నదొరగారివద్ద నొకమారు. వ్యాయవాది, అన్నదాత అయిన శ్రీ ప్రభల లక్ష్మీనరసింహాంవంతులు (విశాఖపట్నం) వారివద్ద నొకమారు, నాచే శ్రీవారు రుక్మిణీకళ్యాణం పాడించి నావెంటవారును పాడుచు "అయ్యా, ఇప్పుడు వీడిని తయారుచేస్తున్నానని అమితవాత్సల్యముతో అన్నాగు. శ్రీవారికి శిష్యులంచే అమిత వాత్సల్యము. వైగ్రామములనుండి వచ్చేడు పేద విద్యార్థులకు తామెరిగిన వారిచే భోజనవారము లిప్పించి-ఇంకావారే ధనమునిచ్చుచుండెడివారు. వారుముఖ్యముగా విద్యార్థులకు కళాకారులకు మాత్రం ధర్మంచేసేవారు "ఒరేయి, మనధర్మము కాని భక్తికాని యితరులకు తెలియరాదు. తెలిస్తే దానిఫలితముండదురా" అని అనేవారు. శ్రీవారి సన్నిధానబలమునే నాకుచిన్న కవిత్వముచెప్పశక్తి కలిగి ప్రప్రథమంగా వారివైనే ఒక పద్యంవ్రాసి తెల్లవారేసరికి వెళ్లి "బాబూ మీపైని పద్యంవ్రాసేనగా" ఏదేదీ చదువురా" అనిన వెంటనే

"ఉ॥ గానమ ముష్ణ కిరణము
గానరు కుడిని లోకసాజ మి
ద్ధెనరులైన రెంటిగన నేర్పడు
కంతము లేకయుందు, రెం
తేనియుదాని గల్గినను ఇంపగు
దేహపుసొంపుగాన ర
ద్ధానిని గూడ కల్గినముదైవపు
జింతనమూని చూదురే
కాని నిజాని కన్నియును
గల్గవెనీకు గురోత్తమోత్తమా."

అని చదివే సరికి వారు "ఒరే, నాకున్నవన్నీ వ్రాసేవు బాగుంది. ఇలాగే వ్రాస్తూఉండు. అదే ఒస్తుందని వారన్నదే ఆశీర్వచనమై నాచేకొన్ని వారికథలను వ్రాయించింది. శ్రీవారెప్పుడూ "గోవిందా" అని స్మరిస్తూ ఉండేవారు. అందుకే వారింటితో మైనగోరకూడ "గోవిందా" అనిపలుకు చుండేది. ఒక నాడు నన్ను పరీక్షించుటకేమో "ఒరే నేను ముసలివాడినని అంతా ఒదిలేసినా నువ్వు వదల వేమిరా! అని అంటే నేను "బాబూ, ఇప్పుడేమీ విద్యానుభవఫలమునుండిచిందుచున్న మకరందపు బొట్లు నాకు లభించుచున్నవి. ఇవి యెంత అదృష్టమున్న కాని లభించు" ననినేనన గా వారు చిన్ననవ్వునవ్వినారు. వారుతమ 80 సం॥ ల వయస్సులో లలితా సహస్రనామవాదము, అష్టాదశపురాణసార సంగ్రహ, జగజ్జ్యోతిని వ్రాసేరు. ఎప్పుడూ శ్రీవారి సన్నిధినుండే నేనూ, వేరినర సింహం వారికి వజ్రోత్సవమును సలుప మత్సహించి-

న్యాయవాదులు, ఉత్సాహవంతులును అగు శ్రీకాం
చేరుల సూర్యనారాయణ మూర్తిని సంప్రదించగా
వారు శ్రీఅనంతరామన్, శ్రీరామకృష్ణన్ ఐ. సి.
ఎస్. గార్లను కలుసుకొని వజ్రోత్సవమునకు అధ్య
తులుగా నుండునట్లు అంగీకరింపజేసి, పురప్రము
ఖులతో సంప్రదించిరి. ఆతరువాత నేను, వారు
బయలుదేరి రాజమహేంద్రవరములో సోమినకామే
శ్వరరావుగారిని, శ్రీమరువాడ వేంకట చయనులు
గారిని, శ్రీ కాంద్రేగుల జమీందారువారిని కలుసు
కొని అక్కడనుండి బెజవాడలో శ్రీ చుండూరు
వెంకటరెడ్డిగారిని శ్రీ ఉయ్యూరు జమీందారు దేవాము. టం గత్సవ్.

వారిని కలుసుకొని 5 దినములు ఉత్సవముల్ వైభవ
ముగా జరిపించుట కన్నియు సిద్ధముచేసిరిమి. వారికి
మేను చేయనలెను కాని మీరు చేయలేరని దేవత
లావ్వోనించినట్లు తే 2-1-1945దిని శ్రీవారు జగ
జ్జననిని స్మరించుచూ శ్రీలలితాపరమేశ్వరిలో ఐక్యమై
పోయినారు. ఆంధ్రావని అంతా అపర సరస్వతిని
గోల్పోయినట్లు పలువిధముల సంతాపమును వెలిబు
చ్చినది. శ్రీవారి మూర్తి లేకపోయినా, వారి
మధురమగు రచనలు, హరికథా విధానముమాత్రం
నిల్చిపోయినవి. ఆచంద్రార్కము నిల్చుట నిస్సం

With the Best Compliments of :-

SRI JAYALAKSHMI TOBACCO COMPANY,

GROWERS, REDRYERS & EXPORTERS,

BRANCHES : TADIKONDA, THROVAGUNTA, KROSUR, CHILAKALURIPET, PARCHOOR, KANCHIKACHERLA, & RAJAHMUNDRY.

GRAMS : "GOGINENI"
PHONES : GUNTUR - 824,
TADIKONDA - 26.
RES : 21, 22.

MATHEMATICS BOOKS

(QUESTIONS AND ANSWERS)

B. A., B. Sc., B. E.

Algebra and Trigonometry 5-0', Analytical Conics 4-50, Solid Analytical Geometry 1-25.

CALCULUS :

Vol I. Differentiation 3.75, Vol II. Integration and Differential Equations 4.25, Dynamics 3.50, Statics 3.00, Statistics 4-00.

SRI VIGNANA MANJUSHA [Pvt] Ltd.,

Brodiepet, GUNTUR - 2

Tel : 'SAGAR' Phone : { Office 51 / Res. 31

For Durable and well-finished

S
N
V

FURNITURE

PACKING CASES

FOUNDRY ARTICLES &

ENGINEERING GOODS.

★

Please contact

S. N. V. INDUSTRIES,

PERUMBAVOOR, Kerala

శ్రీ నారాయణదాసుగారి జీవిత విశేషాలు

— శ్రీ కర్రి సూర్యనారాయణ

శ్రీ నారాయణదాసుగారు నాకు మాతా మహులు. (అనగా మా తల్లిగారికి పినతండ్రి) అది యటుండంగా నేను చిన్నతనము నుండి 19 ఏండ్ల వయస్సు వచ్చువరకు మా మాతా మహుని ఇంటిలోనే ఉంటిని. మా మాతామహుని యిల్లున్నూ, శ్రీ దాసుగారి యిల్లున్నూ ఇరుగు పొరుగు అగుటచేత తఱచుగా శ్రీ దాసుగారి సన్నిహితత్వము నాకు వుండేది. నాకు 25 ఏండ్ల వయసు వచ్చినది మొదలు శ్రీ దాసుగారు చని పోయేవరకు ఆయనతో నాకు సహచర్యము కలదు.

శ్రీ దాసుగారి జీవితము తెలిచిన పుస్తకము వంటిది. ఆయన తన బ్రతుకులో ఏ భాగమును మఱ్ఱవరచి యెఱుఁగడు. ఆయన ప్రతిభకు ముగ్ధులు కానివారు దేశములో లేరు. అయితే ఆయనను గుఱించి చెప్పుకునే కథలలో కొన్ని సత్యదూరములై యున్నవి. కాగా శ్రీ దాసుగారి ఉత్కృష్టత, విశిష్టత, ప్రత్యేకత ప్రతిభ, అభిరుచులు సత్యమైనట్టివియు, నాయెఱిగినట్టివియు సంగతులు కొన్ని మాత్రము పొందుపఱచి లోకమున కందించుటయే యీ వ్యాసములోని ముఖ్యోద్దేశము.

దినచర్య

శ్రీ దాసుగారు ప్రతిదినము తెల్లవారుఝామున నాల్గు గంటల నగారాకు లేచి ఆరుగంటల వరకు వీణ వాయించెడివారు. పిదప తిరిగి పండుకొని 9 గంటల ప్రాంతమున లేచెడివారు. నిరంతరము గోచీ ధరించెడివారు. కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత ఏదో ఒక గ్రంథం పట్టుకొని చదువు కొంటూ పాంకోళ్ళతో కానుకుర్తివారి యింటికి లేక అన్నదమ్ముల యిళ్ళకూ వెళుతూ చమత్కారంగా మాట్లాడుతూ ఆ కాలంలో ఎవరైనా పాటకులు వస్తే వారితో ముచ్చటిస్తూ మధ్యమధ్యన పాడుతూ వుండేవారు. ఒంటిగంటకు స్నానం చేసి హిందూస్తానీ పాడుతూ ఒక బొబ్బ పెట్టేవారు. ఆ బొబ్బ తూర్పున ఆంజనేయస్వామి గుడి వరకూ వినబడేది. పిదప పురిసెడు అవ్వనెయ్యి వేసుకొని పప్పు, అన్నము, కూరతో భోజనము చేసెడివారు. ఒకానొకప్పుడు కలగూరగంపలాగ పప్పుఅన్నము కొంత తిని అందులో కూరకలిపి కొంత తిని మిగిలిన దానితో పులుసు ఆవపిండి వగైరాలు కలిపి చౌచౌరుచులు చవిచూచేవారు మొత్తము మీద శ్రీ దాసుగారు భోజనప్రియులు.

భోజనానంతరము శ్రీ దాసుగారు ఏవో సంస్కృతధ్యానవచనములను ఉచ్చరిస్తూ మంచముపై నాలుగు గంటల వరకు శయనించేవారు. నిద్రలేచిన తరువాత కొప్పునకు మస్తుగా నూనె రాచి దువ్వి ముడివేసి కాళ్లుచేతులు కడిగి తెల్లని కాసికోక బిగించి దానిపై తెల్లని మడతపంచ, చలువచేసిన లాల్చీ గబ్బరుజోడు, లేదా నారజోడు (తోలు ముట్టరు) వేసికొని చేతికర్ర పట్టుకుని మిన్నగా ఆంజనేయస్వామి గుడి, గురాచారి పీఠిబడి కొంకులదిబ్బ మీదుగా కమ్మవారి యింటికి వెళ్ళి వెంకటేశం దొరగారి వద్ద కొంత ప్రొద్దుపుచ్చి

గుతివీధి నుండి యిల్లు చేరి 9-10 గంటల మధ్య రాత్రి భోజనంచేసి ఆముదపుదీపం వద్ద మరుసూరు రాత్రి ఒంటిగంట వరకు Shakespeare చదివే వారు.

హా ము మ ద్ధా న ము

శ్రీ దాసుగారు స్వతంత్ర స్వభావులు. ఇదివరకు ఒకరు నడచిన అడుగుజాడలలో కాక క్రొత్తదారులు త్రొక్కి అందులో క్రొత్తపోకడలు కనబరిచే స్వభావం గలవారు శ్రీ దాసుగారు.

సంగీతమును కన్నులకు గట్టినట్లు వర్ణించుట కే కవియును ఏ భాషలోను నే వెలిగినంతవరకు ప్రయత్నించి యుండలేదు. ఒక్క దాసుగారు వర్ణించినారు. "జానకీ శపథము" లో కుశలవుల గానమును గూర్చి శ్రీ దాసుగారు వ్రాసిన వర్ణన నిరుపమానము, అద్భుతము. ఈ "జానకీ శపథము 1907 లో అచ్చొత్తింపబడినది. అందులో ఉపయోగింపబడినవన్నియు నవీనరాగములు. అందులోని సంగీతమును శ్రీ దాసుగారు హనుమద్గానమనిరి. దీనిని విజయనగరమున వెలసిన శ్రీ ఆంజనేయస్వామి కంకితము చేసిరి. ఈ గ్రంథములోని పాటలను వీణ మీద వాయించుకొని మరీ తయారు చేసినారు. "ఈ యద్భుతగానమును శ్రీ ఆంజనేయస్వామివారికి నివేదింపక ప్రచారము చేయ" వని శ్రీ దాసుగారి దీక్షయగుటచే పదకొండేండ్లు ఈకథ ప్రచారమున లేదు.

1918 వేసవి కాలంలో శ్రీ దాసుగారు తమ "జానకీ శపథము" ను స్వామివారికి నివేదింప సమకట్టి ప్రజలకు తెలియజేసిరి. అంతకుముందు మూడువారాల నుండి శ్రీ దాసుగారు పిచ్చియెత్తిన వానివలె తదేకధ్యానముతో మననము చేయు చుండిరి. ఒకనాడు నేను "కాకా! ఏమిటి? ఈవా గున్నావు. ఒంట్లో బాగాలేదా?" అని అడిగితిని. అందుకు శ్రీ దాసుగారు "అదేమీకాదురా. చాలా కాలమైనది వ్రాసి. ఆ వింత మారుమూల రాగాలను స్వరాలను మననం చేసుకుంటున్నా" అన్నారు.

ఇక ఆనాడు శ్రీ దాసుగారు శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిని "జానకీ శపథము" గానము చేసిరి. ఆనాటి వారి ఉత్సాహము అపూర్వము. గానమును గూర్చిన వచనమును చదువుటలోను, చక్కని ఉపమానాలను చెప్పుటలోను ఆనాటి కథా గానము చిరస్మరణీయము. ఆవేళ సాక్షాత్తు దేవతలు తిలకింపదగిన తీరుగా శ్రీ దాసుగారు కథ విన్పించారు. ఆనాటి కథ విన్న నేను, శ్రీ బులుసు వెంకట రమణయ్య, శ్రీ చిట్టి సత్యనారాయణగారలు నిజంగా గంధర్వలోకంలో విహరించామనే చెప్పాలి.

అంబరీష చరిత్ర - శృంగారము

శ్రీ దాసుగారు రసజ్ఞులలో అగ్రగణ్యులు. పండిత రాయలతో సరిపోల్చదగినవారు. ఈ విషయము వారి మాటలోను పాటలోను చేతలోను శైలిలోను భావములోను కాననగును. ఒకప్పుడు శ్రీదాసుగారు తమ వీధి అరుగుమీద కూర్చొనియుండిరి. ఆ సమయమున వీధిని వెళ్ళే శ్రీ పేరి కాశీనాధశాస్త్రిగారిని శ్రీ దాసుగారు పిలిచి "అంబరీష చరిత్ర" యందు విష్ణువు శివునెట్లు మోసగించెనో తెలుపు శృంగార రసఘట్టమును పాంతముగా చదివి వినిపించిరి. దానిని విని కవిపండితశేఖరులగు శ్రీ శాస్త్రిగారు "దాసూ! నీకు నీవే సమానుడవయ్యా శృంగార రసము నిట్లు క్రొత్తపోకడల చిత్రించిన కవి సంస్కృ కాంధ్రముల మరియొకడేడీ? అని మెచ్చికొని కొగలించుకొనిరి.

శ్రీ కాళీనాధశాస్త్రిగారు తలదన్ని వచ్చినవారిని గాని అన్యాలను సాధారణముగా మెచ్చనివారని తెలియదగును.

నిర్లక్ష్య స్వభావుడు

శ్రీ దాసుగారి స్వభావములో ముఖ్యమైనది నిర్లక్ష్యము. అనగా మరియొకరిని ఖాతరుచేయక పోవటం.

సుమారు 1918 ప్రాంతమున ఒక నాడు కానుకుర్తివారి వీధిలో ఒక లక్ష్మీపుత్రుడు శ్రీ దాసుగారి పేదరికమునకు ఆయన యెడ నైర్ష్యమును చూపించగా దాసుగారు ఆతనిని చూచి "ఓయీ! నేను గోచిపాతరాయడనే కావచ్చును; నీకున్న ఆస్తి నీవు ఆర్జించినది కాదు. నీ పెద్దలెవరో గడించిరి. అది పెట్టుకొని నీవు డాబు చేయుచున్నావు. వ్యక్తిగతముగా నీవు గొప్పవాడవో నేను గొప్పవాడనో నిర్ణయించాలంటే నీకు కూడా నాకువలె ఒక గోచి పెట్టి యిరువురిని ఒక విదేశమున విడచి పిమ్మట ఒక నియమిత కాలములో ఎవరు ఎక్కువడబ్బు సేకరించుకొని తిరిగి విజయనగరము చేరుకొందురో వారు గొప్పవారు. ఏమంటావు? ఈపందెమునకు నిలబడెదవా? అని గద్దించిరి. అందులకు ఆ లక్ష్మీపుత్రుడు మౌనముద్ర వహించి తన ఓటమిని ప్రకటించెను.

ఒకప్పుడు శ్రీదాసుగారు గజపతిమహారాజుగారితో టీటీకి వెళ్ళిరి. అచట ఒకనాడు శ్రీమహారాజులుంగారు మంత్రులను తేనేటి విందుకు పిలిచి దాసుగారిని కథ చెప్పుమని కోరిరి. దాసుగారికది ఇష్టములేదు. కాని అది ఏలిక కోరిక కావున మన్నించక తప్పినదికాదు. కథ చెబుతూ ఏదో సమయము చూచి శ్రీదాసుగారు " Timen of Athens" నుండి

" Lord! What fools these Mortals be!
The world has Come to suelrapam
That a jack has become a gentleman
And a gentleman has become a jack"

చదివి అభినయించుటతో ఆవైపరీత్యమును నిర్భయముగా నిర్దేశించినారు.

అల్ప సంతోషి

1895 ప్రాంతమున ఒకనాడు మైసూరు మహారాజులుంగారు శ్రీదాసుగారిని మెచ్చుకొని యేమి కావలెనో కోరుకొనమనిరి. అందులకు దాసుగారు "ఎదురుగానున్న కొండను నానెత్తికెత్తించెదరా?" అని అడిగిరి. దానికి మహారాజుగారు కొంత చిన్నబోయిననను దాసుగారి మాటయందలి సత్యమువకు కట్టువడి "మేము చేయగలిగినది కోరుకొం"డనెను. అందుపైని దాసుగారు "ఒక బుట్టెడు బెంగళూరు వంకాయ లిప్పించ"మని వేడిరి. " ఏవట్లడిగితి" రని ప్రశ్నించగా "ఇది మాసాంప్రదాయము. మా

With Compliments from

M/s. KAKKARA DASIAH

TOBACCO EXPORTERS

GUNTUR, CHILAKALURPET

SOUTH INDIA

ఱల్లి పద్దెనిమిది గుమ్మడి పండ్లను కోరుకొన్నది. నేను భోజన ప్రియుడను. కాబట్టి ఆ విధముగా అడిగితిని. మీరు సెలవిచ్చినాకుకదా యని తలకు తగని రీతిని యధేచ్ఛగా అడుగరాదనిరి.

అంతట రాజుగారు సంతసించి దుశ్శాలువలు, సింహాతలాటపు బంగారు మురుగులు, ఒకపీట వెయ్యి నూట పదహార్లు నగదూ పారితోషికంగా దాసుగారి కిచ్చారు.

స్థిత ప్రజ్ఞుడు.

సంగీత సాహిత్యములలో తనకంటె మరియొకరు మిన్నగా వున్నారంటే శ్రీదాసుగారు స్పర్ధించే వారు. వారు కాళిదాస కవిత్వంలోనే అనేకము లగు నెరసులు చూపించేవారు. శాకుంతలంలోని "అనాఘ్రాతం పుష్పం" అనే శ్లోకంలో "అనావిద్ధం రత్నం" అనుప్రయోగము శ్రీదాసుగారి ఆక్షేపణకు గురియైంది. అన్ని ఉపమానాలను చెట్టునుంచి తీసి యిది ఒక్కటి మాత్రం అన్యత్రగ్రహించటం పొనకంలో పుడకవలె నున్నదని అధిక్షేపణ. విమర్శనా సూక్ష్మబుద్ధి కలవారందఱు దీనిని అంగీకరింపక తప్పదు. దాసుగారు తాను వ్రాసిన "తలిరుల నవకంబు" అను పద్యములో అటువంటి ఆక్షేపణ గాకుండా అధిగమించి Onometa Poetic effectకూడ చూపించారు.

శంఖో నాదము.

1920 లో కాకినాడ గానసభకు శ్రీ దాసుగారికి ఆహ్వానము వచ్చినది. వారితో నేనుకూడ వెళ్ళినాను. ఆనాటికథ "పాదుకా పట్టాభిషేకం" శ్రీగోవిందస్వామి పిళ్ళై, శ్రీరామానుజ అయ్యంగారు మున్నగు విద్వాంసులు ఎందరో వచ్చారు. శ్రీదాసుగారు కథా మధ్యమున ఏదోపాటపాడుతూ సహజమైన 'శంఖో' నాదంచేశారు. హాలయావత్తూ నాదంతో నిండిపోయింది. విన్నటాక్షిపచ్చిన ప్రజలంతా తేనెపట్టులాగా వున్నారు. ఆ నాదం అణగటానికి రెండు మూడు నిమిషాలైనా పట్టింది. అంతట దాసుగారు సూర్యనారాయణమూర్తి నాయుడుగారి దగ్గరకువచ్చి "ఇంతకేకవేయుటకు ఎంతకాఫీ త్రాగాలో తెలియునా?" అన్నారు. దవడుసంగీతమునకు (దాఢిణాత్యులది) మామూలు కాఫీ చాలును. నాభిలోనుంచి నాదమును లేపి పైకివెదజల్లగల ఇట్టి సంగీతమునకు కాఫీ చాలదని, కాఫీ త్రాగువారిట్లు పాడజాలరని భావం.

మార్దంగికుని శృంగభంగం.

ఆనాడు మరొక ముచ్చట. మామూలుగా శ్రీదాసుగారితో కథలకువచ్చే మద్దెలగాడు శ్రీఇంగం నీలయ్యకు వేరేపనివుండి రాలేదు. దాసుగారు తాను అభిమానంకొద్దీ ఉద్యోగం ఇప్పించిన లింగం అప్పగారిని తనకు మార్దంగికుడులేని వెత్తి భర్తి చేయుమని కోరిరి. అయినా హరిదాసు వెనకాల మద్దెల వాయించుటయా" అనికాబోలు అప్పగారు ఏవేవో సాకులు చెప్పి కొట్టకొనకు ఒప్పుకొని వచ్చారు. నేను, పసుమర్తి కృష్ణమూర్తి, దివాన్ బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడు, ప్రక్కనే ఉన్నాము. కథా మధ్యంలో శ్రీదాసుగారు ఏదోపాటపాడుతూ ఒకగతిలోపాట, మరొక గతిలో లయవేస్తూ పాడేసరికి లింగం అప్పగారు జాగాకు వచ్చే మార్గం తేలక వాయించటం మానేసి చేతులు కట్టుకొని కూర్చున్నారు. ఇదికని పెట్టిన శ్రీకృష్ణమూర్తిగారు నాతొడచరిచి "చూచారండీ! దాసుగారు అప్పని ఎలాంటిపట్టి కొట్టించారో" అన్నారు.

నేను అనాటి రాత్రి భోజనం వద్ద "కాకా! ఏమిటి అప్ప మధ్యస్థంలో చేతులు కట్టుకు కూర్చ

కున్నాడు" అని అడుగగా శ్రీ దాసుగారు నవ్వుతూ "వాడికి నావెనకాల వాయిస్తే నామర్దారా. అందుచేత ఫర్వాలేదు అని చూపించా" అన్నారు.

స్వ ర లి పి.

1910 లో వప్పు అయ్యప్ప అనే గొప్ప సంగీత విద్వాంసుడు (అతని కంఠమునకు మేరలేదు) దాసుగారివద్ద ప్రహ్లాదచరిత్రను నేర్చుకొనుచుండెను. ఒకనాడు "ననుగన్నతండ్రి పలుకర తనయా వాతోడ" అన్నపాట దాసుగారు చెప్పగా అయ్యప్ప నేర్చుకొనుచుండెను. "నాతోడ" అన్న మాటను దాసుగారు పల్కినట్లు-అనగా బ్రతిమాలినట్లు అయ్యప్ప అనలేక పోయెను. చిన్నతేడా వచ్చింది. దిద్దుతూ దాసుగారు మూడు నాలుగు సార్లు చెప్పిరి. కాని అయ్యప్ప విద్వాంసుడయ్యును సుస్వరయుక్తంగా పలుకలేకపోయెను. దాసుగారికి అంతట ప్రాణము విసిగి "పోరా, అపస్వరం ముండా కొడకా! నీకు వాతథేమిట్రా!" అని పోనాడెను.

గా న క ళా ప్రి యు డు.

ఒకప్పుడు రూపావతి అనే గాయకురాలు చెన్న పట్నమునుంచి విజయనగరం వచ్చి ప్రతిగాయకుని వద్దకుపోయి పాడి మెప్పించి సత్కారాలు పొందుతూ ఈ పాట దర్బారు రాగములో నున్నది. ఆ రాగం శ్రీ దాసుగారి వద్దకు వచ్చెను. దాసుగారు ఆమె పాట విని సత్కరించటమే కాక ఇంకా ధనవంతుల చేత ఆమెకు పైసా ఇప్పించెను. ఒకనాడు దాసుగారి యింట్లోకూడ ఆ రూపావతి మధురంగా గానం చేసింది. ఆమె పేరుకు రూపావతి కాని కాకినలె బహుకురూపి. కోకిల కంఠంతో అమ్మకోప మానంగా పాడుతుంది. ఆమె తనయింట్లో పాడు చున్నంతసేపు దాసుగారు ఒక స్తంభానికి ఆనుకొని తన్మయుడై యుండగా పాట అయిపోయింది. నలు గురు వెళ్ళిపోవుచుండగా దాసుగారు "ఈ పాట వింటూ ఇలాగే దీని వెంబడి వెళ్ళిపోవాలని వుంది." అని అన్నారు. కాళ్ళు దగ్గరవుండి "సరిపోయింది, వెర్రికుదిరినట్లేవుంది" అని నవ్వుతూ అనెను. అందు వైని దాసుగారు "పోవే, ముద్దుకేమి తెలుస్తుంది అటుకులరుచి" అని హాస్యోక్తు లాడిరి.

హరిశ్చంద్ర కథ

1910 లో కాలేజీలో Copying Halls అని రెండు పెద్దహాలులు కలిసి వుండేవి. అందు శ్రీ దాసుగారు "హరిశ్చంద్రోపాఖ్యానము" హరికథ చెప్పినట్లు జ్ఞాపకం. ఆ కథలో నాకు జ్ఞాపక మేమిటంటే "హారా! క్రూర రాజాధమా!" అని విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని అధిక్షేపించు పాట. ఈ పాట దర్బారు రాగములో నున్నది. ఆ రాగం

PHONE : 22-3565
DUTTO & CO
PAPER MERCHANTS
PREMIER STATIONERS & PRINTERS
SURVEY, DRAWING & MATHEMATICAL INSTRUMENTS
7, OLD CHINABAZAR STREET,
CALCUTTA-1.

పాడటం విషంగా దాసుగారి సొమ్మ. వారి ఆలాపనలో ఒక విశిష్టత వుంది. ఆ Style ఎవరికీ రాదు. ఆ పాట పాడుతూ దాసుగారు అభినయిస్తూ వుంటే కాల్యంలో వున్న నా మనస్సుకు "ఏమి అరాజసము? సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక సామాన్యమానవునికి ఈరాజ లక్షణము లెట్లావచ్చె"నాఅని పించెను.

రా జ ఠీ వి

శ్రీ దాసుగారు కాళికోకమాత్రం కట్టుకొని ఒక Bent wood Chair మీదకూర్చొనియుండగా శిష్య డొకడు కుడచేతితో వీవనయు ఎడమచేతితో సూనె గిన్నెయు పట్టుకొని నిలుచున్న ఫోటో ఒకటి నా ఆఫీస్ గదిలో ఉన్నది. దానిలో ఇతర మహారాజుల ఫోటోలుకూడ వున్నవి. దాసుగారి నెరుగని వారెవరైనా ఆ ఫోటోను చూచి "ఎవరు బాబూ ఈ మహారాజు?" అని నన్ను చాలమంది అడిగారు. అంతటనేను "వారిలో ఎవరు బాగున్నారయ్యా?" అని అడిగితే శ్రీదాసుగారిని చూపించిన వ్యక్తులు చాలమంది వున్నారు. పిమ్మట నేను వారు మా తాతగారంటే ఆశ్చర్యపడేవారు.

శ్రీదాసుగారిని విజయనగరం మెయిన్‌రోడ్డు మీద రోజూ చూచేవారు కూడ ఆయన్ని వెంబడించి ముఖంవైపు చూస్తూ, ఆయన చేష్టలను గమనిస్తూ కొంతదూరము చనినతర్వాత ప్రక్కవారితో ఆయన మహానుభావుడంటూ చేతులెత్తి నమస్కరించి వూసుపెట్టుకొన్నవారు చాలామంది వున్నారు. విజయనగరేతర పట్టణాల్లో అయన సాక్షాత్తు దేవుడే.

ని రు ప మా ను డు

"ఓరేయ్ నేను రాజసుడనురా - నాది రాజస పాట-కవిత్వము నిరుపమానము-నాకు నేనే సాటి" అని శ్రీ దాసుగారు ఆనేక పర్యాయములు అంటూ వుండడం నేను విన్నాను.

దాసుగారి కారిరము వంటిది "న భూతో న భవిష్యతి" అని చెప్పదగినది. ముఖ్యముగా కర్ణాటక ఫక్కీలోని పాట తీరు అపూర్వనీయమానసాకిణి. సంస్కృతపదభూయిష్ఠముగా కవిత్వముచెప్పగల శక్తి యున్నను దాసుగారికి అచ్చతెలుగునందు అభిలాష మెండు. అనేకచోట్ల ఈ రెంటి మేలుకలయిక మనకు గోచరించును. చిత్రకవిత్వము-అందులోను Feats చేయుట కన్నడును. అవియు వారు నూతనముగా పరిశోధించి కనుగొన్నవే అనదగును.

వా గ్గే య కా రా గ్ర ణి

భావము, భాష, రాగము, తాళము అనునాల్గింటికి అన్యోన్యాశ్రయ సంబంధము కలదు. చెప్పదలచుకొన్న విషయము భావము. ఏ రసమున దీనిని చెప్పవలెనో అప్రయత్నముగ బుద్ధికి గోచరింపవలెను. భావానుకూలముగ మన్న భాష అనగా మాటల పొందిక. భాషా భావములు కుదిరినప్పుడు దాని Mood సరిగా బంగారుక్రాసులో తూచినట్లు సరిపోయే రాగమును ఎంచవలెను. ఇక నడక వంటిది తాళము. మెల్లగాను, వడిగాను సమయానుకూలముగ ఎట్లునడతుమో ఇదియు నట్లే యుండవలెను.

ఈ నాల్గు శక్తులు లేని వాగ్గేయకారుని పాటలు రక్తికట్టవు. అనుకున్న Effect produce కాదు. Love making సావేరిలోను, ఏడుపు కన్నడ దర్బారులోను చేస్తే ఎట్లావుంటుంది? అయితే శ్రీదాసుగారి Composition లో ఈ నాల్గుశక్తులూ ప్రస్ఫుట మౌతుంటాయి. కావునవే వారి పాటలు ఎక్కువగా రసోద్దీపకములై యుంటవి. తర్వాతి

అయినే పాడితే పాటలోనించి రసం, జీవకళ పెల్లు బుకుతాయి. కావుననే తక్కిన పాటలవలె కాక దాసుగారి పాటలు వారిదగ్గరే నేర్చుకోవాలి. అవి వేరు లెవరైనా అపస్వరాలతో మారు రాగాలతో పాడుచేస్తారనే శ్రీ దాసుగారు తమ యఱుగాన ప్రబంధాలలోని పాటలకు రాగం, తాళం, స్వరము Notation క్రొవ్వి బందుకట్లు కట్టి విడిచిపెట్టినారు.

ఆంధ్ర – ద్రవిడ సంగీతము

పాట రీతిలో దక్షిణాది సంగీతమునకున్నూ, ఆంధ్రదేశపు సంగీతమునకూ కాణీలో చాలాభేదం వుంది. దక్షిణాది సంగీతములో స్వరములు, లయలు సక్రమముగా నుండవచ్చును. కాని రసస్ఫూర్తి మాత్రము లేదు. ఆంధ్ర సంగీతమున రసముట్టిపడు చుండును. పచ్చి ఆవకాయకు, ఎండు ఆవకాయకు భేదం వున్నదిగదా! మచ్చునకు రామదాసు కీర్తనలు గ్రహించవచ్చు. ఈ సంగీతమును నాభిలో నుంచి నాదము తీసి పాడవలెను. అందుకే శ్రీ దాసు గారు దక్షిణదేశపుసంగీతమును చచ్చిన పామును యూతీసినట్లు పోల్చిరి. మన సంగీతము బ్రతికిన పాము అడవిలో స్వైర విహారం చేయుచున్న ట్లుండును.

ల య వి న్యా స ము

ఒకసారి దక్షిణాది ఆచారం ప్రకారం ఒకడు పాడుతూ వుంటే ఎదురుగుండా మరియొకడు లయ మొత్తుకుంటూ వుండటం గూర్చి శ్రీ దాసుగారు యిలా అన్నారు. "వాడి ప్రాబ్దం. అది కూడదు. ఎవడిలయ వాడిది. నేను పాడుతాను, మరియొక డిని లయ వెయ్యమను? లయ ఎక్కడుందిరా? చేతులతో మొత్తుకొనడంలో లేదు. గొంతుకలో నున్నది." శ్రీ దాసుగారు ఎప్పుడూకూడ తాళపు చిప్పలను రెంటిని కుడిచేత బట్టుకొని ఎవరికీ కనబడ కుండా లయ వేసికొనెడివారు. అదియే ఉదవలసిన తీరు. అంతేకాని పాటకుడు దంచుతూ వుంటే లయకాడు ఎదురుగుండా కూర్చొని మొత్తుకుంటూ ప్రక్క లెగరవేయ కూడదు.

అవలయ – శహాబాస్

ఒకమారు శ్రీ దాసుగారు సకుటుంబముగా కాశీయాత్రకు బోవుచు ప్రయాగకేగి Allahabad లో తన సహాధ్యాయుడగు చింతామణిగారి యింట బస చేసిరి. ఆ పట్టణంతో "జానకీబాయి" అనే గొప్ప గాయకురాలు కలదనియు, ఆమె మంచి అటకత్తె అనియు తెలిసి దాసుగారు ఆమె ఆటపాటలను వినాలని సంకల్పించుకొన్నారు. కాకతాళీయంగా ఆ వాడే ఆ పట్టణంలోని ఒక ధనికుని యింట్లో వివాహ సందర్భంగా "జానకీబాయి" నృత్య గాన ప్రదర్శనం జరిగింది. శ్రీ దాసుగారు కూడ ఆ సభకు వెళ్ళి మొదటి రింగులో కూర్చున్నారు.

వేలకొలది రసజ్ఞులున్న ఆ సభలో జానకీబాయి నృత్య గాన ప్రదర్శనం ప్రారంభమైన పదిహేను నిమిషాలకు ఆమె పాటలో లయస్థాలిత్యం దొర్లింది. అది అవకాశము తీసికొని దాసుగారు "శహాబాస్" అని మెచ్చుకొనిరి. లయ తప్పినప్పుడు కాని జారినప్పుడు కాని ఆ పొరపాటు ప్రతి గాయకునకు ఆంతరంగికంగా తెలియునే తెలిసి వుంటుంది. కాబట్టి "లయ తప్పేను కదా "శహాబాస్" అన్నాడేమిటి చెప్మా!" అని ఆమెకు సందేహం కలిగింది, తప్పును దిద్దుకుందామని మళ్ళీపాడింది. కాని రెండవప్రయత్నము కూడ విఫలమైంది. మరల దాసుగారు "శహాబాస్" అనిరి. అంతట జానకీబాయి దాసుగారిపొగడ్త నిజంగా appreciation కాదనియు వారు గొప్ప

పిడ్వాంసులై యుండురనియు తలంచి సభకాగానే శ్రీ దాసుగారిని తన యింటికి ఆహ్వానించి వారి వృత్తాంతమును తెలిసికొని పాటను తనివిదీర వినిరెండువందల రూప్యములుగల తాంబూల మిచ్చి సత్కరించి సాగనంపెను.

ప్రశంసలు

తమిళదేశ సంగీతవిద్వాంసులైన మహావైద్యనాథ అయ్యరుగారు, (గాత్రం). తిరుకోడ్కవి శ్రీకృష్ణ అయ్యరుగారు (Violin), మైసూరు విడారం కృష్ణప్పగారున్నూ తెలుగుదేశంలో పప్పు వెంకన్నగారు, పప్పు అయ్యప్పగారు, కాల్లూటు వెంకట స్వామిగారు, కలిగొట్ల తామరాజుగారు, చదల వాడపిచ్చాయి, బొబ్బిలి మహాలక్ష్మిగారలు, వేరి తాబులయ్యగారు శ్రీ దాసుగారి ప్రజ్ఞావిశేషాలను తాగా మెచ్చుకొన్నారు. పలుమాటలేల యావ ద్భారతంలోను దాసుగారి కీర్తి ప్రతిష్ఠలు వెల్లి విరిసినై.

శిష్యులు

శ్రీ దాసుగారి ముఖ్య శిష్యులలో నేమాని వారపోలు దాసుగారు ఒకడు. గౌడ శరీరం కల వాడు. దాసుగారి రీతిని బాగా అలవర్చుకున్నాడు. ఏకశ్రుతి వంటి శిష్యుడు బవరదాసు రెండవవాడు. ఇతడు దాసుగారి పోకడలను కొన్నింటిని గ్రహించాడు. మూడవవాడు వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్. కథానువర్ణనంలో ఔచిత్యమెరిగి దాసుగారివలె దొర్లించుకొనుపోవు ఊహకలవాడు. దాసుగారి వద్ద ఊపురాపులు పడి శుశ్రూషచేసి నేర్చుకొన్నవాడు. హరికథావృత్తినే ప్రధానంగా చేసికొని సుఖజీవనం చేసినవాడు.

సమయస్ఫూర్తి

ఒకప్పుడు కాకినాడ గానసభలో శ్రీ దాసుగారు రామాయణం హరికథ చెప్తున్నారు. అందులో శూర్పణఖ ముక్కుచెవులు కోయునపుడు పడ్డిన పాట "ఆహిరీ" రాగంలో వున్నది. అది తరచుగా వాడుకలో లేనిరాగం. "ఆహిరీ" రాగం పాడితే ఆ నాడు అన్నం దొరకదని ఒక ప్రతీతి. కాని ఆ నాడు దాసుగారు ఆ పాట పాడి వెనక పాట గాడైన వేరి బాబుళయ్యగారికి వదిలారు. మహా విద్వాంసులైనా ఆ బాబులయ్యగారికి కొంచెం అప స్వరం వచ్చింది. ఎదురుగా గోవిందస్వామి పిళ్ళె గారివంటి మహావిద్వాంసులున్నందున దాసుగారు సమయస్ఫూర్తితో "చూచారా! ఏడుపులో అన్నమ్మగారాలు వస్తాయి. స్వరంకట్టి పాడుస్తారండీ" అన్నారు.

దాసుగారి హాస్యము

ఒకమారు శ్రీ అలకా నారాయణగజపతి మహారాజులుంగారు శ్రీ దాసుగారిని తమతో వినోదార్థము ఊటీ తీసికొని వెళ్ళిరి. అచట విశ్వప్రసిద్ధికల ఒక Italian నర్తకుడు చేయు నాట్యమునకు శ్రీ మహారాజులుంగారు వెళుతూ "దాసుగారూ! మీరు కూడ వచ్చెదరా?" అని యడిగిరి. "నాకు మోటారుకారంటే భయం మహాప్రభో" అన్నారు దాసుగారు. అందుమీద రాజుగారు "మేము నడుపుతాము" అనిరి. "అందుకే భయం మహాప్రభో!" అని దాసుగారు హాస్యముగా బదులు పల్కిరి. రాజుగారును దాసుగారి హాస్యధోరణికి నవ్వుకొనిరి.

పద్మశ్రీ స్థానం వారి భావము

ఒకప్పుడు విజయనగరంలో "బళ్ళారి రాఘవ మెమోరియల్ అసోసియేషన్ వారు జరుపు ఉత్సవ

సందర్భంలో పద్మశ్రీ స్థానం వారు శ్రీ దాసుగారిని గూర్చి యీ క్రింది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

"శ్రీ నారాయణ దాసుగారు నటకావతంసులు. ఆయనకు ఇతర నటులకు చాల భేదం వుంది. మాట వరసకు వేసే ఉన్నాను అనుకోండి "జహ్వారీకాము" వేషం వేస్తాను. చీరకట్టి రైక తొడిగి కొప్పు ముడిచి కాటుక పెట్టి మొగమునకు (మీసము లేనిదానికి) కోటా పూస్తాను. ఆడుతొడువులన్నీ ధరిస్తాను. తెరా ప్లేజీ మీదకు వచ్చి జహ్వారీపాత్ర సభినయిస్తుంటే పైట జారినా సర్దుకోటం అలవాటు లేక మానివేయగా ఒక ప్రేక్షకుడు వెటకారంగా "కిటికీ మూసే అమ్మా" అంటాడు. నాటకంలో అభినయిస్తున్నది "స్థానం" అంటారు. కాని జహ్వారీ కాయి అనే భ్రమ వారికి నూటికి నూరుపాళ్ళు కలుగదు. ఎంత చేసినా నేను ప్రేక్షకులకు భ్రమ కల్పింపను లేకపోయాను.

ఇక శ్రీ నారాయణ దాసుగారికి పైన వేర్కొన్న పరికరములేవీ లేవు. సరికదా కాళ్ళకు గజ్జెలు, చేతిలో కాళవు చిప్పలు, సింహాతలాటపు మురుగలు. మూతికి అందమైన మీసలు, లొంగని బిరుసు జుత్తు క్రొమ్ముడి, దానిపైన పూలదండ, గంధం మీద అత్తిన కుంకుమబొట్లూ ప్రస్ఫుటంగా కనపడుతూ వుంటాయి. ఇందులో ఆడుది అని భ్రమింపజేసే పరికరాలేవి? అయినప్పటికి కథామధ్యలో "రుక్మిణి యిలాగ అన్నది" అని బుగ్గమీద వేలు పెట్టుకొని ఆయన అభినయిస్తే నిజంగా రుక్మిణియే ఎదుట గుండా వున్నదా? అనుకుంటాము. మూతి మీద మీసాలు మరచిపోతాము. ఇదీ ఆయన విశిష్టత. మాకూ ఆయనకు ఎంత దూరమున్నదో గమనిస్తాము" అనిరి. ఇంతకన్న మంచి పొగడ్త ఏం కావాలి?

ఇతిశమ్

Y

వందే సారస సన్ని భాతియుగళాం వందారు నందారికా
చంద్రాస్యాం తనుకాంతి నిర్జిత శరజ్యోత్స్నాం విధాత్రీప్రియాం
ఇత్యాది ప్రణుతాం యశోవిలసితాం భక్తార్తిసంహారిం
కుందస్మేరయుతాం కవీశ్వరమనో వీథీలసత్సుందరీం.

శ్రీ దాసుగారి "శ్రీనారికథామృతము" నుండి

నాకస్థ బ్రహ్మ కపేశమ-చు జగముల్ గల్లంచుఁ క్రాల్మారిపే
రాకంట-బడి భీతమెత్తుకొను సాహంకారికిన్ మోహమె
ట్లో కష్టంబగు వ్యాస సూత్రముల గుంటుల్వెట్టి వర్ణించ నీ
యీకన్ దంచిన బియ్యమబ్బు చెటు లబ్బో! సూర్యనారాయణా!

శ్రీ దాసుగారి "సూర్యనారాయణశతకము" నుండి

With Compliments

Maddi Venkataratnam and Company Private Limited

TOBACCO DEALERS & EXPORTERS

POST BOX No. 2.

CHILAKALURPET

GUNTUR Dt., INDIA

Cables & Grams : "EVERGREEN" CHILAKALURPET. Phone : 68

హరికథా పితామహుడు

శ్రీ నారాయణ దాసు

— శ్రీ దివాకర్ల రామమూర్తి

ఆంధ్రదేశ మాధ్యశాకిక విద్యాసంపత్తులకెంతటి జీవగడ్డయో కళాధ్యాత్మిక సంపదలకు నట్టిది. చతుష్షష్టి కళలలో సహజముగా, ప్రాపీణ్యము సంపాదించి, తత్సాధన మూలమునఁ బరబ్రహ్మ సాక్షాత్కారము పొందిన కవితాకళాతపస్వులకిది పుట్టినిల్లు. కళాపారమ్యము బ్రహ్మానందానుభూతి యే యైనను యోగమునను కళోపాసనను తదనుభూతిని శాశ్వతముగా ననుభవించినవారు కొద్ది మంది మాత్రమే. అట్టి కళాతపస్వులలో, విద్యా మహిమాధ్యులలో, ఉపాసకులలో, నిత్యనాద బ్రహ్మానుసంధానపరులలో, నవనవోన్మేషము నొందు కళాసృష్టికారులలో బ్రహ్మజ్ఞులలోఁ దొలిపీఠ మెసంగఁదగిన యపూర్వవ్యక్తి శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసుగారు.

ఆంధ్రలోకమున నుప్రతిష్ఠిత నాములు కొందరు. కళావధానులనఁగాఁ దిరుపతి వేంకటేశ్వరులు. వారి తరువాత నెందరో కళావధానము లొనర్చినవారు వ్వారు. కాని ఆ కళావధానవిద్యకు బ్రహ్మలనందగినవాడు, ఆశుకవి చక్రవర్తులను తిరుపతి వేంకట కవులే. అట్లే రాగసుధారసమున నసమానులెంద రున్నను, శ్రీ త్యాగయ్యగారి నాదబ్రహ్మత్వము అనన్యము. అట్లే యావచ్ఛారతమున కథా కాల క్షేపైకజీవులయిన భాగవతారు అనఁబడువారు దక్షిణమున మత్తరమున నెందరున్నను "హరి దాసు" అనఁగా లేదా "దాసుగారన" ప్రథమతః స్మృతికి వచ్చునట్టివారు శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసుగారు. ఈయన వట్టి హరిదాసు మాత్రమే కాదు. అనఁగా జీవికకై ఈషణ్మాత్ర మయిన నాదోపాసన సాహిత్యోపాసన లొనర్చి యా విద్య నవలంబించిన వ్యక్తికాదని నాభావము. ఆయన యొక యవతారమూర్తి. ఇది అతిశయోక్తి కాదు తిరుపతి వేంకటేశ్వరకవుల సమకాలికుఁడు. విజయనగర సంస్థానమునందలి యుద్దండులైన శ్రీ కాశా సుబ్బారాయుఁడు శాస్త్రి ప్రభృతుల సమకాలీకుఁడు. వీణా సంగమేశ్వర శాస్త్రి ప్రభృతులలో మెలంగిన వాఁడు. వీరందఱొక్కొక్క శాస్త్రమునందో కళయందో ప్రాపీణ్యమును తదనుబంధి ప్రశస్తిని సంపాదించిన వారు. కాని దాసుగారు - అందఱి మించిన ప్రాపీణ్యము నన్నికళలయందును విద్యాలయఁదును శాస్త్రములయందును గలిగి అధిరోహించిన దిట్టలు అందుచే నందలి యభిమాన మును చూఱగొని పండితులలోఁ బండితుఁడై శాస్త్రజ్ఞులలో శాస్త్రజ్ఞుఁడై వేదాంతులలో వేదాంతియై, కవులలో గవియై, గడేకారులలో గడేకారయి - సర్వస్వము సమభాగముల పొందిన యొక యపూర్వవ్యక్తిగా నగుటయే కాక అందరి మన్ననలకుఁ బాత్రుఁడై "జయ జయ" లు సంపాదింపఁగలిగినవాఁడు.

అంతరంగికోపాసన లేనివాఁడు ఎంతటి మేధావియైనను ప్రజా హృదయముల ఆవర్జించుకొనలేడు.

ఉపాసనాబలము లేనిదే వాణి వళంవద గాదు; బహు భాషలలవడవు; వస్తువునందలి రామణీయకమును గ్రహించి తదేకాకారతపొందు శక్తియలవడదు. వస్తువులలోని గుణసంపద గ్రహింపగలవానికే, కళలలోని సౌందర్యమును బుణికిపుచ్చు కొనంగల శక్తి తనంతట రానే యుదయుంచును. ఒక్క మాటలోఁ జెప్పవలయునన్న పర్యుత్సుకత్వము చెందెడి స్థితి రావలయును. వచ్చినచా బహు జన్మవాసనల వలన లభ్యములయిన బహు స్మృతులు, శ్రుతులు తమంత సాహాయ్యంచును. కళాజీవాతువుల రహస్యమును దెలిసికొన కళాపిపాసి, నిరంతరోపసనాదక్షుఁడు, కాక ఇతరునకు సాధ్యము కాదు. అట్టి పర్యుత్సు కత్వశోభిత బహుజన్మ కర్మార్జిత శ్రుతి స్మృతి పురాణకళాద్యనేక విషయ పుంజీభూతుఁడు ఆదిభట్ల నారాయణదాసు.

"దాసుగారి" ఉపాసన యేవిధమో సన్నిహితులు తదంతరంగికులు నైనవారు మాత్రమే చెప్పఁగలుగుదురు. నాకుఁజూడ శ్రీవిద్యోపాసకులని తోచెడిని. వారి విద్యావైదుష్యము, గాంధర్వశక్తి, కవితా చమత్కారోక్తి సభాజనకత్వాదులు ఆ శ్రీపాదకృపాకటాక్షవిశేషము లేక లభించునవి కావు అత్యంత కఠిన ప్రయత్నమున లభించినను తోఁచనివియుఁగావు. శ్రీ దాసుగారికి అవి యన్నియు వెన్నతోడ బెట్టిన విద్యలగుటయేగాక వారిని వెన్నంటియే "అంబ" యమండి యుండవలయును. ఏనిచో నంత గండరగండడై కళామూర్తి యగుట యసంభవము. వారి మూర్తివిశేష మీ భావమును శతధా బలపరచుచున్నది. ఆ మూర్తి సౌందర్యము వారిదే. అట్లనుటకంచె దానిదే యనుట సమంజసమేమో! ఏలయన-ఆకారము పుష్టిమంతమై

With Best Compliments from

HINDUSTAN TIMBER SYNDICATE

Leading manufacturers of

all Types of Packing Cases, Shooks & Ammunition Boxes

Factories at

Yamunanagar, Pathankot & Srinagar.

H. O. B-27, GREATER KAILASH-I, NEW DELHI - 14.

కదలిన యొక కళాపర్వతము కదలినట్లుండును. మొలను ఱొమ్ము నడుగోడ్డు-సీమలై భాసించును. శిరో జములు మధ్యపాపిటం ద్విధావిభక్తములై వంపులు తిరిగిన అలకలై విశాల ఫాలభాగ సౌందర్యమును సమాలోకించు తుమ్మెదల పిందువలె నిరుప్రక్కల తైల నైగనిశ్యమున వలరారును. విశాలనేత్రములు, భావగంభీరము లగుటయేకాక, ప్రపంచమును తృణ ముగ నెంచఁగల పరభావనా గభీరములు. కుండ లాలంకృత శ్రవణములు సుదీర్ఘమునైన వాసిక నిండుపెంట్రుకలతోడి కన్నామలు ఒకదాని కొకటి మించి సొగసును రెట్టించును. రాజశీవియో, కవి రాజ శీవియో, కథకచక్రవర్తి శీవియో వెడల గ్రక్కు మీసలు-ముఖమున కుంకుమబొట్టు ముమ్మూ ర్తుల లలితా తాండావ మొనర్చును చేతకట్టు. సువర్ణ ఘంటాలంకృత సింహాతలాటలు, బుజముపై గొంగు రానిచ్చి, రెండవ ప్రక్కనుండి పోనిచ్చి ఎడమచంక నదిమి పట్టిన జల్తారంచు ఉత్తరీయము, సేలం జల్తారు బెత్తెడు వెడల్పుగల ధోవతి కుచ్చిళ్లు చేరాడగట్టి పాఁకోళ్లతో ముందునకు పిఱితో వెనుక శిష్యతండము వెన్నంటిరాగా, మెడలోని జవమాల, బంగారు పతకములల్లాడ విచ్చలవిడి తిరుగు పుంగవమన్నట్లు పోవు "దాసుగారి" మూర్తి యెంతపౌరుషవంతమయినను, ఆలోచింపగా 'అమ్మ' రూపముగా గోచరించుట ఆశ్చర్యము. మీస శీభా వమున కడ్డుతగులవు. అలంకరించుకొని ముస్తాబుగా నగుటలో నెక్కడలేని శ్రద్ధవహించెడి దాసుగారి వైఖరిందిలకింప నిజముగా నీయన అపరసర స్వతియో యనిపించెదరు. అనిపించుట యేమి నిజ ముగా నతఁడు పుంభావసరస్వతి. లేనిచో వాణికా సారస్యతోపాసన, గాంధర్వ ప్రావీణ్యము లభించెడివి కావు. సంతతము తన్మాతృ సాన్నిధ్యమున నతఁడు తదంతేవాసినివలెనే చరించుట, ఆ తియ్యని పలుకు లకు మారపిల్లగూర్పు కంత స్వరమాధుర్యము నొలి కించుట విన్నవారు కన్నవారు విశ్వసింపక తీరదు. వారి గ్రంథములను వారి ప్రతిభను ఊహించిన కొలదిని వారు సాక్షాత్తుగా సరస్వతీ స్వరూపులగుట నాకు నిరహంకారహితమయిన అనుభూతి.

శ్రీ నారాయణదాసుగారి పాండిత్య ప్రకర్షను గూర్చి ప్రశంసింప లేదా విమర్శింప నొక సాహస మయ్యు వారియందలి ప్రీతినన్నాపనికి నా అర్హ్యా ధికారముల గణింపఁజేయకున్నది. ఆమె వాణి రూపమంటిని. వారికి వశంవదలైనవి—ఆంగ్లము, సంస్కృతము, ఆంధ్రము, అచ్చతెనుగు, పార్శీ, హిందీ — మున్నగువి. ఇది అలంకారోక్తికాదు. ఆ మహనీయుని కరదీపిక చేతికిం గాళ్లకుఁగూడ కలవు. అన్నిటి వెనుకండెవేసిన చేయియే. వానిలోప్రసంగించుటయెగాక, తత్సారస్వములఁ గూర్చి పరిశోధనలుసల్పి, వానియందు నిహితమైన ప్రయోగ నైపుణ్యమును బ్రదర్శించి కవిత్వము వ్రాయగలిగినమేటి. ఇది యసాధారణమనీష. దాని కొకనమస్కారము. "ఉమరు ఖయ్యాము" ప్రసిద్ధ కావ్యము. పార్శీభాష దానికిమూలము. ఆంగ్లమున ఫిట్జ్‌జెరాల్డు దాని ననువదించెను ఇతరులకు-అనఁగా పెర్షియన్ భాషా వాసన లేనివారికి ఆ ఆంగ్లాను వాదమే యుపాదేయము. అనువాదములో, అందు నుపాజిత్యము నొందని ఆంగ్లమునసే అయ్యది యంతటి చక్కనికావ్యమైనచో మూలమున నెంతటి తియ్యందనమును గలిగినదో! ఆంగ్లానువాదము ననుసరించి గేయములుగను, పద్యములుగను. చాల మంది కవులు ఆంధ్రమున కనువదించిరి. మూల ముతో సరిపోల్చక ప్రత్యేకముగా పరిశీలింపనవి రమ్యములుగానే యుండును. దాని మూలమున

కెంతవఱకునవి నవిధేయమనుటలో నెట్టిది మాత్రము విమర్శింపఁదగినది కాని శ్రీ నాఁగయ్యగారు దాసుగారు మూలము నెఱింగిన పండితుఁడు. ఆంధ్రాంగ్లగీర్వాణముల యందును మేటి. సరస సంగీత మేళనమున బ్రహ్మ ఛందస్సుభావ తీవ్రతకు నిశితత్వమున కెంత యుపకరించునో అంతకట్టు సంగీత సౌలభ్యమునకును సహాకరించును. కవి సంగీతజ్ఞుఁడయిన ఛందస్సు సంగీతమునకు శ్రవణ సుభగత్వమునకు దోహదీకరింపక యుండలేదు. అట్టి కళాతపస్వియే నీయవి సంస్కృతములోనికి ఆంధ్రములోనికి ననువదింపఁబడినది. సంస్కృతములోని కనువదింపఁ బూనుట యెవ్వరును నాచరించని సాహసము. సంస్కృత సాహితీ సౌరభ్యము కలిగిన దిట్టయగుట నది దాసుగారియెడ సాహసముకాదు. వారా గ్రంథ రచనా విశేషమును గూర్చి ప్రసంగించుచు తద్గ్రంథ పీఠికలో – I presume an Original writer takes pride in having his works published as they are, so that critics might see him in his true Colours. I depict an author's Charecter by my deep study only of his original works. A poet is a thinker and a musician is a worker. Poetry and music can not be true when expressed by artificial means." అని తమ యభిప్రాయమును వ్యక్తపఱచిరి. ఈ యభిప్రాయములో అనువాదకులకొక యుపదేశమేకాక తమరచనా విశిష్టతనుగూడ వారుద్ఘాటించిరి. అందు చేతనే సంగీత సాహిత్యముల రెంటిని సవ్యసాచియై మలచి చిత్రించినవాఁడే మహాకవాసింధువు. ఆ పీఠికలోనే దాసుగారి కృతక కవులను, అంధప్రాయ విమర్శకులను నిశితముగా విమర్శించుచు నొక, సార్వకాలిక సత్యమును ప్రతిపాదించిరి.

"A born poet or a musician only can criticise his like-but the barrowed feathers-the manufactured scholars become hopelessly unqualified either to appreciate or criticise a born poet or a musician. Would it not be laughable if those born, blind or deaf were to criticise dramatic performances? Poetry is abstract and music is concrete; poetry is tneoritical and spiritual and music is practical and material. Poetry is the cause and music is the effect".

అందుచే మూలముయొక్క స్వారస్యమును గ్రహింపఁజాలని వానికి అనువాదమున కర్హతలేదు. సంగీత సాహిత్యముల అన్యోన్య సంబంధము ప్రయోజనము నెఱుంగనివాఁడు త్తమకవి యగుటకును వీలులేదు. రెండును దెలిసిన యీ కవితము యభిరుచినిబట్టి సంగీతము నెన్నుకోఁడయినను విమర్శింపవచ్చును. కాని కవియొక్క భావనను దాని యౌచిత్యమును విమర్శింపఁ గడంగుట అసంబద్ధము. ఒకవేళ విమర్శింపఁదొరకొనినచో నయ్యది జ్ఞేయమును దెలిసికొన యత్నించుటయే-యని నిరూపించి,

"నేను ఫిడ్జిరాల్డు అనువాదమును సంస్కృతమున అనుష్టుప్ ఛందస్సున ననువదించితిని. తెలుగున కందము వాడితిని. మూలమును గీతి "భుజంగీ ఛందస్సులలో ప్రవాసితిని." అని స్పష్టీకరించిరి. ఈ పద్ధతి ఛందోరీతుల సంగీత సౌకర్యము నెఱింగిన వాఁడే చేయనగును. అదియుఁగాక మూలమును, ఫిడ్జిరాల్డు అనువాదము రెండింటి నొకచో ననువదించి చూపుట మూలము నెఱుంగక ఫిడ్జిరాల్డు అనువాదమునే యెఱింగి వ్యవహరించువారికి కనువిప్పు. ఆంధ్రమున అచ్చదెనుఁగు ఉపయోగింపఁబడినది. అచ్చదెనుఁగు మాధుర్యము దాని నెఱింగిన వారికే గ్రాహ్యము. "దాసు" గారి ఉమర్

ళమ్యామ్ అనువాద మొక ప్రత్యేక శిల్పము నోచుకొన్నది. దాని కయ్యది యేసాటి. దీనొక Classic అనవచ్చును.

శ్రీ నారాయణదాసుగారి నవరసతరంగిణి షేక్స్పియరు నాటకములోని మార్దవగాంభీర్యములను తెక్కు చెదర నీయక తియ్యని దెనుంగున ప్రతి బింబింపఁ జేసినది. వారి యనువాద పద్ధతి ప్రత్యేక మయినది. వారు నవరసతరంగిణికి ముందుగా వ్రాసిన పీఠిక 48 పుట లున్నది. దాని నవగాహన చేసికొనిన వారికే శ్రీ దాసుగారి సాహిత్య స్వరూపము ప్రకటితము కాఁగలదు. దానిని ప్రత్యేకముగా వ్యాఖ్యానింప వలెను.

శ్రీ దాసుగారి హరికథలు ఆంధ్రమున నొక యలంకారము. వాని పద్ధతి ప్రత్యేకమయినది. ఒక్కొక్క కథలో నొక శిల్పమును బొదిగిరి. సాహిత్యము, సంగీతము, వేదాంతము, నృత్యము, లయ, గీతము, హాస్యము-ఒకదాని నొకటి పంతము వేసికొని యధిగమించి నట్లుండును. వారి హరికథలు పురాణములకు కొన్నింట మెఱుఁగులు దిద్దినవి. వారి స్వాతంత్ర్యము, ప్రజాభిప్రాయ గణనము, ప్రజాలక్ష్యోద్దీపన ప్రయత్నము ప్రతి వాక్కునను స్ఫురించును.

తిరుపతి వేంకటకవులు కవుశకు శిఖ పెట్టిరి. కవితా బీజములు వెదజల్లిరి. కవితోద్యానముల పెంచిరి. పోషించిరి శ్రీదాసుగారు సాహిత్యన ద్వయాన్వాదన దీక్షులగుట హరికథలవ్రాసి, సంగీతమును పోషించి, ఆంధ్రలోకమున హరిదాసుల నుత్పాదించిరి పేరుప్రఖ్యాతులఁ దెచ్చిరి, సంఘమున నొక నూత్నోత్తేజమును గల్పించిరి. ప్రాచీన పౌరాణిక గాథలకు పునఃప్రాణమిచ్చిరి. రామాయణ భారతములను భాగవతకథలను హరికథలుగా వ్రాసి మనోహరముగా నృత్యగానలయాన్వితముగ పరమ గాంధర్వకళోపాసనయా అనిపించి ఆంధ్రలోకము నుట్టూతలూగించిరి. "దాసు" గారి హరికథయన్న వందలాది మైళ్ల నుండి పనికట్టుకొని వచ్చిన వారున్నారు. శ్రీ దాసుగారిని సభ్యులంద రవతార పురుషునిగనే గణించెడివారు. దాసుగారు తమ వైయక్తిక స్వాతంత్ర్యమున కీషణ్మాత్రమ గూడ లోపము రానీయక యొక సామ్రాట్టువలె ప్రవర్తించెడివారు. శిష్యుల సేవలంగొని యుత్సాహావేశ సమయాసమయములను దేశకాల పాత్రములను

With Compliments from

Mulkh Raj Madhusudan Lal & Co.

E 8 INDUSTRIAL AREA

YAMUNANAGAR, Dist Ambala.

గణింపకయే అడుగువేసి రాగము విసరి అభినయన భంగిమలో నిలువంబడి శిష్యుల నాడించెడివారు. ఇది యొక యపూర్వతత్త్వము. నిజమునకు వారి ఆంతరంగిక శిష్యులెవ్వరో తెలియదు, మొత్తము మీద గాలికిం గడ్డెలు కట్టి కథలు చెప్పెడి దాసు లెల్లరు శ్రీ దాసుగారిని స్మరింపకయే నిలిచి నోరె త్తెడివారు కారు. శ్రీ దాసుగారు అవతార పురుషులు. హరికథల ప్రచార మొనర్పుట వారి జన్మప్రయోజనము. ఆ ప్రయోజనమును నెఱవేరుట లేకుండ చక్కగా నిర్వహించి లోకమున కొక విశిష్టమైన వెలుగుబాటను వేసి ధన్యులయినవారు దాసుగారు.

మనదేశమున నెంతటి ప్రాభవ్యమున్నను, ఆధ్యాత్మికచింతన కాతన్నవారుకాని లేనివారు కాని మృగ్యులు. ఆ వేదాంతభావములు హరికథల మూలమున హృదయముల అచ్చుగొన్నవి శ్రీ దాసు గారి కథల మూలమున. హరికథల నెన్నింటినో వ్రాసిరి. అన్నింట నన్నిరసములు నొలికించిరి. దాసుగారు లేచి నిలుచుండినచో చాలు అది యొక భరతశాస్త్రభంగిమ. నోరెత్తిన ఒక మనోహర గానము. వివరించిన యొక హృదయంగమ గాథ- నవ్యించిన యొక విశ్వాసము. అన్నింట సమర్థుడైన దాసుగారు. కవులలో గవి, నాస్యప్రౌఢులలో హాస్య కర్త, నృత్యమున భరతముని, సంగీతమున నారదుడు భక్తివేదాంతముల శ్రీశుకులు- అన్నింట నెన్నికవడ్డ వారి కథ త్రిలోకకళ్యాణముగా నుండెడిది. పండితుడు మొదలు పామరుని వరకు సంతృప్తి పడి నమస్కరింపక వెడలిపోయినవాడు లేడు. అన్ని కళలు సమభాగముల నొకింత నొదిగియుండిన యాతని వ్యక్తిత్వ మద్వితీయము.

హరిదాసులలో చాలమంది వాచా వేదాంతులు. అనగా చిలుకపలుకల ప్రకటించెడివారే కాని యధార్థతత్త్వము నెఱింగినవారు కారు. కాని శ్రీ దాసుగారు నిజమైన వేదాంతి. వారి దృష్టి వారి యుపాసన విచిత్రమైనవి. బహుమంత్ర విద్యలు నేర్చి సాధించిన కారు. కారి కాదేవతలు వశంవదలై యుండుట విశేషము. అందుచే దాసుగారు చెప్పెడి వేదాంతము చేసి చూపెడివారు. ఆ హరికథా సామ్రాట్టునకు సరితూగెడివారు లేరు.

శ్రీ దాసుగారి యుపజ్ఞ గొప్పది. వేదమును వీణియపై సుస్వరముగా ప్రయోగించిరి. వేదము ననువదించిరి. ఎంతటి గ్రంథమునయినను నొక్కసారి చదివి పాఠవై చెడివారు. జ్ఞాపకశక్తి యవధానశక్తియు నొకటి పంతగించుచుండెడివి.

M/s. K. APPA RAO & Co.

BUILDING AND TRANSPORT CONTRACTORS

ANAPARTHY

సంగీత కళాశాలాధములయిరి ఆ జీవితము మహా భోగి, మహాయోగి, మహాపురుషుఁడునైనవాఁడు ఆ దాసుగారు.

దాసుగారి పాండిత్యప్రౌఢిమలఁ గూర్చి యెన్ని కథలున్నవో వారి వెంకితనమును గూర్చి యన్ని కథలున్నవి. హరికథయా గిరికథయా అని వెక్కిరింప అప్పటికప్పుడు "గిరికథ" గైరమ్మ పెండ్లికథ చెప్పి మెప్పించిన గొంటివాఁడు. సంస్కృతమున ఆంగ్లమునఁగూడ హరికథ చెప్పి మెప్పించినవాఁడు. ఎంతటి పండితుఁడైన "దాసోహం" మనవలసినదే. లేనిచో శృంగభంగము తప్పదని వారికెఱుకయే.

కరగ్రహణ పారీణతకు వారొక యవధి. ఏల యన రసవత్తరకావ్యము నెట్టిదనున ఆచరించెడి వారు, శ్రీ తిరుపతి వేంకటకవులలో నొకరయిన శ్రీ వేంకట శాస్త్రిగారు-

"దాసు నారాయణునకు నీతండు, వీని
దాసులెల్లెడఁగల హరిదాసులెల్ల
నొక్క హరిదాసులేకాదు, నిక్కమితని
యెడల నాదృతి లేనివాఁడెవఁడు బుడమి."

అని చెప్పియుండిరి. అటులు వేంకటశాస్త్రిగారి పొగడ్త నొందుటయే యొక ఘనము. అందులో నింతటి ఘన ప్రశస్తి నొందుట ఘనాతిఘనము.

కారణజన్ముఁడై విబుధకాండ
శిరఃప్రతిధాన యోగ్యుఁడై
పారములేని కావ్యవిభవంబుల
కెల్లను వైడిగద్దెయై
భూరికళావిభూతికిని పుష్కలమైన మనోజ్ఞపీఠమై
ఏరికి సాటిరాని పరమేశ్వరు
డితఁ డనంత శక్తిచేన్.

ఆయత పుణ్యకర్ముల నాంధ్రి
యెనగ్గిన దానికిన్ ఫలం
బీ యనఘాత్ము డీభువి జనించుట;
తజ్జనిచేసి సత్కళా
శ్రీ యవతార మొందె గుణసింధువు
వీణితంబులౌచు నా
రాయణదాసు నామము నిరంతర
మున్ భువి నిల్చిపోవఁగాన్.

శాస్త్రములుండవచ్చు, ప్రశస్తిగన్న
కవులు గాయకుల్ మఱి నటకజనముండ
వచ్చు, కాని, సర్వకళల పారమెఱిఁగి
జనుల యెద పుచ్చుకొన్న సజ్జనుఁడితండె!



శ్రీమహావిష్ణువునుగూర్చి నిందాగర్భముగ దాసుగారు రచించినది.

"ఆలి యొరులకాయె నత్త నీ పాలాయె
ముడ్డి తుడుపులాయె బుధ విధేయు
నేది బిరకాయ రీతి నీ పేరాయె
నుత్తముండ పూరుషోత్తముండ"

WITH BEST COMPLIMENTS

O F

UNIVERSAL TIMBER CORPORATION

YAMUNANAGAR

(PUNJAB)

హరికథా పితామహునకు వినయాంజలి

— శ్రీ మండలపర్తి ఉపేంద్రశర్మ

శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు హరికథా రంగమున అర్ధశతాబ్దమునకు పైబడి సైవిరవిహారము చేసి శాశ్వతకీర్తి సంపాదించిన విద్వత్కవులు. హరికథ సాహిత్య నృత్య సంగీతముల సమావేశమగుటను విజ్ఞాన సాధనము వినోద సాధనము కూడ. భక్తికి ప్రధానముగ తదితర రసము లకు పరిమితముగ నిందు స్థానమున్నది. గేయరచనముతోనిండి, ఎడనెడ పద్యగద్యములతో నొప్పిన యక్షగానములే మన హరికథలన నగును. పూర్వపు యక్షగానముల దేశితనము కీర్తనముల స్తుతివిధానము, ప్రబంధముల వర్ణనా పద్ధతి తరంగముల సంగీతధంగి "హరికథల" నాశ్రయించినవి.

హరికథా సంప్రదాయము ఆంధ్రమునకు మహారాష్ట్రము నుండి సంక్రమించిన దనియు, తుకారాం అభంగము లాదర్శముగ అవతరించిన దనియు అనుకొనుటకద్దు. తమిళమున గోపాలకృష్ణ భారతి, మలయాళమున కృష్ణతంపి, ఆంధ్రమున కాలాజీ దాసు వంటివారు గొప్పగ నీ రంగమున కృషిసల్పి రనుటయు గలదు. ఐనను ఆదిభట్ల నారాయణదాసుగారే హరికథకు ప్రతిష్ఠ సాహిత్యపరముగను, సంగీతపరముగను తెచ్చిపెట్టినవారు.

భగవత్పరములై సంగీత సాహిత్యములకు సంపూర్ణ వికాసమునిచ్చి, కాండవమునకు కావి చ్చినవి హరికథలు. భక్తితత్త్వమునకు దోహదమై తరచుగ భాగవతోపాఖ్యానము లితివృత్తములుగ నుండుట, వివిధ గేయ గద్య పద్య రీతులతో పరిఢవిలుట, సులభ సుబోధ రచనలగుట వీని విశిష్టత.

హరికథా రచనమునకే గాక ఆఖ్యానము నందును అరితేరిన దిట్ట; ఆంధ్రదేశమందలి అశాల గోపాలమును ఆనందాబ్ధి నోలలాడించిన విద్యాధికుడును నగుటచేత, హరికథ పేరు చెప్పుటయే తడవుగ ఆదిభట్ల నారాయణదాసుగారు తలపుకు తగులుట సహజము. వీరు "లయబ్రహ్మ, హరికథా పితామహ" అను బిరుదు లందినారు. వీరి శిష్య ప్రశిష్యులు తెలుగుదేశమునం దంతటను అలుముకొనిరారు. జనామోదము మాట చెప్పనక్కరలేదు. కథకులలో ఆయనకు ఆయనయే సాటి.

నారాయణదాసుగారు గావించిన రచన లనేకము. "హరికథలు" గాక జ్యోతి, కాటసారి, అచ్చతెనుగు కృతులు నుదాహరింప నగును, ఇందు ప్రౌఢమగు రచనమున్నది. హృదయమును కరగించు శక్తిగలదు. విషయము పఠితకు శ్రమలేకుండ బోధపడును. సాహిత్యోద్దేశ్య మిప్పట్టున చక్కగ నెరవేరినది.

హరికథా పితామహుడు దేశపరిస్థితులను గూర్చి గావించిన సమీక్షలు వారి ఆత్మకథయందున్నవి. నారాయణదాసుగారు నిర్భయముగ తననాటి దేశస్థితిగతులను గూర్చిన అభిప్రాయములను ప్రకటించిన ధీరులు. వారి జీవితములో నుత్పన్నమయిన కలహకారణము లన్నియు రసవంతములు. కాగా దేశమునకు చక్కనిభవిష్యత్తు నీ అశావాది కాంక్షించెను.

పుణ్యశ్లోకులను గూర్చి. పతివ్రతలనుగూర్చి చెప్పబడిన కథలవంటి కథలన్నియు హరికథలని తమ

రచనలచే దాసుగారు బుజవుచేసినారు. భారత దేశమునం దపూర్వమగు సమ్మానములంది చిరకీర్తి నందినారు.

శ్రీ నారాయణదాసుగారిని మూడు పర్యాయములు దర్శించుట జరిగినది. మొదటి పర్యాయము వాల్తేరులో వారు Board of Studies Meeting కి వచ్చినపుడు. శిల్కులాల్చీ, పెద్ద కాణాకర్చీ పుచ్చుకొని వచ్చి మీటింగు జరుగుటకుముందు Arts College పోర్టికో పిట్టగోడమీద కూర్చొనిరి. రెండవ పర్యాయము శ్రీ ప్రభల నరసింహాము పంతులుగారింట వివాహ వేదికపై "రుక్మిణీ కళ్యాణము" హరికథ విద్వజ్జన సమక్షమున చెప్పుటపుడు. నిండైన ఆ విగ్రహమును చూచి నమస్కరించి ఆ ఆటపాటలమేటి కథాకాలక్షేపమును విని ఆనందించి సెలవు పుచ్చుకొని పచ్చి, వాల్తేరునందుండుట వలన సందర్భపడిన దివ్యఘట్టములలో నివి ముఖ్యములని భావించితిని.

మూడవ పర్యాయము శ్రీ దాసుగారి సన్నిధికి విజయనగరము వెళ్ళి వారిలోగిట. కౌపినధారియై కూర్చుండినపుడు కలిసికొనుట తటస్థించినది." దగ్గరకు రమ్మని వారు సంజ్ఞ చేయగా, సందేహించుచు చేరితిని. "ఏమిటి భోగట్టా" అని దాసుగారు పలకరించిరి." మా కాలేజి తెలుగు సంఘము కృతజ్ఞతతో నందుకొని ముఖపత్రమున ముద్రించు ప్రారంభోపన్యాసము నిచ్చుటకు తమ్ము ఆహ్వానించుటకు వచ్చినాను. తప్పక అంగీకరించి మా కోరిక తీర్చ ప్రార్థించుచున్నాను" అని మనవిచేసినాను.

"ఈ దాసు ప్రారంభోపన్యాసములు వంటివాటికి రాడురా, డబ్బులువచ్చే వాటికి వెడతాడు. ఉట్టి ఉట్టి ఉపన్యాసములు చేయడని" సమాధానమిచ్చి, సరదాగా మాటాడి పంపివేసినారు. నేను వెళ్ళిన పని పూర్తికాకపోయినను దాసుగారిని విజయనగరములో వారి ఇంట చూచి కొంతసేపు అక్కడ గడపుటయే ఘనముగ భావించినాను.

శ్రీ అయ్యంకి వేంకటరమణయ్యగారి సమ్మాన సంచికకు, కార్యదర్శిగ, ఏదేని వ్యాసము వ్రాసి పంప నారాయణదాసుగారిని వేడినాను. వెంటనే "మీ అభీష్టముననుసరించి పంపుచున్నాను. ప్రవేశము గనవలెనని ఈ ప్రశస్త ఆశీర్వాద శ్లోకము నంపినారు.

ఆశీస్సు

శ్లో॥ అయ్యంకి వేఙ్కట్రమణః
సత్యవాక్పండితాగ్రణీః
వదాన్యః సద్గ్రంథ గోప్తా
జీయా దాచంద్రతారకమ్॥

మహాపండితులైన నారాయణదాసుగారి దీవెన, మా కాలేజి తెలుగు సంఘమునకు కృతజ్ఞతతో నందుకొని ముఖపత్రమున ముద్రించుకొని మరిసిపోయినాము. ★

బరంపురమునందు దక్షిణదేశ వారాంగనయగు 'రాజాయి' పాటనుగూర్చి దాసుగారు చెప్పినది.

"జిలుగు రతవాలవేట పూచెండు లాట
కొంగవుల యూట యమృతంపు కొలను మోట
వలపు ముద్దులమూట పువ్విలుతు వేట
హాయి నొడ పోయు తేట రాజాయి పాట."

With Best Compliments

of

NATIONAL INDUSTRIES & SAW MILLS

QUILON

(KERALA)



సర్వకళాప్రపూర్ణ
శ్రీమదజ్జాడాదిభట్ల
నారాయణదాసుగారు

— కుమారి కర్రి రాజరాజేశ్వరి

భారతమాత రత్నగర్భ. ప్రపంచమున కంతటికి ఆశ్చర్యమును కలిగించిన, శాంతియుతముగ స్వాతంత్ర్యము కొరకై పోరాడిన, బాపూజీ వంటి రత్నము నెన్నిటినో అర్పించినది. ఇరువదియవ శతాబ్దములో ఈ పుణ్యభూమియందు జన్మించిన కవి గాయక రత్నమే హరికథా పితామహుడని పేర్గాంచిన శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసు.

ఆ నాడు విజయనగరమందు ప్రతి రంగమందును తమకు తామే సాటియనిపించుకొనదగిన ప్రావీణ్యముగల వ్యక్తులుండిరి. వారిలో హరికథకుడుగ దాసుగారు విఖ్యాతినొందినను ఆయన కవిత్వమందును సంగీతమందును వ్యాకరణజ్యోతిశ్శాస్త్రములందును గూడ ప్రావీణ్యమును పొందియుండిరి. సాధారణముగ ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రంగమందు తమ ప్రతిభను ప్రకటింప వచ్చును. కాని దాసుగారు తమప్రతిభను అనేక రంగములందు ప్రదర్శించిరి. ఇట్టి ప్రతిభగల వ్యక్తులు చాల అరుదుగ అవతరించు చుందురు. సంగీత సాహిత్యము లొక వ్యక్తియందు చోటు చేసికొనజాలవు. సంగీతజ్ఞునకు సాహిత్యమందు ప్రజ్ఞ మృగ్యము. అట్లే సాహిత్యమున ఆరితేరినవారికి సంగీతజ్ఞాన ముండదు. ఈరెండును ఒకే వ్యక్తియందుండుట బంగారమునకు తావియబ్బినట్లుండును కదా. హరికథలేకాక ఇతర రచనలను కూడ చేయుటచేతను రచించుటేకాక హరికథలను గానము చేయుటచేతను నారాయణదాసుగారు అరుదుగా జన్మించిన వ్యక్తులతో ఒకరని

చెప్పవచ్చును. శ్రోతలను బట్టి ఆయన తన కథను చెప్పెడివాడట. అనగా శ్రోతలలో వ్యాకరణ పండితులున్న వ్యాకరణాంశములును, సాహితీపరులున్నవారు మెచ్చు అంశములును, సామాన్యులున్న వారానందించు విషయములును తన కథయందు జొప్పించి చెప్పువాడు. ఈ విధముగ చెప్పనలెనన్న అన్ని రంగములందును ప్రావీణ్య ముండవలెను. తన స్వయంకృషితో పారశీక, అరబ్బీ మొదలగు భాషలను నేర్చుటయే కాక వానియందు ఆరితేరినవాడగుటచే ఆయన ప్రతిభ ఇట్టిదని చెప్పనలేదు.

అక్షరములనైన నేర్వని పసితనమునసే తన జనని అర్థము చెప్పగా తాను భాగవతమును చదువగలిగిన పుణ్యాత్ముడతడు. ఉపాధ్యాయుడు చదువమనిన పాఠమును చదువకయే పాఠశాల కేగి, ఒజ్జ చెప్పమనగా తన ముందువారి నడుగవలనియు తాను తదుపరి చెప్పుదుననియు పల్కి, ఆ విద్యార్థులు చెప్పినది విన్నమాత్రమునసే చెప్పగలిగెడివాడట. ఇంతటి ఏకసంథాగ్రాహి కావుననే ఎవరి యొద్దను శిక్షణ లేకయే అన్ని విద్యలను స్వయంకృషితో నేర్వగలిగినవాడు. జ్ఞానముగాని పసివయసునసే ఈయన అన్నమాట జరుగుచుండెడిది. ఒకమారు ఈయన తండ్రిగారు వంగపంట వేయగా, నది ఒడ్డున వేయుచుంటివి కాని వరద వలన పంట పాడగునని పల్కినాడట. అశుభము పల్కుదువేమని తండ్రి కోపించినాడట. దాసుగారు నుడివినట్లే జరిగినదట

దాసుగారు పుంభావసరస్వతి. తన సంగీతము ద్వారా త్యాగరాజు భగవంతుని సేవించి పరమపదమును పొందియుండగా దాసుగారు తన సంగీత సాహిత్యములతో పరమాత్ముని కీర్తించిరి. ఈయన ఘనగంభీర, మధుర స్వరముతో కథ చెప్పుచుండగా లక్షలాది ప్రజలు దూరశ్రవణయంత్రము యొక్క అవసరములేకయే వినగల్గెడివారు. కొన్ని మైళ్ళ

FOR ALL YOUR REQUIREMENTS OF
TIMBER PLYWOOD PACKING CASES
ETC. ETC. PLEASE CONTACT

Phone : 74187 Depot Phone : 31967

M. S. KALIYAMARDHANAN

TIMBER MERCHANT & CONTRACTOR

14/1, 4 th Street, Abhiramapuram, Madras-18.

Depot. 56, Sydenham's Road, Madras-3

వరకు ఆయన కంఠము వినిపించెడిది. పాడితప్పినపుడు గాత్రమే కాక నటనయు అవసరము. కానొక్కడే యైనను శ్రీకృష్ణుడు పలువురు గోపికలకు ఒక్కొక్కడుగ కన్పించినాడు కదా! తన్ను సేవించు వారికొక్క రీతిగను, ద్వేషించువారి కొక రీతిగను ఆ భగవానుడు దర్శన మొసగెడివాడు కదా! అట్లే దాసుగారు కానొక్కడైనను తన కథ యందలి ప్రతి పాత్ర రూపును ధరించెడివాడు. వేషము వేయకపోయినను కనువారికి ఆయా పాత్ర తమ ఎదుట నిలిచినదేమో అన్నట్లుండెడిదట. అట్టి ప్రతిభ మహానటునికి గూడ సాధ్యము కానిది. ఇట్టి ప్రతిభ లేకున్న కేవలము గాత్రముతో చూచువారి నానందపరచుట కష్టము. ఇన్ని గుణములుండుట చేతనే ఆ నాటి ప్రజానీకము ఆయన కథలను అత్యుత్సాహముతో తిలకించెడివారు, వినెడివారు.

అచ్చతెనుగనిన ఆయనకు ప్రీతిమెండు. తెనుగునకు గల మాధుర్యము పరుషసంస్కృతమునకు లేదని ఆయన భావము. అట్లని సంస్కృతమందు అభిమానము లేదని కాదు. ఆంధ్రులు తమలో ఒక గొప్ప వ్యక్తి జన్మించిన వానిని ప్రోత్సాహపరచు స్వభావముకలవారు కారు. వారి అభివృద్ధి కాటంకములు కల్పుగు పనులను చేయుటయుండే ఉత్సాహము చూపుదురు. దాసుగారి వంటి వ్యక్తి నభూతోన భవిష్యతి. ఆయన ఆంధ్రుడు అయినను ఆంధ్రప్రజా సీకమునకే ఆయన పరిచితుడు కాడు. వంగదేశ మందలి రవీంద్రకవీంద్రుడు అంతర్జాతీయఖ్యాతి నొందినాడు. ఆయనకు సాహిత్యమున్నను ప్రజ్ఞ యున్నను దాసుగారికి వలె ఇతర రంగములందు ప్రతిభ లేదు. ఎన్ని రంగములందు ప్రజ్ఞ యున్న నేమి దాసుగారి ప్రతిభ అందరికి తెలియలేదు. పద్మమందలి మకరందమును తుమ్మెదలకువలె ఇతర క్రిమికీటకములు ఆస్వాదింపగలవా? మహానుభావుని గుణగణములను, కావ్యరచనలను అవగతము చేసి కొనవలెనన్న మహానుభావుడే కావలయును. సామాన్యులకది అలవికాదు. తుమ్మెద లాస్వాదింప నంతమాత్రమున పద్మములు తమ వాసనలను నలువైపుల వెదజల్లకుండునా? తన ప్రతిభ నితరులు గుర్తింపనంతమాత్రమున విద్వాంసులు తమ విద్వత్ ప్రతిభను వెదజల్లకుందురా? ఏది ఏమైనను దాసుగారు తమ హరికథలను ఇతర రచనలను అచ్చ తెనుగులోకాక తెనుగున వ్రాసియుండిన సర్వ జనులకు అందుబాటులో నుండెడిని.

ఇట్టి మహానుభావుని జ్ఞాపకార్థము ఈనాటికైనను ప్రభుత్వము వర్ధంత్యుత్సవములను జరిపించుట ముదావహము. మహానుభావులను స్మరించుచు వారి అడుగుజాడలలో నడిచిన జాతి పురోభివృద్ధి చెందుననుట సత్యదూరము కాదుకదా! హరికథలకు ప్రోత్సాహము కలిగించుటకు సంగీత పాఠశాలకువలెనే పాఠశాలలను ప్రభుత్వము నెలకొల్పి పూర్వ సాంప్రదాయము చెడకుండ హరికథా ప్రవీణులను తీర్చిదిద్దునట్లుగా చేయుట యుచితమైన పని, విధి కూడ. ★

1928 లో కాకినాడ కాంగ్రెసు సభలందు "రుక్మిణీ కల్యాణము" చెప్పుచుఁ బలికిన బంగరు పలుకు.

"రుక్మిణి యనెడు బుద్ధి బ్రాహ్మణుఁడను వేద శాస్త్ర సహాయ్యమున శ్రీకృష్ణుఁడను పర బ్రహ్మము నెలంగి యందు లీన మగుటయే రుక్మిణీకల్యాణాంతరార్థము."

The Co-operative Central Bank. Ltd.,

VIZIANAGRAM-2.

Sri P. L. Narasimha Raju – President

	BRANCHES :	PHONE :
Main Road,	Visakhapatnam – 1	2136
Maharanipeta,	Visakhapatnam – 2	3260
Dwarakanagar,	Visakhapatnam – 4	3885
	Anakapalle	126
	Bobbili	29
	Chodavaram	—

GOLDEN JUBILEE YEAR (1916 – 1966)

A Bank with a great tradition and large clientele is the Bank of your choice :

And we stand to your Service :

We are pioneers in Co-operative Sector of the State gaining an immesurable confidence of the investors, the peasantry and the public :

Deposits exceeding Rs. 200 lakhs :
Competitive rates of interest :
Cheque drawals on Savings Accounts.
Personal attention !
Cash Certificates a speciality :

Every rupee you invest with us goes to boost up food production in the Country which is the need of the hour,

We advance funds for the benefit of the Agriculturist, the artisan, the labourer and the allied industries for the ultimate prosperity of the Nation : Our lendings exceeded Rs. 4.45 Crores.

S. V. S. N. Raju, M. A., B. Com.,
H. D. C., C. A, I. I. B.,
SECRETARY.

S. Rama Raju, B. Com.,
H. D. C., C. A. I. I. B.,
Development Officer.

శ్రీ నారాయణదాసుగారు

—శ్రీ గరిమెళ్ళ వీరరాఘవులు

అవి ఆంధ్రదేశమున సంగీతసభలు, నాట్యసభలు, హాస్యరచన, రంగస్థలముల కంతగా గౌరవములేని రోజులు. హరికథను పైవానికి మేళవించి, పవిత్రమైన పట్టుపుట్టములు మెడలో పూదండ మేనికి చందనచర్చ చేతికి బిరుదు కంకణము కాలికి గజ్జెలు నడుమున కుత్తరీయపుచుట్ట శిఖముడి ఆధుని కత్వమునకు లోటురాకుండ పాపిడిమీసములను దాల్చి బంగరుమేనిచాయ బ్రహ్మానర్చస్సులతోరాగ, తాళ, భావగతులనేక స్రోతస్సుగ నడిపించి పరమ భక్తాగ్రగణ్యత చూపి సభాసదుల తన్మయత నొందించి సంగీతాదిసభలకు గౌరవము కల్గించిన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు గారు. దాస శబ్దమునకే పూజ్యత గల్గిన దీయన వలన కాకినాడలో గానసభలు, విజయనగరమున సంగీతకళాశాల మొదలగువానికీయన జన్మకుడు అనవచ్చును. కాకినాడ సరస్వతీ గానసభలలో ఈయన హరికథాకాలక్షేపమునకు ప్రవేశము దొరకుట చోటుదొరకుట దుర్లభమయ్యేడిది. మాపితికా పురాధీశ కళాశాలాకడ్యము లింకమ ఆ యన "భళా" శబ్దమును ప్రతిధ్వనించుచునేయున్నవి. ఆయన లలిత నృత్యమింకను మా కండ్లకు కట్టినట్లే యుండి వినుని ప్రత్యక్షము చేయుచున్నది.

దేశమందలి వివిధ సంగీతరీతు లాయన ప్రదర్శించుట మరపు వచ్చుటలేదు. అదివర కిట్టి సభల కెన్నడును రానిపురప్రముఖు లన్ని జాతులవారును గానసభాసభ్యులుకాగా శ్రీకొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి నాయకత్వమున హరికథాసమున నీమహనీయుడు ఆనాడుకాండ వింపజేసిన భక్తి నేడు "సూర్యకళామందిర" స్వరూపముదాల్చి కాకినాడ పురమున శాశ్వతముగా నిల్చినది.



ఆంగ్లము, పార్శీ, సంస్కృతము, తెలుగు భాషలలో అనర్గళ అసాధారణ సంగీత కవిత్వము తెల యించ జేయుట ఈయనసొమ్ము. అన్ని భాషలను కలిపి హాస్యరసమున కరగించి స్థాణువులను కూడ చలింపజేసిన ఈయనమట్లు అనన్య సామాన్యము. వానిని మరువ నేరితరము? ఈయనకు వివిధమత తత్వములు, జ్యోతిషము ఆయుర్వేదము కరతలామలకములు. ఈయన పూర్వాచార ప్రియుడు. అందుచే ఆ కాలపు పెద్దల మన్ననలనంది నాడు.

బహుముఖ ప్రజ్ఞాధురంధరుడు. సంపూర్ణస్వేచ్ఛా వాది. ఈయన జాతీయ ఇతి హాసములనుండియే శ్రీరామ జననము, పాదుకాపట్టాభిషేకము హాను మత్సందేశము, జానకీపరిణయము, భీష్మ చరిత్ర ఇత్యాది హరికథలకు వస్తుసంగ్రహణముచేసి తన కవితాశక్తి, హాస్యరసము, భక్తి పరిపూర్ణత, సంగీత, నాట్య, కావ్య, లయగతులను రత్నముల నందు పొదివి మధురరసాలంకరణముతో సరస్వతీ దేవి నలంకరించి ప్రత్యక్షము చేసిన మహాశిల్పి.

అచ్చతెనుగు జానుతెనుగు కవితలల్లి యువకుల మెప్పించ గల్గిన యోధుడు. కలకత్తా, బెంగుళూరు మద్రాసు, మొదలగు నగరములందన్యభాషాపండి తులను గూడ మెప్పించగల్గిన ప్రదర్శనముల జేయ గల ధీశాలి. ఉమర్ ఖయ్యాము గ్రంథము ననువ దించుచు ఆస్తికతనందు చూపగల సత్తా ఇంకెవ్వరి కుండును? షేక్స్పియరు నాటకముల నుండి కూడ ఈయన వస్తువు గ్రహించిన రచనలు మనకందినవి.

అట్టి మహానీయుడు 31-8-1884 సంవత్సరమున ఆంధ్రమాత సత్పుత్రుడుగా జన్మించెను. అనేకమంది శిష్యకోటికి జీవనాధారము కల్పించి ప్రజాణుల జేసెను. ప్రజాసామాన్యమును భక్తి సాగరమున నోలలాడించెను. సంగీతవిద్య కాంధ్రదేశమున స్థిర స్థాయి కల్పించిన వాడితడే. ఎన్నియో వాద్య విశేషములు సాధన చేసిన నారదాంశజాతుడీతడు. నేటికిని ఈతడేర్పరచిన సంగీతవిద్యాసంస్థలు దివ్య ముగా కొనసాగుచున్నవి. ఈయన రచనలన్నియు అచ్చువడి ప్రజలకందకుండుటదురదృష్టమనవలయును. అట్టి మహానీయుడు 1945 జనవరిలో కీర్తిశేషుడై అమరుడయ్యెను. ఆంధ్రులందరును ఈతడు మా వాడని చెప్పుకొని గర్వించవలసిన చిరస్మరణీయుడు. అట్టివారికి జయంత్యాద్యుత్సవములు జరుపుట ఆంధ్రుల భాగ్యము.

శ్రీ దాసుగారు విజయనగరమును గూర్చి చెప్పినది.

తటుచుగ నల్లి కామర తంపరగ జీవ
రించెడు విద్దెల వింత నెద్ది?
సమద గజేంద్రాశ్వ సంపద నలరారి
విజయరామ విభూతి పెంచునెద్ది?
సంతత రత్నకాంచనముల విలసిల్లి
నెటి నలకా దేహ నించునెద్ది?
ఆనంద పరివశంబై జగన్నాథ వీ
ధణమున నభివృద్ధి గాంచునెద్ది?
కోట వేటలకును బూవు తోటలకును
నీటు బోటుల కలిచిత్ర నాటకముల
కాట పాటల కుద్యోగి కూటములకు
నాటవట్టెద్ది? అవ్విజయనగర మిది.

"శ్రీనారాయణదాసు - తత్త్వపరిశీలనం"

— శ్రీ అప్పల్ల సోమేశ్వరశర్మ

"వాగ్విలాసవిలాసము" "గానసుధాకర" "లయబ్రహ్మ" "సర్వతోముఖ ప్రతిభా భాసుర" ఇత్యాది వివిధసార్థక బిరుద విరాజమానులైన శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిని "నేను కూడ వ్యక్తిగతంగా ఎరుగుదును" అని చెప్పుకునే భాగ్యం పట్టిన వ్యక్తులలో నేనొకడను. అయితే శ్రీ దాసుగారిని మేము-మాలాంటివాళ్లం-ఎరిగిన రీతే వేరు. ఆ రోజులు మా "మానూగు మిసాల వినూత్నయౌవనానివి" కాల్యయౌవన సంధ్యలోని మనఃచీకట్లో మేము మసలుతూ ఉండేవాళ్లం. శ్రీదాసుగారి కవి "ప్రౌఢనిర్భయవయః పరిపాకపు" రోజులు. అప్పటికే తనకీర్తి చంద్రికలను ఆంధ్రదేశం నలుమూలలా వ్యాపింపజేసి పౌర్ణమినాటి రాత్రి వాగ్వనితాముఖ చంద్రునివలె మాకాయన కనిపించే వారు. పాలవంటి శరీరం, మిగడలాంటి దుస్తులు, వెన్నముద్దవంటి కుచ్చు తలపాగ, అమృతం లాంటి నాదం, కోరచూపులు, కోరమీసాలు, కాళ్లయంద చేతులందున్న సువర్ణ ఘంటా కంకణాలు, చేతిలో ఒక దుడ్డు. కుడి ఎడమల కూరిమి శిష్యులుపట్టే రెండు శ్వేతచ్ఛత్రాలు, ఇటువంటి సరంజామాతో— విజయనగరం రాజ మార్గాలపై మా కాయన తరచు కనిపించేవారు. "అయనొక ఉత్తుంగ హిమ శిఖరం" అని మనసులో జోహారు లర్పిస్తూ ప్రక్క మంది తప్పుకుపోతూఉండే వాళ్లం. అంజనేయ స్వామి కోవెలలో ఎప్పుడయినా ఆయన "శంభో" అని భక్త్యావేశంతో మహోకారస్థాయిలో సంభో ధిస్తే, వైలాసం కదిలి, దానితోపాటు శంకరుడు హాడలి దగ్గరకు వస్తాడనిపించేది. ఒకటి రెండుసార్లు నేను దడుసుకోవడం కూడా జరిగింది. ఆ నాద బ్రహ్మవైభవాన్ని అనుభవించేశక్తి అప్పటికి లేక పోవడం ముఖ్యకారణం. ప్రతిరోజూ బజారులో చతుష్పథాలలో పదినిమిషాలపాటు "ట్రాఫిక్కు" కూడా ఆగిపోయి, జనం గుమికూడడంతో "ఏమిటా!" అని ఆశ్చర్యంతో దగ్గరకు వెళ్లేశాళ్లం. తీరా చూస్తే అది దాసుగారి పాఠం అయి ఊరుకొనేది! నమస్కారాలు చేసేవాళ్లూ, తలలూపేవాళ్లూ, "భేష్‌భేష్" అనేవాళ్లూ సుమారు పాతిక మంది ప్రక్కల ఉండేవాళ్లు—విద్యార్థులు కాక! మేము సంస్కృత విద్యార్థులం అవడంచేత విషయం మాత్రం ఏమీ బోధపడక ఆ ప్రవచనపద్ధతిని మాష్టరు మేంత్రుడు పరకపు ఔచిత్యంలో చేర్చగలడా అని తర్కించుకుంటూ తప్పుకునేవాళ్లం. శ్రీదాసుగారు ముసలి తనంలో "రుక్మిణీ కల్యాణం" కథాగానం చేయగా, రెండుసారులు వినే అదృష్టం మాత్రం నాకు కలిగినది. ఓహో! ఏమిపాట! ఏమిఆట! వాగ్గేయకారం ముందు నాగుల్లాగ సభ్యులందరూ ఉండడం నేను కళ్లారా చూడగలిగినాను. అట్టి కథాగానాన్ని మరల నేనింత వరకూ అనుభవించలేదు.

శ్రీదాసుగారితో సాక్షాత్పరిచయం మాత్రం నాకెప్పుడూ కలగలేదు. దాని పూర్తి బాధ్యత మాత్రం నాదే అని ఒప్పుకోక తప్పదు. నా ఈడు వాళ్ళు కొంతమంది చనువుగా "తాతగారూ!" అని

దగ్గరకు వెళ్ళడం, అయన ఆప్యాయంగా "ఏం-మన వడా! ఏం చదువుకున్నావు? కావ్యాలా? అంటే ఈల్లోకాని కర్థం చెప్పు" అంటూ ఉండడం అప్పు డప్పుడు తటస్థమవుతూ ఉండేది. ఇదిగో ఇట్టి సన్ని వేశమే నన్ను ఆయనకు ఎప్పుడూ దూరంగా ఉం చేది. నేను సహజంగా పిరికితనంకలవాడిని. దానితో పాటు అప్పటికే నాభావనలో రూఢమైన ఆయన మహా మహిమత్వం స్ఫురణకు వచ్చేది. వెంటనే చచ్చినంత భయంవేసి. నోటమాట పెగిలేదికాదు. నాగురువులతో ఆయనమాటాడుతూ ఉంటే ప్రక్కను మొగంచాచుకొని బిక్కుబిక్కుమని చూస్తూ ఉండే వాడిని. "మహోమహోపాధ్యాయ "శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రిగారిని, స్నేహ బంధంతో " ఏ రాయుడూ ! ఈధాతువుకు యజ్ఞాగంతరూపం ఎలా ఉంటుంది? చిచ్చుచేసి సన్నంతంచేస్తే రూపం ఎలా వుంటుంది?" అని నిలదీసి అడుగుతూ ఉండడము. "దాసూ! నీ ప్రతిభ వేరు. మాది పుస్తకాలపాండి త్యం. సద్యఃస్ఫూర్తి మాకు ఉండదు. పుస్తకం చూసి చెపుతాను" అని శాస్త్రిలుగారు అంటూ ఉండడమున్నూ నాకు ప్రత్యక్షానుభవమే. మదరా సులో కొమ్మలు తిరిగిన సంగీతవిద్వాంసులకొమ్మ లను విరిచేసినారనీ, మైసూరులో మహావిద్వాంసుల మన్ననలనందినారని, పిల్లజమీందార్లందరకూ వచ్చి బూతులను పద్యాలలోను పాటలలోనూ పంచిపెట్టి పదినూర్లు బహుమానంపుచ్చుకున్నా రనీ," నిష్ఠుర చెవకట్టునా" అన్న పదాన్ని ప్రస్తుతించి పాడి, నాట్యంచేసి, మదించిన ఒక నాట్యకత్తె మైకాన్ని పడలకొట్టానీ – ఈ మొదలయిన అవధానాలను శరపరంపరలుగా దాసుగారిని గురించి పెద్దలు వి పిస్తూంటే నోరుతెరచుకొని కుతూహలంతో వింటూ

12th Year of Service & Publication

SAMACHARAM

THE POPULAR REGIONAL TELUGU DAILY

***Published from* RAJAHMUNDRY**

The cultural capital of Andhra Pradesh

ఆంధ్రప్రజల అశేషాదరాభిమానములతో 11 సంవత్సరాలుగా దిగ్విజయంగా ప్రజాసేవచేస్తూ
యితోధిక అండదండలతో పురోగమిస్తున్న ప్రాంతీయ తెలుగు దినపత్రిక

స మా చా ర ం

చదవండి — ప్రకటన లివ్వండి — ప్రోత్సహించండి

సంవర చందా 15/-

ప్రకటన రేట్లు కాలం. సెం. మి 1—25

గ్రామ్స్ SAMACHARAM P. B. No 33 PHONE : 391

రాజమండ్రి తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్)

ENCOURAGE SMALL NEWS PAPERS

ఉండడం మాకుపరిపాటి దీనా, దానా, మొత్తం మీద దాసుగారంటే "ఎదిగిన వింధ్యపర్వతం" ముద్ర నామనస్సులో పడి నిశ్చేష్టుడుగా నన్ను రూపొందించేది. కాగా ఆయనతో సంభాషణ నాకు పూజ్యమయ్యేది.

శ్రీ నారాయణదాసుగారిని తలుచుకుంటే ఈ మాత్రం గతస్మృతిచ్ఛాయలు-ప్రతిఒకరికీ వారి వారి అనుభవానుసారం-రాకమానవు. ఆయన ప్రతిభను, పాండిత్యాన్ని వింగడించాలంటే నాకే చాలదు—ఈ చిన్న వ్యాసమూ సరిపడదు. ఆయన పలుభాషలదిట్ట ప్రౌఢకవి, గీతనాట్య విశారదుడు, శారదా కటాక్షపాత్రుడు, శాస్త్రవేదుడు, సంగీత సాగరుడు, సరససామ్రాజ్య చక్రవర్తి. సంస్థానాధీశుని మొదలు చాకలివాని వరకు, దర్బారు మొదలు కచేరీ సావడి వరకున్న ఆయన ప్రతిభా ప్రకాశములు దూసుకు పోయినవి. ఆయన విజయనగర సంస్థానాన్ని అలంకరించిన మదపుటేనుగుల్లో ఐరావతం. ఆయన సాక్షాత్తు నారాయణాంశంభూతుడు "యద్యద్విభూతిమత్ సత్త్వం శ్రీమదూర్జిత మేవవా! తత్తదేవావ గచ్ఛత్వం మమ తేజోంశ సంభవమ్" అనిగదా నారాయణుని సూక్తి. అస్తు

అయితే ఒక విషయం శ్రీదాసుగారి కళావైభవాన్ని వేనోళ్ళ చాటగలవారు దేశంలో చాలా మంది ఉన్నారు. వారు చాటుతున్నారు కూడా. ఆయన తత్త్వదృష్టిని మాత్రం పదిమందిలో ప్రచారం చేసే అవకాశం ఇప్పటికింకా కలగలేదు. దానికి కారణం అయన జీవితమంతా ధారపోసి రచించిన సర్వస్వాయమానమైన "జగజ్జ్యోతి" అను తత్త్వ గ్రంథము బహుళ ప్రచారమునందక పోవడమే. ఆ గ్రంథాన్ని ఆధారంగా చేసుకొని, శ్రీదాసుగారి కాత్త్వికదృష్టిని సారరూపంగా సంగ్రహంగా నిరూపించి నట్లయితే కొంతసేవ చేసినట్లవుతుందని నాకు సమాశ్వాసం కలిగింది. ఆ పనికి కొంత అర్హత కూడా ఉందనే నమ్మకమూ కుదిరింది కాబట్టే ఈ క్రింద మాటలను పొందుపరుస్తున్నాను.

"జగజ్జ్యోతి"ని కూలంకషంగా, సావధానంగా నిష్పక్షపాతంగా, సమరసభావనతో, సమన్వయ బుద్ధితో పరిశీలిస్తే శ్రీ నారాయణ దాసుని ఉపనిషత్తు ఏది?, అతని ఆంతర్యం ఏదో, తత్త్వచింతన యెట్టిదో, హృదయవైశాల్యమెంతో బోధపడుతుంది. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయగ్రంథాలు, ధర్మశాస్త్రాలు దర్శనాలు వీటన్నింటియొక్క పరిశీలన, వ్యాఖ్యానం, సారనిర్ణయం, నిర్మీకమైన సిద్ధాంతనిరూపణం, తదుపయుక్తాలైన శక్తియుక్తులు-ఇవన్నీ అడుగడుగునా జగజ్జ్యోతిలో ప్రత్యక్షమవుతూ శ్రీదాసుగారి సర్వతంత్రస్వాతంత్ర్యాన్ని, సారసంగ్రహనైపుణ్యాన్ని, సరసహృదయాన్ని, సమన్వయదృష్టిని, సకలలోక కళ్యాణపరాయణత్వాన్ని వేనోళ్ళ చాటుతూఉంటాయి. దాసు గారి ఆంతరంగికులు కూడ "ఇట్టి మహోత్తుంగగ్రంథాన్ని ఆయనఎప్పుడు రచించేరా!" అని ఆశ్చర్యపడుతూ ఉంటారు. ఇన్ని గ్రంథాలను ఎప్పుడు పరిశీలించారో, అంతటగంభీరమైన రచనను ఏయేసమయాలలో సాగించేవారో అదంతా ఆయనకే తెలియాలిగాని సామాన్యుల కర్థం కాదు. అయితే ప్రతిభావంతులకు సాధ్యంకాని దేమున్నది గనుక! ఆయన అఖండ ప్రతిభయే అన్నింటినీ సమకూర్చి పెట్టింది. మరొకవిషయం. శ్రీదాసుగారి కావ్యాలక్షణాలను, సమయాచారాలను "ఆపాతతః" అన్వయించేటప్పుడు, తత్త్వాన్ని గురించిన ఇంతటి తపన, మథనమూ ఆయన హృదంతరంలో ఉన్నట్టు ఎవరికీ గోచరించదు.

దాసుగారి జీవితమంతా సాగిన ఆ అన్వేషణ చివరకు "జగజ్జ్యోతి"గా పరిణమించి, లోకానికి శాశ్వతమైన "తత్త్వజ్జ్యోతి"యై రూపొందినది.

అయితే శ్రీదాసుగారు జగజ్జ్యోతిలో ప్రస్తరించిన సిద్ధాంతాలూ అసలు ఆంతర్యమున్ను భారత సంస్కృతికి, సంప్రదాయ ప్రవాహానికిన్ని సరికొత్త వేమీకాదు. పరంపరానుగతంగా వస్తూన్న ఆర్షతత్త్వ సారాన్నే ఆయన సరికొత్త మార్గంలో ప్రబోధించేరు. మార్గమే కొత్తది. విషయం సనాతనమైనదే. గమ్యమూ సనాతనమే. "పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ" "పరోపకారాయ సతాం విభూతయః" "త్యాగాయైకే అమృతత్వ మానశుః" "తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్య స్విద్ధనమ్" "ఏకం సద్విప్రా బహుధా వదంతి" "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః" మొదలయిన ఆర్షసూక్తి రత్నాలే బాగుగా సానపట్టబడి దుర్నిరీక్ష్యమైన కాంతి పుంజాలతో జగజ్జ్యోతిలో ప్రకాశిస్తున్నవి. ఇంకను ఒకే ఒక మాటలో ఈ గ్రంథంయొక్క సారాన్ని చెప్పాలంటే, "శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః। పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్" అన్న విశ్వతత్త్వ సూత్రముయొక్క మహామహా భాష్యమే యిది" అని చెప్పవచ్చు.

కాని ఒక విచిత్రం—శ్రీదాసుగారి పలుకు పలుగులా ఉంటుంది. ప్రతివచనులకు సూదిలా గుచ్చుకుంటుంది. కూళల గుండెల్లో గునపంలా దిగబడుతుంది. అది ఆయన స్వభావం. ఎవరేమి చేయగలరు? హరికథకు దిగి, గిరికథచెప్పిన వ్యక్తి! భోగలాలసులైన జమీందార్లకు వారి సమక్షంలోనే బూతుల పంచాంగం చెప్పిన జ్యోతిష్కుడు! నాట్యంచేస్తూ ఉండగా కాలిగజ్జెలు ఊడిపోతే, మదగజంవంటి మద్దెలవాని నెత్తిమీద కాలుపెట్టి మరల గజ్జె కట్టించుకున్న మనీషి. ఒక మహామనీషికి తన మంచి గంధపుచెక్క పాముకోడును లలాటం తపముగా అంటించి, "ఇది మైసూరు మహారాజు ఇచ్చిన బహుమానంరా" అని నిండు సభలో చెప్పిన వెంకి ఘటం! మహామహోపాధ్యాయులను "మామా" అని సంబోధించిన ధీరుడు! అట్టివ్యక్తి వాక్కు నిశిత తురధారగా ఉండకపోతే ఆశ్చర్యంగాని ఉంటే విశేషమేమిటి? వాక్కుకాదు మనకు కావలసింది. తాత్పర్యం—కవిహృదయమున్ను భావుక ప్రపంచానికి అత్యంతావశ్యకమైనట్టిది. దాసుగారి విషయంలో అవి ఎప్పుడున్ను అమృతసుందరాలే అవడంవల్ల ఆయనది అదొక విశిష్ట వ్యక్తిత్వంగా ఘంటాపథాంగా చెల్లిపోయింది "వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి లోకోత్తరాణాం చేతాంసి కోహి విజ్ఞాతుమర్హతి" అని భవభూతి మహాకవి ఇటువంటి వ్యక్తులను గురించే ఏనాడో "రిమార్కు" చేసినాడు నిజంగా మహాను భావులను వాఖ్యానించడం మహాకష్టం!

ఇంతకూ ఈప్రసంగం ఎందుకంటే- జగజ్జ్యోతిలో శ్రీదాసుగారు పూర్వమీ మాంసికులను, పశుహింసతో కూడిన యజ్ఞాలను, "కర్మణ్యేవాధికారస్తే" అన్న సిద్ధాంతాన్ని శతసహస్ర విధాల తిట్టిపోసినారు. దాని తాత్పర్యం "ఏవిధంగానైనా ప్రాణిహింస చేయకూడదు" అన్న ఆయన అభిసంధియే. ఈసందర్భంలో ఆయన కావించిన వైదిక వచన వ్యాఖ్యలు, సమన్వయాలు, పరిష్కార పద్ధతులు, విమర్శనా ధోరణులున్ను శబరస్వామి, పార్థసారథి మిశ్రులవంటివారు కూడ సందేహంలో పడవలసినంత పటిష్ఠంగా ఉన్నవి.

ప్రకృతిని ప్రసక్తంగా శ్రీదాసుగారు ఇతర దర్శనకారులను వైయాకరణులను గూడ, పడ తిట్టి ప్రక్కప్రక్కలనే కొంత కొంత భూమిస్తూ విమర్శలను సాగించినారు, ఇవన్నీ ప్రౌఢి వాదాల వంటివి. పటుత్వాన్ని, సాధ్యాన్ని, హేతువునూ పట్టుకుని నిరంతరం ప్రాకులాడే నైయాయికుల పని "జపం విడిచి లొట్టల్లోపడ్డట్టు" అయిందనీ, తక్కు, తర్క్, తిప్పు, కప్పు, అనుకుంటూ బాధపడే శుష్క వైయాకరణులకు నాదబ్రహ్మ స్వరూపమేమి తెలియుననీ, "యతో వాచో నివర్తంతే" "అప్రాప్య మనసాసహ" అనువచనాలతో పరబ్రహ్మయొక్క స్వరూపాన్ని శ్రుతిమాత్రే చెప్పడానికి భయపడుతూ ఉండగా, అల్పజ్ఞులగు ఆయా ప్రవక్తలు ప్రవర్తింప జేసిన పద్ధతులేమి చెప్పగలవని,—ఈమొదలైన భావాలను బయట పెట్టడానికి దాసుగారు కొంచెంఘాటయిన మాటల నుపయోగించారు గాని "సర్వాత్మనా" ఆయా మతాలనుగాని తత్ప్రవక్తలను గాని ద్వేషించడమే ఆయనఅభీష్టమని భావింపరాదు. ఒక్క విషయమును మాత్రమాయన వాచ్యంగా చాలాసార్లు నొక్కి నొక్కి చెప్పినాడు. "యజ్ఞయాగాదికర్మలు పశుహింసతో కూడినవగటచే సర్వథా పరిత్యాజ్యములు. పశుహింసను ప్రోత్సహించే కర్మలు గాని, వ్యాఖ్యానములుగాని, గ్రంథములు గాని నాకెంతమాత్రమును ఇష్టము. శ్రుతుల కట్టి కాఠిన్యమున్నదని వాదించేవారిని నేను "కీచు కీచు" మనిపించగలను. కలియుగంలో కర్మలు దంభానికి, హింసకు, వంచనకున్ను ఉపయోగిస్తున్నవిగాని, పరమార్థమునకు పరోపకారానికిని ఉపయోగించలేదు. కాబట్టి "పరోపకారమే" పరమార్థం. అహింసయే అత్యుత్తమసత్యం. సత్యమే సర్వకారకం. పరులనుసుఖపెట్టితాను సుఖపడుటయే జీవితలక్ష్యం. అదేపరమోపనిషత్తు. అదే నా ఉపనిషత్తు. అదే తత్త్వనిష్యందం." అని.

అయితే ఈతీరు నూటికి నూరుపాళ్లు వైదికులకు,-లేక-వైదికమ్మన్యులకు, అర్ధవైదికులకు, పావువైదికులకు, శూన్య శ్రోత్రియులకున్ను మిక్కిలి అసహ్యంగా కనిపించక తప్పదు. ప్రత్యక్షసత్యాన్ని కప్ప ప్రయత్నించే అట్టివారిని ఉడుకెత్తించుటకే శ్రీదాసుగారు "జగజ్జ్యోతి"ని రచించినారు. అందు చేతనే ఆయన ఇట్లనుకున్నారు:—"నాస్తికుడు, చార్వాకుడు, బౌద్ధుడు, చండాలుడని తిట్టివదిట్టనీ గాని, అప్రత్యక్షమగు స్వర్గనరకచింతచే వ్యర్థకాలక్షేపము చేయుటకన్న, తనతోడి సాటివారిని సుఖపెట్టి, తాసుఖపడుట కొరకు శక్తికొలది ప్రయత్నము చేయువారే నిక్కపు మనుష్యులని సిద్ధాంత పరచక తీరదు." (జగ-పుట-10)

మొత్తముపై శ్రీదాసుగారి తత్త్వచింతన అవైదికమయిపోదు. అవనకక్కరలేకూడ వందలు, వేలున్న వైదికమతాలని చలామణీ అవుతున్న వాటికు శ్రీదాసుగారి మతంకూడ అట్టిదే అవడంలో అభ్యంతర ముండకూడదు. ఉంటే శ్రీదాసుగారికి గాని, ఆయన "జగజ్జ్యోతి" కి గాని వచ్చే నష్టమూ లేదు. కానిండు. చివరకు వ్యక్తిగతంగా శ్రీదాసుగారిని గురించి నేను అనదలచుకొన్న మాటలివే: "శ్రీయుతులు దయానంద సరస్వతి, రామమోహనరాయి, కేశవచంద్రసేను, వీరేశలింగము పంతులు, రమణమహర్షి, మొదలయినవారి కోవకు శ్రీనారాయణదాసుగారు చెందుతారు. ఆయన తత్త్వచింతనమూ పైవారి తత్త్వచింతనమున్ను ఒకే మూలసూత్రంపై ఆధారపడి సాగినవి. హరికథా పితామహుడుగా అయిన ఎంత ఎత్తైన విగ్రహమో కాత్త్వికుడుగా కూడ అంత ఎత్తైన విగ్రహమే. ఈవిషయమింకా లోకానికి తెలియవలసి ఉన్నది. శ్రీదాసుగారి "జగజ్జ్యోతి" ఆ పనిని ధారాళంగా చేయగలదని నా నమ్మకం. తప్పకుండా శ్రీదాసుగారి పరోపకార తత్త్వం నలుమూలలా నేడు ప్రచారం కావాలని నా ఆకాంక్ష." ★

FOR BETTER YIELD

USE 'JAYALAKSHMI' BRAND BALANCED FERTILISER MIXTURES

SCIENTIFICALLY PREPARED FOR ALL CROPS

WELL APPRECIATED BY RYOTS OF ALL OVER ANDHRA

ALSO

FOR OPTIMUM MILK, HIGH EFFICIENCY AND MORE EGGS

"POSHANI" CATTIE & POULTRY FEEDS

EASY TO FEED AND LESS EXPENSIVE

ALSO

TO PROTECT YOUR CROPS FROM PESTS

"JAYALAKSHMI PESTICIDES"

Dealers : A. C C. Cement "EVEREST" Asbestos Cement

Sheets & British Paints

JAYALAKSHMI FERTILISERS,

Venkatarayapuram, TANUKU,

West Godavari District, Andhra Pradesh.

Phone : 77

Telegrams 'FERTILISER'

మార్గదర్శి - మహర్షిః

శ్రీ పిలల్లమఃట్టి వేంకటహనుమంతరావు

పుంభావ సరస్వతిః దాసుగారు

ఆంధ్రదేశాన దాసుగారంటే శ్రీమద్భాగవత ఆది భట్ల నారాయణదాసుగారే! దాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథకపితామహులు, కారణజన్ములు విద్వత్కవీంద్రులు. భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది, తమను దర్శించినవారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ అమేయంగా వాటిని కల్గించిన మహానుభావులు : మహోదారులు.

దాసుగారిది గంభీరమైన నిండైన విగ్రహం. మధ్యపాపిటతో జులపాలు సంస్కరించుకొని, పూలు ముడుచుకొని, మెలిపెట్టిన పెద్దపెద్ద మీసాలతో, వారి రూపాన్ని చూస్తూంటే పరాజాధిరాజో హుందాగా ఉన్నట్లు కన్పించేవారు. గాత్రపుష్టి గాత్ర సౌష్ఠవం, గంభీరకంఠస్వరం, సమున్నతవపుస్సు, విశాలనేత్రాలూ, మహాపురుష లక్షణాలు కొట్టవచ్చినట్లగుపించేవి వారిది విశిష్టవ్యక్తిత్వం! నిరంతర బ్రహ్మజిజ్ఞాసతో దాసుగారు జగదాకర్షకమూర్తులైన పుణ్యాత్ములు. సంగీతసాహిత్యకళాప్రపూర్ణులైన దాసుగారు పుంభావ సరస్వతులై ఒకనాటికాలాన ఆంధ్ర మహానుభావులను ఆనందాబ్ధినోలలాడించి నారదం చారిత్రక సత్యం వారు చరితార్థులన్నులై చారిత్రక మహాపురుషులైనారు.

నా అనుభూతిః

నేను చదువుకునే రోజులలో (1981) హైదరాబాదులో మహావైభవంతో జరుపుతూ ఉండే త్యాగరాజ మహోత్సవాల సందర్భాన తుల్జాభవనంలో దాసుగారిని ప్రథమతః చూచాను. వారుచేసిన "హనుమత్సందేశ" హరికథాగానాన్ని తనివి తీరా వినే అదృష్టం కల్గింది. ఆ సన్నివేశానికి నేను పులకిత గాత్రుణ్ణైనాను. ముగ్ధుడనై నాను. అప్పటికే వారు వృద్ధులు. వారిని భక్తులూ కార్యకర్తలూ అయిన ఇరువురూ ఇరుప్రక్కలా ఉండి నెమ్మదిగా నడిపించుకొని వేదిక మీదికి తీసికొని వచ్చారు. "వాతాపి గణపతిం భజే" అనే కీర్తనను కంఠమెత్తి వారాలపించేసరికి సభ మంత్ర ముగ్ధమైపోయింది. క్రమక్రమంగా దాసుగారు రసావిష్టులై కథాగానం చేస్తూఉంటే అంతటి వృద్ధమూర్తి భక్తి పారవశ్యంలో హనుమంతులే అయి నాట్యం చేయడం ఆశ్చర్యకరం. సముద్రలంఘన ఘట్టంలో వేదిక మీద దాసుగారు సోత్సాహులై యీ అంచునుంచి ఆ అంచుకి దూకే సరికి సభాసదులందరూ విస్తుపోయినారు. శ్రీదాసుగారి ఉపాసనాబలం అంతటిది. వారు కథాగానం చేస్తూంటే సంగీత సరస్వతీ, నృత్య సరస్వతీ, సాహిత్యసరస్వతీ ముమ్మూర్తులా సాక్షాత్కరించినట్లుండేది.

యక్షగాన గౌరవం :

ఆంధ్రసాహిత్యంలో యక్షగానానికి అనేక శతాబ్దాల కాలం పండితామోద ప్రశంసలు లభించలేదనే చెప్పాలి. నిజానికి యక్షగానం ఒక విశిష్ట ఆంధ్ర సాహిత్య ప్రక్రియ అయినప్పటికీ, అది చిరకాలం పల్లెవాసమేచేస్తూ మరుగునపడి అజ్ఞాతంగానే ఉండి

పోయింది. నాయకరాజుల కాలంలోనే యక్షగానానికి కొంత రాజపోషణమూ, ఆదరమూలభించినై. బహుళ ప్రజాదరం చూరగొన్న యక్షగానం విజయ రాఘవనాయకుని కాలానికి రాజాస్థాన గౌరవం సంపాదించుకో గల్గింది. అంతేకాదు. విజయరాఘవుడు స్వయంగా యక్షగాన నిర్మాతయై ప్రశస్తి కెక్కిన ప్రభువుకావడం ఆంధ్రుల అదృష్టం.

హరికథలు : మార్గదర్శిమహర్షి :

ఆటా, పాటా, మాటా చక్కని ప్రతిభగొన్న సాహిత్యరూపం యక్షగానం. శ్రీ దాసుగారు హరికథలను తెలుగునాట బహుళ ప్రచారంగావించిన కులపతులు. తాము రచించిన యక్షగానాలకు హరికథలనే నామమిచ్చి నూత్న తేజాన్ని, ఉత్తేజాన్ని, ఉత్కంఠమూ, ఉన్నతస్థానాన్ని మానవహృదయాలలో కల్పించి, ఐహిక ఆముష్మికాలకు ఒక సుందర మైన సేతుబంధనం నెరపిన వారు ధన్య జీవులు.

అంబరీష చరిత్రము జానకీశపథము రుక్మిణీకల్యాణము, మార్కండేయ చరిత్ర హరిశ్చంద్రోపాఖ్యానము-భీష్మచరిత్రము - ప్రహ్లాదచరిత్రము - గజేంద్ర మోక్షణము - సావిత్రీచరిత్రము-యజ్ఞరామాయణము మొదలైన హరికథలను రసవత్కావ్యాలుగా వెలయింపజేసిన శ్రీ దాసుగారు మార్గదర్శిమహర్షి. వీణామృదంగ, వాద్యములలో అశేష విశేష ప్రజ్ఞా ప్రాభవాలను చాటిన విద్వాంసులు. కనుకనే విజయనగర సంస్థాన సంగీత కళాశాలాకులపతులై శిష్యప్రశిష్య సంతానములో కీర్తి చంద్రికల్ని దశదిశలా ప్రసరింపజేసిన అపరకట రాజులై నారు.

పాఠ్యగ్రంథాలు: దాసుగారి ఆకాంక్ష

పద్యకావ్యములకు తెలుగున ఉన్నంత గౌరవము గీత బంధములకు లేక పోవడం ఈ శతాబ్దంలో కూడా మొన్న మొన్నటి దాకా మనం చూస్తూ ఉన్నటు వంటిదే. ఈనాటికీ పండితులు గీతాలకూ గేయాలకూ రెండవస్థానమే ఇస్తూ ఉండటం పరిపాటిగా వుంది. శ్రీదాసుగారు పాఠ్యగ్రంథములుగా పద్యకావ్యములనే గాక, వాటితో బాటు యక్షగానాల్ని కూడా విద్యార్థులకు నిర్ణయించి ఇయ్యవలెనని ఎంతగానో ఆశించారు. ఆశించడమే గాదు, పాఠ్యప్రణాళికలలో వాటిని నిబంధించ నందుకు వారు పొందిన ఆవేదన సహేతుకమైనదే. అని ఈ క్రిందిదాసుగారి వచనములు చూస్తే మనకే అనిపిస్తుంది. ఈనాటికీ యక్షగానాలు, పాఠ్యప్రణాళికల్లో ప్రవేశించనేలేదు. శ్రీదాసుగారిహృదయావేదనను చిత్తగించండి:

Shop Phone 31415 Res Phone 22618

THE HIND HARDWARE COMPANY,

DEALERS IN GENERAL HARDWARE MACHINERY,
ENGINEERING, CARPENTER'S TOOLS Etc. & SUPPLIERS

20; VENKATACHALA MUDALI STREET.
MADRAS-3

అంబురీష చరిత్రకు ఉపోద్ఘాతం వ్రాస్తూ ఇలా తమవాదాన్ని వెలిబుచ్చారు:

"ఆంధ్రభాషయందుఁ గేవల గద్య పద్యములే యిదివరకుఁ బఠింపబడుటకును యక్షగానము లుల్లం ఘింపఁ బడుటకుఁ గారణము గీతబంధ శబ్దమాత్ర ద్వేషమా? సంగీతకుదార ప్రాయులకు గాకున్న సహజ సుందర మృదుపద సందర్భముల తేనెలూరు వాంధ్ర యక్షగాన ప్రబంధము అథ్యాత్మరామా యణ మృత్యుంజయ విలాసములు, సంస్కృతమున గీత గోవింద శ్రీకృష్ణలీలా తరంగములును పాఠ శాలలకు వెలి కానేల? తత్పద పదార్థములు విద్యార్థులకుఁ జేదా? గద్యముకన్న ప ద్య ము, పద్యముకన్న గీతము రచించుటకును, తెలిసికొనుట కును, పఠించుటకు శ్రమకరము. నాట్య ధర్మముగ నభినయించుట, గీతము లోక ధర్మముగ నభినయిం చుట సాహిత్యముకాని యూరెటికి బంగరు దాని రంగువలె వ్యాఖ్యానము కాన్పించుచున్నది, కొంద అక్షరములలోనే వాని సుస్వరో చ్చారణముతోఁ బనిలేదని యనరాదు. మనసులో గొణుగుకొన వచ్చునుగాని పైకి జదువునపుడు నీటుగల దుస్తు లతో బయల్దేరినట్లు సుస్వరంబులఁ దమ కంఠముల నలంకరించు కొనుటకు విద్యార్థులు నోచుకోలేదా? కావున యక్షగానము లు కూడ వాగ్గేయకార శ్రేణీ తములైనచోఁ బాఠశాలల నంగీకరింప బడవలసినదే.

శ్రీ నారాయణదాసుగారు మహా వాగ్గేయ కారులు. వారు రచించిన హరికథలే వారి బహు ముఖ ప్రజ్ఞా పాండిత్యములను వేనోళ్ల చాటు తున్నాయి. దాసుగారి ఆకాంక్షను శిరసావహించి "పాఠనియమనాధికారులు" బడులలోఁ కళా శాలలోఁగూడ యక్షగానములు చదివింపింతురుగాక! విద్యాధికారులు దాసుగారి ఆశయాని కొకరూపా న్ని స్తారనీ ఆ విధంగా వారిని గౌరవిస్తారనీ ఆశిద్దాం.

దాసుగారి ప్రతిభ:

భావ, రాగ, తాళ జ్ఞానము పరిపుష్టము కావా లంటే దాసుగారి యక్షగానాల్ని అవశ్యం పఠిం చాలి. అనవరతం గానం చేయాలి. శ్రీవారి రచనా పాటవం సాటిలేనిది. నల్లేరు మీది బండినడకవలె దాసుగారి ప్రతిభ వారి హరికథల్లో పరవళ్లు తొక్కి పయనించింది. వాటిల్లో పాటలు, పద్యాలు, చదు వుతూవుంటే పాఠకుల హృదయాలు కూడ ఆ యా రసాల కనుగుణంగా స్పందించి తీరుతాయి. సీసార్థ ములు, కందార్థములు, మంజరులు, లయగ్రాహులు, ఉచ్యాశలు, మధ్యాక్కరలు, తరళములు, వో ట కములు, దుత్తకోకిలలు, కవిరాజ విరాజితములు, పంచచామరములు, తరువోజలు, ద్విపదలు, స్రగ్ధ రలు, మంగళమహాశ్రీ, ఇత్యాది చంధస్సుల ద్వారా శ్రీవారి హరికథలలో శారదాదేవి మనోజ్ఞంగా, నర్తము లిలింది. త్రస్య, చతురస్ర, మంజు, ఖండ, మిశ్రాలలో పదం పెట్టింది. పద్యాలనూ, గీతాలనూ ఆలపించింది. భక్తితో దండకాన్ని పఠించి ది. సంస్కారం నిమిత్తం సార్వకాలిక సత్యాల్ని ప్రబో ధించింది. వివిధ ఫణితులలో రాగాలాపం చేసింది. సుమనస్సులరంజిల చేసింది. మనీషుల మనసుల నాకర్షించింది. ఒకటని ఏమిటి? ఎల్లరను ఎల్లవిధ ములా ఉల్లములు వల్లవింప చేయజాలిన శ్రీ దాసు గారి వాణి జగద్వంద్యము, సంస్తుత్యము.

దాసుగారి హరికథలు : కావ్యగౌరవం

"గజేంద్ర మోక్షణము" లో, సరస్సులోవల వెయ్యి సంవత్సరములు కరి, మకరులకు ఘటిల్లిన పోరును వర్ణించిన ఘట్టము చిత్తగింపుడు! కళ్లకు

కట్టించు నేర్పుగల కవి కేవల పదముల కూర్పుతో ఎట్లా చమత్కరిస్తాడో ఈ క్రింది ఉదాహరణమువల్ల స్పష్టమవుతున్నది.

"కరియు మకరియును గరకరి
బెరయుచుఁ జరిపిరపుడు ఘోరాజిన్
పరి బలముల రాతిరిపవలనకను
దిరముగ లిరువురు నోజన్.
కరిమకరి దిగుచు దరికి మకరియును
గరిని దిగుచు లోపలికిన్
దిర దిర దిరుగుచు బిర బిర
వెడయుచు నరివల గలయుచు నలుకన్.

ఈ తరంగిణి భైరవి రాగములో పాడినప్పుడు దాని సొగసు కనబడుతుంది. కేవల పాండిత్యము మరింత అందాన్ని గూర్చుంది.

ఈ క్రింది పాదాలలో చిత్రణము వల్ల ఆ దురమెంత ఘోరమైనదో భయంకర మైనదో వ్యక్తమయ్యే విధం తిలకించండి.

ధరాధరమువలె శరీరము మెరయ గరాగరిగ జల
చరేంద్రు తనువును గరంబున బెనచి విరాన విసరగ
గరేణువులయ్యరే ఝళిఝళిరేయనగ॥దుర మొరసించె॥
పదపడి రావుపు ఘానువ్రపట్టిన పగిదిని పూర్వాపా
తముల్ ముదయుతమైయా। మకరియు బట్టిన
మదకరి తనపాదముల్ కుదురుగ దీయుచు। గదసి
తటాలున హృదయము భేదిల రథముల వేయగ।
వడలక వాక్పర మదరుచు దొండము గరసి గోర।
నడిమిజీగ బెదిరి ఘోర ॥దుర॥

కుటిల దంష్ట్రిల బెను—కుంతములవలెను-గ్రుచ్చినీట
నదుమనుబటు నఖముఖముల-బరవగునెమ్మేల-వగకు
జొన్పుచు జిగుమను నిటునటు దిరుగుచు - జటపట
రవముల-బటుతిమి రుధిరము నటుపొడియైచెడ-
జటుగిరులవలె స్ఫుటతర తనువుల బెటలి రుధిర —
మటుల రుధుల-పటలి వెడలి ॥దుర॥

విద్వత్కవీంద్రులు అయిన శ్రీదాసుగారు మల్ల యుద్ధ కళాప్రవీణు లనడానికి వేరే నిదర్శనము కావలెనా? రసస్యందియైన దాసు రచనం పాఠ్య క్రమంలో ఉండ దగ్గ గౌరవం కలది.

"జానకీ శపథ" కథాగానములో కరిగించిపోసిన కారుణ్యానికి రాముడి విరహం వినుటప తగ్గది :—
"అయ్యో జీవేశ్వరీ-యింతయ్యెనా మనబ్రతుకు."
"ఎయ్యెడనుంటివో—ఏమనుకుంటివో"
"అరయగ మనలోకము జన్మావధిగా జేసెనా"
"పరమప వనీ మనకిటువ్రాసెనాకొయ్య కయ్య
మయ్యో॥"
"నిండు గర్భిణివి నిన్ను నేగ విడువవలెనా"
వెండియు మన యాస లెల్ల బెరిగి పదట గలసెనా'

With Best Compliments of

Phone No. 771 Estd 1955

THE CITY PAPER HOUSE

Prop. K. S. NARAYANA

Paper, Inks, Stationery & Account Books Manufacturer

52 Main Road, GUNTUR-1.

పాటలోనే గాక పద్యంలోకూడా పరిదెవసము ఎలా చిత్రించారో చూడండి,

చెలులకు నను జూపి చిరునవ్వునం దలయూచి
గర్వించెద వొక్కమారు
నిరుపమ సుందర నిఖిల జగద్వీర యోనాథయని
పిల్తువొక్కమారు
ప్రాణనాయక నిన్ను బాసినఋణమైనయుగమని
చెప్పెద వొక్కమారు
ఎడద లొక్కటిగదా యొడలువేరేల నోయంచు
గౌగిలిం తొక్కమారు
సర్వసద్గుణ పుంజమా చక్కదనము
ప్రోవ నాపూర్వపుణ్య స్వరూపమా మ
దీయ హృద్దీపమా యౌవిదేహ తనయ
వాడు జీవంబ సీత నిన్నాపి నాన.

ఇది సహృదయ హృదయ ద్రావకంగా ఉంది !

"అంబరీష చరిత్రము"లో దుర్వాస మహర్షి అంబరీషుని పైన కృద్ధుడై జటను సమగ్రంగా తెగ తీసి వేసినప్పుడు వెలువడిన ఘోర శక్తి వర్ణించిన దాసుగారి ధిషణాశక్తి. వర్ణనా ప్రాగల్భ్యము, పరాకోటికి చెందింది, ఈ క్రింది పాదాలు పరికించండి. ఎంతటి సమాసరచనా బంధురమై భీతిని కల్గింపజాలి ఉన్నదో—

అభ్రం లిహోద గ్ర విభ్రమాభ్ర భ్రమ
కృన్నీల దీర్ఘ శరీర మమురఁ
బ్రళయ కాలానల ప్రభను జక్రీకృతే
క్షణముల రౌద్ర మత్కయముగాగఁ
బై్రలోక్యకబళనోత్సాహ సూచక ఘన
వక్త్రత్రయోగ్రత వాసికెక్క
బర్బుబర్బుర కేళ పాళారుణ ప్రభ
కాల సంధ్యారాగ కాంతిదనర

గ్రక్కచ కఠిన కరాళ దంష్ట్రలు పెలుంగ
బదయు గోద్ధూతపాంసువుల్చదలుగప్ప
నేల బదముల నించిని నిడ్డతల
నత్తికొనివచ్చి గృత్తి కామిత్తి పగిది "

మహా కవులయిన శ్రీదాసుగారిది వర్ణవాక్కు రసాభ్యుచితమైన పదజాలము దానంతటది కాని దివ్య లేఖనినుంచి జాలువారడం చూసి అబ్బురం పడని పండితుడుండడు.

పతిత సంహోద్ధారకులు :

కలికాల వళంచేత న్యాయవాదులు, విద్వాంసులు. ఉద్యోగిగణము, పీఠాధికారి బలము, అధికారబలము "ఇప్పుడవనియందు సకలజన మాత్రధారులై సాగుచుంద్రు మారికిన్వలె వీరికి మనుజులెల్ల ఒడకు చుంద్రు."

ఈ దురవస్థను శ్రీదాసుగారు తమ కాలమునకి సంఘములో చూడగల్గినారు. మరణమంటూ లేకపోతే చేసేపాపాలకు అడ్డంటూ వుండదని చెబుతూ వారు పొందిన అనుభూతిని ఎలా వెలిబుచ్చారో ఈక్రింది పాట తెలుపుతుంది.

మరణభయమే లేకపోయిన
దురితముల కడుండునా॥?
ధరణియందన్యాయవాదుల
ధనములకు నొడ్డుండునా?
దొరలై దబ్బరలం గత్తుల
కొరలై దుంచి బీదల మెడల
కురులై పలుకిత సేతల
మరలై కుతింభరులే నరులకు ॥మ॥
రోగభయమే లేకపోయిన
భోగముల హద్దుండునా?

రేగిచెనటులు చేయజాలిన
నేగులకు బద్దుండినా?
ఓగులుగా బెడిదపుమాయల - పోగులుగా
గల్లలువారెడు
వాగులుగానిరతంబవనికి - ప్రేగులుగా తెలగుకు
యుద్యోగులకు ॥మ॥

మానవుడు దుష్టుడై సంఘద్రోహియై తోటివాళ్లను చెండుకుతినేకన్న మరణించడమే మేలు. మరణ మంటూ ఒకదాన్ని వీర్పరచి భగవానుడు శిష్టరక్షణము సల్పుతూ ఉండడం జగచ్ఛ్రేయోదాయకంగా వుంది గదా! దీన్నే దాసుగారు పలికించారు,

జ్యోతిర్గమయః

మానవుడు ఆత్మప్రబోధం లేక అజ్ఞుడై, పతితుడై పోతున్నాడు. ఆధ్యాత్మకజిజ్ఞాస లౌకికాయత్తజీవనులైన నేటి భారతీయులకు అత్యావశ్యకం! ఇది లేక మూర్ఖుడు, కామసుడు, దురహంకారి, అయి మోహాలోకములతో విట్టల్లాడుతూ ఉన్నాడు. దారంతెగిన గాలిపటంలా కొట్టుమిట్టాడుతున్నాడు.

ఈ యాధార్థ్యాన్ని తిలకించిన భక్తాగ్రగణ్యులైన శ్రీ దాసుగారు కర్మసాక్షి గూర్చి ఒక శతకము చెబుతూ పల్కిన పద్యం పరికింపదగ్గది :—

"ఎండను చూడలేని గుడ్లగూబలవలె బ్రతుకుతూ ఉన్న అజ్ఞులు" తమస్సును పోకార్చుకో నిమిత్తం నిత్యమూ ఆదిత్యహృదయము (రామాయణాంతర్గతం) పఠింతురు గాక!

అజ్ఞాన తిమిరమును అపనయింపజాలు దాసుగారి సూర్యనారాయణ శతకము ప్రతి మానవుడూ పఠించి తీరవలసిన కావ్యం.

ఈక్రింది పద్యంలోని శాశ్వత సత్యాన్ని తిలకించండి

"ధనమూ రాదు, దురాశపోదు,
పరతత్త్వజ్ఞానమూ లేదు యీ
వనమూ నిత్యము కాదు;
వార్ధకమున న్వామూఁటియూ లేదు; జీ
వనమాయెన్నగ కాదు
దుఃఖములకుంబల్మాటుల్గావున!
న్నిను నే గొల్తునికేలవాడు;
దయగన్మీ సూర్యనారాయణా!"

"తమోఘ్నాయ హిమఘ్నాయ
శత్రుఘ్నాయామితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ
జ్యోతిషాం పతయేనమః!

సూర్యతేజోసన్నిభాలైన శ్రీ దాసుగారి కృతులను పఠించి గానం చేసి బోధించి పారాయణం చేసి అమరాస్యులైన ఆంధ్ర మహాజనులు అందరూ తరింతురు గావుత! అప్పుడే అమరానందచక్రంలోని దాసుగారి కేలూతోపయనింపగల్గి సార్థకజన్ములు కాగల్గుదురు; పుణ్యశీలురూ, ఉత్తమశ్లోకులూ కాగల్గుదురు.

మరపురాని మనీషి

— శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతార్

ప్రపంచంలో ప్రసిద్ధులు పలువురు పలువిధములుగ నుందురు గాని వెక్కు-ప్రతిభ లొక్క-చోగలవారు మిక్కిలియరుదు. అట్టి బహుముఖ ప్రజ్ఞా ధురీణు లలో అవతారమూర్తి, ఆంధ్రవిద్వజ్జ్యోతి "హరికథా పితామహ" శ్రీ మదజ్జాడాదిభట్ల కులశేఖరులగు నారాయణదాసవర్యులొకరు. ఆ మహనీయు డాంధ్రజనుల యదృష్టముగ నిప్పటికి నూరేండ్ల క్రితం పార్వతీపుర ప్రాగ్దిశంగల సువర్ణముఖి నదీ తీరస్థ జనపదమజ్జాడయను బ్రాహ్మణాగ్రహారమున నవతరించెను. అతడొక కారణజన్ముడు. అనన్య ప్రతిభాశాలి. అయన గూర్చి నే వ్రాయబూనటం పాలసముద్రాన్ని నాల్కతో చప్పరిస్తూ బ్రాగు డామని యతిశయించు పిల్లిపోల్కియే యగును. "నీటిబొలది తామర" "బుద్ధిబొలది పరిశ్రమ" యను బుధోక్తి ననుసరించి వారిష్టు నాకుగల శక్తిని వెల్లడించుకొనవెంచి యిటు వ్రాయబూనితిని. అదియుగాక, నాదొక భాగ్యము గూడ గలదు. 1948 లో "భట్లమకుటూరు" గ్రామమున ఎనుబది వత్సరములు సమీపించిన ఆ పుంభావ సరస్వతిని, ఆ సాహితీచతుర్ముఖుని ఆ నాట్యకళా పరమేశ్వరుని దర్శించి పాదసేవనమొనర్చి వారివలన "రుక్మిణీ కల్యాణ" కథాగానమునువిని వారియెదుట సీతా కల్యాణ కథను గానమొనర్చి వారియాశీస్సు లంద గర్గితిని. అంతకు పూర్వమే శిరోధార్యములగు వారి రచనలు శ్రీయుతులు వెంకట సుబ్బయ్యపంతులుగారి వద్ద వల్లించియున్న నే నా నాటినుండియు ఆ దివ్య మూర్తిని నా హృదయారామమున విల్పుకొని ధ్యానించుచూ మధుర మంజుల మనోజ్ఞసుందరము లగు వారి యతగానముల మిక్కిలి ప్రచారము సేయుచు కాలము పుచ్చుచుంటిని. శ్రీదాసుగారా నాడన్న ఒకమాట నాతో నిప్పట్కి ధ్వనించు చున్నది. "ఒకే! ఆట పాట మాట తూకంగా వుండాలిరా! తూకం తూకం" అనినొక్కి చెప్పారు. ఆ నాడా పుణ్యమూర్తితో వాకుగలిగిన సన్నివేశమే నేనిట్లుజీవించుట కాధారమైనది. మఱియు నే గానమొనరించు "యథార్థరామా యణగ్రంథ" మంతకు పూర్వమే (విజయవాడలో) శ్రీ దాసుగారి పావన హస్తదత్తముగ వాకు ప్రాప్తించినదే. వారి దర్శన, స్పర్శనము లమృత తుల్యములు. వారి జీవిత విశేషములు చదువు చున్నను వినుచున్నను యతడొక యపూర్వవ్యక్తిగా తోచు టాశ్చర్యముగాదు. ఆయన నాల్గవయేటనే పోతన భాగవత మనర్గళముగా చదివినట్లు గలదు. మఱియు వారు రచించిన "వేల్పువంద" లో

"అయిదేండ్ల బిడుతడవై యున్న మొదలు న
న్నోరి చదువులెల్ల దారసిల్లె"

అనియూ ఆ క్రింద పద్దెనుందే

"ఆఱవయేట నిన్నరయు వెరవుదెల్పి
వైచిరి కన్నవా రోచవాకు

నా నాటినుండి నే నాడుచు కాడుచుం
నీ పేరు చాటుచుంటి నలుకొనల"

అని వ్రాసుకున్నారు. యిలాగే యతనికి ఈత, కుస్తీ, సాము, గరిడీలు కూడ కాల్గనుననే చేకూరినవట. "ప్రవేదిరే ప్రాక్తన జన్మవిద్యాః" అను కాళిదాసోక్తి "యీ దాసునందే సార్థక మైనదా" యనిపించును. తన యిరువది నాల్గవ వత్సరమున విశాఖలో F. A. పూర్తిచేయువరకు తప్ప, మిగతా కాలికిగల సంగీత సాహిత్య నృత్య వీణావాదనాది ప్రజ్ఞలన్నియూ స్వయంకృతి జని తములేననియు తెలియుచున్నది. అయితే హిందీ మాట్లాడుటందు వారికిలోగడే చతురత గల్గి యుండియు 1901 లో నొక మౌల్వీ సాయమున ఉర్దు,పార్శి,యరబ్బి భాషల వ్యాకరణము మాత్రము వేర్చుకొనెనట. "షకసంథాగ్రాహిత్వ" మాతని కాజన్మఫలం. అట్టి వారికి గురువులు నామమాత్రులే గదా? అన్నిటికన్న నీ మహాసీయుని జీవితం "సంగీత సాహిత్య నృత్య త్రివేణీతీర్థమై కలిమాన వులపాలి కల్పతరువై విలసిల్లినది. అమరమునియైన నారదునాటినుండియూ నావిర్భవమై యిప్పటికి నామమాత్రముగ నిలచియున్న "యాధ్యాత్మిక లలితకళా సందేశ" మనదగు నీ "శౌర్యత్రిక" విధానమునకు రూపురేఖలుదిద్ది యుద్ధరించిన బుధి శ్రేష్ఠులు దాసుగారు. అట్టి మహాశక్తి అయనకు (అనవరత సూర్యదేవకారాధనా పారీణయైన) మాతృమూర్తి కటాక్షమున ప్రాప్తించినదట. ఆత డాంగ్ల విద్యాకోవిదు డయ్యునూ రాజకీయో ద్యోగ వాంఛితుడుగాక స్వేచ్ఛాజీవితమును గోరు కొన్నట్లు మనకు ద్యోతకమగును.

పొందుగ విన్ను కాడట
కుందప్ప మతెట్టివృత్తి గొల్పింపకు న
న్నుందయతో నారాయణ!
కందళికానంద మూలకంద ముకుందా!

బరం పురమునఁ బేరెన్నికఁగన్న న్యాయవాది యగు శ్రీ జయంతి కామేశము పంతులు గారిని గూర్చి వ్రాసిన పద్యములు.

"పొడ వారడుగులు మేల్మి ప
సిడి మేను వెదండ లొమ్మి చిక్కని నడుమున్
జడుపెఱుఁగని వాల్జూపులు
కడపుట్టులు మా జయంతి కామేశునకున్"

తనవెను దోసిలి తోడన్
వెను జూడక పంచివెట్టి వేసారులు కో
రిన వారికెల్ల రూకలు
కనలేమెన మా జయంతి కామేశునకున్

అనియొకచో నాతడు వ్రాసుకొనుటయే గాక దేవునిటు లాజ్ఞాపించెను.

మచ్చిక నన్నునీ ముచ్చట ల్జాటనీ
లేకున్నమనికి జాలింపనిమ్ము.

అని భగవంతుని వేడుచూ భాగవతశ్రేష్ఠుడై జన్మసాఫల్య మొనరించు కున్నారు.

కనుకనే " కింకపీంద్రఘటావఁచానను " లన దగిన తిరుపతి వేంకటేశ్వర కవితల్లజులు ప్రహ్లాద నారద పరాశర పుండరీకాది భాగవతులలో చేర్చ దగిన వ్యక్తి నారాయణదాసుడని "కళాప్రపూర్ణ" బిరుదమునకు తగిన యాతడు కూడ యా ధీశాలియే నని నగ్నసత్యము నుడివిరి.

శ్రీ దాసుగారు రాగముతానము పల్లవి పాడుట యేగాక సంగీత సాహిత్య నృత్యాదులలో నపూర్వ ప్రజ్ఞ వెలయించి అష్టావధాన మొనరించుట శ్రీ విజయనగర సంస్థాన గజపతులు గ్రహించి వీరిని తమ సంగీత కళాశాలకు ప్రధానాచార్యునిగ గోరు కొనిరి. ఆ పదవిని శ్రీ దాసుగారేకదీక్షగా గౌరవ ప్రదముగ పదిహేడు దశాబ్దములు నిర్వహించిరి. వారిశిష్యులాంధ్ర గాయక మహోదాత్తులు లుగకూడ నుండి నొకపుడు మెప్పు వడసిరి వారొక మారు కుటుంబముతో కాశీయాత్రచేసి వస్తూ కలకత్తాలో కథాగాన మొనరింప వలసివచ్చుట ఆ నాటి సభకు విశ్వకవి రవీంద్రుడు వచ్చుట జరిగినదట. ఇక దేవీకటాక్షము పొందిన దాసుగారు సరస్వతీ లాస్యం వలె తనకుగల బహుభాషా చతురత చాటి సదస్యుల మన్నన లందుటయేగాక రవికవి ప్రశంసా ప్రసూనములనుకూడ నందగలిగెనట. ఇది యాంధ్రులకెంత అతిశయకారణం? అందుకే యొక మహాకవి విజయనగరమును వర్ణించుచూ

"వేయుకిమించుచేయి కను
వేదురు రూపు అజాడదాసు నా
రాయణు వైడిగట్టియల
రవ్వదుమారము రేపెనెద్ది?"

అనిరి. మటియొక కవివరుని హృద్యపద్యము కూడ నొకటి నిట స్మరణకు వచ్చుచున్నది.

ఉ॥ సాహసవాక్కుతో భరతశాస్త్ర
తరంగ మృదంగ వాహినీ
మోహిని కుల్కుతో భువన
మోహనమూ ర్తి చలో క్తి గాన స
న్నాహముతో ధనంధన
ఘనంఘన నిస్వన కింకిణీ కళా
వ్యూహముతో సభాజగతి
నూపిన ధట్టుడు ఆదిభట్టురా!

ఇలా శ్రీవారిగూర్చి పలుకవుల భావములు చదువుచున్నకొలది వారి రచనలు వల్లించుచున్న కొలదీ శ్రీమాన్ దీక్షితదాస వర్యులవంటి వారా యన చరిత్రగానమొనరింప విన్నకొలదీ వాలో దాసుగారిపట్ల భక్తి భావావేశము వెల్లివిరిసి నేనునూ అంజలి ఘటించి యొకపుడిటు వ్రాసు కొంటిని.

నీ గంభీర గళంబు నీ సొగసు
వాణిన్ బోలు నీ వాగ్ధురిన్
నీ గానామృతవృష్టి నీ రచన
నీ నృత్యంబు నీ తీవి నీ
భోగంబున్ సరిపోల్చువ్యక్తు లెవరీ
భూమండలిన్ కీ ర్తి మూ
ర్తి! గైకొమ్మివె మన్నము
ళ్కృతములన్ శ్రీ యాదిభట్టాన్వయా!

దాసుగారి రచన లెవరెంత శ్రద్ధగలిగి చదివిన వారికట్టి యానందవ న గూర్చును పండిత పామర రంజ నమ్ తై వారి గ్రంథము లు చిరస్థాయిగా నిలువగల శైలియందున్నవి. పూర్వకవు లందరూ పూజనీయులేగాని "గో స్తనీపాకము" గ కృతుల్లిన జయదేవ పోతనలను ప్రత్యేకముగ నుతింతునని వారొకచో దెల్పిరి. అట్లే వారి ననుసరించిరికూడ. దాసుగారి సాముద్రిక రూప సౌందర్య విలాసము లనుబట్టిజూడ సీతాస్వయంవర సభలో "కన్నవార లెంత ధన్యులో" యని వారు రాముని వర్ణించిన తీరు "బిరుసు నీలంపు టుంగరములవలె ముంగురులు పెన్నొసటిపై గునిసియాడ" అని సావిత్రీ చరిత్రలో సత్యవంతుని నుతించిన విధము, మఱికొన్ని ఘట్టములలో సౌందర్య వర్ణనలు చేసిన సందర్భము చూడ తనగూర్చి తానేయిటు దాసుగారు వ్రాసుకున్నా రాయనిపింపక తప్పదు. శూర్పణఖ రాముని "ఆ నెరు లా వీను లా నుదు రా బొమ లా చూపు లా చెక్కు" లు అని వర్ణన సేయునపు డాయంద మంతయూ దానుగారి సొమ్మేయనిపించును. వారే మనకట ప్రత్యక్షమగుదురు. వారి కథా గాన మాలించు నపుడు నాకు గల్గిన యనుభూతి యొక నాడిట్టి గేయరూపము దాల్చినది.

హరికథా పితామహా ఆదిభట్లాన్వయా
సరిగమా నుతులగొను సంగీత రసమయా
వరమృదుల బహుభాష భాగవత శుభవేష
చిరత రాద్భుతభాస శ్రీ నారాయణ దాస

గంభీరమైన నీ శంభోరవంబులో
అంభోధులరచెరా అందాల నరవరా
సంభావ్యమైన నీ సర్వశక్తులకు
కుంభినీశులె మెచ్చి కొలిచి సిరులిచ్చెరా
నీ గజ్జెకదలింపు నీ బొజ్జ కుదిలింపు
నీ గాన మాధురి నీ సుధాపారుని
నూగించె మల్లూత లుర్వీపై బెళ్కురను
సాగించె నెదిరిపై క్షేత్ర యాత్రలను.

నీవు పెట్టిన భిక్ష నిజము మాకగు రక్ష
భావమున నిను నిల్పి బాడుచే మా దీక్ష
దీవించి పోవయ్య దివినుండి దగివచ్చి
నీ వారమెగదా నిజము మరువకుమయ్య.

పురుష మోహనాకారుడగు నాతని నేనెత వర్ణించిననేమి నింక నెవియో మంచిగుణ ములాతని కడ మించియె యుండును. కథలలోని పాత్ర లన్నియూ తానై కమనీయ కళాద్యుతు లీనునట్లై ఆడిపాడిన ఆనందమూర్తి యతడు. పంచమ ఖ

With Best Compliments of :

Phone No 1531.

THE CITY FINE BINDING WORKS,

PAPER, STATIONERY, PRINTING INKS, STRAW BOARDS AND ACCOUNT BOOKS MANUFACTURERS

Proprietor :
P. S. NARAYANA

166 Main Road,
GUNTUR.

కాళమును ప్రదర్శించి "పంచముఖేశ్వరు" డని "లయబ్రహ్మ" యని నుతులందెను. కళ్లకు గంతలు గట్టి గాఢాంధకారంలో నిలబెడితే పదికైక్కనాతెల్ప గలవిద్యను వివరించు "దిక్సూచి" యను గ్రంథాన్ని వ్రాశారటాయన. కారకుడనే బ్రాహ్మణుని గాథ సంస్కృతంలో రచించి జర్మనీ పండితుల ప్రశంస లందిరి. వారికి శ్రీ శంకరాచార్యులయందు మిక్కిలి భక్తిభావ ముండుటచే "వేల్పుమాట" యను భగవద్గీతానువాద గ్రంథమును "మొక్కుబడి" యను ఋగ్వేద మంత్రానువాదమును శంకరులకే అంకిత మొనరించిరి. హరికథలలో విజృంభించి గానమొన రించుట, వయారముగ నృత్యము సేయుట తేనె చిలుకులవంటి తేట తెలుగు పలుకులాడుట ఆయన కెంతో ప్రీతియట అందుకే

గొంతెత్తి యందముల్ గురిపింప నేరని
మోట యదిమె దవడ పాటకాడు
మువ్వడి యొయ్యారముగ గుల్కనేరని
దేబకక్కుర్తి తై తెక్కలాడు
తేట తెలుగున మంచి తెలుగల్ల జెల్లని
కట్టడి కలగూరగంప బన్ను.

అని విమర్శించారు. "అచ్చు చవక యొ మూఢులు మెచ్చుటయ్యె నహహా యెందుకు కవు లైరి యీధునికులు" అని కూడ కొన్ని గ్రంథ ముల గూర్చి బాధపడిరి. "సావిత్రీ చరిత్ర" ప్రతి కీర్తన యుదాహరణనిదర్శనముగ చివరకు రాగము జతపరచుట "జానకీశపథ" మున కీర్తనలకు మేళ కర్త రాగములన్నియు స్వనిదర్శనముగ నిమి డించుట, లలితపద ప్రయోగమున గీర్వాణ భాషన్ "హరికథామృతము" ను సృజించుట. మొదలగు అతీంద్రియ ప్రభావ ప్రశస్తులుగల దానుగారికి దానుగారే సాటి. గజ్జెకట్టక కట్టెవలెనిలచి కథ చెప్పు దాసు నాయన గర్హించారు. "నృత్యము నూరేళ్లాయుష్య" మనియు "నర్తనం భవకర్తన" మనియూకూడ వారు పలికెడు వారట. వారు రచించిన ప్రతిగ్రంథ మొక యమృతభాండమే యను నట్లు ప్రతి పద రసోదయమై యొప్పుచుండును. వేఱుప్రతుల చొప్పున మూడుమారు లచ్చువడి విశ్వ విద్యాలయ పాఠ్యగ్రంథముగ గౌరవమందియున్న "కాటసారి" యను శ్లేష గ్రంథ మొక రత్నతోరణ ముగ రాశిలు చున్నది. అందు వర్షాన్ని వర్ణిస్తున్న 168 వ పద్యంలో

మింటికి న్మంటికి తరచు మీరవాన
ధారలను తీగలబిగించి యూరవ వడి
వీణ వాయించు నెరజాణ గాణమాడ్క
నందముల గుప్పిగాలి పాడం దొడంగె.

అని వ్రాస్తారు. ముఖ్యముగ వారి యతుగాన రచనలలో నుపమానోప మేయములతో లోకోక్తి ఛలోక్తులతో సుదీర్ఘ వచనము లెన్నియో పొందు పరచి హరిదాసులకు ప్రపంచజ్ఞానము ప్రసాదించిరి. శ్లేష పదప్రయోగములుకూడ పెక్కుచోట్లకోకొల్ల లుగ వ్రాసిచూపిరి. ఒక మహాకవి యెదుట ప్రసంగ వశమున నొకచో—

ఎదిరి పట్టున్ జేరుచెట్టు నాకోడి
పదను కొలంది నావాల్జూపువాడి

అని ద్విపదలో ద్వ్యర్థిగా జాను తెలుగులో అంత్యనియమప్రాసతో వారు పలికిరట. ప్రతి రంగములోనూ నిట్టి యద్వితీయ ప్రతిభ కారికిగలి గెడిదని పెద్దలందురు. తన కరువది యేండ్లు దాటిన పిదప విజయనగర ప్రభువుల కోరికపై "అమరకవి" యనదగిన "ఉమర్‌కవి" "రుబాయతుల" కు అనేక భాషానువాద పూర్వక విలక్షణ గ్రంథము

నొక కావ్యమును సృజించెను. కావ్యికవేత్త యయిన శ్రీ నాదాక్ష్ణప్ప పండితుని ప్రశంసాయుత పరిచయ వాక్య మద్దానికి లభించినది. ఇట్టి గ్రంథ మాంధ్ర మున లేదనియె పలువురు పండితులనిరి. ప్రాక్ప శ్చిమ ఖండములం దనుపమ కవితాశక్తిని ప్రదర్శిం చిన షేక్సుపియర్ కాళిదాసుల చమత్కృతులనేర్పి తెలుగునేత నొనర్చిన శ్రీ దాసుగారి "నవరస తరం గిణి" యూ నాంధ్రజనుల కమర భూజమువంటిది. మఱియు వారి కూలంకష విజ్ఞానమునకు నిదర్శన మనదగు "జగజ్జ్యోతి" (యిప్పటికి రెండు భాగ ములుమాత్ర మచ్చయినవి) ఆ అష్టాదశపురాణసార సంగ్రహ మొక సుధాస్రవంతి యనక తప్పదు. అంతియెగాక "లలితాసహస్రం" సంస్కృతమున "తర్కసంగ్రహం" "దశవిధరాగనవతికుసుమ మంజరి" యను సంగీత గ్రంథమును "పురుషార్థ సాధక" మను మరొకటియు "రామచంద్ర శతకం" కాశీశతకమను రచనలు యింకను "మన్కిమిన్కి" యను వాయుస్తోత్ర గ్రంథము "శుద్ధాంధ్ర నిఘంటువు" యింకను అముద్రితములైన పెక్కు గ్రంథములు వారు రచించియుండిరి. ఆ దివ్యపురు షుని అడుగుజాడలనుబట్టి మా హరిదాస లోక మేమాత్ర మనుగమించినను ఆదర్శవంతులై వారు తరించి యితరులను తరింపజేయగల్గుదుము. భాగ వత శబ్దమును గౌరవించిన వా.మగుమము. అణు వులో పరమాణువుగ జీవులలో నుత్కృష్టజీవియై దృశ్యమానమైన యీ జగత్తున నుద్భవించిన కాట సారియై తన జీవితాన్నే గాన ఘూర్ణితమగు కోనగా చేసుకొని తనమాట వేల్పుమాటగ తన నడక నవరసతరంగిణిగ తన పాట వేదాలపాటగ తన కవిత యమరకవితగ, జాతిమానవులకు వెల్గు జూపు జగజ్జ్యోతిగ తారకమంత్రముగ తపశ్శాలిగ వేదపారాయణుడైన నారాయణుగ తరించిన ఆయన ధన్యజీవి. మరుపురాని మనీషి. ఆ య ర మూర్తి కిదే నా హృదయ సుమాంజలి.

★

మైసూరు రాజదంపతులు "పాడు" మన దాసుగా రాశువుగ రచించి పాడిన శ్లోక పద్యములు.

"వాణీ విలాసాఖ్య చకోర చంద్రం
సౌజన్య సంతాన విభూతి సాంద్రం
స్వచ్ఛంద కాశ్యేషు సదా ప్రయత్నం
పాయా చ్చివే శ్యామధరాధిపేంద్రం!"

సన్నని మబ్బులో మెలఁగు చందురుపోల్కి మొగఁబు, వెన్వలం
బిన్నగ ద్రుళ్ళు బేడిసలఁ జీరు కనుంగవ చూపు చాపలో
వెన్నలరార గల్మిచెలి చెల్వగు కాణియు, పట్టు గద్దియన్
వెన్నునిలోలు శ్యామధొర నించుక కోరిక తల్లిదండ్రిలై.

"ఆధునికయుగంలో అచ్చతెనుగు కవితకు పితామహుడు"

— శ్రీనిడదవోలు వెంకటరావు

అజ్జాడాదిభట్ల వారిని హరికథాపితామహులుగా ఆంధ్రలోకంలో అబాలగోపాలమూ ఎరుగుదురు. కాని చదువుకొన్నవారిలోనైనా ముఖ్యంగా ఆంధ్ర భాషా వాఙ్మయ చరిత్రకారులైనా, వారు అచ్చ తెనుగు కవిత్వానికి కూడా అధునాతన యుగంలో పితామహులని యెరుగరు. ఈ శతజయంత్యుత్సవ సందర్భములో వారి అచ్చ తెనుగు రచనా విశేషాలను వెల్లడించుచున్నాను.

తెలుగుభాష తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము అని నాల్గు వర్గాలుగా విభాగింపబడ్డది. వీనిలో తద్భవదేశ్యాలు అచ్చతెనుగు అని వాడుక. వానిలో గ్రామ్యము గ్రంథములలో బహిష్కృత మైనది. కాబట్టి తక్కిన మూడింటితో గ్రంథరచన సాగింది—కేవలమూ తత్సమములో గ్రాసినా, కేవలము తద్భవదేశ్యాలలో గ్రాసినా ప్రజా సామాన్యమునకు అవగాహనకాదు కాబట్టి పూర్వకవులు పై మూడువిభాగాలను సమ్మేళనముచేసి కావ్యములు రచించేరు. క్రీ. శ. 11వ శతాబ్దిలో పొన్నికంటి తెలగనార్యుడనే కవి యయాతి చరిత్ర అనే అచ్చ తెనుగు కావ్యం ప్రథమంగా తెలుగులో గ్రాసేడు. కూచిమంచి తిమ్మకవి అతని ననుసరించి అచ్చతెనుగు రామాయణమూ, నీలాసుందరీ పరిణయమూ రచియించియున్నాడు, 19వ శతాబ్ది చివరి దశలో కందుకూరివారు శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన రచనలు సాగించేరు. ఈ ఇరవయ్యో శతాబ్దిలో అదిభట్ల వారు అచ్చతెనుగును చేపట్టి తనకు పూర్వులవలె ఒక పద్యగ్రంథమేగాక గద్యరచనకూడా చేసేరు. ఇదే వీరిలో విశిష్టత ఈ శతాబ్దిలోనే పోతాప్రగడ కృష్ణమూర్తిగారు అచ్చతెనుగు రచనలు చేసేరు. కాని వస్తువైవిధ్యంలోగాని, వైశాల్యంలోగాని వారు నారాయణదాసుగారితో సాటిరారు.

ఆదిభట్లవారి అచ్చతెనుగు రచనలలో కొన్ని ముఖ్యలక్షణములను మనము గమనింపవచ్చును. పూర్వకవులవలె కేవలము సంస్కృత పదములకు, సమాసములకు తెనుగు పదములు సృష్టించి, వానిని కృతకముగా చేయకుండుట.

ఉదా: ఫణి జాటుడగు శివునికి "అాగదాగుడు రాగప్రోగులిడెడు ప్రోడ."

2. తద్భవ పదములను విశేషముగా వాడక దేశ్య పదములనే వాడుట—

3. దేశీయములని ప్రాచీనమైన, శివకవి ప్రయుక్తములైన ద్రవిడ, కన్నడ సమ్మిశ్ర పదములు వాడకుండుట—

4 సందర్భానుసారముగా కొన్ని సంస్కృతపదములకు-అచ్చతెనుగు పదములు గల్పించుట.

ఉదా: సంకీర్తన-వినుకలి-లయ-మీటు—

5 తత్సమభాషలోని గంభీరార్థమును-అచ్చతెనుగు పదములలోనికి సాధ్యమైనంతదనుక తెచ్చుటకు ప్రయత్నించుట—

మొట్టమొదట వీరు, జయంతి కామేశం పంతులు గారి నిర్యాణ సమయంలో అచ్చతెనుగు పద్యాలు

చెప్పారు—అవి యీవరకు వ్యాప్తిలో లేనందున వాని నన్నింటిని ఉదహరించుచున్నాను.

క. ఎరుక స్వేఱపు కొలుపున
బరువురులసు నీవిపట్ల బంటుతనమునన్
సరి కాదెవ్వం డైనను
గురువతనంబున జయంతి కామేశునకున్.

క. పొడవారడుగులు మేల్మి ప
సిడిమేను వెడందరొమ్ము చిక్కని నడుమున్
జడువెరుగని వాల్చూపులు
కడపుట్టులు మా జయంతి కామేశునకున్.

క. తన వెనుదోసిలి కొలదిని
వెనుజూపక పంచిపెట్టె వేవేలును గో
రినవారి కెల్లరూకలు
కనలేమెన మా జయంతి కామేశునకున్.

క. కుడిచి కుడిపించె కోర్కులు
గడించె వేవేలు మాటకారి మగండే
కడనైన నెట్టి చూపడు
కడగలదే మా జయంతి కామేశునకున్.

క. పుట్టె వెలనాటి పారుల
గట్టెను పే రీపట్ట కడియము కేలన్
గట్టెక్కె నలువడేటన్
కట్టడ్డా మా జయంతి కామేశునకున్.

ఇవి క్రీ. శ. 1884 లో రచించేరు. ఆవెనుక అచ్చతెనుగులో గ్రంథ రచనయేగాని ప్రాస్తావిక రచనలు చేయలేదు-ఆ గ్రంథాలు రెండు విధాలు:-

1. అనువాదాలు, 2. స్వతంత్ర రచనలు, అనువాదాలతో లలిత సహస్ర నామములు—ఒమరు ఖయ్యామునకు తప్ప తక్కిన వాని కన్నింటికి అచ్చ తెలుగు పేరులే వీరుంచినారు.

వానిలో మొదటిది:—మొక్కుబడి – ఋక్సం గ్రహము.

ఇందు ఋగ్వేదమునుండి వీరు మూడువందల ఋక్కుల నేర్చి వానికి తెలుగులో మాత్రాచ్ఛంద స్సులను గ్రహించి గేయరూపమున గచియించిరి. మచ్చున కొక పద్యము—ఇంద్రునిచే రాక్షసుల యొద్దకు పంపబడిన రాయబారి "సరమ" అను కుక్క నుద్దేశించి పలుకుట.

ముద్దుపల్కులగూర్చు ముఖ్యాల సరమ
సిరిగలదాన వచ్చితె మింటనుండి
కలుకు కైదువు సొమ్ము గండ్ర లన్నమ్ము
గెలువక పొమ్మ్ము లంకించి పోదరమ.

2. వేల్పుమాట – భగవద్గీత. భగవద్గీత మంజరులలో వ్రాసి, (శ్లోకముల సంకేత మీయబడినది.

ON GOVERNMENT AND RAILWAY LIST

Grams : BILDWARE. Phone : 32718.

HUSSAIN ABBAS & COMPANY

DEALERS IN IRON, HARDWARE, PIPE, PIPE FITTINGS AND METAL ETC.

Branch :—

18/42, Rasool BAzar, KURNOOL. (A. P.)

1/43, Venkatachala Mudali Street, MADRAS-3.

8. వెన్నుని వేయిపేర్ల వినుకలి విష్ణు సహస్ర నామ సంకీర్తనము, ఇది విష్ణు సహస్రనామ భాష్య మునకు తెలిగింపు. ఇవి ముద్రితాలు.

9. లలితా సహస్రనామములు—

ఇదియును సచ్ఛతెలుగు కృతియే—అముద్రితం. సైయనువాదాలన్నీ సంస్కృతమునుండి చేయబడి నవి. ఇక యింగ్లీషునుండి చేయబడిన దొకటిగలదు-అది నూర్గంటి-ఇది ఆంగ్లేయభాషలోని (aesop's fables) నుండి మారుకథలను సేకరించి, చిన్న పిల్లలు చదువుకొనుట కచ్ఛతెనుగు గీతపద్దెములలో వ్రాసిరి. రెండుపాదములలో నీతియు, రెండు పాద ములలో దృష్టాంతము గలిగియుండును. ఇది వీరేశ లింగంపంతులుగారి భాషాంతరీకరణముకన్న ముందే యైనను, అది ముందు ముద్రితమగుటచే వారి గ్రంథము వెనుక దీనికి వ్యాప్తిలేకపోయెను.

ఒమరు ఖయ్యాము—ఆదిభట్లవారి అచ్ఛతెనుగు కృతులలో మకుటాయమానమైనది. ఇది విజయ నగర మహారాణి శ్రీ లలిత కుమారీదేవిగారి ప్రోత్సాహమున రచితమైనది ఇది పార్శీ మూల ముతో, ఇంగ్లీషు ఫిట్జెరాల్డు—అనువాదములతో ఒక ప్రక్క ముద్రింపబడినది. వేరొకప్రక్క వీరి సంస్కృ తానువాదమును, అచ్ఛతెలుగు పద్దెములును గలవు. ఒక్కొక్కచోట, మూలములోని యర్థము విశద ముగా నుండడానికి రెండు మూడు పద్యాలు రచించారు. ఇందు కందములు, ఆటవెలదులు, తేట గీతములు గలవు. దీనికి సంస్కృతమున సుప్రభాత మని, తెలుగున మేలుకొలుపు అని పేరుంచిరి. మచ్చునకు కొన్ని పద్యముల నుదాహరించు చున్నాను—

క. మెలకువగనుమీ! యదె తూ
ర్పలరారె మినుకుమినుకు లడుగంట దొడంగెన్
చెలగి పగటివేలుపు మే
డలయొదల కెండవిడి మెలమల దవిలించెన్.

క. జరిగిన పనికై వగవకు
నరుదుగ నీకోరుకొన్న హాయి కుడుపు మూ
పిరిపులు గెగిరిన నీ కది
దొరకదు మరి మిగుల తనివితోడ న్మనుమా.

ఆ వె. కోరుకొన్న కెంపుకోపు గంగాళముల్
మాటల్లువాని తేటవ్రాత
యీవు నేను వేడ్క నెనయ గల్గిన పాడు
తోడనీడుకాదు దొరలమేడ.

క. మొదలే తుద, తుదయే మొద
లిది మొద లిది తుది యని యెవడెరుంగదరంబౌ
పదపడి నిండిన చదలున
విదలి కదలి పొదలు దినునువేరగు చెట్టుల్?

ఒమరు ఖయ్యాను—భాషాంతరీకరణలలో వీరి విశిష్టత యేమనగా వీరు పారసీభాష యిరువదేండ్లు పఠించి దీనిని రచించిరి. ఈ ఒమరు ఖయ్యామును గూర్చి ఆంగ్లభాషా మహోపాధ్యాయులగు కీ. శే. డాక్టరు బుర్రా శేషగిరిరావుగారు నవ్యసాహిత్య పరిషత్తు ఆరవ వార్షికోత్సవము అధ్యక్షోపన్యాస మున నిట్లు వ్రాసిరి—

"తత్సమములు వదలి కేవలం తద్భవదేశ్యముల తోడనే శుద్ధాంధ్ర గ్రంథములు వ్రాసిన పాండితీ ధనులు కలరు. ఇంతకుమించిన కుస్తీ పని తద్భవము లనుకూడ తీసివేసి కేవలము దేశ్యముతోనే కావ్య కల్పనచేయుట. ఈ అతి మానుషమైన పనిచేసిన ఘట్టి శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు. సంగీత సాహిత్యములలో పండిపోయిన అట పాట మాటలమేటి. ఆయన ఒమరు ఖయ్యాం తెలుగుసేత లోనిది. ప్రఖ్యాతమైన కేవల 'దేశి తెలుగు' భాష

స్వతంత్రముగా కావ్యకల్పనకు చాలినదని బుజువు చేసి తెనుగుదనము స్వాతంత్ర్యమును బస్తీమీద సవాలుచేసి నిలిపినది-ఇందుకు మనమంతా ఆ మహా పండితునికి కృతజ్ఞులముగా నుండవలసినదే—

—* స్వ తం త్ర ర చ న లు *—

1. గౌరమ్మ పెండ్లి : ఇది అచ్చతెనుగులో రచిత మైన గిరిజా కల్యాణము—హరికథ.

2. వేల్పువంద: ఇది సింహాచల నరసింహస్వామిపై చెప్పిన యచ్చతెనుగు శతకము.

"రెంటబ్రాగుడు గొంగ గట్టిల్లు వేల్ప" అని మకుటము—

రెంట బ్రాగుడు-అనగా ఏనుగు. దానికి గొంగ సింహము—

ఆ గొంగ గట్టిల్లు—సింహాచలము.

అందలి వేల్పు నరసింహస్వామి.

అచ్చతెలుగు పలుకుబడి—అచ్చతెలుగు తీయదనము తేటదనము దెలుపు గీతకృతి—వీరి యచ్చతెలుగు కృతులలో పద్యములు లెక్కించిన—వీరికి ముందుగాని తరువాతగాని యింత అచ్చతెనుగు వాఙ్మయము సృష్టించినవారులేరు. అచ్చతెనుగు వచన-రచన ఆంధ్ర వాఙ్మయమున తొలుత అచ్చ తెనుగున వ్యాసములను బ్రాసినవారు వీరే.

1. నా యెరుక—2 మాటకారి లయకాడు—అనునవి నచ్చతెలుగు వ్యాసములు-వీరు ఒమరు ఖయ్యామునకు బ్రాసిన పీఠిక, వీరి అచ్చ తెనుగు రచనా వైఖరికి మచ్చుతునక—

"అంద రేయేతెగలకుజెందనీ, మరి యేనాటుల నెంకొనువారుకానీ లేనిపోని ప్రాజదువుల చిక్కు-కోరి తగుల్చుకొనక, మేరమీరిన సొమ్మ నిండ్లు వాకిళ్లు మిద్దెలు మేడలకున్ గల్ల మెప్పులకై టీరకే తంటాలుపడక మూన్నాళ్ళ ముచ్చట బ్రదుకును మిన్ను మన్నుల బన్నిన వేల్పెట్లు నడుపునో యెమ్మెతో నీయకొని నిండుతనివితో నుసురు నిలిపి కొంచెము సత్తువ నీఁజాలినంత సగం రొట్టియ దించు దనువంచిన మంచి తెలిసితేటలుగల చెల్వికున్ వేల్పు నెల్లప్పుడు గొల్చుటకు తప్ప నీబతుకు సంగోర దగిన దెద్దియుం గానరాదు—"

ఇది మొత్తముపై నీయల్లికయందలి దర్వు లన్నియు న్యాయముగ బారసి మాట తెలిపి యాట పాట మాట మీటల గడిదేరిన మేటి చదువరి మాట కారి లయకాడు తీసికొనగల్గిన నిగ్గు.

ఆదిభట్లవారి కచ్చతెనుంగునం దెంత మక్కువయో యీ శ్లోకంది వారి పద్యమును తెలిపి, యీ వ్యాసము ముగించుచున్నాను.

ఆ. వె. మొలక లేతదనము తలిరుల సవకంబు
మొగ్గ సోగదనము పూవు తావి
తేనె తీయదనము తెనుగునకే కాక
పరుష సంస్కృతాఖ్య భాష కేది ?

హరికథా పితామహుని శతజయంతి

(1964 ఆగష్టు 30, ఆదివారం ఆంధ్రప్రభ నుండి)

ఒకటి రెండు విద్యలలో అసమానులుగా పాటించదగినవారుండవచ్చు. కాని, ఏకకాలంలో, అనేక విద్యలలో, అనేక కళలలో ఆరితేరి అన్నిటా సమధిక ప్రజ్ఞావంతుడుగా, సకల కళానిధిగా పరిగణించదగినవ్యక్తి అరుదుగా మాత్రమే ప్రభవిస్తాడు.

శతజయంతి మహోత్సవ సందర్భంగా నేడు మనం సంస్మరిస్తున్న యశశ్శరీరుడు శ్రీమదజ్జాడ అదిభట్ల నారాయణదాసు అపురూపమైన అట్టి మహోవ్యక్తి అనడానికి సందేహంలేదు.

ఒకప్పుడీ హరికథా పితామహుడు తనను గురించి తానే నుడివినట్లు—"ఆడనేర్చినవాడు పాడనేరడు. పాడనేర్చినవాడు ఆడజాలడు. ఆడుచు పాడనేర్చినవాడు అన్ని చదువు సందెల నారితేరి, పండితులు మెచ్చినట్లుగా కవనమల్ల లేడు."

సంగీతము, సాహిత్యము, నాట్యము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిషము, ఆయుర్వేదము ఇన్నిటిలో ఇంతటివాడు లేడనిపించుకొనడం ఎందరికి సాధ్యం? సంస్కృతము, హిందీ, ఆంగ్లము, ఆంధ్రము (అచ్చ తెనుగు సహా), ఉరుదు, పారసీకము ఇన్ని భాషలలో పండితులుగా పరిగణించదగిన భాషావేత్త లెంద రుంటారు?

ఇందులో మరొక విశేషం. సర్వతోముఖమైన ఈ పాండిత్యమంతా శ్రీ నారాయణదాసు స్వయంకృషిచే సాధించిందేగాని, గురుముఖతా అభ్యసించింది కాదు. అన్ని కళలూ, అన్ని విద్యలూ వాటంతట అవే శ్రీ దాసుగారిని వలచి వచ్చినవి. ఇది అపూర్వ విషయం.

సంగీత సాహిత్యాలలో సహజ పండితుడూ, నిరంకుశుడేగాక, స్వరబ్రహ్మ, సుందరాకారుడు శ్రీ నారాయణదాసు.

స్థలాంతరంలో నేడు మా పత్రికలో ప్రకటించబడిన శ్రీ దాసుగారి నిర్జీవ చిత్రాలే ఆయన

With Best Compliments of :

Telegrams : "CHATRAPRTI" Telephone Nos. 230, 230-A

P. Ch. SUBBAIAH

PAPER & STATIONERY MERCHANT,

SHIVAJI BUILDING, No. 1, MAIN ROAD, GUNTUR-1,

Proprietor :

SHIVAJI POWER PRINFERS (Regd) Printng Section,

SHIVAJI BINDING WORKS (Regd.) Binding Section,


SHIVAJI & Co., (Regd P) Cards & Files Mfg. Section & Residere

PHONE NO. 230-A.

SHIVAJI BUILDING No. 2

Clotn Bazaar, GUNTUR.

తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయము



Grams : "SHELL" Phone : 3478

RAOSONS AGENTS & DISTRIBUTORS

Offices & Associates at : MADRAS, HYDERABAD, NELLORE,

హరే రామ హరే రామ రామ రామ హరే హరే

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే



శ్రీ హరేరామ భజన భక్త సమాజము

స్థాపితము : (1962 రిజిష్టర్డ్)

సంస్థావకులు ; అధ్యక్షులు : **అకలంకము వేంకటరమణాచార్యులు**

కార్యదర్శి : **కపిలవాయి సుబ్బారావు**

★ ఆశయములు ★

(1) భగవన్నామమహిమ, అన్నదాన మహిమలను గురించి విశేషముగా ప్రచారముచేయుట.

(2) ప్రతి ఏకాదశికి పశ్చాత్ము ద్వాదశినాడు పితరులకు జీవ సంతర్పణ భక్తుల గోత్ర నామములతో సహస్రనామ పూజలు.

(3) నిత్యము 7 గం॥ మొదలు 10 గంటల వరకు నామ సంకీర్తన తెల్ల వారుఝామున 4 గం॥ నుండి 5 గం॥ వరకు నగర సంకీర్తన, మధ్యాహ్నం 3 గం॥ నుండి 5 గం॥ వరకు పురాణకాలక్షేపము.

ప్రతి సంవత్సరము కార్తీకమాసము నెలరోజులు మహాపండితుల నాహ్వానించి భగవన్నామ మహిమలను గురించియు, భక్తిని గురించియు ఉపన్యాసము ఏర్పించుట, నిత్యము సుమారు 60 మందికి అన్నదానము.

హరేరామనామము సంకీర్తనము, బుట్టకథ హిజ్ మాస్టర్ వాయిస్ వారిచే రికార్డ్ చేయబడమైనది. అన్ని పాపులయందు ప్లేట్లు దొరకును. పరమపవిత్రమైన యీ హరేరామ క్షేత్రమును భక్తులెల్లరూ సందర్శించి నామ సంకీర్తనలో పాల్గొన వలసినదిగా కోరుచున్నాము.

రూటు : రాజమండ్రి నుండి (18 మైళ్ళు) కోరుకొండ బస్సులు కలవు.

వివరములకు

శ్రీ హరేరామ భజన భక్త సమాజము

హరేరామనగర్ – కోరుకొండ

రాజమండ్రి తాలూకా (తూ॥ గో॥ జిల్లా.)

మోహనాకారాన్ని మనకు సాక్షాత్కరింప జేస్తు గుండన్నది అనుమానమే, ఇది సర్వే సర్వత్రా అంగీకరించిన విషయం.

రుంటారా ?

దేవదత్తమైన గంభీర కంఠారావ మాయన జన్మస్వత్వము. అందుచేతనే, ఆరోజులలో మైసూరు మహారాజంతటివాడు శ్రీ నారాయణదాసుగారి గాత్రాన్ని ఫోనోగ్రాముద్వారా రికార్డు చేయించుకుని తరచు వినేవాడట !

కొమ్ములు తిరిగిన విద్వాంసుల కన్నెర్ర చేయ జాలిన పాండిత్యం, నటరాజును తలపింపజేయు నాట్యవిన్యాసం, నవరసస్ఫూర్తిగల కథాకథన నైపుణ్యం, కడుపులు చెక్కలయ్యేటట్లు సభాసదులను నవ్వించగల వాక్చాతుర్యం, అన్నిటినిమించిన ఆత్మవిశ్వాసం ఇట్టి అపూర్వగుణసంపత్తితో సుమారు అర్ధశతాబ్దానికి పైగా యావదాంధ్రదేశంలోనే కాదు, యావద్దక్షిణభారతంలోనే శ్రీ నారాయణదాసుగారు "ఆడినది ఆట, పాడినది పాట" గా జీవితాన్ని గడిపారనడంలో అతిశయోక్తిలేదు.

హరికథ చెప్పడంలో శ్రీ నారాయణదాసును మించినవా డిదివరకు పుట్టలేదు. ఇక ముందు పుట్ట

ఇదిగాక, సంగీతంలో స్వరకల్పనలో ఈయన దొక విలక్షణమైన కాణి. ఇతరులను ఈయన నుకరాము అనుకరించేవాడుకాడు. ఇతరులు ఈయనను అనుకరించడానికి కూడా అలవికాదు. దక్షిణదేశ మార్దంగికులలో ప్రసిద్ధుడైన దక్షిణా మూర్తి పిళ్ళై అంతటి వానిచే చేకులెత్తి నమస్కరింప జేసినది లయలో శ్రీ నారాయణదాసుగారికి గల ప్రజ్ఞావిశేషం.

ఇట్టి సకల కళా విశారదునకు, ఇట్టి వరప్రసాదునకు, ఇట్టి పుంభావ సరస్వతికి శతవార్షిక జయంతి సందర్భంగా యావదాంధ్రజాతి జోహారు లర్పించడం సర్వసమంజసం.

శ్రీ నారాయణదాసుగారి అముద్రిత గ్రంథాలను సేకరించి వానిని పునర్ముద్రించడం అకాడమీల పవిత్ర ధర్మం.

A. P. C. S. T. NO. 1152 D. 4-9-61. Phone No. 518.
C. S. T. NO D 8-9-61.

Sree Ramachandra Cycle Stores

Proprietor : P. RAMI REDDY

MAIN ROAD, RAJAHMUNDRY-.

Regular Suppliers to

M/S. I. L T. D. Co STAFF CO OPERATIVE BANK Ltd CHIRALA

ఆంధ్ర సంగీత, సాహిత్య వియన్మండలాన్ని ధగద్ధగితంచేసిన ధృవతార

— శ్రీ మావిడిపూడి వెంకటరంగయ్య

నారాయణదాసుగారితో కొంచెముగనో గొప్పగనో పరిచయముగల నావంటివారికి, వారిలో కనుపించిన ప్రధానలక్షణము వారి ఆత్మవిశ్వాసము. ప్రపంచములో తాను స్వయంకృషిచే సాధించజాలని విద్య ఎట్టిదీ లేదను ధీమాతో వారు జీవితయాత్రను సాగించినారు. ఇట్టి విశ్వాసము వారికి కుదురుటకు పోతనమహాకవి పాండిత్యమువలె వారిది కూడా సహజపాండిత్య మగుటయే కారణము. జన్మతః శక్తిసామర్థ్యములు కలవారు మాత్రమే ప్రతిభావంతులు కాగలరనుట వారినమ్మకము. దీనినిగురించి పదేపదే వారు మిత్రులతో ప్రస్తావించుచుండువారు.

వారు గురుముఖమున ఏవిద్యనూ నేర్చుకొనలేదు. అట్లు నేర్చుకొనుట స్వీయ ప్రతిభకు ఆటంకము కలిగించుననియు, అట్లు నేర్చుకొన్నవారు "ప్రాచదువుల బిక్కపెట్టి గ్రుడ్డెద్దు చేబడునట్లు" ప్రవర్తించువారనియు వారు భావించిరి. వారి గ్రంథములన్నిటిలో అత్యంత హృదయ రంజకమగు యథార్థరామాయణములో "సహజ పాండిత్య విలాస నారాయణదాస" అనియు, అంబరీష చరిత్రములో "సహజపాండిత్యమున గావ్యసరణిజేసి యొల్లర హితము గోరెద నేకదంత నేను అనియు చెప్పిరి కర్ణాట హిందుస్థానీ రాగాల రెండింటినీ సమన్వయించి, సరికొత్త పద్ధతిని అద్భుత సంగీత ప్రదర్శనము మైసూరు సంస్థానమువందు వారు ఇచ్చినపుడు మహారాజావారు వారి గానమును అత్యంత శ్రద్ధతో మహారాణి సహితముగ ఆలకించి, "మీ రెక్కడ సంగీతము నేర్చుకొంటిరి? అని ప్రశ్నింపగా, "వా సంగీత సాహిత్యములు సహజ పాండిత్యమేకాని యొకరివద్ద నేర్చుకొన్నవి కావు" అని జవాబు చెప్పిరి.

వారు అనవద్యంచిన ఉమరుకయ్యాము పీఠికలో "ఎన్ని తరగుల బుట్టుకతోనే యబ్బిన తెల్వితేటలతో నొరులవద్ద నేర్చుకొనకయే వేల్పునుండి నాటు మాటల పెక్కు కబ్బము లల్లి పిన్న పెద్దల మ్మెప్పించ" గలిగినట్లు వ్రాసినారు. ఉమరుకయ్యాము కూడా "తన పుట్టు తెల్వితేటలనెల్ల బరిచదువుల నారితేరిన" వాడగుటచేత దాసుగారి ప్రశంసకు పాత్రుడయ్యెను. ఇటువంటి సహజ పాండిత్యసాధనమున వారు సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిషము, ఆయుర్వేదము మొదలయిన విద్యలయందును, సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దు, పారసీకము, అరబ్బీ భాషలందును అసమానమైన పాండిత్యమును సంపాదించిరి. భాగ్యమందు వారికి కుదిరిన ఆత్మవిశ్వాసము ఈ కారణమున సార్థకమయ్యెను.

ఈ సార్థకమునే వారు యథార్థ రామాయణ పీఠికయందు సుస్పష్టముగా వేరొక్కన్నారు. అదర్శ భాగవతోత్తముని కుండదగ్గ సుగుణము లన్నియు తనకు ఉన్నట్లు స్ఫురింపచేయుచు ఈ వాక్యముల రచించెను. "సహజ సంగీత సాహిత్య ప్రతిభాలంకృతుడయి, క్షత్రియ కుటుంబములో జన్మించి

ప్రొదేండ్ల వయసులోపునుండియు, వాడినదాట పాడినది పాటగా నేకసంతాగ్రాహియై. బగదేక సహస్రవిధాల ప్రజ్ఞాధురంధరుడై, యశేష దేవ భాష్య భాషా విశేష పాండిత్య వైభవోపేత చతు ర్విధానవద్య గద్య పద్య గేయ ప్రబంధ రాజముల స్వతంత్రముగా శరవేగమున గొంగ్రొత్త కల్పనము బన్ని, యపూర్వ చతుర్విధాభినయ చాతుర్యున గంభీర మధుర త్రిస్థాయి గమక రాగరూపా కలాప నైపుణ గ్గొండల వ్వారు ప్రమోగించు సుస్నిగ్ధ దేవ దత్త కంఠారావ రమకంఠస్వర మూర్తీభూత నవ నవరసస్ఫూర్తియై, సమవిభక్త దృఢారుణ సుందరా కారుడై, దినదిన ప్రవర్థమాన యశస్సంపూర్ణ దశ దిగంతరుడై .... కేవల వైదిక జీవనవృత్తి నవగుచు చాదరించి పరుల దరింపజేయు విష్ణు భాగవతోత్త ముడీ జగమున నలరారుట మిక్కిలి యరుదు " అని చెప్పినారు. ఇందులో స్వభక్తిచే తాను ఆర్జించిన విద్యలన్నియు ప్రశంసింపబడినవి వారి ప్రజ్ఞ అంతయు సహజమని వివరింపబడినవి.

ఇంతటి ఆత్మవిశ్వాసము వారికి ఉండుటచేతనే వారు వారి రచనలు, హరికథలను ధనార్జనమునకు గాక ఆత్మసంతృప్తికొరకును, యశోభివృద్ధికొరకును సాగించెను. జీవితమును సుఖముగ గడుపుటకు రాజాశ్రయము అవసరము లేదను భావముతోడను అట్టి ఆశ్రయము తన స్వాతంత్ర్యమునకు భంగకర మగునన్న కారణమునను మైసూరు మహారాజా వారు ఇచ్చెదనన్న ఉద్యోగమును నిరాకరించెను. ఇందులో కూడ వీరిని "పురంబులు వాహనంబులు సొమ్ములు గొన్ని పుచ్చుకొని చొక్కిశరీరములాసి కాలుచే సమ్మెట వాటుగొంబడు" టకు ఇచ్చగించని పోతన మనోకవితో కొంతవరకు పోల్చదగి యున్నారు. ఇద్దరూ వరమ భాగవతోత్తములు. భక్తియే మోక్షసాధనమని విశ్వసించినవారు. పోతన భాగవత గ్రంథముద్వారా ఆంధ్రజనావళికి భక్తి ప్రబోధము గావించిరి. దాసుగారు వారి హరికథల ద్వారా అట్టి పనినే చేసిరి. వీరిద్దరి పరమార్థము ఒక్కటే. దాసుగారు మొదట చదివిన గ్రంథము. మొ ట సంపాదించిన గ్రంథం భాగవతమే. వారు దానిని బాల్యములోనే దుకాణదారునివద్దనుండి సొమ్మిచ్చిగాక, తన మధుర గానమును వినిపించి సంపాదించినారట. తాను గడించిన విద్యలను ధనార్జనకై వినియోగించుట పాపకారణమగునని భావించి అట్లు చేయువారిని గట్టిగా నిరసించిరి. వారి గౌరమ్మ పెళ్ళిలో "దుడ్డుకై పడిన దేడ్పుకాని పాటయగునా-పొట్టకక్కూర్తి జెప్పినదేదో మొర్ర గాని నిక్కపు చదువగునా ?" అని ప్రశ్నించినారు.

దాసుగారు తన సహజ పాండిత్యము ప్రశంస నీయమని పలుమారు చెప్పుచుండ, వారిని విమర్శిం చిన పండితు లనేకులు అది అహంభావ సూచకమని వారిని నిందించుచు వచ్చిరి. దాసుగారు మహా రాజులనుండియు, వారి హరికథామృతమును పానముచేసిన సామాన్య ప్రజలనుండియు ఎన్ని హో మెప్పులు, ప్రశంసలు. బహుమానములు పంపా దించిరి.

కాని వారి సమకాలికులగు విద్వాంసులు వారి వైదుష్యమును గుర్తించుట కంగీకరించరైరి. గురు ముఖమున సంపాదించని పాండిత్యము లోతులేక పై మెరుగుపూతలతో కూడుకొన్నట్టిదనియు, ఎందు లోను దాసుగారికి సంపూర్ణ పరిజ్ఞానము లేదనియు వారిలో కొందరు విమర్శించుచుండువారు. "కొలువుకూటముల న్మది బిళబిళ యన కాకి యాడుచుండు" తిన్న ఈ విధముగ విమర్శించు

కారి విషయమై ఉమరుకయ్యాము పీఠికలో దాసు గారు వ్రాసిన వాక్యములు గమనార్హములు. ఉమరుకయ్యాముయొక్క ప్రతిభను గ్రహించలేనివా రెందరో అతని కవిత్వముకు ఖండించుచుండినచ్లే ఆంధ్రదేశమంటలి పండితులు తన రచనలను ఖండించు చుండిరని దాసుగారు భావించిరి. విమర్శకుడు కవి యంతటివాడయినప్పుకు విమర్శింప అర్హుడగును. కాని అట్టి విమర్శకులు ప్రపంచమందుండుట అరుదు. ఉమరుకయ్యాము చదువరి, మాటకారి, లయకాడు. "ఆట పాట మాట చదువలన్వేనవేల నిండుకొల్వుల మరపించు మాటకారి లయకాని మంచి చెడ్డలను పెచ్చు తగ్గుల న్వివరింపగలవా డంతవా డింకొక డున్నప్పడేగదా నిజముగా నాడ నేర్చిన వాడు పాడనేరడు. పాడనేర్చినవా డాడ జాలడు. మరియు నాడుచు న్పాడనేర్చిన వాడెల్ల చదువు సందెల నారిశేరి, నాటి మాటల న్వేల్పు మడుల స్గలగల్పులేని కబ్బముల దనంతట న్దానెక్కి టిగాబన్ని, తన వన్నికల స్దానే యాడుచెతో దవ్వుకొండలన్మారు ప్రోగించు తీరునజాడి, చదివి వినిపించుచు, నిండురాజుకొల్వుల జూపరకు దీవు లొదవించు వైనొగసు లావుకల్మలనొక్కపోల్కి నీడువచ్చినమొదలు మిగులు ముదుకుడై యసు రున్నదనక దనయూరి కెన్ని యో యామడల చుట్టుపట్లగల వీరుల నెంతయో యొనలేని వన్నె వాసుల న్గాంచుచు మరల దా గాపురమున్న యూరు చేరగలిగిన మంచితలవ్రాలున నొప్పారు గొబ్బవాన్గూర్చి గుడివా రేనుగున్ బోల్చునట్లు చదువరులవలె మాటకాసుల తీరున నాటపాటల కారికేరిన లయకాంద్ర పాలుపునదుంచిరి పెంకె తడుముచాంద్రు నాలుగెంగిలి ముక్కలు నేర్చుకొని యంటించుకొన్న చదువు గంగుగోటున తమ యూరిలోనే తమ యింటిపంచన్నే వైర్రి మొర్రి పెంకిపిల్ల కాయల న్వెంటర్రిపడుకొనుచు దమ వెను కటి చిన్నతనము నగుబాటు చాటుచేసికొని యప్పుడే యూడిపడ్డ తగువారివలె నొడలు విరుచు కొని విర్రవీగు కొంచెలుపుట్టు చేవగలమాటకారి లయకానినినోచన్గలరా" ఈ ధోరణిలో దాసు గారు విమర్శకులగురించి అతి దీర్ఘముగ వ్రాసిరి. వారి అచ్చతెనుగు రచనలను విమర్శించినవారి గురించి "వేల్పునుడులకు దుముపుల తోకలు తగి ల్చియు, వేల్పునుడువుల కారుమారు గావించియు సమపల్కుల నందంద నతికికలగలవు పాడుతెలు గినాటి తిప్పకాయ అల్లుచున్నారు. నిక్కముగా దేటనాటుమాట లాడగలవాడు గాని వ్రాయగల నేర్పరిగాని యరుదు" అని అన్నారు. ఇంతేకాదు వీరు "చచ్చినవారల న్మెచ్చుచు బ్రతికియున్న వొట్టి చదువరి బెట్టినైన జులకనచేయుచున్నారు."

అచ్చతెనుగు కావ్యముల విమర్శించిన వారి కోవకు చెందిన మరికొందరు దాసుగారు అరివలు మనోహరముగ పాడునట్లు అరవలయేసతో పాడుట లేదని చెప్పుచుండిరి. అట్టివారు ఈ కాలములో కూడ అనేకు లున్నారు.

అందుచేతనే ఆంధ్రదేశమందు జరుగు సంగీత సభలలో అరవ పాటగాంద్ర కున్నంత గౌరవము ఇప్పటికికూడా తెనుగుగాయకులకు లభించుటలేదు. ఈ సందర్భములో దాసుగారు చెప్పినమాటలు గుర్తించతగ్గవి. "నిక్కముగ తెలుగువా డరవయే సవ్వాడునా? ఇరుబుట్టు లెవ్వడైన తనబిడ్డడు మలకా పోలికనుండగోరునా? ఎవ్వనిమట్టునకు వాడేఎక్కువ యొవని గొప్ప వానిది....ఏసీమవారి వారికాసీమ న్దొల్లి టినాటి ండి వాడుకలోనున్న యాట పాట

మాట మీట మోపులో జ్ఞాపింప, ఎన్ని మాటలు వారి వెనకి నడవడికలు వారి నేపీము పల్కులా సీమవారల కింపు. ఆద్దిరా యీ భ్రాతలీ కూతలీ మందలింపు లీటళంబుంపు లీయొంకు లీయుంకులు...."

ఎవరో ఒకరు "మీరు త్యాగరాజ కృతులను పాడగలరా?" అని దాసుగారిని ప్రశ్నించగా చెప్పిన జవాబు వారి ఆత్మవిశ్వాసమునకును, నవీన పాండిత్యమునందు వారికిగల అభిమానమునకును తార్కాణము. "ఎన్ని యో కృతులను సునాయాసముగ అల్లగల నేను ఇతరుల కృతులను పాడవలసిన అవసరమేమిటి?" అని అన్నారు. ఇది నిజమే కదా? వారి హరికథలలోను ఇతరత్రాను సుమారు పండ్రెండు వందల కృతులు వారు చేసియున్నారు. వాటిని పాడియేకదా వీరు గాయక విద్వాంసులతో నిండిన రాజసభలలో మన్ననలను, సువర్ణ కంకణములను, గండపెండేరములను పొందగలిగినది. ఏరాజులు కూడా వారిని త్యాగరాజ కృతులను పాడవలసినదిగా కోరినవారు కాదు. త్యాగరాజు, శ్యామశాస్త్రి కృతులను పాడినట్లుగాని, శ్యామశాస్త్రి త్యాగయ్య కృతులను పాడినట్లుగాని మనము వినియున్నామా?

మనస్తత్వములో ఉమరుకయ్యానకును, దాసుగారికిని ఎంతో పోలిక ఉన్నందుననే వారు ఉమరుకయ్యాము రుబాయీలను సంస్కృతములోనికి, అచ్చతెనుగులోనికి అనువదించారు. ఉమరుకయ్యాము ఐహికసుఖమే పరమార్థమని తన కవిత్వముద్వారా ఉపదేశించెనన్న పాశ్చాత్యుల వాదమును ఖండించి, అతని తత్వమంతయు ఆముష్మిక సౌఖ్యమునకు సంబంధించినదే అని బుజువు చేయగలిగిరి. అతని రుబాయీలను తెనుగు చేసిన ఉమ్ర అలీషా కవి యొక్కయు, దువ్వూరి రామిరెడ్డిగారి యొక్కయు అభిప్రాయమిట్టిదే.

తమ భీష్మచరిత్రలో దాసుగారు చెప్పిన ఈ క్రింది పద్యము ఉమరుకయ్యాము తత్వములోని గూఢార్థమును స్పష్టపరచుచున్నది.

సీ. బ్రతికి యున్నంతకు స్వర్గ నరకముల
సంగతి దెలియ నసాధ్యముగద
తరలిన వారలు పరలోక వార్తలు జెప్పిరా
మన తోడ నెప్పుడైన
మర్త్యుల నోళ్ళలో మలయు వేదములకు
గనగన నొక ముక్కు మొనయుగలదే
దీపమారినయట్లు తెల్వి శూన్యంబగు
దేహాంతములయందు దెల్లముగను
మనకు గగనారవింద వర్ణనములేల
ఇహమునందున స్వమోక్షాభివృద్ధి మీర
నెల్ల రన్యోన్యమైత్రికి హేతువైన
ధర్మవర్తన మెపుడైన దప్ప జనదు.

ఆంధ్రవాఙ్మయములో దాసుగారికి ఉన్నతస్థానమున్నదన్నమాట వాఙ్మయ చరిత్రకారులు ఇప్పటికి గ్రహించి యుండలేదు. యక్షగానములు వాఙ్మయములో ఒక ప్రత్యేక శాఖయని గుర్తించినవారు యక్షగానములకు హరికథా రూపమును కల్పించి, దానికి కొత్త సొగసులను చేకూర్చిన దాసుగారి ప్రజ్ఞ అపమానమైనది. గుర్తించుట న్యాయముకదా? కొళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు చెప్పినట్లు వారు హరికథకు పితామహులు. కాని కథలనేగాక ఇతర రచనల నెన్నిటినో దాసుగారు గావించియున్నారు. వారి శతవార్షిక వర్ధంతి సందర్భమున వాటి నన్నిటిని ప్రచారములోనికి తెచ్చుట మన ధర్మము.

జగజ్జ్యోతి

(ప్రథమ సంపుటం. గ్రంథకర్త: శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసు. ప్రతులకు: శ్రీఉపాధ్యాయుల సూర్యనారాయణరావు. పండిత నారాయణదాసుగారి గృహం, విజయనగరం-2, వెల. ఆరు రూపాయిలు)

శ్రీ నారాయణదాసు హరిక్రియా పితామహులనీ, మహాసంగీత విద్వాంసులనీ ఆంధ్రులెరుగుదురు. కాని ఆయన వ్యాకరణాది శాస్త్రాలలో, ఆంగ్ల పారశీకాదిభాషలలోను మహావిద్వాంసులని చాలామందికి తెలియదు. ఈ జగజ్జ్యోతి సరిశీలించినవారికి వారి పాండిత్య వైభవం విశేషంగా నెల్లడికాగలదు.

ఇది ప్రకాశాలన్న ఏనవిభాగాల పెద్దగ్రంథము. ప్రకాశకులు ఈపుస్తకంలో నాలుగు ప్రకాశాలు మాత్రమే చేర్చి మొదటి సంపుటంగా వెలువరించారు.

జగజ్జ్యోతి సువిస్తృతమైన మన హైందవ సంస్కృతిని గూర్చి రచించిన పెద్దగ్రంథము. ఈ సంపుటిలోగల నాలుగు ప్రకాశాలలోను 30 శీర్షికలున్నాయి.

పౌరుష దైవవిచారము. పూర్వదాచ్యవస్థల నిరూపణము, ప్రకృతి ఆత్మ. చార్వాకమతము, యజ్ఞము—పశుహింస, మత సమీకరణము, వర్ణవ్యవస్థ, నాదబ్రహ్మము, అక్షరమహత్త్వము నాదబిందుకళ, వాగర్థవైఖరి. చరణసేవ, మొదలైయిన వేర్వేరు శీర్షికలను బట్టి ఆయావ్యాసాలలోగల విషయాలేవో గ్రహించుకోవచ్చును. శ్రీనారాయణదాసుగారు వేర్వేరాచార్యుల దర్శనాలన్నీ భాష్యాలతోసహా లెస్సగా పరిశీలించారు. వ్యాకరణాదిశాస్త్రాలలోను సునిశితపాండితి గణించుకొన్నారు. ఇంతేకాదు వారు జైన బౌద్ధ లోకాయతిక చార్వాకాది మతాల స్వరూపాలన్ని చక్కగా అవగాహనచేసుకొన్నారు.

ఈ విశేష విజ్ఞానంతో ఆయన సమకాలంలో వ్యాప్తిలో ఉన్న అనేక సాంప్రదాయిక సాంఘిక దురాచారాలు నిశితంగా ఖండించారు.

వ్యాసాలలో సర్వేసర్వత్ర యజ్ఞ యాగాది కర్మలకోసం గాని, తదితర వ్యవహారాల కోసం గాని, పశుహింస, జీవహింస పనికిరానిసనేంతకంగా నిరూపించారు. ఇలానే వర్ణాశ్రమధర్మాలలో ఆయా వర్ణాల వారి హెచ్చు తగ్గులమీష్టి బొత్తిగా పనికిరాదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ ఘోరణికి శ్రీదాసుగారు మాటిమాటికి శాస్త్ర ప్రమాణా లెన్నెన్నో పేర్కొన్నారు. తగిన యుక్తులతో కొందరు మీమాంసకుల వాదాలు ఖండించారు. ప్రాచీనకాలంలో సముచితములయినా హోమాది కర్మలీనాడు ఆచరించనక్కరలేదని నొక్కివక్కాణించారు.

కేవలం సాంప్రదాయిక మయిన ధర్మశాస్త్ర దృష్టితో పరిశీలిస్తే ఈ వాదం ఎంతవరకు నిలబడగలదో చెప్పడం కష్టము. ఇదేవిధంగా వట్టి పూర్వాచార పరాయణులుకూడా వీరి వాదంతో ఏకీభవించక పోవచ్చును. కాని శ్రీ నారాయణదాసుగారు ఇదే సరిఅయిన సమన్వయమార్గమని నిరూపిస్తున్నారు. దీనినిబట్టి ఆయనకు మనసనాతన ధర్మం మీద విపరీతమైన వైముఖ్యం కలిగినదని నిశ్చయించ కూడదు. శ్రీ దాసుగారికి ఆది

శంకరుల యెడల అద్వైత వేదాంతం మీద దృఢమైన భక్తి ఉన్నది. అయితే క్రమక్రమంగా మనవర్ణాశ్రమ ధర్మాలలోను, తదితరకర్మల లోను, సరిఅయిన చైతన్యం సన్నగిల్లినదనీ, అవి కేవలం నిర్జీవంగా మారిపోయాయనీ వారు భావిస్తున్నారు. సాంప్రదాయిక పండితులంగీకరించినా అంగీకరించక పోయినా వారిదృఢ నిశ్చయమిది.

శ్రీదాసుగారి గ్రంథంలో చాలాచోట్ల ఇతరులను సుఖపెట్టి తాను సుఖపడడమే మానవుని ముఖ్యకర్తవ్యమని పదేపదే హెచ్చరించారు. నేటి కాలంలో లౌకిక ప్రజాస్వామ్య దృష్టితో పరిశీలించినా, అద్వైత వేదాంతపరమార్థదృష్టితో పర్యవేక్షించినా శ్రీ దాసుగారి వాదం న్యాయమే అని అందరు అంగీకరిస్తారు.

శ్రీదాసుగారి వ్యాసాలలో చాలాచోట్ల పునరుక్తిదోషం ఎక్కువగా కనిపిస్తున్నది. మొదటి ప్రకాశంలో పౌరుష మైన విచారం అన్న శీర్షికఉన్నది. రెండవ ప్రకాశంలోతిరిగి' దైవపౌరుష విచారం. అన్నశీర్షికఉన్నది. రెండవ ప్రకాశంలో తిరిగి దైవపౌరుష నిర్ణయము' అన్నశీర్షిక కనిపిస్తున్నది. కొద్దితేడాఉన్నా రెండింటిలక్ష్యము ఒక్కటే. ఇలాగ విషయాలలోను, శీర్షికలలోను, వాదోపవాద నిర్ణయాలలోను పునరుక్తిదోషాలు చాలాచోట్ల కానవస్తున్నవి. సముచిత వివేచనతో సంపాదకులివి తొలగించి ఉండవలసినది.

నారాయణదాస అముద్రిత గ్రంథ ప్రచురణ సంఘం వారు హరికథా పితామహుని అముద్రిత గ్రంథాలన్ని ప్రచురించ నలెనసినిసంకల్పించారు. ఇది సర్వదా అభినందించదగిన నిర్ణయమే.అయితే ప్రచురణ సమయంలో సంపాదకులింకా ఎక్కువ మెళకువతో వ్యవహరించ నలసి ఉన్నది.

జగజ్జ్యోతి నారాయణదాసుగారి సర్వతోముఖ పాండిత్య కొక్క చక్కని దర్పణము.

—పిలకా గణపతిశాస్త్రి

సంస్కృతశతకాలు

[సర్వతోముఖ ప్రతిభాశాలి శ్రీనారాయణదాసుగారి అముద్రిత రచనలు కొన్ని యిటీవల సాహిత్యాభిమానులైన నదాన్యులతో బాటు రాష్ట్ర, కేంద్రప్రభుత్వముల ఆర్థిక సహకారముతో ప్రచురించబడినవి — వాటిలో రెండు ప్రముఖ సంస్కృత శతకముల గురించి'' ఆంధ్రపత్రిక'' (దినపత్రిక సెప్టెంబరు 15, 1963)నప్రచురించిన సమీక్షా వ్యాసం ఈ క్రిందపొందుపర్చబడినది. ఈ శతకముల ప్రతులకు ''శ్రీఉపాధ్యాయుల సూర్యనారాయణరావు, శ్రీనారాయణదాసుగారిగృహం, విజయనగరం-2'' వ్రాసి పొందవచ్చును. సం॥]

శ్రీనారాయణదాసు అనేక హరికథలు, ఆంధ్రకావ్యాలు వ్రాసినట్లు తెలుగుసాహితీలోకానికి తెలియదు కాని ఆయన సంస్కృత కవితలో ప్రవీణులన్న విషయం చాలమందికి తెలియదు.

ఈ రెండు సంస్కృత శతకాలలోను కాశీ శతకం శ్రీదాసుగారు 1914లో సతీసమేతులై వారణాసి సందర్శించిన సమయంలో రచించారు. ఆసందర్భములో వారు తమఅనుభూతులు సూరు అనుష్టుప్ శ్లోకాలలో అభివర్ణించారు. అదే కాశీ శతకం అయింది. దీనిలో కాశీవిశ్వేశ్వరుల యెడల భక్తిభావంతో రచించిన శ్లోకాలున్నా, ఎక్కువగా ఇది వర్ణనాత్మకమయిన శతకము.

ఆకాశంలో ఎగరవేసిన గాలిపడగమీద అసూయ కొద్ది ఒకడేగదానిని కాలితోతన్నవలెనసి ప్రయత్నించినది. ఈ ఘట్టంలో, ఇతరుల అభ్యున్నతి ఎవరు హర్షిస్తారు? 'అని శ్రీదాసుగారొక అర్థాంతరవ్యాసంతో చమత్కరించారు. ఆ శ్లోకం ఇది.

సూత్రణోత్థిప్స్యా మాకాశే
వీక్ష్య శ్యేనః పతంగకం
ప్రహర్తుం తం ప్రయతే
సహతే కః పరోన్నతిం?

వేరొక శ్లోకంలో శ్రీదాసుగారు విశ్వేశ్వరుని అభిషేకం కోసం పవిత్రమయిన గంగాజలం ఉండగా తామెందుకన్నట్లు కొబ్బరి చెట్లు కాశీలో ఎక్కడా కాయనడంలేదు అని అభివర్ణించారు. ఆ శ్లోకం ఇది:

'విశ్వేశ్వరాభిషేకాయ
సతి భాగీరథీజలే
కాశ్యాం కోమాంవాంఛతీతి
నారికేళా నజాయతే'

కాశీ శతకంలో రచన సరళము. సామాన్య సంస్కృత ప్రవేశం కలవారికి కూడా సులభ గ్రాహ్యము. ఇక శ్రీరామచంద్ర శతకంకథమాట. ఇది 1921లోరచించిన సంస్కృత శతకము. దీనిలో శ్రీదాసుగారు వాడినవన్ని భుజంగ ప్రయాత వృత్తాలు. ఈ శతకంలో శైలి కాశీ శతకం కన్నచాలా ప్రౌఢంగా ఉన్నది. ఇదికేవలం భక్తి భావబంధురమయిన శతకము. హరికథా పితామహులు అద్వైత వాదులు. శ్రీరామచంద్రభక్తులు. వారియదార్థ రామాయణం దీనికొక తారాకాణం ఈ శతకంలో చాలాపట్టులలో వారు వృథా శాస్త్ర చర్చనల్ల ప్రయోజనమేమి లేదనీ భక్తి ఒకటే మానవుల తరణోపాయమనీ హెచ్చరించుకొన్నారు. ఈ శతకంలో ఎక్కువ తావులలో వేదాంత చర్చలు,— ఆయాశాస్త్రాల వేర్వేరు సిద్ధాంతాలు ప్రస్ఫుటిస్తుంటాయి.

మొత్తం మీద ఈ రెండు శతకములలోను శ్రీరామచంద్ర శతకములో శ్రీదాసుగారికి శైలి, భావన ప్రగాఢ ప్రౌఢిమ సంతరించుకొన్నవి ఈ రెండు శతకములలోను కాశీశతకంలో అచ్చుతప్పులెక్కువగా పడ్డాయి. శ్రీరామచంద్ర శతకంలో ముద్రణ స్ఖలిత్యాలు లేకపోలేదు. సంపాదకులీ రెండుపుస్తకాలు చాలాసాధారణ ధోరణిలో ప్రచురించారు. ఇలాగ కాకుండా ఈ రెండు శతకాలు ఒకే పుస్తకాకారంలో వెలువరించి ముఖచిత్రాదులు ఇంతకన్న ఆకర్షణంగా ముద్రించి ఉంటే బాగుండేది. దక్షిణ భారతంలో అంతట హరికథా పితామహులయిన శ్రీదాసుగారికావ్యాలు సంపాదకులితోధికజాగరూకతతో ముద్రించగలరని ఆశిస్తున్నాను.

—పిలకా గణపతిశాస్త్రి

జగజ్జ్యోతి : రెండవ భాగము

ఆంధ్రపత్రిక—ఆదివారం అక్టోబరు6, 1963

జగజ్జ్యోతి ప్రథమ సంపుటి సమీక్షఇంతకుమునుపే లున్నాయి. ఈప్రకాశలలో మొత్తం 44 శీర్షిక ఆంధ్రపత్రికలో వెలువడింది. ఈ ద్వితీయ లున్నాయి. శబ్దసిద్ధి, పంచమ శబ్దమర్యాద నాట్య సంపుటంలోఅయిదుఆరు, ఏడు, ఎనిమిదిప్రకాశా వేదవైఖరి, అరిషడ్వర్గనైఖరి, బుద్ధిస్వరూపము,

స్వరత త్వము— ఆత్మ మొదలయిన వేర్వేరు శీర్షికలను బట్టివాని లక్ష్యాలేవో పాఠకులకు సుల భంగానే అవగాహన కాగలవు.

శ్రీదాసుగా రీశీర్షికలలో, సంగీత శాస్త్రీగహ స్యాలు. శబ్దశాస్త్రీమర్మాలు, యజ్ఞాది కర్మల వివేచనాలు, మానవ జీవితాలక్ష్యాలు వేద వేదాంత పరమార్థాలు, మొదలయిన విషయా లెన్నో చర్చించారు.

నిజాని కీజగజ్జ్యోతిలో శ్రీనారాయణదాసుగా రేబక్క-విషయము ప్రధానంగా చర్చించలేదు. కానిఇంచుమించుగా భారతీయ ధర్మానికి సంబం ధించిన పరమార్థాలన్నీ కూలంకషంగా పరిశీలించి తమ సిద్ధాంతాలు నిష్కర్షగా వెల్లడించారు.

ఈ సిద్ధాంతాలతోకేవల సంప్రదాయాభిమాను లేకీభవించక పోవచ్చును. ముఖ్యంగా కరడు గట్టిన వర్ణాశ్రమాచారాలు, పాతబడిపోయిన కులమతాల హెచ్చుతగ్గులు, ప్రాచీనము లైన యజ్ఞ పశుహింసాది కర్మలు నేడుబొత్తిగ పనికి రావని శ్రీదాసుగారు గట్టిగా తూర్పార బట్టారు. అద్వైతాది వేదాంతాల యెడల ప్రగాఢమయిన అభిమానమున్నా శ్రీదాసుగారు దేశకాలాలను బట్టి ఆచారవ్యవహారాదులు మారవలసినదే అని సముచితప్రమాణాలతో మాటిమాటికిగట్టిగా హెచ్చరించారు.

జగజ్జ్యోతి శ్రీదాసుగారి వేదశాస్త్రపాండిత్యాని కొక మహనీయదర్పణం వంటిది. శాస్త్రీయ దృష్టి అవలంబించినా దానిలో వారు చేసిన సిద్ధాంతాలన్నింటిలోను సునిశితమయిన ఆధు నిక దృక్పథం ప్రతిఫలిస్తున్నది. శ్రీదాసుగా రెక్క-వగా మానవతావాదులు. పదిమందిని సుఖపెట్టి తానుసుఖపడడంకన్న మానవునికి వేరే పరమ కర్తవ్యమేదీ లేదని ఇదే మనప్రాచీన వేద శాస్త్రాల పరమార్థమనీ వారు సిద్ధాంతీకరించారు.

వెనుకటి సంపుటం లోలానే ఈసంపుటంలో కూడా శీర్షికలలోనే గాక, వాదాలలోను, సిద్ధాంతాలలోను కూడా అనేక స్థలాలలో పున రుక్తి కనిసిస్తున్నది. సంపాదకులు కొంతవరకు ఇది తగ్గించి ఉండవలసినది. ఈపునరుక్తులవల్ల పాఠ కుల కక్కడక్కడ కొంతవిసుగు కలగడం సహజం

శ్రీదాసుగారు జగజ్జ్యోతి రెండు సంపుటాల లోను సింహవేక్షణగా పాటించి జిగికలిగిన గద్య శైలి అనలంబించారు. వారీగ్రంథంలోవ్యావహారిక భాషావాదం కూడా పనోత్సుంగా ఉటంకించి అది అనుసరణీయమే అని సూచించారు. కాని తమ గ్రంథంలో అంతట గ్రాంథిక గద్యమార్గమే అను సరించారు. అంతేగాని సరళ వచనధోరణి అవలం బించలేదు. అంతమాత్రంచేత వారి గద్యంక్లిష్ట మైనదని భావించనక్కరలేదు. ఇది స్వాదుగంగా ప్రవాహంలా మనోజ్ఞంగా సాగిపోతున్నది.

శ్రీ దాసుగారి గ్రంథాలన్నింటిలోను జగ జ్జ్యోతి చాలా విశిష్టమయినది. వారి ఆధ్యాత్మిక జీవిత దృక్పథం గ్రహించదలచిన వారికిది ఎంత యినా ఉపయోగపడగలదు.

—శాస్త్రి

జగజ్జ్యోతి (రెండవ భాగము)

గ్రంథకర్త: శ్రీమదజ్జాడాదిభట్ట నారాయణదాసు

ప్రకాశకులు: అజ్జాడాది భట్టనారాయణదాస
అముద్రిత గ్రంథప్రచురణ సంఘము

ప్రతులకు: శ్రీ యు. సూర్యనారాయణరావు.
పండిత నారాయణదాసు వకాస్.
విజయనగరం—3

వెల : ఆరురూపాయలు.

శ్రీనారాయణదాసు గ్రంథాలన్నిటి చిరునామా యిదే.

ఆటపాటల మేటి ఆదర్శకావ్యం - బాటసారి

— శ్రీ కొవ్విడి రామం

విండుజవ్వనాన్ని సంతరించుకొన్న శుభసమయంలో ఆదిభట్ల నారాయణదాసుగారు ఆంధ్రదేశానికి అందించిన గూఢార్థ ప్రతిపాదకమైన వినూత్నవిశిష్ట కావ్యం యీ బాటసారి. ఈ కావ్య రచనాకాలము నాటికి దాసుగారికి యిరువదినాలుగేండ్లు. ఏభాషలోనైనాగూఢార్థ ప్రతిపాదకములైన కావ్యాలు అనుదుగా ఉంటాయి. ఇలాంటి కావ్యాలని ఆంగ్లభాషలో ఎల్లేగరి అని పిలుస్తారు. ఇంగ్లీషులో బనియన్ వ్రాసిన పిలిగ్రిమ్స్ ప్రోగ్రెస్ ప్రపంచంగా చిరస్థాయిగా ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించుకుందో తెలుగులో యీ బాటసారి కూడా అట్టి ప్రధమ అగ్రస్థానాన్నే ఆక్రమించుకుంది.

స్వతంత్రమైన కథావస్తువుని ఎన్నుకొని సహజమైన వర్ణనలతో కమ్మని తేటతెనుగు భాషలో మనోరంజకమైన కావ్యాన్ని సృష్టించడమే దాసుగారి ధ్యేయం. ఈ కావ్యాన్ని రాయబహద్దూర్ శ్రీ పి. ఆనందాచార్యులవారికి దాసుగారు అంకితం చేశారు. ఈ రచన యే యితరకావ్యానికి అనుసరణ కాని, అనువాదంకాని యెంతమాత్రం కాదు. దీనిలో తెనుగునుడికారపు సొంపు ముద్దులొలుకుతూ ప్రతిపద్యంలోనూ హృద్యంగా వ్యక్తమవుతూంది.

పెను తుఫానులో చిక్కుకున్న ఓడ సముద్రములోవున్న ఒక కొండను ఢీకొని ప్రక్కలయిపోతుంది. నీటిలో మునిగి తేలి ఎలాగో ఒడ్డుచేరిన బాటసారి స్వగతంతో యీ కావ్యం ప్రారంభమవుతుంది.

"ఎచ్చటనుండి నే నిచట
కెట్టులవచ్చితి గన్ను లెంతయు
న్విచ్చిన గానరా దిదియు
నిక్కమ యే మిది పెద్దమోస నా
కచ్చెరువై వినంబడు గ
టా! తెరిసె న్మది దిట్ట బై పడున్
వచ్చిన నీటి తాకువడి
బ్రాకుచు నెట్టిననొడ్డు చేరితిన్." అని

ఆ బాటసారి విస్మయంతో నల్దిక్కుల కలయజూస్తాడు. అంతవరకూ తనతో ఓడలో ప్రయాణము చేసిన భార్యా పుత్రులు తనకు కానరాకపోగా బాల కలతపడతాడు.

బాటసారి జీవుడు, కొండ పాపము. దానిని ఓడ ఢీకొనడం చేత జీవుడు విద్యా వివేకాలనే దాసులను గోల్పోతాడు ఇది గూఢార్థము. బాటసారి కొండ నడుమనుంచి ప్రవహిస్తున్న పెద్ద యేటిని చూచి ఆ సెలయేటి ప్రక్కనుంచే కొంత దూరం వెళతాడు. అలా వెళ్ళగా వెళ్ళగా అతనికొక బ్రహ్మాండమైన పడంతస్థుల భవనం కనబడుతుంది. ఆ వనంలో వున్న రాజదంపతులు యీ బాటసారిని చూచి యితని విషాదగాధను తెలిసికొని యితనికి ఆశ్రయ మిస్తారు. అనంతరము రాజు తన రాజధానీనగరానికి యీ బాటసారితోకూడా తరలి వెళ్తాడు. రాజధానీ నగరంలో తన సేవకుల వలన ఓడ ప్రయాణంలో తప్పిపోయిన బాటసారి భార్యా బిడ్డల వృత్తాంతాన్ని కనుక్కుంటాడు. రాజు తన అన్న కుమారుని తోడిచ్చి బాటసారిని తన భార్యా

బిడ్డలున్న నగరానికి పంపుతాడు. అక్కడ కాట సాగి తనభాగ్యాబిడ్డల్ని కలుసుకోవడమే కాకుండా రాజుగారి అన్నకొడుక్కు అతని మేనమామ కూతురికి పెండ్లి చేయిస్తాడు. అంతా కలిసి తనకు ఆశ్రయము యిచ్చిన రాజుగారి నగరానికి తిరిగి సంతోషంగా చేరుకుంటారు.

ఇందులో రాజదంపతులు జ్ఞాన వైరాగ్యాలు. ఈ జ్ఞాన వైరాగ్యాల సహాయంతోనే కాటసారికి దారాసుత పునస్సమావేశం లభిస్తుంది. ఈ పునస్స మావేశమే జీవునికి కైవల్య ప్రాప్తి. సంసారసాగ రంలో ఒడుదుడుకుల బడి కైవల్యప్రాప్తిని పొందిన జీవునిగాథ రమణీయంగాను, నిగూఢంగాను యిందులో వివరితమయింది. విశ్రాంతుడై "బద్ధు డగుచు ప్రబుద్ధుడై ముక్తుడగుచుంట" ఆత్మ యొక్క సహజ క్రీడలు. వేదాంతపరంగా కాటసారి కథను యీ విధంగా వూహించుకోవలసివుంది.

ఇంక, యీ గూఢార్థం కంటె నేయార్థం ఎంతో హృదయంగమంగా చవిగల పలుకుతో కమ్మని భావంతో శ్రవణ పేయంగా దాసుగారు ఉటం కించారు. ప్రకృతి వర్ణనలలో ఏ ప్రాచీన ధోరణిని అనుసరించకుండా నిర్వస్వతంత్రంగా పాఠకుని కండ్లకు కట్టినట్లు వర్ణించడం దాసుగారి సొమ్ము. మచ్చుకు యీ క్రింది సీసపద్యం చూడండి—

"ఒంటిపాటున బొక్కి యిరువయి కెంపెక్కి
విన్న తూర్పున దూగె వేగు జుక్క
రెక్కలు జాడించి మక్కువను గోడించి
కొక్కొరో కోయని కూసె గోడి
నీటి కావుల చారి తోటల గడిదేరి
యొడలుచల్లన జేయుచుండె గాలి
యైదు జాముల పద్దుగా దోచు నికభ్రొద్దు
పొడమెదునని చాట దొడగె గంట
పట్టు లెడకాసి పిట్టలు బయలుదేరె
దలలు రిక్కించి మొక్కలు చెలువుమీరె
బలిమితోడుత నిద్దురబరువు తీరె
దెబ్బున వ్వేసవి బ్రేను తెల్ల కారు"

ఈ ప్రభాతవర్ణన ప్రాచీన ప్రబంధవర్ణనతో ఏమీజోక్యం పెట్టుకోకుండా సహజంగాను స్వభావ సిద్ధంగాను ఉన్నదనడంలో అతిశయోక్తి లేదను కుంటాము.

రాజు అన్నకొడుకు యొక్క విప్రలంభ శృంగా రాన్ని యీ కవి బహు రసవత్తరంగా చిత్రించారు.

"వాని మేనరికము పసితనంబుననుండి
చనువుచేత ఎంచుకొనిన సొమ్ము
దవ్వు లయ్యె నిండుజవ్వనపు సొగ్గొక్క
కరవు దీర నెపుడు కనెద నిన్ను"

అని అతను వాపోతాడు.

"మొదట వాపు తెరంగిన ముద్దుచూపు
పిదప గురు లుంచు దాపున బెదరుచూపు
తగిలి యొడకాయజాలని దిగులు చూపు
కనుల దోబూచి చూపునాకన్నె చూపు

అని విరహోత్కంఠుడై ఆ రాకుమారుడు విల పిస్తాడు.

సంఘటనలను యథార్థంగా చిత్రించడంలో దాసుగారిలేఖని ప్రత్యేకతను చేకూర్చుకుంది. ఓడ రేవులో గంటకంబం దగ్గర తన ప్రేయసి ప్రాపిన విషయాన్ని కాటసారి చదివినప్పుడు అతనికి గల ఔత్సుక్యాన్ని హృదయోద్వేగాన్ని దాసుగారు చక్కగా చిత్రించేరు. గంటకంబంపైన ఉల్లేఖించబడిన విషయాన్ని వివరించడానికి దాసుగారు యెన్నడూ కనివిని యెరుగని "చక్కెర" అనే క్రొత్తవృత్తాన్ని

సృష్టించేరు. ఈ ఛ్రొత్తవృత్తం కొంతవరకు కార్ద్దూల విక్రీడితాన్ని పోలివుంటుంది. ఆ చక్కెరను చదువరులకు యిక్కడ రుచి చూపిస్తున్నాము—

"వెనుగాలి నోడ ముస్నిట గొండవై విడిచెడన్గ
వెనుకొన్న యింకెదో నావ యందరన్వెనిచి తెచ్చె
నను గట్టుకొన్నయాతం డొకండెకన్నడక యుండె
నిను గొల్తు గంబమా వానిగాంచి నన్వెదక బంపు."

నాలుగు ఖగణాలు, మూడు నలాలు, ఒక గురువుగల 'నట్టువు' అనే యింకొక ఛ్రొత్తవృత్తాన్ని యతిప్రాస నియమాలతో వీరు సృష్టించేరు. నాలుగు ఖగణాల తరవాత యతివుంది. ఈ వృత్తం నర్తకులకు, గాయకులకు అనువుగా వుండవచ్చును.

పాత్ర పోషణలో యీయన సిద్ధ హస్తుడు. కార్యా బిడ్డలను కోల్పోయి ఒంటరిగా సంచరిస్తున్న కాటసారి దివ్యహార్మ్యంలో ప్రవేశిస్తాడు. అప్పటి కాటసారిస్థితిని దాసుగారు యీ క్రింది పద్యంలో స్వభావసిద్ధంగా వర్ణించేరు—

"పలుకు లెవ్వియు లేక ఘ్రాణన్పడిన వాని
నా ర్తి మూ ర్తీభవించిన యట్టు లున్న
దిన్న మొలవాని మిక్కిలి డస్సి సొలయు
కాటసారిని...."

విధివశంచేత కాటసారి యీ విధంగా కృంగి కృశించినా స్వభావసిద్ధంగా గొప్పపరాక్రమవంతుడు. రాజుగారితో వేటకు వెళ్ళి అడవి పందిని పులిని చంపి తన ఏలిక మెప్పును గొన్నవాడు. గూఢార్థంలో సూకర కార్యాలాలు రాగద్వేషాలకు మారువేర్లుగానిలుస్తాయి. రాజుగారి సాహచర్యంలో అనగా గూఢార్థంలో జ్ఞానం యొక్క సాహచర్యంతో రాగద్వేషాలను మర్దించ గలుగుతాడు.

దాసుగారు యీ చిన్ని కావ్యంలో కొన్ని పరికొత్త విషయాలను గూడ చదువరులకు ఎరుక పరిచేరు. జగచ్చక్షువులయిన సూర్యుడు తన కిరణాంకురములచేత భూమిపై నున్న చిన్నివస్తువులను సైతం కనబడేటట్టు చేస్తాడు. కాని ఆ కిరణాలే మహోత్కాంతివంతములైన నక్షత్రాలను కనబడకుండా చేస్తాయి. ఈ గారడివిద్యను యీ గాయక కవి—

"ఘోర గారడి సూర్యుండ యబ్బురంబు
కద బ్రతుకువలె నీ కర కౌశలంబు
అల్పభాసంబుల న్జూపి యధిక దివ్య
ములను గన్పట్టనీయక మోసపుచ్చు"

అని ప్రవచించేరు. మింటిని మంటిని కలిపే వర్షధారలను వీణతంత్రులతో సరిపోల్చి, ఆ వీణతీగెలను బిగించి షడ్జమస్థాయిలో గాలి పాడుతూందని యీ గాయకకవి తనవ్యక్తిత్వాన్ని యీ విధంగా ప్రదర్శించేరు—

"మింటికి మ్మంటికి దరచు మీర వాన
యడుగులను తీగెల బిగించి యారవమడి
వీణెవాయించు సెరజాణ గాణమాత్మ
నందముల గుప్పి గాలి పాడందొడంగె."

సంసారసాగరంలో పురోగమించే జీవి ఒడుదుడుకులను యథార్థంగా వివరిస్తూ జ్ఞానమయంచేత కైవల్యప్రాప్తిని బొందే పుపాయాన్ని యీ భక్తగాయకకవి ఒక విశిష్టమైన పద్ధతిలో చదువరులకు రుచి చూపేరు. గూఢార్థం గ్రహించలేని సామాన్యజనానికి నేయార్థము ఆహ్లాదకరంగా వుండేటట్టు వర్ణనాచమత్కృతి, రమ్యమైన పాత్రపోషణ, హృదయరంజకమైన సంఘటనలు యీ కావ్యంలో ప్రదర్శించేరు. అందుచేతనే ఆ నాడు కూడా శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులు గారి వంటి మహా పండితులు యీ చిరుకావ్యాన్ని వేనోళ్ళ కొనియాడేరు. ఆటపాటలమేటి మాటల్లికకు యీ కబ్బము మేటి గీటురాయి. ★

కమనీయ కవితకు కాణాచి - కాశీ శతకమ్

— శ్రీ వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి

సంస్కృతములో యాత్రాసాహిత్యము చాల తక్కువ. మేఘసందేశములో కాళిదాసు మేఘునికి రామగిరినుండి కైలాసమునకు మార్గనిర్దేశమను మిషతో వింధ్య హిమాలయ మధ్యస్థమగు ఆర్యావర్తములోని నదీనద వన పర్వత మందిరారామములను రమణీయంగ వర్ణించివున్నాడు. వేంకటాధ్వరి "విశ్వగుణాదర్శచంపువు"లో పలుప్రాంతములలోని ప్రజల వేషభాషాచారాదులను చతురముగా హాస్య పూర్ణముగా వర్ణించినాడు. బహుముఖ ప్రతిభావిలసితుడైన శ్రీ నారాయణ దాసుగారు "కాశీ శతకము"నుతూర్చి, యిందు కాశీనగర విశేషములను సుస్పష్టంగా వర్ణించియున్నారు. నారాయణ దాసుగారు బహుభాషా ప్రవీణులు. సర్వభాషా మాతృకయగు సంస్కృతము వీరికి పరిపరమై ష్టోయినది. ఈ కాశీ శతక మంతయు ప్రసిద్ధము. సరళములైన అనుష్టుప్ వృత్తములో నడచినది. 1914 సంవత్సరమున శ్రీ దాసుగారు పత్నీ సమేతముగా కాశీయాత్ర కేగి, ఈ పవిత్ర నగరిని దర్శించి తమకు కల్గిన యనుభవముల నిందు నిక్షేపించియున్నారు. వీరి సూక్ష్మపరిశీలనాదృష్టి యిందు చాలుగా వ్యక్తమైనది. ఈ కవితలో ప్రత్యక్షీకరణ శక్తి మెండుగా నున్నది. ఇది చదివినవారియెదుట కాశీనగరము వివిధ సన్నివేశములతో తటాలున దృగ్గోచరము కాకమానదు. ఇట్లు పాఠకులకు కూడ కాశీదర్శనము గావించి, కాశీ యాత్రా ఫలమును వారికికూడా కల్గించినవారైనారు శ్రీ దాసుగారు. భక్తిమయమైన ఈ శతకములో కవిశిల్పము, రామణీయకత కూడ సుష్టుగా ప్రస్ఫుటించినది.

" సంశ్రితాభీష్టదం దేవం
సచ్చిదానంద విగ్రహం
సమస్త భువనాధారం
కాశీ విశ్వేశ్వరం భజే. "

అని శ్రీ విశ్వేశ్వరుని స్తుతితో శతకమున కోంకారము చేసినవారు శ్రీ ఆదిభట్లుగారు.

" సర్వక్షేత్రోత్తమా కాశీ
సర్వసంపత్సమన్వితా
ప్రత్యక్ష కైలాసమే
ముముక్షూణాం నికేతనమ్, "

అని కాశీని ముముక్షువుల ప్రత్యక్ష కైలాసంగా చిత్రించినారు.

" గోధూమఫలకా కాశీ
సమభూమివిరాజితా
వాఢ్ధివిష్టా హిమపర
ద్వింధ్యయోర్మధ్య సంస్థితా. "

గోధుమపంట యెక్కువకలదై, సమతలమున సముద్రమునకు దూరంగా, వింధ్య హిమాలయ ములమధ్య నున్నదని, కాశీయొక్క భౌగోళస్థితి నిందు వర్ణించినారు.

" కాశ్యాం సమస్త దేవేసు
విశ్వనాథో విభిష్యతే
త్రైలోక్యపూజితం తస్య
మందిరం స్వర్ణగోపురమ్. "

కాశీలో వేంచేసియున్న దేవతలందరిలోను విశిష్టుడు శ్రీ విశ్వనాథుడు. బంగారు గోపురముతో రాజిల్లు అతని మందిరము ముల్లోకముల పూజిత మైనది. ఇందు కాశీ విశ్వేశ్వరుని, అతని మందిర మును వరిచయం చేసినారు దాసుగారు.

" గంభీరం నిర్మలం స్నిగ్ధ
మపూర్ణం భాతిజాహ్నవీ
అపివరుణయో ర్మధ్యే
శిశే యోగిదృష్టివత్. "

ఇచట గంగానదిని పరిచయం చేసినారు. శిశిర కాలమున తాపం, స్వేదము మున్నగునవి లేకుండు టచే యోగిదృష్టి యెట్లు గంభీరము, నిర్మలము, స్నిగ్ధమునై యుండునో అటులే వరుణా—అసిల మధ్యనున్న జాహ్నవి భాసిస్తున్నదట. ఇచట చక్కని ఉపమ వేయబడినది.

" నానాభూషా భాషమాణాః
నానావేష విరాజితాః
స్నానం త్యేకభక్త్యా గంగాయాం
నానాదేశగతాః ప్రజాః. "

వివిధ వేషములుకల్గి, వివిధ భాషలు మాట్లాడు వివిధ ప్రాంత ప్రజలు ఇక్కడ ఒకేవిధమైన భక్తితో గంగలో స్నానం చేయుచున్నారట. ఇట్లు విభిన్న త్వంలో ఏకత్వ మిచ్చట భాసించినదని భావము.

" శ్రోణీభరాలసా ఘట్ట
సోపానా న్యవరోహతి
గంగా మపి పునాతీవ
స్నాతి కాపి పతివ్రతా. "

జఘనభారంచే మెల్లగా మెట్లను దిగుతూ, గంగలో స్నానంచేస్తూ, గంగనే పవిత్రం చేస్తూన్న ట్లున్నదట యొక పతివ్రత.

" శ్యామలత్వం శీతలత్వం
సాధుత్వం నామవిందతి
కృష్ణా చ్ఛందధరా జ్జహ్నోః
క్రమా ద్గంగా భగీరథాత్. "

గంగ ముందు విష్ణు పాదంనుండి పుట్టుటచే అతని వల్లదనమును, చంద్రధరుడైన శివుని జటనుండి పడుటచే చల్లదనమును, ఆపై జహ్ను మహర్షి చెవినుండి వచ్చుటలో అతని సాధుత్వమును, ఆపై భగీరథునినుండి "భాగీరథీ" అను పేరును క్రమంగా పొందుచున్నదట. ఇచ్చట క్రమాలంకార సహా యంతో గొప్ప భావాన్ని చిన్న శ్లోకంలో అందంగా చెప్పగలిగారు దాసుగారు. ఇక కాశీ నగరవీధు లెట్లున్నవట ?

" పద్మవ్యూహా ఇవాత్యల్ప
గార్గజాలే పరిభ్రమన్
అతికష్టేన చానీతః
స్వస్థానం మాతనో జనః. "

కాశీలోని చిన్నవీధుల్లో భ్రమిస్తూ కొత్త యాత్రికుడు పద్మవ్యూహంలోనుండి బయట పడి నట్లుగా అతికష్టంమీదస్వస్థానంచేరుకొంటున్నాడట.

" కాశ్యాం దేశీయభాషాయాం
సర్వదా భోజ్యవస్తుషు
మర్త్యవేషేషు సంగీతే,
సర్వత్ర మధురో రసః. "

కాశీలోను, అచటి దేశభాష హిందీలోను, భక్ష్య వస్తువులలోను, మనుష్యుల వేషములలోను, వారి

సంగీతమందును అంతటా మాధుర్యరసమే తొట్టి వెలుతున్నదట. దానుగాటికి హిందీభాష, హిందుస్తానీ సంగీతము—అన్న మంచి మోజు వున్నదని దీనివలన వ్యక్తమగుచున్నది.

" కాశీ దేశీయభాషాన
భిజ్ఞో యాత్యత్ర ధైర్యతః
అభీష్ట వస్తూ న్యాప్రాప్య
ధనికోపి దరిద్రవత్."

కాశీలో అచ్చటిభాష హిందీ తెలియనివాడు ధనికుడైనా కావలసిన వస్తువులు సంపాదించుకోవ లేక దరిద్రుడే అవుతున్నాడట.

" వారణాసీ దివారాత్రం
శివనామ్నా నినాదితా
శివరాత్రౌ కిం బ్రవీమి
దుర్జన స్సజ్జనాయతే."

రాత్రింబవళ్ళు కాశీ శివనామంతో మార్మ్రోగుతూ ఉంటుంది. అందున శివరాత్రి వస్తే చెప్పే దేమిటి? ఆరోజు దుర్మార్గుడూ సజ్జనుడుగా మారిపోవునట.

" తార్యత్రిక ప్రయోగేణ
పురాణశ్రవణేనచ
జితేంద్రియైః పంచజనై
శ్శివరాత్రావజాగరి."

శివరాత్రినాటిరాత్రి సర్వజనులు నృత్యగీత వాద్యాలతోను, పురాణశ్రవణంతోను కాలక్షేపం చేస్తూ జితేంద్రియులై జాగర మున్నారట.

" కంఠాలంబితమాలాకాః
శ్రోతృభిః పరివేష్టితాః
పాయం పౌరాణికాః కాశ్యాం
దృశ్యంతే ప్రొన్నకాసనాః."

మెడలో మాలలు ధరించి, శ్రోతలు పరివేష్టింప ఎత్తయిన ఆసనాల్లో విరాజిల్లుతున్నారట పౌరాణికులు.

ఇక కాశీ సౌధాలమీద వసించు కులాంగన యెట్లు ఉన్నదట?

" సౌధస్యా ఽరుంధతీవ
మధ్యే సౌదామని యథా
అధస్తా త్కాంచాలికేవ
కాశ్యాంభాతి కులాంగనా."

ఆమె మేడ పైఅంతస్తున నున్నప్పుడు అరుంధతీ నక్షత్రంవలె తీలగా కన్పిస్తూన్నదట. మధ్య అంతస్థులో విద్యుత్తువలె దృశ్యా దృశ్యంగా మెరుస్తూన్నదట. క్రింది అంతస్థులో బొమ్మవలె భాసిస్తున్నదట. " అరుంధతీవ " అనుటవల్ల పైఅంతస్థు నక్షత్రమండలమంత యెత్తు అనీ, " సౌదామనీవ " అనుటవల్ల మధ్యఅంతస్థు మేఘమండలమంత యెత్తు అనీ ధ్వనిస్తూన్నది. ఉపమసహాయంతో వ్యక్తమైన ఉత్తమధ్వని కీచిన్న శ్లోకం లక్ష్యమైనది.

" విశ్వేశ్వరాభిషేకాయ
సతి భాగీరథీజలే
కాశ్యాం కో మాం వాంఛతీతి
నారికేళో న జాయతే."

కాశీలో కొబ్బరికాయ పుట్టదట. విశ్వనాథుని అభిషేకానికి పావన గంగాజలం లభిస్తుంటే నాసీరు ఎవనికి కావాలని భావించి కాబోలు కొబ్బరికాయ ఇక్కడ అదృశ్యమై పోయింది, అన్నారు దాసుగారు. చక్కని ఉత్ప్రేక్ష కిది నిదర్శనం.

" త్రిగుణై రేవ సంసార
చక్రం భ్రమతి తత్త్వతః

బ్రువన్నితీ వానడుద్ది
శ్మశానటో గచ్ఛతి త్రిథిః. "

త్రిగుణములచేతనే సంసారచక్రం భ్రమిస్తూన్నది అని చెప్పుటకా అన్నట్లు ఇక్కడ బండి మూడు యెడ్లచే లాగబడుతున్నదట. ఇందొక విధమైన నిదర్శనాలంకార మున్నది.

" దండపాణిభయం నాస్తి
మదన్తిక నివాసినాం
ఇతి బ్రువన్ని వాక్రాన్తే
దండపాణి స్సదాశివః. "

నా సమీపంలో ఉండేవారికి దండపాణి అనగా యముని భయం లేదు అని చెప్పుతున్నట్లుగా శివు డిక్కడ సదా దండపాణిగా ఉంటున్నాడట.

" సూత్రేణోత్ప మాకాశే
పిఙ్ఞ్య, శ్యేన పతంగక
ప్రహర్తుం తం ప్రయాతతే,
పహాతే కః పరోన్నతిమ్. "

ఎవడో కాలుడు దారంతో నెగురవేసిన గాలి పటాన్ని చూచి, డేగ దానిని తన్నివేయుటకు ప్రయత్నిస్తూన్నదట. అవును! పరోవృత్తి నెవడు సహింపగలడు? అని డేగ చేష్టను సమర్థించారు దాసుగారు. ఇచ్చట అర్థాంతరన్యాసమను అలంకార మున్నది.

భక్తివాతావరణమే కాకుండా శృంగారవాతా వరణంకూడా దాసుగారి దృష్టినుండి తప్పిపోలేదు.

" సాయం సౌధగవాక్షేషూ
పవిష్టా వారయోషితః
ఆకర్ష న్తి విదాన్ పిఙ్ఞా
శ్శైశ్ కాశ్యాం ఋషానివ. "

సాయంకాలం కిటికీలవద్ద కూర్చుని నేర్పాంగ నలు దృష్టులనే వలలువేసి విటులను చేపలవలె ఆకర్షిస్తున్నారట.

" గాయంతీ భైరవీప్రాతః
మూర్ఛయంతీ సభాసదః
మోహనాస్త్రీ యతేకాపీ
నృత్యన్తీ వారసుందరీ. "

ఉదయం భైరవిలో పాడుతూ సభ్యులను మూర్ఛిలజేస్తూ సమ్మోహనాస్త్రమైపోయినదట నాట్యకత్తెయగు వారాంగన యొకతె.

ఇట్లు సంగీత రసికుడైన దాసుగారిని కాశీలో నృత్యగీతాది దృశ్యాలు వెంటనే ఆకర్షించి వేసినవని వైశ్లోకంలో "మూర్ఛయన్తీ-మోహనాస్త్రీయతే" అను ప్రయోగాలు మంచి గిడుసుగా వేయబడినవి.

" మాదృశః పాతక స్త్యాదృ
క్నావనీ నచ విద్యతే
దిష్ట్యాఽసమవయో
సమావేశో గంగే ధ్యభూ దవో !"

నావంటి పాతకిలేడు. గంగా! నీవంటి పతిత పావనిలేదు. అదృష్టవశంవలన నేడు మన సమా వేశం జరిగింది.

ఇక్కడ దాసుగారు వినయం చూపించు కున్నారు.

" వ్యరచితం మయా కాశీ
శతకం నైజధీమతా
శ్రీ నారాయణదాసేన
కవితా గానశాలినా. "

" కవిత్వ సంగీతము లబ్బిన నారాయణదాసుచే సహజబుద్ధితో నీ కాశీ శతకము రచింపబడినది " అని చివర చెప్పుకున్నారు. శ్రీ నారాయణ కాము

గాడిచే నీల్లోకాలు సరళంగా ఆకుపుగా రచింపబడిన ట్లున్నవి. దాసుగా రెక్కడా కష్టపడి, ప్రయత్నించి వ్రాసినట్లు కాన్పించదు. అలంకారాలు కూడా అయత్నసిద్ధంగా వచ్చి వాలినవి.

" అధ్యగీష్ట, అవోర్షిత్, అసూర్యంపశ్యాః అను గంగం, తృణాయ వన్యతే కల్పలతాయన్తే జాను దఘ్నం, అజాగరి, అనఘుద్ధిః, ప్రగల్భతే—" వంటి ప్రగల్భపద ప్రయోగాలు వీరి వ్యాకరణ కౌండిమను వ్యక్తంచేస్తూన్నవి.

" గంభీరం, నిర్మలం స్నిగ్ధ,
మాపూర్ణం భాతిజాహ్నవీ. "

అని వీరు వర్ణించిన జాహ్నవివలెనే వీరి కవితా ధారయు, గంభీరము, నిర్మలము, స్నిగ్ధము, పూర్ణములై జాలువారినది.

ఈ శతకము భారతీయులగు భక్తులందరును పఠింపదగినదియు, వినదగినదియు, ఆస్వాదింప దగినదియు నై యున్నది అని పీఠికలో శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు విన్నవించివున్నారు. భక్తులేకాదు, సంస్కృతభాషాభిమానులెల్లరు పఠించి ఆస్వాదింపదగియున్నది శతకము.

" కాశీ నికాయానంద ప్రదాయినీ. "

కాశీ నగరియే కాదు శ్రీ దాసుగారి " కాశీ శతకము " కూడా నికాయానందప్రదాయిని అనుటలో సందేహ మావంతయులేదు. ★

Superior quality Slate Frames, Tile Frames, Packing Cases & such other wooden articles are manufactured to order and supplied at moderate rates., by

SRI LAKSHMI SAW MILIS Ltd.,

Post Box No. 1, Phone No. 28, Telegram 'SRI LAXSHMI'

KASARAGOD, Cannanore Dt.

★ మనవి ★

చేనేత సహకార సంఘములకు, ఇతర సహకార సంఘములకు, వ్యాపార సంస్థలకు కావలసిన యకౌంటు బుక్కులు, ఫారములు మరియు అన్నిరకముల ప్రింటింగు పనులు సకాలములో సరసమైన ధరలకు సప్లయి చేయబడును. కాన మీరొకసారి మా ప్రెస్‌నకు ఆర్డరు ఇంపించవలసినదిగా కోరుచున్నాము.

నాగార్జున ప్రెస్

నిడుబ్రోలు — గుంటూరు జిల్లా.

Adibhatla Narayanadas

An Integrator of Fine Arts.

BY

K. SRINIVASA RAO

Narayanadas, as he was known popularly, preferred to call himself Azzada Adibhatla Narayanadas, though his original name was simply Adibhatla Suryanarayana. The prefix Azzada was meant to indicate the place of his origin, while the suffix Das was added to show that he was a servant of God, that is humanity at large. Later he came to be recognised as a Haridas denoting the profession to which he was attached. Harikatha has taken birth with him, and give the profession a shape and form. He made a significant contribution by linking the ancient Haridasa movement with the then prevailing repertory of stage craft and bequeathed a rich legacy to posterity.

The Haridasa movement was based on mystical experience. The movement owes much to the **Vachanakaras, Alwars** and Nayanars of the Tamil land. The dasas sang the glory of the supreme reality and preached a life of faith, prayer and love Music was an important vehicle for them. They sought to reflect the sublime beauty of the supreme reality in the harmony and melody of music. The greatest of Haridasas was Purandara dasa, who was also the father of carnatic music.

Narayanadas with the flood of divine light in him belonged to the class of celebrities among Haridasas. He sang the glory of God with all his musical, philosophical and devotional excellence. He was not satisfied with self-emancipation and singing the glory of the supreme reality in abstract terms. He interlaced the deeds of the Lord with abstract spiritualism - as found in Bhagavatam. He composed songs on several episodes and called them harikathas. Thus a technique of conveying spiritual values in attractive and effective ways has evolved. Narayanadas was the originator of that technique in Telugu land, to be recognised as the *Harikatha Pitamaha.*

The scope of Harikathas has been further widned by making it a form of entertainment for the masses, known as *Harikathakalakshepam.* The idea behind was not merely telling a story poem. The story poem was set to music, taking care that each *bhavam* was adorned with an appropriate *ragam*, for that is the

forte of a musical composition. While composing the song and importing music to it, he observed the *tenets* of Telugu poetry. His poetical genius was of such a high order, as to load simple words with heavy meaning. It is upto the discerning, to draw as much as they can. In that, he was comparable to Pothana. Thus he showed his mastery as a *Vaggeya-Karaka* and a *Kavi*, in every sense of the words. By sublimating his talents for a higher purpose - telling stories of God in as fine a manner as possible, he proved himself a great *Bhakta*. He dedicated his talents unto Him, from whom he got them.

The *Harikathas* written by Narayanadas further expanded on the stage to engulf other forms of expression like *Nrityam* and *Abhinayam*. The genius of Narayanadas was gifted with the ability of extending to the masses the pleasures of *Purana Kalakshepam*, music, dance, drama all in one piece, in the form of Harikatha, Personally, he was eager to find a mode of entertainment by which he can give full vent to all the artistic talents native to him *par excellence*. He found the possibility in *Harikatha kalakshepam*. He found happiness in displaying all his talents in an integrated form, for the benefit of the masses.

The test and purpose of an artist lies in the emotional transformation of his audience. In *harikatha kalakshepam*, the accent is on making the audience take part in the performance not as spectators from outside the ring, but experience the gamut of emotional union with God. His thunderous voice, which could produce the full range of musical notes reaching an unattainable *crescendo* on occasions, his dignified royal bearing in its natural state, which could be converted to that of a bashful maiden on the stage while depicting the required expression; his *abhinaya* which imparted feminity or masculinity in a exceedingly fine manner to all the movements of his mighty body; his synchronisation of every movement on the stage and the sounds produced and thereby with the *rhythm* of the song accompanied by orchestral music; his skill in displacing a tense situation with compelling touches of wit, humour, irony and literary chasm so as to enrich the relief from tension, are so well combined to strike a harmonious blend and carry away even the least receptive into a trance. Such a transport of the audiance is possible only for a versatile multifaceted artist as distinct from the efforts of a mere singer or actor or a dancer, however much gifted he may be. It is difficult to think of another equal to him.

Though he became famous as a haridas, his achievements in the field of literature were also of a very high

order. There he showed the least concern for the ordinary and the average. Gurajada Apparao with his Kanya Sulkam, Chilakamarti Laxminarasimham with his Gayopakhyanam Tirupati Venkateswara Kavulu with their Pandava Vudyoga Vijayamulu, Vedam Venkataraya Sastri with his Prataparudriyam and a score of others who were his contemporaries are all famous writers for the present generation, because of a few works which catered to the limited imagination and intelligence of the general public, though there are other works by the same authors, are known to the *pundits* only Narayanadas was an exponent of Atcha Tenugu, which is altogether a different language from that of Telugu.

To cite a few examples, he used to call a torch light as *piskudu divve* a violim as *pillipregula yantram*, the Simhachalam God as *Renta tragudu tindi mettanti velpu*. The classical Atcha Tenugu is a hard nut to crack even for the pundits. He used to write a glossary of the terms used for each book. His 'Batasari' is a standing testimony to his literary genius, in which each stanza conveys the story part as well as a philosophical idea. His 'Navarasatarangini', 'Rubayat of Omarkhayyam' and 'Tarakam' are other evidences of his feats in literature. In these days of mediocrity, his works are not easily accessible and have become less known classics. Very rarely do we find them in public libraries and the libraries of educational institutions to say anything about individual possessions of his works.

High tributes were paid to his literary achievements by his contemporaries in the field, the highest of which was that of Challapalli Venkatasastry, who said that "Narayanadas is the only man who deserves to be called as a **'Kalaprapurna'** meaning thereby that he is a personification of all arts. He helped to develop on integrated system of expressing all the fine arts in the form of *harikatha*. Is it necessary, that another Narayanadas should take birth to revive the harikatha form of entertainment for the present generation to know what he was capable of doing ?

Our Homage

TO

Harikatha Pithamaha

SRI ADIBHATLA NARAYANADAS,

TAJ INDUSTRIES,

VIZIANAGARAM-1.

Narayana Das - The Savant

S. N. Jayanty, Calcutta.

The name of Sri Narayana Das is quickly associated with his achievements in the field of **Harikatha Kalakshepam.** True, Sri Narayana Das excelled himself in this field and has lifted this form of entertainment, which up to his time was practised, mainly as a bread winner, by a few professionals, into a work of great artistry, that combined in itself scholarship, knowledge of music and dancing.

Story-telling, mainly for entertainment and partly for the spread of knowledge, has been an age old form of art in India. The great wealth of knowledge contained in the puranas and the classics has been handed from generation to generation by a dedicated band of successive story tellers frequently referred to in literature as *Sutas.* While very little is known about the lives and personal achievements of these *Sutas* except in the case of a few, we are indeed fortunate to have had in our own midst, Sri Narayan Das, the last of these great story tellers, perhaps the greatest of them all, at least as far as the Andhras are concerned.

However, his talents as a Haridas are but a very minute portion of the scintillating personality of Sri Narayan Das. A master musician, a composer, linguist, scholar, writer and a dancer, Sri Narayan Das was one of the rare few, who justly deserve to be called savants. Two examples are sufficient to show that he was no dilatante who ventured into fields that he was not prepared to master: just as Ramamohan Roy, the great social reformer, mastered the Hebrew language in order, that he may read the bible in its original form, so too Sri Narayan Das taught himself Persian to be able to translate the Rubayat; and again there is not a **raga** known, in which he did not compose a song- a feat that even Thyagaraja did not attempt.

I remember an old friend, himself an authority on music, remarking many years ago that as a composer alone, Sri Narayan Das should find a place on the same pedastal as that of Sri Thyagaraja. Just as it has taken some decades, if not centuries, for the public to recognise the genius of Sri Thyagaraja, one day, he fondly hoped, Sri Narayan Das would be accorded the greatness that is his due. It is indeed gratifying to note from the efforts of organisers of this souvenir, that such a day may not be far off.

SRIMAT AJJADA ADIBHATLA NARAYANADAS

BY

DR. T. KANAKARAJU

I had the good fortune of being a student of the Maharajah's college, Vizianagram, at a time when Narayanadas was in his hay day of glory. He was then also the Principal of the Maharajah's Music college, the first of its kind in Andhra. As a student living in the neighbourhood of Kanukurti-vari veedhi where Narayandas was living, I was facinated by his talents and many incidents where he chose to be independent and detached from the temptation of being a slave to Royal patronage. I can never forget his walking daily on the road with his hoast of disciples, singing and making them sing under the banian tree at the cross-road leading to Kanukurti-vari veedhi.

Endowed with a charming graceful, dignified and well proportioned body he invariably attracted everybody by his magnetic personality, keeping large crowds spell-bound in his Hari-katha Kalakshepams.

His scholarship was wide and deep in Sanskrit, Telugu. English, Urdu and Persian and his compositions and Prayogas were original and thoughtprovoking. They cover a wide range, as can be seen in his Sanskrit poetic composition *Tarakam*. His Yakshaganams, Satakams, his setting to Music, swara and thala and translitehation into Telugu Rugvedic hyms are feats of rare excellence.

His 'Batasari' in Telugu is not, as usually mistaken a translation of Goldsmith's Traveller but it is an allegory sincillating with a deep philosophy rendered into simple Telugu verse. His translation of Omarkhayam into Sanskrit is a work of stupendous and astounding merit portraing bhakti cult, as meant understood and annotated by the great devotee Oomar.

His standard work *Navaratna tarangini* a collection of world famous popular passages from Shakespeare and Kalidas with their Telugu translations proves his wide reading and scholarship. They are classified under nine rasas, indeed a difficult task particularly because of the different language and cultural backgrounds.

His composition "*Dasa Vidha Raga Navathi Kusumamanjari*" is a rare and unique presentation which is a feet of memory, erudition, scholarship and mastery over all the ragas difficult to render for even the most talented artist. His play *Sarangadhara* is original and a sympathe-

tic and realistic approach to human nature, told in a most acceptable and lovable manner. *Chitrangi* is not such a lusty or a cruel being. *Saranga-dhara* is saved from the gallows; he renounces the mundane world in search of ultimate and real spiritual happiness.

Numerous are his Harikatha compositions and Kirtanas Savitri, Yadartha Ramayanam, Rukminikalyanam, Meghasandesam, Harischandra, Bhakta Markandeya, Gajendramoksham, Ambarish etc. original inimitable and full of music thought and devotion. It is Das who created the modern school of Hari-katha ganams combining poetry, philosophy, music, laya and nrutyam of high order accompanied by musical instruments. Never before such rich harvest of pleasure and devotion were so well integrated. He was a whip to society and with a delicate sense of humour comparable to British humour and known for his spontaneity in repartias. He never spared the greedy hypocrite the prince or the man in power. His style was straight and simple, full of sentiment and sampradaya profound philosophy and Upamalamkaras. He gave a new orientation to old classics.

His voice was thunderous, *Megha garjana*, albeit, melodious and expressive of the appropriate emotion to transport listeners into a realm ecstasy.

He is rightly called *Laya Brahma* known for his originality in feats of laya. He is the founder of the *Panchamukhi Parameswara Tala*, to sing a kirthana in five different thalas at the same time. His dancing and abhinaya were exquisite. He was an assiduous reader of classics; with a castor oil Bathi he used to pour over into the lore of Sanskrit, vedic and other literature with concentration, till late after midnight. He was in the sense a student all his life; reading was a passion with him.


My esteemed friend Late Bhamidipati Kameswararao collected many of his forgotten krithis. He often used to say that the krithis of Das are more in number than those of Thyagaraj and also exquisite in quality. But it is a pity in contemporary life we often cannot see the bright spots. It is heartening however that he was admired by the learned, intellectual artistocrat and the commoner in his later life.

He is no more with us. But his works will forever live giving us the message of ancient philosophy Bhakti *Sanmarga jeevitham* through his poetry and parampara of students who could deliver his melodous and harmonious music and philosophy pregnant with deep and delicious religious devotion.

CULTURAL ASSOCIATION (Regd.)

CHIRALA.

OFFICE BEARERS.



(L to R:-)

1. Sri. Ch. Rama Rao, (Joint Secretary)
2. Sri. U. Hrishcekesa Gupta, (Secretary)
3. Sri. A. Radhakrishna Murty, (Vice President)
4. Sri. R. Devendranadham, (President)
5. Sri. Dr Y. V. Pratapkumar, (Vice President)
6. Sri. T. Basavaiah, (Joint Secretary)
7. Sri. T. V. Ramanjana Rao, (Treasurer)

A BRIEF SKETCH OF CULTURAL ASSOCIATION

Culture is "to know the best that has been said and thought in the world".

(MATHEW ARNOLD)

It was early in 1960 that a few of us just assembled and in course of usual gossip, gave a serious thinking as how to get-together. The idea soon took the form of a Cultural Association with the main object of getting together by organising weekly cultural meetings. The association was inaugurated by Dr. T. Ramarao, M.A., Ph.D., the then principal of V. R. S. & Y.R N. College, Chirala on 20-2-1960. Sri R. Devendranatham came forward to shoulder the responsibility of presidentship. The first Secretary Mr. T. Basavaiah, assisted by joint secretaries Messrs U. Hrishikesa Gupta and Ch. Ramarao, put the organisation on its rails by conducting as many as 50 meetings in the first year. With the same spirit and with the kind co-operation of the gentry of the town, the association has completed 7 years most successfully, erecting on its way many a mile stone. The foremost luminaries of Telugu literature blessed the association with their learned talks. The lives of Dr. Rajendraprasad, Andhra Ratna Duggirala Gopalakrishnaiah and the translation of Dr. Radhakrishnan's "My search for Truth" were among those printed and released under the auspices of this association.

Among other programmes, this association also celebrated the 'Jayanti' of Harikatha pithamaha Adibhatla Narayanadas with the active and enthusiastic support of Sri K. Eswara Rao, the chief patron of our association. At the encouragement given by several well-wishers for the association, has taken up the publication of a 'Souvenir' to perpetuate the memory of Narayanadas, who is unequivocal in his talents in every branch of Art. The efforts of Sri K. Eswara Rao, and Sri A. Radha krishnamurthy contributed a lot for its success. The association is highly indebted to them and also the generous persons who supported this venture by giving their advertisements. This association expresses its gratitude to the contributors of the articles which are rare masterpieces of their kind. We are grateful to the editorial board, particularly Sri P. V. Subrahmanya Sastri and Sri A. V. Hanumantha Rao who have taken the pains of editing and re-writing the articles to the requirements. We are equally indebted to Sri P. Radhakrishnamurthy, Proprietor of Bharadwaja Press, Rajahmundry who has readily accepted the printing as a gesture of encouragement of our project in bringing out a fitting memoir to late "Adibhatla Narayanadas."

We feel that this work of our association will be found quite useful to know the real object and achievements of Sri Narayanadas who is regarded the "Incarnation of Saraswathi". **Be good and do good.**

U. HRISHEEKESA GUPTA,
Secretary.

EXECUTIVE BODY OF THE CULTURAL ASSOCIATION.
CHIRALA. 1966 — 67.

President:
Sri R. Devendranatham

Vice-Presidents:
Dr. Y. V. Pratapkumar, M. B , B. S.,
Sri Annamraju Radhakrishnamurthy,
Sri Grandhi Veeraraghavulu Gupta

Secretary:
Sri Utukuri Hrishikesa Gupta

Joint Secretaries:
Sri Ch. Rama Rao, B. A., D. Com ,
Sri T. Basavaiah, B. A.

Treasurer:
Sri T. V. Ramanjanarao

Chief Patron:
Sri K. Eswararao,
B. Com., (Hons) B. L., C. A ,

Members:
Sri D. Gopalarao
Sri V. Nageswararao
Sri P. Venkatarao
Sri U. Upendra Gupta
Sri P. V. Subrahmanya Sastri, M A
Sri J. Ramachandrarao, M. A , B Ed.,
Sri T. V. Sivasastri, M.A,. M.Z.S., F.Z.S.
Sri A. V. Hanumantharao, B. Com (Hons)
Sri D. S. R. Anjaneyulu
Sri K. Krishnamurthy
Sri P. Subrahmanyam
Sri K. Subrahmanya Sastri
Sri S. Subba Rao
Sri Akkala Kotaiah, M. L. C.
Sri P. Venkateswararao
Sri N. Apparao

Reverential Salutations to
Harikatha Pithamaha Pandit
Sri Narayanadas
From I. GOPALA RAO

- Sole Proprietor :
ESTERN DRUG STORES
Importers and Wholesale Chemists,
VIZIANAGARAM-2.

THREE BORN POETS & NINE RASAS

R. M. CHALLA.

Poets nascitur, non fit. Horace's dictum finds ample evidence in the life and work of Narayanadas.

A legendary figure in his own lifetime, the father of Harikatha, the only scholar who translated Sanskrit poems into Telugu without using a Sanskrit word, the only musician who wrote treatises on Rig Veda and Advaita Vedanta, the only minstrel who sang with equal grace classical Hindustani as well as Karnataka music, the only linguist who equally well understood two classical languages (Sanskrit and Persian), the only poet who wrote with equal ease in both Sanskrit and Telugu, Narayanadas was the one and only Audhra in the last hundred years to whom that indiscriminately employed and hackneyed phrase "versatile genius" can be justifiably applied.

He sang as it pleased him and it was Music; he wrote as he liked, and it was Literature; he acted his "stories of God" (Harikathas) on the stage and it was Dance-drama; he spoke as it naturally came to him, and it was Wit; he composed his lines spontaneously and orally, without paper or preparation, on the spur of the moment and at the very instant, and it was Poetry; and he led his earthly existenc as his instincts guided him, and it was Everlasting Life.

It is small wonder, then, that this man who was all things to all men, and whose very life was an exemplary essence of all the navarasas should have chosen for his book "Navarasatarangini" examples from the works of his kindred souls, Kalidasa and Shakespeare, respectively masters of the two greatest languages of the world, Sanskrit (universal mother of languages) and English (cosmopolitan child of languages).

